Telugu

# కర్మకాండ భాస్కర్

**(Karmakand Bhaskar)**


గ్రంథకర్త-హిందీ మూలము

**వేదమూర్తి, తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య**

అనువాదము

**డి.వి.ఆర్. మూర్తి**



ప్రకాశకులు

**శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు**

హైదరాబాదు

మరియు

**గాయత్రీ చేతనా కేంద్రము**

హెచ్.పి.రోడ్, అశ్విని హౌస్ ప్రక్కన,

మూసాపేట, హైదరాబాదు – 500 018. (ఆం.ప్ర.)

వెల: రూ. 85/- ప్రతులు : 3,000

**Book Name** : Karmakand Bhaskar

**Language** : Telugu

**Book Code** : TL0003

**Author by** : Yugrishi, Vedamurti, Taponishtha
Pandit Sriram Sharma Acharya

**Sankalanam** : Brahmavarchas

**Translated by** : D.V.R. Murthy, Chirala

**Edition & Copies** : Earlier Editions : 7,000
4th Edition : 3,000

**Month & Year** : December 2010

© **Copyright reserved with the Publishers**

**Price** : Rs. 85.00

**Publishers** : Shri Vedamata Gayatri Trust - Hyderabad

**Zonal Office** : Gayatri Chetna Kendra
H.No. 5-283, Near Aswini House
Bharat Nagar Bus Stand, H.P. Road
Moosapet, Hyderabad - 500 018
E-mail : gckhyderabad@gmail.com
Ph : 040-23700722, 99491 11175,
Fax : 040-23703430

**A. P. Centres** :
Gayatri Shakti Peeth, Narakoduru - 0863-2534440, 95428 16999
Yug Shakti Gayatri Kendra, Vijayawada - 0866-6616570, 93948 63262
Yug Shakti Gayatri Kendra, Vizag - 99491 73022, 94901 32923
Gayatri Pragya Peeth, Goshamahal, Hyd. - 040-24617643, 93930 02165
Gayatri Pragya Peeth, Kamareddy - 95502 85789, 80089 50908

**Head Office** : Shantikunj, Haridwar, Uttarakhand - 249 411
Ph. : 01334-260602, 260403,
Fax : 01334-260866
E-mail : south@awgp.org
Website : www.awgp.org www.dsvv.org

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | పుట |
|---|---|---|
| I. | భూమిక | 1 |
| II. | ప్రారంభిక కర్మకాండ | 26 |
| III. | సామాన్య ప్రకరణం (యజ్ఞ నిర్వహణ) | 30 |
| IV. | విశిష్ట ప్రకరణం | 76 |
| | 1. శక్తిపీఠాలలో దైనిక పూజా | 76 |
| | 2. షోడశోపచార పూజ | 79 |
| | 3. కలశ స్థాపన | 84 |
| | 4. త్రిదేవ పూజ | 94 |
| | 5. పంచవేదీ పూజ | 97 |
| | 6. పంచ భూ సంస్కారము | 100 |
| | 7. కుశ కండికా | 102 |
| | 8. మేఖలా పూజా | 103 |
| | 9. పంచామృతపాన కరణం | 105 |
| | 10. దశవిధ స్నానం | 108 |
| | 11.. జలయాత్రా విధానం | 112 |
| V. | స్ఫుట ప్రకరణం | 116 |
| | 1. రక్షాసూత్ర బంధన | 116 |
| | 2. తిలక మంత్రాలు | 117 |
| | 3. కుశ పవిత్రధారణ | 117 |
| | 4. ఆశీర్వచనం | 118 |
| VI. | భూమి పూజా ప్రకరణ | 119 |
| VII. | గృహప్రవేశ – వాస్తుశాంతి ప్రయోగం | 123 |
| VIII. | ప్రాణ ప్రతిష్ఠ ప్రకరణం | 125 |
| IX. | సంస్కార ప్రకరణం | 131 |
| | 1. పుంసవన సంస్కారం | 143 |
| | 2. నామకరణ సంస్కారం | 150 |

| క్రమ సంఖ్య | విషయం | | పుట |
|---|---|---|---|
| | 3. | అన్నప్రాశన సంస్కారం | 162 |
| | 4. | చూడాకర్మ (కేశఖండన) సంస్కారం | 169 |
| | 5. | విద్యారంభ సంస్కారం | 181 |
| | 6. | యజ్ఞోపవీత దీక్షా సంస్కారం (ఉపనయనం) | 190 |
| | 7. | వివాహ సంస్కారం | 214 |
| | 8. | పూర్వ విధానం | 218 |
| | 9. | వానప్రస్థ సంస్కారం | 252 |
| | 10. | అన్త్యేష్టి - సంస్కారం | 266 |
| | 11. | మరణోత్తర సంస్కారం (శ్రాద్ధ తర్పణ) | 288 |
| | 12. | జన్మదిన సంస్కారం | 314 |
| | 13. | వివాహ దినోత్సవ సంస్కారం | 321 |
| **X.** | **పర్వ ప్రకరణం** | | 329 |
| | 1. | నవరాత్రి పర్వము | 336 |
| | 2. | శ్రీరామనమమి | 339 |
| | 3. | గాయత్రీ జయంతి గంగా దసరా | 345 |
| | 4. | గురుపూర్ణిమ | 354 |
| | 5. | శ్రావణీ (రక్షాబంధనం) పూర్ణిమ | 359 |
| | 6. | శ్రీ కృష్ణా / జన్మాష్టమి (గీతా జయంతి) | 372 |
| | 7. | పితృ అమావాస్య (మహాలయ అమావాస్య) | 380 |
| | 8. | విజయదశమి | 380 |
| | 9. | దీపావళి | 383 |
| | 10. | వసంతపంచమి | 387 |
| | 11. | మహాశివరాత్రి పర్వము | 396 |
| | 12. | హోళీ | 401 |
| | 13. | ఇతర పండుగలు | 407 |
| **XI.** | **అనుబంధము** | | 409 |
| | 1. | 24 గాయత్రి మంత్రములు | 409 |
| | 2. | గాయత్రీ ఛాలీసా | 412 |

# సంకేత వివరణ

| | | | |
|---|---|---|---|
| 1. | అధర్వ | – | అధర్వణ వేదం |
| 2. | ఆ.గృ.సూ. | – | ఆశ్వలాయ గృహ్యసూత్రం |
| 3. | అ.హ.స్తో. | – | ఆదిత్య హృదయ స్తోత్రం |
| 4. | ఈశ. | – | ఈశోపనిషద్ |
| 5. | ఋ. | – | ఋగ్వేదం |
| 6. | ఐత.బ్రా. | – | ఐతరేయ బ్రాహ్మణం |
| 7. | కా.శ్రౌ.సూ. | – | కాత్యాయన శ్రౌతసూత్రం |
| 8. | కృ.గా. | – | కృష్ణ గాయత్రి |
| 9. | గా.గీ. | – | గాయత్రీ గీత |
| 10. | గా.పు.ప. | – | గాయత్రీ పురశ్చరణ పద్ధతి |
| 11. | గు.గీ. | – | గురుగీత |
| 12. | గో.గృ.సూ. | – | గోభిళ గృహ్యసూత్రం |
| 13. | జై.సూ. | – | జైమినీ సూత్రం |
| 14. | తై.ఆ. | – | తైత్తరీయ ఆరణ్యకం |
| 15. | తై.తి.సం. | – | తైత్తరీయ సంహిత |
| 16. | దు.గా. | – | దుర్గా గాయత్రి |
| 17. | దే.భా. | – | దేవీ భాగవతం |
| 18. | నృ.గా. | – | నృశింహ గాయత్రి |
| 19. | పా.గృ.సూ. | – | పారస్కర గృహ్యసూత్రం |
| 20. | ప్ర.మ. | – | ప్రతిష్టా మహోదధి |
| 21. | బృ.హ.ఉ. | – | బృహదారణ్యక ఉపనిషద్ |
| 22. | బ్ర.గా. | – | బ్రహ్మ గాయత్రి |

| | | | |
|---|---|---|---|
| 23. | బ్ర.పు. | – | బ్రహ్మ పురాణం |
| 24. | మం.బ్రా. | – | మంత్ర బ్రాహ్మణం |
| 25. | మా.గృ.సూ. | – | మానవ గృహ్యాసూత్రం |
| 26. | మా.పు. | – | మార్కండేయ పురాణం |
| 27. | య.గా. | – | యమ గాయత్రి |
| 28. | రా.గ. | – | రామ గాయత్రి |
| 29. | రా.చ.మ. | – | రామచరిత మానసం |
| 30. | రా.రహ. | – | రామరహస్యోపనిషద్ |
| 31. | రు.గా. | – | రుద్ర గాయత్రి |
| 32. | ల.గా. | – | లక్ష్మీగాయత్రి |
| 33. | లౌగా.స్మృ. | – | లౌగాక్షి స్మృతి |
| 34. | వా.పు. | – | వామన పురాణం |
| 35. | వి.గా. | – | విష్ణుగాయత్రి |
| 36. | శ్రీ | – | శ్రీ సూక్తం |
| 37. | సం.గా. | – | సంధ్యాయ ప్రయోగం |
| 38. | సీ.గా. | – | సీతా గాయత్రి |
| 39. | హం.గా. | – | హంస గాయత్రి |
| 40. | హ.గా. | – | హనుమాన్ గాయత్రి |

**గమనిక :** మంత్రాల క్రింద కేవలం అంకెలు మాత్రమే వుంటే అవి యజుర్వేదానికి సంబంధించినవి.

# I. భూమిక

## కర్మకాండ ప్రభావ సుత్రాలు

యజ్ఞము - సంస్కారాలు మొదలయిన కర్మకాండలు భారతీయ ఋషులు - మేధావులు దీర్ఘ పరిశోధన, ప్రయోగం మరియు పరీక్షల ద్వారా అవిష్కరించిన అసామాన్య ప్రక్రియలు. వీటి మాధ్యమంగా మహాచేతన మరియు మానవీయ శ్రమల యోగసాధనకు దృశ్య-శ్రవణ (ఆడియో విజువల్) స్వరూపం ఇవ్వబడింది. ఇందులోని అనుశాసనబద్ధమైన స్థూలక్రియా కలాపాల ద్వారా అంతరంగ సూక్ష్మశక్తులను జాగృతం చేసి క్రమబద్ధీకరించడం జరుగుతుంది. ఔషధాల తయారీలో అనేక రకాల ప్రయోగాలు చేసి సామాన్య వస్తువులలో ఔషధ గుణాలను ఉత్పన్నం చేయడం జరుగుతుంది. మానవీయ అంత:కరణంలో సత్ప్రవృత్తులు, సద్భావనలు, సుసంస్కారాల జాగరణ, స్థాపన, వికాస వ్యవస్థ మొదలుకొని మహా చేతన వర్చస్సును బోధించడం, దానితో జతచేయడం, దాని వరాలను గ్రహించడం వరకు అన్ని గొప్ప కార్యాలలోను కర్మకాండలు ఖచ్చితంగా ఉపయోగపడతాయి. కాబట్టి వాటిని ఉపేక్షించకూడదు. అలా అని బొమ్మలాట లాగా జరిపించి చౌకగా పుణ్యాన్ని కొల్లగొట్టాలనే ఆలోచన రాకూడదు. కర్మకాండ క్రియాకృత్యాలే సమస్తం అని భావించడం లేదా అవి మొత్తం నిరర్థకం అని వాదించడం రెండూ హానికరమే. వాటి పరిమితిని తెలుసుకోవాలి కాని మహాత్మ్యాన్ని మరువకూడదు. సంక్షిప్తంగానే చేయండి. కాని శ్రద్ధతోనే చేయాలి. అప్పుడే ప్రభావశాలిగా వుంటుంది. ఆ ఉద్దేశ్యమూ సిద్ధిస్తుంది.

యజ్ఞాది కర్మకాండల ద్వారా దేవతల ఆవాహన, మంత్రప్రయోగం, సంకల్పం మరియు సద్భావన సామూహిక శక్తితో, బట్టీలోంచి వచ్చే సెగలాంటి శక్తి ఉత్పన్నమవుతుంది. మనిషి లోపలి ప్రవృత్తులను సైతం దానిలో కరిగించి కావలసిన రూపంలో మలచుకొనవచ్చు. కరిగించడంతో పాటు పోతపోయడానికి కావలసిన ప్రేరణలను కూడ సంచరింపజేస్తే పాల్గొనేవారిలో కోరుకున్న పరివర్తన కావలసిన స్థాయిలో తీసుకురావచ్చు. ఈ విద్యను కొద్ది స్థాయిలోనే అదీ సరియమైన పద్ధతిలో - ప్రయోగించడంతోనే యుగనిర్మాణ ఉద్యమంలో జరుగుతున్న యజ్ఞాలలో, గుణ,

కర్మ, స్వభావాల పరివర్తనా సంకల్పాల రూపంలో పెద్ద సంఖ్యలో ప్రజలు దేవదక్షిణలు అర్పిస్తున్నారు.

ఇంద్రియాలు తమ తమ విషయాల పట్ల ఆకర్షింపబడుతుంటాయి. మనసు సుఖాల స్వప్నంలో విహరించాలనుకుంటుంది. బుద్ధి ఆలోచనలతో ప్రభావిత మవుతుంది. కాని స్వభావం మరియు ఆకాంక్షలకు పుట్టిల్లయిన చిత్తం మరియు అహంకారాలను ప్రభావితం చేయడంతో పై ఉపచారాలన్నీ అసంపూర్తిగానే మిగిలిపోతాయి యజ్ఞము, సంస్కారాలు మొదలయినవి సూక్ష్మ వైజ్ఞానిక ప్రయోగాలు. వాటి ద్వారా మనిషి వ్యక్తిత్వానికి చికిత్స చేయగలిగిన గంభీరమైన విషయాలలో సైతం పరివర్తన తీసుకురావచ్చు యుగనిర్మాణ ఉద్యమాలు మరియు దాని సంచాలకుల విస్తారమైన ప్రయోగ పరీక్షలతో పరిచయం వున్నవారు లక్షలాది వ్యక్తులు జీవితాల్లో ఈ విద్య ఫలించిన విధానాన్ని చూసే వుంటారు

అలాంటి గొప్ప కార్యాలను పూర్తి శ్రద్ధతో, జాగరూకతతో చెయ్యాలి. వాటిలోని మర్మాన్ని తెలుసుకొని, క్రియారూపంలో పెట్టగలిగే చాతుర్యము మరియు ప్రవృత్తులను వికసింపజేసుకునే ప్రయత్నం మనస్పూర్తిగా చేస్తూ వుండాలి.

## కర్మకాండ సంచాలకుల భూమిక

కర్మకాండ ప్రభావం దాని విస్తారక ప్రక్రియ మరియు ఆకారం మీద ఆధారపడి వుండదు. దానికి శక్తివంతంగా, సమగ్రంగా చేసే బాధ్యత సంచాలకులు, సంధానకర్తలది. వారు ప్రారంభంలోనే తమ లక్ష్యం, బాధ్యతల పట్ల జాగరూకతతో వుంటే కర్మకాండ వాంఛిత లాభాలను తప్పకుండా ఇస్తుంది. ఈ సందర్భంగా క్రింది విషయాలను దృష్టిలో వుంచుకోవాలి.

(1) పూర్వ వాతావరణం మరియు వ్యవస్థ, (2) కర్మకాండ ప్రవాహం (3) ఉత్పన్నమైన శక్తి ప్రవాహాన్ని స్థిరంగా వుంచడం, దిశను ఇవ్వడం. ఈ మూడు చరణాలను శాస్త్రీయ భాషలో ప్రయాజ్ (ప్రయత్నము) యాజ్ (యజ్ఞము), అనూయాజ్ (యజ్ఞ అనుసరణ కార్యక్రమం) అంటారు వీటి స్వరూపం ఈ విధంగా వుంది.

## పూర్వ వాతావరణం మరియు వ్యవస్థ (ప్రయాజ్)

చేయాలనుకున్న కర్మకు సంబంధించిన వ్యక్తుల మనసులలో ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని ఉత్పన్నం చేయాలి. అందుకోసం ఆ కార్యక్రమ లాభాలు, పరిణామాల మీద చర్చించాలి. విద్యావంతుల మధ్య శాస్త్రీయంగాను, భావుకుల మధ్య శ్రద్ధ ప్రధానంగాను చర్చ జరిగితే ఎక్కువ ప్రభావం చూపుతుంది.

కార్యక్రమ లాభాలతో పాటు సులువుగా చేయగలిగే విషయం కూడ ఆలోచించాలి. ఎక్కువ సమయం, శ్రమ మరియు సాధనాలను ఖర్చు చేసే స్థితి అందరికీ వుండదు.

కర్మకాండ స్థలాన్ని ఆకర్షణీయంగా అలంకరించాలి.

కర్మకాండకు సంబంధించిన సాధనాలు, వస్తువులు కావలసినన్ని ముందుగానే సేకరించి సిద్ధంగా వుంచుకోవాలి. లేకపోతే కర్మకాండ ప్రవాహానికి అడ్డుకట్ట పడుతుంది. ప్రభావం సన్నగిల్లుతుంది.

వస్తువులు, సాధనాలు సేకరించే ప్రయత్నంలో ఉద్వేగము, రోషం, అసంతృప్తి, లోటు వుండకూడదు. ముందుగానే బాధ్యతాయుత వ్యక్తుల ద్వారా ఈ ఏర్పాట్లు చేయించాలి. అప్పుడు సమయానికి విసుగుచెందవలసిన అవసరం వుండదు. ఒకవేళ పొరబాటుగా ఏదయినా లోటు జరిగినా దాని పరిణామాలను గురించి ఆలోచించడం లేదా ధైర్యంగా సహించగలిగే వాతావరణం ఏర్పరచాలి. అయితే వస్తువుల మరియు వ్యక్తుల లోటు ఏదయినా అది అసలు ఉద్దేశ్యాన్ని వాతావరణం చేసినంతగా ప్రభావితం చేయదు. కాబట్టి వాతావరణంలో సౌమ్యత, స్నేహం శ్రద్ధ తప్పకుండా వుండేటట్లు చూసుకోవాలి.

కర్మకాండ ప్రారంభించే సమయానికే అన్ని పనులు పూర్తిచేసి వుండాలి మధ్యలో దృష్టి మరలి, ప్రవాహం ఆగే పరిస్థితి వుంటే ముందుగానే ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిని అందుకోసం నియమించాలి.

## కర్మకాండ ప్రవాహవిధానం (యాజ్)

- ❖ కర్మకాండ నిర్వహించడం చాతుర్యంగా కాకుండా ఒక సాధనగా గుర్తించినపుడే ఋషుల ప్రణాళికకు అనుగుణంగా ప్రభావం ఉత్పన్నమవుతుంది. అయితే రెండూ

అవసరమే. మధుర స్వరంతో మంత్రాలు చెప్పడం, సరళమైన వ్యాఖ్య, సురమ్యమైన వాతావరణం ఏర్పరచే చాతుర్యం కూడా వుండాలి. కాని వాటన్నింటిని ప్రాణవంతంగా చేయడానికి మనలోపల తదనుగుణంగా భావసంచారం, శ్రద్ధ, నిష్ఠలను వికసింపజేసుకోవడానికి సాధన కూడా చేస్తూ వుండాలి.

- ❖ కర్మకాండ ప్రారంభానికి ముందు వాతావరణాన్ని ప్రశాంతంగా వుంచి అందరి దృష్టిని దానివైపే మరల్చాలి. కర్మకాండను ఎవరో ఎన్నుకున్న వ్యక్తులు మాత్రమే చేస్తారు. కాని హాజరైన వారందరి ఆలోచనలు, సద్భావనల ఏకీకరణ మరియు సంయోగంతోనే అందులో శక్తి వస్తుంది. ఈ మర్మాన్ని సంక్షిప్తంగా, సారవంతమైన రీతిలో తెలియజెప్పి కార్యక్రమాన్ని ప్రారంభించాలి.
- ❖ మంత్రప్రయోగంలో జీవం, ఆలోచనలో దిశ, శ్రద్ధా భావనలు మరియు క్రియల కలయికతో కర్మకాండతో శక్తి ఉత్పన్నమవుతుంది. కనుక మంత్రోచ్చారణతో క్రియ నిర్వహిస్తే చాలదు. క్రియను సరియైన పద్ధతిలో చేసే నిర్దేశము సంకేతం, ఆలోచనా పరమైన, భావపూర్వకమైన వ్యాఖ్య మొదలయిన వాటిని ప్రయోగించే శక్తిని వికసింపజేసుకోవాలి.
- ❖ ఉచ్చారణతో పాటు మనోయోగం కూడా జతకలసినపుడే మంత్రోచ్చారణ ప్రాణవంతమవుతుంది. అందుకోసం మంత్రం కంఠస్థం కాకపోయినా దానిని సరిగా చదవడంలోనే ధ్యానం అంతా కేంద్రీకరించకుండా ఉచ్చారణా ప్రవాహం ఉండాలి. అప్పుడే భావనలను ప్రేరేపించడం సంభవమవుతుంది.
- ❖ ఆలోచనా పూర్వక, భావనాపూర్వక వ్యాఖ్యలు సరియైన పద్ధతిలో వుండాలి. ఈ వ్యాఖ్యానం కర్మకాండ నైతిక శిక్షణకు క్లాసు తీసుకుంటున్నట్లు అనిపించేలా ఎక్కువగా వుండకూడదు. అలా అని ప్రేరణల ప్రవాహం కూడ వుండనంత తక్కువగానూ వుండకూడదు.
- ❖ కర్మకాండ చేసే వ్యక్తుల జ్ఞానం మరియు అభ్యాసాన్ని దృష్టిలో వుంచుకొని క్రియానిర్దేశం ఇవ్వాలి. అది ఏమీ తెలియని వారు తప్పులు చేసేవిధంగా అతితక్కువగా వుండరాదు. విసుగుచెంది లేచి వెళ్ళిపోయేంత ఎక్కువగానూ

వుండకూడదు. ఒకరిద్దరు వ్యక్తులు అర్థం చేసుకోలేకపోతే వారివద్దకు అనుభవజ్ఞులైన స్వయంసేవకులను పంపి కార్యాన్ని సరియైన రీతిలో చేయించేలా చూడాలి. దీనివలన ప్రవాహం అగకుండా, తప్పులు దొర్లకుండా వుంటాయి.

❖ ఏ వ్యక్తుల మధ్య కర్మకాండ జరగుతుందో వారి బుద్ధి మరియు భావనాత్మక స్థాయిని బట్టి వ్యాఖ్యానం చేసే చాతుర్యాన్ని ఆర్జించుకోవాలి.

❖ సమయపాలన చాలా ముఖ్యమైనది. ఎంత సమయం వరకు కర్మకాండ జరగాలో స్థానిక వ్యక్తులు, పరిస్థితులకు అనుగుణంగా ముందే నిర్ణయించుకోవాలి. సమయాన్ని ముందే ప్రకటించి ఆ సమయంలోపలే కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. కర్మకాండ విస్తరణ, వ్యాఖ్యానాలు మొదలయినవి సమయాన్ని దృష్టిలో వుంచుకొని నిర్ధారించుకోవాలి. ఇలా చేయడంతో హాజరైన వారి మనోయోగాన్ని స్థాపించడం, విశ్వాసాన్ని పొందడం సాధ్యమవుతుంది. ఈ రెండు ప్రయోజనాలే కార్యక్రమ ఉద్దేశ్యాన్ని సాధించడంలో గొప్ప ప్రభావాన్ని చూపుతాయి.

❖ కర్మకాండలో ఎక్కడా లోటు రానీయకూడదు. కర్మకాండలో ఏవైనా అంశాలను తగ్గించవలసి వస్తే ఈ ప్రవాహం ఆగకుండా, లోటు తెలియకుండా నేర్పుతో ఆ పనిచేయాలి ఏదైనా పూజాసామాగ్రి లోటు ఏర్పడితే దాని గురించి ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. అది లేకపోయినా వున్నట్లుగానే అందరూ భావించేలా చతురతతో ఆ లోటును పూరించాలి. ఈ చాతుర్యమే కర్మకాండను ప్రభావవంతంగా చేస్తుంది.

❖ మంత్రోచ్చారణ మరియు వ్యాఖ్యానాలతో పాటు పూజాది క్రియలను కూడ జతచేయాలి. క్రియను సరియైన రీతిలో చేయడానికి కష్టం కలిగే విధంగా మంత్రాన్ని వేగంగా చదవకూడదు. స్వయంసేవకులు పుష్పాలు, భస్మం మొదలయినవాటిని అందరికీ అందజేసే సమయంలో సరసమైన వ్యాఖ్యలతో ఆ పని పూర్తయ్యే లోపల వ్యాఖ్యను కూడ పూర్తిచేయాలి. లేకపోతే అందరి వ్యాఖ్యానాలతో ప్రవాహానికి గండిపడుతుంది. అలాగే ఖాళీగా కూర్చోబెడితే పిచ్చాపాటి మాట్లాడుకునే అవకాశం ఇచ్చినవారమవుతాము.

# శక్తి సువినియోగం (అనుయాజ్)

- ✤ కర్మకాండ ప్రభావంతో శ్రేష్ఠ భావనలు, ఉన్నత ఆలోచనలు ఉత్పన్నమవుతాయి. వాటికి సముచిత దిశ, ప్రేరణ, ఇస్తే వాటి లాభం హాజరైన వారందరికీ లభిస్తుంది. ఆటుపోట్లు వచ్చినపుడు ఓడ లోతులేని ప్రాంతాన్ని దాటుతుంది, రత్నాలు లోతునుండి పైకి వస్తాయి. మానవ అంత:కరణంలో కూడ అలాంటి ఆటుపోట్లు వచ్చినపుడు శ్రేష్ఠ సంకల్పాలలో బాధను కలిగించే ప్రవృత్తులను దాటి లోపలి సుసంస్కారాలు పైకిరావడం సంభవిస్తుంది. దీనికోసం ప్రయత్నించినపుడే కర్మకాండతో ఉత్పన్నమైన శక్తియొక్క ప్రయోజనం జనజీవనానికి లభిస్తుంది. ఈ ఉద్దేశ్య పూర్తికోసం చేయవలసిన ప్రయత్నాల సూత్రసంకేతాలు ఈ విధంగా వున్నాయి.
- ✤ యజ్ఞ సంస్కారాది కర్మకాండ పూర్తవగానే తమ బాధ్యత పూర్తయినట్లు భావించకూడదు. ఇది కర్మకాండ కాదు ప్రేరణాకాండ అని గుర్తించాలి. దానికి అనుగుణంగా కర్మలు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి సరియైన అర్థంలో కర్మకాండ ప్రేరణల అభ్యాసం ప్రారంభించాలి.
- ✤ ఉత్సాహం, సామర్థ్యాన్ని బట్టి సునిశ్చిత కార్యక్రమాలలో ప్రతి వ్యక్తినీ సంకల్పపూర్వకంగా జోడించే ప్రయత్నం చేయాలి. ఇదే దేవదక్షిణకు నిజమైన స్వరూపం. ఈ కార్యక్రమాన్ని నేర్పుగా నిర్వహించడమే సంచాలకుని సామర్థ్యానికి గీటురాయి.
- ✤ ఈ ఉద్దేశ్యాన్ని పూర్తిచేయడానికి ఒక జట్టును ఏర్పాటు చేసి వారికి అప్పజెప్పవచ్చు. సులభమైన కార్యక్రమాలలో జోడించడంతోనే సరిపోదు. వాటిని నిర్వహింపజేయడం కూడా అవసరమే కాలాంతరాన సంకల్పం సడలిపోతుంది. పరిస్థితుల ఒత్తిడికి తడబడుతుంటారు. అలాంటి పరిస్థితులలో వారు వారి కాళ్ళమీద నిలబడి ముందుకుసాగే సమర్థులయ్యే వరకు వారికి సహాయం చేయాలి.

ఈ కార్యాన్ని ధృఢమైన ఆత్మీయత, చురుకైన కర్తవ్య బుద్ధితోనే చేయగలం, ఈ రెండింటిని నిరంతరం అభివృద్ధి పరచుకుంటూ వుండాలి.

# వ్యవస్థా ప్రకరణం

యుగనిర్మాణ యోజన సూత్ర సంచాలకులు యజ్ఞానికి ప్రాథమిక ప్రాముఖ్యతనిచ్చారు. కాని హవన సామాగ్రిని అగ్నిలోవేసి పుణ్యాన్ని పొందాలనే పిల్లచేష్టల నుండి తమ పరిజనులను దూరంగా వుంచారు. అందువలన యజ్ఞ ఆకారాన్ని పెంచడం కంటె దానికి శక్తివంతంగా చేయడం మీదనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. కేవలం ప్రచార నిమిత్తం చేసే అధిక కుండముల యజ్ఞములు ప్రజ్ఞాపురాణ కార్యక్రమాలు, వార్షికోత్సవాలు, యుగనిర్మాణ సమ్మేళనాలు, నవరాత్రి సాధనలు, సంస్కారాలు, పండుగలు, జన్మదినం మొదలయిన మహత్వపూర్ణ అంగాలుగానే చేయబడతాయి.

కనుక వీటిలో కుండముల సంఖ్య 9కి పరిమితం చేయబడింది. యజ్ఞ ఆకారం తక్కువగా వుంటే దానికి శక్తివంతంగా ప్రభావవంతంగా తయారుచేసే సూత్రాల మీద ఎక్కువ దృష్టి నిలపవచ్చు అలాగే వాటిని నిర్వహించడం, నిర్వహింపజేయడం, సాధారణ ప్రజల వద్దకు తీసుకువెళ్ళడం, అతి తక్కువ ఖర్చుతో, సులభంగా చేయవచ్చు. అందుకోసం నిర్వాహకులు ఈ క్రింది విషయాలను దృష్టిలో వుంచుకోవాలి.

## ఉద్దేశ్యము - స్వరూపము

- ❖ యజ్ఞంలో అహుతులు వేసే వారు కనీస గాయత్రీ ఉపాసనాది నియమాలు, సాధనా షరతులు తప్పకుండా పాటించేలా చూడాలి. దీనివలన యజ్ఞంలో శక్తి ఉత్పన్నం అవుతుంది. తమాషాగా వచ్చేవారి సంఖ్య తగ్గుతుంది.
- ❖ యజ్ఞశాలలో ప్రవేశించేవారి దుస్తులు, క్షేత్ర పవిత్రత మీద దృష్టి నిలపాలి.
- ❖ యజ్ఞ తక్కువ ఖర్చుతో చేసినా ఆకర్షణీయంగా చేయడంలో నిర్లక్ష్యం పనికిరాదు. బ్యానర్లు, చిత్రాలు, రంగులు జండాలు, ద్వారాలు మొదలయిన వాటితో యజ్ఞస్థలాన్ని అలంకరించాలి.
- ❖ హవన సామాగ్రి, సమిధల పవిత్రత పట్ల దృష్టి నిలపాలి. సమిధలు కొట్టిన తరువాత నీటితో కడిగి ఎండబెట్టవచ్చు. హవన సామాగ్రి శాంతికుంజ్ మరియు తపోభూమి, మధురలో పవిత్రతతో తయారుచేయబడుతుంది. ఆ ప్రాంతంలో

చవకగా సుగంధిత వనౌషధాలు లభిస్తే వాటిని నూరి హవన సామాగ్రి తయారుచేసుకోవచ్చు.

- సాధకుల భావనాత్మక శ్రమదానంతో యజ్ఞశాల నిర్మాణం, అలంకరణ, సమిధలు మరియు హవనసామాగ్రి తయారుచేయడం వలన ఆర్థిక పొదుపు జరుగుతుంది. భావసాంగత్యంతో వస్తువులు మరియు వాతావరణంలో ఉన్నత సంస్కారాలు స్థాపించబడతాయి. వాతావరణంలో ఉత్సాహాన్ని ఉత్పన్నం చేసే ఒక్కొక్క పనికి సమయాన్ని నిర్ణయించి శ్రద్ధ గలిగిన వారిని పిలిచి జపం- కీర్తనలు చేస్తూ ఈ కార్యాలను నిర్వహించాలి. అలా వీలుకాని సందర్భంలో మనసులేని వారి బలవంతపు శ్రమదానం కన్నా భావనాశీలురయిన శ్రామికులతోనే ఈ కార్యాన్ని పూర్తిచేయాలి.
- కార్యక్రమాలలో పాల్గొనడానికి పలుకుబడి కలిగిన వ్యక్తులు ప్రజలను వ్యక్తిగతంగా ఆహ్వానించే కార్యక్రమాన్ని చేపట్టాలి.
- యజ్ఞంలో కూర్చునే వారికి షట్కర్మలు, యజ్ఞాది కర్మల గురించి ముందుగానే తెలియజేస్తే ఆ సమయంలో ఆటంకం, అడ్డంకులు లేకుండా వుంటాయి. కర్మకాండ ప్రవాహము, ప్రభావము పెరుగుతుంది.
- ఆవు నెయ్యి ఈ రోజులలో స్వచ్ఛమైనది దొరకదు. అందువలన ప్రారంభంలో ఏడు ఆజ్యాహుతులు, చివరలో వసోర్ధార సమయంలోనే నెయ్యి వాడాలి. ఈ కాస్త నెయ్యిని ప్రామాణిక సూత్రాలతో కొనడం లేదా తయారు చేసుకోవడం చేయవచ్చు.

## ఏర్పాట్లు

యజ్ఞం కోసం యజ్ఞ-మండప నిర్మాణం మొదలుకొని సమిధలు సామాగ్రి వరకు సమయానికి ముందే సరియైన రీతిలో సేకరించి వుంచుకోవాలి. అందుకు ముఖ్య సూత్రాలు -

- ప్రతి కుండీ వద్ద ఒక మాల ఆహుతులు వేయడానికి సుమారు 7 కిలోల సమిధలు సరిపోతాయి.

- ఆజ్యాహుతి, వసోర్ధారా మరియు ఆరతికి ప్రతి కుండీకి 50 గ్రాముల నెయ్యి సరిపోతుంది.
- 1000 ఆహుతులకు రెండున్నర కిలోల హవన సామాగ్రి పడుతుంది. దీనికి ఒక సూత్రం వుంది. కుండముల సంఖ్య ప్రతి కుండముల వద్ద కూర్చునే వారి సంఖ్య ఆహూతుల సంఖ్య. ఉదా : 5 కుండములు, ప్రతి కుండీ వద్ద అయిదుగురు వ్యక్తులు మరియు 108 ఆహుతులు, మొత్తం 2700 ఆహుతులు పడతాయి. ఈ లెక్కన హవన సామాగ్రిని లెక్కగట్టాలి.
- యజ్ఞశాల కలశాలను ముందుగానే రంగులతో అలంకరించి వుంచుకోవాలి.
- సర్వతోభద్ర మరియు తత్త్వవేదికలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. ఒకరోజు యజ్ఞంలో వీటిని ఏర్పాటు చేయవలసిన అవసరం కూడ వుండదు. దేవవేదిక తయారు చేసి, కలశస్థాపన చేసి కూడ యజ్ఞం చేయవచ్చు.
- జ్ఞాన యజ్ఞం నిమిత్తం సాహిత్య విక్రయ కేంద్రాన్ని యజ్ఞశాల దగ్గరలో ఏర్పాటు చేయాలి. గాయత్రీ సాధన ప్రారంభించేవారికి సాహిత్యాన్ని అందుబాటులో వుంచడంతో బాటు ప్రాథమిక శిక్షణ ఇచ్చే ఏర్పాటు కూడ చేయవచ్చు.
- దేవదక్షిణ సంకల్ప పత్రాలను కావలసినన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. దేవదక్షిణలో ఆచరించదగిన సంకల్పాల చార్టులను తయారుచేసి అక్కడక్కడ తగిలించవచ్చు.
- పూర్ణాహుతి కోసం వక్కలు చాలు. ఎండుకొబ్బరి కురిడీలు కావాలని వత్తిడి చేయవలసిన అవసరం లేదు.
- బ్రాహ్మణ భోజన స్థానంలో బ్రహ్మ భోజ్య సాహిత్యాన్ని పంచడం, మరియు కన్యలకు మాత్రమే భోజనం పెట్టడం చేయవచ్చు
- ఇతర శాఖల నుండి వచ్చిన ప్రతినిధులకు సాత్విక భోజనం ఏర్పాటు చేయాలి. చవకగా, సాత్వికంగా నిర్వహించడంతోటే భోజనం ఉడికిందా లేదా అనే విషయం సమాప్తమవుతుంది. సహపంక్తి భోజనం ద్వారా అంటరానితన దుష్ప్రవృత్తి నిర్మూలించబడుతుంది.

✤ యజ్ఞశాల వేదికల వద్ద పురుషులు మరియు మహిళలను వేరువేరు వేదికల వద్ద, కుండముల వద్ద కూర్చోబెట్టాలి.

✤ చందాలు వసూలు చేస్తే, వాటి లెక్కలు త్వరగా ముద్రించే వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరం.

✤ భిన్న-భిన్న కార్యాలను వ్యక్తులకు అప్పజెప్పడం మరియు ప్రతికార్యానికీ స్వయం సేవకులకు కావలసిన సంఖ్యలో వినియోగించే వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి.

## కార్యకర్తలు - స్వయం సేవకులు

1. ప్రతి కార్యక్రమానికి క్రియా - కృత్యాల ప్రధాన సంచాలకుడు ఒకరు వుండాలి. మిగిలిన వారు అతని సూచనలను బట్టి వ్యవస్థలో సహకరించాలి. మన కార్యక్రమాలు సామూహిక సహకారం మీద ఆధారపడి వుంటాయి. అందువలన ఇందులో ఎవరూ బ్రాహ్మణుడు, ఆచార్యుడు, పురోహితుడు కాదు. సామూహిక ధనం ఉపయోగించడంతో ఎవరికి యజమాని మొదలయిన పదవులు వుండవు. అందరి స్థితి సమానమే. పేరుకోసం మరేవిధంగానూ ప్రయత్నించకూడదు.

✤ క్రియానైపుణ్యం వున్నవారిని ముందువుంచి విధానాన్ని పూర్తి చేయించమని చెప్పాలి. ఎక్కువమందిని మంత్రోచ్చారణ మొదలయిన కృత్యాలలో పాల్గొనేటట్లు చూడాలి. తద్వారా ముందు ముందు వారుకూడ స్వయంగా ఇలాంటి కార్యక్రమాలే నిర్వహించడానికి అనుభవాన్ని పొందుతారు.

✤ ఆరతి, పూజల ద్వారా గాని, కానుకల ద్వారా గాని ఏదయినా ధనం లభిస్తే దానిని కార్యక్రమం నిర్వహించే వారిదిగా భావించకూడదు. శాఖలో జమ చేసి ఏ కార్యకర్తలకైన పరిశ్రమ, ప్రయాణఖర్చులు మొదలయిన వాటికి ఇవ్వవలసివస్తే శాఖ తరపు నుండి ఇవ్వాలి. ఎవరూ ఎవరికీ కూడ పౌరోహిత్యం మొదలయిన ప్రయోజనాలకు నేరుగా దక్షిణ ఇవ్వకూడదు. దానిని స్వీకరించకూడదు.

✤ యజ్ఞస్థాయిని బట్టి కావలసిన సంఖ్యలో స్వయం సేవకులను ముందుగానే నిర్ణయించుకొని, సమయానికి ముందే బాధ్యతలను అప్పజెప్పాలి. అప్పుడు కుండాలలో అగ్నిని పర్యవేక్షించడం, సమిధలు, సామాగ్రి మొదలయిన వాటి

లోటులేకుండా చూస్తారు. సరియైన పద్ధతిలో ఆహుతులు వేయనివారికి నేర్పుతూ వుండాలి.

- ✤ కార్యకర్తలందరూ తప్పనిసరిగా బ్యాడ్జీలు ధరించి వుండాలి. పసుపురంగు శాలువా ధర్మానుష్ఠానాల మహత్యానికి ప్రతీక. అవి ధరించి రావలసినదిగా సూచన ఇవ్వాలి. కొన్ని శాలువాలను శాఖ సిద్ధంగా వుంచుకొని అవి లేని విశిష్ట వ్యక్తులకు ధరింపచేయాలి.
- ✤ యజ్ఞం చివరలో ఆరతి అందరికీ ఇవ్వబడుతుంది. యజ్ఞభస్మం కూడ అందరూ ధరించాలి. అలాగే ఘృతావ ఘ్రాణం నెయ్యి అందరి చేతులకు రాసుకొని అగ్నివైపు చూపించి వేడిచేస్తారు. హాజరైనవారు తక్కువగా ఉంటే ఒక పాత్ర సరిపోతుంది. ఎక్కువమంది గనుక వుంటే ఒకే పాత్ర వలన అధిక సమయం పడుతుంది. అలాంటి దశలో స్వయంసేవకులు వేరు వేరు పాత్రలలో ఆరతి, యజ్ఞ- భస్మం, ఘృతావఘ్రాణ నెయ్యి అందరివద్దకు చేరేలా చూడాలి ఈ విధంగా సమయం పొదుపు అవుతుంది. శాంతిపాఠం సమయంలో కలశజలం చల్లేటపుడు కూడ ఈ పద్ధతినే అనుసరించాలి. హాజరైన జనానికి అనుగుణంగా కావలసినన్ని జలపాత్రలను, చల్లే స్వయంసేవకులను ఏర్పాటు చేయాలి. మహిళలకు మహిళా స్వయంసేవకులను. పురుషులకు పురుష స్వయం సేవకులను ఏర్పాటు చేయాలి. రక్షాసూత్రం కట్టవలసిన సమయంలో మహిళలకు మహిళా స్వయంసేవకులు, పురుషులకు పురుష స్వయం సేవకులు కట్టాలి.

## మండప నిర్మాణం

1) మండపాన్ని ఆకర్షణీయంగా తయారుచేయాలి. మామిడి, నేరేడు, అశోక మొదలయిన త్వరగా వాడిపోని ఆకుల తోరణాలు, అరటి బోదెలు, ఆ ఋతువులో లభించే రంగు రంగుల పూలు, చిన్న చిన్న ఫలాలు మొదలయిన వాటిని తోచిన విధంగా అలంకరిస్తే మండపానికి అసాధారణ శోభలు ఒనగూడుతాయి. శ్రమదానంతో ఈ వస్తువులను సులభంగానే సేకరించవచ్చు విభిన్న రకాల చెట్ల ఆకులను క్రమబద్ధంగా కట్టడం వలన ఇంకా నయనానందరకంగా వుంటుంది. తామర ఆకులు, చామ ఆకులు కూడ శోభనిస్తాయి. గడ్డిపరక గడ్డలు, జామ, కాకర,

టొమాటా, దొండ, దోస మొదలయిన వాటిని ఆకులమధ్య గుచ్చితే మండపం శోభాయమానంగా వుంటుంది.

2) నగరాలలో వనసంపద దొరకడం కష్టం. అక్కడ రంగురంగుల వస్త్రాలు, వెదురు ద్వారాలు, అలంకరణలపై వస్త్రాలు కప్పడం లాంటివి చేయవచ్చు. జెండాలు, మారేడు ఆకులు, పూల ఆకారంలో రంగు కాగితాలను కత్తిరించి తోరణాలుగానో, మరే ఇతర పద్ధతులతో అలంకరించవచ్చు. అద్దాలపై అంటించిన చిత్రాలు, ఆదర్శవాక్యాల బ్యానర్లు క్రమబద్ధంలో కట్టడం వలన శోభ ఇంకా ఎక్కువవుతుంది.

3) యజ్ఞవేదిక నాలుగువైపులా రంగులతో ముగ్గులు, డిజైన్లు వేసి అందంగా తయారుచేయవచ్చు, డ్రాయింగు పరికరాలతో తయారుచేస్తే పూజాస్థలం ఆకర్షణీయంగా వుంటుంది. ట్రేసింగ్ నమూనాల ద్వారా ముగ్గులు, రంగులతో అలంకరణ చేయవచ్చు.

4) యజ్ఞమండపమే కాకుండా కార్యక్రమాలు జరిగే అన్నిచోట్లా జెండాలు, తోరణాలతో అలంకరించాలి.

5) పొడుగాటి కర్రలకు పెద్ద పెద్ద జెండాలు కట్టాలి. రేకుతో తయారుచేసిన చిన్న, పెద్ద కాగడా స్టెన్సిల్స్ అన్ని శాఖల వద్ద వుంచాలి. జెండాల రంగు వెలిసిపోయినపుడు రంగుతో పాటు కాగడా గుర్తులను గూడ వేయడానికి వీలవుతుంది.

6) యజ్ఞమండప భూమి ముందే సమతలం చేసి పేడనీళ్ళు చల్లి శుభ్రంగా వుంచుకోవాలి. మండపం భూమికి 6 నుండి 8 అంగుళాల ఎత్తున వుండేటట్లు చూసుకోవాలి.

7) యజ్ఞకుండములు భూమిలో తవ్వవలసిన అవసరం లేదు. భూమి మీద తయారుచేయవచ్చు. భూమి నుండి మెట్ల ఎత్తు మధ్య స్థలం హవన సామాగ్రికి సరిపోతుంది. కుండములను ఇటుకలతో కూడ కట్టవచ్చు. అయితే ఇటుకల కుండం అంత శోభనివ్వదు. అందువలన 2 లేదా 3 అంగుళాలు లావున మట్టికుండములు కట్టాలి.

8) చెక్కతో చేసిన నమూనాలో అచ్చులు పోస్తే కుండములు త్వరగా సరియైన కొలతల, ఆకారంలో సుందరంగా వుంటాయి. తాపీమేస్త్రికి పని తెలిసివుండకపోతే

కుండములు అనేక సైజులలో అస్తవ్యస్తంగా తయారవుతాయి. అందువలన ప్రతిశాఖ వద్ద కుండములు తయారుచేసే నమూనాలు తప్పకుండా వుండాలి.

9) యజ్ఞశాల నాలుగువైపులా కుక్కలు లాంటి జంతువులు ప్రవేశించకుండా తాడు లేదా వెదురుకర్రలతో దడి కట్టాలి. యజ్ఞము పూర్తయినపుడు ఒకే ద్వారం తెరచి వుండాలి. అపుడు రక్షణ వ్యవస్థ సులువుగా వుంటుంది.

10) ఒక కుండము యజ్ఞశాల 8 అడుగుల వెడల్పు, 8 అడుగుల పొడవు వుండాలి. సౌకర్యాన్ని బట్టి ఒకటి – రెండు అడుగులు పెంచవచ్చు. ఒక కుండము యజ్ఞశాలకు నాలుగు స్థంభాలు చాలు. కింద, పైన బిగించి కట్టడం వలన అటు ఇటు ఊగకుండా వుంటుంది. స్తంభాలకు రంగుల గుడ్డలు చుట్టడం వలన సుందరంగా తయారవుతుంది. ఆకులతో కూడ ఆ పని చేయవచ్చు. పంచకుండీ, నవకుండీల యజ్ఞశాలలు పెద్దవిగా వుంటాయి. బయట 12 స్తంభాలు, లోపల నాలుగు స్తంభాలు పెట్టవలసి వుంటుంది. పంచకుండీ యజ్ఞశాల సాధారణంగా 18×18 అడుగులు, నవకుండీ యజ్ఞశాల 24×24 అడుగుల స్థలం కావాలి. మధ్యలో నాలుగు స్తంభాలు 6×6 లేదా 8×8 అడుగులతో పాతాలి. మండపం 9 నుండి 15 అడుగుల ఎత్తున వుండాలి.

11) కుండముల సంఖ్య పెంచే ఆలోచన చేయవద్దు. సాధారణ కార్యక్రమాలకు ఒక కుండం సరిపోతుంది. పాల్గొనేవారి సంఖ్య ఎక్కువగా వుంటే పంచకుండీ, లేదా నవకుండీ యజ్ఞశాల ఏర్పాటు చేయవచ్చు. చాలా ఎక్కువ కుండముల యజ్ఞము చేయరాదు.

12) మూడు మెట్లకు మూడురంగులు వేయాలి. క్రింది మెట్టుకు నలుపురంగు, మధ్య ఎరుపురంగు, పై మెట్టుకు తెలుపు రంగు వెయ్యాలి. మూడు మెట్లూ కూడ సమానమైన ఎత్తు, వెడల్పులో వుండాలి. లోపల ఒక అడుగు పొడవు, ఒక అడుగు వెడల్పు వుంటే సరిపోతుంది. దీనికి ప్రతి మెట్టుకు రెండు అంగుళాల వెడల్పు, పొడవు వుండాలి. క్రింది మెట్టును ఆనుకొని నీళ్ళు నింపడానికి ఒక సన్నటి కాలువలాగా తయారు చేయాలి.

# యజ్ఞకర్తలకు నియమాలు

ఆహుతి ఇచ్చే సమయంలో హవనం చేసే ప్రతి ఒక్కరు ఈ క్రింది విషయాలను గుర్తుంచుకోవాలి.

1) మధ్యమవేలు, ఉంగరపు వేలితో హవన సామాగ్రి తీసుకొని బొటనవేలి సహాయంతో యజ్ఞకుండములో వదలాలి.

2) అందరూ బాసింపట్లు వేసుకొని నిటారుగా కూర్చోవాలి.

3) ఆహుతులు కుండములోనే వెయ్యాలి. సగం, సగం బయటపడేటట్లు లోపల వెయ్యకూడదు.

4) అందరూ ఒకే సమాన స్వరంతో మంత్రం చెప్పాలి. కొంతమంది పెద్దగా, కొంతమంది చిన్నగా, కొంతమంది ముందు, కొంతమంది వెనుక చెప్పకూడదు. అందరి సమ్మిళిత స్వరం ఒకరే చెబుతున్నట్లుగా భ్రమ కలిగించాలి.

5) స్వాహా చెప్పినపుడు అందరూ కలిసి ఒకేసారి ఆహుతి వెయ్యాలి. ఒకరు ముందు, ఒకరు వెనుక వెయ్యకూడదు.

6) నేతి హవనం చేసేవారు స్రువ పాత్రతో నెయ్యి తీసుకునేటపుడు పీఠాన్ని నేతిపాత్ర అంచుకు తుడిచి తీసుకోవాలి. అప్పుడు మెట్ల మీద చుక్కలు పడకుండా వుంటాయి.

7) నేతి ఆహుతి ఇచ్చిన తరువాత స్రువను వెనక్కు తీసుకునేటపుడు ఒక నేతి చుక్కను ప్రణీతి పాత్రలో విదిలించి **"ఇదం గాయత్ర్యైః ఇదం న మమ"** అని చెప్పాలి.

8)హవనం చేసేవారికి పసుపురంగు శాలువా వుంటే ఉత్తమం.

9) యజ్ఞశాలలో యజ్ఞసంబంధమైన అవసరమైన మాటలను సైగలు లేదా అతి తక్కువ మాటలలో మాట్లాడాలి. పనికిరాని మాటలు అసలు మాట్లాడకూడదు.

10) స్నానం చేయకుండా, కాళ్ళు కడుక్కోకుండా యజ్ఞశాలలో ప్రవేశించరాదు. ఉతికిన వస్త్రములు ధరించాలి.

11) మల, మూత్ర విసర్జనతో ఏకాగ్రతకు భంగం కలిగించరాదు. పిల్లలను, పసిపిల్లలను యజ్ఞశాలలోకి తీసుకురాకూడదు.

12) యజ్ఞంలో కూర్చునేవారు ధోవతి, చీర ధరించాలి. పంజాబీ మహిళలలో స్వాభావికంగా పైజమా ధరించుట వలన వారికి మినహాయింపు ఇవ్వబడింది.

## అగ్ని నుండి రక్షణ

హవన కుండము అగ్ని విషయంలోను, ఆరతి దీపాల విషయంలోను అవసరమైన జాగ్రత్త వహించకపోతే అప్పుడప్పుడు అగ్ని ఇతర వస్తువులకు అంటుకొని కొన్ని వస్తువులు కాలిపోతాయి. అలాంటి దశలో అపశకునమని, గాయత్రీమాత కోపగించుకున్నదని భావించి దు:ఖిస్తారు. కాని వాస్తవానికి అలాంటిదేమి వుండదు. దానికి సంబంధించిన వ్యక్తుల అజాగ్రత్తకు దండన మాత్రమే. అందువలన యజ్ఞ నిర్వాహకులు ముందుగానే ప్రతి కుండము వద్ద పూర్తి జాగ్రత్తను పాటించాలి.

1) యజ్ఞశాల పైకప్పు పూర్ణాహుతి సమయంలో వేయబడిన కురిడీల నుండి పైకి లేచే నిప్పురవ్వలు తాకకుండా వుండేంత ఎత్తులో వుండాలి.

2) ఆరతి సమయంలో దీపాల నుండి వస్త్రాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వేగంగా ఆరతి తిప్పకూడదు. త్రిప్పితే అది కొండెక్కుతుంది.

3) పూర్ణాహుతి సమయంలో అగ్ని ప్రచండంగా వుంటుంది. దగ్గరలో వున్న కలశాలు, యజ్ఞపాత్రలు దూరంగా జరపాలి. పచ్చివక్కలు లేదా కొబ్బరి కురిడీలు మాత్రమే పూర్ణాహుతిలో వెయ్యాలి.

4) యజ్ఞం సమాప్తమైన తరువాత కూడా కుండముల నుండి నిప్పురవ్వలు చుట్టుపక్కల వున్న వస్తువుల మీద పడి అంటుకోవచ్చును. అందువలన అగ్ని పూర్తిగా శాంతపడేవరకు కాపలావారిని పెట్టాలి.

## యజ్ఞకార్యాలకు కావలసిన వస్తువులు

**1) ధాతు పాత్రలు :** హవన సామాగ్రికి 8 చిన్న పళ్ళెములు, నేతి ఆహుతులకు ఒక గిన్నె, చిన్నగ్లాసు, మూతలతో జలకలశాలు-3, దీపం కోసం కుంది, అరతికి ఒక పళ్ళెము, 9 పంచపాత్రలు, 9 చెంచాలు, ఒక ఇత్తడి బకెట్టు. హవన సామాగ్రి కోసం ఒక నేతిపాత్ర (గిన్నె), పూజావస్తువులు పెట్టడానికి, సేకరించడానికి రెండు పెద్ద తాంబూలం పళ్ళెములు, పూజావస్తువులు వెయ్యడానికి ఒక చిన్నపళ్ళెము, ఒక నీళ్ళగ్లాసు, ఒక ధూపదానం పళ్ళెం

**2) ఆరతి సామాను :** శంఖం, ఘంట కంచుఘంట, మంజీరా మొదల యినవి.

**3) కలశం :** రంగు వేయబడిన పెద్ద మట్టి కలశం. వస్త్రంలో చుట్టిన కొబ్బరికాయ, కలశం క్రింద వేయడానికి వస్త్రము, కలశంలో పెట్టడానికి మామిడి ఆకులు, కంఠానికి రక్షాసూత్రం.

**4) కాష్ఠపాత్రలు :** ప్రణీతా, ప్రోక్షణి, స్రువ, స్రుచి మరియు స్ప్రేయ్ ప్రతికుండీ వద్ద ఒక్కొక్క విసనకర్ర.

**5) ఆసనాలు :** యజ్ఞకర్తలకు, ఒకటి కార్యప్రముఖునికి, ఒక బల్ల, దీపం వుంచడానికి గాజుగ్లాసు, గాయత్రీమాత, యజ్ఞపురుషుడు, కాగడా చిత్రపటాలు, బల్లమీద వేయడానికి పసుపురంగు వస్త్రం.

**6) పూజా వస్తువులు :** బియ్యం, కుంకుమ, సాంబ్రాణి కడ్డీలు, వత్తులు(పత్తి), అగ్గిపెట్టె, కర్పూరం, చందనం, పూలు సాధ్యమైనన్ని ఎక్కువగా నైవేద్యం, రక్షాసూత్రం, స్విష్టకృతం కోసం తీపిపదార్థం, పూర్ణాహుతి కోసం పచ్చివక్కలు లేదా ఎండుకొబ్బరి కురిడీలు, ఆరతికోసం పిండిదీపాలు, నేతితో కూడిన వత్తులు అయిదు లేదా అధిక సంఖ్యలో, యజ్ఞోపవీతాలు. (హాజరైన వారిని బట్టి), ఆవుపాలు, పెరుగు, నెయ్యి, పంచదార, తులసి దళాలు (పంచామృతం కోసం). ఇవి ఒక కుండీ యజ్ఞం కోసం పంచకుండీ లేదా యజ్ఞమునకు ఈ అనుపాతంలో ఏర్పాటు చేసుకోవాలి.

7) అయిదు 2×2 అడుగుల సైజు గల బల్లలు, వాటిమీద కప్పడానికి వస్త్రం, 5 కలశాలు, 5 ఎర్ర వస్త్రంలో చుట్టిన కొబ్బరికాయలు, ఒక బల్ల, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ నలుపు రంగులు. కలశయాత్ర కోసం పరిస్థితులను బట్టి కలశాలు

ఆసనాలు, పంచపాత్రలు, చెంచాలు, కాష్ఠపాత్రలు, హవన సామాగ్రికి చిన్న పళ్ళెములు, ఇవన్నీ కుండముల సంఖ్యను బట్టి ఏర్పాటు చేసుకోవాలి.

## శాఖలన్నింటి వద్ద ఉండవలసిన వస్తువులు

**1) యజ్ఞమండప ఉపకరణాలు :** పైకప్పు గుడ్డ, అంచులకు వేలాడదీసే కుట్టులాంటి వస్త్రం, నాలుగు వెదురు స్థంభాలు పైన కట్టడానికి వెదురుబద్దలు, క్రింద కట్టడానికి వెదురు చెక్కలు, వాటిమీద కప్పడానికి వస్త్రం.

2) కుండములు తయారుచేయడానికి ఫ్రేములు

3) యజ్ఞంలో ఉపయోగించే అయిదు కాష్ఠపాత్రలు

4) 9 పంచపాత్రలు, చెంచాలు, 8 చిన్న పళ్ళెములు, ఒక నెయ్యిగిన్నె, బల్లలు, వాటిపై కప్పే వస్త్రము, మట్టికలశాలు, మూతతో కూడిన రాగి కలశాలు, దీపం కోసం గాజుగ్లాసు, కుంది, గాయత్రి, గురుదేవులు, మాతాజీల చిత్రపటాలు, ఆరతి పళ్ళెము, పూజాసామాన్ల కోసం మరికొన్ని పళ్ళెములు, పుష్పాంజలి సమర్పించడానికి తాంబూలం పళ్ళెములు, అగ్నిజాగ్రత్తల కోసం పటకారు. విసనకర్రలు, పంచామృత పాత్ర, వితరణకు చెంచా

చేతులు తుడుచుకోవడానికి తువ్వాలు (టవల్), పుష్పగుచ్ఛాలు, శంఖం, గంట, కంచుగంట, సామానులు వుంచడానికి పెద్ద పళ్ళెము, ఒక గ్లాసు, 12 అసనాలు, హవన విధి పుస్తకాలు.

**5) సంగీత ఉపకరణాలు:** హార్మోనియం, తబలా, డోలు, మంజీరా మొదలయినవి.

6) సంకల్ప పుస్తకాలు 100

7) గుడ్డ, కాగితం, ప్లాస్టిక్‌తో చేసిన జెండాలు, పెద్ద జెండాలు, పసుపురంగు వస్త్రం మీద ముద్రించిన కాగడా జెండాలు.

8) ఆదర్శ వాక్యాల బ్యానర్లు, పెద్ద చిత్రపటాలు

9) అమ్మకానికి హవన సామాగ్రి అగరుబత్తీలు, చిన్నసైజులో సమిధలు

10) చందనం, చందనానికి గిన్నె, పసుపు, గులాబీరంగులు జన్మదినం, వివాహదినోత్సవం, సంస్కారాలు, పండుగలు మరియు ఇతర కార్యక్రమాలకు ఎన్నో వస్తువులు అవసరమవుతూ వుంటాయి. అందువలన వాటిని శాఖలు అందుబాటులో వుంచితే యజ్ఞకర్తలకు అటు ఇటు వెతుక్కోవలసిన అవసరం వుండదు. వీటి ఖర్చును వినియోగదారుల నుండి తీసుకోవచ్చు. ప్రతి కార్యక్రమం తరువాత వస్త్రాలను ఉతికించి రంగు వేయించుకోవాలి.

**యజ్ఞంలో మిగిలిన ధనం :** ఈ కార్యక్రమాలలో మిగిలిన ధనంతో శాఖకు కావలసిన ప్రచార సామాగ్రి వ్యవస్థను ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేయాలి.

యుగనిర్మాణ శాఖ తమ ప్రాంతంలో ఒక చిన్న శాంతికుంజ్ నమూనాగా తయారై తమ సమీప ప్రాంతాలను స్వయంగా ప్రభావితం చేయాలి. అందువలన శాఖవద్ద అవసరమైన ఉపకరణాలుగా వుండాలి. (1) సంచార గ్రంథాలయం (2) చిత్ర ప్రచురణ యంత్రం (3) మైకుసెట్టు (4) యజ్ఞ ఉపకరణాలు (5) సంగీత ఉపకరణాలు (6) టేపు రికార్డర్ (7) వీడియో ప్రదర్శన ఉపకరణాలు. ఈ ఏడు సాధనాలు వుంటే ఉత్సాహవంతులైన కార్యకర్తలు తమ ప్రాంతంలో సహజంగానే సంఘటితమై, జాగృతినొంది నవనిర్మాణ ప్రవృత్తులను పెంచే సంకల్పం చేస్తారు. తరువాత శాఖ భవన నిర్మాణము. ఇది జ్ఞానమందిరం, ఉపాసన లేదా కార్యాలయం, సత్సంగం, పాఠశాల, గ్రంథాలయం మొదలయిన అన్ని ప్రయోజనాలను తీర్చేదిగా వుండాలి. రెండు గదులు సామానులు పెట్టడానికి, కార్యకర్తలు వుండడానికి ఏర్పాటు చేసుకోవాలి. ఈ సాధనాలన్నీ కావాలనుకున్న కార్యకర్తలు వుండడానికి ఏర్పాటు చేసుకోవాలి. ఈ పెద్ద పెద్ద కార్యక్రమాల ఉద్దేశ్యం కేవలం దేవపూజ మాత్రమే కాదు. జనజాగరణ కోసం అతి శ్రేష్ఠమైన వస్తువులను ఏర్పాటు చేసుకోవడం కూడా. అప్పుడే కార్యక్రమం సార్థకమవుతుంది. బాధ్యత గల వ్యక్తులు చేసే ఆరోపణలు – యజ్ఞాలలో పండితుల దోపిడీ, అవాంఛనీయ ప్రవృత్తుల పోషణ, దుబారా ఖర్చు మొదలయినవి నిజమే అని భావించాలి. వాజపేయ యజ్ఞాలు దేశ, ధర్మ, సంస్కృతీ పునరుత్థాన ప్రణాళికగా చెప్పవచ్చు. వాటిని వాజపేయ యజ్ఞాలలో లెక్కించవచ్చు.

## గాయత్రీ యజ్ఞము – ఉపయోగం – ఆవశ్యకత

భారతీయ సంస్కృతి పుట్టిల్లు జ్ఞాన గంగోత్రి గాయత్రి. భారతీయ ధర్మానికి తండ్రి యజ్ఞము. గాయత్రి మంచి ఆలోచనలకూ, యజ్ఞం మంచి కార్యాలకు ప్రతీకలు. ఈ రెండింటి సమ్మిళిత స్వరూపమే సద్భావనలు మరియు సత్ప్రవృత్తులను వ్యాపింపజేస్తూ విశ్వశాంతి, మానవ కల్యాణానికి దోహదం చేస్తుంది. ప్రాణికోటి కల్యాణం సంభవమవుతుంది.

యజ్ఞం అనే పదానికి మూడు అర్థాలున్నాయి (1) దేవపూజ (2) దానం (3) సంఘటీకరణం. సంఘటీకరణం అంటే సమితి, వ్యవస్థ అని అర్థము. యజ్ఞ

ప్రముఖ ఉద్దేశ్యం ధార్మిక ప్రవృత్తులు కలిగిన వారిని సత్ప్రయోజనాల కోసం సంఘటిత పరచడం. ఆ యుగంలో సంఘశక్తియే ప్రముఖమైనది. పరాజితులైన దేవతలు తిరిగి విజయం సాధించాడానికి ప్రజాపతి వారి వేరు వేరు శక్తులను ఏకం చేసి సంఘశక్తి రూపంలో దుర్గామాతను సృష్టించాడు. ఆమె ద్వారా వారి రోజులు మారాయి. ఆపదలు దూరమయ్యాయి. మానవజాతి సమస్యలు సామూహిక శక్తి మరియు సంఘబద్ధత ద్వారానే పరిష్కరింపబడతాయి. ఒంటరివారు, అసంఘటిత ప్రజలను బలహీనులుగా, స్వార్థపరులుగా పరిగణింపబడతారు. గాయత్రీ యజ్ఞాల వాస్తవిక ప్రయోజనం సార్వజనిక రూపంలో, ప్రజలు సహకారంతో చేస్తేనే లభిస్తుంది.

యజ్ఞ తాత్పర్యం – త్యాగం, బలిదానం, శుభకర్మ. మన ప్రియమైన ఖాద్య పదార్థాలను, విలువైన పౌష్ఠిక సుగంధ ద్రవ్యాలను అగ్ని, వాయువుల మాధ్యమంగా సమస్త విశ్వకల్యాణం కోసం యజ్ఞం ద్వారా వ్యాపింపజేయడం జరుగుతుంది. వాయు శుద్ధి వలన ఆరోగ్యవర్ధక శ్వాస అందరికి లభిస్తుంది. హవనం చేసిన పదార్థాలు వాయురూపంలో మారి ప్రాణులన్నింటికి లభించి, వాటి ఆరోగ్యవృద్ధిలో, రోగనివారణలో సహకరిస్తాయి. యజ్ఞకాలంలో ఉచ్చరించే వేదమంత్రాల పవిత్రధ్వని ఆకాశంలో వ్యాపించి ప్రజలు అంత: కరణాలను సాత్వికంగా, శుద్ధంగా చేస్తాయి. ఈ విధంగా కొంచెం ఖర్చు, కొంచెం ప్రయత్నంతో యజ్ఞకర్తల ద్వారా ప్రపంచానికి గొప్ప సేవ జరుగుతుంది.

వ్యక్తిగత ఉన్నతి. సామాజిక ప్రగతి అంతా సహకారం, త్యాగం పరోపకారం మొదలయిన ప్రవృత్తుల మీద ఆధారపడి ఉంటుంది. తల్లి తన రక్తమాంసాలతో ఒక భాగాన్ని నూతన శిశునిర్మాణానికి త్యాగం చేయడం, ప్రసవవేదన భరించడం, తన శరీరాన్ని పిండి పాలు ఇవ్వడం, పాలన–పోషణ కష్టాలు భరించడం, నిస్వార్థభావనతో ఇవన్నీ చేయకపోతే మనిషి జీవనధారణం చేయడం సంభవం కాదు. అందువలన మనిషి జన్మ యజ్ఞభగవానుడి ద్వారా లేదా యజ్ఞం ద్వారానే సంభవిస్తుంది. గీతాకారుడు ఈ సత్యాన్ని వివరిస్తూ ఈ విధంగా చెప్పాడు. ప్రజాపతి యజ్ఞాన్ని మనిషితో జతపరచి సోదరునిలాగా సృష్టించాడు. ఒకరినొకరు అభివృద్ధి పరచుకొంటూ వుండే వ్యవస్థను కూడ ఏర్పాటు చేశాడు.

యజ్ఞ భగవానునితో మనిషి తనకు తాను జోడింపబడకపోతే, శారీరక అసమర్థత, బలహీనతల కారణంగా ఇతర పశువుల వలె ఎప్పుడో తన ఆస్తిత్వాన్ని కోల్పోయేవాడు. మనిషి ఇప్పటివరకు ఎంత అభివృద్ధి చెందినా అతని యజ్ఞ భావనలే అందుకు కారణం ఇకముందు కూడ ప్రగతి సాధించాలనుకుంటే అదే ఆధారంగా ముందుకు సాగాలి.

ప్రకృతి స్వభావం యజ్ఞపరంపరకు అనుగుణంగా వుంటుంది. సముద్రం మేఘాలకు ఉదారంగా నీటినిస్తాయి మేఘాలు వాటిని ఒకచోట నుండి మరోచోటుకు మోసుకెళ్ళి వర్షింపజేసే శ్రమను భరిస్తాయి. నదులు, కాలువలను ప్రవహింపచేసి భూమిని తడిపి, ప్రాణుల దాహాన్ని తీరుస్తాయి. వృక్షాలు, వనస్పతులు తమ ఆస్తిత్వ ప్రయోజనాన్ని ఇతరులకే ఇస్తాయి. పూలు, పళ్ళు కూడ ఇతరుల కోసమే జీవిస్తాయి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, వాయువు, మొదలయిన వాటి పనితనంతమ స్వలాభం కోసం కాక ఇతరుల కోసమే ఉద్దేశింపబడినవి. శరీరంలోని ప్రతిభాగమూ తమ స్వంత ప్రయోజనాల కోసం కాక సమస్త శరీర ప్రయోజనం కోసం పనిచేస్తాయి. ఈ విధంగా ఎటువైపు దృష్టి సారించినా ఈ సృష్టిలో స్థిరమైన వ్యవస్థ ఏదైనా వుంటే అది యజ్ఞ ప్రవృత్తుల మీదే ఆధారపడి వుందని స్పష్టమవుతుంది. దీనిని తొలగిస్తే అందం అంతా వికృతంగాను, ప్రగతి అంతా వినాశనంగాను పరిణమిస్తాయి. యజ్ఞమే సంసార చక్ర ఇరుసు అని ఋషులు చెప్పారు. ఇరుసు విరిగిపోతే బండి ముందుకు సాగడం కష్టం.

## యజ్ఞ విజ్ఞానము

మంత్రాలలో అనేక శక్తుల ప్రవాహం నిండి వున్నది. ఏదో ఒక స్వర విన్యాసంతో శబ్ద రచన చేస్తే అనేక రాగాలు మ్రోగుతాయి. వాటి ప్రభావం వినేవారి మీద అనేకరకాలుగా వుంటుంది. అదేవిధంగా మంత్రోచ్చారణతో కూడ ఒక ప్రత్యేక విధమైన ధ్వని తరంగాలు బయలుదేరుతాయి. వాటి భారీ ప్రభావం విశ్వమంతా వ్యాపించివున్న ప్రకృతి మీద, సూక్ష్మ జగత్తుమీద ప్రాణుల సూక్ష్మ, స్థూల శరీరాల మీద పడుతుంది.

యజ్ఞం ద్వారా శక్తివంతమైన తత్వాలు వాయుమండలంలో వ్యాపిస్తాయి.

వాటివలన వాయుమండలంలో తిరిగే అసంఖ్యాక రోగ కీటకాలు నశించిపోతాయి. డి.డి.టి., ఫినాయిలు మొదలయిన వాటిని చల్లడం, రోగ విముక్తికి మందులు, సూదుల కన్నా ఎక్కువ ప్రయోజనం కలిగే ఉపాయం యజ్ఞము. సాధారణ మరియు మహామారి రోగాల నుండి విముక్తి పొందడానికి యజ్ఞము ఒక సామూహిక ఉపాయం. మందులలో పరిమిత ప్రాంతం మరియు పరిమిత వ్యక్తులను రోగాల నుండి కాపాడే శక్తి వుంటుంది. అయితే యజ్ఞవాయువు సర్వత్రా వ్యాపిస్తుంది. ప్రయత్నం చేయని ప్రాణులను కూడ రక్షిస్తుంది. మనుషులే కాకుండా పశు–పక్షులు, కీటకాలు మరియు వృక్ష వనస్పతుల ఆరోగ్యాన్ని కూడ యజ్ఞం రక్షిస్తుంది.

యజ్ఞశక్తి మానవుని అంత:కరణంలో దైవత్వాన్ని నింపుతుంది. యజ్ఞాలు జరిగే చోట భూమి, సుసంస్కారాల ప్రభావాన్ని తనలో దాచుకుంటుంది. అక్కడకు వెళ్ళేవారందరి మీద దీర్ఘకాలం వరకు ఆ ప్రభావం చూపుతుంది. ప్రాచీన కాలములో పెద్ద పెద్ద యజ్ఞాలు జరిగిన ప్రాంతాలే పుణ్యక్షేత్రాలు, తీర్థాలుగా ఆవిర్భవించాయి. యజ్ఞాలు జరిగే గృహాలు, ప్రాంతాలు కూడ చిన్న చిన్న తీర్థాలుగా తయారవుతాయి. అక్కడకు వచ్చిన వారి మనోభూమి ఉన్నతంగా, సంస్కారవంతంగా వికసిస్తుంది. వారిని సంస్కారవంతులుగా చేయడానికి యజ్ఞవాతావరణమే బాగా ఉపయోగ పడుతుంది.

యజ్ఞీయ ధర్మకార్యాలలో పాలుపంచుకునే వారి ఆత్మపై ఆవరించిన మాలిన్యం దూరమవుతుంది. ఫలితంగా వారిలో ఈశ్వర ప్రకాశం వేగంగా జాగృతమవుతుంది. యజ్ఞంవలన ఆత్మలో బ్రాహ్మణ తత్వం, ఋషితత్వం రోజు రోజుకూ వృద్ధిచెందుతుంది. ఆత్మను పరమాత్మతో కలిపే పరమలక్ష్యం సరళంగా మారుతుంది. విరిగిన ఇనుప ముక్కలను వెల్డింగు ద్వారా అగ్ని తిరిగి అతికిస్తుంది. అదేవిధంగా ఆత్మ, పరమాత్మలను జోడించి, ఏకంచేసే కార్యాన్ని యజ్ఞాగ్ని నిర్వహిస్తుంది. బ్రాహ్మణత్వం యజ్ఞం ద్వారానే సిద్ధిస్తుంది. అందువలన బ్రాహ్మణత్వాన్ని సిద్ధింపజేసుకోవడం కోసం జీవితంలో మూడవవంతు భాగాన్ని యజ్ఞకర్మల కోసం వినియోగించాలి. ప్రజల అంత:కరణాలలో నీచ ప్రవృత్తులను తొలగించి, బ్రాహ్మణ ప్రవృత్తులను వృద్ధి పరచడానికి వాతావరణంలో యజ్ఞశక్తిని నింపాలి.

విధిపూర్వకంగా చేసే యజ్ఞాల మానసిక దోష-దుర్గుణాలను విసర్జించి సద్భావనలను అభివృద్ధి పరుస్తాయి. కామం, క్రోధం, లోభం, మోహం, మద, మాత్సర్యం, ఈర్ష్య, ద్వేషం, పిరికితనం, అనాచారం, సోమరితనం, ఆవేశం సంశయం మొదలయిన ఉద్వేగాల చికిత్స కోసం యజ్ఞం ఒక విశ్వసనీయ పద్ధతి. శరీరంలో అసాధ్యమైన రోగాల నివారణ కూడ దీనివలన జరుగుతుంది.

అగ్నిహోత్రం వలన భౌతిక ప్రయోజనం కూడ వుంది. మల, మూత్రాలు, శ్వాస మరియు పరిశ్రమల ధూళితో వాయువు కలుషితం అవుతుంది. కలుషిత వాయువు రోగాలకు కారణం అవుతుంది. వాయువు ఎంత కలుషితమైతే అంత  శుద్ధి కూడా జరగాలి. యజ్ఞముల వలన వాయుశుద్ధి జరుగుతుంది. ఈ విధంగా అందరికి ఆరోగ్య రక్షణ కూడ జరుగుతుంది.

వివిధ ప్రయోజనాలకోసం, వివిధ కోరికల కోసం, అనేక విధానాలతో అనేక విశిష్ట యజ్ఞాలు కూడ చేయవచ్చు. దశరథుడు పుత్రకామేష్ఠి యజ్ఞం చేసి నలుగురు ఉత్కృష్టమైన సంతానాన్ని పొందాడు. అగ్ని పురాణంలోను, ఉపనిషత్తులలోను వర్ణించిన పంచాగ్ని విద్యలో ఈ రహస్యాలు చాలా విస్తారంగా ఇవ్వబడ్డాయి. విశ్వామిత్రుడు మొదలైన ఋషులు ప్రాచీనకాలంలో అసురత్వ నివారణకు పెద్ద పెద్ద యజ్ఞాలు నిర్వహించేవారు. రామలక్ష్మణులు అలాంటిదే ఒక యజ్ఞానికి సంరక్షకులుగా వెళ్ళవలసి వచ్చింది. లంక యుద్ధం తరువాత కృష్ణుడు రాముడు పది అశ్వమేథ యజ్ఞాలు చేశారు. మహాభారత యుద్ధం తరువాత కృష్ణుడు కూడ పాండవుల చేత ఒక పెద్ద యజ్ఞం చేయించాడు. యుద్ధం ద్వారా కలిగిన విక్షోభాలతో భీతిల్లిన వాతావరణంలో అసురత్వానికి సమాధానమే ఈ యజ్ఞ లక్ష్యం. ఆకాశ వాతావరణంలో అసురత్వం పెరిగినపుడు దానికి చికిత్స యజ్ఞ ప్రయోజనాలు తప్ప మరే ఉపచారాలు చేయజాలవు. ప్రస్తుతం గడచిన రెండు ప్రపంచ యుద్ధాల కారణంగా సాధారణ ప్రజలలో స్వార్థం బాగా పెరిగిపోవడం వలన వాతావరణంలో మరల విక్షోభం తలెత్తింది. దానికి సమాధానంగా యజ్ఞీయ ప్రక్రియను పునరుజ్జీవింపజేయడం నేటి పరిస్థితులలో ఇంకా చాలా అవసరం.

## యజ్ఞీయ ప్రేరణలు

యజ్ఞ కార్యక్రమాలలో ప్రపంచ లౌకిక సుఖ సమృద్ధికి విజ్ఞాన సమ్మతమైన పరంపర, దేవశక్తుల ఆవాహన – పూజలు మంగళమయ కార్యంతో పాటు లోకశిక్షణ సామాగ్రి కూడ ఎక్కువ మోతాదులో నిండివుంటుంది. చిన్న పిల్లలకు రంగు గోలీలు చూపించి లెక్కించడం ఏవిధంగా నేర్పుతామో, ఆదే విధంగా యజ్ఞ దృశ్యాన్ని చూపించి జీవన ప్రధాన నీతి యజ్ఞ భావనలతో నిండాలని తెలియజేయవచ్చు. మనం యజ్ఞ కార్యాలలో నిమగ్నమై, పరమార్ధ పరాయణులం కావాలి. జీవితాన్ని యజ్ఞ పరంపరలో నియోగించాలి. మన జీవితం యజ్ఞంతో సమానమైన పవిత్రంగా, చురుకుగా, ప్రకాశవంతంగా వుండాలి. గంగాస్నానంతో ఏ ప్రకారంగా పవిత్రత, శాంతి, చల్లదనం, ఆర్ధ్రతలను హృదయంగమం చేసుకునే ప్రేరణ లభిస్తుందో, అదే ప్రకారం యజ్ఞం నుండి తేజస్సు, చురుకుదనం, పరమార్ధ పరాయణత, మరియు ఉత్కృష్టతల శిక్షణ లభిస్తుంది. యజ్ఞ ప్రక్రియను జీవన యజ్ఞానికి ఒక రిహార్సల్స్‌గా చెప్పవచ్చు. నెయ్యి, చక్కెర, ఎండిన ఫలాలు, ఔషధుల లాంటి విలువైన పదార్ధాలను పదార్ధ ప్రయోజనం కోసం హోమం చేస్తాము. అదేవిధంగా మన ప్రతిభ, విద్యా, బుద్ధి, సమృద్ధి, సామర్ధ్యం మొదలయిన విశ్వమానవ చరణాలలో సమర్పించాలి. ఈ నీతిని పాటించే వ్యక్తులు సమాజమే కాకుండ స్వకల్యాణం కూడ చేసుకుంటారు. ప్రపంచంలో ఎంతమంది మహాపురుషులు, దేవ మానవులు ఉద్భవించినా వారందరూ ఇదే నీతిని పాటించారు. ఉదారత్వం, త్యాగం, సేవ మరియు పరోపకారం కోసం ముందుకు రానివారు జీవిత సార్ధక శ్రేయస్సును, ఆనందాన్ని కూడ పొందలేరు.

యజ్ఞీయ ప్రేరణల గొప్పతనాన్ని తెలియజేస్తూ ఋగ్వేదంలో యజ్ఞాగ్నిని పురోహితుడుగా చెప్పడం జరిగింది. అగ్ని ద్వారా లభించే శిక్షణల ఆధారంగా లోకం, పరలోకం రెండింటిలో కూడ మార్పు తీసుకురావచ్చు. ఆ శిక్షణలు ఈ ప్రకారంగా వున్నాయి.

(1) ఏ పదార్ధాలను అగ్నిలో హవనం చేసినా అది సంగ్రహించి తన వద్ద వుంచుకోదు. అందరి సాధారణ ఉపయోగం కోసం వాయుమండలంలో వ్యాపిస్తుంది. ఈశ్వరుడు ప్రసాదించిన శక్తులను మనం కూడ అలాగే ఉపయోగించాలి, అనే శిక్షణ

యజ్ఞపురోహితుడు ఆచరణ ద్వారా నేర్పుతాడు. మన విద్య, సమృద్ధి, ప్రతిభ మొదలయిన వాటిని మనకోసం అతి తక్కువగా ఉపయోగించుకోవాలి. ఎక్కువ భాగం జనకల్యాణ కోసం వినియోగించాలి.

(2) ఏ వస్తువు అగ్ని సంపర్కంలోకి వచ్చిన వాటిని అది తిరస్కరించదు. తన ఆత్మలో కలుపుకొని తనతో సమానంగా తయారు చేసుకుంటుంది. చిన్నవారైనా, వెనుకబడిన వారైనా, దారితప్పిన వారైనా మన సంపర్కంలోకి వచ్చినప్పుడు హృదయపూర్వకంగా ఆహ్వానించి మనతో సమానంగా తయారుచేసుకొనే ఆదర్శాన్ని పాటించాలి.

(3) అగ్ని జ్యోతిమీద ఎంత వత్తిడి పడినా క్రిందికి చూడదు. పైకే వుంటుంది. ప్రలోభం, భయాలు ఎన్ని ఎదురయినా మన ఆలోచనలు, కార్యాలు అధోగతి కాకూడదు. విషమ పరిస్థితులలో మన సంకల్పము, మనోబలం అగ్నిశిఖలాగే ఉన్నతంగానే వుండాలి.

(4) అగ్ని జీవించి వున్నంత వరకు తన ప్రత్యేకతలయిన ఉష్ణాన్ని, వెలుగును వదలదు. అదే ప్రకారం మనం కూడ మన చలనంలో వేడిని, ధర్మపరాయణతలో వెలుగును తగ్గించుకోకూడదు. జీవితాంతం శ్రామికునికిగా, కర్తవ్యనిష్ఠతో వుండాలి.

(5) యజ్ఞాగ్ని అవశేషమైన భస్మాన్ని నుదుటిపై ధరిస్తూ మానవ జీవన అంతం కూడ గుప్పెడు భస్మమే అనే విషయాన్ని నేర్చుకోవాలి. అందువలన మన అంతాన్ని గుర్తుంచుకొని జీవితాన్ని సదుపయోగం చేసుకునే ప్రయత్నం చేయాలి.

(6) తనకు లభించిన అతి తక్కువ వస్తువులను వాయురూపంలోకి మార్చి సమస్త జడ చేతన ప్రాణులకు తన-పర, మిత్ర-శత్రుభేదం లేకుండా శ్వాస ద్వారా ఈ ప్రకారం గుప్తదానం రూపంలో అందజేస్తే, వారికి ఇంత పౌష్ఠిక తత్వాలను ఎవరు దానం చేస్తున్నారో కూడ అవి పొందే వారికి తెలియదు. నిజమైన ఒక బ్రహ్మ భోజ్య పుణ్యాన్ని తక్కువ ఖర్చుతో ఎక్కువ పొందవచ్చు. యజ్ఞ కార్యక్రమాలలో సంఘటిత శక్తి, సహకారం ఐకమత్య భావనలు వికసిస్తాయి.

ప్రతి శుభకార్యము, ప్రతి పర్వము-పండుగ, సంస్కారాలు యజ్ఞంతోనే జరుగుతాయి. యజ్ఞము భారతీయ సంస్కృతికి తండ్రి. యజ్ఞము ఒక ప్రాచీనమైన, నమ్మకమైన

ప్రాచీన వైదిక ఉపాసన. ధార్మిక ఏకత మరియు భావనాత్మక ఏకత్వాన్ని తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాల సాధనను ఆశ్రయించడం అన్ని విధాల దూరదృష్టితో కూడుకున్నది.

గాయత్రీ సద్బుద్ధి తల్లి, యజ్ఞం సత్కర్మల తండ్రి. సద్భావనలు, సత్ప్రవృత్తుల అభివృద్ధికి గాయత్రీమాత, యజ్ఞపితల జంట అన్ని విధాలా విజయవంతము, సమర్ధవంతమూ అయినవి. గాయత్రీ యజ్ఞాల విధి-వ్యవస్థ చాలా సరళమైనది, లోకప్రియమైనది మరియు ఆకర్షిణీయమైనది కూడ. జగత్తులోని దుర్బుద్ధిగ్రస్తులైన ప్రజలను సంస్కరించడానికి సద్బుద్ధి దేవి గాయత్రీ మహామంత్ర శక్తి మరియు సామర్థ్యం అద్భుతము, అద్వితీయము అయినది.

నగరాలు, గ్రామాలు లేదా ప్రాంతీయ ప్రజలను ధర్మ ప్రయోజనాల కోసం సంఘటిత పరచడానికి ప్రతిచోట గాయత్రీ యజ్ఞాలు నిర్వహించాలి. సరియైన రీతిలో చేయకపోతే ఖర్చు ఎక్కువ అవుతుంది. శక్తి కూడ నాశనమవుతుంది. వివేక బుద్ధితో చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆకర్షణీయంగా చేయవచ్చు. దాని ఉపయోగం కూడ ఎక్కువగా వుంటుంది.

మన అన్ని కర్మకాండలు, ధర్మానుష్ఠానాలు, సంస్కారాలు, పండుగలలో యజ్ఞం ముఖ్యము. దాని విధి విధానాన్ని ప్రయోజనాన్ని తెలుసుకోవడం వలన అన్ని ధర్మ కార్యక్రమములకు కావలసిన అవసరాలు పూర్తవుతాయి.

లోకకల్యాణం కోసం, జన జాగరణ కోసం, వాతావరణ పరిశోధన కోసం స్వతంత్ర రూపంలో కూడ యజ్ఞాలు చేయవచ్చు.

ప్రతి భారతీయ అనుయాయులు యజ్ఞ ప్రక్రియతో పరిచయం కలిగివుండాలి. ఈ వర్ణన - వివేచనే ముందు పేజీలలో ఇవ్వబడుతోంది.

***

# II. ప్రారంభిక కర్మకాండ

కర్మకాండ వ్యవస్థ అంతా తయారయిన తరువాత సంచాలకుడు జాగ్రత్తగా వాతావరణాన్ని అనుకూలంగా తయారుచేయాలి. జయఘోష తరువాత శాంతంగా వుండమని చెప్పి కార్యక్రమాన్ని ప్రారంభించాలి. సంచాలకుడు ఆచార్యుని పనిచేసే స్వయం సేవకుడు. ఈక్రింది నియమాలతో కార్యక్రమాన్ని ప్రారంభించాలి (1) వ్యాసపీఠ నమస్కారం (2) గురువందన (3) సరస్వతి వందన (4) వ్యాసవందన.

ఆ నాలుగు కర్మకాండకు ముందు చేయవలసినవి. ఇవి సంచాలక ఆచార్యునికి మాత్రమే, యాజ్ఞికులకు కాదు. కర్మకాండ ఋషులు, మేధావుల ద్వారా అభివృద్ధి చేయబడిన జ్ఞాన- విజ్ఞానంతో సమ్మిళితమైన అద్భుత కృత్యం. ఆ పరంపరను నిర్వహించగలిగే శక్తిని పొందడానికి, ఆ స్థానాన్ని మరియు తనకు తాను సంస్కరించుకోవడానికి, అందుకు తగిన పాత్రతను పొందడానికి ఈ కృత్యాలు చెయ్యాలి.

**వ్యాసపీఠ నమస్కారం** – వ్యాసపీఠం – సంచాలకుడు ఆసనం మీద కూర్చునేటపుడు దానిని శ్రద్ధా పూర్వకంగా నమస్కరించాలి. ఇది నా ఆసనంకాదు. వ్యాసపీఠం. దీనితో ఒక పవిత్రమైన ఆచారం జోడించబడి వుంది దాని మీద కూర్చునే ఆచారానికి న్యాయం చేయగలగాలి. అందుకోసం ఈ పీఠ గౌరవానికి, మర్యాదకు ప్రణామం చేస్తూ దానిమీద కూర్చోవాలి.

**మంచి పుస్తకాలు సజీవ దైవ స్వరూపాలు, వాటిని ఆరాధిస్తే వెలుగు, ఉల్లాసము రెండూ కలుగుతాయి.**

## ॥ గురు వందనం ॥

గురువు ఒక వ్యక్తి కాదు. ఈశ్వరుని దివ్యచేతనా ప్రవాహంలోని ఒక అంశం. పరీక్ష పెట్టి పాస్ లేదా ఫెయిల్ చేయించేవారు, దగ్గర కూర్చోబెట్టుకొని చదివించేవారు ఇద్దరూ బోధకులే. నియమ వ్యవస్థను అనుశాసన వ్యవస్థను తయారుచేసి, దాని ఫలితాన్నిచ్చే చైతన్యం యొక్క ఒక అంశ – ఈశ్వరుడు. రెండవ అంశ అనుశాసన – మర్యాదలను నేర్పి, మార్గం చూపించే గురువు.

చైతన్యం స్వరూపమైన గురువుకి. వందనం చేసి ఆ అనుశాసనాలను తనలో ధారణ చేయాలి. గురువుకి ఉపకరణంగా తయారు కావడం కోసం భావపూర్వక ఆవాహన చేయాలి. అప్పుడు మన వృత్తులు, శక్తులు ఆయనకు అనుగుణంగా పనిచేసి, ఆ సనాతన గౌరవాన్ని రక్షిస్తాయి. చేతులు జోడించి క్రింది గురు వందనా మంత్రాన్ని లేదా అన్ని వందనలు భావపూర్వకంగా చెప్పాలి.

**ఓం బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం,**
**ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమ్।**
**ఏకం నిత్యం విమలమచలం సర్వధీ-సాక్షి భూతం,**
**భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ॥ 1 ॥**

**గు.గీ.67**

**అఖండానందబోధాయ శిష్యసంతాపహారిణే**
**సచ్చిదానందరూపాయ తస్మై శ్రీ గురవే నమః ॥ 2 ॥**

## ॥ సరస్వతీ వందనం ॥

సరస్వతీ దేవి వాగ్దేవి. కర్మకాండలో వాణిని ప్రయోగించాలి. వాణి సంస్కారవంతంగా వుండకపోతే, దానిలో ప్రభావం ఉత్పన్నం కాదు. చెప్పే మంత్రాలు మాటలుగానే మిగిలిపోకూడదు. మంత్రాలుగా కావాలి. చెప్పిన పదాలు అంతఃకరణాన్ని ప్రభావితం చేసే యోగ్యతను పొందుగాక. ఈ భావనతో సరస్వతీ మాతకు భావపూర్వకంగా వందనం చేయాలి.

**ఓం లక్ష్మీర్మేధా ధరాపుష్టిః గౌరీ తుష్టిః ప్రభాధృతిః**
**ఏతాభిః పాహి తనుభిః, అష్టాభిర్మాం సరస్వతీ ॥ 1 ॥**

**సరస్వత్యై నమో నిత్యం, భద్రకాల్యై నమో నమః**
**వేద వేదాన్తవేదాఙ్గ, విద్యాస్థానేభ్య ఏవ చ ॥ 2 ॥**

**మాతస్త్వదీయపదపంకజ - భక్తియుక్తా**
**యే త్వాం భజన్తి నిఖిలానపరాన్విహాయ**
**తే నిర్జరత్వమిహ యాన్తి కలేవరేణ**
**భూవహ్నివాయుగగనాంబువినిర్మితేన ॥ 3 ॥**

## ॥ వ్యాస వందనా ॥

వ్యాసపీఠం మీద కూర్చొని కర్మకాండ నిర్వహించే బాధ్యతను స్వీకరించి, అందుకు అనుగుణంగా అంతఃకరణ, బుద్ధి, మనస్సు, వాణి మొదలయినవన్నీ తయారు కావాలనే యోచన, దానిని నిర్వహించగలిగే ప్రయత్నాన్ని పూర్తి బాధ్యతతో చేసే సంకల్పాన్ని ప్రకటించే భావనతో వ్యాసవందన ఒకటి రెండు శ్లోకాలు చెప్పాలి.

**ఓం వ్యాసాయ విష్ణురూపాయ, వ్యాసరూపాయ విష్ణవే।**
**నమోవై బ్రహ్మనిధయే, వాసిష్ఠాయ నమో నమః ॥ 1 ॥**
**నమోఽ స్తుతే వ్యాస విశాలబుద్ధే,**
**ఫుల్లారవిందాయతపత్రనేత్ర।**
**యేన త్వయా భారతతైలపూర్ణః,**
**ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః ॥ --బ్ర.పు. 245.7.11**

ఈ కృత్యాలన్నీ ఆచార్య – సంచాలకుని స్వయం సంస్కరణ కోసం ఉద్దేశింపబడినవి. వీటిని ఎంత ప్రగాఢ శ్రద్ధతో చేస్తే, దివ్య ప్రవాహాల సాంగత్యం అంత ఎక్కువగా వుంటుంది.

***

## ॥ సాధనాది పవిత్రీకరణమ్ ॥

సత్కార్యాలు – శ్రేష్ఠ ఉద్దేశ్యాల కోసం సాధనాలు కూడ సాధ్యమైనంత పవిత్రంగా వుండాలి. యజ్ఞము, సంస్కారాలు మొదలయిన కార్యాలలో ఉపయోగించే సాధన, సామాగ్రిలో కూడ దేవత్వ సంస్కారాలను జాగృతం చేయాలి. పండు కోయాలంటే చాకుని కడిగి, తుడవవలసి వుంటుంది. ఆపరేషన్ చేసే చాకులు, కత్తులను ఆవిరిలో తాపక్రమంలో సంస్కరించి అదృశ్య విషాణువుల నుండి విముక్తి చేస్తారు. కర్మకాండలో ఉపయోగించబడే ఉపకరణాలు, సాధనాలలో వున్న అశుభ సంస్కారాలను మంత్రశక్తితో తొలగించాలి.

పరిస్థితులను అనుసరించి ఒకరు లేదా ఎక్కువమంది స్వయం సేవకులు జల కలశాలను తీసుకొని నిలబడాలి. మంత్ర పఠనంతో పాటు ఆకులు, దర్భలు లేదా పుష్పాలతో అన్ని ఉపకరణాలు, సాధనాల మీద నీళ్ళు చల్లాలి. సమిధలు, పాత్రలు, హవన సామాగ్రి మొదలయిన వాటిన్నింటి మీద నీళ్ళు చల్లాలి. భావపూర్వక ఆవాహన మరియు మంత్రశక్తి ప్రభావంతో వాటిలో చెడు సంస్కారాల పలాయనం, మంచి సంస్కారాల స్థాపన జరుగుతున్నదని భావన చేయాలి.

**ఓం పునాతి తే పరిస్రుత ꣳ (గ్వం) సోమ ꣳ (గ్వం) సూర్యస్య**
**దుహితా। వారేణ శశ్వతా తనా॥** -19/4
**ఓం పునన్తు మా దేవజనాః, పునంతు మనసా ధియః।**
**పునంతు విశ్వా భూతాని, జాతవేదః పునీహి మా॥** -19/39
**ఓం యత్తే పవిత్రమర్చిషి అగ్నే వితతమన్తరా।**
**బ్రహ్మ తేన పునాతు మా॥** -19/41
**ఓం పవమానః సో అద్య నః పవిత్రేణ విచర్షణిః**
**యః ప్రోతా స పునాతు మా ॥** -19/42
**ఓం ఉభాభ్యాం దేవ సవితః, పవిత్రేణ సవేన చ ।**
**మాం పునీహి విశ్వతః ॥** -19/43

ఈ కార్యక్రమం యజ్ఞములు, సంస్కారాలు, భూమి పూజ, ప్రాణప్రతిష్ఠ, పర్వపండుగలు మొదలయిన అన్ని కార్యక్రమాలలోను చేయాలి.

***

# III. సామాన్య ప్రకరణం
## (యజ్ఞ నిర్వహణ)
### ॥ మంగళాచరణమ్ ॥

యజ్ఞ కర్మ లేదా అన్య ధర్మానుష్ఠానాలను చేసే యాజకులు ఆసనాలపై కూర్చునే సమయంలో వారి ఉత్సాహ వృద్ధికి, సంరక్షణకు, ప్రశంసకు మరియు శుభానికి అక్షతలు, పుష్పాల వర్షం కురిపించి స్వాగతం పలకాలి. ఈ పుణ్యకర్మలో పాల్గొనేవారిపై దేవతల అనుగ్రహం వర్షిస్తున్నదని, దేవత్వ ధారణ మరియు నిర్వహణ శక్తి వికసిస్తున్నదని భావన చేయాలి. ఆచార్యుడు ఈ క్రింది మంత్రంతో యజమానులపై అక్షతలు చల్లాలి.

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా,**
**భద్రంప శ్యేమాక్షభిర్యజత్రాః ।**
**స్థిరైరంగైస్తుష్టువా ౯ (గ్వం) సస్తనూభిః**
**వ్యసేమహి దేవ హితం యదాయుః ॥ - 25.21**

### ॥ పవిత్రీకరణమ్ ॥

దైవీ ఉద్దేశ్యాల పూర్తికి మనిషి స్వయంగా దేవత్వాన్ని ధారణ చేయాలి. దేవశక్తులు పవిత్రతా ప్రియులు. శారీరకంగా, మానసికంగా మరియు ఆచరణ వ్యావహారికంగా పవిత్రంగా వుండే వారంటేనే వారికి ప్రియం. కాబట్టి యజ్ఞం లాంటి దేవ ప్రయోజనాలలో లగ్నమయ్యేటపుడు శరీరాన్ని మనసుని పవిత్రంగా చేసుకోవాలి. పవిత్రతను భావించాలి. భావపూర్వక ఆవాహనతో సూక్ష్మశక్తులు మన మీద పవిత్రతను వర్షింపజేస్తున్నాయని, దానిని ధారణ చేస్తున్నామని భావన చేయాలి.

ఎడమ చేతిలో నీళ్ళు తీసుకొని కుడిచేతితో మూసి వుంచాలి. మంత్రోచ్చారణ తరువాత ఆ జలాన్ని శిరస్సు మీద, శరీరం మీద చల్లుకోవాలి.

**ఓం అపవిత్రః పవిత్రో వా, సర్వావస్థాం గతోఽపి వా ।**
**యః స్మరేత్పుండరీకాక్షం, స బాహ్యాభ్యంతరః శుచిః ॥**
**ఓం పునాతు పుండరీకాక్షః పునాతు పుండరీకాక్షః పునాతు** - వా.పు. 33.6

## ॥ ఆచమనమ్ ॥

వాణి, మనస్సు మరియు అంతఃకరణాల శుద్ధికి మూడుసార్లు ఆచమనం చెయ్యాలి. మంత్రపూరిత జలంతో మూడింటికి భావస్నానం చేయించాలి. కార్యక్రమ సందర్భంగాను మరియు భవిష్యత్తులోను మూడింటిని అత్యధిక సమర్థవంతంగా, ప్రామాణికంగా తయారుచేసి సంకల్పాన్ని చేయాలి. ప్రతి మంత్రంతో స్వాహా చెప్పినపుడు ఒక ఆచమనం చేయాలి.

**ఓం అమృతోపస్తరణమసి స్వాహా** ॥ 1 ॥

**ఓం అమృతాపిధానమసి స్వాహా** ॥ 2 ॥

**ఓం సత్యం యశః శ్రీర్మయి, శ్రీఃశ్రయతాం స్వాహా** ॥ 3 ॥

**- ఆశ్వలాయన గృహ్యసూత్రం 1.24 మా.గృ.సూ.1.9**

## ॥ శిఖావందనం ॥

శిఖ భారతీయ ధర్మధ్వజం. ప్రతి భారతీయ సంస్కృతి ప్రేమికుడు తన శిరస్సు రూపంలోని కోటపై దీనిని ఎగురవేయాలి. దీనిని గాయత్రికి ప్రతీకగా కూడ భావిస్తారు. మస్తిష్కం సద్విచారాలకు కేంద్రం, అందులో దేవభావనలే ప్రవేశించాలి. సాంస్కృతిక ధర్మ ధ్వజాన్ని ధారణ చేస్తే యోగ్యత, తేజస్సు వికసిస్తున్నదని భావన చేయాలి.

కుడిచేతి వేళ్ళను తడిపి శిఖా స్థానాన్ని స్పృశించాలి. మంత్రం పూర్తయిన తరువాత శిఖను ముడివేయాలి. శిఖలేని వారు, మహిళలు భావనాపూర్వకంగా ఆ స్థానాన్ని స్పృశించాలి.

**ఓం చిద్రూపిణి మహామాయే, దివ్యతేజః సమన్వితే।**
**తిష్ఠ దేవి శిఖామధ్యే, తేజోవృద్ధిం కురుష్వ మే ॥** - సంధ్యా ప్రయోగం

## ॥ ప్రాణాయామః ॥

నడుము నిటారుగా వుంచుకొని, ఎడమ అరచేతిని కుడి అరచేతిలో పెట్టుకోవాలి. ఎడమ చేతి నాలుగు వేళ్ళు మడిచి బొటనవేలితో కుడి ముక్కును మూసివేసి, ఎడమ ముక్కుతో నెమ్మది, నెమ్మదిగా పూర్తి శ్వాసను పీల్చాలి. ఇది

పూరకం. శ్వాసను లోపల ఆపి, కుడిచేతి చూపుడు మరియు మధ్యమ వేళ్ళతో ఎడమ ముక్కుని కూడ మూసివేయాలి.

అనగా రెండు ముక్కులూ మూసివున్నట్లు. ఇది అంత: కుంభకం. బొటనవ్రేలి తీసి కుడిముక్కు నుండి శ్వాసను నెమ్మది, నెమ్మదిగా బయటకు వదలాలి. ఇది రేచకం. దీని తరువాత శ్వాసను బయటే ఆపివేయాలి. శ్వాస పీల్చకూడదు. దీనిని బాహ్య కుంభకం అంటారు. ఆ నాలుగు క్రియలతో ఒక ప్రాణాయామం పూర్తవుతుంది. ఈ క్రమం కఠినంగా వుంటే రెండు చేతులు ఒడిలో పెట్టుకొని రెండు ముక్కులతో శ్వాస తీసుకుంటూ పూరక, కుంభక, రేచక క్రమాన్ని ఈ క్రింది భావనలతో చేయాలి.

శ్వాస పీల్చేటపుడు విశ్వవ్యాప్తంగా వున్న ప్రాణశక్తిని మరియు శ్రేష్ఠమైన తత్వాలను శ్వాస ద్వారా పీల్చుకుంటున్నట్లు భావన చేయాలి. మట్టిలో పోసిన నీటిని అది తనలో ఎండబెట్టి ఎలా విలీనం చేసుకుంటుందో, అదేవిధంగా శరీరము, మనస్సు లోపలకి ప్రవేశించిన ప్రాణాయామ శ్వాసను, దాని సమస్త శ్రేష్ఠత్వాని తనలో విలీనం చేసుకుంటున్నాయి. శ్వాస వదిలేటపుడు లోపల వున్న దుర్గుణాలన్నీ శ్వాసతోపాటు బయటకు వెళ్ళిపోతున్నట్లు భావన చేయాలి. దీని తరువాత కొంచెంసేపు శ్వాస పీల్చకుండా ఆపివేయాలి. బయటకు వెళ్ళిన దోషదుర్గుణాలన్నీ శ్వాసతోపాటు బయటకు వెళ్ళిపోతున్నట్లు భావన చేయాలి. దీని తరువాత కొంచెంసేపు శ్వాస పీల్చకుండా ఆపివేయాలి. బయటకు వెళ్ళిన దోషదుర్గుణాలను శాశ్వతంగా బహిష్కరించినట్లు, అవి తిరిగి లోనికి ప్రవేశించకుండా ద్వారాలు బంధిస్తున్నట్లు భావన చేయాలి.

మంత్రోచ్చారణ వేరేవారు చేస్తారు. యాజ్ఞికులు ప్రాణాయామ విధానాన్ని పూర్తిచేయాలి. ఈ ప్రాణాయామం మనకు శరీర బల, మనోబల మరియు ఆత్మబల వృద్ధికోసం ఉద్దేశింపబడినది. దోష-దుర్గుణాల నివారణకు అవే భావనలతో ప్రాణాయామం చెయ్యాలి.

**ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః**
**ఓం తపః ఓం సత్యమ్ । ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య**
**ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్।**
**ఓం ఆపోజ్యోతిరసోఽమృతం, బ్రహ్మ భూర్భువః స్వః ఓం ।**

**- తైత్తరీయ అరణ్యకం - 10.27**

## ॥ న్యాసః ॥

ఎడమ చేతిలో జలం తీసుకుని, కుడిచేతి అయిదువేళ్ళు తడపాలి. మంత్రోచ్ఛారణతో సూచించిన అవయవాన్ని తడిసిన అయిదువేళ్ళతో ఎడమ నుండి కుడికి స్పృశిస్తూ వుండాలి. ప్రతిసారీ మరల వేళ్ళను తడుపుతూ వుండాలి – ఇదే న్యాస కార్యక్రమం. దీని ప్రయోజనం – శరీరంలోని అత్యంత మహిమగల అంగాలలో పవిత్ర భావన నింపడం, వాటి దివ్య చైతన్యాన్ని జాగృతం చేయడం. అనుష్ఠాన కాలంలో వాటి జాగృత దేవత్వంతో అన్ని కార్యాలూ పూర్తి చేయడం మరియు తదనంతరమే ఈ అవయవాలను ఇంద్రియాలను శక్తివంతంగా, క్రమబద్ధంగా తయారుచేయడం.

మంత్రశక్తి ప్రభావంతో ఇంద్రియాలు – అంగాలలో దివ్యప్రవృత్తుల స్థాపన జరుగుతున్నదని భావన చేయాలి. ఈశ్వరీయ చేతన మన ఆహ్వానం మీద అక్కడకు ప్రవేశించి వాటిని అశుభ కార్యాలకు ఉపయోగపడకుండా నిరోధించి అవే శుభకార్యాలను చేసే శక్తిని ప్రసాదిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం వాఙ్మే ఆస్యేఽ స్తు।** (రెండు పెదవులను)
**ఓం నసోర్మే ప్రాణోఽ స్తు।** (రెండు నాసికా రంధ్రములు)
**ఓం అక్ష్ణోర్మే చక్షురస్తు।** (రెండు నేత్రములు)
**ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు।** (రెండు చెవులు)
**ఓం బాహ్వోర్మే బలమస్తు।** (రెండు భుజాలు)
**ఓం ఊర్వోర్మే ఓజోఽ స్తు।** (రెండు తొడలు)
**ఓం అరిష్టాని మేఙ్గాని, తనూస్తన్వా మే సహ సన్తు।**
(సమస్త శరీరాన్ని) పా.గృ.సూ. 1.3.25

## ॥ పృథ్వీ పూజనమ్ ॥

మనకు అన్నం, జలం, వస్త్రాలు, జ్ఞానం మరియు అనేక సౌకర్య సాధనాలను ఇచ్చే మాతృభూమి అన్నిటికంటే ఆరాధ్యయోగ్యమైనది. మన మనసులో తల్లిపట్ల ప్రగాఢమైన శ్రద్ధ ఎలా వుంటుందో, అదేవిధంగా మాతృభూమి పట్ల కూడా వుండాలి. మాతృఋణం నుండి విముక్తి పొందడానికి అవకాశాలను వెదుకుతూ వుండాలి.

ఇలా భావన చేయాలి. ధరిత్రీమాత పూజ ద్వారా ఆమె పుత్రులమైన మాకు ఆమె దివ్య సంస్కారాలను ప్రసాదిస్తున్నది. తల్లి విశాలమైనది. ఔదార్యం కలది. మమ్ములను కూడ ప్రాంత, వర్గ మొదలయిన సంకీర్ణ, స్వార్థ భావాల నుండి తొలగించి విశాల భావనలు, సహనశీలత, ఉదారత లాంటి దివ్య సంస్కారాలను ప్రసాదించుచున్నది.

కుడిచేతిలో అక్షతలు, పుష్పాలు, జలం తీసుకొని, కుడిచేతిని ఎడమచేతిలో పెట్టుకొని మంత్రం చెప్పి, వాటిని పాత్రలో వదలాలి. ధరిత్రీమాతను స్పర్శించి, నమస్కరించాలి.

**ఓం పృథ్వి! త్వయా ధృతా లోకా, దేవీ ! త్వం విష్ణునా ధృతా।**
**త్వం చ ధారయ మాం దేవీ! పవిత్రం కురు చాసనమ్॥**

**- సంధ్యా ప్రయోగం**

## ॥ సంకల్పం ॥

ప్రతి మహిమాన్వితమైన కర్మకాండకు ముందు సంకల్పం చేయించే ఆచారం వున్నది. దానికి కారణం – మన లక్ష్యం, ఉద్దేశ్యం సునిశ్చితంగా వుండాలి. దానిని ప్రకటించాలి. శ్రేష్ఠ కార్యాలను అందరిముందు ప్రకటించి చేస్తారు. హీన కృత్యాలను రహస్యంగా చేస్తారు. సంకల్పం చేయడం వలన మనోబలం పెరుగుతుంది. మనసును నిరుత్సాహ పరిచే చెడు సంస్కారాలపై అంకుశం లాగా పని చేస్తుంది. స్థూల ఘోషణతో సత్పురుషుల, మంత్రాల ద్వారా ఘోషణతో సశక్తుల మార్గదర్శనం మరియు సహకారం లభిస్తుంది. సంకల్పంలో గోత్రాలు కూడా చెప్పాలి. గోత్రాలు ఋషి పరంపరానుగతంగా వచ్చినవి. మేము ఋషిపరంపరకు వారసులం. వారికి అనుగుణంగానే కార్యాలను నిర్వహించాలని అందరికీ తెలియజేయాలి. సంకల్పానికి ముందు మాసం, తిథి, వారం మొదలయినవన్నీ తెలుసుకుని వుండాలి. మధ్య ఆపి తెలుసుకోవడం బాగుండదు. ఇక్కడ ఇస్తున్న సంకల్పం ఏ కార్యాలలోనయినా చెప్పవచ్చు. అందుకోసం పూజనపూర్వకం ముందు జరగబోయే కార్యాన్ని అనగా గాయత్రీ యజ్ఞ విద్యారంభ సంస్కారం, చతుర్వింశతి సహస్రాత్మక గాయత్రీ మంత్రానుష్ఠానం మొదలయినవి. నిర్వహించ వలసిన కార్యం పేరు కర్మసంపాదనార్థంతో కలిపి సంస్కృత పదాలను చదవాలి.

అలాగే భిన్న కృత్యాలకు అనుగుణంగా సంకల్పం, నామాహం కు ముందు భిన్న భిన్న వాక్యాలు చెప్పి పూర్తి చేయాలి. సామూహిక పండుగలు, సాప్తాహిక యజ్ఞములలో సంకల్పం చెప్పకపోయినా ఫర్వాలేదు.

**ఓం విష్ణుర్విష్ణుర్విష్ణుః శ్రీమద్భగవతో మహాపురుషస్య విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య, అద్య శ్రీబ్రాహ్మణో ద్వితీయే పరార్ధే శ్రీ శ్వేతవారాహకల్పే, వైవస్వతమన్వన్తరే, భూర్లోకే, జమ్బూద్వీపే, భారతవర్షే, భరతఖండే, ఆర్యావర్తైకదేశాన్తర్గతే ........ క్షేత్రే, ...... సంవత్సరే మాసానాం మాసోత్తమే మాసే.... మాసే...... పక్షౌ...... తిథౌ... వాసరే..... గోత్రోత్పన్నః.... నామాహం సత్ప్రవృత్తి- సంవర్ధనాయ, దుష్ప్రవృత్తి - ఉన్మూలనాయ, లోకకల్యాణాయ, ఆత్మ కల్యాణాయ, వాతావరణ - పరిష్కారాయ, ఉజ్వల భవిష్య కామనాపూర్తయే చ ప్రబలపురుషార్థం కరిష్యే, అస్మై ప్రయోజనాయ చ కలశాది - ఆవాహిత దేవతా - పూజన పూర్వకమ్ ........... కర్మ సంపాదనార్థం సంకల్పమ్ అహం కరిష్యే।**

## ॥ యజ్ఞోపవీత పరివర్తనమ్ ॥

యజ్ఞోపవీతాన్ని వ్రతబంధనం అని కూడా అంటారు. ఇది వ్రతశీల జీవన బాధ్యతలను బోధించే పుణ్యప్రతీక. ప్రత్యేక యజ్ఞ, సంస్కారాది కార్యక్రమాలలో పాల్గొనేవారికి యజ్ఞోపవీతాన్ని మార్చాలి. నవరాత్రి అనుష్ఠానాలలో సంకల్ప సమయంలో యజ్ఞోపవీతాన్ని మార్చివుంటే పూర్ణాహుతిలో మరల మార్చనవసరం లేదు. వ్యక్తిగత సంస్కారాలలో ప్రముఖులు, పిల్లల సంరక్షకుల యజ్ఞోపవీతాన్ని మార్చాలి. ఒకవేళ యజ్ఞోపవీతం ధరించి వుండకపోతే కనీసం కార్యక్రమం కోసం ధారణ చేయించాలి.

యజ్ఞోపవీతాన్ని మార్చడానికి దానిని శుద్ధి చేయాలి. యజ్ఞోపవీత సంస్కారములాగే పంచదేవతలను ఆవాహన, స్థాపన చేసి ధారణ మంత్రంతో సాధకుడు స్వయంగా ధరించాలి. పాత యజ్ఞోపవీతాన్ని విసర్జన మంత్రంతో తలపై నుండి తీసివేయాలి. దానిని జలంలో విసర్జించడం గాని, భూమిలో పాతిపెట్టడంగాని చేయాలి.

## ॥ యజ్ఞోపవీత ధారణమ్ ॥

క్రింది మంత్రంతో యజ్ఞోపవీత ధారణ చేయాలి.

**ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం**
**ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్।**
**ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చ శుభ్రం,**
**యజ్ఞోపవీతం బలమస్తు తేజః ॥** - పార.గృ. సూ. 2.2.

## ॥ యజ్ఞోపవీత విసర్జనము ॥

క్రింది మంత్రాన్ని పఠిస్తూ పాత యజ్ఞోపవీతాన్ని మెడపైనుండి తీసివేయాలి.

**ఓం ఏతావద్దినపర్యన్తం, బ్రహ్మ త్వం ధారితం మయా।**
**జీర్ణత్వాత్తే పరిత్యాగో, గచ్ఛ సూత్ర యథా సుఖమ్॥**

## ॥ చందన ధారణమ్ ॥

మస్తిష్కాన్ని శాంతంగా శీతలంగా, సుగంధితంగా వుంచుకునే అవసరాన్ని గుర్తుంచుకోవడానికి చందన ధారణ చేయాలి. మనకూ, ఇతరులకు కూడ ఆనందాన్నిచ్చే సద్భావనలు అంతఃకరణంలో నిండాలి.

ఏ మహాశక్తి చందనానికి శీతలత్వాన్ని - సుగంధాన్ని ఇచ్చిందో ఆ శక్తి కృపతోనే మనకు కూడ ఆ తత్వాలు లభిస్తున్నాయని, వాటి ఆధారంగా చందనం లాగే మనం కూడ ఈశ్వర సాన్నిధ్యానికి అధికారులమవుతున్నామని భావన చేయాలి.

ఈ భావనలతో యజ్ఞకర్తలతో సహా హాజరైన వారందరూ నుదుటిపై చందన ధారణ చేయాలి.

**ఓం చందనస్య మహత్పుణ్యం, పవిత్రం పావనాశనమ్।**
**ఆపదాం హరతే నిత్యం, లక్ష్మీస్తిష్ఠతి సర్వదా॥**

## ॥ రక్షా సూత్రం ॥

ఇది వరణ సూత్రం, ఆచార్యుని ప్రతినిధులు అందరికీ కట్టాలి. పురుషులు

మరియు అవివాహిత కన్యలు కుడిచేతికి, గృహిణులు ఎడమచేతికి కట్టుకోవాలి. రక్షాసూత్రం కట్టే చేతి పిడికిలి బిగించివుండాలి. రెండవ చేతిని తలవెనుక ఉంచు కోవాలి. ఈ పుణ్యకార్యం కోసం వ్రతశీల బాధ్యతను స్వీకరిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం వ్రతేన దీక్షామాప్నోతి, దీక్షయాఽ ప్నోతి దక్షిణాం।**
**దక్షిణా శ్రద్ధామాప్నోతి, శ్రద్ధయా సత్యమాప్యతే॥** 19.30

## ॥ కలశ పూజనమ్ ॥

పూజాపీఠంపై కలశాన్ని వుంచుతాము. ఇది లోహంతో చేసి వుండాలి. (వెండి, రాగి, ఇత్తడి మొ.) కంఠానికి రక్షాసూత్రం కట్టాలి. పూలు అలంకరించాలి. జలంతో నింపిన కలశంపై కొబ్బరికాయ, జాకెట్‌ముక్క యధావిధిగా అలంకరించాలి.

ఈ కలశం విశ్వబ్రహ్మాండానికి, విరాట్ బ్రహ్మకు, భూపిండానికి (గ్లోబ్) ప్రతీక. దీనికి శాంతి మరియు సృజన సందేశవాహకంగా చెప్పవచ్చు. సమస్త దేవతలు కలశరూప పిండం లేదా బ్రహ్మాండంలో ష్టివగాను, లేదా సమిష్టిగాను నిండి వుంటారు. వారంతా ఒక్కటే. ఒకే శక్తితో సంబంధం కలిగినవారు. ఒకే మాధ్యమంగా, ఒకేచోట సమస్త దేవతలను చూడడం కోసం కలశస్థాపన చేస్తాము. జలంలాగా శీతలత్వం, శాంతి మరియు దీపం లాంటి చురుకైన శ్రమశక్తి మనలో కలగలిసిపోవాలనేదే దీపంతో కూడిన కలశ ఉద్దేశ్యం. దీపం యజ్ఞానికి, జలకలశం గాయత్రికి ప్రతీకలుగా భావించబడుతోంది. ఈ రెండూ భారతీయ సంస్కృతికి మాతా-పితలు. అందువలననే పూజ-ధర్మానుష్ఠానాలలో వీటిని స్థాపిస్తాము. పూజా మంత్రంతో పాటు కలశపూజ చేయాలి. ఎవరో ఒక ప్రతినిధి కలశపూజ చేయాలి. మిగిలినవారందరూ భావపూర్వకంగా చేతులు జోడించాలి.

**ఓం తత్వాయామి బ్రహ్మణా వన్దమానః**
**తదాశాస్తే యజమానో హవిర్భిః।**
**ఆహేడమానో వరుణేహ బోధ్యురుశ ఁ (గ్వం),**
**సమాన ఽ ఆయుః ప్రమోషీః।** - 18.49

ఓం మనోజూతిర్జుషతామాజ్యస్య
బృహస్పతిర్యజ్ఞమిమం తనోత్వరిష్టం,
యజ్ఞ ꣳ (గ్వం) సమిమం దధాతు।
విశ్వేదేవాసఇహ మాదయన్తామో ꣳ మ్ప్రతిష్ఠ।

ఓం వరుణాయ నమః। ఆవాహయామి,
స్థాపయామి, ధ్యాయామి॥ -2.13
గంధాక్షతం, పుష్పాణి, ధూపం, దీపం,
నైవేద్యం సమర్పయామి॥

ఓం కలశస్థ దేవాతాభ్యో నమః॥

ఆ తరువాత ఈ క్రింది మంత్రాలతో చేతులు జోడించి కలశంలో ప్రతిష్ఠించిన దేవతలను ప్రార్థించాలి.

## ॥ కలశ ప్రార్థన ॥

ఓం కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్రః సమాశ్రితః।
మూలే త్వస్య స్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణాః స్మతాః ॥ 1 ॥
కుక్షౌ తు సాగరా ః సర్వే సప్తద్వీపా వసుంధరా।
ఋగ్వేదో౭ థ యజుర్వేదః, సామవేదో హ్యధర్వణః ॥ 2 ॥
అంగైశ్చ సహితాః సర్వే, కలశన్తు సమాశ్రితాః।
అత్ర గాయత్రీ సావిత్రీ, శాన్తి ౭ పుష్టికరీ సదా ॥ 3 ॥
త్వయి తిష్టన్తి భూతాని, త్వయి ప్రాణాః ప్రతిష్ఠితా ః
శివః స్వయం త్వమేవాసి, విష్ణుస్త్వం చ ప్రజాపతిః ॥ 4 ॥
ఆదిత్యా వసవో రుద్రా, విశ్వే దేవా ః సపైతృకాః।
త్వయి తిష్ఠన్తి సర్వే౭ పి, యతః కామఫలప్రదా ః ॥ 5 ॥
త్వత్ప్రసాదాదిమం యజ్ఞం, కర్తుమీహే జలోద్భవ।
సాన్నిధ్యం కురుమే దేవ ! ప్రసన్నో భవ సర్వదా ॥ 6 ॥

## ॥ దీప పూజ ॥

కలశంతో పాటు దీపాన్ని కూడ పూజావేదికపై స్థాపిస్తాము. దీనిని సర్వవ్యాప్తమైన చైతన్యానికి ప్రతీకగా భావించి పూజ చేయాలి. చైతన్యం నుండే పదార్థాం తయారైందని, పదార్థం నుండి చైతన్యం కాదని వైజ్ఞానికులు కూడ అంగీకరిస్తున్నారు. ఆ మహా చైతన్యం జ్యోతిస్వరూపం, పరమ ప్రకాశాల పూజను దీప మాధ్యమంగా చేయాలి.

**ఓం అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిః స్వాహా। సూర్యో జ్యోతిర్జ్యోతిఃసూర్యః స్వాహా। అగ్నిర్వర్చో జ్యోతిర్వర్చః స్వాహా। సూర్యో వర్చో జ్యోతిర్వర్చః స్వాహా । జ్యోతిః సూర్యః సూర్యో జ్యోతిః స్వాహా ॥** 3.9

## ॥ దేవావాహన ॥

దేశశక్తులు – ఆదిశక్తి, పరబ్రహ్మల విభిన్న ధారలు. శరీరం ఒక్కటే అందులో రక్త పరిభ్రమణ వ్యవస్థ, జీర్ణవ్యవస్థ, వాయు సంచార వ్యవస్థ ఆలోచనా వ్యవస్థ మొదలయిన అనేక వ్యవస్థలున్నాయి. అవన్నీ స్వతంత్రమైనవి. ఒకదానికొకటి జతపరచబడి ఉన్నాయి. ఇదేవిధంగా సృష్టి సమతుల్య వ్యవస్థ కోసం విరాట్ శక్తికి చెందిన విభిన్న చైతన్యధారలు విభిన్న బాధ్యతలను నిర్వహిస్తాయి. ఈశ్వరేచ్ఛ, దివ్యప్రణాళికకు అనుగుణంగా ప్రతికార్యంలోను వాటి సహకారం అవసరమే కాక అది లభిస్తుంది కూడ అందువలననే సత్కార్యాలలో దేవశక్తుల ఆవాహన – పూజా విధి విధానం మిళితమై వుంటుంది.సాధకుల ప్రయత్నానికి ఆ దివ్య శక్తుల సహకారం తోడుకావాలి. అందుకోసం శ్రద్ధా భావనలతో దేవపూజ చేయాలి.

హాజరైన వారందరూ పూజలో పాల్గొనవలసినదిగా నివేదించాలి. పూజాకృత్యం ఎవరో ఒక ప్రతినిధి మాత్రమే చేయాలి. కాని దేవతల ప్రసన్నత అందరి భావ సంయోగంతోనే ప్రాప్తిస్తుంది. **"భావేహి విద్యతే దేవాః తస్మాద్ భావో హి కారణమ్"** అనుసారంగా భావ సంయోగంతోనే పూజలో శక్తి వస్తుంది. అందరి ధ్యానాన్ని ఆకర్షిస్తూ పూజా కార్యాన్ని నిర్వహించాలి. ప్రతి దేవశక్తి భావచిత్రణ తరువాత మంత్రం చెప్పాలి. మంత్రంతోపాటు పూజ చేయాలి. అందరూ భావపూర్వక ఆవాహన, ధ్యానం, నమస్కారం చెయ్యాలి.

ఇక్కడ ప్రతి మంత్రానికిముందు సంబంధిత దేవతాశక్తి స్వరూపం మరియు మహత్యం తెలియజేయబడింది. చివరలో ఆవాహన - స్థాపన నివేదించబడింది. పెద్ద యజ్ఞాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వలన వాతావరణం అత్యంత చురుకుగా, భావనాత్మకంగా తయారవుతుంది. సంక్షిప్త కార్యక్రమాలలో, సంక్షిప్త హవన పద్ధతిలో కేవలం మంత్రాలు చెబుతూ సాగితే సరిపోతుంది. సమయం, పరిస్థితులకనుగుణంగా విస్తారంగా చెయ్యాలా సంక్షిప్తంగా చెయ్యాలా అనేది వివేకంతో నిర్ణయించుకోవాలి.

**గురువు :** సాధకులకు మార్గదర్శనం మరియు సహకారాన్ని అందించే పరమాత్మ దివ్య చైతన్య అంశ.

**ఓం గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః, గురురేవ మహేశ్వర ః।**
**గురురేవ పరబ్రహ్మా, తస్మైశ్రీ గురవే నమః ॥1॥**
**అఖండమండలాకారం, వ్యాప్తం యేన చరాచరమ్।**
**తత్పదం దర్శితం యేన, తస్మైశ్రీ గురవే నమః ॥2॥**

**గు.గీ.43, 45**

**మాతృవత్ లాలయిత్రీ చ, పితృవత్, మార్గదర్శికా।**
**నమోఽ స్తు గురుసత్తాయై, శ్రద్ధాఽ ప్రజ్ఞాయుతా చ యా ॥3॥**
**ఓం శ్రీ గురవే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

**గాయత్రీ :** వేదమాత, దేవమాత, విశ్వమాత - సద్ జ్ఞానము, సద్భావనల అధిష్ఠాత్రి సృష్టికి ఆదికారణమాతేశ్వరి.

**ఓం ఆయాతు వరదే దేవి ! త్ర్యక్షరే బ్రహ్మావాదిని।**
**గాయత్రీచ్ఛందసాం మాతః బ్రహ్మయోనే నమోఽ స్తుతే ॥4॥ స.ప్ర**

**ఓం శ్రీ గాయత్ర్యై నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి। తతో నమస్కారం కరోమి।**

**ఓం స్తుతా మయా వరదా వేదమాతా,**
**ప్రచోదయన్తాం పావమాని ద్విజానామ్।**
**ఆయుః ప్రాణం ప్రజాం పశుం,**

**కీర్తిం ద్రవిణం బ్రహ్మ వర్చసమ్।**
**మహ్యం దత్త్వా వ్రజత బ్రహ్మలోకమ్।** - అథర్వ 19.71.1

❖ **గణేష్ :** వివేకానికి ప్రతీక, విఘ్న వినాశకుడు, ప్రథమ పూజ్యుడు

**ఓం అభీప్సితార్థసిధ్యర్థం, పూజితో యః సురాసురైః।**
**సర్వవిఘ్నహరస్తస్మై, గణాధిపతయే నమః** ॥5॥

**ఓం శ్రీ గణేశాయ నమః। ఆవాహయామి, స్థాపయామి ధ్యాయామి॥**

❖ **గౌరీ :** శ్రద్ధ, నిర్వికారం, పవిత్రతలకు ప్రతీక - మాతృశక్తి

**ఓం సర్వమంగళమాంగల్యే, శివే సర్వార్థసాధికే।**
**శరణ్యే త్ర్యంబకే గౌరీ, నారాయణి! నమోఽస్తుతే** ॥6॥

**ఓం శ్రీ గౌర్యై నమః ఆవాహయామి, స్థాపయామి ధ్యాయామి॥**

❖ **హరి :** హృదయంలో సత్‌ప్రేరణలను మేలుకొలిపే కరుణానిధి

**ఓం శుక్లాంబరధరం దేవం, శశివర్ణం చతుర్భుజం।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్, సర్వవిఘ్నోపశాంతయే** ॥7॥

**సర్వదా సర్వకార్యేషు, నాస్తి తేషా మమంగళమ్।**
**యేషాం హృదిస్థో భగవాన్, మంగళాయతనో హరిః** ॥8॥

**ఓం శ్రీ హరయై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

❖ **సప్త దేవతలు :** సప్తలోకాలు మరియు సప్త ద్వీపా వసుంధరలలో సమతుల్యత ఏర్పాటు చేసే ఏడు మహాశక్తుల యుగ్మం.

**ఓం వినాయకం గురుం భానుం, బ్రహ్మవిష్ణు, మహేశ్వరాన్॥**
**సరస్వతీం ప్రణౌమ్యాదౌ, శాంతి కార్యర్థసిద్ధయే** ॥9॥

**ఓం శ్రీ సప్తదేవతాభ్యో నమః। ఆవాహయామి**
**స్థాపయామి,ధ్యాయామి॥**

❖ **పుండరీకాక్షుడు :** కమలం లాంటి నిర్వికారుడు, నిర్దోష భావనాలు మరియు అంతర్ దృష్టిని ప్రసాదించే భక్తవత్సలుడు.

**ఓం మంగళం భగవాన్ విష్ణుః మంగళం గరుడధ్వజః।**
**మంగళం పుండరీకాక్షో, మంగళాయతనో హరిః** ॥10॥

**ఓం శ్రీ పుండరీకాక్షాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి"**

❖ **బ్రహ్మ :** సృష్టికర్త, నిర్మాణశక్తికి ఆది ధార

**ఓం త్వం వై చతుర్ముఖో బ్రహ్మా, సత్యలోక పితామహః।**
**ఆగచ్ఛ మండలే చాస్మిన్, మమ సర్వార్థసిద్ధయే ॥11॥**
**ఓం శ్రీ బ్రహ్మణే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

❖ **విష్ణు :** పాలన చేసేవాడు, సాధనాలను సార్థకం చేసే ప్రభువు

**ఓం శాంతాకారం భుజగశయనం, పద్మనాభం సురేశం।**
**విశ్వాధారం గగనసదృశం, మేఘవర్ణం శుభాంగమ్।**
**లక్ష్మీకాంతం కమలనయనం, యోగిభిర్ధ్యానగమ్యం,**
**వందే విష్ణుంభవ భయహరం, సర్వలోకైకనాథమ్ ॥12॥**
**ఓం శ్రీ విష్ణవే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

❖ **శివుడు :** పరివర్తన, అనుశాసనాల సూత్రధారుడు, కల్యాణదాత

**ఓం వందే దేవముమాపతిం సురగురుం, వన్దే జగత్కారణమ్,**
**వన్దే పన్నగభూషణమ్ మృగధరం, వన్దే పశూనాంపతిమ్।**
**వన్దే సూర్యశశాంకవహ్నినయనం, వన్దే ముకుందప్రియమ్**
**వన్దే భక్తజనాశ్రయం చ వరదం, వన్దే శివం శంకరమ్ ॥13॥**
**ఓం శ్రీ శంకరాయ నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి॥**

❖ **త్ర్యంబకుడు :** మృత్యు - బంధనాల ముక్తి ప్రదాత

**ఓం త్ర్యంబకం యజామహే, సుగంధిం పుష్టివర్ధనమ్।**
**ఉర్వారుకమివ బంధనాన్, మృత్యోర్ముక్షీయ మాఽ మృతాత్ ॥14॥**
**ఓం శ్రీ త్ర్యంబకాయ నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి॥**

❖ **దుర్గా :** సంఘటన, సహకారం, సత్సాహసం మొదలయిన వాటి అధిష్ఠాన మాతృశక్తి.

ఓం దుర్గే స్మృతా హరసి భీతిమశేషజంతోః
స్వస్థైః స్మృతా మతిమతీవ శుభాం దదాసి।
దారిద్ర్య దుఃఖభయహారిణి కా త్వదన్యా,
సర్వోపకార కరణాయ సదార్ద్రచిత్తా ॥15॥
ఓం శ్రీ దుర్గాయై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।

✤ సరస్వతీ : అజ్ఞాన – నీరసాన్ని తొలగించే, జ్ఞానకళల దేవి మాతా

ఓం శుక్లాం బ్రహ్మవిచారసారపరమామ్,
ఆద్యాం జగత్వ్యాపినీం, వీణాపుస్తకధారిణీమభయదాం,
జాడ్యాన్ధకారాపహామ్। హస్తే స్ఫాటిక మాలికాం విదధతీం,
పద్మాసనే సంస్థితామ్, వన్దే తాం పరమేశ్వరీం భగవతీం,
బుద్ధిప్రదాం శారదామ్ ॥16॥
ఓం శ్రీ సరస్వత్యై నమః ఆవాహయామి,
స్థాపయామి, ధ్యాయామి॥

✤ లక్ష్మీ : సాధనాలు, ధనవైభవాల అధిష్ఠాత్రి – మాత

ఓం ఆర్ద్రాం యః కరిణీం యష్టిం, సువర్ణాం
హేమమాలినీమ్। సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం
జాతవేదోమఽ ఆవహా ॥17॥
ఓం శ్రీ లక్ష్మైః నమః ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥

✤ కాళీ : అకల్యాణకార ప్రవృత్తులను సంహరించే సమర్థచేతన

ఓం కాళికాం తు కళాతీతాం, కల్యాణహృదయాం శివామ్।
కల్యాణ జననీం నిత్యం, కల్యాణీం పూజయామ్యహమ్ ॥18॥
ఓం శ్రీ కాళికాయై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥

✤ గంగా : అపవిత్ర మరియు పాప ప్రవృత్తులను హరించి, శమింపజేసే దివ్యధార

ఓం విష్ణుపాదాబ్జసమ్భూతే, గంగే త్రిపథగామిని।
ధర్మద్రవేతి విఖ్యాతే, పాపం మే హర జాహ్నవి ॥19॥

**ఓం శ్రీ గంగాయై నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, ధ్యాయమి॥**

❖ **తీర్థాలు :** మానవ అంతఃకరణలో సత్ప్రవృత్తులకు, సత్కామనలకు బీజారోపణ చేసి వికసింపజేసే సమర్థ దివ్య ప్రవాహం

**ఓం పుష్కరాదీని తీర్థాని, గంగాద్యాః సరితస్తథా -**
**ఆగచ్ఛన్తు పవిత్రాణి, పూజాకాలే సదా మమ ॥20॥**
**ఓం శ్రీ సర్వ తీర్థేభ్యో నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి॥**

❖ **నవగ్రహాలు :** విశ్వ జడ-చేతన ప్రకృతిలో సూత్రబద్ధతను ప్రసాదించే శక్తులకు ప్రతీకలు

**ఓం బ్రహ్మామురారిస్త్రిపురాన్తకారీ, భానుః శశీభూమిసుతో బుధశ్చ।**
**గురుశ్చ శుక్రః శనిరాహుకేతవః సర్వేగ్రహాః శాన్తికరా భవన్తు ॥21॥**
**ఓం శ్రీ నవగ్రహేభ్యో నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి॥**

❖ **షోడశమాతృకలు :** అంతరంగంలోను, అంతరిక్షంలోను నివసించే 16 కల్యాణకారక శక్తులయుగ్మం -

**ఓం గౌరీ పద్మా శచీ మేధా, సావిత్రీ విజయా జయా।**
**దేవసేనా స్వధా స్వాహా, మాతరో లోకమాతరః ॥22॥**

**ధృతిః పుష్టిస్తథా తుష్టిః, ఆత్మనః కులదేవతా।**
**గణేశేనాధికా హ్యోతా, వృద్ధౌ పుజ్యాశ్చ షోడశ ॥23॥**
**ఓం శ్రీ షోడశ మాతృకాభ్యో నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, ధ్యాయామి॥**

❖ **సప్తమాతృకలు :** మంగళకార్యాలలో తల్లిలాగా సంరక్షణనిచ్చే ఏడు మహాశక్తులు.

**ఓం కీర్తిర్లలక్ష్మీర్ధృతిర్మేధా, సిద్ధిః ప్రజ్ఞా సరస్వతీ।**
**మాంగల్యేషు ప్రపూజ్యాశ్చ, సప్తైతా దివ్యమాతరః ॥24॥**

**ఓం శ్రీ సప్తమాతృకాభ్యో నమఃఉ_ ఆవాహయామి,**
**స్థాపయామి, ధ్యాయామి॥**

❖ **వాస్తుదేవుడు :** వస్తువులలో సన్నిహితంగా వుండే చేతనాశక్తి

**ఓం నాగపృష్టసమారూఢం, శూలహస్తం మహాబలమ్।**
**పాతాళనాయకం దేవం, వాస్తుదేవం నమామ్యహం ॥25॥**
**ఓం శ్రీ వాస్తుదేవాయ నమః। ఆవాహయామి**
**స్థాపయామి, ధ్యాయామి॥**

❖ **క్షేత్రపాలుడు :** విభిన్న క్షేత్రాలలో దేవత్వాన్ని సంచరింపజేసే సూక్ష్మశక్తి

**ఓం క్షేత్రపాలాన్నమస్యామి, సర్వారిష్టనివారకాన్।**
**అస్య యాగస్య సిద్ధ్యర్థం, పూజయారాధితాన్ మయా ॥26॥**
**ఓం శ్రీ క్షేత్రపాలాయ నమః । ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి॥**

## ॥ సర్వదేవ నమస్కారం ॥

దేవతల ఆవాహనం తరువాత సర్వదేవతలకు నమస్కారం చెయ్యాలి. దేవశక్తుల సన్మానం, వారిపట్ల శ్రద్ధను ప్రకటించడమే కాక మనసు, కోరికలు దేవత్యం వైపే వుండాలనేది నమస్కార వుద్దేశ్యం. మన మనసులో అనర్ధకారకమైన ఆసురీ ప్రవృత్తుల పట్ల కూడ తలవంచవలసి వస్తుంది. వాటిని నాశనం చేసి మరల కల్యాణప్రదమైన దేవత్వం వైపు తులతూగే అభిరుచిని ఉత్పన్నం చేసుకోవడం కూడ ఒక ప్రయత్నమే. ఈ భావనలతో దేవ నమస్కారం చేయాలి.

నమస్కారంలో ఆరు దేవ దంపతులకు మరియు విశేష సామాజిక కర్తవ్యాలను నిర్వహించే దైవీతత్వాల గౌరవం, అభినందన అభివందనం చేస్తూ మానవత్వం పట్ల నమస్కార - వందనాల ప్రక్రియను పూర్తిచేయాలి.

(1) వివేకానికి గణేషుడు మరియు ఆయన పత్నులు సిద్ధి-బుద్ధి (2) సమృద్ధి, వైభవాలకు లక్ష్మీనారాయణులు (3) వ్యవస్థ మరియు నియంత్రణకు ఉమామహేశ్వరులు (4) వాక్కు మరియు భావనలకు వాణి-హిరణ్యగర్భులు (5)

కళ మరియు భావనలకు వాణి–హిరణ్యగర్భులు (5) జన్మనిచ్చి పోషించే దేవ ప్రతిమలను మాతా–పితలు అంటారు. ఈ ఏడు జంటల పట్ల కృతజ్ఞతను ప్రకటించి, వారి ఉపయోగాన్ని, అవసరాన్ని అర్థం చేసుకోవడానికి నమస్కార – వందనం చేయాలి. (6) కులదేవత – మన వంశంలో ఉత్పన్నమైన మహా మానవులు (7) జీవన లక్ష్యాన్ని సరళం చేసే – ఇష్టదేవత (8) శాసన – సంచాలనకు – గ్రామదేవత (9) స్థాన దేవతలు – పంచాయతీ, సమాజ సేవకులు (10) వాస్తు దేవతలు – శిల్పి కళాకారులు, వైజ్ఞానికులు (11) ప్రతి లోకమంగళ కార్యంలోను నిరంతర పరమార్ధ పరాయణులు – సర్వదేవతలు (12) ఆర్ష చరిత్ర, సద్‌జ్ఞానము, సాధనారతులు – బ్రాహ్మణులు (13) ప్రేరణలు మరియు ప్రకాశాన్నిచ్చే స్థానాలు మరియు వ్యక్తులు (14) మానవత్వ దివ్యచేతన గాయత్రీ – ఇవన్నీ దేవతత్వాలు.

**ఓం సిద్ధి బుద్ధి సహితాయ శ్రీ మన్మహాగణాధి పతయే నమః।**
**ఓం లక్ష్మీనారాయణాభ్యాం నమః।**
**ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః।**
**ఓం వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః।**
**ఓం శచీపురంధరాభ్యాం నమః।**
**ఓం మాతాపితృచరణ కమలేభ్యో నమః।**
**ఓం కులదేవతాభ్యో నమః।**
**ఓం ఇష్టదేవతాభ్యో నమః।**
**ఓం గ్రామదేవతాభ్యో నమః।**
**ఓం స్థాన దేవాతభ్యో నమః।**
**ఓం వాస్తు దేవతాభ్యో నమః।**
**ఓం సర్వేభ్యో దేవేభ్యో నమః।**
**ఓం సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో నమః।**
**ఓం సర్వేభ్యస్తీర్థేభ్యో నమః।**
**ఓం ఏతత్కర్మ ప్రధాన శ్రీ గాయత్రీ దేవ్యై నమః।**
**ఓం పుణ్యం పుణ్యాహం దీర్ఘమాయురస్తు**

## ॥ షోడశోపచార పూజ ॥

దేవశక్తులు మరియు అతిథుల పూజా – సత్కార్యాలకు భారతీయ సంస్కృతిలో 16 ఉపచారాలు వాడుకలో ఉన్నాయి. మన స్థితిని. అతిథి స్థాయిని బట్టి స్వాగత ఉపచారాల నిర్ధారణ జరుగుతుంది. దేవపూజలో రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. దేవతలకు పదార్థాలతో అవసరం లేదు. అందుకని ఆ విషయంలో ఉపేక్ష – నిర్లక్ష్యం పనికిరాదు. ఎవరయినా సంపన్నులు లేదా గౌరవనీయ వ్యక్తులు మన ఇంటికి వస్తే వారికేం తక్కువ? అని చెప్పి కావలసిన వస్తువులను అందజేయడంలో ఉపేక్షించం కదా? అలాంటి జాగ్రత్తే ఇక్కడ కూడా పాటించాలి.

దేవతలకు పదార్థాల ఆకలి వుండదు. పదార్థాల సమర్పణ ద్వారా వ్యక్తీకరించే శ్రద్ధే వారిని సంతుష్టులను చేస్తుంది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని మంచి పదార్థాలను ఇచ్చి దేవతల మీద కృతఘ్నతా భావం రాకుండా చేసుకోవాలి. శ్రద్ధ – సమర్పణలే ప్రాముఖ్యంగా భావించాలి. ఏవైనా పదార్థాల వెలితి వుంటే భావనాత్మకంగా వాటిని భర్తీ చేయాలి.

పూజ సమయంలో ఒక ప్రతినిధి పూజ చేయాలి. మిగిలినవారందరూ భావనా పూర్వకంగా కార్యక్రమాన్ని శక్తివంతం చేయాలి. పూజాస్థలం వద్ద ఉపచారణ క్రమాన్ని సరియైన రీతిలో చేయించడానికి ఒక స్వయంసేవకుడు వుండాలి. ఒక మంత్రం చెప్పి సంబంధిత వస్తువు సమర్పించడానికి సమయం ఇచ్చి, రెండవ మంత్రం చెప్పాలి.

**ఓం సర్వేభ్యో దేవేభ్యో నమః। ఆవాహయామి, స్థాపయామి ॥1॥**
**ఆసనం సమర్పయామి ॥2॥ పాద్యం సమర్పయామి ॥3॥**
**అర్ఘ్యం సమర్పయామి ॥4॥ ఆచమనమ్ సమర్పయామి ॥5॥**
**స్నానమ్ సమర్పయామి ॥6॥ వస్త్రమ్ సమర్పయామి ॥7॥**
**యజ్ఞోపవీతమ్ సమర్పయామి ॥8॥ గంధం విలేపయామి ॥9॥**
**అక్షతాన్ సమర్పయామి ॥10॥ పుష్పాణి సమర్పయామి ॥11॥**
**ధూపమ్ ఆఘ్రాపయామి ॥12॥ దీపం దర్శయామి ॥13॥**
**నైవేద్యం నివేదయామి ॥14॥ తాంబూలపూగీఫలాని**
**సమర్పయామి ॥15॥ దక్షిణాం సమర్పయామి ॥16॥**

**సర్వాభావే అక్షతాన్ సమర్పయామి ॥17॥**

**తతో నమస్కారం కరోమి-**

**ఓం నమోఽ స్త్వనంతాయ సహస్రమూర్తయే, సహస్రపాదాక్షి -శిరోరుబాహవే । సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే, సహస్రకోటీయుగధారిణే నమః॥**

## ॥ స్వస్తివాచనమ్ ॥

స్వస్తి అంటే కల్యాణకారమైన, హితకారణమైన మరియు వాచనం అంటే ఘోషణ అనే అర్ధంలో వాడుతారు. వాణి, ఉపకరణాల ద్వారా స్థూల జగత్తులో ఘోషణ (ప్రకటన) జరుగుతుంది. మంత్రాల మాధ్యమంగా సూక్ష్మజగత్తులోకి మన భావనల ప్రవాహాన్ని పంపుతాము. సాత్విక శక్తులు మన విశ్వసనీయమైన కల్యాణకారక భావాల ప్రమాణికతను పొంది వాటి అనుగ్రహానికి అనుకూలంగా వాతావరణాన్ని ఉత్పన్నం చేయుగాక! ఈ భావన చేయాలి. అనుకూలతలు రెండు రకాలు: (1) అవాంఛనీయత నుండి రక్షణ, (2) వాంఛనీయతా యోగం. ఈ అధికారాన్ని కూడ దేవశక్తులకు వదలివేస్తూ స్వస్తివాచనం చేయాలి.

**ఓం గణానాం త్వా గణపతి ఁ (గ్వం) హవామహే, ప్రియాణాం త్వా ప్రియపతి ఁ (గ్వం) హవామహే, నిధీనాం త్వా నిధిపతి ఁ (గ్వం) హవామహే, వసోమమ। అహమజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్ ॥ - 23.19**

**ఓం స్వస్తి న ఽ ఇంద్రో వృద్ధ శ్రవాః, స్వస్తి నః పూషా విశ్వవేదాః। స్వస్తినస్తార్క్ష్యోఽ అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు। - 18.36**

**ఓం పయః పృథివ్యాం పయః ఓషధీషు పయోదివ్యంతరిక్షే పయోధాః పయస్వతీః ప్రదిశః సన్తుమహ్యం ॥**

**ఓం విష్ణోరరాట్మసి విష్ణోః, శ్నప్త్రే స్థో విష్ణోః, స్యూరసి విష్ణోర్ధ్రువోఽ సి వైష్ణవమసి విష్ణవే త్వా॥ - 5.21**

**ఓం అగ్నిర్దేవతా వాతో దేవతా, సూర్యోదేవతా చన్ద్రమా దేవతా,**
**వసవో దేవతా రుద్రా దేవతా, ఆదిత్యాదేవతా మరుతో దేవతా,**
**విశ్వేదేవా దేవతా, బృహస్పతిర్దేవతేన్ద్రో దేవతా, వరుణో దేవతా॥**

**ఓం ద్యౌః శాన్తిరన్తరిక్ష ఁ (గ్వం) శాంతిః, పృథివీ శాన్తిఃరాపః**
**శాన్తిరోషధయః శాన్తిః। వనస్పతయః శాన్తిర్విశ్వేదేవాః**
**శాన్తిర్బ్రహ్మ శాంతిః, సర్వ ఁ (గ్వం) శాంతిః, శాన్తి రేవ శాన్తిః**
**సా మా శాంతిరేధి। - 36.17**

**ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరాసువ యద్భద్రం**
**తన్న౨ ఆసువ।**

**ఓం శాన్తిః, శాన్తిః, శాన్తిః। సర్వారిష్ట సుశాన్తిర్భవతు॥ - 30.3**

## ॥ రక్షా విధానమ్ ॥

ఉత్కృష్ట పరిస్థితులను స్థాపన చేసి శుభకార్యాలను చేయవలసిన అవసరం వున్నచోట దుష్టుల దుష్ప్రవృత్తులతో కూడ జాగ్రత్తగా పోరాడాలి. బలహీనమవ్వడమే గాక తమతో సమానమైన వారినే సజ్జనులుగా భావించడం వలన మరియు క్షమ, ఉదారతల పేరుతో అవినీతితో పోరాడే సాహసాన్ని పరాక్రమాన్ని కూడ పోగొట్టుకుంటారు. దీనితో అనాచార తత్వాలు లాభపడతాయి. యజ్ఞం లాంటి సత్కర్మల అభివృద్ధితో అసురత్వం కనీసం నిలదొక్కుకోలేని చురుకైన వాతావరణం ఏర్పడుతుంది. ఈ అనుమానంతోనే అసుర ప్రవృత్తులు గల వ్యక్తులు శుభకార్యాలు విజయవంతం కాకుండా కుట్రలు పన్నుతుంటారు.

ఈ పరిస్థితులతో కూడ ధర్మపరాయణులైన వ్యక్తులకు పరిచయం వుండాలి. సంయమనం, ఉదారం, సత్యం, న్యాయం లాంటి ఆదర్శాలను స్వయంగా పాటించడంతో పాటు దుష్టత్వాన్ని నశింపజేసే వ్యక్తిగత మరియు సామూహిక శక్తులను ఏకం చేయాలి. ఈ సామర్థ్యం మరియు జాగ్రత్తల పేరే రక్షావిధానం. దశదిశలలోను విఘ్నకారులు వుండవచ్చు. వాటిని గమనిస్తూ దెబ్బతీయడానికి అన్ని దిశలలో మంత్రపూరిత అక్షతలను చల్లడం జరుగుతుంది. అ దుష్టశక్తులతో పారాడే శక్తిని

ప్రసాదించమని భగవంతుని యాచించే ప్రక్రియ కూడ ఇందులో కలసివుంది. ఎడమచేతిలో అక్షతలు తీసుకొని, ఏ దిశ యొక్క రక్షామంత్రం చెప్పబడుతుందో ఆ దిక్కులో అక్షతలు చల్లాలి.

**ఓం పూర్వే రక్షతు వారాహః ఆగ్నేయ్యాం గరుడ ధ్వజః।**
**దక్షిణే పద్మనాభస్తు, నైఋుత్యాం మధుసూదనః ॥1॥**
**పశ్చిమే చైవ గోవిన్దో, వాయవ్యాం తు జనార్దనః।**
**ఉత్తరే శ్రీపతీ రక్షేద్, ఐశాన్యాం హి మహేశ్వర ః ॥2॥**
**ఊర్ధ్వం రక్షతు ధాతా వో, హ్యధోఽ నన్తశ్చ రక్షతు।**
**అనుక్తమపి యత్ స్థానం, రక్షత్వీశో మమాద్రి ధృక్ ॥3॥**
**అప సర్పన్తు తే బూతా, యే భూతా భూమిసంస్థితాః।**
**యే భూతా విఘ్నకర్తారః తే గచ్ఛన్తు శివాజ్ఞయా ॥4॥**
**అపక్రామన్తు భూతాని, పిశాచాః సర్వతో దిశమ్।**
**సర్వేషామవిరోధేన, యజ్ఞకర్మ సమారభే ॥5॥**

## ॥ అగ్నిస్థాపనా ॥

యజ్ఞాగ్నిని బ్రహ్మకు ప్రతినిధిగా భావించి యజ్ఞకుండములో అగ్నికి ప్రాణప్రతిష్ఠ చేస్తాము. ఆ భావనతోనే అగ్నిస్థాపన విధానం నిర్వహించాలి. కుండములో ప్రథమ – అగ్నిజ్యోతి కనబడగానే అందరూ యజ్ఞ భగవంతునికి భావనతో నమస్కరించాలి.

అగ్నిస్థాపనకు ముందే ప్రజ్వలింపజేయడానికి ఎటువంటి బాధ కలుగకుండా వుండే విధంగా సమిధలను కుండములో అమర్చాలి. అగ్నికి పైన సన్నని ఎండుపుల్లలను వుంచితే అగ్ని త్వరగా ప్రవేశిస్తుంది. ఒక చెంచాలో కర్పూరం గాని, నేతిలో తడిపిన లావుపాటి వత్తిని పెట్టి, వెలిగించి అగ్నిని స్థాపించాలి.

**ఓం భూర్భువః స్వర్ద్యౌరివ భూమ్నా, పృథివీవ వరిమ్ణా। తస్యాస్తే**
**పృథివి దేవయజని, పృష్ఠేఽ గ్నిమన్నాదమన్నాద్యాయా- దధే।**
**అగ్నిం దూతం పురోదధే, హవ్యవాహముపబ్రువే।**
**దేవాం ఽ అసాదయాదిహ।** - 3.5, 22.17

**ఓం అగ్నయే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**
**జం, గంధాక్షతం, పుష్పాణి, ధూపమ్, దీపం, నైవేద్యం**
**సమర్పయామి॥**

## ॥ గాయత్రీ స్తవనమ్ ॥

ఈ స్తవనంలో (ఆ.హృ.స్తో.)లో గాయత్రీ మహామంత్ర అధిష్ఠాన దేవత సవితా - దేవత ప్రార్థన వున్నది. దీనిని అగ్నికి అభినందన, అభివందన అని కూడా చెప్పవచ్చు. ప్రతి పల్లవిలోను వరించే యోగ్యత గల సవితా-దేవత మమ్ములను పవిత్రం చెయ్యి అని చెప్పబడింది. దివ్యత, పవిత్రత సంచరిస్తున్నట్లు పులకించాలి.

**యన్మండలం దీప్తికరం విశాలమ్,**
**రత్నప్రభం తీవ్రమనాది రూపమ్।**
**దారిద్ర్య - దుఃఖ క్షయకారణం చ,**
**పునాతు మాంతత్సవితుర్వరేణ్యమ్ ॥1॥**

**యన్మండలం దేవగణైః సుపూజితమ్,**
**విప్రైః స్తుతం మానవ ముక్తికోవిదమ్।**
**తం దేవదేవం ప్రణమామి భర్గం**
**పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥2॥**

**యన్మండలం జ్ఞానఘనం త్వగమ్యం,**
**త్రైలోక్య పూజ్యం త్రిగుణాత్మరూపమ్**
**సమస్త-తేజోమయ - దివ్య రూపం**
**పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥3॥**

**యన్మండలం గూఢమతి ప్రభోదం**
**ధర్మస్య వృద్ధిం కురుతే జనానామ్**
**యత్ సర్వపాపక్షయ కారణంచ**
**పునాతుమాం తత్సవితుర్వరేణ్యం ॥4॥**

యన్మండలం వ్యాధి వినాశదక్షం
　　యదృగ్-యజుః సామసు సంప్రగీతమ్।
ప్రకాశితం యేన చ భూర్భువః స్వః
　　పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥5॥

యన్మండలం వేదవిదో వదన్తి,
　　గాయన్తి యచ్చారణ - సిద్ధ సంఘాః।
యద్యోగినో యోగజుషాం చ సంఘాః
　　పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥6॥

యన్మండలం సర్వజనేషు పూజితం,
　　జ్యోతిశ్చ కుర్యాదిహ మర్త్యలోకే।
యత్కాల - కాలాదిమనాదిరూపమ్,
　　పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥7॥

యన్మండలం విష్ణుచతుర్ముఖాస్యం,
　　యదక్షరం పాపహరం జనానామ్।
యత్కాల కల్పక్షయకారణం చ,
　　పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥8॥

యన్మండలం విశ్వసృజాం ప్రసిద్ధం,
　　ఉత్పత్తి - రక్షా - ప్రళయ- ప్రగల్భమ్
యస్మిన్ జగత్సంహరతేఖిలం చ,
　　పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥9॥

యన్మండలం సర్వగతస్య విష్ణోః
　　ఆత్మా పరంధామ - విశుద్ధతత్త్వమ్।
సూక్ష్మాన్తరైర్యోగపథానుగమ్యం,
　　పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥10॥

**యన్మండలం బ్రహ్మావిదో వదన్తి,**

**గాయన్తి యచ్చారణ - సిద్ధ సంఘాః।**

**యన్మండలం వేద-విదః స్మరన్తి,**

**పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్।** **॥11॥**

**యన్మండలం వేదవిదోపగీతం**

**యద్యోగినాం యోగపథాను గమ్యం।**

**తత్సర్వవేదం ప్రణమామి దివ్యం**

**పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్** **॥12॥**

## ॥ అగ్ని ప్రదీపనమ్ ॥

ప్రదీప్తమై అగ్నిలోనే ఆహుతులు ఇవ్వాలి. విసనకర్రతో విసురుతూ అగ్నిని ప్రజ్వలింపజేయాలి. పొగతో నిండిన నిప్పులలో ఆహుతులు ఇవ్వకూడదు.

తక్కువ కాలమైనా జీవితాన్ని దీప్తివంతంగా, జ్వలనశీలంగా ప్రచండంగా, చురుకుగా మరియు ప్రకాశంవంతంగా జీవించాలి. పొగతో నిండిన అగ్ని ఒక సంవత్సరం వెలిగినా దానికన్నా వెలుగునిచ్చే జ్వాల ఒక క్షణం వెలిగితే చాలు. మనలో నిద్రిస్తున్న శక్తులను జాగృతం చేసే ప్రేరణ అగ్ని ప్రదీపనంలో వున్నది.

**ఓం ఉద్‌బుధ్యస్వాగ్నే ప్రతి జాగృహి, త్వమిష్టా పూర్తే**

**సగ్ం సృజేథామయం చ। అస్మిన్త్సధస్తే అధ్యుత్తరస్మిన్,**

**విశ్వే దేవా యజమానశ్చ సీదత ॥** **- 15.54, 18.61**

## ॥ సమిధాధానమ్ ॥

యజ్ఞపురుషుడు అగ్నిదేవుడు ప్రకటితమయ్యాక నాలుగు సన్నని, చిన్న సమిధలను నేతిలో ముంచి ఒక్కొక్కటిగా నాలుగు మంత్రాలతో నాలుగుసార్లు సమర్పించాలి.

నాలుగు సత్యాలను అగ్నిదేవుని సాక్షిగా స్మరించుకోవడానికి ఈ నాలుగు సమిధలను సమర్పించడం జరుగుతుంది. (1) బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం మరియు సన్యాసాల వ్యవస్థను పూర్తిచేయడం (2) ధర్మ, అర్థ, కామ, మోక్షాలను

పొందడానికి కావలసిన జీవనక్రమాన్ని అవలంబించడం (3) సాధన, స్వాధ్యాయం, సంయమనం, సేవ – ఈ నాలుగు గుణాలను అవలంబించడం (4) శరీరబలం, మనోబలం, ఆత్మబలం, బ్రహ్మబలం ఈ నాలుగు శక్తుల కోసం ప్రబల ప్రయత్నం చేయడం. ఈ నాలుగు ప్రయోజనాలను, ఈ లక్ష్యాన్ని నాలుగు సమిధల ద్వారా స్మృతిపటంలో అంకితం చేసుకోవాలి. మన వ్యక్తిత్వం స్నేహసిక్తంగా, మృదువుగా, కోమలంగా, సరళంగా వుండాలి. ఈ ప్రేరణ పొందడానికి స్నేహ–ఘృతంలో ముంచి నాలుగు సమిధులను సమర్పించాలి. నేతితో కూడిన సమిధలు ఏ విధంగా అగ్నిని ప్రజ్వలింపజేస్తాయో, అదేవిధంగా పైన చెప్పిన శక్తులన్నీ మన సంకల్పము మరియు దైవానుగ్రహాల సంయోగంతో సాధకులు పొందుతున్నారని భావన చేయాలి.

నేతి ఆహుతులను ఇచ్చే స్థానం అనగా వేదికకు ఎదురుగా కూర్చున్నవారు మాత్రమే సమిధా దానం ఇవ్వాలి. జలప్రసేచనం మరియు ఏడు ఆజ్యాహుతులను కూడ వారే ఇవ్వాలి.

1. **ఓం ఆయన్త ఇధ్మ ఆత్మా, జాతవేదస్తేనేధ్యస్వ వర్ధస్వ।**
   **చేద్ధ వర్ధయ చాస్మాన్ ప్రజయా, పశుభిర్ బ్రహ్మవర్చసేన,**
   **అన్నాద్యేన సమేధయ స్వాహా। ఇదం అగ్నయే జాతవేదసే**
   **ఇదం న మమ॥** ఆశ్వ.గృ.సూ. 1.10

2. **ఓం సమిధాఽగ్నిం దువస్యత, ఘృతైర్బోధయతాతిథిమ్।**
   **అస్మిన్ హవ్యా జుహోతన స్వాహా। ఇదం అగ్నయే ఇదం న**
   **మమ॥**

3. **ఓం సుసమిద్ధాయ శోచిషే, ఘృతం తీవ్రం**
   **జుహోతన। అగ్నయే జాతవేదసే స్వాహా। ఇదం**
   **అగ్నయే జాతవేదసే ఇదం న మమ॥**

4. **ఓం తం త్వా సమిధ్భిరంగిరో, ఘృతేన వర్ధయామసి।**
   **బృహచ్ఛోచా యవిష్ఠ్య స్వాహా। ఇదం అగ్నయే**
   **అంగిరసే ఇదం న మమ॥ - 3.1-3**

## ॥ జలప్రసేచనమ్ ॥

అగ్ని, జలం ఒక జంట. యజ్ఞం అగ్ని, జలం గాయత్రి. వీటినే జ్ఞాన - కర్మ అని కూడ చెప్పవచ్చు. ఈ జంటను (1) తేజస్సు - మధురత (2) శ్రమ సంతోషం (3) సంపాదన - త్యాగం (4) క్రాంతి - శాంతి అని కూడ చెప్పవచ్చు.

ప్రోక్షణి పాత్ర (కాడ లేని చెక్క గరిటె)లో జలం తీసుకొని క్రింది మంత్రాలతో కుండము బయట నాలుగు దిక్కులలో ఒక్కొక్కొ నీటిబొట్టు వదలాలి. అగ్ని చుట్టూ శీతలత్వం వ్యాపిస్తున్నది. అని భావన చేయాలి. దాని పరిణామం శాంతిదాయకం అగుగాక.

**ఓం అదితేऽ ను మన్యస్వ ॥ (ఇతి పూర్వే) తూర్పు**
**ఓం అనుమతేऽ నుమన్యస్వ ॥ (ఇతి పశ్చిమే) పడమర**
**ఓం సరస్వత్యనుమన్యస్వ ॥ (ఇతి ఉత్తరే) ఉత్తరం - గోగృ.సూ 1.3.1-3**
**ఓం దేవ సవితః ప్రసువ యజ్ఞం, ప్రసువ యజ్ఞపతిం**
**భగాయ। దివ్యోగంధర్వః కేతపూః కేతం నః పునాతు,**
**వాచస్పతిర్వాచం నః స్వదతు ॥ (ఇది చతుర్దిక్షు) - 11.7**

## ॥ ఆజ్యాహుతిః ॥

సర్వప్రథమంగా ఏడు మంత్రాలతో కేవలం నేతితోనే ఆహుతులు ఇవ్వాలి ఆ ఆహుతులతో హవన సామాగ్రి హోమం చెయ్యకూడదు. నెయ్యి కరిగించి వుండాలి. నేతిచుక్కలు భూమిమీద, యజ్ఞకుండము మీద పడకుండా స్రువను నేతిలో ముంచి తీసేటపుడు నేతిపాత్ర అంచున రాయాలి. స్వాహా అన్నప్పుడే ఆహుతి ఇవ్వాలి. స్రువను వెనక్కు తీసుకునేటపుడు మిగిలిన నేతిలో ఒక చుక్కను ప్రణీతా పాత్రలో నింపిన నీటిలో విదిలించాలి.

ఘృతానికి రెండవ పేరు స్నేహం అంటే ప్రేమ, సహానుభూతి, సేవ, అనుభవము, దయ, మమత, ఆత్మీయత, కరుణ, ఉదారత, వాత్సల్యంలాంటి సద్గుణాలు ఈ ప్రేమను వ్యక్తీకరించడంలో ఇమిడి ఉన్నాయి. నిస్వార్థ భావనతో ఉన్నత ఆదర్శాలతో సాధించేదే దివ్యప్రేమ. ఈ దివ్య ప్రేమ స్నేహఘృతం యజ్ఞ పరమార్థంతో జోడింపబడితే

దేవతలు ప్రసన్నమవుతారు. ఆ శిక్షణే ఈ ఏడు నేతి ఆహుతులలో వున్నది. నిజమైన ప్రేమపాత్రులు ఏడుగురే. ఈ ఏడింటినీ ఈశ్వరరూపియైన సూర్యుని – ఏడు కిరణాలుగా చెప్పవచ్చు. ఇవే బ్రహ్మాదిత్యుని ఏడు అశ్వాలు (1) ప్రజాపతి పరమేశ్వరుడు (2) ఇంద్రుడు–ఆత్మ (3) అగ్ని – వైభవం (4) సోముడు – శాంతి (5) భూ:– శరీరం, (6) భువ:–మనస్సు (7) స్వ:–అంత:కరణం. ఈ ఏడుగురు దేవతలను స్వచ్ఛమైన మనసుతో ప్రేమించాలి. అంటే వీటి సంస్మరణ మరియు అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నిస్తూ వుండాలి. ఇదే దేవతలందరికీ ఇచ్చే ఏడు ఆహుతుల ప్రయోజనం.

1. **ఓం ప్రజాపతయే స్వాహా। ఇదం ప్రజాపతయే ఇదం న మమ॥ 18.28**
2. **ఓం ఇంద్రాయ స్వాహా। ఇదం ఇంద్రాయ ఇదం న మమ॥**
3. **ఓం అగ్నయే స్వాహా। ఇదం అగ్నయే ఇదం న మమ॥**
4. **ఓం సోమాయ స్వాహా। ఇదం సోమాయ ఇదం న మమ॥ - 22.27**
5. **ఓం భూః స్వాహా। ఇదం అగ్నయే ఇదం న మమ॥**
6. **ఓం భువః స్వాహా। ఇదం వాయవే ఇదం న మమ॥**
7. **ఓం స్వః స్వాహా। ఇదం సూర్యాయ ఇదం న మమ॥ - గో.గృ.సూ. 1.8.15**

## ॥ గాయత్రీ మంత్రాహుతిః ॥

గాయత్రీ మంత్ర ఆహుతులు ఎన్ని ఇవ్వాలో దానికి అనుగుణంగా సామాగ్రి, నెయ్యి, సమిధలు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. మధ్యమ మరియు ఉంగరపు వేళ్ళపై హవన సామాగ్రి తీసుకోవాలి. బొటనవేలితో దానిని నెమ్మదిగా ముందుకు వేస్తూ ఆహుతిగా ఇవ్వాలి. ఆహుతి ఇచ్చేవారందరూ కలసి మంత్రం చెప్పాలి. స్వాహా పదాన్ని ఉచ్చరిస్తూనే చెయ్యి ముందుకు చాపి ఆహుతి ఇవ్వాలి. హవన సామాగ్రి అటు, ఇటు పడకుండా అగ్నిలోనే పడాలి. ఆహుతి ఒక్కసారే ఇవ్వాలి. అరచేయి పైవేపే వుండాలి. ఆహుతి ఇచ్చిన తరువాత ఇదం గాయత్ర్యై ఇదం న మమ అని చెప్పాము. దీని అర్థం ఈ యజ్ఞానుష్ఠాన పుణ్య–పరమార్థం స్వార్థ సాధన కోసం కాక లోకకల్యాణం కోసం చేయబడుతున్నది. గౌరవనీయ అతిధులకు ప్రేమపూర్వకంగా ఏ విధంగా భోజనం పెడతామో అదే విధంగా శ్రద్ధా–భక్తి మరియు గౌరవ భావనతో అగ్నిదేవుని నోటిలో ఆహుతి ఇవ్వాలి. లోకకల్యాణం కోసం శ్రమ, తపస్సు త్యాగం చేస్తున్నాము. అగ్నిస్పర్శతో కట్టెలు అగ్నిగా మారిపోతాయి. అదేవిధంగా యజ్ఞపురుషుని

సాన్నిధ్యానికి వచ్చి ఆహుతులు సమర్పిస్తూ. జీవితాన్ని యజ్ఞమయం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఈ భావనలతో ఆహుతులు ఇవ్వాలి. గాయత్రీ మంత్రంతో 24 ఆహుతులు ఇవ్వాలి. సమయానుసారంగా ఈ సంఖ్యను పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు.

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్, భర్గో దేవస్య ధీమహి।**
**ధియో యోనః ప్రచోదయాత్ స్వాహా।**
**ఇదం గాయత్ర్యై ఇదం న మమ ॥ - 36.3**

## ॥ మహామృత్యుంజయ మంత్రాహుతిః ॥

ప్రతిసారీ మంత్రోచ్చారణతో పాటు మనము, కుటుంబము, సమాజము, దేశము, సమస్త విశ్వము, దు:ఖదాయక బంధనాల నుండి ముక్తిని పొందడమే కాక సత్కర్మల ద్వారా అమరత్వాన్ని ప్రసాదించే సూత్రాలతో మమేకమవుతున్నట్లు భావన చేయాలి. స్వాహా శబ్దంతో ఆహుతులు సమర్పించాలి.

**ఓం త్ర్యంబకం యజామహే, సుగంధిం పుష్టివర్ధనమ్**
**ఉర్వారుక మివబంధనాన్, మృత్యోర్ముక్షీయ మాஉ మృతాత్ స్వాహా॥**
**ఇదం మహామృత్యుంజయాయ, ఇదం న మమ॥**

## ॥ స్విష్టకృత హోమం ॥

దీనిని ప్రాయశ్చిత్త ఆహుతి అంటారు. ఆహుతులలో ఏవైనా పొరపాటు జరిగివుంటే దానిని పూరించడానికి యజ్ఞాగ్నికి నైవేద్య రూపంలో ఈ కృత్యం చెయ్యాలి. స్విష్టకృత హోమంలో మృష్టాన్నము (పొంగలి) సమర్పించాలి. మృష్టాన్నం అన్నివిధాల మాధుర్యాన్ని సూచిస్తుంది. వాణిలో మధుర-వచనాలు, వ్యవహారంలో మధుర శిష్టాచారం, మనసులో అందరిపట్ల మధుర అనుభూతి, నవ్వుతూ - నవ్వుతూ వుండే మధుర స్వభావాలు ఈ మధుర మృష్టాన్న ప్రతీకలుగా దేవతల సమ్ముఖమున సమర్పింపబడుతున్నవి. ఇదే స్విష్టకృతి ఆహుతి ప్రయోజనం.

స్రుచి (గరిటె లాంటి చెక్కపాత్ర)లో పొంగలి, నెయ్యి నింపి నేతి ఆహుతులు ఇచ్చినవారే ఇవ్వాలి. ఆరంభంలోను, చివరిలోని కొన్ని ప్రత్యేక కృత్యాలు నేతిహోమం చేసేవారే చెయ్యాలి. ఇవన్నీ వారు అందరికీ ప్రతినిధులుగా చేస్తారు. స్విష్టకృత ఆహుతి వారి స్థానాలలో కూర్చునే ఇవ్వాలి.

**ఓం యదస్య కర్మణోఽ_ త్యరీఽ_ చం, యద్వాన్యూనమిహాకరమ్। అగ్నిష్టత్ స్విష్టకృద్ విద్యాత్సర్వం స్విష్టం సుహుతం కరోతు మే। అగ్నయే స్విష్టకృతే సుహుతహుతే, సర్వప్రాయశ్చిత్తాఽ_ హుతీనాం కామానాం, సమర్ధయిత్రే సర్వాన్నః కామాన్సమర్ధయ స్వాహా। ఇదం అగ్నయే స్విష్టకృతే ఇదం న మమ॥** ఆశ్వ.గృ.సూ. 1.10.

## ॥ దేవదక్షిణా - పూర్ణాహుతిః ॥

మనిషి గొప్పతనం చేసిన శ్రేష్ఠ సంకల్పాలను పూర్తిచేయడంలోనే వుంది మనిషి అసంపూర్ణుడే. అతను తన పూర్ణత్వం కోసం ప్రయత్నం చేయాలి. యజ్ఞీయ జీవనంలో అభిరుచి కలిగిన ఆదర్శవాదులు అగ్నిసాక్షిగా పూర్ణత్వదిశగా నిరంతరం ముందుకు సాగుతూ, లక్ష్యం సాధించిన తరువాతే విశ్రాంతి తీసుకుంటామనే వ్రతాన్ని తీసుకోవాలి. మనిషి ఎప్పుడూ పశుత్వం వైపు కాక దైవత్యం వైపు సాగుతూ హీనప్రవృత్తులకు దూరంగా వుండాలి. యజ్ఞంతో దేవత్వం ప్రాప్తిస్తుంది. యజ్ఞం నుండి ఉత్పన్నమైన శక్తిని, యజ్ఞభగవానుని ఆశీర్వాదాన్ని హీనప్రవృత్తుల వినాశనానికే వినియోగించాలి. అందుకోసం మనలోని ఏదో ఒక దోష దుర్గుణాన్ని వదిలివేసి ఒక సద్గుణాన్ని అలవర్చుకునే సంకల్పాన్ని మనసులో చెయ్యాలి. దేవశక్తులు శ్రేష్ఠ సంకల్పాలను పూర్తిచేయడానికి ఆశీర్వాదాన్ని, శక్తిని ప్రసాదిస్తాయి. దానిని పూర్తిస్థాయిలో పాటించే శక్తిని ఇవ్వమని ప్రార్థిస్తూ పూర్ణాహుతి సమర్పించాలి.

దేవదక్షిణ సందర్భంలో వదలివేసే దోషాలు మరియు తీసుకునే యోగ్యమైన సద్గుణాలు, నియమాలు సమయము మరియు పరిస్థితులను బట్టి చెప్పవచ్చు. వాటి సూచిక ముందు పేజీలలో ఇవ్వబడింది.

అందరూ లేచి నిలబడాలి. చేతులలోకి ఒక చిటికెడు హవనసామాగ్రి తీసుకోవాలి. నేతి ఆహుతి సమర్పించినవారు స్రుచిలో వక్కలేదా కొబ్బరికురిడీ మరియు నెయ్యితీసుకొని స్వాహా చెప్పినపుడు ఆహుతి ఇవ్వాలి.

**ఓం పూర్ణమదః పూర్ణమిదం, పూర్ణాత్ పూర్వముదచ్యతే।**
**పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణమేవావ శిష్యతే॥**

**ఓం పూర్ణాదర్వి పరాపత, సుపూర్ణా పునరాపత।**

**వస్నేవ విక్రీణా వహా, ఇషమూర్జ ఁ (గ్వం) శతక్రతో స్వాహా॥**

**ఓం సర్వం వై పూర్ణ ఁ (గ్వం) స్వాహా ॥** బృహ.ఉ.5.11 యజ.3.49

## ॥ వసోర్ధారా ॥

చివరి పెద్దనేతి ఆహుతి అనగా స్నేహసౌజన్యాలు. ప్రారంభంలో ఏడు నేతి ఆహుతులు ఇవ్వబడ్డాయి. ఆ ప్రారంభం అంతం కూడ ఇంకా ధారాళంగానే ఉండాలి. వసోర్ధారలో నేతిని అవిచ్ఛిన్నధారగా పోయడం జరుగుతుంది. ఎక్కువ నెయ్యి హోమం చేయడం జరుగుతుంది. కార్యక్రమాన్ని ఎంత ఉత్సాహంతో, త్యాగంతో ప్రారంభించామో అంతంలో అంతకన్న ఎక్కువ ఉత్సాహం ఉండాలి. తరచుగా శు భకార్యాల ప్రారంభంలో అందరూ చాలా సాహసంగా, ఉత్సాహంగా కనిపిస్తారు. కాని చివరికి చల్లబడిపోతారు. మానసికబలం కలవారి నీతి వేరేగా ఉంటుంది. వారు ధర్మమార్గంలో అడుగు ముందుకు వేసినపుడు అడుగడుగునా అధిక వేగాన్ని ప్రదర్శిస్తారు. చివరికి అందులో, యాజ్ఞిక కర్మలో తన్మయత్వం పొందుతారు. యజ్ఞ భగవానుడు సత్కార్యాలలో అవిరళ స్నేహధారను సమర్పించే ప్రవృత్తి మరియు శక్తిని ప్రసాదిస్తున్నాడని భావన చేయాలి.

**ఓం వసోః పవిత్రమసి శతధారం, వసోః పవిత్రమసి**

**సహస్ర ధారమ్। దేవస్త్వా సవితా పునాతు, వసోః**

**పవిత్రేణ శతధారేణ సుప్త్వా కామధుక్షః స్వాహా ॥** - 1.3

## ॥ నీరాజనం - హారతి ॥

హారతి ఇవ్వడంలోని తాత్పర్యం - యజ్ఞ భగవంతుని సన్మానం, పరమార్ధ పరాయణత్వ జ్ఞాన ప్రకాశాన్ని, దశదిశలా వ్యాపింపజేయడం, సర్వత్రా అదే శంఖం పూరించండి. ఘంట నినాదం వినిపించాలి. ప్రతి ధర్మప్రేమికుడు ఈ ప్రయోజనం కోసం ముందుకు రావాలి. హారతిలో దక్షిణ ఇవ్వడం అంటే అలాంటి ప్రయోజనాలకు సహకరించడమే. యజ్ఞభగవానునికి హారతి - ప్రతిష్ఠ, జ్ఞానదీపాల ప్రకాశ విస్తరణతోనే సంభవం. యజ్ఞీయ పరంపర ఈ అనుష్ఠానానికే పరిమితం కాకూడదు. దాని విస్తరణ

వ్యవస్థ యజ్ఞప్రేమికులు చేస్తారు. ఈ కర్తవ్యఉద్ఘాటనకు ప్రతీకగా హారతి ఇవ్వాలి. పళ్ళెములో పుష్పములతో అలంకరించి హారతి వెలిగించాలి. మూడుసార్లు జలం చుట్టూ ప్రోక్షణ చేసి దేవ ప్రతిమలకు హారతి ఇవ్వాలి. మరల మూడుసార్లు జలం ప్రోక్షణ చేసి అందరి వద్దకు హారతి తీసుకెళ్ళాలి. ఇదంతా ఒక ప్రతినిధి చెయ్యాలి. ఆవశ్యకతను బట్టి హారతుల సంఖ్య పెంచవచ్చు.

**ఓం యం బ్రహ్మావేదాన్త విదో వదన్తి, పరం ప్రధానం పురుషం**
**తథాన్యే విశ్వోద్గతేః కారణమీశ్వరం వా, తస్మై నమో**
**విఘ్నవినాశనాయ ॥**

**ఓం యం బ్రహ్మా వరుణేంద్ర రుద్రమరుతః, స్తున్వన్తి దివ్యైః**
**స్తవైః, వేదైః సాంగపదక్రమోపనిషదైః గాయన్తి యం**
**సామగాః॥ ధ్యానావస్థిత - తద్‌గతేన మనసా, పశ్యన్తి**
**యం యోగినో, యస్యాన్తం న విదుః సురాసురగణాః**
**దేవాయ తస్మై నమః॥**

## ॥ గాయత్రీ స్తుతి ॥

**జయతి జయ గాయత్రి మాతా, జయతి జయ గాయత్రీ మాతా**
**సత్ మారగ్ పర్ హమే చలావో, జో హై సుఖ దాత ॥జయతి॥**
**ఆది శక్తి తుమ్ అలఖ్ నిరంజన్, జగపాలన కర్త్రీ**
**దుఃఖ-శోక-భయ క్లేశ- కలహదారిద్ర్యదైన్య హంత్రీ ॥జయతి॥**
**బ్రహ్మారూపిణీ ప్రణత పాలినీ, జగత్ ధాత్ర అంబే।**
**భవ-భయహారీ జన-హితకారీ, సుఖదా జగదంబే ॥జయతి॥**
**జయహారిణి భవ-తారిణి అనఘే, అజ ఆనందరాశీ।**
**అవికారీ అఘహారీ అవిచలిత అమలే అవినాశీ ॥జయతి॥**
**కామధేను సత్-చిత్ ఆనందా, జయ గంగా గీతా।**
**సవితా కీ శాశ్వతీ శక్తి తుమ్ సావిత్రీ - సీతా ॥జయతి॥**

ఋగ్, యజు, సామ అధర్వ ప్రణయినీ, ప్రణవ మహామహిమే।
కుండలినీ సహస్రార సుషుమ్నా, శోభా గుణగరిమే ॥జయతి॥

స్వాహా స్వధా శచీ బ్రహ్మాణీ, రాధా రుద్రాణీ।
జయ సతరూపా వాణీ, విద్యా కమలా కల్యాణీ ॥జయతి॥

జననీ హమ్ హై దీన-హీన, దుఃఖ దారిద్ కే ఘేరే।
యదపి కుటిల కపటీ కపూత, తవు బాలక్ హై తేరే ॥జయతి॥

స్నేహ -సనీ కరుణామయి మాతా! చరణ శరణ దీ జై।
బిలఖ్ రహే హమ్ శిశు సుత తేరే, దయా దృష్టి కీ జై ॥జయతి॥

కామ-క్రోధ-మద-లోభ దంభ-దుర్భావ-ద్వేష హరియే ॥
శుద్ధ బుద్ధి నిష్పాప హృదయ, మన్ కో పవిత్ర కరియే ॥జయతి॥

తుమ్ సమర్థ సబ భ్రాం తి తారిణీ, తుష్టి - పుష్టిత్రాతా।
సత్ మారగ్ పర్ హమే చలావో జో హై సుఖ దాత ॥జయతి॥

జయతి జయ గాయత్రీ మాతా! జయతి జయ గాయత్రీ మాతా।
సత్ మారగ్ పర్ హమే చలావో, జోహై సుఖదాతా ॥జయతి॥

## ॥ కర్పూర హారతి ॥

ఓం కర్పూర గౌరం కరుణావతారం
సంసార సారం భుజగేంద్ర హారం!
సదా వసంతం హృదయారవిందే,
భవం భవానీ సహితం నమామి॥
త్వమేవ మాతా చ పితా త్వమేవ,
త్వమేవ బంధుః చ సఖా త్వమేవ।
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ.
త్వమేవ సర్వం మమ దేవ దేవ॥

## ॥ ఘృతావఘ్రాణమ్ ॥

నేతి ఆహుతులలో మిగిలిన నేతిని ప్రణీతా పాత్రలోని జలంలో సమర్పించడం జరిగింది. దానిని పళ్ళెంలో పెట్టుకొని అందరికీ ఇవ్వాలి. ఈ జలంతో కూడిన నేతిలో కుడిచేతి వ్రేళ్ళ అగ్రభాగాలు ముంచి రెండు అరచేతులకు రాసుకోవాలి. మంత్రాలు చెప్పేటపుడు రెండు చేతులను యజ్ఞకుండం వైపు చాపాలి. యజ్ఞీయ వాతావరణం మరియు సందేశాలను మస్తిష్కంలోను, కళ్ళలోను నింపుకొని, చెవులతో వింటూ నోటితో ఉచ్చరిస్తూ, ఆ దివ్య గంధాన్నే పీలుస్తూ, అలాంటి భావాలు నిండిన వాతావరణాన్ని ఏర్పరచడానికి కావలసిన సామర్థ్యాన్నీ పొందాలనుకునే వారికి యజ్ఞభగవానుని ప్రసాదం ఘృతావఘ్రణం నుండి లభిస్తుంది.

**ఓం తనూపా అగ్నేఽ సి, తన్వం మే పాహి।**
**ఓం ఆయుర్దా అగ్నేఽ సి, ఆయుర్మే దేహి॥**
**ఓం వర్చోదా అగ్నేఽ సి, వర్చో మే దేహి।**
**ఓం అగ్నే యన్మే తన్వాఽ , ఊనంతన్మఽ అపృణ॥**
**ఓం మేధాం మే దేవః సవితా ఆ దధాతు ॥**
**ఓం మేధాం మే దేవీ, సరస్వతి ఆ దధాతు ॥**
**ఓం మేధాం మే అశ్వినౌ, దేవావాధత్తాం పుష్కరస్త్రజౌ॥** పా.గృ.సు.2.4.7-8

## ॥ భస్మధారణమ్ ॥

జీవిత అంతం ఒక భస్మం కుప్ప, గుప్పెడు భస్మంగా తయారై గాలిలో ఎగిరిపోయే దౌర్భగ్యపు మనిషి లోభ, మోహ, అహంకారాలలో నిరంతరం పడివుండడం ఎంత మూర్ఖత్వం. ఈ నిత్య సత్యాన్ని అర్థం చేసుకోగలిగితే, అతడు సుదుర్లభమైన మానవ జీవితాన్ని వ్యర్థమైన, అనర్థమైన కార్యాలలో వృధా చేసుకున్నానే అని పశ్చాత్తాప పడవలసిన అవసరములేని గతి విధులను నిర్ధారించుకుంటాడు. మృత్యువు ఎప్పుడయినా రావచ్చు. ఈ సుందర కళేబరాన్ని చూస్తూ, చూస్తూనే భస్మంగా మార్చవచ్చు. ఈ విషయాన్ని మస్తిష్కంలో చొప్పించడం కోసమే యజ్ఞభస్మాన్ని నుదుటిపై ధరిస్తాము. ఈ భస్మాన్ని నుదురు, కంఠం భుజాలు మరియు హృదయంపై కూడ ధరించాలి. నుదురు-జ్ఞానము, కంఠం-వచనం, భుజాలు-కర్మ, మనస్సు, వచనం, కర్మతో

వివేకవంతమైన కర్మలు చేస్తుంటాము. కర్మలో జీవితాన్ని సార్థకం చేసుకునే కార్యాలనే నిర్వర్తించటానికి సిద్ధంగా ఉంటాం.

**ఓం త్ర్యాయుషం జమదగ్నేః ఇతి లలాటే।**

**ఓం కశ్యపశ్య త్ర్యాయుషమ్, ఇతిగ్రీవాయామ్।**

**ఓం యద్‌దేవేషు త్ర్యాయుషం, ఇది దక్షిణ బాహుమూలే।**

**ఓం తన్నో అస్తుత్ర్యాయుషమ్, ఇతి హృది 3.62**

## ॥ క్షమా ప్రార్థన ॥

తమ దోషాలను గుర్తించడం, ఎవరితోనైనా అనుచితంగా, అప్రియంగా వ్యవహరించి ఉంటే, వారి మనోమాలిన్యాన్ని దూరం చేయడం, ఎవరికైన హాని చేసివుంటే వారి నష్టాన్ని పూరించడం సజ్జనుల లక్షణం. యజ్ఞ కార్య విధివిధానాలలో ఏదైనా లోటు జరిగి వుండవచ్చు. అందుకోసం దేవశక్తులు మరియు వ్యక్తుల నుండి క్షమను యాచించడం వలన మనసు తేలిక పడడమే కాక, ఎదుటివారిలో అసంతృప్తి దూరమవుతుంది. ఇది ఆత్మనిరీక్షణకు, ఆత్మశోధనకు, ఇతరుల పట్ల ఉదాత్త దృష్టికి సజ్జనోచిత ప్రక్రియ. ఈ ప్రక్రియను పాటించడానికి క్షమా ప్రార్థన విధానం యజ్ఞ కార్యక్రమాల చివరిలో వుంటుంది. అందరూ లేచి నిలబడి చేతులు జోడించి మంత్రోచ్చారణ చేయాలి. ఆ స్థాయికి చెందిన భావనలను మనసులో నింపుకోవాలి.

**ఓం ఆవాహనం న జానామి, నైవ జానామి పూజనమ్।**
**విసర్జనం న జానామి, క్షమస్వ పరమేశ్వర ॥1॥**

**మంత్రహీనం క్రియాహీనం, భక్తిహీనం సురేశ్వర!।**
**యత్పూజితం మయాదేవ! పరిపూర్ణం తదస్తుమే ॥2॥**

**యదక్షర పదభ్రష్టం, మాత్రాహీనం చ యద్ భవేత్।**
**తత్సర్వం క్షమ్యతాం దేవ! ప్రసీద పరమేశ్వర ॥3॥**

**యస్య స్మృత్యా చ నా మోక్త్యా, తపోయజ్ఞ క్రియాదిషు।**
**న్యూనం సంపూర్ణతాం యాతి, సద్యో వన్దే తమచ్యుతమ్ ॥4॥**

**ప్రమాదాత్కుర్వతాం కర్మ, ప్రచ్యవేదాధ్వరేషు యత్।**
**స్మరణాదేవ తద్విష్ణోః, సంపూర్ణం స్యాదితిశృతి ః ॥5॥**

## ॥ సాష్టాంగ నమస్కారం ॥

సర్వవ్యాపి విరాట్ బ్రహ్మని –విశ్వబ్రహ్మాండాన్ని భగవంతుని దృశ్యరూపంగా భావించి మోకాళ్ళ మీద కూర్చొని నుదురు నేలకు తాకించి దేవశక్తులకు, మహామానవులకు భావపూర్వకంగా అభివాదం – నమస్కారం చెయ్యాలి. వారి చరణాలలో మనల్ని మనం సమర్పించుకోవడం అంటే వారిని అనుకరించే సంకల్పం, విశ్వాసం వ్యక్తీకరించడమే. ఇదే సాష్టాంగ నమస్కారము.

**ఓం నమోఽ స్త్వనంతాయ సహస్రమూర్తయే**
**సహస్ర పాదాక్షి శిరోరుబాహవే।**
**సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే,**
**సహస్రకోటీయుగధారిణే నమః॥**

## ॥ శుభకామనా ॥

ఈ శుభకామన మంత్రాలు కూడ అందరి కల్యాణాన్ని అభివ్యక్తీకరించడం కోసమే. మన మనసులో ఎవరిపట్లా ద్వేషభావం వుండకూడదు. ఎవరి గురించి అశుభ చింతన చేయకూడదు. ఎవరితోనైనా సంబంధం చెడిపోతే వారి గురించి కూడా శుభాన్నే కోరుకోవాలి. ఎవరి పట్లా ద్వేష – దుర్భావనలు వుండరాదు. అందరి శుభంలోనే మన శుభం కూడ మిళితమై వుంది. పరమార్థంలోనే స్వార్థం కలిసివుంది. ఈ నమ్మకాన్ని స్వీకరిస్తూ మనం అందరి శుభాన్ని, లోకకల్యాణాన్ని ఆకాంక్షించాలి. శుభకామనలు దీనిని వ్యక్తీకరించడం కోసమే.

అందరూ రెండు చేతులను యాచన ముద్రలో చాపాలి. మంత్రోచ్ఛారణ సమయంలో ఈ భావనలనే మనసులో నింపుకోవాలి.

**ఓం స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయ్యేన**
**మార్గేణ మహీం మహీశాః। గో బ్రాహ్మణేభ్యః**
**శుభమస్తు నిత్యం, లోకాః సమస్తాః సుఖినో భవన్తు** ॥1॥
**సర్వే భవన్తు సుఖినః సర్వే సన్తు నిరామయాః।**
**సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖమాప్నుయాత్** ॥2॥

**శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞా, విద్యాం పుష్టిం శ్రియం బలమ్।**
**తేజ ఆయుష్యమారోగ్యం, దేహి మే హవ్యవాహన** ॥3॥ లౌగా.స్మృ.

## ॥ పుష్పాంజలిః ॥

ఇది వీడ్కోలు సత్కారం. పురుష సూక్త మంత్రాలతో దేవతల స్వాగత సమయంలో వారి ఆతిథ్యము, స్వాగతము, సత్కారము నిర్వహించబడ్డాయి. ఇక్కడ వీడ్కోలు సత్కారం మంత్ర పుష్పాంజలి రూపంలో చేయబడుతుంది.

అందరూ పుష్పాలు లేదా చందనంతో కలిపిన అక్షతలు చేతిలోకి తీసుకోవాలి. పుష్పాంజలి మంత్రం చెప్పినపుడు పుష్పవర్షాన్ని దేవతల మీద కురిపించాలి. పుష్పాల హారం, పుష్పగుచ్ఛాలను కూడ సమర్పించవచ్చు. భావపూర్వకమైన సహజ శ్రద్ధకు పుష్పాలు ప్రతీకలు. వాటిని సమర్పించడంలోని తాత్పర్యం గౌరవ భావాన్ని వ్యక్తీకరించడమే.

ఈ విశ్వంలో అసురత్వం, దేవత్వం అనే రెండు వర్గాలే అంధకారం మరియు ప్రకాశరూపంలో వున్నాయి. వీటినే స్వార్థం – పరమార్థం మరియు ఉత్కృష్టత – నికృష్టత అని కూడా చెప్పవచ్చు. రెండింటిలో ఒకదానికే ప్రాధాన్యత నిచ్చి, రెండవదానిని వదలివేయాలి. భోగవాద అసురత్వమే ప్రియమైతే మోహం, లోభం అహంకారం, తృష్ణ, కోరికలలో అభిరుచి వుంటుంది. వాటికోసమే నిరంతరం చస్తూ – బ్రతుకుతూ వుండాలి. మరి జీవనోద్దేశ్య సాధనకు సత్కర్మలను చేసే కోరికా వుండదు. అవకాశమూ లభించదు. కాని లక్ష్యం. దేవత్వం వైపు వుంటే, శరీర పోషణకు మరియు కుటుంబ పోషణకు అవసరాలను తీర్చడానికి సాధనాలను సమకూర్చుకొన్న తరువాత ఉత్కృష్ట చింతన మరియు ఆదర్శ కర్తవ్యాల కోసం మస్తిష్కంలో కావలసిన స్థానం, శరీరానికి కావలసినంత అవకాశం లభిస్తుంది. దేవత్వమార్గం ఉన్నతికి, అసురత్వ మార్గం కష్టదుఃఖాలతో నిండిన పతనానికి దారితీస్తాయి. రెండింటిలో దేనిని ఎన్నుకోవాలి? దేనితో మైత్రి ఏర్పాటు చేసుకోవాలి? దేనిని లక్ష్యంగా పెట్టుకోవాలి? పుష్పాంజలి సమయంలో దీనికి జవాబు లభిస్తుంది. వీడ్కోలు సందర్భంగా భావపూర్వక శ్రద్ధాంజలి అర్పిస్తూ మేము దేవత్వ ప్రియులమని, ఆ లక్ష్యాన్నే ఎన్నుకున్నామని మరియు ఆ మార్గంలోనే వెళతామని చెప్పడమే పుష్పాంజలి.

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి ప్రథమా న్యాసన్। తే హ నాకం మహిమానః సచన్తం, యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః।**

**ఓం మంత్ర పుష్పాంజలిం సమర్పయామి ॥ 31.16**

## ॥ శాంతి - అభిషించనమ్ ॥

యజ్ఞశాల దివ్యవాతావరణంలో వుంచబడిన జలకలశం మనిషి శారీరక ఆరోగ్యం, మానసిక శాంతి మరియు ఆత్మగౌరవాన్ని అభివృద్ధి పరచే మంగళకర దివ్యతత్వాలను తనలో ధారణ చేస్తుంది. యజ్ఞం యొక్క భౌతిక మరియు ఆత్మిక ప్రయోజనాలు హాజరైన వారందరికీ ఈ జలం ద్వారా ప్రాప్తిస్తున్నాయని భావన చేస్తూ కలశంలోని జలాన్ని పుష్పాలతో లేదా ఆకులతో అందరిమీద చల్లాలి. అసత్యం నుండి సత్యం వైపు, మృత్యువు నుండి అమృతత్వం వైపు, అంధకారం నుండి ప్రకాశం వైపు పయనించాలి.

**ఓం ద్యౌః శాన్తిరన్తరిక్ష ౖ (గ్వం) శాన్తిః, పృథివీ శాన్తిరాపః, శాన్తిరోషధయః శాన్తిః ॥వనస్పతయః శాన్తిర్విశ్వేదేవాః శాన్తిర్బ్రహ్మశాన్తిః సర్వ ౖ (గ్వం) శాన్తిః, శాన్తి రేవ శాన్తిః, సా మా శాన్తిరేధి॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥ సర్వారిష్ట - సుశాన్తిర్భవతు॥ -36.17**

## ॥ సూర్యార్ఘ్యదానమ్ ॥

ప్రతి ఉపాసనాత్మక కార్యం తరువాత సూర్యార్ఘ్యదానం ఇవ్వాలి. జలస్వభావం అధోముఖంగా వుంటుంది. అంటే సూర్యుని వేడితో కలసి ఊర్ధ్వగామిగా మారి అనంత విశ్వంలో విహరిస్తుంది. సాధకుడు భావిస్తాడు మా హీన ప్రవృత్తులు - సవితా దేవత కలయికతో ఊర్ధ్వముఖంలో పయనించాలి. అనంత విశ్వంలో వ్యాపించాలి. పరిమిత జీవులు, చంచల జీవనం - అపరిమిత అవిచల బ్రహ్మతో కలవాలి - ఇదే సూర్యార్ఘ్య దాన భావన.

సూర్యుని వైపు తిరిగి కలశ జలాన్ని నెమ్మది - నెమ్మదిగా ధారగా వదలాలి. ఏదైన పళ్ళెమును క్రిందవుంచి ఆ నీటిని నింపాలి. తరువాత ఏదయినా పవిత్ర స్థలంలో వదలివేయాలి.

**ఓం సూర్యదేవ! సహస్రాంశో, తేజోరాశే జగత్పతే ।**

**అనుకమ్పయమాం భక్త్యా, గృహాణార్ఘ్యం దివాకర॥**

**ఓం సూర్యాయ నమః, ఆదిత్యాయ నమః, భాస్కరాయ నమః॥**

## ॥ ప్రదక్షిణ ॥

ఇప్పటివరకూ కూర్చొనే మనస్సు, వచనంతో మంత్రోచ్చారణ చేశాము. చేతులను ప్రయోగించాము. ఇప్పుడు యజ్ఞమార్గంలో వెళ్ళడమే మిగిలింది. దీనిమీదే భావనల సంస్కరణ మరియు యజ్ఞమార్గంలో వెళ్ళడమే మిగిలింది. దీనిమీదే భావనల సంస్కరణ మరియు యజ్ఞప్రక్రియ విజయం ఆధారపడి వుంది ఇప్పుడు ఆ కర్మయాత్ర ప్రారంభమవుతుంది. ఈ అనుష్ఠానంలో ఏ దిశలో వెళ్ళడాన్ని సూచిస్తే, ప్రదక్షిణ ఆ దిశలోనే ప్రారంభించాలి. ఈ కార్యం నాలుగు చరణాలు (1) సంకల్ప (2) ప్రారంభం (3) శ్రమ (4) తన్మయత్వం. ఈ నాలుగింటిని సమన్వయం చేస్తూ ఏ కార్యం ప్రాంభించినా విజయం తప్పక లభిస్తుంది. యజ్ఞీయ జీవనం జీవించడానికి నాలుగు అడుగులు ముందుకు వేస్తూ నాలుగు అధ్యాయాలు పూర్తిచేసే అభ్యాసము – ప్రదర్శన ఇవ్వబడ్డాయి. ఏకత్వం, సమత, మమత, శుభ్రత, నాలుగు లక్ష్యాల పూర్తికోసం సాధన, స్వాధ్యాయం, సేవ మరియు సంయమనాల గతివిధులను పొందడానికి నాలుగు ప్రదక్షిణలు ఉద్దేశింపబడ్డాయి. సంకల్ప ప్రదక్షిణ సమయంలో ఈ మార్గంలోనే వెళ్ళాలనే విషయాన్ని హృదయంగమం చేసుకోవాలి. ఆ మార్గంలోనే నిరంతరం సాగుతూ వుండాలి.

అందరూ ఎడమచేతి వైపు తిరుగుతూ యజ్ఞశాల ప్రదక్షిణ చేయాలి. స్థలం తక్కువగా వుంటే వున్నచోటే నిలబడి నాలుగు దిక్కులవైపు తిరిగి ఒక ప్రదక్షిణ చేస్తే సరిపోతుంది.

ప్రదక్షిణ చేస్తూ చేతులు జోడించి గాయత్రీ వందనం మరియు యజ్ఞ మహిమను గానం చేయాలి. ప్రదక్షిణ కేవలం మంత్రంతోనే చేయాలి. ఎవరో ఒకరు స్తుతి లేదా రెండూ చేయాలి. సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్ధారించుకోవాలి.

**ఓం యాని కాని చ పాపాని, జ్ఞాతాజ్ఞాతకృతాని చ।**

**తాని సర్వాణి నశ్యన్తి, ప్రదక్షిణ - పదే - పదే॥**

## ॥ యజ్ఞ మహిమ ॥

యజ్ఞ రూప ప్రభో హమారే, భావ ఉజ్వల కీజియే।

ఛోడ దేవేం ఛల కపటకో, మానసిక బల దీజియే॥

వేద కీ బోలేం ఋచాయేం, సత్య కో ధారణ కరేం।

హర్షమే హెూ, మగ్న సారే, శోక సాగర సే తరే॥

అశ్వమేధాదిక రచాయే యజ్ఞపర ఉపకార కో।

ధర్మ మర్యాదా చలాకర్, లాబ దే సంసార్ కో॥

నిత్య శ్రద్ధా - భక్తి సే యజ్ఞాది హమ్ కరతే రహే।

రోగ పీడిత విశ్వకే సన్తాప సబ్ హరతే రహే।

కామనా మిట జాయె మన్‌సే, పాప్ అత్యాచార్ కీ।

భావనాయే శుద్ధ హోవే, యజ్ఞసే నర్ - నారికీ॥

లాభకారీ హెూ హవన్, హర్ జీవధారీ కే లియే।

వాయు - జల సర్వత్ర హో శుభ గంధకో ధారణ కియే॥

స్వార్థ భావ మిటే హమారా, ప్రేమ - పథ్ విస్తార హో

ఇదం న మమ కా సార్థక్, ప్రేత్యక మే వ్యవహార్ హో ॥

హాథ్ జోడ ఝుకాయె మస్తక్, వందనా హమ్ కర్ రహే।

నాథ కరుణారూప కరుణా, ఆప్ కీ సబ్ పర్ రహే॥

యజ్ఞ రూప ప్రభో హమారే, భావ ఉజ్వల కీజియే।

ఛోడ దేవే ఛల కపట కో, మానసిక బల దీజియే॥ ॥యజ్ఞ॥

## ॥ యుగనిర్మాణ సత్సంకల్పములు ॥

1. మేము ఈశ్వరుని సర్వవ్యాపకునిగాను, న్యాయనిర్ణేతగాను భావించి ఆయన ఆజ్ఞలను జీవితంలో శిరసావహిస్తాము.
2. శరీరాన్ని దైవమందిరంగా భావించి ఆత్మ-సంయమనం మరియు నియమపాలన ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకుంటాము.
3. మనసును దురాలోచనలు, దుర్భావనల నుండి రక్షించుకొనుటకు స్వాధ్యాయ, సత్సంగాలను ఏర్పాటు చేసుకుంటాము.
4. ఇంద్రియ సంయమనం, అర్థ సంయమనం, సమయ సంయమనం మరియు ఆలోచనా సంయమనాలను నిరంతరం అభ్యసిస్తుంటాము.
5. మమ్ము మేము సమాజము యొక్క అభిన్న అంగాలుగా గుర్తుంచుకుని అందరి హితములోనూ మా హితాన్ని చూసుకొంటాము.
6. విధులను నిర్వర్తిస్తాము. చేయకూడని పనులు చేయము. పౌరబాధ్యతలను పాటిస్తాము మరియు సమాజం యెడల నిష్ఠను కలిగివుంటాము.
7. వివేకము నిజాయితీ, బాధ్యత, పరాక్రమాలను జీవితంలో అవిచ్ఛిన్నమైన అంగాలుగా గుర్తిస్తాము.
8. నలుదిక్కులా మధురమైన, స్వచ్ఛమైన, నిరాండబరమైన, సహృదయ వాతావరణాన్ని నిర్మిస్తాము.
9. అవినీతితో పొందిన సాఫల్యం కంటే నీతితో పొందిన ఓటమినే శిరసావహిస్తాము.
10. వ్యక్తి విలువకు గీటురాయి అతని విజయాలు, యోగ్యతలు అంతస్థులు కాక, అతని సద్భావనలు, సత్కర్మలు అని గుర్తిస్తాము.
11. ఇతరులు మా యెడల ఏవిధంగా ప్రవర్తించాలని కోరుకుంటామో మేము ఇతరుల యెడల ఆవిధంగానే ప్రవర్తిస్తాము.
12. స్త్రీ, పురుషులం పరస్పరం పవిత్ర దృష్టిని కలిగివుంటాయి.
13. ప్రపంచంలో పుణ్యప్రవృత్తుల ప్రచారానికి మా సమయము పలుకుబడి, జ్ఞానము, శ్రమ మరియు సంపదలో కొంత భాగాన్ని నియమిత రూపంలో వెచ్చిస్తూ వుంటాము.

14. సాంప్రదాయం కంటే వివేకానికి ప్రాముఖ్యతనిస్తాము.

15. సజ్జనులను సంఘటిత పరచుటలోను, అవినీతితో పోరాడుటలోను నవనిర్మాణ గతివిధులలోను పూర్తి అసక్తిని కలిగివుంటాయి.

16. దేశ ఐకమత్యము, సమానతల యెడ శ్రద్ధ చూపుతాము. జాతి, లింగ, బాష, ప్రాంత, సాంప్రదాయాల కారణంగా ఎటువంటి బేధభావాలు కలిగివుండము.

17. మానవుడు తన భాగ్యానికి తానే నిర్మాత – ఈ విశ్వాసం ఆధారంగా మేము ఉన్నతులమై, ఇతరులను శ్రేష్ఠులుగా చేస్తే యుగం తప్పక మారుతుందని మా విశ్వాసం.

18. మేము మారతాం – యుగం మారుతుంది. మేము చక్కబడతాం – యుగం చక్కబడుతుంది. ఈ సత్యంపై మాకు పూర్తి విశ్వాసమున్నది.

## ॥ ఉద్వాసన ॥

ఆవాహన చేయబడిన యజ్ఞపురుషుడు, గాయత్రీమాత, దేవపరివారందరికీ భావన పూర్వక వీడ్కోలు చెబుతూ అన్ని పూజా వేదికల మీద పుష్పవర్షం కురిపించాలి. పుష్పాలు అందుబాటులో లేకపోతే అక్షతలు వర్షింపజేయాలి. ఇలాగే దేవతల అనుగ్రహం మరల–మరల లభిస్తూ వుండాలని విసర్జన సమయంలో ప్రార్థన చేయాలి.

**ఓం గచ్ఛ త్వం భగవన్నగ్నే, స్వస్థానే కుణ్డ మధ్యతః।**
**హుతమాదాయ దేవేభ్యః, శీఘ్రం దేహి ప్రసీద మే॥**
**గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ, స్వస్థానే పరమేశ్వర।**
**యత్రబ్రహ్మాదయో దేవాః తత్ర గచ్ఛ హుతాశన॥**
**యాన్తు దేవగణాః సర్వే పూజామాదాయ మామకీమ్।**
**ఇష్టకామసమృద్ధ్యర్థం, పునరాగమనాయ చ॥**

దీని తరువాత జయ జయధ్వానాలు, ప్రసాద వితరణలతో కార్యక్రమం పూర్తిచేయాలి.

## ॥ జయ జయ ధ్వానాలు ॥

గాయత్రీ మాతా కీ.......................................................................జై

యజ్ఞభగవాన్ కీ.......................................................................జై

వేదభగవాన్ కీ.......................................................................జై

భారతీయ సంస్కృతీ కీ...............................................................జై

భారత్ మాతాకీ.......................................................................జై

సత్య సనాతన ధర్మానికి ........................................................జై

ఏకమవుతాం.......................................................వివేకులమవుతాం

మేము మారతాం.................................................యుగం మారుతుంది

మేము చక్కబడతాం.........................................యుగం చక్కబడుతుంది.

విచార క్రాంతి ఉద్యమం..........................................సఫలమగు గాక!

సఫలమగు గాక! సఫలమగు గాక!

జ్ఞాన యజ్ఞపు ఎర్రకాగడా.................................. నిరంతరం వెలుగుతుంది.

జ్ఞానయజ్ఞపు జ్యోతి వెలిగించడానికై.........................మేము ఇంటింటికి వెళ్తాము.

కొత్త ఉదయం, కొత్త కాంతి....................................ఈ భూమిపై తెస్తాం.

నూతన సమాజం నిర్మిస్తాం.....................................కొత్తరోజులు తెస్తాం.

జన్మ ఎక్కడ.......................................................మనం పొందామో.

అన్నమెక్కడ.........................................................మనం తిన్నామో.

వస్త్రమెక్కడ.......................................................మనం కట్టామో.

జ్ఞానమెక్కడ.....................................................మనం పొందామో.

ఆ దేశమే.............................................................మాకెంతో ఇష్టం.

దేశరక్షణ ఎవరు చేస్తారు............................మేము చేస్తాం, మేము చేస్తాం.

ధర్మరక్షణ ఎవరు చేస్తారు...........................మేము చేస్తాం, మేము చేస్తాం.

యుగనిర్మాణం ఎలా అవుతుంది.................................వ్యక్తి నిర్మాణంతో

తల్లి శిరస్సు ఉన్నతమవుతుంది................................త్యాగం బలిదానంతో

నిత్యం సూర్యుని ధ్యానిస్తాం.............................మా ప్రతిభను పెంపొందిస్తాం.

మానవులంతా...............................................................సమానమే

జాతివంశములు..........................................................సమానమే

స్త్రీ, పురుషులు.............................................................సమానమే

స్త్రీకి గౌరవం ఎక్కడో.......................................సంస్కృతికి ప్రగతి అక్కడే

మేల్కొన్నది సోదరా మేల్కొన్నది................................నారీశక్తి మేల్కొన్నది.

మన యుగనిర్మాణ యోజన.......................................సఫలమగుగాక

సఫలమగుగాక సఫలమగుగాక

మన యుగనిర్మాణ సత్సంకల్పములు....................................నెరవేరుగాక,

నేరవేరుగాక, నెరవేరుగాక!

21వ శతాబ్ది.......................................................ఉజ్వల భవిష్యత్.

జై బోలియే యుగాధిపతి మహాకాల్ కీ.............................................జై.

**వందే - వేదమాతరం,**

**వందే దేవ మాతరం - వందే విశ్వమాతరం**

* * *

## ॥ దేవదక్షిణా - శ్రద్ధాంజలి ॥

యజ్ఞ కార్యాలలో ప్రతి వ్యక్తీ యజ్ఞభగవానునికి - దేవతలకు శ్రద్ధా దక్షిణ రూపంలో తన శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రవృత్తులలో ఏదో ఒకటి వదలివేయవలసినదిగా నివేదించాలి. చెడు మార్గాన్ని వదలి సన్మార్గం వైపు పయనించడానికి ఎంత సాహసాన్ని ప్రదర్శించాడు, అన్న విషయం ఆధారంగానే భగవంతుడు మనిషి యొక్క శ్రద్ధను - భక్తిని పరీక్షిస్తాడని తెలియజేయాలి. ఈ సాహసం కూడ ఒక ధనమే. దాని ద్వారా దేవశక్తుల ప్రసన్నతను, దయను పొందవచ్చు. ఈ సందర్భంగా దేవతలంతా హాజరై వున్నపుడు, కార్యక్రమానికి హాజరైన వారందరూ ఎంతో కొంత బహుమతిగా ఇవ్వాలి. ఉత్తచేతులతో స్వాగతం మరియు వీడ్కోలు చెప్పకూడదు. త్యజించవలసిన దుష్ప్రవృత్తులు కొన్ని ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

## ॥ త్యజించదగిన దుష్ప్రవృత్తులు ॥

1. దొంగతనం, నమ్మకద్రోహం, కపటం, లంచగొండితనం, అవినీతి, అధిక లాభాపేక్ష, సోమరితనం, శ్రమలేని సంపాదన, అవినీతితో వచ్చిన సొమ్మును ఉపయోగించుట.
2. మాంసాహారము, వధించబడిన జంతు చర్మమును ఉపయోగించుట
3. పశుబలి, మన లాభం కొరకు ఇతరులను కష్టపెట్టుట.
4. వివాహంలో వరుని పక్షంవారు కట్నం గురించి, వధువు పక్షం వారు నగల గురించి పట్టుపట్టుట.
5. వివాహాలలో ఆడంబరము, దుబారా చేయుట.
6. మత్తు పదార్థాలు (పొగాకు, సారాయి, గంజాయి, నల్లమందు మొ.)
7. నిందలు - కఠినంగా మాట్లాడడం
8. ఫ్యాషన్లు - అలంకరణలు
9. అన్నం ఎంగిలి చేసి పారవేయడం.

10. జాతి – కులముల పేరుతో ఉచ్చనీచాల నిర్ధారణ, అంటరానితనం

11. స్త్రీలు (పరదా) ముసుగు ధరించుట.

12. మహిళలు, కన్యలు పట్ల, పురుషులు, యువకులు వివక్ష – పక్షపాతం చూపుట.

## ॥ అనుసరించదగిన సత్ప్రవృత్తులు ॥

1. కనీసం పదినిమిషాలు నిత్య నియమిత గాయత్రీ ఉపాసన.
2. ఇంటిలోని పెద్దలకు నియమిత వందనం.
3. చిన్నవారిని గౌరవించుట – అభిమానించుట.
4. కర్తవ్యాలను జాగరూకతతతో పాటించుట.
5. నిత్యమూ శ్రమించుట, ఏ పనినీ చిన్నదిగా భావింపకుండుట.
6. జీవితానికి సరియైన దిశను ఇచ్చే సత్సాహిత్యాన్ని కనీసం నిత్యం ఒక అరగంట చదవడం – నియమిత స్వాధ్యాయం
7. భారతీయ సంస్కృతికి ప్రతీకలైన శిఖ యజ్ఞోపవీతాల మహత్యాన్ని తెలుసుకొని, నిష్ఠాపూర్వకంగా ధారణ చేయుట. ఇతరులను ప్రోత్సహించుట.
8. నిరాడంబర జీవనం – సగటు భారతీయుని జీవన పద్ధతికి అనుగుణంగా జీవించడం, అందులోనే గౌరవాన్ని అనుభవించడం.
9. జ్ఞానము – యజ్ఞము – మంచి ఆలోచనల ప్రచారానికి నిత్యమూ కనీసం 1 రూపాయి, ఒక గంట సమయాన్ని వినియోగించుట.
10. కుటుంబంలో సామూహిక ఉపాసన, హారతి మొదలయినవి.
11. ప్రతి సంవత్సరము జన్మదినాన్ని, వివాహదినాన్ని సామూహికంగా యజ్ఞ వాతావరణంలో జరుపుకొనుట. జీవిత సార్థకతకు వ్రతశీల జీవనాన్ని జీవించుట.
12. సమాజం పట్ల బాధ్యతలను గుర్తించుట, సమాజంలో సత్ప్రవృత్తుల వృద్ధికి జరిగే సామూహిక ప్రయత్నాలకు ఉత్సాహంతో సహకరించుట.

ఈ శ్రద్ధాంజలి కోసం ముద్రించబడిన ప్రతిజ్ఞా పత్రం – ఏది అర్పించదలచుకున్నా, దానిని అర్పించాలి. పత్రాన్ని పూరించి ఇవ్వవలసినదిగా అభ్యర్థించాలి. ఏ దుష్ప్రవృత్తులను వదలివేశారో వాటిని తెలియజేస్తూ అర్పణకర్తలు తమ పూర్తిపేరు, చిరునామా ఇదే పత్రంలో వ్రాసి ఇవ్వాలి. ఆ సమయంలో మనలో వున్న దుష్ప్రవృత్తులనే వదలివేయాలి. ప్రతిజ్ఞను దృఢంగా నిలబెట్టుకోవాలి.

శ్రద్ధాంజలి సమర్పించిన వారికి పురోహితుడు శుభ ఆశీస్సులు. తిలక సమేతంగా ఒక పుష్పహారాన్ని ఇస్తూ వుండాలి. ప్రతిజ్ఞా పత్రాన్ని, పుష్పాక్షతలను కుడిచేతిలో తీసుకొని క్రింద ఎడమచేయి వుంచి సంకల్పం చదవాలి. ఆ మూడు వస్తువులను వేదిక మీద పళ్ళెములో వరుసగా పెట్టాలి.

❊❊❊

**సంతోషంగా ఉండడానికి రెండే రెండు ఉపాయాలు - అవసరాలను తగ్గించుకోవడం, పరిస్థితులతో సమన్వయం కుదుర్చుకోవడం.**

**పరమేశ్వరుడు ప్రసాదించిన సత్‌జ్ఞానం, సత్కర్మ అనే రెండు రెక్కలతో నీవు స్వర్గం వరకు ఎగరగలవు**

# IV. విశిష్ఠ ప్రకరణము

## 1. శక్తి పీఠాలలో దైనిక పూజ

గాయత్రీ శక్తిపీఠాలలో మాతృశక్తి ప్రతిమలు స్థాపించబడి వుంటాయి. కాబట్టి వాటికి నియమిత పూజ, అర్చన జరుగుతూ వుంటుంది. అందుకోసం ఈ పద్ధతి ఇవ్వబడుతోంది. యుగనిర్మాణ ఉద్యమ అంతర్గతంగా జరిగే ప్రతి కర్మకాండ విషయంలోనూ దాని ఆకారం చిన్నదయినా ప్రభావం అద్భుతంగానే వుండేలా జాగ్రత్తలు తీసుకోబడ్డాయి.

దైనికపూజ, అర్చనలో కూడ ఇదే దృష్టిని అవలంబించాలి. ప్రతీక పూజ వైజ్ఞానిక సమ్మతం కాదు. దానికి మన విధానం కూడ ఒకటుంది. ప్రతీకతో భావనలు ఉత్పన్నమవుతాయి. తీక్షణమైన భావనల తాకిడితో ప్రతీకతో సంబంధం వున్న దివ్యశక్తులు ప్రస్ఫుటం కాకుండా వుండలేవు. పూజ – ఆరాధన చేసే భావనాశీలురు వున్నచోట ప్రతిమలో దివ్యత్వం ఉదయిస్తుంది. మీరాబాయి, శ్రీరామకృష్ణ పరమహంసల ఉదాహరణలు విదితమే. ఇందువలననే భారతీయ సంస్కృతిలో ప్రతీక పూజతో పాటు భావపూర్వకమైన పూజ – ఆరాధనలను అనివార్యంగా జోడించడం జరిగింది. శక్తిపీఠాలలో పూజా – ఉపచారాలు తక్కువే అయినా భావపూర్వకంగా వుంటే వాటి ప్రభావాన్ని ప్రత్యక్షంగా అనుభవించవచ్చు. ఆ స్థితిలో పూజా ఉపచారాలు ఔపచారిక లేదా శిష్టాచారాలుగా మాత్రమే పరిమితం కావు. ఒక ప్రభావవంతమైన సాధనా ప్రక్రియరూపంలో ఉపయోగించబడి ఫలితాన్నిస్తాయి. శక్తిపీఠాలలో ఈ సాధనా క్రమానికి కూడ సముచిత ప్రాధాన్యాన్నివ్వడం అవసరం గాయత్రీ శక్తిపీఠాలలో భావపూర్వకమైన కర్మకాండ పూజాక్రమం ఈ క్రింద ఇవ్వబడుచున్నది.

**1. ప్రాతఃజాగరణ :** మందిరం తలుపు తెరిచి రాత్రి ప్రతిమకు వేసిన తెరను తొలగించే ముందు ఆమెను నిద్రలేపే విధానం ఉంది. ఆ పరమ చేతన ఎప్పుడు నిద్రపోదు అనేది నిజం. కాని ఆ ఘట ఘటవాసిని మన లోపల జాగృతం చేయనంతవరకు ప్రత్యక్ష ప్రభావం చూపించదు. అనేది కూడ నిజం మానస

మందిరమైనా, దేవమందిరమైనా - మహాశక్తి విశిష్ట అనుగ్రహాన్ని పొందడానికి దానిని జాగృతం చేసే ప్రక్రియను నిర్వహించాలి.

ముందుగా పూజారి పవిత్రీకరణ మొదలయిన షట్కర్మలు చేయాలి. తరువాత చిన్న గంటను మ్రోగిస్తూ క్రింది మంత్రాన్ని చెబుతూ తెరను తొలగించాలి.

**ఓం ఉత్తిష్ఠ త్వం మహాదేవి, ఉత్తిష్ఠ జగదీశ్వరి।**
**ఉత్తిష్ఠ వేదమాతస్త్వం, త్రైలోక్యమఙ్గళం కురు ॥**

తరువాత క్రింది మంత్రాలు చదువుతూ మాతకు నమస్కరించాలి.

**ఓం దేవి! ప్రపన్నార్తిహరే ప్రసీద, ప్రసీద మాతర్జగతోఽ ఖిలస్య। ప్రసీద విశ్వేశ్వరి పాహి విశ్వం, త్వమీశ్వరీ దేవి! చరాచరస్య॥ విద్యాః సమస్తాస్తవ దేవిభేదాః, స్త్రియః సమస్తాః సకలా జగత్సు! త్వయైకయా పూరితమమ్బయైతత్, కా తే స్తుతిః స్తవ్యపరాపరోక్తిః ॥**

**విశ్వేశ్వరి! త్వం పరిపాసి విశ్వం, విశ్వాత్మికా ధారయసీతి విశ్వమ్। విశ్వేశవన్ద్యా భవతీ భవన్తి, విశ్వాశ్రయా యే త్వయి భక్తినమ్రాః॥**

**- మా.పు.88.2, 5,33**

**2. శుద్ధీకరణ :** పరమాత్మ పవిత్రతాప్రియుడు. ఆ మహాశక్తి ప్రవాహం ఎప్పుడూ నిర్మలమైన పవిత్రత మాధ్యమంగానే జరుగుతుంది. అందువలన దానికి సంబంధించిన స్థలం, మందిరం, ప్రతీక విగ్రహం మరియు సాధనాలు, వ్యక్తిత్వం అన్నింటినీ నిర్మలంగా వుంచే ఆచారం వున్నది. ఈ బాధ్యతలను స్మరిస్తూ విగ్రహ మందిరం మరియు విగ్రహ స్వచ్ఛతను భావపూర్వకంగా చేయాలి. క్రింది మంత్రాన్ని ఉచ్చరిస్తూ వుండాలి.

**ఓం ఆపో హి ష్ఠా మయోభువః తానఽ ఊర్జే దధాతన మహే**
**రణాయ చక్షసే। ఓం యో వః శివతమో రసః తస్య భాజయతేహనః**
**ఉశతీరివ మాతరః। ఓం తస్మా ఽ అరంగమామవో,**
**యస్య క్షయాయ - జిన్వథ। ఆపో జన యథా చ నః॥ - 11.50 -52**

మంత్రం పూర్తయిన తరువాత కూడా కృత్యం పూర్తికాకపోతే గాయత్రీ మంత్రం చదువుతూ వుండాలి.

**గమనిక :** విగ్రహ శుభ్రతాక్రమంలో తడివస్త్రంతో వరుసగా మాతేశ్వరి ముఖాన్ని, చేతులను మరియు చరణాలను తుడవాలి. ఆవశ్యకత మరియు భావనానుసారంగా అన్ని అలంకరణలను తీసి పూర్తి విగ్రహ శుద్ధీకరణను చేపట్టాలి. ఇందుకోసం ప్రాత:కాలాన్నే కాకుండా ఇతర ఏ సమయాన్నయినా ఎంచుకోవచ్చు. ఎందుకనగా అలంకరణలు తీయడం, శుద్ధి చేయడం మరియు నూతన అలంకరణకు చాలా సమయం పడుతుంది. అలాంటి సమయంలో సేవ – అలంకరణ చేసేవారు స్పష్టమైన స్వరంతో స్తుతామయా వరదా, గాయత్రీ చాలీసా, యన్మండలం గాయత్రీ మంత్రం పఠిస్తూ వుండాలి.

## ॥ పూజా ఉపచారం ॥

శుద్ధీకరణ తరువాత ప్రాత: హారతి కోసం నిర్ధారించిన సమయానికి అందరూ హాజరు కావడానికి గంటలాంటి నిర్ధారిత సంకేతాన్ని ఉపయోగించాలి. ఆ సమయంలో విగ్రహం ముందు తెరమూసి వుంచాలి. సుస్వరంతో మంత్రాలు చెబుతూ పూజారి లోపల మాతకు షోడశోపచార పూజ చేయాలి. హాజరైన వారందరూ భావనాపూర్వకంగా పూజలో పాల్గొనాలి. పూజాక్రమాన్ని సంక్షిప్త వాక్యాలలో ఇక్కడ ఇవ్వబడుతోంది. ఇందుకోసం పురుషసూక్తంలోని 16 మంత్రాలను కూడ శ్రద్ధానుసారంగా నిత్యం ఉపయోగించవచ్చు. పండుగలు, పర్వదినాలలో తప్పక పురుషసూక్తాన్నే ఉపయోగించాలి.

పూజ భావనాపూర్వకంగా చేయాలి. దేవశక్తులకు ఏ పదార్థాల అవసరమూ వుండదు. ఎటువంటి సన్మానమూ ఆపేక్షించవు. కాని సాధకుల భక్తి భావనలతో అవి తప్పక తృప్తిపడతాయి. ఇంటికి ఎవరైనా గౌరవనీయ అతిథి వస్తాడు. ప్రియమైన వారు అతడిని పిలుస్తారు. ఆ అతిథికి ఏ వస్తువుకూ లోటు వుండదు. అయినా కూడ ప్రేమవశాన శ్రద్ధాపూర్వకంగా మన సాధనాలతో వారిని సన్మానిస్తాము. దీనివలన రెండు పక్షాలవారూ సంతోషిస్తారు. పూజా ఉపచారాలలో కూడ అలాంటి భావనలే ఉత్పన్నం కావాలి. ఉపచార వస్తువులను సమర్పించేటపుడు సర్వోత్తమ సాధనాలు – శక్తులను ప్రభు చరణాలలో అర్పించే ఉత్సాహం – ఉల్లాసం ఉబికితే పూజ సార్థకము – శక్తివంతము అవుతుంది.

# ౭. షోడశోపచార పూజ

**ఓం శ్రీ గాయత్రీ దేవ్యై నమః ఆవాహయామి, స్థాపయామి ॥1॥**
**ఆసనం సమర్పయామి ॥2॥ పాద్యం సమర్పయామి ॥3॥**
**అర్ఘ్యం సమర్పయామి ॥4॥ ఆచమనమ్ సమర్పయామి ॥5॥**
**స్నానమ్ సమర్పయామి ॥6॥ వస్త్రమ్ సమర్పయామి ॥7॥**
**యజ్ఞోపవీతమ్ సమర్పయామి ॥8॥ గంధం విలేపయామి ॥9॥**
**అక్షతాన్ సమర్పయామి ॥10॥ పుష్పాణి సమర్పయామి ॥11॥**
**ధూపమ్ ఆఘ్రాపయామి ॥12॥ దీపం దర్శయామి ॥13॥**
**నైవేద్యం నివేదయామి ॥14॥ తాంబూలపూగీఫలాని**
**సమర్పయామి ॥15॥ దక్షిణాం సమర్పయామి ॥16॥**
**సర్వాభావే అక్షతాన్ సమర్పయామి ॥17॥ తతోనమస్కారం కరోమి ॥**

**ఓం స్తుతామయా వరదా వేదమాతా,**
**ప్రచోదయన్తాం పావమానీ ద్విజానామ్।**
**ఆయుః ప్రాణం ప్రజాం పశుం,**
**కీర్తిం ద్రవిణం బ్రహ్మ వర్చసమ్।**
**మహ్యం దత్వా వ్రజత బ్రహ్మలోకమ్।** -అథర్వ 19.71.1

**హారతి :** హారతి సమయంలో హాజరైన వారందరూ వరుసక్రమంలో నిలబడాలి. గంట.శంఖం మొదలయిన వాటిని తాళబద్ధంగా మ్రోగించాలి. అస్తవ్యస్తంగా వుంటే వాతావరణంలో దివ్యత్వం సంభవించదు.

హారతి జ్యోతి వెలిగించి తెర తొలగించాలి. పరిజనులకు ప్రతిమ దర్శనంలో ఇబ్బంది ఎదురుకాకుండా పూజారి హారతితో నిలబడాలి. హారతి ముందు దీపంతో ఇవ్వాలి. దీపాన్ని పెట్టి చిన్న శంఖంలో జలం నింపి 5-7 సార్లు తిప్పాలి.

జలం తరువాత వస్త్రం లేదా వింజామరతో విసరాలి. చివరలో ఒకటిరెండు సార్లు నీటిని తిప్పి అందరిమీద చల్లాలి. ఈ పని అంతా నిర్ధారిత సమయంలోనే చేయాలి. దీని తరువాత దైనిక హారతి క్రమాన్ని పూర్తిచేయాలి. ప్రాత:కాలం, సాయంకాలం రెండు సమయాలలోను హారతి క్రమం ఇలాగే వుంటుంది.

**భోజన నైవేద్యం :** భారతీయ సంస్కృతిలో భోజనాన్ని ప్రసాద రూపంలో ఔషధరూపంలో తీసుకునే నియమం వున్నది. ప్రభువుకు సమర్పించిన పదార్థాలలో దివ్య సంస్కారాలు ఉదయిస్తాయి. భోజనానికి ప్రతిగా రాగ-ద్వేషాల వృత్తులు క్షీణించి కర్తవ్య బుద్ధి జాగృతమవుతుంది. శక్తిపీఠాలలో సాధకుల భోజనం సాత్వికంగా వుండాలి. దానినే మాతకు నైవేద్యంగా అర్పించాలి. శ్రద్ధాపూర్వకంగా మంత్రాలు చెబుతూ వరుసగా అర్ఘ్యం, నైవేద్యం మరియు ఆచమనం అర్పించాలి.

## ॥ అర్ఘ్యం ॥

**ఓం తాపత్రయ - హరం దివ్యం, పరమానన్దలక్షణమ్।**
**నమస్తుభ్యం జగద్ధాత్రి! అర్ఘ్యం నః ప్రతిగృహ్యతామ్॥**

## ॥ నైవేద్యం ॥

**ఓం సత్పాత్రసిద్ధం నైవేద్యం, వివిధభోజ్యసమన్వితమ్।**
**నివేదయామి దేవేశి, సానుగాయై గృహాణ తత్॥**

## ॥ ఆచమనం ॥

**ఓం వేదానామపి వైద్యాయై, దేవానాం దేవతాత్మనే।**
**మయా హ్యాచమనం దత్తం, గృహాణ జగదీశ్వరి।**

**పుష్పాంజలి :** రాత్రి ద్వారం మూసివేసేటపుడు పుష్పాంజలి ఇవ్వాలి రోజంతా తల్లి అనుగ్రహానికి కృతజ్ఞతా భావంతో పుష్పాంజలి సమర్పించాలి. పుష్పాలలాగే మాత చరణాలలో సమర్పితమవుతున్నట్లు భావన చేయాలి.

రెండు చేతులలో పుష్పాలు తీసుకొని మంత్రం చెప్పాలి. తరువాత వరుస క్రమంలో మాత చరణాలకు అర్పించాలి.

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః తాని ధర్మాణి ప్రథమా న్యాసన్।**
**తే హ నాకం మహిమానః సచన్త, యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః।**
**ఓం మంత్ర పుష్పాంజలిం సమర్పయామి॥** -31.16
**ఓం విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో, విశ్వతోబాహురుత**

**విశ్వతస్పాత్॥ సం బాహుభ్యాం ధమతి సంపతత్రైః**
**ధ్యావాభూమీ జనయన్ దేవ౨ ఏకః ॥** -17.19

**శయనం :** రాత్రియందు దేవ ప్రతిమను శయనింపజేసే ఆచారం వున్నది. తదనుగుణంగా తెరవేసి ఆవశ్యక ఆచ్ఛాదనను కల్పి క్రింది మంత్రంతో శయన ప్రార్థన చేయాలి.

**ఓం ఇమాం పూజాం మయా దేవి! యథాశక్త్యుపపాదితామ్॥**
**శయనార్థం మహాదేవి! వ్రజ స్వస్థానముత్తమమ్॥**

***

# 3. కలశ స్థాపనా

**సూత్ర సంకేతం :** కలశ స్థాపన, పూజ దాదాపు ప్రతి కర్మకాండలోను వుంటుంది. సామాన్యంగా కలశాన్ని ముందే తయారుచేసి స్థాపించి పూజ చేస్తాము. ఎక్కడయినా ఈ ప్రకరణాన్ని ఇంకా విపులంగా చేయవలసి వస్తే, స్థాపన కోసం ఈ క్రింది అయిదు మంత్రాలతో పూర్తి చేయాలి. ఈ ఉపచారాలు పూర్తయిన తరువాత కలశ ప్రార్థన చేసి ముందుకు సాగాలి. ఈ విస్తృత కలశస్థాపన ప్రాణప్రతిష్ఠ, గృహప్రవేశం, గృహశాంతి, నవరాత్రి లాంటి కార్యక్రమాలలో చేపట్టవచ్చు. పెద్ద పెద్ద యజ్ఞాలలో దేవపూజకు ముందు ప్రధాన కలశం లేదా పంచవేదికలపై అయిదు కలశాలకు ఒకేసారి ఈ ఉపచారాలు నిర్వహించవచ్చు.

స్థాపన కార్యానికి రంగువేసిన కలశం, దాని క్రింద పెట్టడానికి ఆసనం, ఇతర పాత్రలో జలం, రక్షాసూత్రం, మంగళద్రవ్యాలు, కొబ్బరికాయ ముందుగానే సిద్ధంగా వుంచుకోవాలి.

**శిక్షణ-ప్రేరణ :** కలశాన్ని అన్ని దేవశక్తులు, తీర్థాలు మొదలయిన వాటి సంయుక్త ప్రతీకగా భావించి దానిని స్థాపించి పూజ చేయాలి. దానిని ధారణ చేసే శక్తి, పాత్రత వలనే కలశానికి ఆ గౌరవం లభించింది. ఘట స్థాపనతో పాటు ప్రతి వ్యక్తి, ప్రతి ప్రాంతం ప్రతి స్థానం ధారణ చేయడానికి శక్తిని కలిగి వుంటాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. దానిని సర్ది అలంకరించాలి. దానికి కావలసిన ఆధారాన్ని ఇస్తూ వుండాలి.

పాత్రలో పవిత్రజలాన్ని నింపుతాము. శ్రద్ధ మరియు పవిత్రలతో నిండిన పాత్రతే ధన్యమైనది. దానిలో మంగళ ద్రవ్యాలు సమర్పిస్తాము. పాత్రతను మంగళమయ గుణాలతో శక్తివంతం చేయాలి. రక్షాసూత్రం కట్టడంలో అర్థం – పాత్రతను ఆదర్శవాద సూత్రాలతో అనుసంధానం చేయడం. కొబ్బరికాయ – శ్రీఫలం, సుఖసౌభాగ్యాలకు ప్రతీక. దాని స్థాపనలో తాత్పర్యం ఇలాంటి వ్యవస్థిత పాత్రత మీదే సుఖసౌభాగ్యాలు స్థిరంగా వుంటాయి.

**క్రియ–భావన :** అయిదు ఉపచారాలను ఒక్కొక్క మంత్రంతో చేయాలి. దానికి అనుగుణంగా భావనలను అందరూ మనసులో నింపుకోవాలి.

**(1) ఘటస్థాపన –** మంత్రంతోపాటు కలశాన్ని నిర్ధారిత స్థానంలో స్థాపించాలి. అందరి ప్రభావక్షేత్ర పాత్రతను ప్రభు చరణాల వద్ద స్థాపిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం ఆజిఘ్ర కలశం మహ్యా, త్వా విశన్త్విన్దవః పునరూర్జా నివర్తస్వ,**
**సా నః సహస్రం ధుక్ష్వరుధారా, పయస్వతీః పునర్మావిశతాద్రయిః॥**

**(2) జలపూరన –** మంత్రోచ్చారణతోపాటు కలశంతో జాగ్రత్తగా శుద్ధజలాన్ని నింపాలి. ఖాళీగా వున్న సమర్పిత పాత్రత శ్రద్ధా– సంవేదనలు, ప్రకాశం మరియు సరళత్వాలతో పూర్తిగా నిండుతున్నదని భావన చేయాలి

**ఓం వరుణస్యోత్తమ్భనమసి, వరుణస్య స్క ఉ భసర్జనీస్థో**
**వరుణస్య ఋతసదన్యసి, వరుణస్య ఉ ఋత సదనమసి,**
**వరుణస్యఉ ఋతసదనమాసీద॥ -4.36**

**(3) మంగళద్రవ్య స్థాపన –** మంత్రంతో పాటు కలశంలో దర్భ – గరికె పూగీఫలం – వక్క, పూలు మరియు మావిచిగురు వెయ్యాలి, ఆ స్థానంలో మరియు వ్యక్తిత్వంలో దాగివున్న పాత్రతలో గరికె లాంటి జీవనశక్తి దర్భలాంటి తీక్షణత, వక్కలాంటి గుణయుక్త స్థిరత్వం, పుష్పాల్లాంటి ఉల్లాసం మరియు మావిచిగురులాంటి సరళత, నిరాడంబరత సంచరింపజేస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం త్వాం గన్ధర్వాఉ అఖనంస్త్వామ్, ఇన్ద్రస్త్వాం, బృహస్పతిః।**
**త్వామోషధే సోమో రాజా, విద్వాన్యక్ష్మాదముచ్యత ॥ -12.98**

**(4) సూత్రవేష్టన –** మంత్రంతోపాటు కలశానికి రక్షాసూత్రం కట్టాలి. పాత్రతను అవాంఛనీయ శక్తులతో కలిసే అవకాశాన్నివ్వకుండా ఆదర్శవాద సూత్రంతో అనుసంధానం చేసి ఈశ్వరుని అనుశాసనాలలో బంధిస్తున్నామని భావన చేయాలి.

**ఓం సుజాతో జ్యోతిషా సహ, శర్మవరూథ మాఽ సదత్స్వః।**
**వాసోఽ అగ్నే విశ్వరూపా ౘ (గ్వం), సం వ్యయస్వ విభావసో॥ -11.40**

**(5) నారికేళ స్థాపన –** మంత్రంతో పాటు కలశంపై కొబ్బరికాయ పెట్టాలి. భగవంతుని చరణాలతో సమర్పించిన పాత్రత సుఖ, సౌభాగ్యాలకు ఆధారంగా తయారవుతోందని ఈ దివ్య కలశం స్థాపించిన చోట, జడ-చేతన పాత్రత అంతా ఇవే సంస్కారాలతో నిండుతున్నాయని భావన చేయాలి.

**ఓం యాః ఫలినీర్యాఽ అఫలాఽ అపుష్పా యాశ్చ పుష్పిణీః।**
**బృహస్పతి ప్రసూతాస్తా, నో ముఞ్చన్త్వ ౘ (గ్వం) హసః। -12.89**

తరువాత ఈ క్రింది మంత్రంతో రెండు చేతులతో కలశాన్ని ప్రతిష్ఠించాలి.

**ఓం మనోజూతి ర్జుషతామాజ్యస్య, బృహస్పతిర్యజ్ఞమిమం**
**తనోత్వరిష్టం, యజ్ఞ ౘ (గ్వం) సమిమం దధాతు ॥**
**విశ్వేదేవాసఽ ఇహ మాదయన్తామోఽ మ్ప్రతిష్ఠ ॥**

ఈ క్రింది మంత్రం చదివి పంచోపచార పూజ చేయాలి.

**ఓం తత్త్వాయామి, బ్రహ్మణా వన్దమానః, తదాశాస్తే యజమానో**
**హవిర్భిః। అహేడమానో వరుణేహ బోధ్యురుశ ౘ (గ్వం), సమానఽ**
**ఆయుః ప్రమోషీః॥ - 18.49**

**గంధాక్షతం, పుష్పాణి, ధూపం దీపం, నైవేద్యం సమర్పయామి।**

***

**పిల్లలకు నేర్పే విషయాలను పెద్దలు స్వయంగా అమలు చేస్తే**
**ఈ ప్రపంచం స్వర్గంగా మారుతుంది**

## ॥ కలశ ప్రార్థన ॥

అందరూ రెండు చేతులూ జోడించి కలశ ప్రార్థన చేయాలి.

**ఓం కలశ్యముఖే విష్ణు...** (సామాన్య ప్రకరణం పేజీ నెం. 21 నుండి)

## ॥ గణేష్ - గౌరీ పూజా ॥

కలశపూజ తరువాత గణేష్ - గౌరీ పూజ చేసే పరంపర అనేక ప్రాంతాలలో వున్నది. వాస్తవానికి ఇది సంక్షిప్తీకరణ పద్ధతి. కలశ పూజతో పాటు దేవతలందరి ప్రతినిధిగా గణపతిని మరియు మాతృశక్తులన్నింటికీ ప్రతినిధిగా గౌరీపూజ చేయడం జరుగుతుంది. ఈ విధంగా సంక్షిప్త పూజ చేయాలంటే ఈ పుస్తకంలోని ప్రథమ భాగంలో ఇచ్చిన దేవపూజలోని మొదటి నాలుగు మంత్రాలతో పూర్తి చేయవచ్చు. అదే పద్ధతిలో క్రమంగా గురుతత్వం - గురుర్ బ్రహ్మ............ ఆద్యశక్తి గాయత్రి... ఆయాతు వరదే దేవి...... గణపతి అభీత్సితార్థ సిద్ధర్ధం.... మరియు గౌరీ సర్వమంగళ మాంగల్యే....... మంత్రాలతో ఆవాహనం చేసి పంచోపచార పూజ చేయాలి.

## ॥ సర్వతోభద్ర వేదికా పూజా ॥

ప్రధాన వేదిక అనగా సర్వతోభద్ర మండలం పై క్రింది మంత్రాలతో 33 మంది దేవతలను శ్రద్ధా భక్తి పూర్వకంగా అవాహన చేయాలి. ప్రతి దేవత ఆవాహనంతో పాటు నిర్ధారిత మార్గంలో అక్షతలు పుష్పాలు, వక్కలు సమర్పిస్తూ వుండాలి.

**(1) గణేష్ (వివేకం)** పసుపురంగు

**ఓం గణానాం త్వా గణపతి ఌ (గ్వం) హవామహే**
**ప్రియాణాం త్వా ప్రియపతి ఌ (గ్వం) హవామహే**
**నిధినాం త్వా నిధిపతి ఌ (గ్వం) హవామహే**
**వసో మమ॥ ఆహమజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్॥**
**ఓం గణపతయే నమః॥**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి** -23.19

**(2) గౌరీ (తపస్సు)** ఆకుపచ్చ

ఓం ఆయంగౌః పృశ్నిరక్రమీదసదన్ మాతరం
పురః। పితరఞ్చ ప్రయన్త్సవః ॥ ఓం గౌర్యై నమః
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 3.6

**(3) బ్రహ్మ (నిర్మాణం)** ఎరుపు

ఓం బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్వి
సీమతః సురుచో వేనఽ ఆవః। స బుధ్న్యాఽ
ఉపమాఽ అస్య విష్ఠాః సతశ్చ యోనిమసతశ్చవి వః॥
ఓం బ్రహ్మణే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ -13.3

**(4) విష్ణు (ఐశ్వర్యం)** తెలుపు

ఓం ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా ని దధే పదమ్।
సమూఢమస్య పా œ (గ్వం) సురే స్వాహా॥
ఓం విష్ణవే నమః। ఆవాహయామి, స్థాపయామి,ధ్యాయామి ॥ - 5.15

**(5) రుద్రుడు (దమనం)** ఎరుపు

ఓం నమస్తే రుద్ర మన్యవఽ ఉతో త ఽ
ఇషవే నమః। బాహుభ్యాముత తే నమః ।
ఓం రుద్రాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 16.1

**(6) గాయత్రీ (ఋతంభరా ప్రజ్ఞ)** పసుపు

ఓం గాయత్రీ త్రిష్టుబ్జగత్యనుష్టప్పంక్త్యా సహా।
బృహత్యుష్ణిహా కకుప్సూచీభిః శమ్యన్తు త్వా॥
ఓం గాయత్ర్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 23.33

**(7) సరస్వతి బుద్ధి (చదువు)** ఎరుపు

ఓం పావకా నః సరస్వతీ వాజేభిర్వాజినీవతీ! యజ్ఞం
వష్టుధియావసుః । ఓం సరస్వత్యై నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 20.84

### (8) లక్ష్మీ(సమృద్ధి) తెలుపు

ఓం శ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యావహోరాత్రే
పార్శ్వే నక్షత్రాణి రూపమశ్వినౌ వ్యాత్తమ్।
ఇష్ణన్నిషాణాముమ్మఉ ఇషాణ సర్వలోకం మఉ ఇషాణ॥
ఓం లక్ష్మ్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 31.22

### (9) దుర్గా శక్తి (సంఘటన) ఎరుపు

ఓం జాతవేదసే సునవామ సోమ మరాతీయతో
ని దహాతి వేదః। స నః॥ పర్షదతి దుర్గాణి
విశ్వానావేవ సిన్ధుం దురితాత్యగ్నిః॥ ఓం దుర్గాయై నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥

### (10) పృథ్వీ (క్షమ) తెలుపు

ఓం మహీ ద్యౌః పృథివీ చ న ఉ ఇమం యజ్ఞం
మిమిక్షతామ్। పిపృతాం నో భరీమభిః॥
ఓం పృథివ్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ -8.32

### (11) అగ్ని (తేజస్సు) పసుపు

ఓం త్వం నో అగ్నే వరుణస్య విద్వాన్, దేవస్య హేడో
అవ యాసిసీష్ఠాః । యజిష్ఠో వహ్నితమః శోశుచానో,
విశ్వా ద్వేషా œ (గ్వం) సి ప్ర ముముగ్ధ్య స్మ
ఓం అగ్నయే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥

### (12) వాయువు (గతి-శీలత) తెలుపు

ఓం ఆ నో నియుద్భిః శతినీభిరధ్వర్ œ (గ్వం) సహస్రిణీభిరూప
యాహి యజ్ఞమ్ । వాయో అస్మిన్త్సవనే
మాదయస్వ, యూయం పాత స్వస్తిభిః సదా నః ॥
ఓం వాయవే నమః । ఆవాహయామి,
స్థాపయామి, ధ్యాయామి ॥ -27.28

### (13) ఇంద్ర (వ్యవస్థ) ఎరుపు

ఓం త్రాతారమిన్ద్రమవితార మిన్ద్ర œ (గ్వం), హవేహవే
సుహవ గ్వం శూరమిన్ద్రమ్। హ్వామి శక్రం పురుహూత మిన్ద్ర
œ (గ్వం), స్వస్తి నో మఘవా ధాత్విన్ద్ర॥
ఓం ఇంద్రాయ నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ -20.50

### (14) యమ (న్యాయం) తెలుపు

ఓం సుగున్నపంథాం ప్రతిశన్న౨ ఏహి,
జ్యోతిష్మద్ధ్యేహ్యజరన్న౨ ఆయుః। అపైతు మృత్యమమృతం
మ౨ ఆగా ద్వైవస్వతోనో౨ అభయం కృణోతు
ఓం యమాయ నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥

### (15) కుబేరుడు (మితవ్యయం) నలుపు

ఓం రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే, నమో వయం
వైశ్రవణాయ కుర్మహే। స మే కామాన్ కామకామాయ
మహ్యమ్। కామేశ్వరో వైశ్రవణో దదాతు। కుబేరాయ
వైశ్రవణాయ మహారాజాయ నమః॥
ఓం కుబేరాయ నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - తై.ఆ. 1.31

### (16) అశ్వినీ కుమారుడు (ఆరోగ్యం) పసుపు

ఓం అశ్వినా తేజసా చక్షుః ప్రాణేన సరస్వతీ
వీర్యమ్। వాచేన్ద్రో బలేనేన్ద్రాయ, దధురిన్ద్రియమ్॥
ఓం అశ్వినీకుమారాభ్యాం నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 20.80

### (17) సూర్యుడు (ప్రేరణ) నలుపు

ఓం ఆ కృష్ణేన రజసా వర్తమానో నివేశయన్నమృతం
మర్త్యం చ। హిరణ్యయేన సవితా రథేనా,
దేవో యాతి భువనాని పశ్యన్॥
ఓం సూర్యాయ నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 33.43, 34.31

### (18) చంద్రమా (శాంతి) ఎరుపు

ఓం ఇమం దేవా౨ అసపత్న ంఁ (గ్వం) సువధ్వం, మహతే
క్షత్రాయ మహతే జ్యైష్ఠ్యాయ మహతే
జానరాజ్యాయేన్ద్రస్యేన్ద్రియాయ।
ఇమమముష్యై పుత్రమముష్యై పుత్రమస్యై
విశ౨ ఏష వో౨ మీ, రాజా సోమో౨ స్మాకం, బ్రాహ్మణానా
ంఁ (గ్వం) రాజా। ఓం చంద్రమసే నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - 9.40

### (19) మంగళ (కల్యాణం) తెలుపు

ఓం అగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా అయమ్। అపా
ంఁ (గ్వం) రేతా ంఁ (గ్వం) సి జిన్వతి॥ ఓం భౌమాయ నమః॥
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 3.12

### (20) బుధుడు (సమతుల్యత) ఆకుపచ్చ

ఓం ఉద్‌బుధ్యస్వాగ్నే ప్రతి జాగృహి, త్వమిష్టాపూర్తే స ంఁ (గ్వం)
సృజేథామయం చ। అస్మిన్‌త్సధస్థే అధ్యుత్తరస్మిన్, విశ్వే దేవా
యజమానశ్చ సీదత॥
ఓం బుధాయ నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 15.54

## (21) బృహస్పతి (అనుశాసనం) పసుపు

ఓం బృహస్పతే అతి యదర్యో, అర్హాద్ద్యుమద్విభాతి
క్రతుమజ్జనేషు । యద్దీదయచ్ఛవసఋతప్రజాత
తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్। ఉపయామగృహీతో౽ సి
బృహస్పతయే, త్వైషతే యోనిర్బృహస్పతయే త్వా।
ఓం బృహస్పతయే నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - ఋ 2.23.15.26.3

## (22) శుక్రుడు (సంయమనం) ఆకుపచ్చ

ఓం అన్నాత్పరిస్రుతో రసం, బ్రహ్మణా వ్యపిబత్
క్షత్రం, పయః సోమం ప్రజాపతిః। ఋతేన
సత్యమిన్ద్రియం, విపాన ఆ (గ్వం) శుక్రమంధసః
ఇన్ద్ర స్యేన్ద్రియమిదం పయో౽ మృతం మధు ॥
ఓం శుక్రాయ నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - 19.75

## (23) శని (తితిక్ష) ఎరుపు

ఓం శన్నోదేవి రభిష్టయః ఆపో భవన్తు పీతయే।
శంయో రభిస్రవంతునః ఓ శనైశ్చరాయనమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥

## (24) రాహువు (సంఘర్షణ) పసుపు

ఓం కయా నశ్చిత్ర ః ఆ భువదూతీ సదావృధః సఖా।
కయా సశిష్టయా వృతా। ఓం రాహవే నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ -27.39

## (25) కేతువు (సాహసం) ఎరుపు

ఓం కేతుం కృణ్వన్న కేతవే పేశో మర్యా ఆపేశసే।
సముషద్భిరజాయథాః। ఓం కేతవే నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - 29.37

### (26) గంగా (పవిత్రత) తెలుపు

ఓం పంచ నద్యః సరస్వతీమపియన్తి సస్రోతసః। సరస్వతీ తు
పంచధా, సో దేశేఽ భవత్సరిత్। ఓం గంగాయై నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - 34.11

### (27) పితృ (దానం) పసుపు

ఓం పితృభ్యః స్వధాయిభ్యః స్వధా నమః, పితామహేభ్యః
స్వధాయిభ్యః స్వధా నమః ప్రపితామహేభ్యః స్వధాయిభ్యః
స్వధా నమః। అక్షన్ పితరోఽ మీమదన్త పితరోఽ తీతృపన్త పితరః
పితరః శున్ధధ్వమ్। ఓం పితృభ్యో నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - 19.36

### (28) ఇన్ద్రాణి (శ్రమ-శీలత) తెలుపు

ఓం అదిత్యై రాస్నాఽ సీన్ద్రాణ్యా ఉష్ణీషః ॥ పూషాసి ఘర్మాయ దీష్వ॥
ఓం ఇంద్రాణ్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ -38.3

### (29) రుద్రాణి (వీరత్వం) నలుపు

ఓం యా తే రుద్ర శివాతనూరఘోరాఽ పాపకాశినీ। తయా
నస్తన్వా శన్తమయా గిరిశన్తాభిచాకశీహి॥ ఓం రుద్రాణ్యై నమః।
ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ - 16.3

### (30) బ్రహ్మాణి (నియమితత్వం) పసుపు

ఓం ఇంద్రా యాహి ధియేషితో, విప్రజూతః సుతవతః।
ఉపబ్రహ్మాణి వాఘతః ॥ ఓం బ్రహ్మాణ్యైం నమః॥
ఆవాహయామి, స్థాపయామి ధ్యాయామి ॥ - 20.88

### (31) సర్పం (ధైర్యం) నలుపు

ఓం నమోఽ స్తు సర్పేభ్యో యే కే చ
పృథివీమను। యే అన్తరిక్షే యే దివి, తేభ్యః సర్పేభ్యో నమః॥
ఓం సర్పేభ్యో నమః। ఆవాహయామి, స్థాపయామి ధ్యాయామి॥ - 13.6

**(32) వాస్తు (కళ) ఆకుపచ్చ**

**ఓం వాస్తోష్పతే ప్రతి జానీహ్యస్మాన్ స్వా వేశో**
**అనమీవో భవా నః। యత్వేమహే ప్రతితన్నో**
**జుషస్వ శం నో భవ ద్విపదే శం చతుష్పదే**
**ఓం వాస్తు పురుషాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥** - ఋ 7.54-1

**(33) ఆకాశం (విశాలత్వం) నీలం**

**ఓం యా వాంక శా మధుమత్యశ్వినా సూనృతావతీ। తయా**
**యజ్ఞం మిమిక్షతమ్। ఉపయామగృహీతోఽ స్యశ్విభ్యాం, త్వైష తే**
**యోనిర్మాధ్విభ్యాం త్వా। ఓం ఆకాశాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।** - 7.11

✻✻✻

## ॥ పురుష సూక్తం ॥

**సూత్ర సంకేతం :** పురుష సూక్తాన్ని ప్రత్యేక పూజలలో ఉపయోగిస్తారు. షోడశోపచార పూజలో ఒక్కొక్క ఉపచారానికి ఒక్కొక్క మంత్రం చదవాలి. ఏ దేవతకైనా విస్తృత రూపంలో పూజ చేయవలసి వచ్చినప్పుడు పురుషసూక్తంలోని మంత్రాలతో పూజ చేయాలి. పంచోపచార పూజలో కూడ పురుషసూక్తంలోని సంబంధిత మంత్రాలను ఉపయోగించవచ్చు. యజ్ఞాది కార్యాలలో, పండుగలు, పర్వాలకు సంబంధించిన దేవతల పూజలో దీనిని ఎక్కువగా ఉపయోగించడం జరుగుతుంది. నవావరణంలో పవిత్రత, శ్రద్ధలను సంచరింపజేయడానికి కూడ పురుష సూక్తాన్ని శ్రావ్యమైన కంఠం గల వారు సామూహిక రూపంలో పఠిస్తారు.

**శిక్షణ-ప్రేరణ :** పురుష సూక్తంలో పరమాత్మ విరాట్ సత్తా వర్ణింపబడింది. ఆ మహాచేతన విస్తరణ సంకల్పంతోనే జడ-చేతనలు సృష్టించబడ్డాయి. ఏ ప్రత్యేక దైవ విగ్రహానికి పూజ చేసినా ఆ ఒకే ఒక అవినాశి సనాతన విరాట్ పరమాత్మకు పూజ చేస్తున్నట్లు భావన చేయాలి.

**క్రియ-భావన :** పురుష సూక్తంతో పూజ ప్రారంభించే ముందు హాజరైన శ్రద్ధాళువులందరికీ పై సిద్ధాంతాలను తెలియజేయాలి. తద్వారా పూజలో వారి భావాలు కూడ జతకలుస్తాయి. వీలయితే అందరికి లేదా వేదిక దగ్గరగా కూర్చున్న వారికి చేతిలో పుష్పాక్షతలు ఇవ్వాలి. వాటిని పూజ పూర్తయ్యే వరకు చేతిలో వుంచుకొని, భావనను పూజలో సమ్మిళితం చేసి, పుష్పాంజలితో వాటిని అర్పించాలి. మా దగ్గర వున్నది. సమర్పించాము. ఆ విరాట్ స్వరూపం మరియు ఉద్దేశ్యాలను గుర్తించి, అందు నిమిత్తం సమర్పిస్తున్న సాధనాలు - శక్తులు సాధనాల విషయంలో లోభత్వం చూపకూడదు. ఉదార భక్తి భావనలు ప్రకటించాలి.

సంబంధిత సామాగ్రిని చేతిలోకి తీసుకొని మంత్రం చెప్పాలి. మంత్రం పూర్తయిన తరువాత ఏ దేవిశక్తి పూజ జరుగుతున్నదో, ఆ దేవత పేరు చెబుతూ షోడశోపచార ఆధారంగా స్థాపయామి, సమర్పయామి, మొదలయినవి చెబుతూ సమర్పించాలి.

### 1. ఆవాహనమ్

**ఓం సహస్రశీర్షా పురుషః, సహస్రాక్షః సహస్రపాత్।**
**స భూమి ౘ (గ్వం) సర్వతస్పృత్వా, అత్యతిష్ఠద్దశాంగులమ్॥**

### 2. ఆసనమ్

**ఓం పురుష ఏ వేద ౘ (గ్వం) సర్వం, యద్భూతం యశ్చ భావ్యం।**
**ఉతా మృతత్వస్యేశానో యదన్నేనాతి రోహతి ॥**

### 3. పాద్యమ్

**ఓం ఏతావానస్య మహిమాతో, జ్యాయాంశ్చ పూరుషః।**
**పాదోౕ స్య విశ్వాభూతాని, త్రిపాదస్యామృతం దివి ॥**

### 4. అర్ఘ్యమ్

**ఓం త్రిపాదూర్ధ్వౕ ఉదైత్పురుషః పాదోౕ స్యేహాభవత్పునః।**
**తతో విష్వఙ్.వ్యక్రామత్, సాశనానశనే అభి॥**

### 5. ఆచమనమ్

ఓం తతో విరాడజాయత, విరాజో అధిపూరుషః।
స జాతో అత్యరిచ్యత, పశ్చాద్ భూమిమథో పురః।

### 6. స్నానమ్

ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః, సమ్భృతం పృషదాజ్యం।
పశూంస్తాంశ్చక్రే వాయవ్యాన్, ఆరణ్యా గ్రామ్యాశ్చయే॥

### 7. వస్త్రమ్

ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతా, ఋచః సామాని జజ్ఞిరే।
ఛందా ఁ (గ్వం) సి జజ్ఞిరే తస్మాద్, యజుస్తస్మాదజాయతా

### 8. యజ్ఞోపవీతమ్

ఓం తస్మాదశ్వాఽ అజాయన్త, యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్, తస్మాజ్జాతా ఽ అజావయః॥

### 9. గంధమ్

ఓం తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్, పురుషం జాతమగ్రతః।
తేన దేవాఽ ఆయజన్త, సాధ్యాఽ ఋషయశ్చ యే॥

### 10. పుష్పాణి

ఓం యత్ పురుషం వ్యదధుః, కతిధా వ్యకల్పయన్।
ముఖం కిమస్యాసీత్కిం బాహూ, కిమూరూ పాదా ఉచ్యేతే॥

### 11. ధూపమ్

ఓం బ్రాహ్మణోఽ స్య ముఖమాసీద్, బాహూ రాజన్యః కృతః।
ఊరూ తదస్య యద్వైశ్యః, పద్భ్యా ఁ (గ్వం) శూద్రో అజాయత॥

### 12. దీపమ్

ఓం చన్ద్ర మా మనసో జాతః ఛక్షోః సూర్యో అజాయత।
శ్రోత్రాద్వాయుశ్చ ప్రాణశ్చ, ముఖాదగ్నిరజాయత ॥

### 13. నైవేద్యమ్

**ఓం నాభ్యా౨ ఆసీదన్తరిక్ష ౼ (గ్వం), శీర్ష్ణో ద్యౌః సమవర్తత।**
**పదభ్యాం భూమిర్ధిశః శ్రోత్రాత్, తథా లోకాం ౨ అకల్పయన్॥**

### 14. తాంబూల పూగీఫలాని

**ఓం యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత ।**
**వసన్తో౨ శాసీదాజ్యం, గ్రీష్మ౨ ఇధ్మః శరద్ధవిః ॥**

### 15. దక్షిణ

**ఓం సప్తాస్యాసన్పరిధయః, త్రిః సప్తసమిధః కృతాః।**
**దేవా యద్యజ్ఞం తన్వానా౨ అబధ్నన్ పురుషం పశుమ్।**

### 16. మంత్ర పుష్పాంజలి

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః తాని ధర్మాణి ప్రథమా న్యాసన్।**
**తే హ నాకం మహిమానః సచన్త, యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః ॥31.1.16**

❊❊❊

# 4. త్రిదేవ పూజ

**సూత్ర-సంకేతం :** యుగనిర్మాణ ఉద్యమ అంతర్గతంగా నిర్వహించబడే పెద్ద పెద్ద కార్యక్రమాలలో త్రిదేవతల పూజ చేయడం పరిపాటి. ఇందులో ఆదిశక్తి వేదమాత గాయత్రీ, భారతీయ ధర్మానికే జనకుడు యజ్ఞదేవుడు మరియు యాగావతారానికి ప్రతీకమైన జ్యోతి పురుషుడు, జన సమూహంతో కూడిన ఎర్ర కాగడాలకు పూజ చేయాలి.

మూడు మంత్రాల సశక్త వాఖ్యతో చేసే ఈ సంక్షిప్త పూజ అన్ని విధాలా ఉపయోగమైనది. దీనివలన యుగపరివర్తన ఆధారరూపమైన మూడు శక్తులు మహాత్మ్యం ప్రజల మనసులలో చేరుతుంది. తద్వారా వారికి దృష్టికోణం, ఆచరణ మరియు వ్యవహారాలు మార్చుకొనే ప్రేరణ లభిస్తుంది. కొద్దిపాటి తీక్షణమైన చింతనతో కూడిన వ్యాఖ్యానంతో భావపూర్వక శ్రద్ధతో కూడిన వాతావరణం తయారవుతుంది. పెద్ద

పూజాకార్యాలలో ఎవరో కొద్దిమంది విశిష్ట శ్రద్ధాళువులు మాత్రమే పాల్గొంటారు. వారితో సంచరింపజేసిన ప్రేరణలు తరువాత వచ్చినవారు పొందలేరు. ఈ పూజ ముఖ్య కార్యక్రమం ప్రారంభానికి ముందు మరియు ఎక్కువ మంది హాజరైనపుడు నిర్వహించవచ్చు. పండుగ కార్యక్రమాలలో ముఖ్యసందేశం ఇచ్చేముందు, పెద్ద యజ్ఞాలలో సామాన్య దేవపూజ అయిన తరువాత, విశిష్ట గోష్ఠులు మొదలయిన కార్యాలలో శ్రద్ధాపూర్వకమైన వాతావరణాన్ని ఏర్పరచడానికి ఈ పూజ చేయవచ్చు.

**శిక్షణ-ప్రేరణ :** ఈ సృష్టి త్రి-ఆయామి, మూడు లోకాలు, మూడు దేవతలు, మూడు శరీరాలు, మూడు గుణాలు మొదలయినవన్నీ విదితమే. ఈవిధంగానే స్థాపించే మూడు ఆధారాలు మూడు దేవశక్తుల రూపాలలో ఉన్నాయి. వీరి సాన్నిధ్యం సంయోగంతోనే అవాంఛనీయ వాతావరణం నివారింపబడి వాంఛిత వాతావరణం ఏర్పడుతుంది.

**(1) ఆద్యశక్తి గాయత్రి –** భారతీయ సంస్కృతికి – దేవ సంస్కృతికి జనని. గాయత్రి, వేదమాత, దేవమాత, విశ్వమాత అనే పేర్లతో కూడ, సుప్రసిద్ధం. సద్భావనలు మరియు సద్విచారాల అభివృద్ధి ఆమె కృపవలన, ఆమెకు సంబంధించిన నిగూఢ రహస్యాలను ధారణ చేయడం వలన సంభవమవుతుంది. అశ్రద్ధాపరులై సర్వం వ్యాపించిన అసురుల అస్తిత్వాన్ని ఈ అసుర సంహారిణి, మహాప్రజ్ఞ రూపంలో నశింపజేస్తుంది.

**(2) యజ్ఞభగవానుడు –** ఈ సృష్టి యజ్ఞమయం. ఈశ్వరుని ఆదేశాలను అనుసరించే వారి ఇచ్చిపుచ్చుకునే వ్యవస్థనే యజ్ఞం అంటారు. కనుకనే యజ్ఞభగవానుని భారతీయ ధర్మానికి జనకుడు అంటారు. యజ్ఞభావనల స్థాపనతోనే కర్మలు మరియు వ్యవహారాలలో పతనావస్థ సమాప్తమై శ్రేష్ఠమైన ఊర్ధ్వగామి ప్రవృత్తులు వికసిస్తాయి. ఈ ఆధారం మీదే నవయుగ స్థాపన సంభవమవుతుంది.

**(3) జ్యోతి పురుషుడు –** యుగశక్తి నిష్కళంక అవతార లీలలకు ప్రతీక. జనశక్తితో కూడిన కాగడా చిహ్నం. దివ్య సంరక్షణ మరియు ఆదేశాలలో జనం సమర్థించే ప్రచండశక్తి ప్రవాహం ఉదయిస్తుంది. అవాంఛనీయ తత్వాలను నివారించి

వాంఛనీయ తత్త్వాల స్థాపనల అసాధ్యాన్ని సాధ్యం చేయగలిగేది జ్యోతిపురుషుడే. ధ్వంసము, నిర్మాణము మరియు కరిగించడం, పోతపోయడం లాంటి జంట క్రియలు దీని ద్వారానే జరుగుతాయి.

**క్రియ–భావన :** చేతిలో పుష్పాలు, అక్షతలు తీసుకొని భావనాపూర్వక మంత్రోచ్చారణతో పూజావేదిక మీద క్రమంగా సమర్పించాలి.

**(1) ఆద్యశక్తి గాయత్రి –** ఆద్యశక్తి, కరుణామయి అయిన విశ్వమాతను శరణుజొచ్చి "మేమంతా కరుణ, సంవేదన, శుభకారణ భావనలతో సంస్కరింప బడుతున్నాము" అని భావన చేయాలి.

**ఓం గాయత్రీ త్రిష్టుబ్జగత్యనుష్టుప్పంక్త్యా సహ।**
**బృహత్యుష్ణిహా కకుప్సూచీభిః శమ్యన్తు త్వా॥ ఓం గాయత్ర్యై**
**నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।** - 23.33

**(2) యజ్ఞభగవానుడు –** భగవంతుని అనుశాసనాన్ని అనుసరిస్తూ తీక్షణమైన పవిత్రమైన క్రియాశీలతను, పురుషార్థాన్ని పొందుతున్నాము అని భావన చేయాలి.

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి**
**ప్రథమాన్యాసన్। తే హ నాకం మహిమానః సచన్త, యత్ర**
**పూర్వే సాధ్యాః సన్తి దేవాః॥ ఓం యజ్ఞపురుషాయ నమః॥**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥** - 31.16

**(3) జ్యోతి పురుషుడు –** యుగశక్తి ఒక ప్రపంచ ప్రవాహ రూపంలో వెల్లువెత్తుతున్నది. మేముకూడ అందులో ఒక కిరణం లాంటి వారము. ఆ విశాల తంత్రంలోని ఒక భాగంగా ఆ విరాట్ తత్త్వానికి వందనం – అభ్యర్థన చేస్తున్నాము.

**ఓం అగ్నే న య సుపథా రాయే, అస్మాన్విశ్వాని దేవ**
**వయునాని విద్వాన్ । యుయోధ్యస్మజ్జుహురాణమేనో,**
**భూయిష్ఠాం తే నమఉ ఉక్తిం విధేమ। ఓం జ్యోతిపురుషాయ**
**నమః । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥** - 5.36, 7.43

# 5. పంచవేదీ పూజ

**సూత్ర సంకేతం :** మన శరీరం అన్నమయ కోశం, ప్రాణమయ కోశం, మనోమయ కోశం, విజ్ఞానమయ కోశం మరియు ఆనందమయ కోశాలతో నిర్మించబడింది. అండజ, పిండజ, వృక్షజ, స్వేదజ అనేవి నాలుగు రకాల ప్రాణులు, ఐదవది జడపదార్థం. ఈ పంచజీవాల ప్రకృతి కూడ ఈ అయిదు దేవతల ప్రతిక్రియయే. జడ–చేతనల ఈ జగత్తు యొక్క పంచజీవాల విశ్లేషణను పంచదేవతలుగా భావిస్తాము. పంచతత్వాలు కూడ ఈ శ్రేణిలోనే లెక్కించ బడుతున్నాయి. వీటితోనే ఈ జగత్తు కేవలం పరమాణువులతో తయారైన పదార్థమే కాదు దాని అంతరాళాల్లో దైవీ చేతన పనిచేస్తుంది. "జడంతో చేతనా భావన". ఇదే అధ్యాత్మ వాదం. చేతనను జడంగా గుర్తించడమే భౌతికవాదం. సృష్టికి ఆధారభూతమైన పంచతత్వాలను చేతన – దేవశక్తులతో నిండినవిగా ఆధ్యాత్మికత గుర్తిస్తుంది. దాని స్థూల రూపం కేవలం కళేబరం మాత్రమే. ఈ తత్త్వ ఆత్మలనే అనుష్ఠానాలలో దేవతలుగా ప్రతిష్ఠించి పూజించడం జరుగుతుంది.

పెద్ద యజ్ఞాలలో కథ, అనుష్ఠానం, నవరాత్రి పర్వం, సంస్కారాలు మొదలయిన వాటిలో ఎక్కడ అవసరమైతే అక్కడ పంచవేదికలను స్థాపించవచ్చు

**క్రమవ్యవస్థః** స్థాపించవలసిన చోట నాలుగు మూలల నాలుగు బల్లలు ఏర్పాటు చేసి వాటిమీద పసుపురంగు వస్త్రాన్ని వెయ్యాలి. రంగు కలిపిన బియ్యంతో మంగళమయ చిహ్నాన్ని వేయాలి. కొంచెం లోతు వుంచాలి. అలంకరించిన కలశాన్ని దానిపై వుంచాలి. నాలుగు తత్వాలకు నాలుగు కలశాలు. మధ్య పీఠంపై ప్రధాన దేవత వేదికను ఆకాశ కలశంగా భావించాలి.

నైఋతి – (దక్షిణ–పశ్చిమ దిక్కుల మధ్య) దిక్కులో పృథ్వీవేదిక (ఆకుపచ్చ రంగు), ఈశాన్యం (ఉత్తర–తూర్పు దిక్కుల మధ్య) వరుణ వేదిక (నలుగు రంగు) ఆగ్నేయం (తూర్పు – దక్షిణ దిక్కుల మధ్య) అగ్నివేదిక (ఎరుపు రంగు), వాయవ్య (పశ్చిమ–ఉత్తర దిక్కుల మధ్య) వాయువేదిక (పసుపురంగు) స్థాపించాలి.

ఆకాశానికి ఏ రంగూ వుండదు. దానికి ప్రతీకగా సర్వతోభద్ర చక్రం అన్ని

రంగులు కలిపి తయారవతుంది. 33 కోట్ల దేవతల ఆవాహన కూడ దానిమీదే జరుగుతుంది. సర్వతోభద్ర వేదిక వ్యవస్థ లేకపోతే ఆ స్థానంలో ఆకాశ తత్వం కోసం తెల్లబియ్యంతో ఇతర తత్వవేదికల లాగానే తయారు చేయాలి.

**క్రియ-భావన :** అయిదు వేదికల మీద వున్న అయిదు కలశాలను ఒక్కొక్క దేవతకు ప్రతీకగా భావించి జలం, పుష్పాక్షతలు, చందనం నైవేద్యంతో పూజ చేయాలి. పంచదేవతల మంత్రాలు ఈ క్రింది ఇవ్వబడ్డాయి.

## ॥ వరుణ ॥

**ఓం తత్వాయామి బ్రహ్మణా వన్దమానః తదా శాస్తే**
**యజమానో హావిర్భిః అహేడమానో వరుణేహ**
**భోధ్యురుష (గ్వం) స మా న ఉ ఆయుః ప్రమోషీః ॥**
**ఓం వరుణాయ నమః । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥**

**- 18.49**

## ॥ పృథ్వీ ॥

**ఓం మహీ ద్యౌః పృథివీ చ నఉ ఇమం యజ్ఞం మిమిక్షతామ్।**
**పిపృతాం నో భరీమభిః। ఓం పృథివ్యై నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 8.32**

**భావన :** ఈ కార్యక్రమంలో లగ్నమై. ప్రతి ప్రాంతంతో సంబంధం కలిగి ప్రతి సాధనం, ఉపకరణం మరియు పదార్థంలో వ్యాపించియున్న పృథ్వీ తత్వ కణ-కణమూ కార్యక్రమ విజయానికి స్థిరమైన, సహనశీల వాతావరణాన్ని తయారు చేస్తున్నది.

**భావన :** ప్రాంతము మరియు కార్యక్రమంతో సంబద్ధమైన జలతత్వ ప్రతి అంశము పూజతో స్నేహ, సంవేదన, శ్రద్ధ సరళత, నిర్మలత్వాల దివ్యసంచారం చేస్తూ, దైవీ ప్రయోజనాలలో పూర్తి సహకారాన్ని ఇస్తున్నది.

## ॥ అగ్ని ॥

**భావన :** శరీరము - పదార్థము అగ్నితత్వ తేజస్సు పురుషార్థం, ప్రాణతత్వం మొదలయిన వాటిని జాగృతం చేసి ఆ దివ్యశక్తితో నిండుతున్నది.

**ఓం త్వం నో అగ్నే వరుణస్య విద్వాన్, దేవస్య హేడో అవ**
**యాసిసీష్ఠాః। యజిష్ఠో వహ్నితమః శోశుచానో, విశ్వా**
**ద్వేషా ఇ (గ్వం) సి ప్రముముగధ్యస్మత్॥**
**ఓం అగ్నయే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ -21.3**

## ॥ వాయువు ॥

**ఓం ఆ నో నియుద్భిః శతినీభిరధ్వర ఇ (గ్వం), సహస్త్రిణీభిరూప**
**యాహి యజ్ఞమ్। వాయో అస్మిన్త్సవనేవనే మాదవయస్వ,**
**యూయం పాత స్వస్తిభిః సదా నః। ఓం వాయవే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥ -27.28**

**భావన :** వాయుదేవుడు క్షేత్రము మరియు కార్యక్రమంతో సంబంధం కలిగిన ప్రతిఘటకాన్ని దివ్య ప్రవాహము, సువాసన మరియు ప్రాణసంచారంలో లగ్నం చేసి తన ఆశీర్వాదంతో కృతార్థులను చేస్తున్నాడు.

## ॥ ఆకాశం ॥

**భావన :** సర్వవ్యాపి ఆకాశతత్వ దివ్య చేతనా ధారలు దివ్య ప్రయోజనాలతో సంబంధం కలిగిన ప్రతి ప్రాణిని, ప్రతి పదార్థాన్నీ మహాచేతనకు అనుగణంగా సక్రియా శక్తిని నింపుతున్నది.

**ఓం యా వాం కశా మధుమత్యశ్వినా సూనృతావతీ।**
**తయా యజ్ఞం మిమిక్షతమ్।**
**ఉపయామగృహీతోஉ స్యశ్విభ్యాం,**
**త్వైష తే యోని ర్మాధ్వీభ్యాం త్వా॥ ఓం ఆకాశాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి। -7.11**

❊❊❊

# 6. పంచ భూసంస్కారము

**సూత్ర సంకేతం –** యజ్ఞ కర్మకాండలలో భూమిని సంస్కరించడానికి పంచభూ సంస్కారం చేయడం పరిపాటి. సంక్షిప్త పూజక్రమంలో షట్కర్మలలోనే పృథ్వీపూజ చేసి భూమిలో పవిత్రతా సంస్కారాన్ని నింపుతాము. అదే కొంత విస్తృత క్రమాన్ని పంచ భూ సంస్కారం రూపంలో చేయించడం జరుగుతుంది. భూమిని సంస్కరించడానికి ఇంకా అధిక విస్తృత ప్రక్రియ ఈ ఖండంలోనే భూమి పూజా ప్రకరణంలోనే ఇవ్వబడింది. సమయం మరియు ఆవశ్యకతను బట్టి వీటిని ఎన్నుకోవాలి.

**శిక్షణ-ప్రేరణ :** ఇది భూమి పూజా ప్రకరణంలో ఇవ్వబడింది.

**క్రమవ్యవస్థ :** పంచ భూ-సంస్కారం ముఖ్యపూజ చేసేవారు మాత్రమే చేయాలి. వ్యవస్థ ఏర్పాట్లు ఎక్కువగా వుంటే ముఖ్య పూజాస్థలంతో పాటు ప్రతి తత్వవేదిక స్థలం వద్ద మరియు ప్రతి కుండం వద్ద ఒక్కొక్క వ్యక్తి ద్వారా ఒకేసారి మంత్రోచ్చారణతో చేయించవచ్చు.

ఎన్ని స్థానాలలో పంచభూ -సంస్కారం చెయ్యాలో, అన్ని స్థానాలలో పరిసమూహనలో ఊడ్చుడానికి దర్భలు, లేపనం కోసం ఆవుపేడ, రేఖాంకన కోసం పవిత్ర కర్రపుల్ల మరియు అభిషించనం కోసం జలం సిద్ధంగా వుంచాలి.

**క్రియ-భావన :** ప్రతి మంత్రంలోను మూడు క్రియలు నిర్దేశించబడ్డాయి. వాటిని మూడుసార్లు ప్రతియొక్క నిర్దేశంతో చెయ్యాలి ప్రతి క్రియతో పాటు దానికి సంబందించిన భావనను సంచరింపజేయాలి.

## 1. పరిసమూహన

కుడిచేతిలోకి దర్భలు తీసుకొని మూడుసార్లు పశ్చిమం నుండి తూర్పుకు లేదా దక్షిణం నుండి ఉత్తరానికి క్రింది మంత్రంతో ఊడ్చాలి. ఈ ప్రాంతంలో ఇంతకుముందు ఏమైనా కుసంస్కారాలు వుండి వుంటే వాటిని మంత్రము మరియు భావనల శక్తితో ఊడ్చివేస్తున్నాము" అని భావన చేయాలి. తరువాత దర్భలను తూర్పువైపున పారవేయాలి.

**ఓం. దర్భైః పరిసమూహ్య, పరిసమూహ్య, పరిసమూహ్య**

## ౨. ఉపలేపన

ఊడ్చిన స్థలంలో ఆవుపేడతో పశ్చిమం నుండి తూర్పుకు లేదా దక్షిణం నుండి ఉత్తరానికి అలుకుతూ క్రింది మంత్రం చెప్పాలి. శుభ సంస్కారాల స్థాపన జరుగుతున్నదని భావన చేయాలి.

**ఓం గోమయేన ఉపలిప్య ఉపలిప్య ఉపలిప్య**

## 3. ఉల్లేఖన

లేపన పూర్తయిన తరువాత స్రువ లేదా పవిత్ర కర్రపుల్లతో మూడురేఖలను పశ్చిమం నుండి తూర్పుకు లేదా దక్షిణం నుండి ఉత్తరానికి మంత్రం చెబుతూ గీయాలి. భూమిలో మర్యాదరేఖను గీస్తున్నామని భావన చేయాలి.

**ఓం స్రువమూలేన ఉల్లిఖ్య, ఉల్లిఖ్య, ఉల్లిఖ్య।**

## 4. ఉద్ధరణ

రేఖలు గీసిన స్థలంలోని మట్టిని వుంగరపువేలు, బొటనవేలితో తీసుకొని క్రింది మంత్రం చదువుతూ తూర్పు లేదా ఈశాన్య దిక్కున విసిరివేయాలి. కట్టుబాట్లలో బంధింప వీలుకాని తత్వాలను విరాట్ ఒడిలో అప్పగిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం అనామికాంగుష్ఠేన ఉద్ధృత్య, ఉద్ధృత్య, ఉద్ధృత్య॥**

## 5. అభ్యుక్షణ

మరల ఆ స్థలంపై క్రింది మంత్రం చదువుతూ నీళ్లు చల్లాలి. ఈ క్షేత్రంలో జాగృతమైన సంసంస్కారాలను వికసింపజేయడానికి అభిషించనం చేస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం ఉదకేన అభ్యుక్ష్య, అభ్యుక్ష్య, అభ్యుక్ష్య॥**

* * *

# ౭. కుశ కండికా

**సూత్రసంకేతం :** దర్భలు పవిత్రతకు, తీక్షణతకు ప్రతీకలు. కుశకండికలో భాగంగా నిర్ధారిత క్షేత్రం నాలుగు దిక్కులలో దర్భలను పరచాలి. పెద్ద యజ్ఞాలలో మరియు విశిష్ట కర్మకాండలలో యజ్ఞశాల, యజ్ఞకుండములు లేదా పూజా ప్రాంతం నలువైపులా దర్భలను స్థాపించాలి.

**క్రమ-వ్యవస్థ :** ప్రతి దిక్కుకు నాలుగు, నాలుగు, దర్భలు తీసుకోవాలి. క్షేత్రం మొత్తాన్ని ఒకే ప్రయాణికంగా భావించి దానికి నాలుగువైపులా ఒకేవ్యక్తి దర్భలు స్థాపిస్తే మొత్తం 16 దర్భలు కావాలి. ప్రతి కుండము వద్ద ప్రతి వేదిక వద్ద చేయవలసి వస్తే ప్రతిచోట 16-16 దర్భలు కావాలి.

**క్రియ-భావన:** దర్భలు స్థాపించే వ్యక్తి ఒక్కొక్కసారి నాలుగు దర్భలను తీసుకోవాలి. మంత్రోచ్చారణతో పాటు దర్భలతో సహా ఆ దిక్కువైపు చేతులు జోడించి శిరస్సు వుంచాలి. ఒక్కొక్కటిగా నాలుగు దర్భలను ఆ దిక్కులో స్థాపించాలి. మొన తేలిన భాగం తూర్పు లేదా ఉత్తర దిక్కువైపు మరియు మూల భాగం పశ్చిమ లేదా దక్షిణ దిక్కువైపు వుండాలి. ప్రతిమంత్రంతో చెప్పిన దిక్కువైపున ఇదే పద్ధతిన అవలంబించాలి.

ఈ దిక్కులలో వ్యాపించి వున్న దివ్యశక్తులకు నమస్కరిస్తూ వాటి సహకారంతో దివ్య ప్రయోజనాలు పొందడం కోసం దర్భలలాంటి పవిత్రత మరియు దక్షణతను జాగృతం చేసి స్థాపిస్తున్నాము అని భావన చేయాలి.

### 1. తూర్పుదిశ

**ఓం ప్రాచీ దిగగ్నిరధిపతిరసితో, రక్షితాదిత్యా ఇషవః। తేభ్యో**
**నమోఽ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యో నమః ఇషుభ్యో, నమః**
**ఏభ్యో అస్తు। యోఽ స్మాన్ ద్వేష్టి యం వయం, ద్విష్మస్తం**
**వో జమ్భే దధ్మః॥** - అ.3.271

### ౨. దక్షిణ దిశ

**ఓం దక్షిణా దిగిన్ద్రో౨ ధిపతిస్తిరశ్చిరాజీ, రక్షితా పితర౨**
**ఇషవః। తేభ్యో నమో౨ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యో నమ ౨**
**ఇషుభ్యో, నమ౨ ఏభ్యో అస్తు। యో ౩ స్మాన్ ద్వేష్టి యం**
**వయం, ద్విష్మస్తం వో ఇమ్భే దధ్మః॥ - 3.27.2**

### 3. పశ్చిమ దిశ

**ఓం ప్రతీచీ దిగ్వరుణో౨ ధిపతిః పృదాకూ, రక్షితాన్నమిషవః।**
**తేభ్యో నమో౨ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యో నమ౨ ఇషుభ్యో**
**నమ౨ ఏభ్యో అస్తు। యో౨ స్మాన్ ద్వేష్టి యం వయం**
**ద్విష్మస్తం వో జమ్భే దధ్మః। - అధర్వ 3.27.3**

### 4. ఉత్తరదిశ

**ఓం ఉదీచీ దిక్సోమో౨ ధిపతిః, స్వజో రక్షితాశనిరిషవః। తేభ్యో**
**నమో౨ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యో నమః ఇషుభ్యో,**
**నమో౨ ఏభ్యో అస్తు। యో౨ స్మాన్ ద్వేష్టి యం వయం**
**ద్విష్మస్తం వో జమ్భే దధ్మః॥ - అధర్వ 3.27.4**

***

# 8. మేఖలా పూజ

**సూత్ర- సంకేతం :** యజ్ఞకుండం నాలుగువైపులా మెట్లు కడతాము. పైన తెలుపు, మధ్య ఎరువు, క్రింద నలుపురంగు మెట్లు వుంటాయి. ఇవి సత్వ, రజో, తుమో గుణాలకు ప్రతీకలు. సృష్టి మూడు గుణాల కలయికతో తయారైంది. వీటిని సమతుల్యంగా వుంచడానికి మరియు చేతనను ఊర్ధ్వగామిగా చేయడానికి యజ్ఞం చేయడం జరుగుతుంది.

మూడు మెట్లలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల శక్తులను స్థాపించి వాటికి పూజ చేయాలి. యజ్ఞము ఒక గొప్పశక్తి. దీనిని విద్యుత్తు, అణుశక్తుల లాగా అనుశాసనం

మరియు నియమాలకు లోబడి ప్రయోగించాలి. మెట్లు నియమాలకు అనుశాసనానికి ప్రతీకలు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు - సృష్టి పాలన మరియు పరివర్తనలను అనుసంధానం చేసే దైవశక్తులు.

**క్రమవ్యవస్థ :** పెద్ద యజ్ఞాలలో, విస్తారపూర్వకంగా సంస్కారాలు చేయవలసిన సమయంలో మేఖలా పూజ చేయించవచ్చు. పూజ చేసేవారి చేతికి జలం పుష్పాలు, అక్షతలు, చందనం లేదా కుంకుమ ఇచ్చి మంత్రం చెప్పాలి. ఆవాహయామి, స్థాపయామి, పూజయామి అన్నప్పుడు సంబంధిత మెట్టుపై వాటిని సమర్పించాలి. యజ్ఞము మరియు యజ్ఞీయ భావనలను సమతూకంగాను, అనుశాసన బద్ధంగాను, ప్రభావవంతంగాను తయారుచేసే సామర్థ్యంగల త్రిదేవతల చేతనాశక్తి స్థాపిస్తున్నట్లు భావన చేయాలి.

## విష్ణుపూజ (తెలుపురంగు మెట్టు)

**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిధధే పదమ్।**
**సమూఢమస్య పా ౭ (గ్వం) సురే స్వాహా। ఓం విష్ణవే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, పూజయామి, ధ్యాయామి। -5.15**

## బ్రహ్మపూజ (ఎరుపురంగు మెట్టు)

**ఓం బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్, విసీమతః సురుచో**
**వేనఽ ఆవః। సఽ బుధ్న్యా ఉపమాఽ అస్యవిష్ఠాః, సతశ్చ**
**యోనిమసతశ్చ వివః॥ ఓం బ్రహ్మణే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, పూజయామి, ధ్యాయామి॥ -13.3**

## రుద్రపూజ (నలుపురంగు మెట్టు)

**ఓం నమస్తే రుద్ర మన్యవఽ ఉతో తఽ ఇషవే నమః।**
**బాహుభ్యాముత తే నమః। ఓం రుద్రాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, పూజయామి, ధ్యాయామి ॥-16.1**

***

# ౨. పంచామృతకరణం

**సూత్ర-సంకేతం :** గోవు, తల్లితోను బ్రాహ్మణుడితోను సమానమైన గొప్పదిగా గౌరవింబడుతోంది. దాని నుండి ప్రయోజనం పొందడానికి కర్మకాండలలో పంచామృత పానం జోడించబడింది. పంచామృతాన్ని తయారుచేసి ప్రసాదంగా అందరికి ఇస్తారు. అవసరమైన చోట దేవపూజతో పాటు పంచామృతాన్ని తయారుచేసి, నైవేద్యం పెట్టి అందరి చేత తాగించాలి. పంచామృతం తయారుచేసే మంత్రాలు, త్రాగే మంత్రం రెండూ కలిపి ఇక్కడ ఇవ్వబడుతున్నాయి. కాని తయారుచేయడం, త్రాగడం అనే ప్రక్రియలు వ్యవస్థకు అనుగుణంగా వేరు వేరు సమయాలలో వుంటాయి.

**శిక్షణ-ప్రేరణ :** అమృతతుల్యమైన పౌష్టిక మరియు సంస్కారయుక్తమైన పదార్థాలనే ప్రసాదంలో వినియోగించాలి. దానికి కూడ ప్రభువుకు అర్పించి ఆ తరువాత ప్రసాదంగా స్వీకరించాలి. ఇందుకు ప్రతీకగా గోరసం తీసుకోవడం జరుగుతుంది.

తులసి, ఉసిరిక, రావి, మారేడు లాగే ఆవులో కూడ దివ్యత్వం (సద్గుణాలు) ఎక్కువగా వుంటాయి. శరీరాన్ని కాక, మనసు -మస్తిష్కం మరియు అంత: కరణాలను కూడ ఉన్నతంగా తీర్చిదిద్దే తత్వాలు గోరసంలో వున్నాయి. గోరసం కేవలం ఉత్తమ ఆహారమే కాక దివ్యగుణ సంపన్నమైన దైవ ప్రసాదం కూడ. దాని సాత్వికత అనుష్ఠానాలలో తప్పకుండా వుండాలి. సాధ్యమైనంత వరకు యజ్ఞాలలో ఆవునెయ్యి వాడాలి. అది దొరకని పరిస్థితులలోనే వేరే నెయ్యి ఉపయోగించాలి. ఇదే విధంగా ప్రసాదం విషయంలో కూడ పంచామృతం అత్యంత ఉపయోగకరమైనది. పంచదార కలిపితే సరిపోతుంది. ఈ సౌకర్యం ఇతర ప్రసాదాలలో లేదు. గోసంరక్షణ విషయం ఈరోజు చాలా ఉపేక్షించబడుతోంది. గో సంరక్షణ మహత్యాన్ని అందరికీ తెలియజేసి ఆ ఉదాసీనతను అంతం చేయాలి. గోరస ఉపయోగాలను ప్రచారం చేయడం ద్వారానే అతి సాధ్యమవుతుంది.

**క్రమ-వ్యవస్థ :** పంచామృతానికి అయిదు వస్తువులు కావాలి. (1) పాలు (2) పెరుగు (3) నెయ్యి (4) తేనె లేదా చక్కెర (5) తులసిదళాలు. పూర్వకాలంలో

తేనె విరివిగా వాడేవారు. కాని ప్రస్తుం తేనె చక్కెర కంటే ఎన్నో రెట్లు ఖరీదయినది. కాబట్టి చక్కెరతోనే సరిపెట్టవచ్చు. వీలయితే ఖండసారీకి ప్రాధాన్యత ఇవ్వాలి. గోరసం దొరకకపోతే, గేదెపాలు, పెరుగు కూడ వాడవచ్చు. తులసి చెట్టు దొరకని ప్రాంతం దాదాపు వుండదు. ధర్మానుష్ఠానాలపై నమ్మకం వున్నవారు తమ ఇళ్ళలో తప్పనిసరిగా తులసిమొక్కలు స్థాపించాలి.

ఎక్కువగా పాలు, కొంచెం పెరుగు, ఇంకా కొంచెం నెయ్యి ఆవశ్యకతను బట్టి చక్కెరతో పంచామృతం తయారుచేయాలి. వీటికి నిర్దిష్ట పాళ్ళు ఏమీ లేవు. తులసి దళాలను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందరికీ అందే విధంగా వెయ్యాలి. జలం కూడ ఆవశ్యకతను బట్టి కలపాలి.

పంచామృతానికి కావలసిన వస్తువులను వేరు వేరు పాత్రలలో వుంచాలి. పంచామృతం తయారుచేయవలసిన పాత్రలో ఒక్కొక్క వస్తువును వరుసగా ఒక్కొక్క మంత్రంతో వెయ్యాలి. యజ్ఞం చివరలో ఈ పంచామృతాన్ని ప్రసాదంగా ఇవ్వాలి. కుడి అరచేతిలో అందరూ తీసుకోవాలి. చెయ్యి జిగటగా అవుతుంది. అందువలన నీటిపాత్రను కూడ చెయ్యి కడుక్కోవడానికి సిద్ధం చేయాలి.

## ॥ పాత్రలో పాలు పోసే మంత్రం ॥

పాలలాంటి తెల్లని, నిర్మలమైన పదార్థం మరొకటి వుండదు. పంచామృతంలో పాలు మనిషిని నిర్మలంగా, పాల తెల్లదనం లాంటి సచ్చరితులుగా చేయాలి.

**ఓం పయః పృథివ్యాం పయ ఉ ఓషధీషు, పయో దివ్యన్తరిక్షే**
**పయోధాః। పయస్వతీః ప్రదిశః సన్తు మహ్యమ్। -18.36**

## ॥ పెరుగు కలిపే మంత్రం ॥

పెరుగు శీతలంగాను, గట్టిగాను వుంటుంది. మానవునిలో గంభీరతను శీతలత్వం అనగా సమతుల్య స్థిరత్వం లాంటి సద్గుణాలను పెంచుతుంది.

**ఓం దధిక్రావ్ణో అకారిషం, జిష్ణోరశ్వస్య వాజినః। సురభి నో**
**ముఖా కరత్ప్రణ ఉ ఆయూ, ꣳ (గ్వం), షి తారిషత్। - 23.32**

## ॥ నెయ్యి కలిపే మంత్రం ॥

నెయ్యి సరళ, స్నేహము, సుగంధం మరియు గంభీరతకు ప్రతీక, దీనిని సేవించడం వలన మనిషి వ్యవహారాలు నమ్రతగా, స్నేహంగా, ప్రసన్నంగా, శాంతంగా తయారవుతాయి. శుభకార్యాలలో ఇలాంటి వ్యవహారాలే అవసరం

**ఓం ఘృతం ఘృతపావానః పిబత వసాం వసాపావానః,**
**పిబతాన్తరిక్షస్య హవిరసి స్వాహా। దిశఃప్రదిశ ఆదిశో విదిశ**
**ఉద్దిశో దిగ్భ్యఃస్వాహా ।** - 6.19

## ॥ తేనె కలిపే మంత్రం ॥

తేనె ఆరోగ్యవర్ధకమైన, రోగనివారణకమై, శుద్ధికారకమైన, ప్రాకృతిక పదార్థము. మనిషి తన ఆహార విహారాలలో ప్రాకృతిక పదార్థాలే అధికంగా ఉపయోగించాలి. అందుకోసమే తేనెను పంచామృతంలో కలుపుతాము.

పంచామృతంలో తేనె మరియు చక్కెర (కలకండ) రెండింటిని కలిపే విధానం వున్నది. పూర్వకాలంలో తేనెనే ప్రత్యేకంగా కలిపేవారు. కాని ప్రస్తుత పరిస్థితులలో స్వచ్ఛమైన తేనె దొరకడం కష్టం. కాబట్టి కొంచెం తేనె, ఎక్కువగా కలకండ కలిపి పని పూర్తిచేయవచ్చు.

**ఓం మధు వాతా ఋతాయతే, మధుక్షరన్తి సింధవః।**
**మాధ్వీర్నః సంత్వోషధీః । ఓం మధు నక్తముతోషసో,**
**మధుమత్పార్థివ ఌ (గ్వం) రజః। మధుద్యౌరస్తు నః పితా ।**
**ఓం మధుమాన్నో వనస్పతిః, మధుమా అస్తు సూర్యః।**
**మాధ్వీర్గావో భవన్తు నః।** - 13.27-29

## ॥ తులసీదళం కలిపే మంత్రం ॥

తులసి శరీరాన్ని, మనసును రోగరహితంగా చేసే అద్భుత ఔషధం. ఇందులో దివ్య తత్త్వాలు ప్రధానంగా వున్నాయి. దానిని భూ - అమృతంగా భావిస్తారు. పంచామృతాలలో తులసి కూడా ఒకటి. అందువలననే పంచామృతంలో తులసిని కూడ కలుపుతారు.

**ఓం యా ఓషధీః పూర్వా జాతా, దేవేభ్యస్త్రియుగం పురా।**
**మనై ను బభ్రూణామహ ౧౨ (గ్వం), శతం ధామాని సప్త చ। - 12.75**

## ॥ పంచామృత పాన మంత్రం ॥

పంచామృతంలో గో ద్రవ్యాలే ఎక్కువగా వుంటాయి. అందువలన దీనిని తల్లిపాలు మరియు భగవంతుని ప్రసాదంగా శ్రద్ధ, నిష్ఠ మరియు ప్రసన్నతతో స్వీకరించాలి. భూలోకంలోని ప్రాణులకు అమరత్వాన్ని ప్రసాదించేది ఈ పంచామృతమే. ఈక్రింది మంత్రం చెబుతూ పంచామృతాన్ని త్రాగాలి.

**ఓం మాతా రుద్రాణాం దుహితా వసూనాం,**
**స్వసాదిత్యానామమృతస్యనాభిః।**
**ప్ర ను వోచం చికితుషే జనాయ,**
**మా గామనాగామదితిం వధిష్ట। - ఋ.8.101.15**

***

# 10. దశవిధ స్నానం

**సూత్ర-సంకేతం :** దశస్నాన ప్రయోగం దేవ ప్రతిమల స్థాపన సమయాల్లో శ్రావణి పర్వపూజలో, వానప్రస్థ సంస్కారము మరియు ప్రాయశ్చిత్త విధానాలలో చేయడం జరుగుతుంది. వాటిలో ఈ ప్రకరణాన్ని తీసుకోవాలి.

**క్రమ-వ్యవస్థ :** యజ్ఞము లేదా సంస్కార స్థలంలో కొంత స్థలాన్ని ఖాళీ చేసి దశస్నాన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ స్నానాలలో (1) భస్మం (2) మట్టి (3) ఆవుపేడ (4) గోమూత్రం (5) ఆవుపాలు (6) ఆవు పెరుగు (7) ఆవు నెయ్యి (8) సర్వోషధి (పసుపు) (9) దర్భలు (10) తేనె - ఈ పది వస్తువులు వుంటాయి. వరుసగా ఒక్కొక్క వస్తువులను వుంచి కొద్దిగా నీళ్లు పోయాలి. రెండు అరచేతులను నిర్ధారిత మంత్రం చదువుతూ కలపాలి. మరల ఎడమ చేతితో నడుము క్రింది భాగం మీద కుడిచేతితో నడుము పైభాగాల మీద రాసుకోవాలి. తరువాత స్వచ్ఛమైన జలంతో స్నానం చేయాలి. ఇదే విధంగా పది వస్తువులతో స్నానం చేయాలి. చివరిసారి

శుద్ధజలంతో స్నానం చేయాలి. శరీరాన్ని బాగా తుడుచుకొని పసుపురంగు వస్త్రాలు ధరించాలి. ఈ దశ స్నానాలు ఇప్పటి వరకు చేసిన పాపాలకు ప్రాయశ్చితం తీసుకోవడానికి మరియు అభినవ జీవితంలో ప్రవేశించడానికి ఉద్దేశింపబడినవి. పాము ఏ విధంగా కబుసాన్ని విడిచి నూతన చర్మాన్ని పొందుతుందో, అలాగే ఇందులో పాత విధానాలను వదలివేసి ఉత్కృష్ట జీవనాన్ని జీవించే వ్రతాన్ని సంకల్పిస్తాము.

**భావన-ప్రేరణ :** (1) భస్మంతో స్నాన భావన - ఈ శరీరం భస్మాంతము. మృత్యువు ఎప్పుడయినా రావచ్చు. కనుక రాబోయే మృత్యువుని స్మరించుకుంటూ, మరణోత్తర జీవన సుఖశాంతుల కోసం ప్రయత్నాలను ఆరంభిస్తున్నాము. (2) మట్టితో స్నానం చేయడంలో అర్థం -మాతృభూమికి అపరిమిత ఋణగ్రస్తులమయ్యాము. ఆ ఋణవిముక్తులం కావడానికి దేశభక్తితో మాతృభూమికి సేవచేసే వ్రతాన్ని స్వీకరిస్తున్నాము. (3) ఆవుపేడతో స్నానం యొక్క తాత్పర్యం - ఆవుపేడ లాగే శరీరాన్ని ఎరువుగా మార్చి సృష్టిని వికసింపజేయడం కోసం ప్రయత్నించడం (4) గోమూత్రం - క్షారప్రధానం కావడం వలన మాలిన్య నాశనకారిగా భావింపబడుతుంది. రోగకీటకాలను నాశనం చేస్తుంది. ఈ స్నానంలో శారీరక, మానసిక దోష దుర్గాణాలను తొలగించుకొని అంతరంగ బాహ్యరంగ స్వచ్ఛతను హృదయంగమం చేసుకోవాలి. (5) ఆవుపాల స్నానంలో జీవితాన్ని పాలలాగా తెల్లగా, స్వచ్ఛంగా, నిర్మలంగా, ఉజ్వలంగా చేసుకునే ప్రేరణ వుంది (6) ఆవు పెరుగు స్నానంలోని అర్థం - నియంత్రణ పాటించడం పాలు పలచగా వుండడం వలన అటు ఇటూ దొర్లుతాయి. పెరుగు గట్టిగా వుండడం వలన స్థిరంగా వుంటుంది. ఇప్పుడు మన రీతి నీతులు కూడ పెరుగువలె స్థిరంగా వుండాలి. (7) నేతితో స్నాన భావన - మృదుత్వం (నిగనిగ) జీవన క్రమాన్ని మృదువుగా - సరళంగా తయారుచేసుకోవడం, జీవితంలో ప్రేమ ప్రాముఖ్యాన్ని పెంచుకోవడం (8) సర్వౌషధి (పసుపు)తో స్నాన అర్థం అవాంఛనీయ తత్వాలతో సంఘర్షణ, పసుపు రోగకీటకాలను నాశనం చేస్తుంది. శరీరంలో మనసుల్లో ఉన్న దోష దుర్గాణాలు, సమాజంలో వున్న వికృతులతో పోరాడడానికి సమర్థులుగా వుండాలి (9) దర్భలర్వ అర్థం - తీక్షణంగా వుండడం. అవినీతి పట్ల కరకుగా వుండడం. (10) తేనెతో స్నాన అర్థం - సమగ్ర

మాధర్యము. మధురభాషణ, సజ్జన స్వభావం, మొదలయినవి అందరికీ ప్రియంగా వుండేట్లు ప్రయత్నించడం. దశస్నానాలు పూర్తి చేయడంలో దివ్య ప్రభావం పడుతుంది. వాటి ప్రేరణలతో ఆంతరిక ఔన్నత్యానికి సహాయం లభిస్తుంది.

## 1. భస్మ-స్నానము

**ఓం ప్రసదద్య భస్మనా యోనిమపశ్చ పృథివీమగ్నే।**
**ꣳ (గ్వం) సృజ్య మాతృభిష్ట్వం, జ్యోతిష్మాన్‌పునరా౨ సదః॥ - 12.38**

## 2. మృత్తికాస్నానము

**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిదధే పదమ్।**
**సమూఢమస్య పా ꣳ (గ్వం) సూరే స్వాహా॥ -5.15**

## 3. గోమయ -స్నానము

**ఓం మా నస్తోకే తనయే మా నో౨ ఆయుషి, మా నో గోషు**
**మా నో అశ్వేషు రీరిషః। మా నో వీరాన్ రుద్ర భామినో,**
**పథిర్హవిష్మన్తః సదమిత్ త్వా హవామహే॥ - 16.16**

## 4. గోమూత్ర - స్నానము

**ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి।**
**ధియో యోనః ప్రచోదయాత్ ॥ - 3.35**

## 5. పాలు - స్నానమ్

**ఓం ఆప్యాయస్వ సమేతు తే, విశ్వతః సోమ వృష్ణయమ్॥**
**భవా వాజస్య సంగథే॥ -12.112**

## 6. పెరుగు - స్నానమ్

**ఓం దధిక్రావ్ణో8 అకారిషం, జిష్ణోరశ్వస్య వాజినః।**
**సురభి నో ముఖా కరత్ప్రణా౨ ఆయూ ꣳ (గ్వం) షి తారిషత్॥ - 23.32**

## 7. ఘృత- స్నానమ్ (నేతి)

**ఓం ఘృతం ఘృతపావానః, పిబత వసాం వసాపావానః-**
**పిబతాన్తరిక్షస్య హవిరసి స్వాహా। దిశః ప్రదిశః ఆదిశో**
**విదిశఉ ఉద్దిశో దిగ్భ్యః స్వాహా॥** - 6.19

## 8. సర్వౌషధి - స్నానమ్

**ఓం ఓషధయః సమవదన్త, సోమేన సహ రాజ్ఞా।**
**యస్మై కృణోతి బ్రాహ్మణస్త ꣳ (గ్వం), రాజన్ పారయామసి॥** - 12.96

## 9. కుశోదక - స్నానమ్

**ఓం దేవస్య త్వా సవితుః ప్రసవేఉ శ్వినోః, బాహుభ్యాం పూష్ణో**
**హస్తాభ్యామ్। సరస్వత్యై వాచో యన్తుర్యన్త్రి యే దదామి,**
**బృహస్పతేష్ట్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామ్యసౌ ॥** - 9.30

## 10. మధు-స్నానమ్

**ఓం మధు వాతాఉ ఋతాయతే, మధు క్షరన్తి సిన్ధవః।**
**మాధ్వీర్నః సన్త్వోషధీః । ఓం మధు నక్తముతోషసో,**
**మధుమత్పార్థివ ꣳ (గ్వం) రజః॥ మధు ద్యౌరస్తు నః పితా ॥**
**ఓం మధుమాన్నో వనస్పతిః, మధుమాఉ ꣳ అస్తు సూర్యః।**
**మాధ్వీర్గావో భవన్తు నః ।** - 13.27 -28.29

## ॥ శుద్ధోదక - స్నానమ్ ॥

చివరలో సమగ్ర శుద్ధత కోసం శుద్ధజలంతో స్నానం చేయాలి.

**ఓం శుద్ధవాలః సర్వశుద్ధవాలో, మణివాలస్తఉ ఆశ్వినాః, శ్యేతః**
**శ్యేతాక్షోఉ రుణస్తే, రుద్రాయ పశుపతయే కర్ణా యామాఉ,**
**అవిలిప్తా రౌద్రా నభోరూపాః పర్జన్యాః ॥** - 24.3

❊❊❊

# 11. జలయాత్రా విధానం

**సూత్ర సంకేతం :** జలయాత్ర యుగనిర్మాణ ప్రణాళిక యజ్ఞ ఉద్యమాలలో అత్యంత ప్రభావవంతమైన, ఉపయోగకరమైన ప్రక్రియ. ఈ జలయాత్ర సరియైన పద్ధతిలో చేస్తే ప్రత్యక్ష, పరోక్ష లాభాలు అనేకం వుంటాయి అవి–

- ప్రజలకు జరగబోయే కార్యక్రమ వివరాలు, విరాట్ రూపం మొదలయిన ప్రత్యేకతలు తెలుస్తాయి.
- ప్రజలకు స్పష్టమైన ఆహ్వానం, కార్యక్రమంలో పాల్గొనాలనే ఉత్సాహం సంచరిస్తాయి.
- భావనలు వికసించిన మాతృశక్తులతో దేవపూజ జరిపిన కలశాన్ని స్థాపించి కార్యక్రమ శుభారంభమైందనే ప్రకటన.
- నారీశక్తి జాగరణ, వికాసం మరియు ఉపయోగదిశగా ఒక గొప్ప ప్రయత్నం.
- ధర్మ ఘటాన్ని ఇంటింటా స్థాపించడానికి శక్తివంతమైన భూమికను తయారుచేయడం.

ఈ అన్ని ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని జలయాత్రను యజ్ఞాలలోనే కాక నవరాత్రి సాధన, ప్రజ్ఞాపురాణ కథా కార్యక్రమాలలాంటి ఇతర కార్యక్రమాలలో కూడ ఉపయోగించవచ్చు. కాని సమయం, పరిస్థితులు మరియు సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకోవాలి. ఏదో చేశాలేం అన్నట్లు రుచీ పచీ లేని ప్రదర్శన లాగా వుండకూడదు. వ్యవస్థ భవ్యత ఏర్పాటు చేయలేకపోతే కలశస్థాపనను సామాన్యరీతిలో యజ్ఞశాల కార్యక్రమ స్థలంలోనే చేయడం మంచిది.

## ॥ జలయాత్రకు కావలసిన వస్తువులు ॥

- కావలసినన్ని మట్టి కలశాలను రంగువేసి సుందరంగా అలంకరించి సిద్ధంగా వుంచాలి.
- ఉత్సాహవంతులైన మహిళలు, ఇంటింటికీ వెళ్లి జలయాత్రలో పాల్గొనడానికి మహిళలను, కన్యలను ప్రోత్సహించాలి. యజ్ఞ మహత్యాన్ని, ప్రచార శ్రేయస్సును,

లభించే పుణ్యము మరియు సౌభాగ్యాన్ని బోధించడం, అధిక సంఖ్యలో మహిళలు భావనపూర్వకంగా సహకరించడానికి ఉపయోగపడే పద్ధతి.

- ❖ ఊరేగింపు శోభాయమానంగా వుండానికి బ్యాండు మేళాలు, కీర్తనా మండళ్ళు, బ్యానర్లు, పోస్టర్లు మొదలయిన వాటిని సామర్థ్యాన్ని బట్టి ఏర్పాటు చేయాలి.
- ❖ సుశిక్షితులైన స్వయం సేవకులను యాత్ర వ్యవస్థ ఏర్పాట్లకు వినియోగించాలి. అందువలన మహిళల రక్షణ మరియు యాత్ర నియమాలను పాటించడం సులువవుతుంది.
- ❖ జలయాత్ర ముఖ్య రహదారులలో వుండాలి. అయితే మహిళలు కష్టపడకుండా వుండే విధంగా యాత్రామార్గం తక్కువగా వుండాలి.
- ❖ జలయాత్ర సమాప్తమైన చోటనే కలశాలను తీసుకువచ్చే మహిళలకు ప్రసాదాన్నిచ్చి గౌరవించాలి.

**క్రమవ్యవస్థ :** జలయాత్ర ముఖ్య కర్మకాండ జలాశయం వద్ద చేయాలి. కర్మకాండ జలాశయం వద్ద చెయ్యాలి. కర్మకాండ వరుసక్రమం ఈ క్రింద ఇవ్వబడింది.

## (1) పవిత్రీకరణం

ఈ క్రింది మంత్రంతో మహిళలు స్వయంగా తమ మీద నీళ్ళు చల్లుకోవాలి. లేదా స్వయం సేవకులు దర్భలు, ఆకులతో అందరిమీద చల్లాలి.

**ఓం అపవిత్రః పవిత్రో వా, సర్వావస్థాం గతోఽపి వా।**
**యః స్మరేత్పుండరీకాక్షం, స బాహ్యాభ్యన్తరః శుచిః॥**
**ఓం పునాతు పుండరీకాక్షః, పునాతు పుండరీకాక్షః, పునాతు।**

**- వా.పు. 33.6**

## (2) పృథ్వీపూజ (సామాన్య ప్రకరణం పేజి నెం. 33)

ఈ క్రింది మంత్రంతో భూమిని స్పృశించి నమస్కరించాలి.

**ఓం పృథ్వి! త్వయా ధృతా లోకా, దేవి! త్వం విష్ణునా ధృతా।**
**త్వం చ ధారయ మాం దేవి। పవిత్రం కురు చాసనమ్॥** - సం.ప్ర.ం

## (3) సర్వదేవ నమస్కారం (సామాన్య ప్రకరణం పేజి నెం. 45)

**ఓం సిద్ధి బుద్ధి సహితాయ శ్రీ మన్మహాగణాధిపతయే నమః।**

**ఓం లక్ష్మీనారాయణభ్యాం నమః।**

**ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః।**

**ఓం వాణీహిరణ్యగర్భాభ్యాం నమః।**

**ఓం శచీ పురందరాభ్యాం నమః।**

**ఓం మాతాపితృచరణకమలేభ్యో నమః।**

**ఓం కులదేవాతాభ్యో నమః।**

**ఓం ఇష్టదేవతాభ్యో నమః।**

**ఓం గ్రామదేవతాభ్యో నమః।**

**ఓం స్థానదేవతాభ్యో నమః।**

**ఓం వాస్తుదేవతాభ్యో నమః।**

**ఓం సర్వేభ్యో దేవేభ్యో నమః।**

**ఓం సర్వేభ్యస్తీర్థేభ్యో నమః।**

**ఓం ఏకత్కర్మ-ప్రధాన-శ్రీ గాయత్రీదేవ్యై నమః।**

**ఓం పుణ్యం పుణ్యాహం దీర్ఘమాయురస్తు।**

## స్వస్తివాచనమ్ (సామాన్య ప్రకరణం పేజి నెం. 48)

అందరి చేతిలో పుష్పాలు – అక్షతలు – జలం తీసుకొని నిటారుగా కూర్చోవాలి.

**ఓం గణానాం త్వా గణపతి œ (గ్వం) హవామహే**
**ప్రియాణాం త్వా ప్రియపతి œ (గ్వం) హవామహే,**
**నిధీనాం త్వా నిధిపతి œ (గ్వం) హవామహే, వసోమమ।**
**ఆహమజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్॥ - 23.19**

**ఓం స్వస్తి న ఉ ఇంద్రో వృద్ధ శ్రవాః**

**స్వస్తి నం పూషా విశ్వవేదాః। స్వస్తి నస్తారక్ష్యోఽ**

**అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు।** - 25.19

**ఓం పయః పృథివ్యాం పయ ఓషధీషు,**

**పయో దివ్యన్తరిక్షే పయోధాః। పయస్వతీః**

**ప్రదిశః సన్తు మహ్యమ్॥** - 18.36

**ఓం విష్ణోరరాట్మసి విష్ణోః,**

**శ్నప్త్రే స్థో విష్ణోః, స్యూరసి విష్ణోర్ధ్రువోఽసి**

**వైష్ణవ మసి విష్ణవే త్వా॥** - 5.21

**ఓం అగ్నిర్దేవతా వాతో దేవతా, సూర్యోదేవతా చన్ద్రమా**

**దేవతా, వసవో దేవతా రుద్రా దేవతా, ఽఽ దిత్యా దేవతా**

**మరుతో దేవతా, విశ్వేదేవా దేవతా, బృహస్పతిర్దేవతేన్ద్రో**

**దేవతా, వరుణో దేవతా॥** - 14.20

**ఓం ద్యౌః శాన్తిరన్తరిక్ష ఌ (గ్వం) శాంతిః, పృథివీ శాన్తిఃరాపః,**

**శాన్తిరోషధయం శాన్తిః। వనస్పతయః శాన్తిర్విశ్వే దేవాః,**

**శాన్తిర్బ్రహ్మ శాంతిః, సర్వ ఌ (గ్వం) శాంతిః, శాన్తి రేవ శాన్తిః,**

**సా మా శాంతి రేధి।** - 36.17

**ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరాసువ। యద్భద్రం తన్న ఆఽ సువ।**

**ఓం శాన్తిః, శాన్తిః, శాన్తిః। సర్వారిష్ట సుశాన్తిర్భవతు॥** - 30.3

**రక్షా సూత్రం, తిలక ధారణ** (సామాన్య ప్రకరణంలో పేజీ నెం. 36లో చూడవలెను)

## ॥ వరుణావాహనం ॥

ఈ క్రింది మంత్రంతో వరుణావాహన చేయాలి. అక్షతలు – పుష్పాలతో పూజించి నమస్కరించాలి. ఈ మంత్రంతోనే కలశంలో జలాన్ని నింపాలి.

**ఓం వరుణస్యోత్తమ్భనమసి, వరుణస్య స్కమ్భసర్జనీ స్థో,**

**వరుణస్య ఽ ఋతసదన్యసి, వరుణస్య ఽ ఋత సదనమసి,**

**వరుణస్యఽ ఋతసదనమాసీద।** - 4.36

## ॥ కలశ వందనా ॥

ఈ మంత్రాలతోనే మహిళలు కలశ కంఠానికి రక్షాసూత్రం కట్టి నమస్కరించాలి.

**ఓం కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితాః।**

(సామాన్య ప్రకరణంలో  పేజి నెం. 37లో చూడవలెను)

తరువాత కలశాలను శిరస్సుపై ధరించి యాత్ర ప్రారంభించాలి. కార్యక్రమ స్థలంలోకి ప్రవేశిస్తున్న మహిళలను

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా, భద్రమ్పశ్యే**
**మాక్షభిర్యజత్రా। స్థిరై రంగైః స్తుష్టువా ౦ఆ (గ్వం) సస్తనూభిః**
**వ్యసేమహి దేవహితం యదాయుః।**

మంత్రంతో అక్షతలు, పుష్పముల వర్షం కురిపిస్తూ స్వాగతం వలకాలి. గాయత్రీ మంత్రం చెబుతూ కలశాలను వాటి వాటి స్థానాలలో పెట్టించాలి. ఆ తరువాత హారతి, మహిళలకు శాంతి అభిషించన మంత్రంతో అభిషించనం చేసి ప్రసాదం ఇవ్వాలి.

***

**జీవితానికి మూలస్తంభాలు నాలుగు -**
**సాధన, స్వాధ్యాయము, మితవ్యయం, సేవ.**

# V. స్ఫుట ప్రకరణ

కర్మకాండలో రక్షాసూత్రం, తిలకం ఆశీర్వాదం లాంటి కార్యక్రమాలు తప్పకుండా వుంటాయి. సామూహిక క్రమంలో ఇవి చాలా సమయం తీసుకుంటాయి. ఆ సమయంలో మంత్రోచ్చారణ మరియు ప్రేరణా-వ్యాఖ్య కలిసి వుంటే వాతావరణం సౌమ్యంగా, ప్రభావవంతంగా వుంటుంది. ఈ దృష్టితోనే స్ఫుట ప్రకరణంలో వాటి మంత్రాలు ఇవ్వబడుతున్నాయి. వాటిని సమయానుకూలంగా ఉపయోగించవచ్చు.

## 1. రక్షాసూత్ర బంధన

1. **ఓం యదాబధ్నన్దాక్షాయణా, హిరణ్య ౘ (గ్వం)**
**శతానీకాయ, సుమనస్య మానాః। తన్మఽ ఆబధ్నామి**
**శత శారదాయ, ఆయుష్మాయంజరదష్టిర్య ధాసమ్ ॥** -34.52

2. **ఓం యేన బద్ధో బలీరాజా, దానవేన్ద్రో మహాబలః।**
**తేన త్వాం ప్రతి బధ్నామి, రక్షే మా చల మా చల॥**

3. **ఓం వ్రతేన దీక్షామాప్నోతి, దీక్షయాఽ ప్నోతి దక్షిణామ్।**
**దక్షిణా శ్రద్ధామాప్నోతి, శ్రద్ధయా సత్యమాప్యతే॥** -19.30

## 2. తిలక మంత్రాలు

1. **ఓం అక్షన్నమీమదన్త హ్యవ ప్రియాఽ అధూషత।**
**అస్తోషత స్వభానవో విప్రా, నవిష్ఠా మతీ యోజాన్విన్ద్ర తే హరీ॥** - 3.51

2. **ఓం యుఞ్జన్తి బ్రధ్నమరుషం, చరన్తం పరి తస్థుషః।**
**రోచన్తే రోచనా దివి॥ యుఞ్జన్త్యస్య కామ్యా హరీ,**
**విపక్షసా రథే। శోణా ధృష్ణూ నృవాహసా ॥** - 23.5-6

3. **ఓం స్వస్తి న ఽ ఇన్ద్రో వృద్ధశ్రవాః, స్వస్తి నః పూషా విశ్వవేదాః।**
**స్వస్తి నస్తార్‌క్ష్యో అరిష్టనేమిః, స్వస్తినో బృహస్పతిర్దధాతు।** -25.19

4. **ఓం గన్ధద్వారాం దురాధర్షాం, నిత్యపుష్టాం కరీషిణీమ్।**
**ఈశ్వరీం సర్వభూతానాం, తామిహోపహ్వయే శ్రియమ్॥**- శ్రీ.సూ.9

5. **ఓం దీర్ఘాయుత్వాయ బలాయ వర్చసే, సుప్రజాస్త్వాయ**
**సహసా అథోజీవ శరదః శతమ్॥**

## 3. కుశ పవిత్రధారణ

**సూత్రసంకేతం :** ఈ కర్మ సంకల్పం, దానం, వ్రతధారణ, తర్పణం మొదలయిన వాటిముందు చేయాలి. ఇందుకోసం పొడవాటి దర్భ తీసుకొని రెండుగా చీల్చి రెండు మొనలను కలిపి ముడివేసి, వుంగరంలాగా చేయాలి. – ఇదే పవిత్రి. ఉంగరపు వేలికి మంత్రంతో పాటు ధరించాలి. పవిత్ర కార్యాన్ని నిర్వహించే ముందు చేతులలో పవిత్రత సంచరిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం పవిత్రే స్థో వైష్ణవ్యౌ సవితుర్వః, ప్రసవఽ ఉత్పునామ్యచ్ఛిద్రేణ, పవిత్రేణ సూర్యస్య రశ్మిభిః। తస్య తే పవిత్రపతే పవిత్రపూతస్య, యత్కామః పునే తచ్ఛకేయమ్॥**

## 4. ఆశీర్వచనమ్

**ఓం వివేకసంయుతాం ప్రజ్ఞా దూరదష్టిస్తథైవ చ।**
**చారిత్ర్యం సర్వథాఽ ఽ దర్శం, వేదమాతా ప్రయచ్ఛతు ॥1॥**

**బ్రహ్మవర్చసమాస్తిక్యం, సాత్మనిర్భరతాం ముదా।**
**సజ్జనతాఽ ఽ త్మ విశ్వాసం, దేవమాతా దదాతు తే ॥2॥**

**సద్భవిష్యోజ్జ్వలాకాంక్షా, ప్రభువిశ్వాసమేవ చ।**
**ఉచ్చాదర్శాన్నశ్రద్ధాం, తుభ్యం యచ్ఛతువైష్ణవీ ॥3॥**

**శ్రేష్ఠకర్తవ్య నిష్ఠాన్తే, ప్రతిభాం హృష్టమానసమ్।**
**ఉదారాత్మీయతాం తుభ్యం, విశ్వమాతా ప్రయచ్ఛతు ॥4॥**

**శాలీనతాం చ సౌందర్యం, స్నేహసౌజన్యమిశ్రితమ్।**
**ధృవం ధైర్యం చ సంతోషం, దేయాత్తుభ్యం సరస్వతీ ॥5॥**

**స్వాస్థ్యం మన్యుమనాలశ్యం, సోత్సాహం చ పరాక్రమమ్।**
**సాహసం శౌర్యసంపన్నం, మహాకాళీ ప్రవర్ధతామ్ ॥6॥**

**వైభవం మమతాం నూనం, మైత్రీవిస్తారమేవ చ**
**శుచితాం సమతాం తుభ్యం, మహాలక్ష్మీప్రయచ్ఛతు ॥7॥**

**స్వస్త్యస్తు తే కుశలమస్తు చిరాయురస్తు ఉత్సాహ-శౌర్య-ధన-ధాన్య-సమృద్ధిరస్తు।**
**ఐశ్వర్యమస్తు బలమస్తు రిపుక్షయోఽ స్తు వంశే సదైవ భవతాం హరిభక్తిరస్తు ॥8॥**

***

# VI. భూమి పూజా ప్రకరణ

**సూత్రసంకేతం :** భూమిలో బీజాలే కాకుండా సంస్కారాలు కూడ ఉత్పన్నమవుతాయి. శ్మశానాల భీభత్స - చీత్కారాలతో నిండిన భయం గొలిపే వాతావరణం మరియు ఆశ్రమాల శాంతి, సురభిత, మనోరంజక వాతావరణాన్ని ప్రతి ఒక్కరూ స్పష్టంగా అనుభవించవచ్చు. ఈ స్థానాలలో వికసించే ప్రసన్నతే ఈ తేడాకు కారణం. భూమికి మంచి, చెడు సంస్కారాలను గ్రహించి ధారణచేసే విలక్షణశక్తి వుందనేది నిజం. ఈ కారణంగానే భారతీయ సంస్కృతిలో ప్రతి కార్యక్రమానికి ముందు భూమి పూజ ఆవశ్యకతను గుర్తించారు. గాయత్రీ శక్తిపీఠాలు ప్రజ్ఞా ప్రకాశాన్ని ప్రేరేపించే కేంద్రంగా తయారవుతున్నాయి. కాబట్టి ఈ దేవాలయాలలో ప్రారంభం నుండే అటువంటి సంస్కారాలను ఉత్పన్నం చేయాలి. అందుకోసం భూమి పూజా ఉత్సవాలు అనివార్యంగా తయారయ్యాయి పౌరోహిత్య ఆచారాల దృష్టిలో కూడ భూమి పూజా కృత్యం బాధ్యతలు పరిజనులందరికీ తెలిసి వుండాలి. భవన నిర్మాణానికి ముందు, క్రొత్త ప్రాంతాలలో పెద్ద యజ్ఞాలు చేయడానికి ముందు మరియు గృహప్రవేశానికి ముందు కూడ ఈ ప్రక్రియను ఉపయోగించవచ్చు.

**క్రమ వ్యవస్థ :** భూమి పూజ చేయవల్సిన స్థానంలో సామర్థ్యాన్ని బట్టి సుందరమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. హాజరైన వారందరూ విని, చూడగలిగే ప్రాంతాన్ని కర్మకాండ కోసం ఎన్నుకోవాలి. భూమిపూజ విశేష కర్మకాండ ఇక్కడ ఇవ్వబడుతుంది. దానికి ముందు వెనుక సామాన్య కర్మకాండను వివేకంతో జోడించాలి. సమయము, వ్యవస్థ సరిగా వుంటే యజ్ఞంతో ఈ కార్యాన్ని నిర్వహించవచ్చు. షట్కర్మల నుండి రక్షావిధానం వరకూ కార్యక్రమాన్ని ముందు పూర్తిచేయాలి. తరువాత భూమిపూజ విశేష కార్యక్రమం చెయ్యాలి. ఇది పూర్తయిన తరువాత అగ్నిస్థాపన నుండి మిగిలిన కర్మకాండను నిర్వహించాలి.

సమయం, వ్యవస్థ అనుకూలంగా లేకపోతే షట్కర్మలు తరువాత సంకల్పం, సర్వదేవ నమస్కారం, స్వస్తివాచనం చేసి తరువాత భూమిపూజను చేయించవచ్చు ఆ తరువాత గాయత్రీ మంత్రం చదువుతూ అయిదు దీపాలను వెలిగించాలి. చివరలో

క్షమా ప్రార్థన, నమస్కారం శుభకామన, అభిషించనం, విసర్జనం, జయఘోషలతో కార్యక్రమం ఈ విధంగా పూర్తిచేయాలి.

**(1) షట్కర్మలు :** ముఖ్య ప్రతినిధులను పూజాస్థానంపై కూర్చోబెట్టి షట్కర్మలు అనగా (1) పవిత్రీకరణ (2) ఆచమనం (3) శిఖావందనం (4) ప్రాణాయామం (5) న్యాసం (6) పృథ్వీపూజ చేయించాలి. కూర్చోబెట్టి షట్కర్మలు చేయించే అవకాశం లేకపోతే నిలబడి సామూహిక పవిత్రీకరణ చేసి తరువాతి కార్యక్రమం చేయవచ్చు.

**(2) సంకల్పం:** ప్రతినిధులకు అక్షతలు, పుష్పాలు, జలం ఇచ్చి భూమిపూజా సంకల్పం చేయించాలి. మంత్రం పూర్తయిన తరువాత వాటిని భూమి పూజ చేయవలసిన ప్రదేశంలో సమర్పించాలి.

(ఎవరి పేరును వారు అనుకోవాలి).

**.................. నామాహం పృథివీమాతుః ఋణం ఆపాకర్తుం తాం ప్రతిస్వకర్తవ్యం స్మర్తుం అస్యాః నికృష్టసంస్కార - నిస్సారణార్థం శ్రేష్ఠసంస్కార- స్థాపనార్థంచ దేవపూజన పూర్వకం సపరిజనాః। శ్రద్ధాపూర్వకం భూమిపూజనం వయం కరిష్యామహే।**

**(3) సామాన్య పూజా–ఉపచారం :** సంకల్పం తరువాత దేవపూజ, స్వస్తివాచనం మొదలయిన కార్యక్రమాలు చేయించాలి.

**(4) భూమి అభిషించనం :** శుభకార్యం కోసం వినియోగించే భూమిలో పవిత్రతను సంచరింపజేయడానికి ఈ కార్యక్రమం చేయబడుతున్నది. ఒక ప్రతినిధి పాత్రలో పవిత్ర జలాన్ని తీసుకొని దర్భలు, మామిడి ఆకులు లేదా పుష్పాలతో భూమి నలువైపులా నీళ్లు చల్లాలి. క్రింది మంత్రాలతో ఆ ప్రాంతంతో సహా అందరి పవిత్రతకు దేవశక్తులను యాచించాలి.

**ఓం పునన్తు మా దేవజనాః, పునన్తు మనసా ధియః।**
**పునన్తు విశ్వా భూతాని, జాతవేదః పునీహి మా॥** - 19.39
**ఓం పునాతి తే పరిస్రుత ℃ (గ్వం), సోమ ℃ (గ్వం) సూర్యస్య దుహితా।**
**వారేణ శశ్వతా తనా॥** - 19.4

**ఓం పవిత్రే స్థో వైష్ణవ్యౌ సవితుర్వః, ప్రసవ ఉత్పునామ్యచ్ఛిద్రేణ।**

**పవిత్రేణ సూర్యస్య రశ్మిభిః। తస్య తే పవిత్రపతే పవిత్రపూతస్య**
**యత్కామః పునే తచ్ఛకేయమ్ ॥** - 1.12,4.4

**ఓం పవిత్రేణ పునీహి మా,శుక్రేణ దేవ దీద్యత్।**
**అగ్నే కృత్వా క్రతూం రను ॥** - 19.40

**ఓం పవమానః సో అద్య నః, పవిత్రేణ విచర్షణిః।**
**యః పోతా స పునాతు మా॥** - 19.42

**(5) ప్రాణ-ప్రతిష్ఠ మరియు పూజ :** ప్రాణవంతమైన, తేజస్సు గల వ్యక్తిత్వమే అభీష్ట లక్ష్య సాధనకు ప్రయత్నించగలదు విజయమూ సాధించగలదు. స్థాన విశేషాన్ని కూడ ప్రాణవంతంగా చేయడానికి భూమి-ప్రాణ ప్రతిష్ఠ మరియు పూజ ఏర్పాటు చేయబడినాయి. కుడిచేతిలోకి అక్షతలు పూలు తీసుకొని భూమి మీద ప్రాణతత్వ సంచారార్థం క్రింది మంత్రంతో సమర్పించాలి.

**ఓం మహీ ద్యౌః పృథివీ చ న ఉ , ఇమం యజ్ఞం మిమిక్షతామ్।**
**పిపృతాం నో భరీమభిః ॥** - 8.32

తరువాత గంధాక్షతలు, పుష్పాలు, ధూపం దీపం, నైవేద్యం మొదలయిన వాటితో పృథ్వీ పూజ చేయాలి.

**ఓం గంధాక్షతం, పుష్పాణి, ధూపం, దీపం నైవేద్యం సమర్పయామి।**
**ఓం శ్రీ పృథివ్యై నమః॥**

పూజ అయిన తరువాత రెండు చేతులు జోడించి క్రింది మంత్రాలతో ధర్తీమాతకు నమస్కరించాలి.

**ఓం శేషమూర్ధ్నిస్థితాం రమ్యాం, నానాసుఖవిధాయినీమ్।**
**విశ్వధాత్రీం మహాభాగాం, విశ్వస్య జననీం పరామ్।**
**యజ్ఞభాగం ప్రతీక్షస్వ, సుఖార్థం ప్రణమామ్యహమ్।**
**తవోపరి కరిష్యామి, మండపం సుమనోహరమ్॥**
**క్షన్తవ్యం చ త్వయా దేవి, సానుకూలా ముఖే భవ।**
**నిర్విఘ్నం మమ కర్మేదం, యథా స్యాత్త్వం తథాకురు॥** - గా.పు.ప.

**(6) మంగళ ద్రవ్యస్థాపన :** పూజ తరువాత భూమిలో మంగళ ద్రవ్యాలను స్థాపించాలి. ఈ ధర్తీమాత పట్ల సద్భావనలను కూడ వ్యక్తీకరిస్తున్నాము. అలాగే జరుగబోయే కార్యక్రమాన్ని శుభారంభం చేస్తున్నాము. ధర్తీమాత ఒడిలో మంగళ ద్రవ్యాలు స్థాపించి మన సద్భావనలను తెలియజేస్తాము. ఈ కార్యక్రమంలో రెండు భాగాలున్నాయి. (1) ఖనిత్ర (త్రవ్వే ఉపకరణాలు) పూజ మరియు ఉత్ఖననం. (2) ద్రవ్యస్థాపన.

సత్కార్యాల కోసం ఉపయోగించేవన్నీ సన్మానానికి అర్హత గలవే. వాటిని కూడ సంస్కారవంతంగా చేయాలి. ఈ భావనలతో ఖనిత్ర పూజ చేయాలి. ప్రతినిధి కూడిచేతిలోకి అక్షతలు, పుష్పాలు, జలం తీసుకొని మంత్రం చెబుతూ ఖనిత్ర పూజ చేయాలి. అలాగే నిర్ధారిత స్థలంలో చిన్న గొయ్యి త్రవ్వాలి.

**ఓం శివో నామాసి స్వధితిస్తే పితా, నమస్తే అస్తు మా మాహి**
**ఌ (గ్వం) సీః ॥ నివర్తయామ్యాయుషేఽ న్నాద్యాయ, ప్రజననాయ**
**రాయస్పోషాయ సుప్రజాస్త్వాయ సువీర్యాయ॥**

**తరువాత పంచద్రవ్యాలు :** పుసుపుకొమ్ము దర్భలు, వక్కలు, రక్షాసూత్రం మరియు అక్షతలు చేతిలోకి తీసుకోవాలి. పసుపుకొమ్ము శుభ సౌభాగ్య మరియు ఆరోగ్యదాయిని. దర్భలు వికాసానికి, నిత్య యవ్వనానికి ప్రతీక. వక్కలు స్థిరమైన మంచి పరిణామాలను ఇచ్చేవి. రక్షాసూత్రం వ్రత-సంయమనాల బంధనానికి మరియు అక్షతలు శ్రీ సమృద్ధి మరియు పూర్ణత్వానికి ప్రతీకలు. భూమిలో ఈ అన్ని విశేషతలను స్థాపిస్తున్నామనే భావనతో క్రింది మంత్రంతో ఈ ద్రవ్యాలను భూమిలో స్థాపించాలి.

**ఓం హిరణ్యగర్భః సమవర్తతాగ్రే, భూతస్య జాతః పతిరేక ఽ ఆసీత్।**
**స దాధార పృథివీం ద్యాముతేమాం, కస్మై దేవాయ హవిషా విధేమ।** - 23.1

చివరగా అవసరమైన ఉద్యాపన, పూర్ణాహుతి, హారతి మొదలయిన వాటిలో కార్యక్రమం పూర్తిచేయాలి.

* * *

# VII. గృహ ప్రవేశ - వాస్తుశాంతి ప్రయోగం

నూతనంగా నిర్మించిన లేదా పునర్నిర్మించిన గృహాలు, దుకాణాలు, మొదలయిన వాటిలో నివాసం ప్రారంభించే ముందు లేదా నివసించే సమయంలో గృహప్రవేశం లేదా వాస్తుశాంతి ప్రయోగం చేయడం అనివార్యం ఈ ఆవశ్యకతను దృష్టిలో వుంచుకొని ఈ కర్మకాండ సంక్షిప్త రూపురేఖలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

ముందుగా షట్కర్మలు, తిలకం, రక్షాసూత్రం, కలశపూజ, దీపపూజ, దేవ ఆవాహన -పూజ, సర్వదేవ నమస్కారం, స్వస్తి వాచనం, రక్షావిధానం వరకు కార్యక్రమాన్ని పూర్తిచేసి పూజావేదిక వద్ద వాస్తు పురుషుని ఆహ్వానించి పూజ చేయాలి.

## ॥ వాస్తు పురుషపూజ ॥

ప్రతి వస్తువు - పదార్థంలో ఒక దేవశక్తి సూక్ష్మరూపంలో వుంటుంది. దానిని ఆ వస్తువు పదార్థ అధిష్ఠాన దేవత అంటారు. ఈ విధంగా ఇల్లు, దుకాణం మొదలయినవాటి అధిష్ఠాన దేవత అనుకూలతను పొందడానికి మరియు ఆ స్థాన ప్రతికూలతను దూరం చేయడానికి వాస్తు పురుషుడ్ని (అధిష్టాన దేవత) అక్షతలు - పుష్పాలతో ఆవాహన చేసి పూజించాలి.

**ఓం వాస్తోష్పతే ప్రతిజానీహి అస్మాన్, స్వావేశో అనమీవో**
**భవా నః ॥ యత్త్వేమహే ప్రతితన్నో జుషస్వ, శన్నో భవ**
**ద్విపదే శం చతుష్పదే ॥** - ఋ. 8.54

**ఓం భూర్భువః స్వః వాస్తుపురుషాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి, । గంధాక్షతం,**
**పుష్పాణి, ధూపం, దీపం, నైవేద్యం, సమర్పయామి। తతో**
**నమస్కారం కరోమి-**

**ఓం విశన్తు భూతలే నాగాః లోకపాలాశ్చ సర్వతః।**
**మండలేఽ త్రావతిష్ఠన్తు, హ్యాయుర్బలకరాః సదా।**
**వాస్తు పురుష దేవేశ । సర్వవిఘ్న - విదారణ।**
**శాన్తిం కురు సుఖం దేహి, యజ్ఞేఽ స్మిన్మమ సర్వదా।**

తరువాత అగ్నిస్థాపన, ప్రదీపన మొదలయినవి చేస్తూ 24 సార్లు గాయత్రీ మంత్ర ఆహూతులు సమర్పించాలి. ఆ తరువాత పాయసం, మృష్టాన్నం (పొంగలి) లేదా కేవలం నేతితో 5 సార్లు విశేష ఆహుతులు సమర్పించాలి.

## ॥ విశేషాహుతిః ॥

1. **ఓం వాస్తోష్పతే ప్రతిజానీహి అస్మాన్, స్వావేశో**
**అనమీవో భవా నః । యత్త్వేమహే ప్రతితన్నో జుషస్వ, శన్నో**
**భవ ద్విపదే శం చతుష్పదే స్వాహా। ఇదం వాస్తోష్పతయే**
**ఇదం న మమ ॥** - ఋ 7.54.1

2. **ఓం వాస్తోష్పతే ప్రతరణో న ఏధి, గయస్ఫానో**
**గోభిరశ్వేభిరిన్దో - అజరాసస్తే సఖ్యే స్యామ పితేవ,పుత్రాన్**
**ప్రతినో జుషస్వ స్వాహా। ఇదం వాస్తోష్పతయే ఇదం న మమ ॥**
- ఋ7.54.2

3. **ఓం వాస్తోష్పతే శగ్మయా సంసదా,**
**తే సక్షీమహి రణ్వయా గాతుమత్యా।**
**పాహి క్షేమ ఉత యోగే వరం నో**
**యూయం పాత స్వస్తిభిః సదా నః స్వాహా।**
**ఇదం వాస్తోస్పతయే ఇదం న మమ॥** - ఋ.7.54.3

4. **ఓం అమీవహా వాస్తోష్పతే, విశ్వా రూపాణ్యావిశన్।**
**సఖా సుశేవ ఏధి నః స్వాహా।**
**ఇదం వాస్తోష్పతయే ఇదం న మమ॥** - ఋ. 7.55.1

5. **ఓం వాస్తోష్పతే ధృవా స్థూణాం, సన్నం సోమ్యానామ్**
**ద్రప్సో భేత్తా పురాం శశ్వతీనామ్,**
**ఇన్ద్రో మునీనాం సఖా స్వాహా।**
**ఇదం వాస్తోష్పతయే ఇదం న మమ॥** - ఋ.8.17.14

తరువాత పూర్ణాహుతి, వసోర్ధారా, హారతి మొదలయిన కార్యక్రమాలను పూర్తిచేసి ముగించాలి.

***

# VIII. ప్రాణ-ప్రతిష్ఠా ప్రకరణం

**సూత్ర-సంకేతం :** దేవాలయాలలో విగ్రహపూజ ప్రారంభించేముందు అందులో ప్రాణ-ప్రతిష్ఠ చేయడం జరుగుతుంది. దాని వెనుక ఆచారమే కాక తత్వదర్శనం కూడా వున్నది. ఈ ఆచారంలో పూజ విగ్రహానికే కాక, దివ్యశక్తి మహాచేతనకు చేస్తున్నామనే సాంస్కృతిక నమ్మకం కూడా వున్నది. విగ్రహం ద్వారా ఆ దివ్యచేతనకు ప్రాముఖ్యత ఇవ్వాలి. కాబట్టి ప్రాణ-ప్రతిష్ఠా ప్రక్రియలో ఏ విగ్రహాన్ని మనం ఆరాధనకు మాధ్యమంగా చేసుకుంటున్నామో, ఆ విగ్రహాన్ని సంస్కరించి అందులో దివ్యశక్తి అంశను స్థాపిస్తాము.

ఇది కూడ ఒక విజ్ఞానమే. భూమిలో ప్రతిచోట నీరు వుంది. బోరింగు ద్వారా నీటిని బయటకు తీస్తాము. వాయువును కంప్రెషర్ ద్వారా ఏదైనా పాత్రలో ఘనీభవింపజేస్తాము. భూతద్దాల ద్వారా సర్వత్రా వ్యాపించియున్న వెలుగును ఒకేచోట కేంద్రీకరించడం సంభవమే. నీరు, వాయువు, ప్రకాశం లాగానే పరమాత్మ తత్వం కూడ బ్రహ్మాండమంతా వ్యాపించి వుంది. దానిని ఘనీభవింపజేసి ఏదో ఒక దానిలో స్థాపించడం కూడ ఒక విశిష్ట ప్రక్రియ అందుకోసం ఒక శ్రద్ధాపూర్వక కర్మకాండ వ్యవస్థను తత్త్వవేత్తలు మనకు అందించారు. మందిరము మరియు ప్రతిమను ఆ మహాశక్తి అవతరణకు అనుకూలంగా తయారుచేసి ఆ శక్తిస్థాపన కోసం ప్రాణ-ప్రతిష్ఠా ప్రయోగం చేయాలి.

**క్రమ-వ్యవస్థ:** ప్రాణ-ప్రతిష్ఠ కోసం యజ్ఞీయ వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. కనుక ప్రాణ-ప్రతిష్ఠ కార్యక్రమంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రోజుల గాయత్రీ యజ్ఞ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి. కలశయాత్ర మొదలుకొని ఇతరత్రా కర్మకాండ సౌకర్యాన్ని బట్టి, సమయం సమతౌల్యాన్ని బట్టి నిర్వహించాలి. యజ్ఞ వాతావరణంలో ప్రాణ-ప్రతిష్ఠ కర్మకాండ కూడ నిర్వహించాలి.

విగ్రహాన్ని స్థాపనా స్థలంలో ముందుగానే స్థాపించి వుంచాలి.తెర మూసి వుంచాలి. దశ-స్నానం మరియు పూజాసామాగ్రి తెరలోపల ముందే సిద్ధంగా వుంచుకోవాలి. ఎన్ని విగ్రహాలకు ప్రాణ-ప్రతిష్ఠ చేయాలో అంతమంది స్వయం సేవకులను –

వ్యక్తులను ముందుగానే నియోగించి వుంచుకోవాలి. ఆ వ్యక్తులే తెర చాటుకు వెళ్ళి సంచాలకుని నిర్దేశాలకు అనుగుణంగా ప్రాణ-ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించాలి. బాధ్యత తెలిసిన కన్యల చేత చేయిస్తే ఇంకా మంచిది. వారికి కార్యక్రమాన్ని గురించి ముందుగానే తెలియజేయాలి. ఈ క్రింది క్రమానుగుణంగా కర్మకాండ నిర్వహించాలి.

(1) షట్కర్మలు- ప్రాణ- ప్రతిష్ఠ ఎవరు చేస్తారో, వారిని తెరలోపలే ఆసనంపై కూర్చోబెట్టి షట్కర్మలు చేయించాలి.

(2) శుద్ధి సించనం - యజ్ఞ కలశాల జలాన్ని అనేక పాత్రలలో తీసి సిద్ధంగా వుంచుకోవాలి. ఈ క్రింది మంత్రం చదువుతూ ఆ జలాన్ని హాజరైన అందరిమీద, పూజాసామాగ్రి, మందిరం మరియు విగ్రహాల మీద చల్లాలి.

**ఓం ఆపోహిష్టా మయోభువః తా నః ఉ ఊర్జే దధాతన।**
**మహేరణాయ చక్షసే॥**
**ఓం యో వః శివతమో రసః, తస్య భాజయతేహ నః।**
**ఉశతీరివ మాతరః॥ ఓం తస్మా ఉ అరంగమామ వో, యస్య**
**క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః॥** -1.50-52, 36.14-16

**(3) దశవిధ-స్నానం :** ముందుగా విగ్రహాలకు దశ-స్నానం చేయించాలి. విగ్రహం ఏ రాయి లేదా లోహంతో తయారుచేయబడిందో, ఆది ఏ ఏ సంస్కారాలు గల స్థానంలో లేదా వ్యక్తుల సంపర్కంలో పడి వుంటుందో తెలియదు. అందులో వున్న అవాంఛనీయ చెడు సంస్కారాల నివారణ మరియు వాంఛనీయ సంస్కారాల స్థాపనార్ధం ఈ దశ-స్నానం చేయించాలి. దాని తరువాతనే ప్రతిమ దైవీశక్తికి ప్రతీకంగా తయారయ్యే యోగ్యత పొందుతుంది. మొదటి నాలుగు స్నానాలు భస్మం, మట్టి, ఆవుపేడ మరియు గోమూత్రంతో జరుగుతాయి. ఇవి అవాంఛనీయ సంస్కారాలను నివారిస్తాయి. కర్మకాండ చేసేవారు స్నానానికి సంబంధించిన పదార్థాలను అరచేతిలో తీసుకొని మంత్రంతోపాటు విగ్రహానికి రాయాలి. నాలుగు పదార్థాలను అరచేతిలో తీసుకొని మంత్రంతోపాటు విగ్రహానికి రాయాలి. నాలుగు పదార్థాలు రాసిన తరువాత తడివస్త్రంతో విగ్రహాన్ని బాగా తుడవాలి. తరువాత మిగిలిన ఆరు పదార్థాలు అనగా పాలు, పెరుగు, నెయ్యి, సర్వౌషధి, కుశోదకం, తేనె వీటన్నింటిని పైవిధంగానే

ప్రయోగించాలి. చివరగా శుద్ధజలంతో విగ్రహానికి స్నానం చేయించాలి. ఆ జలాన్ని సంగ్రహించి చరణామృతంగా అందరికీ తీర్థంగా పంచవచ్చు. శుద్ధమైన మెత్తటి వస్త్రాన్ని ఉపయోగించడం వలన నీరు ఎక్కువగా పీలుస్తుంది. దానిని ఒక పాత్రలో పిండుతూ వుండాలి. దీనివలన నీళ్ళు మందిరం అంతా వ్యాపించి జారుడు లేకుండా వుంటుంది. చరణామృతం కూడ సులువుగా సంగ్రహించబడుతుంది. దీనికోసం ఒక స్వయంసేవకుడిని ప్రత్యేకంగా నియమించాలి. మంత్రాలు మరియు క్రియతో పాటు భావనాపూర్వకంగా దశస్నానాన్ని పూర్తిచేయాలి.

**(4) ప్రాణ ఆవాహన :** ప్రాణతత్వాన్ని దివ్య విద్యుత్ అని చెప్పవచ్చు. నైపుణ్యం గల ఇంజనీరు విద్యుత్తును అనేక విధాలుగా ప్రయోగించి విభిన్న కార్యాలను చేస్తాడు. స్థూల విద్యుత్ ప్రవాహ నియమం పదార్ధ విజ్ఞానంలో ఒక భాగం. ప్రాణం చేతనా విద్యుత్తు. కనుక దాని ప్రవాహ నియమం మీదే చేతనా విజ్ఞాన నియమాలు ఉపయోగించబడతాయి. తీవ్ర భావన మరియు ప్రచండ సంకల్పం ద్వారా ప్రాణశక్తిని ఒక స్థానం వైపు, ఒక వస్తువు వైపు ప్రవహింప చేయవచ్చు. ఆచార్యుడు కర్మకాండ చేసేవారితో సహా హాజరైన వారందరూ చేతులు జోడించి మంత్రంతో పాటు ప్రాణాన్ని ఆవాహన చేయాలి.

**ఓం ప్రాణమాహుర్మాతరిశ్వానం, వాతో హ ప్రాణ ఉచ్యతే।**
**ప్రాణే హ భూతం భవ్యం చ, ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్॥** - అధర్వ 11.4.15

**ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం, షం సం హం**
**లం క్షం హం సః।**

**అస్యాః గాయత్రీదేవీ ప్రతిమాయాః, ప్రాణాః ఇహ ప్రాణాః॥**
**ఓం ఆం హ్రీం క్రోం, యం రం లం వం శం, షం సం హం**
**లం క్షం హం సః। అస్యాః ప్రతిమాయాః జీవ ఇహ స్థితః।**
**ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం, షం సం హం**
**లం క్షం హం సః। అస్యాః ప్రతిమాయాః సర్వేన్ద్రియాణి,**
**వాజ్ మనస్త్వక్ చక్షుః శ్రోత్రజిహ్వా, ఘ్రాణ పాణి పాద**
**పాయూపస్థాని ఇహైవాగత్య సుఖం చిరం తిష్ఠన్తు స్వాహా॥**

గమనిక : ఇతరల దేవతల ప్రతిష్ఠ నిమిత్తం (అస్యా: శివ, రామ, దుర్గా ప్రతిమాయా:) ప్రతిమ అనే పదానికి ముందు ఆ దేవత పేరు చెప్పి ప్రతిష్ఠ చేయాలి.

**(5) ప్రాణ-ప్రతిష్ఠ నిమిత్తం న్యాసం :** న్యాస ప్రక్రియ ద్వారా ప్రతిమ యొక్క విభిన్న అంగాలలో విభిన్న దైవీశక్తులను ప్రవేశపెట్టడం జరుగుతుంది. అందరూ మంత్రోచ్చారణ సమయంలో ఇదే భావనతో వుండాలి. కర్మకాండ చేసేవారు ప్రతి మంత్రంతో పాటు తన కుడిచేతితో వరుసగా ఆయా అంగాలను స్పృశిస్తూ వుంచాలి.

**ఓం బ్రహ్మ మూర్ధ్ని। శిఖాయాం విష్ణుః। రుద్రో లలాటే।**
**భ్రువోర్మధ్యే పరమాత్మా। చక్షు షో ః చన్ద్రాదిత్యై। కర్ణయోః శుక్ర**
**బృహస్పతీ। నాశికయో ః వాయుదైవతమ్। దన్తపంక్తౌ అశ్వినౌ।**
**ఉభే సన్ధ్యే ఓష్ఠయోః। ముఖే అగ్నిః।**
**జిహ్వాయాం సరస్వతీ, గ్రీవాయం తు బృహస్పతిః। స్తనయోః**
**వసిష్ఠః। బాహ్వోః మరుతః। హృదయే పర్జన్యః ఆకాశమ్ ఉదరే।**
**నాభౌ అన్తరిక్షమ్। కట్యోః ఇన్ద్రాగ్నీ విశ్వేదేవా జాన్వోః।**
**జఙ్ఘా యాం కౌశికః। పాదయోః పృథివీ।**
**వనస్పతయోం ఉ గులీషు। ఋషయో రోమసు।**
**నఖేషు ముహూర్తా ః। అస్థిషు**
**గ్రహాః। అసృజ్మాంసయోః ఋతవః। సంవత్సరో వై నిమిషే।**
**అహోరాత్రం త్వాదిత్యశ్చన్ద్రమా దేవాతా॥**

తరువాత చేతులు జోడించి ఈ మంత్రం చెప్పాలి.

**ఓం ప్రవరా దివ్యాం గాయత్రీం సహస్రనేత్రాం శరణమహం ప్రపద్యే।**
**ఓం తత్సవితుర్వరేణ్యాయ నమః। ఓం తత్పూర్వజయాయ నమః॥**
**ఓం తత్ప్రాతరాదిత్యాయ నమః। ఓం తత్ప్రాతరాదిత్యప్రతిష్ఠాయై నమః।**

**- గా.పు.ప**

గమనిక : ఇతర దేవతల ప్రతిష్ఠా సమయంలో ఆయా దేవతల స్తుతి, హారతి, ప్రార్థన చేయాలి.

**ప్రాణ స్థిరీకరణ :** న్యాసం తరువాత అందరూ రెండు అరచేతులను విగ్రహం వైపు చూపిస్తూ స్థాపించిన ప్రాణం స్థిరంగా వుండాలనే భావనతో ఈ మంత్రం చెప్పాలి.

**ఓం అస్యైప్రాణాః ప్రతిష్టన్తు, అస్యై ప్రాణాః క్షరన్తు చ।**
**అస్యై దేవత్వమర్చాయై మామహేతి చ కశ్చన్ ॥** - ప్రతి.మ.పృ.35.2

**శోభా-శృంగారం :** ప్రాణ-ప్రతిష్ఠ తరువాత ప్రతిమకు వస్త్రాలు ఆభరణాలు ధరింపజేయాలి. దక్షత కలిగిన వ్యక్తులనే ఇందుకోసం వినియోగించాలి. శోభా-శృంగారంలో ఎక్కువ సమయం పట్టకూడదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. లేకపోతే అందరికీ విసుగు పుట్టవచ్చు. ఈ కార్యక్రమ సమయంలో మధుర స్వరంతో గాయత్రీ చాలీసా పఠనం లేదా ఏవైనా వందనా గీతాలను ఆలపిస్తూ వుండాలి. అలంకరణ పూర్తయిన తరువాత షోడశోపచార పూజ చేయాలి.

**షోడశోపచార పూజ :** ప్రాణ-ప్రతిష్ఠ జరిగిన ప్రతిమకు ఇష్టభావాలతో పూజచేసి మన శ్రద్ధను వ్యక్తీకరించాలి. పూజలో పురుషసూక్త మంత్రాలు ప్రయోగించాలి. ఈసూక్తంలో పరమాత్మ విరాట్ రూప వర్ణన వున్నది. పురుష సూక్తంలో వర్ణింపబడిన ఆ విరాట్ సత్తాను ఈ విగ్రహ మాధ్యమంగా పురుషసూక్త మంత్రాలతో అర్చిస్తున్నట్లు భావన చేయాలి.

**హారతి :** షోడశోపచార పూజ అయిన తరువాత ప్రాణ-ప్రతిష్ఠ జరిగిన అన్ని ప్రతిమలకు వేరు వేరు హారతులకు సిద్ధం చేయాలి. హారతి సిద్ధం కాగానే శంఖం, ఘంట మొదలయిన వాటిని క్రమంగా మ్రోగించడం ప్రారంభించాలి హారతి ప్రారంభం కాగానే విగ్రహం ముందు వున్న తెర తొలగించాలి. హారతితో పాటు క్రింది మంత్రాలను సుస్వరంగా చదవాలి.

**ఓం త్వం మాతః సవితుర్వరేణ్యమతులం, భర్గః సుసేవ్యః, సదా, యో**
**బుద్ధిర్నితరాం ప్రచోదయతి నః, సత్కర్మసు ప్రాణదః। తద్రూపాం**
**విమలాం ద్విజాతిభిరూపా, స్యాం మాతరం మానసే, ధ్యాత్వా త్వాం**
**కురు శం మమాపి జగతాం, సంప్రార్థయేఽ హం ముదా ॥** - గా.పు.ప.

**నమస్కారం :** హారతి పూర్తయిన తరువాత శ్రద్ధాళువులందరూ భావనా సహితంగా మాతేశ్వరికి నమస్కరించాలి. నమస్కరిస్తూ ఈ మంత్రాలు చెప్పాలి.

**ఓం నమస్తే దేవి గాయత్రి! సావిత్రి త్రిపదేఽ క్షరే**
**అజరే అమరే మాతః, త్రాహి మాం భవసాగరాత్॥**
**నమస్తే సూర్యసంకాశే, సూర్యసావిత్రికేఽ మలే।**
**బ్రహ్మవిద్యే మహావిద్యే, వేదమాతర్నమోఽ స్తు తే॥**
**అనన్త కోటి బ్రహ్మాణ్డ - వ్యాపిని బ్రహ్మచారిణి।**
**నిత్యానన్దే మహామాయే, పరేశాని నమోఽ స్తుతే॥** **- గా.పు.ప.**

**ముగింపు :** దీని తర్వాత జయఘోషణతో ప్రాణ-ప్రతిష్ఠ విశేష కర్మాకాండ పూర్తవుతుంది. ప్రతిమ మీద పుష్పాలు అర్పించి, హారతి, చరణామృతం అందరికీ అందచేయాలి. అందరూ పంక్తిబద్ధంగా మందిరంలో ప్రవేశించాలి. పుష్పాలు సమర్పించి, హారతి తీసుకొని, చరణామృతాన్ని స్వీకరించాలి. ఈ కార్యక్రమం చాలాసేపు జరుగుతూ వుంటుంది. కనుక పూర్ణాహుతి కార్యక్రమాన్ని కూడ వెంటనే ప్రారంభించడం మంచిది పరిస్థితులు మరియు వ్యవస్థకు అనుగుణంగా ప్రసాద వితరణ మొదలయిన కార్యక్రమాలు చేపట్టాలి.

***

**ఆధ్యాత్మికతకు చిహ్నాలు ఆలోచనలో నిర్మలత, మాటలో స్పష్టత, చేతలో సహృదయత**

# IX. సంస్కార ప్రకరణం

## శాస్త్రీయ భూమిక

**వ్యుత్పత్తిపరమైన అర్థము :** సమ్ పూర్వక కృఞ్ ధాతువు నుండి ఘఞ్ ప్రత్యయమైన సంస్కార పదం పుట్టింది. దాని అర్థం:-

**"సంస్కరణం సమ్యక్కరణం-వా సంస్కారః॥"** అనగా పరిష్కరించడం లేదా సరియైన విధంగా నిర్మించడమే సంస్కారము

సంస్కార-ప్రకాశ్ లో సంస్కార పద అర్థాన్ని స్పష్టీకరిస్తూ ఇలా వ్రాయబడింది. **సముపసర్గాత్ కృఘఞ్య నిష్పన్నోఽ యం సంస్కార శబ్దః స్వయమేవ స్వలక్షణమప్యభిధత్తే। తద్యథా ఆత్మశరీరాన్యతిరనిష్ఠో హీనాంగపూరకో దోషాపమార్జనకరోఽ తిశయాధాయక్ష విహిత క్రియాజన్యోఽ తిశయ విశేష ఏవ సంస్కార ఇత్యుచ్యతే।**

సమ్ ఉపసర్గ పూర్వక కృ ధాతువు నుండి ఘఞ్ ప్రత్యయమై పుట్టిన సంస్కార పదం స్వయంగా తన లక్షణాన్ని ప్రకటిస్తుంది. శరీరము మరియు ఆత్మలలో వున్న లోపాలను పూరించి, దోషాలను తొలగిస్తూ అతిశయగుణాలను ప్రసాదించే శాస్త్రీయ విధానం (కర్మకాండ) నుండి ఉద్భవించిన అర్థాలుగా వాడుతుంటారు. మేదినీ కోశ్ ప్రకారం దీని అర్థం (1) ప్రతియత్నం (2) అనుభవం (3) మానసకర్మ. ప్రప్రథమంగా ఈ పదాన్ని ఋగ్వేదంలో వాడారు. ఇక్కడ దీని అర్థం "ధర్మ" "శుద్ధత" – "పవిత్రత"గా తీసుకున్నారు. తరువాత శతపథ బ్రాహ్మణం, ఛందోగ్య ఉపనిషత్తులలో ఈ పదానికి అర్థం "నిర్మలత్వం", "స్వచ్ఛత"గా తీసుకున్నారు. జైమినీ కృత మీమాంస సూత్రంలో దీని ప్రయోగం "మెరిసేది" అని వాడారు. అప్పటి నుండి ఈ పదం తన అర్థం మరియు స్వరూపాన్ని చాలా సారగర్భంగా, వైజ్ఞానికతతో పూరించబడింది.

**సంస్కార పరిభాష, బేధం మరియు ప్రయోజనం :** మీమాంస దర్శన భాష్యంలో శబరముని ఇలా వ్రాశాడు. **సంస్కారో నామ స భవతి యస్మిన్ జాతే పదార్థో భవతి యోగ్యః కస్య చిదర్థస్య.**

**అర్థం :** సంస్కార ప్రక్రియ అయిన తరువాత ఏ వ్యక్తికి అయినా, ఏ పదార్థానికి అయినా కార్య యోగ్యత లభిస్తుంది.

ప్రసిద్ధ మీమాంసకుడు కుమారిల్ భట్టు కృతతంత్ర వార్తికలో ఇలా చెప్పాడు **యోగ్యతాం చాదధానాం క్రియాః సంస్కారా ఇత్యుచ్యన్తే.** అనగా యోగ్యతలు ప్రసాదించే క్రియలు, రీతులే సంస్కారాలు. హారీతి మహర్షి ఇలా వ్రాశాడు. **ద్వివిధో హి సంస్కారో – బ్రాహ్మోదైవశ్చ । గర్భాదానాదిస్మార్తో బ్రాహ్మః పాక యజ్ఞ సౌమాశ్చ దైవః** అనగా సంస్కారాలు రెండు రకాలు. (1) బ్రాహ్మ సంస్కారం (2) దైవసంస్కారం. స్మృతి గ్రంథాల ద్వారా వచ్చిన గర్భాదానాది సంస్కారాలు బ్రాహ్మ సంస్కారం. పాక యజ్ఞము, హవి యజ్ఞము, సోమ యజ్ఞాలు మొదలైనవి దేవ సంస్కారాలు. హారీతిముని యింకా యిలా వ్రాశాడు.

**బ్రాహ్మేణ సంస్కారేణ ఋషీణాం సలోకతాం**
**సమానతాం సాయుజ్యతాం వా గచ్ఛతి ఇతి।**
**దైవేన సంస్కారేణ దేవానాం సమానతాం సాలోక్యతాం**
**సాయుజ్యతాం సారూప్యతాం వా గచ్ఛతి।**

'బ్రాహ్మ' సంస్కారముల వలన మానవునిలో బ్రాహ్మణోచిత ఋషికల్ప గుణాలు, వారితో సమాన గౌరవం వారి సామీప్యత లేదా వారితో కలిసే యోగ్యత వికసిస్తుంది. దైవ సంస్కారాల వలన దైవ సమాన గుణాలు, వారి సామీప్యత, వారితో కలిసే యోగ్యత లేదా వారి సదృశ్య రూప, గుణ మొదలయిన యోగ్యతలు లభిస్తాయి.

ఈనాడు మానవ సమాజంలో ప్రచారంలో వున్న సంస్కారాలు 16 గా వ్యాస మహర్షి ఇలా వ్రాశాడు.

**గర్భాధానం పుంసవనం సీమన్తో జాతకర్మచ।**
**నామక్రియా నిష్క్రమోఽ న్నప్రాశనం వపన క్రియా॥**
**కర్ణవేధో వ్రతాదేశో వేదారంభక్రియావిధిః।**

**కేశాన్తః స్నానముద్వాహో వివాహాగ్నిపరిగ్రహః॥**
**త్రేతాగ్ని సంగ్రహశ్చైవ సంస్కారాః షోడశస్మృతాః।** వ్యాస స్మృ 1.13-14

**అర్థం :** గర్భదానం, పుంసవనం, సీమంతోన్నయనం, జాతకర్మ, నామకరణం, నిష్క్రమణ, అన్నప్రాశన, చూడాకర్మ, కర్ణవేధన, ఉపనయనం, వేదారంభం (విద్యారంభం), సమావర్తన, వివాహం మరియు అగ్న్యాధానం. ఈ అగ్నులను వ్యావహారికంగా వానప్రస్థం, అంత్యేష్ఠి, మరణోత్తర సంస్కారాలలో వినియోగించడం వలన వీటి సంఖ్య పదహారు అవుతుంది.

ఆయుర్వేద రసాయనం తయారవడానికి ఔషధాన్ని ఎన్నో విధాలుగా సంస్కరించవలసివుంటుంది. అలాగే అగ్నిలో గజపుటంతో తపింపజేయవలసి వుంటుంది. తగరం, రాగి, ఇనుము, అభ్రకం లాంటి స్వల్పశక్తిగల ధాతువులు దానితో చమత్కారవంతమైన శక్తిని పొందుతాయి. ఇదే విధంగా మనిషిని కూడ సంస్కారవంతునిగా చేయడానికి వివిధ సమయాలలో వివిధ ఆధ్యాత్మిక ఉపచారాలను భారతీయ తత్వవేత్తలు వికసింపజేశారు. వాటి ప్రయోజనాలను ఈ దేశవాసులు వేల, లక్షల సంవత్సరాల నుండి అనుభవిస్తునే వున్నారు. ఒక వ్యక్తిని సంస్కరించడానికి శిక్షణ, సత్సంగం, వాతావరణం, పరిస్థితులు, సూచనలు సలహాలు మొదలయిన వాటి అవసరం ఎంతైనా వుంటుంది. సాధారణంగా వీటి ద్వారానే మనసు వికసిస్తుంది. ఇవే కాకుండా మనిషి అంతఃకరణాన్ని ఉన్నతదిశగా వికసింపజేయడానికి భారతీయ తత్వవేత్తలు కొన్ని సూక్ష్మ ప్రక్రియలను కూడా ఆవిష్కరించారు. అవి శరీరాన్ని మనసునే కాక అంత:కరణాన్ని కూడ ప్రభావితం చేస్తాయి. ఈ ప్రభావం మనిషిని గుణ, కర్మ, స్వభావ పరంగా సమున్నత స్థాయిలో నిలబెట్టడానికి సహాయపడుతుంది.

ఈ ఆధ్యాత్మిక పద్ధతుల పేరే సంస్కారాలు. భారతీయ ధర్మానికి అనుగుణంగా సంస్కారాలు 16 విధాలు. వీటినే షోడశ సంస్కారాలు అంటారు. తల్లి గర్భంలోకి ప్రవేశించిన రోజునుండి మృత్యువు వరకు వివిధ సమయాలలో ప్రతి భారతీయ ధర్మ అనుయాయినీ 16 సార్లు సంస్కరించి ఒక విధమైన ఆధ్యాత్మిక రసాయనాన్ని తయారుచేసేవారు. మానవ శరీరంలో వుంటూనే వారి ఆత్మ దేవతల స్థాయికి సమానంగా తయారయ్యేది. ఇక్కడ నివసించే వారిని భూసురులు అనగా భూ దేవతలుగా పరిగణింపబడేవారు. వారు నివసించే ఈ పుణ్యభూమి భరతమాతను "స్వర్గాదపీ గరీయసి" అని భావించేవారు. సంస్కారవంతులయిన వ్యక్తులకు, వారు నివసించే స్థానానికి అలాంటి గౌరవం లభించడం సమంజసమే.

మన ప్రాచీన గొప్పదనాన్ని, గౌరవాన్ని ఆకాశానికి ఎగురవేసిన ఘనత ఇక్కడి సంస్కార పద్ధతులు ఇక్కడివారిలో అంకురింపజేసిన సత్ప్రవృత్తులదే. ఈ పద్ధతులు సూక్ష్మ ఆధ్యాత్మిక, విజ్ఞానానికి అతీతమైన ప్రేరణాప్రద ప్రక్రియల మీద ఆధారపడి వున్నాయి. వేద మంత్రాల సస్వర ఉచ్చారణతో ఉత్పన్నమయ్యే ధ్వని తరంగాలు, యజ్ఞీయ శక్తితో కలిసి అలౌకిక వాతావరణాన్ని ఏర్పరుస్తాయి. ఈ వాతావరణంలోకి వచ్చిన వారిని, ఈ ప్రయోగాలు చేయించుకునే వారిని ఆది ప్రభావితం చేస్తుంది. ఇది వ్యక్తులలో విశేషమైన గుణ, కర్మ స్వభావాలను ప్రస్ఫుటింపజేస్తుంది. సంస్కారాల ఆధ్యాత్మిక ప్రక్రియా పరిణామం వ్యర్థం కాదు. వ్యక్తిత్వ వికాసానికి ఈ ప్రక్రియలు ఆశ్చర్యజనకమైన సహాయాన్ని అందించడం గమనించవచ్చు.

సంస్కారాలలోని విధి విధానం, దాని మనోవైజ్ఞానిక ప్రభావం మనిషిని సన్మార్గము వైపు ప్రేరేపిస్తాయి. సంస్కారాలలోని మంత్రాలు అన్ని కోణాలలోను ఆ పరిస్థితులకు ఉపయోగకరంగా వుంటాయి. పుంసవన సంస్కారంలో ఉచ్ఛరించే మంత్రాలలో గర్భవతికి నడవడిక, ఆహార విహారాలకు సంబంధించిన శిక్షణ వుంటుంది. ఈ ప్రకారంగా వివాహంలో దాంపత్య జీవనం, అన్నప్రాశనలో భోజనం, వానప్రస్థంలో సేవాపరాయణ జీవనానికి కావలసిన శిక్షణలు నిండి వుంటాయి. ఎవరయినా అనుభవజ్ఞులైన వ్యక్తి సరియైన పద్ధతిలో సంస్కార సమయంలో పాల్గొనేవారందరికి అర్థం అయ్యేటట్లు చెప్పగలిగితే సంస్కారం చేయించుకునే వారేకాక, వినే వారందరూ కూడా ఈ సందేశంతో ఆవశ్యక కర్తవ్యాన్ని తెలుసుకుని, వారుకూడా జీవితాన్ని సరియైన దిశలోకి మార్చుకునేటందుకు సన్నద్ధులౌతారు.

పరివారాన్ని సంస్కారవంతంగా చేయడానికి, కుటుంబ జీవన వికాసానికి ఒక మనోవైజ్ఞానిక మరియు ధర్మానుమోద ప్రక్రియనే సంస్కార పద్ధతి అంటారు. హర్షాతిరేక వాతావరణంలో దేవతల సాక్షిగా, అగ్నిదేవుని సాన్నిధ్యంలో ధర్మభావనలు కలగలసిన మనసుతో, స్వజన, సంబంధీకుల సమక్షంలో, పురోహితుని ద్వారా జరిగే ఈ ధర్మకృత్యం, ఇవన్నీ కలిసి సంస్కార సంబంధీకులను ఒక విశిష్టమైన మానసిక అవస్థలోకి చేరవేస్తుంది. ఆ సమయంలో చేసే ప్రతిజ్ఞలు, చేయించే ప్రక్రియలు సూక్ష్మ మనసును లోతుగా ప్రభావితం చేస్తాయి. ఆ ప్రభావం తాత్కాలికంగా కాక చిరస్థాయిగా పరిపక్వమవుతుంది.

ఒక శిక్షణను సామాన్య పద్ధతిలో, అన్యమనస్కంగా యివ్వడం వలన దాని ప్రభావం వేరే విధంగా వుంటుంది. కాని అదే మాటను గంభీర వాతావరణంలో ధర్మయుక్తంగా చెబితే దాని ప్రభావం మరోవిధంగా వుంటుంది. వినోదానికి సారంలేని ప్రతిజ్ఞలు చేయడం మరో అర్థాన్నిస్తుంది. వ్యభిచారులు తమ ప్రేమికులకు పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తుంటారు. వాటికి ఎటువంటి విలువ వుండదు. కాని వివాహ సంస్కారంలో ఏడు అడుగులు వేస్తూ ఇచ్చే భరోసా, వధూవరులపై అపరిమిత ప్రభావాన్ని చూపుతుంది. దానివలన జీవితాంతం వారు ఒకరికొకరు ముడిపడిపోయినట్లు భావిస్తారు. నిశితంగా పరిశీలిస్తే ఆ ఏడు అడుగులు వేయడంలో ఎటువంటి విశేషమైన విలువ కనబడదు. కొంగులు ముడి వేయడం కలిసి ఏడు అడుగులు వేయడం, అగ్ని గుండం చుట్టూ తిరగడం అవన్నీ చూడడానికి మామూలు క్రీడల కన్నా మించినవేమి కాదు కదా? ఇందులో శ్రమ కూడా చాలా తక్కువ. కాని ఏ భావనలు, ఏ వాతావరణంలో వివాహ విధానంలోని చిన్న చిన్న విధులు నిర్వహించబడతాయో ఆ భావనలు, వాతావరణ మనో వైజ్ఞానిక ప్రభావం జీవితాంతం వుంటుంది.

ఇదే మనో విజ్ఞాన సమ్మతమైన ధార్మిక విధానం. ఇతర అన్ని సంస్కారాలలో కూడ పని చేస్తుంది. ఇది ఏ వ్యక్తికైనా సంస్కరించి నిర్మాణాత్మకంగా, కర్తవ్యపరాయణుడిగా తీర్చిదిద్దేంత సమర్థవంతంగా మనసును తయారు చేస్తుంది. ఋషులు తమ ఆధ్యాత్మిక, మనో వైజ్ఞానిక పరిశోధనల ఆధారంగా ఈ పుణ్య ప్రక్రియలను నిర్మించారు. సరియైన పద్ధతిలో, కావలసిన వ్యవస్థను ఏర్పాటుచేసి, అనువైన వాతావరణంలో సంస్కారాలు చేస్తే అవి పూర్వకాలంలో లాగే ఈనాడు కూడా ప్రభావాన్ని చూపుతాయి.

### సంస్కరింపబడిన మరియు సరళ ప్రక్రియ :

ప్రస్తుత పుస్తకంలో ప్రాచీన సంస్కార పద్ధతుల ఆధారంగా శోధించి, పరిష్కరించి సంస్కార ప్రక్రియలను ఇవ్వడం జరిగింది. క్రింది విషయాలను విశేషంగా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. 1. సంస్కారానికి ఎక్కువ సమయం పట్టకూడదు. 2. ప్రతి సంస్కారంలోను సముచిత శిక్షణలు, 3. సంస్కారం చేయించే వారికి ఎటువంటి కాఠిన్యం వుండకూడదు.

ప్రాచీన కాలం నుండి సంస్కార పద్ధతుల విధి విధానాలు ఇవ్వబడ్డాయి. అయితే వాటి భూమిక, ఆవశ్యకత, ప్రయోజనాల గురించి చెప్పడం జరుగుటలేదు. ఈ పుస్తకంలో ప్రతి క్రియతో పాటు అది ఎందుకు చేయాలో కూడ చెప్పడానికి ప్రయత్నం జరిగింది.

కొందరు సంస్కారాల విషయాలను భౌతిక విజ్ఞానంతో కలుపుతూ వుంటారు. కర్ణవేధన వలన మొలల వ్యాధి రాదని, కేశఖండన వలన తలనొప్పిరాదని చెబుతూ వుంటారు. ఇలాంటి ప్రతిపాదనలు పూర్తిగా కల్పితాలే. ఎవరైనా డాక్టరు ఈ విషయాలను ఖండిస్తే పురోహితుడు దానిని వెనక్కు తీసుకోక తప్పదు. ఈ ఝంఝూటంలో మనం పడకూడదు. ఏదయినా స్థూల లాభం కలిగినా, భౌతిక విజ్ఞానం వలన సంస్కారానికి ఏదైనా ప్రయోజనం కలిగినా ఫరవాలేదు. అయితే దాని మీదే ఆధారపడడం మంచిదికాదు. ప్రతి ధార్మిక కర్మకాండకు మనోవిజ్ఞానము, ఆధ్యాత్మికతలే ముఖ్య ఆధారము. ఇది కూడ ఒక విజ్ఞానమే స్థూల విజ్ఞానం కన్న వీటి ప్రయోజనము, శక్తి ఏమాత్రం తక్కువ కాదు. దానికన్నా ఎక్కువే. పుణ్యం - పాపం, సదాచారం - దురాచారం వీటిమధ్య తేడాను తెలుసుకోవడం ధర్మవిజ్ఞానం వలన సాధ్యమవుతుంది. కాని భౌతికవిజ్ఞానం వలన కాదు. సోదరి, భార్యల మధ్య అంతరాన్ని ధర్మం నేర్పుతుంది. కాని విజ్ఞానం కాదు. కనుక మానవుని అంత:కరణాన్ని వికసింపజేసే ప్రశ్న ఉత్పన్నమైనపుడు అక్కడ విజ్ఞానం ఉపయోగబబడదు. శ్రద్ధ, విశ్వాసం, ఔదార్యం, సద్భావనల లాంటిమానసిక ప్రవత్తులే సహాయపడతాయి. వైజ్ఞానికంగా సంస్కారాల గొప్పదనం ఏమిటి దాని గురించి వివాదపడడం వ్యర్థం.వాటి ఆధ్యాత్మిక మరియు మానవీయ లాభాలు చాలా ఎక్కువ. వాటితో పోలిస్తే భౌతిక విజ్ఞాన క్షేత్రంలో లభించే ప్రయోజనాలు తుచ్ఛమైనవి. సంస్కార పద్ధతి ఖచ్చితంగా ఒక విజ్ఞాన సమ్మతమైన మరియు పత్ర్యక్ష ప్రభావాన్ని చూపే ప్రక్రియ. అయితే అవి ప్రయోగశాలలో భౌతిక వైజ్ఞానికుల ద్వారా కాక ఆధ్యాత్మిక ప్రయోజనాలు,సామాజిక సత్పరిణామాలు మరియు మనోవైజ్ఞానిక సత్యాల ద్వారానే ప్రతిపాదించబడాలి. పదహారు సంస్కారాలు ఇప్పుడు వాడుకలో లేవు. కనుక అన్నింటిని వర్ణించడం అవసరం లేదు. ఉపయోగపడే వాటిని సరియైన పద్ధతిలో చేయగలిగితే చాలా గొప్ప ప్రయోజనమే కలుగుతుంది.

వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా సంస్కారాల సంఖ్యను ఈ పుస్తకంలో పదహారు నుండి పదికి కుదించబడింది. వీటిని సమర్ధవంతంగా నిర్వహిస్తే వాటి పరిణామం ఏ మాత్రం తక్కువకాదు. సౌకర్యాలుంటే పదహారూ చేయవచ్చు. వాటికోసం పురాతన పద్ధతులున్నాయి. ఈ పుస్తకంలో ఇప్పటికీ ఉపయోగపడి చేయగలిగే సంస్కారాలను మాత్రమే ఇవ్వడం జరిగింది. వదలివేసిన సంస్కారాల పుణ్యప్రక్రియలు, శిక్షణలను కూడ ఈ సంస్కారాలలో జోడించే ప్రయత్నం కూడ జరిగింది. గర్భాదానం, పుంసవనం, సీమంతం ఈ మూడు ప్రముఖ ప్రక్రియలు గర్భవతులకు ఉద్దేశింపబడిన పుంసవన సంస్కారంలో జోడించడం జరిగింది. జాతకర్మ, నామకరణ విధానాలు మిళితం చేయబడ్డాయి. విద్యారంభం, ఉపనయనం, సమావర్తన విధానాలు ఒకే యజ్ఞోపవీత సంస్కారంలో వున్నాయి. ఏ గొప్ప విషయాన్ని కూడ విస్మరించడం జరుగలేదు. సాధ్యమైనంత వరకు పూర్తి సమాచారం ఇవ్వడం జరిగింది.

పిల్లలకు ముక్కు, చెవులు కుట్టించే పురాతన ఆచారాన్ని బంగారు నగలు ధరించే లేదా శోభా శృంగార మాధ్యమంగా భావించి వదలివేయబడ్డాయి. వివేకవంత ప్రపంచంలో వాటి అవసరం లేదు. అంతేకాక ఆరోగ్యము, శుభ్రత దృష్ట్యా వాటిని హానికారకంగా భావించబడుతున్నాయి. ఇప్పుడు శోభాశృంగారాల కోసం ముక్కు, చెవులు కుట్టించుకోవడం, శరీరం మీద పచ్చబొట్టు పొడిపించుకోవడం లాంటివి లేవు. ఈ ఆలోచనా పరివర్తన వెనుక సత్యము, బలము రెండూ వున్నాయి. అందువలన కర్ణవేదన సంస్కారం కూడ తీసివేయబడినది. మనకు ఉపయోగపడే సంస్కారాలను ప్రచారం చేయడమే మా పక్షపాతం.

## రెండు ఉపయోగకరమైన నూతన సంస్కారాలు :

ఈ పద్ధతిలో రెండు నూతన సంస్కారాలను పెంచడం జరిగింది. 1) జన్మదినోత్సవం 2) వివాహ దినోత్సవం. వీటిని ప్రతి వ్యక్తి, ప్రతి సంవత్సరం చేసుకోవచ్చు. (1) మానవ వ్యక్తిత్వ నిర్మాణమే ఈ రెండు సంస్కారాల గొప్ప ప్రయోజనం. మనపేరు, రూపం, సంపద, యశస్సును అందరూ ప్రేమిస్తారు. జన్మదినం అంటే వారి అవతరణ దిన మధుర స్మృతి అన్నిటికంటె ఆనంద దాయకమైనది. దానిని హర్షాతిరేకంతో జరుపుకోవడం ఎవరికి ఇష్టం వుండదు? పిల్లల జన్మదినం జరపడం

సర్వత్రా వున్నదే. విదేశాలలో పెద్దవారి జన్మదినాన్ని కూడ వ్యక్తిగత పండుగగా జరుపుకునే సంప్రదాయం వున్నది. మిత్రులు, బంధుజనులు అందరూ సమావేశమై తమ శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఎంతో విలాసవంతంగా జన్మదినాన్ని జరుపుకుంటారు. మన దేశంలో జీవిత సమస్యలను విచారించడం, శేష జీవితాన్ని సంస్కరించుకోవడం, లభించిన మానవ జీవితానికి సంతోషిస్తూ బంధు, మిత్రులను ఆనందాతిరేకంలో సమ్మిళితం చేసే విధంగా ఈ జన్మదినాన్ని జరుపుకుంటాం.

(2) ఇదే విధంగా వివాహదినం కూడా ఎంతో గొప్పది. వివాహంతోనే ప్రతి వ్యక్తి తన నూతన పరివారాన్ని, సమాజాన్ని నిర్మిస్తాడు. ఆత్మభావనలను ద్విగుణీకృతం చేసే అద్భుత ఆధ్యాత్మిక క్రాంతి, వివాహం ద్వారానే లభిస్తుంది. ఈ రోజు ప్రతి గృహస్థునికి గొప్ప ప్రేరణా ప్రదమైనది. అనేక సామాజిక బాధ్యతలు గృహస్థ జీవనంతో పాటు తోడవుతాయి. ఒక బండికి రెండు చక్రాల్లా స్త్రీ పురుషు లిద్దరూ కలిసి వాటిని నిర్వహిస్తారు. అలాంటి శుభదినాన్ని హర్షాతిరేకంగా జరుపుకోవాలి. ఆ రోజును అతీతమైన స్మృతిని నెమరువేసుకునే ఒక సజీవమైన సంస్కరణగా జరుపుకోవాలి. గృహస్థ జీవన సార్థకత కోసం పెళ్ళి రోజున చేసిన ప్రతిజ్ఞలు తిరిగి చెప్పాలి. అందువలన వైవాహిహిక జీవితంలోనే బాధ్యతలను నిర్వర్తించడానికి సరిక్రొత్త ప్రేరణ, స్ఫూర్తి లభిస్తాయి.

ఆ రెండు ఉత్సవాలు ప్రతి వ్యక్తి జీవితంలో ఒక నూతన సందేశాన్ని ఉల్లాసాన్ని తీసుకొని వస్తాయి. వీటిని జరుపుకోవడంలో కొంత సమయం,ధనం ఖర్చయినా చింతించవలసిన అవసరం లేదు. దానికి ప్రతిగా లభించే ఫలితం ఎంతో గొప్పది. విలువైనది. ఎటువంటి ఉత్సవాలు జరుగని ఇంటిలో కూడా సంవత్సరానికి రెండుసార్లు బంధుమిత్రులతో కలిసి ఆనందాన్నిచ్చే ఈ ఉత్సవాలను జరుపుకోవచ్చు. సామాజిక, సామూహిక మరియు స్నేహ, సౌహార్ద్రాలను పెంచే దృష్టిలో కూడ యీ కార్యక్రమాలు ఉత్తమమైనవి. బంధుమిత్రులతో తరచూ యిలా కలుస్తూ వుండడం వలన వారితో ఆత్మీయత పెరుగుతుంది. ఇలా పెరిగే మైత్రి ఎంతో కొంత సత్పరిణామాన్ని ఉత్పన్నం చేస్తుంది.

యుగ నిర్మాణ ప్రణాళికలో వివేకవంతులైన సజ్జనుల సంఘటన మొదటి కార్యం. ప్రస్తుతం హర్షోత్సవాల మాధ్యమంగా ఈ కార్యాన్ని వేగంగా సునాయాసంగా పూర్తి చేయవచ్చు. మరల, మరల నిర్ధారిత లక్ష్యాన్ని పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టడం నిరర్థకం కాదు. నవ నిర్మాణ ఉద్యమం సఫలం కావడానికి ఈ పరిణామం ఉత్సాహవంతంగా వుంటుంది.

సంస్కారాల పద్ధతి కుటుంబ శిక్షణకు సర్వోత్తమమైనది. సాధారణంగా గృహస్థుల ప్రభావం ఆ యింటివారి మీద పడదు. మనతో నిత్యం కలిసి వుండేవారి బోధనలను మనం తిరస్కరిస్తూ వుంటాము. అలాంటపుడు ఏదయినా తెలుసుకోవడం, నేర్చుకోవడం సులభం కాదు. ఒకే విషయాన్ని ఒకే వ్యక్తి తరచూ చెబుతూ వుండడం వలన వినడానికి అలవాటు పడవచ్చేమోగాని, దాని ప్రభావం వినేవారిపై ఏమాత్రం పడదు. సంస్కారాల పరంపరను ఆచరణలో పెట్టడం ద్వారా ఈ లోపాన్ని సరిచేయవచ్చు. యోగ్యుడయిన పురోహితుడు లేదా వ్యక్తి బయటి వారై వుంటారు. అతని ధార్మిక ప్రవచనం విశేష ప్రభావాన్ని చూపుతుంది. ఈ ధర్మానుష్ఠాన సమయంలో ఏదైనా శిక్షణా ప్రదమైన విషయాన్ని శ్రద్ధతో విని, అర్థం చేసుకునే వాతావరణం ఏర్పడుతుంది. కుటుంబంలో అనేకమంది వుంటారు. ఎవరో ఒకరికి ఏదో ఒక సంస్కారం వస్తూనే వుంటుంది. మరల జన్మదినోత్సవ క్రమం కూడా సాగుతూ వుంటుంది. ఈ ప్రకారం సంవత్సరంలో రెండు సంస్కారాలు జరుపవచ్చు. ఈ వంకతో ఒక శక్తివంతమైన శిక్షణా కార్యాన్ని నిర్వహిస్తూవుండవచ్చు. ఈ కార్యక్రమంలో అడిగి, తెలుసుకునే అవకాశం లభిస్తుంది. ఈ చర్చ తార్కికంగా, ఖచ్చితంగా వుంటే దాని ప్రభావం పరిణామం తప్పకుండా వుంటాయి. వ్యక్తుల స్వభావంలో, పారివారిక వాతావరణంలో, లోక వ్యవహారంలో అనేక సత్ప్రవృత్తులను ప్రవేశ పెట్టాలి. నిర్మాణాత్మక సత్కర్మలలో ప్రజల మనసులను లగ్నం చేయాలి. ఆ విధమైన ప్రేరణ నివ్వాలి. ఏదయినా విషయం ఆలోచనలోకి రాగానే కార్యరూపంలోకి పెట్టవలసిన అవసరం వుంటుంది. బీజం వేసిన తరువాతనే మొక్క మొలకెత్తుతుందన్న ఆశ ఏర్పడుతుంది. ఆలోచన బీజమైతే కర్మ యొక్క సత్ప్రవృత్తిరూపంలోని సత్కర్మల బీజాన్ని నాటడం కోసం సంస్కార ప్రణాళిక పూర్తి, సమర్థవంతంగా పని చేస్తుంది.

## ॥ సంస్కార క్రమ వ్యవస్థ ॥

సంస్కారాలను సామూహిక యజ్ఞాలు, సాప్తాహిక యజ్ఞాలు, ప్రజ్ఞా సంస్థానాలు మరియు గృహాలలో కూడ చేయవచ్చు. సంస్కారం చేయించే వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రజ్ఞా సంస్థానాలు ఉపకరణాలు మొదలుకొని విశేష సామాగ్రి వరకు శాఖ సభ్యులే ఏర్పాటు చేయాలి. ప్రజ్ఞా సంస్థానాలు, శాఖా కేంద్రాలలో అన్ని సంస్కారాలను సంబంధించిన వస్తు సామాగ్రి సహజంగానే అందుబాటులో వుంటుంది. సంస్కారం చేయించే వారికి ఒక్కొక్క వస్తువు కోసం అధిక శ్రమను, సమయాన్ని వెచ్చించవలసి వుంటుంది. ఒకవేళ ఇళ్ళలో సంస్కారం చేయవలసి వస్తే అక్కడి బాధ్యతలను అక్కడి వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేస్తే సులభంగా వుంటుంది. ప్రజ్ఞా సంస్థానాలలోను, పెద్ద పెద్ద యజ్ఞ కార్యక్రమమాలలోను పూర్తి వ్యవస్థ ఎటూ వుంటుంది.

కార్యక్రామానికి ముందే అన్ని వస్తువులను అక్కడకు చేర్చుకోవాలి. ఏదైనా వస్తువు లోపిస్తే దానికోసం హడావిడి చేసి వాతావరణాన్ని వేడెక్కించకూడదు. శాంతంగా ఆలోచిస్తే దానంతట అదే ఏర్పాటవుతుంది. ప్రామాణిక వ్యక్తులకు బాధ్యత అప్పగించి కార్యక్రమాన్ని ఆరంభించాలి. వ్యవస్థ సరిగా లేకపోతే సంస్కారం చేయించుకునే వారి మనసులో లోపాలకు సంబంధించిన కుసంస్కారాలు తలెత్తకుండా చేయాలి. ఏ వస్తువు అయినా లోపిస్తే శక్తివంతమైన భావనతో ఉల్లాసంగా పూర్తి చేయాలి. అయితే లోపాలతో కూడిన సంస్కారం లేదా బలవంతపు భావనలతో కుంఠితమవుతుంది. ఆ లోపం లోపంగానే కనిపిస్తుంది. పురోహితునికి భావన మరియు ఉల్లాస భరిత వాతావరణాన్ని సజీవంగా వుంచగలిగే ప్రావీణ్యం వుండాలి. అన్ని వస్తువులను సమీకరించి క్రమంగా కావలసిన పాత్రలను పిలిచి ఈ క్రింది క్రమంలో కర్మకాండను నిర్వహించాలి. ఈ క్రమం గృహాలలో లేదా స్వతంత్రంగా, దేవాలయాలలో చేసే సంస్కారాలను దృష్టిలో వుంచుకొని తయారు చేయడం జరిగింది. సామూహిక యజ్ఞ కార్యక్రమాలలో ఆవశ్యకతానుసారంగా కొద్ది మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు.

1. సంస్కారం చేయించుకునే వారిపై "భద్రం కర్ణేభి:" మంత్రంతో అక్షతలు వర్షింపజేస్తూ వారిని ఆసనంపై కూర్చోబెట్టాలి. ఈ మంత్రం ఈ పుస్తకంలోనే ప్రారంభంలో వున్నది.

2. యజ్ఞము మరియు పూజకోసం కూర్చున్న వారందరి చేత షట్కర్మలు చేయించాలి.

3. షట్కర్మలు పూర్తయిన తరువాత సంస్కార ఉద్దేశ్యం, గొప్పదనాన్ని తెలియజేస్తూ వారి చేత సంకల్పం చేయించాలి. యజ్ఞ సంకల్పంలో లాగా తమ పేరును జపిస్తూ నామాహం తరువాత ఈ క్రింది సంకల్పాన్ని జోడించాలి.

   శృతి, స్మృతి పురాణోక్త ఫలం పొందడానికి, ఆత్మకల్యాణం, లోక మంగళం, వాతావరణ పరిష్కారం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం – సంస్కార మహత్మ్యం మరియు బాధ్యతలను స్వీకరిస్తూ, దేవావాహనం మరియు యజ్ఞ సహిత సంస్కార కర్మను శ్రద్ధ నిష్ఠా పూర్వకంగా పూర్తిచేయడానికి సంకల్పిస్తున్నాము.

4. యజ్ఞోపవీత పరివర్తనం చేయించాలి. యజ్ఞోపవీతం అసలు ధరించకపోతే, సంస్కార క్రమం కోసం యజ్ఞోపవీతం ధరింపజేయాలి. యజ్ఞోపవీతం వ్రతబంధమని వారికి చెప్పాలి. సంస్కారాల కోసం వ్రతశీల జీవనాన్ని జీవించాలి. దానికి పుణ్యప్రతీకగా యజ్ఞోపవీత ధారణ చేయాలి. వారు పూర్తిస్థాయి ఉత్సాహం చూపించినట్లయితే పూర్తిస్థాయి సంస్కారం చేయించుకునేంత వరకు ఇది పని చేస్తుందని వారికి తెలియజేయాలి.

   ఎడమచేతిలో యజ్ఞోపవీతం వుంచి గాయత్రీ మంత్రంతో నీళ్ళు చల్లాలి. నిర్ధారిత క్రమంలో పంచదేవ శక్తులను ఆహ్వానించి ధారణ మంత్రంతో యజ్ఞోపవీతాన్ని ధరింపజేయాలి.

5. తరువాత రక్షా సూత్రాన్ని కట్టి తిలకధారణ చేయించాలి. ఆచార్యుడు స్వయంగాగాని, తన సహాయకుని చేతగాని చేయించాలి. మంత్రాలు యజ్ఞ ప్రకరణంలో వున్నాయి.

6. తరువాత సంక్షిప్త హవన విధి ప్రకారం రక్షావిధానం వరకు పూర్తి చేయాలి.

7. రక్షావిధానం తరువాత సంస్కార విశిష్ట కర్మకాండను ప్రేరక వ్యాఖ్యానంతో పూర్తిచేయాలి. అదంతా సంబంధిత సంస్కారాలలో ఇవ్వబడింది. విశేష ఆహుతులు, ఆశీర్వాదం కోసం కార్యక్రమాన్ని ఆపాలి.

8. తరువాత అగ్నిస్థాపన నుండి గాయత్రీ మంత్ర ఆహుతుల వరకు హవన విధి నిర్వహించాలి.

9. ఇప్పుడు విశేష ఆహుతులను సంస్కార మర్యాదానుసారంగా పాయసం, పొంగలి మొదలయిన వాటితో సమర్పించాలి.

10. విశేష ఆహుతులు తరువాత స్విష్టకృత ఆహుతి నుండి విసర్జన వరకు పూర్తిచేయాలి. ఆశీర్వచనం కోసం మంగళ మంత్రాలు ఇదే పుస్తకంలో .... పేజీలో ఇవ్వబడ్డాయి. వాటి నుండి ఆవశ్యకతను బట్టి మంత్రాలను ఉపయోగించవచ్చు.

సమయం పరిమితిని దృష్టిలో వుంచుకొని కర్మకాండ మరియు వ్యాఖ్యానాన్ని సంక్షిప్తంగాను లేదా విస్తారముగానూ చేయవచ్చు. విశేష కర్మకాండకు సంబంధించిన ప్రేరణలు సంచరించేలా చూడాలి. సమయం తక్కువగా ఉన్నచోట యజ్ఞము, కర్మకాండ వ్యాఖ్యానము తగ్గించి విశేష కర్మకాండకు ప్రాధాన్యం ఇవ్వాలి.

సంస్కారాలలో రెండు ప్రక్రియలు ఉంటాయి. దివ్య వాతావరణంలో సంస్కారము చేయించుకొనేవారి. అంత:కరణంలో ఉన్నత సంస్కారాలకు బీజారోపణ చేయడం మొదటిది. ఆ బీజాలను అంకురింపజేసి, ఫలింపజేసే ముఖ్యసూత్రాలను అందరికీ తెలియజేయాలి. శిశువుల నుండి వృద్ధుల వరకు బీజారోపణ సమానంగా జరుగుతుంది. కానీ వాటిని ఫలింపజేసే సూత్రాలు వికసించిన మస్తిష్కాలే గ్రహించగలవు. ఈ రెండు ప్రక్రియలను సజీవంగా నిర్వర్తించినపుడే సంస్కారాలు ప్రభావాన్ని చూపుతాయి. సంచాలకులు వ్యాఖ్యానం, టీకా వాటి ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేసుకోవాలి. శిక్షణ-ప్రేరణ, క్రియ-భావన రెండింటినీ సమాన పద్ధతిలో వెల్లివిరిసేలా చేయాలి.

* * *

**నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, జ్ఞానం వల్ల బుద్ధి, సాధన వల్ల ఆత్మ, బలం పొందుతాయి.**

# 1. పుంసవన సంస్కారము

గర్భస్థ శిశువు సముచిత వికాసం కోసం గర్భిణీ స్త్రీకి యీ సంస్కారం చేయబడుతుంది. శిశువు సంస్కారవంతుడు కావాలంటే ముందుగా తల్లిదండ్రులు సంస్కారవంతులై వుండాలి. పిల్లలకు జన్మనిచ్చేంతవరకే పరిమితం కాకూడదు. సంతానాన్ని యోగ్యులుగా తీర్చిదిద్దే జ్ఞానం కలిగివుండాలి. యంత్రాన్ని నడిపే ముందు గాని విడిభాగాల గురించి తెలుసుకుంటాము. అదేవిధంగా గృహస్థ జీవనం ప్రారంభించేముందు దానికి సంబంధించి అవసరమైన విషయాలను తెలుసుకోవాలి. ఇతర విషయాల వలెనే విద్యాలయాలలో దాంపత్య జీవనం మరియు శిశుపోషణకు సంబంధించిన శిక్షణ వుంటే ఇంకా మంచిది. అత్యంత విలువైన ఈ లోపాన్ని సంస్కారాల శిక్షణాత్మక విభాగం పూరిస్తుంది.

షోడశ సంస్కారాలలో గర్భాదాన విధానం మొదటిది. దీనిద్వారా దంపతులు తమ సంతానోత్పత్తి ప్రవృత్తిని సమాజానికి సూచిస్తారు. వివేకవంతులయిన వ్యక్తులు దానికి తగిన సమయం కాదని భావించిన యెడల తగదని వారిస్తారు. సంతానోత్పత్తి వ్యక్తిగత మనోరంజనం కాదు. సామాజిక బాధ్యత. అందువలన సమాజంలోని వివేకవంతులలైన వారిని ఆహ్వానించి వారి సమ్మతి పొందవలసి వుంటుంది. ఇదే గర్భాదాన సంస్కారం. పూర్వకాలంలో ఇదంతా జరిగేది. ప్రస్తుతం మనుషుల శరీరాలు బోమ్మగా తయారయ్యాయి. సంతానోత్పత్తిని కూడ వ్యక్తిగత మనోరంజనంగా భావిస్తున్నారు. ఇక గర్భాదాన సంస్కారం విలువ ఏముంటుంది? అయినా కూడ దాని మూల భావన మరచిపోకూడదు. ఆ ఆచారం ఏదో ఒక రూపంలో సజీవంగా వుండాలి. భార్యాభర్తలు ఏకాంతంగా కలుసుకునేటపుడు కామ వాసనల మనోభావం వుండకూడదు. మానసికంగా ఆదర్శవంతమైన ఉద్దేశ్యంతో ఈశ్వరుని ప్రార్థించాలి. అపుడు వారి మానసిక ఛాయ శిశువు మనోభూమిపై పడుతుంది. గోప్యంగా, పాపకర్మ చేస్తూ భయంతో, అనుమానంతో అనైతిక వ్యభిచార ఫలితంగా పుట్టే పిల్లలు మన గుణదోషాలను పుణికిపుచ్చుకొని పుడతారు. ఈ విధంగా ఇద్దరి మనసులూ ఆ సమయంలో ఆదర్శవాద నమ్మకాలతో నిండివుంటే మదాలస, అర్జునుడు లాంటి మహాత్ముల జాతికి చెందిన పిల్లలు పుడతారు. ఇదే గర్భాదాన సంస్కార ప్రయోజనం

ఇది వాస్తవానికి సంతానోత్పత్తి విజ్ఞానానికి సంబంధించిన ఆధ్యాత్మిక సామాజిక స్థితిని మార్గదర్శనం చేసే శిక్షణ.

ఈనాడు సంస్కారాలు లోపభూయిష్టంగా వున్నాయి. కనుక గర్భాదాన సంస్కారం కష్టంగా వుంటుంది. అందువలన వ్యావహారికంగా చూడకుండా దానికి విశేష ప్రాధాన్యం ఇవ్వలేదు. కాని దాని మూల భావన యధావిధిగా వుంటుంది. సంతానోత్పత్తికి ముందు పై విషయాలన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.

## ॥ సంస్కార ప్రయోజనం ॥

గర్భ నిర్ధారణ అయిన తరువాత మూడవ నెలలో ఈ సంస్కారం చెయ్యాలి ఆలస్యం చేసినా దోషం లేదు. అయితే సరియైన సమయంలో చేస్తే ఫలితం విశేషంగా వుంటుంది. మూడవ మాసం నుండి పిండం ఆకారాన్ని సంస్కారాలను సంతరించుకోవడం ప్రారంభమవుతుంది. అందువలన ఈ సమయంలోనే ఈ ఆధ్యాత్మిక ప్రక్రియ చేయడం ఉత్తమం.

గర్భ మహత్యాన్ని తెలియజేయాలి. పుట్టబోయే శిశువు తల్లిదండ్రులకు, కుటుంబానికి, కులానికి, సమాజానికి ఏవగింపుగా తయారవకూడదు. గర్భస్థ శిశువు శారీరక, బుద్ధిపరమైన మరియు భావనాత్మక వికాసం కోసం ఏమి చెయ్యాలో తెలియచెప్పాలి.

గర్భిణీ స్త్రీకి అనుకూలమైన వాతావరణాన్ని ఆహార పానీయాలను, ఆచార వ్యవహారాలు మొదలయిన వాటిని నిర్ధారించుకోవాలి. గర్భం ద్వారా అవతరించబోయే శిశువు గతజన్మ కుసంస్కారాల నివారణకు, సుసంస్కారాల వికాసానికి, నూతన సంస్కారాల స్థాపనకు తమ సంకల్పమూ, శ్రమ మరియు దేవతల అనుగ్రహ, సహకారంతో ప్రయత్నించాలి.

## ॥ విశేష వ్యవస్థ ॥

(1) ఔషధీ అవఘ్రాతం కోసం మర్రివూడలు, తిప్పతీగ, రావిచిగురు ఈ మూడింటి రసం తీసి సిద్ధంగా వుంచుకోవాలి.

(2) పాయసం తయారుచేసి వుంచుకోవాలి. సాధ్యమైనంత వరకు ఆవుపాలు ఉపయోగించాలి.

గురువందనం నుండి రక్షావిధానం వరకు సాధారణ క్రమాన్ని పూర్తిచేయాలి.

## ॥ ఔషధి అవఘ్రాణము ॥

మర్రిచెట్టు విశాలతకు, దృఢత్వానికి ప్రతీక. నెమ్మదిగా పెరిగే ధైర్యానికి ఇది సంకేతం దీనియొక్క వూడలు కూడ దృఢంగా పెరిగి వట వృక్షాలుగా తయారవుతాయి. వృద్ధావస్థను యవ్వనంలోకి బదలాయించే ప్రక్రియ ఇందులో వుంది.

తిప్పతీగ హాని కలిగించే కీటకాలను నాశనం చేస్తుంది. శరీరంలో రోగాణువులను అంత:కరణంలో కువిచారాలను దుర్భావనలను, కుటుంబంలో, సమాజంలో వ్యాపించి వున్న దుష్టత్వాన్ని మూఢాచారాలను నివారించే ప్రేరణ యిస్తుంది. శరీరాన్ని పరిపుష్టంగా చేసి, ప్రాణశక్తిని అభివృద్ధి పరచి సత్ప్రవృత్తులను పోషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది.

రావి-దేవయోని వృక్షం. దైవత్వం- పరమార్థం ఈ రెండూ కూడ దీనిలో వున్నాయి. వాటిని ధారణ చేసి వికసింపజేసుకోవాలి.

సుసంస్కారాలను ఆత్మలో జోడించే వ్యవస్థ ఈ రసాస్వాదనలో లేదా సేవించడంలో నిబిడీకృతమైయున్నది. అలాంటి ఆహార నియమాలను, దినచర్యను నిర్ధారించుకోవాలి. మహాత్ముల జీవిత చరిత్రలను చదవడం, వారి ప్రసంగాలను అధ్యయనం చేయడం, వినడం ఆధ్యాత్మిక గ్రంథాలను చదవడం, సాత్వికాహారం, సాత్విక చింతన ద్వారా గర్భిణీ స్త్రీ తనలోను, తన గర్భంలోను శ్రేష్ఠ సంస్కారాలను ప్రవేశపెట్టాలి. ఇందుకోసం అందరూ ఆమెకు సహకరించాలి.

**క్రియ-భావన :** మంత్రం చదివేటప్పుడు గర్భిణీ స్త్రీ ఔషధ పాత్రను నాశిక వద్ద వుంచుకొని నెమ్మది, నెమ్మదిగా శ్వాసతో ఆ వాసనను పీల్చాలి. ఔషధుల శ్రేష్ఠ గుణాలను, సంస్కారాలను పీల్చుకుంటున్నట్లు భావన చేయాలి. వేదమంత్రాలు, దివ్య వాతావరణం ఈ పవిత్ర ఉద్దేశ్య కోసం సహకరిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం అద్భ్యః సంభృతః పృథివ్యై రసాచ్చ,**
**విశ్వకర్మణః సమవర్త తాగ్రే।**
**తస్య త్వష్టా విదధద్రూపమేతి,**
**తన్మర్త్యస్య దేవత్వమాజానమగ్రే॥** - 31.17

## ॥ గర్భపూజ ॥

గర్భం అనేది తమాషాగా కాకుండా ఒక బాధ్యతగా భావించాలి. ఆ బాధ్యతను నిర్వర్తించడానికి మానసికంగా, వ్యావహారికంగా సిద్ధంగా వుండాలి.

గర్భం ద్వారా అవతరించబోయే జీవిని ఈశ్వరుని ప్రతినిధిగా భావించాలి. ఈ జీవి కోసం సముచిత వ్యవస్థను ఏర్పాటు చేయాలి. స్వాగతించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

గర్భం పూజనీయమైనది. ఎవరయినా పూజనీయ వ్యక్తి ముందుంటే మనలో వున్న పరస్పర ద్వేష, వైర భావాన్ని మరచి ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తాము. అదేవిధంగా గర్భం విషయంలో కూడ పాటించాలి.

గర్భపూజనం అనేది కేవలం సమయానుకూలమైన ఒక ఉపచార ప్రక్రియగా వుండకూడదు. పూజ, ఉపాసన, నిత్యమూ చేస్తుండాలి. ఇంటిలో ఆస్తిక వాతావరణం నిత్యమూ వెల్లివిరియాలి. గర్భిణీ స్త్రీ స్వయంగా నియమిత ఉపాసన చేయాలి. ఎక్కువగా చేయలేకపోతే నిత్యమూ గాయత్రీ చాలీసా పఠనము, పంచాక్షరీ మంత్రమైన 'ఓం భూర్భువ: స్వ:'ను జపించాలి.

**క్రియ-భావన :** పరివార సభ్యులతో పాటు హాజరయిన వారందరికీ పుష్పాక్షతలు యివ్వాలి. మంత్రం చదివిన తరువాత వాటిని ఒక పళ్ళెములో సేకరించి గర్భిణీ స్త్రీకి ఇవ్వాలి. వాటిని ఆమె గర్భానికి స్పర్శింపజేయాలి.

సద్భావనలు మరియు దైవానుగ్రహాన్ని గర్భస్థ శిశువుకు ఇవ్వడం కోసం గర్భపూజ జరుగుతున్నదని, గర్భిణీ స్త్రీ అందుకోసం సహకరిస్తుందని భావన చేయాలి.

**ఓం సువర్ణో౽సి గరుత్మాంస్త్రివృత్తే శిరో, గాయత్రం చక్షుర్బృహద్రథన్తరే పక్షౌ। స్తోమ౽ ఆత్మా ఛందా ౘ (గ్వం) స్యంగాని యజూ ౘ (గ్వం) షి నామ। సామ తే తనూర్వామదేవ్యం, యజ్ఞాయజ్ఞియం పుచ్ఛం ధిష్ణయాః శఫాః। సుపర్ణో౽సి గరుత్మాన్ దివం గచ్ఛ స్వఃపత।   - 12.4**

## ॥ ఆశ్వాస్తనా ॥

ఈ భూవికి రాబోయే కొత్తజీవి తన వికాసానికి కావలసిన అనుకూల వాతావరణం లభిస్తుందని ఆకాంక్షిస్తుంది. గర్భాన్ని ప్రసాదించిన శక్తి కూడ ఆ బాధ్యత పూర్తిచేయడానికి ఆసక్తి కనబరుస్తుంది. ఆ రాబోయే జీవ నిరాశపడకుండా వుండడానికి ఓదార్పునివ్వాలి.

ముందుగా గర్భిణీ స్త్రీ ఈ అభయాన్నివ్వాలి. ఆమె తన కర్తవ్యాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. ఆహార విహారాలు, చింతన ఎప్పుడూ సాత్వికంగా వుంచుకోవాలి. అనవసరమైన విషయాలలో శక్తిని వృధా చేసుకోకుండా గర్భస్థ శిశువుకు శ్రేష్ఠ సంస్కారాలను యివ్వడానికి ప్రయత్నించాలి. ఈర్ష్య, ద్వేషం, మనోవికారాలను దగ్గరకు రానీయకూడదు. ధైర్యపూర్వకంగా ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచించాలి.

రెండవ ఓదార్పు భర్త మరియు హరిజనులందరినీ నుండి లభించాలి. తల్లి తన శరీరము, రక్తమాంసాలతో శిశువుకు శరీరాన్నిస్తుంది. మల మూత్రాలను శుభ్రం చేయడం, స్నానం చేయించడం మొదలయిన దినచర్యలతో తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుంది. తరువాత శిశువును సంస్కారవంతునిగా చేయడానికి తగిన వాతావరణాన్ని, పరిస్థితులను ఏర్పాటు చేయాలి. ఇది తండ్రి బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తించడానికి తండ్రి, కుటుంబ సభ్యులు, సమాజం ఎంతటి త్యాగాన్నయినా, సహనాన్నయినా భరించాలి.

అందరూ కలిసి గర్భం మీద చెడు భావనలు, చెడు సంస్కారాల ఛాయ పడకుండా ప్రయత్నం చేయాలి. గర్భిణీ స్త్రీ చెడు ఆకాంక్షతలను దరిజేరనీయరాదు. పరిజనులు ఆమె కోరికలను తెలుసుకొని తీరుస్తూ వుండాలి.

**క్రియ-భావన:** గర్భిణీ స్త్రీ తన కుడిచేతిని ఉదరం మీద వుంచుకోవాలి. భర్తతోపాటు మిగిలిన వారందరూ కూడిచేతిని ఓదార్పు ముద్రలో ఆమెవైపు చాపాలి. మంత్రం పూర్తయ్యేవరకూ ఆ స్థితిలోనే వుండాలి. గర్భిణీ స్త్రీకి, గర్భస్థ శిశువుకు

మరియు దేవశక్తులకు ఉత్సాహాన్నిస్తున్నట్లు భావన చేయాలి. అందరూ కూడ ఈ ప్రయత్నంలో సంపూర్ణ సహకారాన్ని యిస్తామని శపథం చేస్తున్నట్లు, ఈ శుభ సంకల్పంలో దైవీశక్తుల సహాయం లభిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం యత్తే సుశీమే హృదయే హితమంతః ప్రజాపతౌ।**
**మన్యే౽ హం మాం తద్విద్వాంసం, మాహం పౌత్రమఘన్నియామ్॥**

- ఆశ్వా.గృ.సూ. 1.13

ఆశ్వాస్తన తరువాత అగ్నిస్థాపన నుండి గాయత్రీమంత్ర ఆహుతుల వరకూ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. దీని తరువాత విశేష ఆహుతులు సమర్పించాలి.

## ॥ విశేష ఆహుతులు ॥

యజ్ఞీయ జీవనం భారతీయ సంస్కృతి విశేష ప్రసాదం. జీవితంలోని ప్రతి చరణం ఒక ఆహుతే. విశేష కార్యాలను యజ్ఞమయం చేయడం కోసం విశేషక్రమాన్ని అనుసరించాలి. ఈ విశేష ఆహుతులు ఈ విషయాన్నే బోధిస్తాయి.

యజ్ఞంలో పోషక పదార్థము, సాత్వికము అయిన పొంగలిని ఆహుతులుగా యివ్వాలి. ఇదే ప్రకారం అంత:కరణంలో పాల తరహా తెల్లదనంతో కలుషరహిత భావాలు సంచరించాలి. పాలలో నెయ్యి కూడ కలసి వుంటుంది. చింతనలు, ఆచరణలలో స్నేహభావాలు నిండాలి. గర్భిణీస్త్రీ స్వయంగాను, మిగిలిన కుటుంబ సభ్యులందరూ కలిసి గర్భస్థ శిశువుకోసం అలాంటి వాతావరణాన్ని తయారుచేయాలి.

**క్రియ–భావన :** గాయత్రి మంత్రం ఆహుతులు అయిన పిదప పొంగలితో అయిదు ఆహుతులను గర్భిణి స్త్రీ సమర్పించాలి.

దివ్యమంత్ర శక్తి సంయోగంతో గర్భస్థ శిశువు మరియు పరిజనులందరి కోసం అభీష్ట మంగళమయ వాతావరణం తయారవుతున్నదని భావన చేయాలి.

**ఓం ధాతాదధాతు దాశుషే ప్రాచీం జీవాతుమక్షితామ్।**
**వయం దేవస్య ధీమహి సుమతిం వాజినీవతః స్వాః।**
**ఇదం ధాత్రే ఇదం న మమ।** - అశ్వగృ.సూ. 1.14

## ॥ చరూ ప్రదానం ॥

యజ్ఞంలో సమర్పించగా మిగిలిన పొంగలి గర్భిణీ స్త్రీకి ఇవ్వాలి. యజ్ఞం ద్వారా సంస్కరించబడిన అన్నమే మనస్సులో దేవత్వ భావాలను సృష్టిస్తుంది. స్వార్థ చింతనతో, స్వార్థ లక్ష్యంతో తయారు చేసిన భోజనం కళ్యాణకారకంగా వుండదు.

ఆహారం పరమాత్మ ప్రసాదంగా భావించి స్వీకరించాలి. భోగలాలసత్వం లేని ఆహారం సంయమనాన్ని, పుష్టిని ప్రదానం చేస్తుంది.

నిత్య ఆహారం కూడా యజ్ఞం ద్వారా సంస్కరించబడినదై వుండాలి. ఇందుకోసం ఇంటిలో బలివైశ్య పరంపరను ప్రవేశపెట్టాలి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీ నిత్యం బలివైశ్యం చేయాలి. తరువాతనే యజ్ఞ ప్రసాదంగా భోజనం చేయాలి.

భోజనంలో సాత్విక పదార్థాలే వుండాలి. ఉదరాన్ని, ఉత్తేజాన్ని, వృత్తులను మలినం చేసే పదార్థాలు వుండకూడదు.

**క్రియ–భావన :** విశేష ఆహుతులు సమర్పించిన తరువాత మిగిలిన పొంగలిని గర్భిణీ స్త్రీకి ఇవ్వాలి. ఆమె దానిని నుదుట వద్ద వుంచుకోవాలి. కార్యక్రమం పూర్తయిన తరువాత ఆమె మాత్రమే ఆ పొంగలిని తినాలి.

దివ్యశక్తి సంపన్నమైన యీ యజ్ఞ ప్రసాద ప్రభావం వలన రాముడు, భరతుడు లాంటి నరుడు పుడతాడని, అలాంటి సహకారాన్ని అర్థిస్తున్నట్లుగా భావన చేస్తూ సేవించాలి.

**ఓం పయః పృథివ్యాం పయఽ ఓషధీషు, పయో దివ్యన్తరిక్షే**
**పయోధాః। పయస్వతీః ప్రదిశః సంతు మహ్యమ్।** - 18.36

**ఆశీర్వచనం :** విసర్జనకు ముందు ఆశీర్వచనం ఇవ్వాలి. ఆచార్యుడు మంత్రాలు చెబుతూ ఫలం, పూలు, అక్షతలు ఇవ్వాలి. గర్భిణీ స్త్రీ పమిట కొంగులో అవి తీసుకోవాలి. ఇతర వృద్ధులు, పూజ్యులు, మహాత్ములు కూడా ఆశీర్వాదం ఇవ్వవచ్చు. అందరూ పూలవాన కురిపించాలి. భార్యా భర్తలిరువురు తమకంటె పెద్దవారి పాదాలను స్పృశించాలి.

విసర్జన – జయఘోష

# ౭. నామకరణ సంస్కారము

**సంస్కార ప్రయోజనం :** నామకరణం శిశువు జన్మించిన తరువాత మొట్టమొదటి సంస్కారం అని చెప్పవచ్చు. జన్మించిన వెంటనే జాతకర్మ విధానం కూడా యిందులో వుంటుంది. కాని వర్తమాన పరిస్థితులలో ఆ వ్యవహారం కనిపించదు. మన పద్ధతిలో ఆ తత్వాన్ని కూడ నామకరణంతోపాటు జోడించడం జరుగుతోంది.

ఈ సంస్కారం ద్వారా శిశు రూపంలో అవతరించిన జీవాత్మకు కళ్యాణకారకమైన యజ్ఞీయ వాతావరణ ప్రయోజనాన్ని అందజేసే ప్రయత్నం జరుగుతుంది. జీవి తన పూర్వ సంచిత సంస్కారాలలో హీనమైన వాటినుండి విముక్తి పొందడం, శ్రేష్ఠమైన వాటిని ధరించడం జరిగాలి.

నామకరణ సంస్కార సమయంలో శిశువులో మౌలికమైన కళ్యాణకారక ప్రవృత్తులను ఆకాంక్షలను స్థాపించి వాటి జాగరణ సూత్రాలకు అనుగుణంగా వాతావారణాన్ని తయారుచేయాలి. శిశువు ఆడ అయినా, మగ అయినా ఆ భేద భావాన్ని చూపకూడదు. భారతీయ సంస్కృతిలో ఎక్కడా యీ భేదం లేదు. శీలవతి అయిన కన్య పదిమంది పుత్రులతో సమానం అని చెప్పబడింది. "దశ పుత్ర సమా కన్యా యస్య శీలవతీ సుతా!" ఇంతే కాకుండా పుత్రుడుకూడ కుల ధర్మాన్ని నష్టపరచేవాడు కావచ్చు. అందువలన పుత్రుడయినా లేదా కన్య అయినా వారి లోపలి అవాంఛనీయ సంస్కారాలను నివారించి శ్రేష్ఠతమ దిశలో పయనింపజేయాలనే దృష్టితో నామకరణ సంస్కారం చేయించాలి. ఈ సంస్కార సమయంలో శిశువు యొక్క పరివార సభ్యులు మరియు హాజరైన వ్యక్తుల మనసులలో శిశువుకు జన్మనివ్వడమే గాక వాని శ్రేష్ఠ వ్యక్తిత్వం రూపొందే విషయాలను బోధించడం జరుగుతుంది. భావపూర్వకమైన వాతావరణంలో తెలియచెప్పే సూత్రాలను క్రియారూపంలో పెట్టడానికి తగిన ఉత్సాహం జాగృతమవుతుంది.

ప్రాచీన కాలం నుండి ఈ సంస్కారం జన్మించిన పదవరోజున జరుప బడుతోంది. అదే రోజున సూతకాన్ని నివారించడం, శుద్ధీకరణ చేయడం కూడా జరుగుతుంది. ప్రసూతి కార్యం యింటిలోనే జరిగినట్లయితే యింటిని శుభ్రంగా కడిగి స్వచ్ఛంగా చేయాలి. శిశవుకు, తల్లికి స్నానం చేయించి స్వచ్ఛమైన వస్త్రాలను ధరింపజేయాలి.

దీనితోపాటు యజ్ఞము మరియు దివ్య సంస్కార వాతావరణంలో అభీష్ట ఉద్దేశ్యాల్ని పూర్తిచేయడం జరుగుతుంది. పదవరోజున ఏ కారణం చేతనైనా నామకరణ సంస్కార జరపలేకపోతే మరోరోజు ఈ కార్యక్రమం జరపవచ్చు. ఇంటిలో కాని, ప్రజ్ఞా సంస్థానాలలో కాని లేదా యజ్ఞశాలలో కాని ఈ సంస్కారాన్ని జరిపించడం మంచిది.

**విశేష వ్యవస్థ :** యజ్ఞ పూజ సామాన్య వ్యవస్థతో పాటు నామకరణ సంస్కారం కోసం ఈ క్రింది విషయాలను విశేషంగా ఏర్పాటు చేసుకోవాలి.

1. పదవరోజునే యింటిలో నామకరణం జరిపేట్లయితే సమయానికి స్వచ్ఛత కార్యాన్ని పూర్తి చేయాలి. శిశువును, తల్లిని సంస్కార ప్రక్రియ కోసం సరియైన సమయానికి సిద్ధం చేయాలి.
2. అభిషించనం కోసం కలశాన్ని మామిడి ఆకులతోను, కంఠానికి రక్షాసూత్రంతోను, కుంకుమతో ఓం, స్వస్తిక్ మొదలయిన శుభ చిహ్నాలతో సిద్ధం చేయాలి.
3. శిశువు నడుముకు కట్టడాని మొలత్రాడు సిద్ధంగా వుంచుకోవాలి.
4. మధుప్రాశన కోసం తేనె మరియు నాకించడానికి వెండి చెంచా లేదా ఉంగరం మామూలు స్టీలు చెంచా ఉపయోగించవచ్చు.
5. సంస్కార సమయంలో మాతా, శిశువులను కూర్చోబెట్టవలసిన వేదిక వద్ద కొంచెం స్థలాన్ని శుభ్రం చేసి స్వస్తిక్ చిహ్నాన్ని వేయాలి. ఆ స్థానంలోనే బాలకుని భూమి స్పర్శ చేయించాలి.
6. నామ ఘోషణ కోసం ఒక పళ్ళెములో నిర్ధారిత నామాన్ని ముందుగానే సుందర రూపంలో చందనం, కుంకుమలతో రచించి దానిమీద అక్షతలు, పూరేకులు అంటించి స్వచ్ఛమైన వస్త్రాన్ని కప్పివుంచాలి. నామ ఘోషణ సమయంలో వస్త్రాన్ని తొలగించాలి.
7. విశేష ఆహుతులు కోసం పొంగలిని తయారు చేసి హవన సామాగ్రితో కలిపివుంచాలి.
8. శిశువును తల్లి ఒడిలో వుంచాలి. భర్త ఆమె ఎడమవైపు కూర్చోవాలి. శిశువు నిద్రపోతున్నా, శాంతంగా వున్నా ప్రారంభం నుండి తల్లి ఒడిలోనే వుంచాలి.

లేకపోతే శిశువును ఇతరులు సముదాయిస్తూ విశేష కర్మకాండ వచ్చినపుడు తీసుకొని రావాలి. నిర్ధారిత క్రమంలో మంగళాచరణం, షట్కర్మలు, సంకల్పం, యజ్ఞోపవీత పరివర్తనం, రక్షాసూత్రం, తిలకధారణ మరియు రక్షావిధానం వరకు ప్రారంభిక కర్మకాండ పూర్తి చేయాలి.

## ॥ అభిషేకం ॥

**శిక్షణ-ప్రేరణ :** శిశువు అనేక యోనులలో పరిభ్రమిస్తూ మానవ శరీరంలోకి వచ్చాడు. కనుక వాని మనసు మీద పాశవిక సంస్కారాల ఛాయ స్వాభావికంగా వుంటుంది. దానిని తొలగించడం అవసరం. పశు ప్రవృత్తి కలిగివుంటే మానవ శరీర విశేషం ఏముంటుంది? ఎవరి అంత:కరణలో మానవీయ ఆదర్శ భావనలు వుంటాయో వారినే స్వచ్ఛమైన మనుష్యులుగా చెప్పవచ్చు. ఇంద్రియ పరాయణత స్వార్థపరత్వం, భవిష్యత్తు గురించి ఆలోచించకపోవడం, అసంయనం మొదలయిన దోషాలను ప్రవృత్తులు అంటారు. ఇవి ఎక్కువగా వున్నవారిని సరపశువులు అంటారు. క్రొత్తగా జన్మించిన శిశువు నరపశువు కాకూడదు. వాని చిరసంచిత కుసంస్కారాలను దూరం చేయవలసిందే అందుకోసం సంస్కార మండపంలోకి ప్రవేశించడం తోటే బాలకుని అభిషేకించడం జరుగుతుంది.

**క్రియ-భావన:** అభిసించనం కోసం తయారుచేసిన కలశంలో ముఖ్యకలశ జలాన్ని లేదా గంగాజలాన్ని కలపాలి. మంత్రంతో పాటు బాలకుని, సంస్కారం చేయించే వారిపై మరియు ఉపకరణాల మీద కలశజలం చల్లాలి.

ఈశ్వర ప్రదత్తమైన లాభాన్ని పొందడానికి శిశురూపంలో అవతరించిన జీవాత్మకు అభినందనలు తెలపాలి. ఈశ్వరీయ ప్రణాళికకు అనరూపమైన శిశివులో బాధ్యతలను నిర్వర్తించే శక్తి ఉదయించడం కోసం శ్రేష్ఠ సంస్కారాలు మరియు సశక్తుల ప్రవాహంతో, వానిపై అనుదాన వృష్టి జరుగుతున్నది. ఇక్కడ వున్నవారందరూ తమ సంఘటిత భావాలతో ఈ ప్రక్రియను అత్యధిక ప్రాణవంతం చేస్తున్నారు. అని భావించాలి.

**ఓం ఆపో హిష్ఠా మయోభువః, తా న ఉ ఊర్జే దధాతన, మహే రణాయ చక్షసే। ఓం యో వః శివతమో రసః, తస్య భాజయతే హనః**

**ఉశతీరివ మాతరః। ఓం తస్మా౭ అరంగమామవో, యస్య క్షయాయ జిన్వథ। ఆపో జన యథా చ నః॥ - 36.14-16**

## ॥ మేఖలా బంధనం ॥

**శిక్షణ-ప్రేరణ :** సంస్కారం కోసం తయారుచేసిన మొలత్రాడు శిశువు నడుముకు కట్టాలి. దేనికైనా సంసిద్ధంగా వుండడానికి ప్రతీకగా కూడా దీనిని చెప్పవచ్చు. శారీరక అవసరాల దృష్ట్యా దీని ఉపయోగం ఏమీ లేకపోయినా భావనాత్మక దృష్టిలో చురుకుదనానికి, సమర్థతకు, సన్నద్ధతకు, కర్తవ్య పరాయణకు, స్ఫూర్తికి, కర్తవ్య పాలనకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ గుణాలు మనిషికి ప్రారంభిక గుణాలు, ఈ గుణాలు లోపిస్తే వాడు కాలయాపనలో, దీన-హీన స్థితిలో పడి అస్తవ్యస్త జీవితాన్ని జీవిస్తాడు. సోమరులు మరియు ప్రమాదకరమైన వ్యక్తులు తమ ప్రతిభను, శక్తిని దురుపయోగం చేసుకుంటూ వుంటారు. మెతక, నిస్సార స్వభావం మనిషిని ఒకచోట నిలకడగా వుండన్విదు. వారి పనులన్నీ అస్పష్టంగా, అసంపూర్ణంగా, అస్తవ్యస్తంగా వుంటాయి ఫలితంగా సత్పరిణామాలు ఆశాజనకంగా వుండవు.

ఆ దోషాల బీజాంకురం శిశువులో పడకూడదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని జాగరూకత మరియు సామర్థ్యానికి ప్రాతినిధ్యం వహించడం కోసం నామకరణ సంస్కారంలో యీ మొలత్రాడు కట్టడం జరుగుతుంది. సంరక్షకులు ఈ మొలత్రాడును చూసినప్పుడల్లా పిల్లవాడిని సోమరితనం, నిర్లక్ష్యం, దోష దుర్గుణాలకు దూరంగా వుంచడం కోసం ప్రాణాన్నైనా పణంగా పెట్టి ప్రయత్నిస్తాం అని స్మరించుకోవాలి. పిల్లవాడు పెద్దవాడయ్యే కొలది వాడి స్వభావంలో చురుకుదనం, శ్రమశీలత మరియు కార్యాలలో మానసికంగా లగ్నమయ్యే గుణాలు పెరుగుతూ వుండాలి. ఈ సంబంధంగా హాని లేదా ప్రయోజనం ఎదురవ్వవచ్చు. వాటిని కూడ సమయా సమయాలలో వివరిస్తూ నేర్పిస్తూ తెలియజేస్తూ వుండాలి.

**క్రియ-భావన:** మంత్రంతో పాటు శిశువు తండ్రి మొలత్రాడును శిశువు నడుముకు కట్టాలి. ఈ సంస్కారిత సూత్రంతో పాటు బాలకునిలో సమర్థత, జాగరూకత సంయమనం లాంటి సత్ప్రవృత్తులు స్థాపించబడుతున్నాయని భావించాలి.

**ఓం ఇయం దురుక్తం పరిబాధ మానా, వర్ణం పవిత్రం పునతీమ ఉ ఆగాత్। ప్రాణాపానాభ్యాం బలమాదధానా, స్వసాదేవీ సుభగా మేఖలేయమ్।** - పార. గృ.సూ. 2.2.8

## ॥ మధుప్రాశన ॥

**శిక్షణ-ప్రేరణ :** ఇందులో బాలకునినే నిర్ధారిత ఉపకరణంతో తేనెను నాకించడం జరుగుతుంది. తేనెను నాకించడంలో మధుర భాషణల శిక్షణ నిబిడీకృతమై వుంటుంది. సజ్జనులను గుర్తించడం యితరుల వాణి ద్వారా జరుగుతుంది. మధురము, నమ్రత, ప్రేమ, సభ్యతలతో నిండిన వాక్కు వినడంతోనే వినయాన్ని గుర్తించవచ్చు. ఈ గుణం ఆధారంగానే ఇతరుల స్నేహం, సద్భావము మరియు సహకారం ప్రాప్తిస్తుంది. మధుర భాషణలే వశీకరణ మంత్రం రంగు రూపం ఒకటే అయినా కోయిలను ప్రశంసించడం, కాకులను నిందించడం వాటి వాణిలో ఉన్న అంతరమే కారణం. వెండి, తెలుపు శుభ్రంగా వుంటాయి. ఇవి పవిత్రతకు నిర్వికారానికి ప్రతీకలు. పవిత్రత నిర్వికారంగా వున్న వాణి మధురంగా వుంటుంది. స్వార్థపరులు, ధూర్తుల లాగా వుండదు. అందువలననే తెలుపును ప్రతీకగా వాడడం జరుగుతుంది.

**క్రియ-భావన :** మంత్రోచ్ఛారణతో పాటు కొంచెం తేనెను నిర్ధారిత ఉపకరణంతో బాలకుని నాలుకకు రాయాలి. కుటుంబంలోని వృద్ధులు, పూజ్యులైన వారి చేత లేదా హాజరైనవారిలో చరిత్ర, నిష్ఠ కలిగిన పూజ్యుల చేత ఈ కార్యం నిర్వహించవచ్చు. అక్కడ హాజరైన వారందరి భావన సంయోగంతో బాలకుని నాలుకపై శుభమైన వారందరి భావన సంయోగంతో బాలకుని నాలుకపై శుభమైన, ప్రియమైన, హితకారణమైన, కళ్యాణకారకమైన వాక్కు స్థాపించబడుతున్నది. అని భావించాలి.

**ఓం ప్రతే దదామి మదునో ఘృతస్య, వేదం సవిత్రా ప్రసూతం మఘోనామ్। ఆయుష్మాన్ గుప్తో దేవతాభిః శతం జీవ శరదో లోకే అస్మిన్।** - ఆ.శ్వ.గృ.సూ. 1.15.1

# ॥ సూర్యనమస్కారం ॥

**శిక్షణ–ప్రేరణ:** సూర్యుడు గతిశీలతకు, తేజస్సు, ప్రకాశం మరియు ఉష్ణానికి ప్రతీక. సూర్య కిరణాలు యీ విశ్వంలో జీవన సంచారం చేస్తాయి. బాలకునిలో కూడ ఈ గుణాలు వికసించాలి. సూర్యుడు నిరంతరం తిరుగుతూనే ఉంటాడు. అతనికి విశ్రాంతి అవసరం లేదు. తన కర్తవ్యం నుండి ఒక క్షణం కూడా విముఖుడు కాడు. హడావిడి, తొందరపాటు ప్రదర్శించడు ఏ కర్తవ్యాన్నయితే నిర్ధారించుకున్నాడో దాని మీద ధృఢంగా, సక్రమంగా నిర్వర్తిస్తుంటాడు. మనిషి క్రియా పద్ధతి కూడ ఇలాగే వుండాలి. ఎన్నుకున్న మార్గంలోను, కార్యక్రమంలోను సోమరితనంగా వ్యవహరించకూడదు. భయపడి పిరికితనంతో హడావిడి తొందరపాటు ప్రదర్శించకూడదు. ధైర్యం, స్థిరత్వం, ధృఢ నిశ్చయంతో నిరంతరం ముందుకు సాగాలి. సూర్య దర్శనంతో బాలకునికి భావి జీవనంలో సోమరితనం మెతకదనం నిస్సారము కలగకూడదనే ప్రేరణ ఇవ్వబడుతుంది. శ్రద్ధ, పరిశ్రమ ద్వారా మాత్రమే ఏదైనా సాధించగలం. ఆ రీతి, నీతిని అనుసరించే ప్రేరణ కోసం ఈ సూర్యదర్శనం చేయించడం జరుగుతుంది. సంరక్షకులు శిశువుయొక్క మనస్సు – మస్తిష్కము పూర్తి వికాసం కోసం ఉత్తమ ప్రేరణను, సాధనను శిశువుకు ప్రదానం చేస్తుండాలి.

**క్రియ–భావన :** సూర్యుడిని చూడగలిగే స్థితి వుంటే తల్లిశిశువును బయటకు తీసుకువెళ్ళి సూర్యదర్శనం చేయించాలి. సూర్యదేవునికి నమస్కారం చేయాలి. ఏకారణం చేతనైనా సంస్కార సమయంలో సూర్యుడు కనిపించక పోతే ధ్యానపూర్వకంగా నమస్కారం చేయాలి. తల్లి తన స్నేహ భావంతో బాలకునిలో తేజస్సు పట్ల ఆకర్షణ, తేజో జీవనం పట్ల సహజమైన అనురాగం ఉదయిస్తున్నదని భావన చేయాలి. దానిని అందరూ కలిసి స్థిరంగా వుంచి పెంపొందించాలి.

**ఓం తచ్చక్షుర్దేవహితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్।**
**పశ్యేమ శరదః శతమ్, జీవేమ శరదః శత ౘ (గ్వం),**
**శృణుయామ శరదః శతమ్, ప్ర బ్రవామ శరదః**
**శతమదీనాః స్యామ శరదః శతం, భూయశ్చ శరదః శతాత్॥** - 36.24

## ॥ భూమిపూజ - స్పర్శ ॥

**శిక్షణ–ప్రేరణ :** సూతక సమయంలో బాలకుని భూమి మీద పడుకోబెట్టరు. నామకరణం అయిన తరువాత భూమి మీద పడకోబెట్టాలి. దానికి ముందు భూమి పూజ చేయాలి. అలా పూజించిన భూమి మీద మొట్టమొదటి సారి పడుకోబెట్టాలి. భూమిని శుభ్రపరచి దానిని అక్షతలు, పుష్పాలు, గంధం, ధూపం మొదలయిన వాటితో పూజ చేయాలి. భూమిని కేవలం మట్టిగా భావించక దేవభూమి, జన్మభూమి, ధర్తీమాత, భారతమాత, అని భావించి ఎల్లప్పుడూ శ్రద్ధా భక్తులు కలిగివుండాలి. విశ్వమాత, ప్రాణిమాత, భారతమాత, ధర్తీమాతకు శరీరానికి జన్మనిచ్చే తల్లితో సమానంగా సన్మానం జరగాలి. జన్మనిచ్చిన తల్లి తరహాలోనే మాతృభూమి, విశ్వ వసుధ రక్షణ కోసం ఎవరు ఎంత త్యాగము, ప్రయత్నము చేయగలరో అంతవరకు చేయాలి.

దేశభక్తి అంటే సమాజ సేవ. దేశవాసుల కోసం, సాటివారి కోసం స్నేహితుల కోసం కొన్ని కార్యాలు చేపట్టాలి. సొంత పొట్ట నింపుకోవడం, వ్యక్తిగత సౌకర్యాలు, వున్నతికోసం ప్రాకులాడే ప్రవృత్తి ఎంతో నీచమైనది. శ్రేష్ఠమైన వ్యక్తులు తమ అంతరంగిక గొప్పతనాన్ని కేవలం యింటివరకే పరిమితం చేయరు. దానిని నాలుగు చెరగుల వ్యాపింపజేసుకుంటారు. సుదూర వ్యక్తులు కూడ బంధుబాంధవులుగా కనిపిస్తారు. అంతేగాక వసుధైక కుటుంబకం అనే నిష్ఠను పాటిస్తారు. ఇలాంటి దేశభక్తులైన వ్యక్తులు సమాజసేవ, లోకమంగళ కార్యాలను తమ స్వలాభం, స్వార్థం కంటే ఎక్కువగా భావిస్తారు. వారి కీర్తి ప్రతిష్టల గాథలు ఈ సంసారంలో సురక్షితంగా వుంటాయి. భూమి స్పర్శతో బాలకునికి యివ్వబడుతుంది.

ధర్తీమాత క్షమాగుణం ఎంతో ప్రసిద్ధం. అది అందరి భారాన్ని మోస్తుంది. తన ఛాతిలో అన్నము, ఫలాలు, ఖనిజాలు మొదలైనవి వివిధ రకాల పదార్థాలను సృష్టించి ప్రాణులను పాలిస్తుంది. ప్రజలు తమ మలమూత్రాలతో దానిని మురికి చేస్తారు. అయినా కోపగించుకోకుండా ఎంతో సహనం పాటిస్తుంది. తన అధికాంశ భాగమైన జలం యొక్క శీతలత్వంతో నిండి వుంటుంది. విశాల సంపదకు స్వామిని అయివుండీ ఎలాంటి గర్వాన్ని ప్రదర్శించదు శ్రమించేవారికి ఉదార పూర్వకంగా తన సంపదను

కానుకగా యిస్తుంది. తన మొత్తం సంతానాన్ని ఒడిలోకి తీసుకొని తన – నిశ్చిత రీతి, నీతికి అనుగుణంగా గతిశీలమవుతుంది. లోపలి అగ్నిని లోపలే దాచి వుంచుతుంది. బయటకు చల్లగా వుంటుంది. భూమి నుండి ఆహారాన్ని గ్రహించి మొక్కలు పెరుగుతాయి. కాని తోటమాలి వాటిని సరియైన దిశలో వృద్ధిపరచడానికి భూమిని చదును చేయడంతోపాటు దున్నడం, చెక్కడం లాంటి పనులు చేస్తుంటాడు. మాతృభూమి వరాలతో బాలకుని వికాసం కోసం సంరక్షకులలో కూడ మాలి లాంటి ప్రేరణలు పొందాలి.

**క్రియ–భావన :** శిశువు తల్లిదండ్రులు కుంకం, అక్షతలు, పుష్పాలు, గంధం మొదలైనవి చేతిలోకి తీసుకొని మంత్రంతో పాటు భూమిపూజ చేయాలి. ధర్తీమాత యీ క్షేత్రంలో బాలకుని హితం కోసం “శ్రేష్ఠ సంస్కారాలను ఘనీభూతం చేయుగాక” అని ప్రార్థిస్తూ ఆమె ఆవాహనము, పూజలతో ఆ పుణ్యప్రక్రియకు చలనము కలుగుతున్నది అని భావన చేయాలి. మంత్రం పూర్తయిన తరువాత పూజా సామాగ్రిని భూమిపై సమర్పించాలి.

**ఓం మహీ ద్యౌం పృథివీ చ న ఉ , ఇమం యజ్ఞం**
**మిమిక్షితామ్ । పిపృతాం నో భరీమభిః॥**
**ఓం పృథివ్యై నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**పూజయామి, ధ్యాయామి।** -8.32

**స్పర్శక్రియ–భావన :** తల్లి శిశువును మంత్రంతో పాటు పూజింపబడిన భూమిపై పడుకోబెట్టాలి. అందరూ చేతులు జోడించి తల్లి ఏ విధంగా తన ఒడిలో బాలకునికి తన పులకితమైన స్నేహంతో తెలిసి, తెలియని శ్రేష్ఠ ప్రవృత్తులను, అధిక సంతోషాన్ని యిస్తుందో అదే విధంగా వసుంధరా మాత ఈ బాలకుని తన ముద్దు బిడ్డగా ఒడిలోకి తీసుకొని ధన్యుడిని చేస్తున్నది. అని భావన చేయాలి.

**ఓం స్యోనా పృథివి నో, భవానృక్షరా నివేశనీ।**
**యచ్ఛా నః శర్మ సప్రథాః । అప నః శోశుచదఘమ్।** - 35.21

## ॥ నామఘోషణ ॥

**శిక్షణ–ప్రేరణ :** మనిషి పేరుమీద ఆధారపడి చిన్న చిన్న అనుభూతులు కలుగుతాయనేది ఒక మనో వైజ్ఞానిక సత్యము. దొంగరాముడు, మురికి రాముడు, చెత్తరాముడు, రావణుడు, కీచకుడు మొదలైన పేర్లు పెడితే వారిలో హీనత్వ భావాలే జాగృతమవుతాయి. పేర్లు సార్థకం చేసుకోవాలనే తపన, అభిలాష అందరిలోను వుంటుంది. పిలిచే వారు కూడ ఎదుటివారి పేరునుబట్టి వారి వ్యక్తిత్వాన్ని ఎంతో గొప్పగా అంచనా వేసుకుంటారు. కాబట్టి పేరుకు అత్యంత గొప్పదనం వుంది. దానిని సుందరమైనదిగానే ఎన్నుకోవాలి.

బాలకుని పేరు పెట్టేటపుడు ఈ క్రింది విషయాలను గుర్తుంచుకోవాలి.

1. సత్యప్రకాశ్, ధర్మవీర్, మృత్యుంజయుడు, విజయకుమార్, తేజసింహ్, శూరసింహ, జ్ఞానప్రకాశ్ మొదలైన గుణవాచక నామాలను పెట్టవచ్చు ఇదే విధంగా బాలిక పేర్లు దయ, క్షమ, ప్రభ, కరుణ, ప్రేమవతి, సుశీల, మాయ శాంతి, సత్యవతి, ప్రతిభ, విద్య మొదలయినవి పెట్టవచ్చు.
2. మహాపురుషులు, దేవతల పేర్లమీద కూడ పిల్లల పేర్లు పెట్టవచ్చు. ఉదా: రామ అవతార్, కృష్ణచంద్ర, శివకుమార్, గణేష్ సవితానందన్ విష్ణుప్రసాద్, లక్ష్మణ్, భరత్, యాజ్ఞవల్క్య, పరాశరుడు, సుభాష్, రవీంద్ర, బుద్ధ, మహావీర్, హరిశ్చంద్ర, దధీచి మొదలైనవి. ఆడపిల్లలకు కౌసల్య, సుమిత్ర, దేవకి, పార్వతి, దమయంతి, ప్రజ్ఞావతి, లక్ష్మి, కమల, సరస్వతి, గాయత్రి, మదాలస, సీత, ఊర్మిళ, అనసూయ మొదలైనవి.
3. ప్రాకృతిక శక్తుల మీద ఆధారపడి కూడ పేర్లు నిర్ణయించవచ్చు. ఉదా: రజనీకాంత్, అరుణకుమార్, రత్నాకర్, హిమాచల్, ధనశ్యాం, వసంతుడు, హేమంత్, కమల్, గులాబ్, చందన్ మొ. ఆడపిల్లలకు ఉష, రజని, సరిత, మధు, గంగ, యమున, త్రివేణి, వసుంధర, సుష్మ మొదలైనవి.

మగపిల్లలు, ఆడపిల్లలు పేర్లతో ఒక పెద్ద లిస్టు తయారు చేయవచ్చు. వాటినుండి ఉత్సాహవర్ధకమైన, సౌమ్యమైన, ప్రేరణాప్రదమైన పేర్లను ఎన్నుకోవచ్చు. సమయా సమయాలలో బాలకునికి పేర్లు గురించి, ఆ పేరు గుణగణాల గురించి చెబుతూ

అతనిలో కూడ అలాంటి గుణాలు, ప్రేరణలు ఉదయించేలా చూడాలి.

**క్రియ-భావన :** మంత్రోచ్ఛారణతో పేరు వ్రాయబడ్డ పళ్ళెము పై నుండి వస్త్రాన్ని తొలగించాలి. అందరికీ చూపించాలి. ఈ కార్యాన్ని పురోహితుడు గాని మరే గౌరవనీయ వ్యక్తిగాని చేయాలి. ఘోషించబడిన ఈ నామము అలాంటి వ్యక్తిత్వానికి ప్రతీక అవుతుందని, అందరి గౌరవాన్ని పెంచుతుందని భావించాలి.

**ఓం మేధాం తే దేవః సవితా మేధాం దేవీ సరస్వతీ।**
**మేధాం తే అశ్వినౌ దేవావాధత్తాం పుష్కర స్త్రజౌ॥ - అశ్వ.గృ.ఓసూ.1.15.2**

మంత్రం పూర్తయిన తరువాత అందరికీ చూపించాలి. మూడు నినాదాలు చేయాలి.

**పురోహితుడు అందరూ**

1. శిశువు - చిరంజీవి కావాలి (మూడుసార్లు)
2. శిశువు - ధర్మశీలుడు కావాలి (మూడుసార్లు)
3. శిశువు - ప్రగతిశీలుడు కావాలి (మూడుసార్లు)

## ॥ పరస్పర పరివర్తనం ॥

**శిక్షణ-ప్రేరణ :** తల్లి తన రక్తమాంసాలతో గర్భస్థ శిశువు శరీర నిర్మాణాన్ని చేస్తుంది. తన తెల్లని రక్తమైన పాలను యిచ్చి పోషిస్తుంది. అందువలన ఈ ఉత్పాదనలో ఆమె పాత్ర అధికము. బాలకుడు తల్లి సమీపంలోనే ఎక్కువగా వుంటాడు. అనేది నిజం అయితే తల్లి ఒక్కటే బాలకుని సర్వాంగ వికాసం కోసం కావలసిన సామర్థ్యం కలిగివుండదు. ఆహారము, చికిత్స, శిక్షణ, సంస్కారము, ఆటపాటలు మొదలయిన బాధ్యతలలో కుటుంబంలోని యితరులకు కూడ సమానంగా భాగం వుంటుంది. ఈ పరివర్తన క్రియ ద్వారా యింటిలోని సభ్యులందరూ క్రమంగా బాలకుని తమ ఒడిలోకి తీసుకుంటారు. ఈ బాలకుని ఆరోగ్య వికాసంలో అందరూ శక్తివంచన లేకుండా యోగదానం చేస్తామని భావన చేయాలి. తల్లి తరువాత తండ్రి మీద అధిక బాధ్యత వుంటుంది. యింటిలోని యితర సభ్యులు కూడ యీ బాధ్యత నుండి తప్పించుకోలేరు. ఆస్తిలో భాగస్వామ్యం తరహాలో యింటిలోని సభ్యులందరూ బాలకుని సమాన యోగదానాన్ని యివ్వాలి.

**క్రియ-భావన :** మంత్రోచ్చారణ ప్రారంభం కాగానే తల్లి శిశువును తండ్రి ఒడిలోకి యివ్వాలి. తండ్రి యితర పరిజనులకు యివ్వాలి. శిశువు అందరి చేతులలోకి వెళుతూ స్నేహాన్ని, మరిపాలను, లాలను పొందుతూ మరలా తల్లి దగ్గరకు చేరాలి. బాలకుడు అందరి స్నేహానికి పాత్రుడవుతున్నాడు. అందరి స్నేహానురాగాలకు, అనుదానాలకు అధికారి అవుతున్నాడు అని భావన చేయాలి.

**ఓం అథ సుమంగళ నాయాన ॐ (గ్వం) హ్వాయతి, బహుకార**
**శ్రేయస్కర భూయస్కరేతి య ఉ ఏవ వన్నామాభవతి,**
**కల్యాణమేవైతన్మానుష్యై వాచో వదతి॥**

## ॥ లోకదర్శనం ॥

**శిక్షణ-ప్రేరణ :** ఎవరైనా వయోవృద్ధుడైన వ్యక్తి శిశువును ఒడిలోకి తీసుకొని బయటకు వెళ్ళి ప్రపంచాన్ని, వాతావరణాన్ని చూపాలి. బాలకుడు యింటిలోనే కూపస్థ మండూకంలా వుండకూడదు. జగతి విస్తృత ప్రాంగణంలో కూడ గతిశీలుడు కావాలి. ప్రకృతి ఒడిలో వుండాలి. విశాల వాతావరణంలో పెరగాలి. ఇందుకోసం బయటి వాతావరణంలో తిప్పడం జరుగుతుంది. వినోదం, క్రీడలు జ్ఞాన సంవర్ధనం ద్వారా సర్వాంగ వికాస ద్వారాలు తెరువబడాతాయి. ఈ సంసారం విరాట్ బ్రహ్మ. దీనిని ప్రత్యక్ష పరమేశ్వరుడుగా తెలుసుకోవాలి. రాముడు కౌసల్య, కృష్ణుడు, యశోద మరియు అర్జునునకు విశ్వరూపాన్ని చూపిస్తూ విశ్వబ్రహ్మాండాన్ని సాక్షాత్కరించపచేశారు. వారు ఈ జగత్తును ఈశ్వరుని విశాల శక్తి రూపంలో చూశారు. అందువలన బాలకుడు ఈశ్వరుని దర్శించాడని భావించాలి.

**క్రియ-భావన :** మంత్రోచ్చారణతో పాటు నియుక్త శిశువును బయటకు తీసుకువెళ్ళి విభిన్న దృశ్యాలను చూపించి తీసుకొని రావాలి. బాలకుడు ఈ విరాట్ విశ్వాన్ని సరియైన దృష్టితో చూసే, అర్థం చేసుకునే, ప్రేరణ పొందే శక్తి, దేవ అనుగ్రహం సద్భావనల సహయోగము పొందుతున్నాడని అందరూ భావన చేయాలి.

**ఓం హిరణ్య గర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేకఉ ఆసీత్।**
**స దాధార పృథివీం ద్యాముతే మాం, కస్మై దేవాయ హవిషా విధేమ॥-13.4**

దీని తరువాత అగ్నిస్థాపన నుండి గాయత్రీ మంత్ర ఆహుతుల వరకు కార్యక్రమం పూర్తి చేయాలి. తరువాత విశేష ఆహుతులు సమర్పించాలి.

## ॥ విశేష ఆహుతులు ॥

**క్రియ-భావన :** హవన సామాగ్రితో పాటు నిర్ధారిత తీపి పదార్థాన్ని కలిపి క్రింది మంత్రంతో అయిదు ఆహుతులు యివ్వాలి. విశేష ఉద్దేశ్యం కోసం విశేష వాతావరణ నిర్మాణం జరుగుతున్నదని భావించాలి.

**ఓం భూర్భువః స్వః। అగ్నిఋషిః పవమానః**
**పాంచజన్యః పురోహితః । తమీమహే మహాగయం**
**స్వాహా । ఇదం అగ్నయే పవమానాయ ఇదం న మమ॥** ఋ. 9.66.20

## ॥ బాలప్రబోధం ॥

**శిక్షణ-ప్రేరణ :** శిశువు వికాసం కోసం స్నేహము మురిపెము - లాలన ఎంత అవసరమో సమయానుకూలంగా ఉద్బోధన కూడా అంతే అవసరం అయితే బాలకుడు ఏమని అర్థం చేసుకుంటాడు? అని ఆలోచించవద్దు. ఇది ఒక భ్రాంతి మాత్రమే అర్థం చేసుకోవడానికి, అర్థం అయ్యేలా చేయడానికి భాష కూడా ఒక మార్గం. కాని అదే అన్నీ చేయదు. స్నేహము - స్పందన మరియు విచార తరంగాల ఆధారంతో మనిషి అత్యంత లోతుగా విషయాన్ని అర్థం చేసుకుంటాడు. భాషకూడా దీనినే స్పష్టం చేస్తుంది. బాలకుడు భాషను అర్థం చేసుకోలేదు. అయినా కూడ మూల స్పందనలకు ప్రతిగా సంవేదనా శీలుడవుతాడు. మన మనోరంజనము లేదా చిర చిరల ప్రతిక్రియా స్వరూపంతో అసభ్యమైన, నేర్పులేని వార్తాలాపాన్ని చేయకూడదు. బాలకుడిని ఉద్దేశించి ప్రభోదించే శుభారంభం ఈ సంస్కార సమయంలో చేయడం జరుగుతుంది. దీని ద్వారా విచారశీలురు, హితైషుల ద్వారా ముందుకు సాగాలి.

**క్రియ-భావన :** ఆచార్యుడు బాలకుని ఒడిలోకి తీసుకోవాలి. బాలకుని చెవిలో ఈ క్రింది మంత్రాన్ని చెప్పాలి. శిశువు భావ, భాషణలను హృదయంగమం చేసుకుంటున్నాడని, శ్రేష్ఠమైన, సార్థకమైన జీవన దృష్టిని ప్రాప్తించుకుంటున్నాడని భావన చేయాలి.

**ఓ శుద్ధోఽ సి బుదోఽ సి నిరంజనోఽ సి,**
**సంసారమాయా పరివర్జితోఽ సి।**
**సంసార మాయాం త్య జ మోహ నిద్రాం,**
**త్వాం సద్‌గురు ః శిక్షయతీతి సూత్రమ్‌॥**

ప్రబోధం తరువాత పూర్ణాహుతి మొదలైన శేష కార్యాలను పూర్తి చేయాలి. విసర్జనకు ముందు ఆచార్యుడు శిశువు మరియు సంరక్షకులకు పుష్పాలు అక్షతలు, తిలకంతో ఆశీర్వాదం యివ్వాలి. మంగళ మంత్రాలతో అందరూ పుష్పాక్షతల వృష్టితో ఆశీర్వాదం యివ్వాలి.

## ॥ ఆశీర్వచనం ॥

ఆచార్యుడు బాలకునికి, సంరక్షకులకు ఆశీర్వాదం యివ్వాలి. ఈ క్రింది మంత్రంతో పాటు యితర ఆశీర్వచన మంత్రాలతో ఆశీర్వచనం యివ్వాలి.

**హే బాలక్‌! త్వమాయుస్మాన్‌ వర్చశ్వీ,తేజస్వీ శ్రీమాన్‌ భూయాః।**

***

# 3. అన్నప్రాశన సంస్కారము

బాలకుడు పాలు మొదలైన ద్రవ పదార్థములు కాక అన్నం తినే స్థితికి ఎదిగినప్పుడు, ఆ శుభారంభాన్ని యజ్ఞీయ వాతావరణంలో ధర్మానుష్ఠానంగా చేయాలి. ఈ ప్రక్రియనే అన్న ప్రాశన సంస్కారం అంటారు. బాలకునికి దంతాలు రావడం అతడు ద్రవ పదార్థాలే కాక ఘన పదార్థాల వినియోగానికి పాత్రుడయ్యాడు అనడానికి సంకేతం. తదనుసారంగా అన్నప్రాశనము 6వ నెలలో చేయడం జరుగుతుంది.

శరీరంతో అన్నానికి చాలా లోతైన సంబంధం వుంది. మనుషులు ప్రాణులు తమ అధికాంశ సమయము, సాధన ఆహార వ్యవస్థలకే ఖర్చు చేస్తారు. అన్న మహత్యం తెలుసుకొని, దానిని సుసంస్కార యుక్తంగా తీసుకొనే ప్రయత్నం చేయాలి. అన్నప్రాశన సంస్కారంలో యిదే జరుగుతుంది. శుభారంభం అనేది సగం విషయంతో సమానం. కాబట్టి బాలకుని అన్నాహార క్రమాన్ని శ్రేష్టమైన సంస్కార వాతావరణంలో చేయడం మంచిది.

యుజుర్వేదం 40వ అధ్యాయం మొదటి మంత్రం **"తేన త్యక్తేన భుంజీథా"** (త్యాగంతో భోగం చేయడం) అని నిర్దేశిస్తున్నది. మన పరంపర కూడా అదే. పళ్ళెంలో భోజనం రాగానే చీమలు, కాకులు మొదలైన వాటి కోసం కొంతభాగాన్ని తీసి పంచబలి చేస్తారు. భోజనం ఈశ్వరునికి సమర్పించి లేదా అగ్నిలో ఆహుతి సమర్పించిన తర్వాతే తినడం జరుగుతుంది. హోలి యజ్ఞంలో సమర్పిస్తారు. అప్పుడే దానిని తినే అధికారం లభిస్తుంది. రైతులు నూర్పిడులు అయిన తరువాత అన్నరాశి తయారయినపుడు ముందుగా దానిలో నుండి కొంత భాగాన్ని ధర్మ కార్యాల కోసం తీస్తాడు. తరువాతనే యింటికి తీసుకెళతారు. త్యాగ సంస్కారంతో పాటు అన్నాన్ని ప్రయోగించే దృష్టితోనే ధర్మఘటాన్ని, అన్న ఘటాన్ని స్థాపించే పరిపాటి వున్నది. భోజనానికి ముందు బలివైశ్య దేవ ప్రక్రియ కూడ అన్నానికి యజ్ఞీయ సంస్కారం యివ్వడం కోసమే ఉద్దేశింపబడింది.

**విశేష వ్యవస్థ :** యజ్ఞము, దేవపూజ వ్యవస్థతో పాటు అన్నప్రాశన కోసం యీ క్రింది వ్యవస్థను విశేష రూపంలో ఏర్పాటు చేసుకోవాలి.

అన్నప్రాశన కోసం ఉపయోగించడానికి గిన్నె, తినిపించడానికి చెంచా (వీలయితే వెండివి)

ఇతర పాత్రలో చేసిన మృష్టాన్నము, చెక్కర, నెయ్యి, తులసిదళము మరియు గంగా జలము. ఈ అయిదు వస్తువులు తయారుగా వుంచుకోవాలి.

**విశేష కర్మకాండ :** నిర్ధారిత క్రమంలో మంగళాచరణం నుండి రక్షావిధానం వరకు కర్మకాండ పూర్తి చేయాలి. తరువాత విశేష కర్మకాండ చేయాలి. వాటిలో 1. పాత్ర పూజ 2. అన్న సంస్కారము 3. విశేష ఆహుతులు మరియు 4. క్షీర ప్రాశనం కలసి వుంటాయి

## ॥ పాత్రపూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** పాత్ర అనేది పాత్రతకు ప్రతీక. ఈశ్వరీయ అనుదానము లేదా లౌకిక విజయము పొందాలంటే దానికి కావలసిన పాత్రతను సంపాదించుకోవాలి. ఇందువలననే పాత్ర పూజనీయమైనది. సంస్కారయుక్తమైన

ఆహారాన్ని కుసంస్కార యుక్తమైన పాత్రలో ఉంచలేము. మందులను సామాన్య పాత్రలలో వుంచరు. వాటిని యంత్రాలలో స్టెరిలైజ్ చేస్తారు. సంస్కారయుక్తమైన అన్నం కోసం పాత్రను సంస్కారయుక్తంగా చేయడం కోసం ఈ పాత్ర పూజన కృత్యం చేయబడుతుంది.

తినిపించడానికి సాధ్యమైనంతవరకు వెండి ఉపకరణాన్ని తీసుకోవాలి. వెండి నిర్వికారానికి ప్రతీక. త్వరగా వికారగ్రస్తం కాదు. అలాంటి పాత్రలతోనే బాలకునికి ఆహారాన్ని యివ్వాలి.

**క్రియ-భావన :** మంత్రోచ్చరణతో పాటు పాత్రల మీద చందనము, కుంకుమతో స్వస్తిక్ వేయాలి. పుష్పాక్షతలతో పూజ చేయాలి.

పవిత్ర వాతావరణ ప్రభావంతో ఆ పాత్రలో దివ్యత్వ స్థాపన జరుగుతున్నదని, దానిలో బాలకుని కోసం ఉంచబోయే అన్నాన్ని, అది దివ్యాత్వాన్ని ప్రసాదించి రక్షిస్తుందని భావించాలి.

**ఓం హిరణ్మయేన పాత్రేణ, సత్యస్యాపిహితం ముఖమ్।**
**తత్త్వం పూషన్నపావృణు, సత్యధర్మాయ దృష్టయే ॥** - ఈశ.ఉ.15

## ॥ అన్న సంస్కారము ॥

**శిక్షణ-ప్రేరణ :** శిశువును ద్రవ పదార్థాల నుండి ఖాద్య పదార్థాలకు తెచ్చేటపుడు లేహ్య పరమాన్నాన్ని యివ్వడం జరుగుతుంది. ఇది ద్రవ మరియు ఘన పదార్థానికి మధ్య స్థితిలో వుంటుంది. అంటే అతని వయసును, అరుగుదల శక్తిని మరియు అవశ్యకతను దృష్టిలో వుంచుకొని ఈ పదార్థాన్ని తయారు చేయాలి. ఇష్టం వచ్చినప్పుడల్లా తినిపించడం మంచిది కాదు.

ఈ పరమాన్నంతో పాటు తేనె లేదా చెక్కర, నెయ్యి, తులశీదళం, గంగా జలం కలపాలి. ఇవన్నీ పుష్టికరము, రోగనాశకము మరియు పవిత్ర ఆధ్యాత్మిక గుణ సంవర్థకాలు పరమాన్నము సమతుల్య ఆహారానికి, చెక్కర మధురతకు నెయ్యి స్నేహానికి, తులసి వికార నాశనానికి, గంగాజలం పవిత్రతకు ప్రతీకలు ఆహారంలో అన్నిసుసంస్కారాలను జాగృతం చేయాలి. మంత్రోచ్చారణతో పాటు పాత్రలో అన్ని వస్తువులను కలపాలి. భోజనం వండి తయారు చేసే సమయంలో అందులో

సద్భావనలు, సద్విచారాలు మరియు శ్రేష్ఠ సంకల్పాలను మిళితం చేయాలి. అన్న, జలాలలో భావన అధిగ్రహణమే శక్తి అవుతుంది. ఇందువలననే భోజనం వండేటపుడు, వడ్డించేటపుడు మనసును ప్రసన్నంగా వుంచుకోవాలి. ఈశ్వరునికి ప్రతిగా సమర్పణ భావాన్ని కలిగివుండాలి.

అవసరాన్ని బట్టి ముఖ్యపాత్ర నుండి అన్ని వస్తువులను తియ్యాలి. మన అవసరాన్ని బట్టే పదార్ధాలను తీసుకోవాలి. అనేది దీని భావన. అధికంగా తీసుకున్నా లేదా పారవేసినా దానిని తిరస్కరించినట్లవుతుంది. అంతేగాక మళ్ళీ తినడానికి ఉదర సమతుల్యత దెబ్బతింటుంది. ఈ రెండు స్థితులకు దూరంగా వుండి అవసరమైన ఆహారాన్ని భోజన ప్రసాద రూపంలో తీసుకోవాలి, త్రాగాలి.

**క్రియ-భావన :** ఈ క్రింది మంత్ర పఠనంతో పాటు అన్న ప్రాశన కోసం వుంచిన పాత్రలో పై అయిదు వస్తువులను ఒక్కొక్కటిగా కలపాలి. ముందుగా మొదటి మంత్రంతో పరమాన్నం వేయాలి. అయిదే ఆహుతులు సమర్పించిన తరువాత శిశు వుకు తినిపించడానికి కొంచెం మిగిలేలా తీసుకోవాలి. ఈ అన్నము దివ్య సంస్కారాలను గ్రహించి బాలకునిలో వాటిని స్థాపించబోవుచున్నది అని భావన చేయాలి.

**ఓం పయః పృథివ్యాం పయ ఉ ఓషధీషు, పయో దివ్యన్తరిక్షే**
**పయోధాః । పయస్వతీః ప్రదిశః సన్తు మహ్యమ్ ॥** - యజు 18.36

తరువాత క్రింది మంత్రంతో కొద్దిగా చక్కెర కలపాలి. ఈ చక్కెర / తేనె ఆహారాన్ని రుచికరంగా తయారుచేయడంతో పాటు దానితో మధుర సంస్కారాన్ని ఉత్పన్నం చేస్తుంది. దీనితో శిశువు ఆచరణ, వాణి, వ్యవహారాల మొత్తములో మధురత పెరుగుతుందని భావన చేయాలి.

**ఓం మధువాతా ఋతాయతే, మధుక్షరన్తి సిన్ధవః మాధ్వీర్నః**
**సన్త్వోషధీః । ఓం మధు నక్తముతోషసో, మధుమత్పార్థివ**
**ఆ (గ్వం) రజః। మధు ద్యౌరస్తు నః పితా । ఓం మధుమాన్నో వనస్పతిః**
**మధుమాం ఉ అస్తు సూర్యః। మాధ్వీర్గావో భవన్తునః।** - 13.27-29

పాత్రలో కాస్త నెయ్యి వేసి ఈ క్రింది మంత్రంతో పాటు కలపాలి. ఈ నెయ్యి బాలకునిలోని శుష్కతను నివారించి వాని జీవితంలో స్నేహం, స్నిగ్ధత, సరసతలను సంచరింపజేస్తుంది.

**ఓం ఘృతం ఘృత పావానః పిబత వసాం వసాపావానః।**
**పిబతాన్తరిక్షస్య హవిరసి స్వాహా। దిశం ప్రదిశ౨ ఆదిశో విదిశ౨**
**ఉద్దిశో దిగ్భ్య ః స్వాహా॥** - 6.19

ఈ క్రింది మంత్రంతో పాటు తులసీదళ తుంపులు వేయాలి. ఈ ఔషధము శారీరకంగానే గాక అధిదైవిక, ఆధ్యాత్మిక రోగాలను కూడ శమింపజేసే శక్తి కలిగినది. ఇది తనలాగే ఈశ్వరునికి సమర్పితమయ్యే సంస్కారాన్ని బాలకునికి ప్రసాదిస్తుంది.

**ఓం యా ఔషధీః పూర్వా జాతా, దేవేభ్యస్త్రియుగం పురా। మనై ను**
**బభ్రూణామహ ౘ (గ్వం), శతం ధామాని సప్తచ। - 12.75**

గంగాజలం చుక్కలు ఈ క్రింది మంత్రంతో పాత్రలో వేసి కలపాలి. పతిత పావని గంగామాత అన్నం యొక్క పాప ప్రవృత్తులను నాశనం చేసి అందులో పుణ్య సంవర్ధన సంస్కారాలను ఉదయింపజేస్తున్నది. ఈ విభిన్న వస్తువులు ఒకటిగా ఎలా అయ్యాయో, అదే ప్రకారం భిన్న భిన్న శ్రేష్ఠ సంస్కారాలు బాలకునికి ఒక సమగ్ర శ్రేష్ఠ వ్యక్తిత్వాన్ని ప్రసాదిస్తున్నదని భావన చేయాలి.

**ఓం పంచ నద్యః సరస్వతీమ్, అపి యన్తి సస్త్రోతసః। సరస్వతీ తు**
**పంచథా, సో దేశే౨ భవత్సరిత్ ॥** - 34.11

అన్ని పదార్థాలను కలిపి ఆ మిశ్రమాన్ని పూజా వేదికముందు సంస్కరణ కోసం వుంచాలి. తరువాత అగ్ని స్థానం నుండి గాయత్రీ మంత్ర ఆహుతులు వరకు కర్మకాండ పూర్తి చేయాలి.

## ॥ విశేష ఆహుతులు ॥

గాయత్రీ మంత్ర ఆహుతులు పూర్తయిన తరువాత ముందుగా తయారు చేసుకున్న పరమాన్నంతో అయిదు విశేష ఆహుతులు క్రింది మంత్రంతో సమర్పించాలి. ఈ ఆహారము ఈ ప్రకారముగా యజ్ఞ భగవానుని ప్రసాదంగా మారుతున్నది అని భావన చేయాలి.

**ఓం దేవీం వాచమజనయన్త దేవాం. తాం విశ్వరూపాః। పశవో**
**వదన్తి। సా నో మన్ద్రేష మూర్జం దుహానా, ధేనుర్వాగస్మానుప**
**సుస్టుతైతు స్వాహా! ఇదం వాచే ఇదం న మమ॥** - ఋ 8.100.11

## ॥ అన్నప్రాశన ॥

ఆహుతులు పూర్తయిన తరువాత పిల్లవానికి మిగిలిన దానితో అన్నప్రసాన చేయించాలి.

**శిక్షణ–ప్రేరణ : యథా అన్న్ – తథా మన్** అనే వ్యక్తి సర్వవిదితం **ఆహార్ శుద్ధౌ సత్వ శుద్ధిః** అనే శాస్త్ర వచనం కూడ విజ్ఞులకు తెలుసు ఇందువల్లనే అన్నాన్ని సంస్కరించి యివ్వాలి.

అన్నం యొక్క రూపం, రంగు రుచి, మరియు గుణ ధర్మాలు వివిధ రకాలుగా వుంటాయి. ఇది అందరికి తెలుసు. యజ్ఞీయ భావనల ద్వారా దాని సంస్కారాలను శోధించి నవీనీకరణ సంభవమవుతుంది. ఇందువలనే అన్న ప్రాశన యజ్ఞావశిష్ట అన్నంతోనే చేయడం జరుగుతుంది. ఇది ఒక సంకేతం మాత్రమే. ఈ క్రమాన్ని సహజ జీవనంలో కూడ పాటించాలి. బలివైశ్యము మరియు భోగం చేసిన తరువాతనే భోజనం చేసే పరంపర ఇందుకోసమే సృష్టించబడింది.

యజ్ఞములో మిగిలిన అన్నం తినేవారు సనాతన బ్రహ్మను పొందుతారని గీతలో చెప్పబడింది. అలా చేయని వారికి ఈ జన్మలోనే సద్గతి లభించదు. ఇక ముందు జన్మల గురించి ఏం చెప్పగలం? ఈ శ్రేష్ఠ సంస్కార యుక్తమైన ఆహారం తీసుకోవాలి. అనేది దీనిలోని మర్మం. పిల్లల కోసం మంచి రుచికరమైన ఆహారం తరహాలోనే సుసంస్కార ఆహారాన్ని జోడించే ప్రయత్నం చేయాలి.

యజ్ఞంలో మిగిలిన అన్నాన్ని మాత్రమే తినాలి. ఈ సునిశ్చిత విషయాన్ని బాలకుని నోటిలో సర్వప్రథమంగా అన్నాన్ని పెట్టేటపుడు తెలియజేయబడుతుంది. తన సంపదన నుండి ముందుగా సామాజిక ఉత్కర్ష ఆవశ్యకతను పూర్తి చేయాలి. సర్వ ప్రథమంగా తన సంపాదన తన కన్నా అధికంగా వెనుకబడి దు:ఖితులు, దిగ్భ్రాంతులు అయిన వారికి వెలుగును చూపించడం కోసం ఉపయోగించాలి.

"ఏదో అనుకోని విధంగా వచ్చిన డబ్బు లేదా అవినీతితో వచ్చిన డబ్బుతోనే సమయం వచ్చినపుడు శుభకార్యాలకు వినియోగించాలి." అనుకోవడం ధర్మవిరుద్ధము. మానవత అర్థం లోక కళ్యాణమే ప్రాధాన్యంగా వుండాలి. దానం చేయడం ఎవరి మీదో దయతలచడం కాదు. ఇది ధర్మానికి ఎక్సయిజుడ్యూటి వంటిది. ఉత్పత్తి పూర్తి

కాకముందే వస్తువు ఫ్యాక్టరీ నుండి బయటకు రాదు. అదే విధంగా లోక కళ్యాణం కోసం అవసరమైన యోగదానాన్ని యివ్వకపోతే శరీరము, మనస్సు, ధనము, అశుద్ధము, దుర్వినియోగం అయిపోతాయి. ఈ విధంగా వ్యర్థమైన పనులకు ఉపయోగించడం అవాంఛనీయము, ధర్మ విరుద్ధము. చట్టంలో ఇందుకోసం ఎలాంటి శిక్షలు ఏర్పాటు చేయకపోయినా ఈశ్వరీయ వ్యవస్థలో అది దండనీయమే.

పరమాన్నాన్ని తినిపించేటపుడు ప్రతి ఒక్కరికీ అధికమైన నిరుపయోగమైన భోజనం వలన జరిగే ప్రమాదాలు తెలుసుకోవాలి. పిల్లలకు ఏదయినా తినిపించేటపుడు సతర్కతతో వ్యవహరించాలి. భోజనం యివ్వడం, చేయించడం అనే బాధ్యత కొద్ది మంది చేతులలోనే వుండాలి. ప్రతి ఒక్కరూ ఏది పడితే అది ఎప్పుడు పడితే అప్పుడు యిష్టం వచ్చినపుడు తినిపించరాదు. దీనిని నిరోధించడం బాలకునికి జీవిత రక్షణ దృష్టిలో మహత్వపూర్ణమైనది. దీని కోసం మొత్తం యింటి వాతావరణాన్ని మార్చివేయాలి. మిర్చి మసాలాలు, టీ,కాఫీలు, త్రాగి పిల్లలు తమ ప్రేగులను, రక్తాన్ని పాడుచేసుకోకూడదు. అవసరమైతే పిల్లల ఆహారం నుండే కాక మొత్తం ఇంటిల్లిపాదీ ఇలాంటి నిరుపయోగమైన ఆహార పదార్థాలకు దూరంగా వుండాలి. లేకపోతే వెనుకా ముందు చూసి చూడనపుడు ఈ పదార్థాలను పిల్లలు అలవాటు చేసుకుంటారు. ఇంటిలోనే వాతావరణం నుండి, ఇతరుల వివిధ అలవాట్లు నుండి పిల్లలను రక్షించడం అసంభవం

**క్రియ-భావన :** ఆహుతులు సమర్పించగా మిగిలిన మృష్టాన్నాన్ని బాలకునికి తినిపించాలి. ఈ యజ్ఞావశిష్ట మృష్టాన్నము అమృతంతో సమానమైన గుణము కలది. శారీరక ఆరోగ్యము, మానసిక వ్యవహారిక ఉన్నతి మరియు చారిత్రక ప్రామాణికతల విషయంలో బాలకునికి మార్గాన్ని చూపిస్తుంది. అని భావన చేయాలి.

**ఓం అన్నపతే ఽ న్నస్య నో, దేహ్యనమీవస్య శుష్మిణః ।**
**ప్రప్రదాతారం తారిషఽ ఊర్జం, నో ధేహి ద్విపదే చతుష్పదే॥**

తరువాత స్విష్ట కృత హోమం నుండి విసర్జన వరకు కార్యక్రమాన్ని పూర్తి చేసి విసర్జనకు ముందు బాలకునికి అందరూ ఆశీర్వాదాన్ని యివ్వాలి.

***

# 4. చూడాకర్మ సంస్కారము

## (కేశ ఖండనము)

**సంస్కార ప్రయోజనం :** ఈ సంస్కారంలో శిశువు యొక్క వెంట్రుకలను మొదటిసారిగా తీయడం జరుగుతుంది. సాధారణంగా బాలకుని మొదటి సంవత్సరం పూర్తయ్యేలోపు ఈ సంస్కారాన్ని చేయించాలి. లేదా మూడవ సంవత్సరంలో చేయించాలి.

ఈ సంస్కారము మస్తిష్క వికారము మరియు రక్షణ మీద విశేష వివేచన చేస్తుంది. శిశుపోషణ కూడ సమ్మిళితం కావడం వలన శిశువు మానసిక వికాసం వ్యవస్థిత రూపంలో ప్రారంభమవుతుంది. అందువలన ఇది అత్యంత గొప్ప సంస్కారంగా భావించబడుతోంది. 84 లక్షల యోనులలో పరిభ్రమణం చెందడం వలన మనిషి పాశవిక సంస్కారాలను, ఆలోచనలను, నిరుపయోగమైనవి. వాటిని తొలగించి వాటి స్థానంలో మానవీయ ఆదర్శాలను స్థాపించడం ఎంతో గొప్ప విషయము, అవసరమైనదీ కూడ. అలా జరగకపోతే ఆకృతి మనిషిదే అయినా ప్రవృత్తి పశుసమానంగా వుంటుంది. ఇలాంటి సరపశువులకు కొదవేమీ లేదు. ఈశ్వరుని సాటిలేని బహుమానాన్ని నిరర్థకముగా జారవిడుచుకొనే వారిని అభాగ్యులనే చెప్పవచ్చు.

జీవి సర్పయోనిలో వున్నపుడు కోపిష్ఠిగా వుంటాడు. సర్పం తను నివసించే పుట్టవైపు ఎవరైనా వెళ్ళడం గమనిస్తే వారిమీద విపరీతమైన కోపం వస్తుంది. వారి ప్రాణం తీయడానికి కూడ వెనుకాడదు. ఎంతో మంది మనుష్యులు అలాంటి క్రూర సంస్కారాలను కలిగివుంటారు. చిన్న కారణంతోనే కుపితులై, క్రుద్ధులై ఎదుటివారి ప్రాణాలు తీయడానికి సంకోచించరు. మలమూత్రాలు, రక్తమాంసాలు ఏవైనా కూడా రుచికరంగా తింటారు. పండ్లు, గోధుమలు, బియ్యం, పాలు, నెయ్యి మొదలైనవి సాత్విక పదార్థాలను ఉపేక్షించి అభక్ష్య పదార్థాలనే అధిక రుచిగా, తృప్తిగా అనుభవిస్తారు. కుక్క తరహాలో తోక ఆడించేవారు, శివంగిలాగా నిస్సారపడేవారు, గుంటనక్కలా చంచల స్వభావం కలవారు. జలగలాగా పీడించే రక్తపిపాస కలవారు. కాకిలాగా జిత్తులు కలవారు, తేనెటీగలాగా జమాయించేవారు, బల్లిలాగా అసహ్యంగా వుండేవారు

ఎంతోమంది వున్నారు. ఇతరుల పొలాలలో పడిమేసే ఆంబోతులకు కొదువలేదు. ఇతరుల గూటిలో పోషణ కోసం గ్రుడ్లు పెట్టే కోయిలలకు తక్కువేమి లేదు. స్వ సుఖాల కోసం శిశు పోషణ కర్తవ్యాన్ని విస్మరించి యితరుల మనోరంజనం కోసం ఆడి, పాడే వాళ్ళు యిలాంటి వాళ్ళే. ఎద్దుల్లాగా సోమరి స్వభావం కలవారు, నల్లులు, దోమలలాగా పరపీడకులు, సాలెపురుగు, యితర కీటకాల లాగా నిరర్ధకమైన మనుషులు ఎంతోమంది వున్నారు.

ఇలాంటి ప్రవృత్తులు మనుష్యులలో వుంటే వారి మానవ శరీరధారణ నిరర్ధకమే కాక మానవతకే కళంకాన్ని ఆపాదించేవారని చెప్పక తప్పదు. బాధ్యతాయుతమైన వ్యక్తులు తమ ద్వారా పోషించబడి పెరిగిన సంతానం అలా కాకుండా వుండాలనే ప్రయత్నాన్ని ఎప్పుడూ చేస్తూనే వుంటారు. సంస్కారాల స్థాపన బాల్యావస్థలోనే జరగాలి. అందువలన మన తల్లిదండ్రుల నుండి అలాంటి మానవోచితమైన వికాసానికి అవసరమైన సహాయం మనకు లభించకపోయినా మన పిల్లల విషయంలో ఈ విషయాన్ని విస్మరించరాదు. వారిని సుసంస్కారులుగా చేయాలి. చూడాకర్మ సంస్కార మాధ్యమంగా బాలకుడు పాశవిక సంస్కారాల నుండి ఏ విధంగా విముక్తుడై మానవీయ ఆదర్శాలతో నిండిపోతాడో పరిజనులకు, శుభచింతన గల వారికి తెలియజేయడం జరుగుతుంది.

ఈ సంస్కార ప్రక్రియ దేవస్థలంలో చేయడం వలన అక్కడి దివ్య వాతావరణ ప్రయోజనం లభిస్తుంది. యజ్ఞాది ధార్మిక కర్మకాండ ద్వారా జరిగే ఈ మానవీయ పురుషార్ధంతో పాటు సూక్ష్మ సత్తా సహకారాన్ని ప్రేరేపించి నియోగించడం జరుగుతుంది.

**విశేష వ్యవస్థ:** ఈ సంస్కారం కోసం సామాన్య వ్యవస్థతో పాటు ఈక్రింది విశేష ఏర్పాట్లు చేయాలి.

1. మస్తక లేపనం కోసం పాలు, పెరుగు 50 గ్రా. చొప్పున
2. రక్షాసూత్రం కోసం ఆరు అంగుళాలు గల మూడు దారాలను దర్భలతో కట్టి వుంచాలి.
3. కత్తెర, మంగలి కత్తిని విడిగా వుంచి వాటి పూజ అయిన తరువాత వాటితోనే మంగలి వానితో వెంట్రుకలు తీయించాలి.

4. ముండనం అయిన తరువాత బాలకుని కోసం నూతన వస్త్రాలు సిద్ధంగా వుంచాలి.

5. వెంట్రుకలను ఏకత్రితంగా వుంచడానికి మెత్తగా కలిపిన పిండి లేదా పేడను సిద్ధముగా వుంచాలి.

**విశేష కర్మకాండ :** బాలకుడు మరియు వాని సంరక్షకులకు మంగళాచరణంతో స్వాగతం పలుకుతూ క్రమబద్ధంగా రక్షావిధానం వరకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. తరువాత ఈ క్రింది క్రమంలో విశేష కర్మకాండ చేయాలి.

## ॥ మస్తక లేపనం ॥

**శిక్షణ-ప్రేరణ :** ఆవుపాలు, పెరుగు, నెయ్యి కలిపి బాలకుని జుట్టును తడపాలి. గోమాత కళ్యాణకారము, పరోపకారి, సరళము, సౌమ్య స్వభావము కలిగి వుంటుంది. దాని శరీరం నుండి లభించే రసాలు కూడ అదే స్వభావాన్ని కలిగి వుంటాయి. మన ఆలోచనలు, మానసిక ప్రవృత్తులు గోమాత లాగా, గోరసం లాగా స్నిగ్ధంగా, సౌమ్యంగా వుండాలనే వుద్దేశ్యంతో వీటితో జుట్టును తడపడం, మస్తకలేపనం చేయడం జరుగుతుంది. స్నేహం రెండవ పేరు ప్రేమ, పాలు, పెరుగు, నెయ్యి, మూడూ కూడ స్నేహసిక్తమైనవి. వీటితో శిరస్సుపై రోమకూపాలను తడపడంలో ఉద్దేశ్యం ఏమిటంటే మనలో ఉదయించే ఆలోచనల వెనుక ప్రేమభావన సముచితంగా వుండాలని బాలకుని మానసిక వికాసము కరకుగా, సంకీర్ణంగా అనైతికంగా, ఆవాంఛనీయంగా వుండకూడదనే ఉద్దేశ్యంతో ఈ మస్తకలేపనం చేయడం జరుగుతుంది. గోవు లేగదూడను ఎంత ప్రేమగా చూసుకుంటుందో అలాగే మనము సమస్త పరివారము, సమాజంలో కూడ వుండాలి. గోవు తన రసాన్ని, చర్మాన్ని, ఎముకలను, మాంసాన్ని, పేడను మరియు సంతానాన్ని యితరుల కోసం అర్పిస్తుంది. అలాగే మనం కూడ మన కోసం జీవిస్తూ మరణించడం కాకుండా గోవులాగా అందరికీ ఉపయోపడాలి. బాలకునిలో సహృదయత, భావుకత, కరుణ, మైత్రి ప్రేమ మరియు ఆర్ద్రత భావాలు ఉదయించాలని శిరస్సును గోరసంతో తడపడం జరుగుతుంది. బాలకుని శ్రేష్ఠునిగా తయారు చేయడం కోసం సంరక్షకులు అలాంటి వాతావరణాన్ని తయారుచేయవలసి వుంటుంది.

**క్రియ-భావన :** మంత్రంతో పాటు తల్లిదండ్రులు బాలకుని కేశాలను పాలు, పెరుగు నెయ్యి లతో తడపాలి. వేడి వాతావరణం అయితే బాగా తడపవచ్చు. లేకపోతే కొంచెం స్వర్శ మాత్రంగా తడిపితే సరిపోతుంది.

ఈ ద్రవ్యాల మాధ్యమంగా బాలకుని మస్తిష్కంలో దైవశక్తులు, దైవప్రవృత్తులు స్పర్శిస్తున్నాయని, అశుభాన్ని పారద్రోలి శుభ స్థాపన కార్యం స్నేహం, ప్రేమ ఆధారంగా జరుగుతున్నదని భావన చేయాలి.

**ఓం సవిత్రా ప్రసూతా దైవ్యా, అప ఉ ఉదన్తు తే తనూమ్।**
**దీర్ఘాయుత్వాయ వర్చసే।** **- పా.గృ. సూ - 2.1.9**

## ॥ త్రిశిఖా బంధనం ॥

**శిక్షణ-ప్రేరణ:** మనిషి మస్తిష్కము ఒక చమత్కార వంతమయినది. ఇది అద్భుతమయిన, అగణనీయమైన, సమర్ధవంతమైన కేంద్రము. ఈ కేంద్రాన్ని మూడు ప్రముఖ భాగాలుగా విభజించవచ్చు.

1. **నిర్మాణ కేంద్రము :** ఇది శరీరంలో జరిగే నిర్మాణ ప్రక్రియను నియంత్రించి నిర్వహిస్తుంది.
2. **పోషణ కేంద్రము :** ఇది శరీర సంస్థానంలోని పుష్టి, పోషణ, ఆరోగ్య సంబంధమైన ప్రక్రియలకు బాధ్యత వహిస్తుంది.
3. **నియంత్రణా కేంద్రం :** ఇది వికారాలను పోగొట్టి పరివర్తన మరియు వికాసక్రమాన్ని నియంత్రిస్తుంది. క్రియ, ప్రక్రియల చక్రాన్ని నిర్వర్తిస్తుంది.

ఈ కేంద్రములు వరుసగా బ్రహ్మ, విష్ణు, రుద్రులకు సంబంధించినవిగా చెప్పబడింది. ఈ కేంద్రాలను వాటి అధిష్ఠాన దేవతల సాక్షిగా శోధించి వికసింపజేయడం జరుగుతుంది. ఇందువలనే వెంట్రుకలను మూడు భాగాలుగా విభజించి దర్భలు మరియు రక్షాసూత్రం మూడు గుచ్ఛాలుగా బంధించాలి. ముందు ఒక ముడి, వెనుక కుడివైపు ఒక ముడి, ఎడమవైపు ఒక ముడి వేయాలి. వెనుక కుడిభాగాన ముడిని బ్రహ్మగ్రంధి, ఎడమ భాగాన విష్ణుగ్రంధి అని ముందు, భాగాన వున్న ముడిని రుద్ర గ్రంధి అని అంటారు.

దర్భలు పవిత్రతకు, తేజస్సుకు ప్రతీకలు, రక్షాసూత్రం మంగళప్రదమైన కర్మలకు ప్రతీక. మస్తిష్కంలోని విభిన్న కేంద్రాల నుండి అవాంఛనీయ కుసంస్కారాలను నిర్మూలించడం, శుభాన్ని మేలుకొలపడం కోసం మంగళకరమైన భావనలు, పవిత్రత మరియు తేజోప్రక్రియల త్రివేణి సంగమాన్ని పాటించడం చాలా కష్టం.

**క్రియ-భావన :** ఒక్కొక్క కుచ్చుగా జుట్టును విభజించి నిర్ధారిత కేంద్రాలను తదనురూపంగా భావన చేస్తూ బంధించాలి.

**బ్రహ్మగ్రంధి బంధనం :** శిరస్సు వెనుక కుడివైపు జుట్టును మంత్రంతో పాటు దర్భలు మరియు రక్షాసూత్రంతో బంధించాలి. మస్తిష్కం రచనాశక్తికి ప్రతీక అయిన బ్రహ్మ శక్తితో దేవతల సాక్షిగా బంధించబడుతుంది. అసుర శక్తులు దీనిని ఉపయోగించు కొనజాలవు. ఇది వాటి ఉపకరణంగా కాక దేవత్వ నియమాలలోనే దాని వికాసం నిర్వహణ జరుగుతుంది.

**ఓం బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తాద్,**
**విసీమతః సురుచో వేనఽ ఆవః।**
**సబుధ్న్యాయఽ ఉపమా ఽ అస్యవిష్ఠాః,**
**సతశ్చ యోనిమసతశ్చ వివః ॥** - 13.3

వెనుక ఎడమవైపు జుట్టును మంత్రంతో పాటు రక్షాసూత్రం, దర్భలతో బంధించాలి. మస్తిష్కం యొక్క పోషణ, నిర్వహణ కేంద్రాన్ని విష్ణుశక్తితో బంధిస్తున్నామని దాని మీద అసురత్వ శాసనం చెల్లదని, దేవీ కట్టుబాట్ల నియంత్రణలో ఈ కేంద్రం సత్ప్రవృత్తులనే పోషిస్తుందని భావన చేయాలి.

**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిదధే పదమ్।**
**సమూఢమస్య పా ఁ (గ్వం) సురే స్వాహా॥** - 5.15

**రుద్ర గ్రంధి బంధనం :** శిరస్సు ముందు భాగంలోని కేశాలను, రక్షాసూత్రం, దర్భలతో బంధించాలి. శివశక్తి యీ కేంద్రం పై ఆధిపత్యం వహిస్తున్నదని, అసురత్వ ఆటలు ఇక్కడ సాగవని, రుద్రశక్తి వికారాలను నశింపజేస్తుందనీ, ఈశ్వరీయ మర్యాదకు అనుకూలంగా కళ్యాణకారకమైన అనుశాసనాన్ని అన్వయించుకుంటున్నదని భావించాలి.

**ఓం నమస్తే రుద్ర మన్యవఽ ఉతో త ఽ ఇషవే నమః।**
**బాహుభ్యాముత తే నమః।**

## ॥ ఛురాపూజ (మంగలికత్తి) ॥

**శిక్షణ-ప్రేరణ :** ఏ పనిముట్లతో నాయీ బ్రాహ్మణుడు శిరోముండనం చేస్తాడో అవి ఆ ప్రయోజనాలలోనే ఉపయోగింపబడాలి. మంచిదైన ఒక కత్తెరను, మంగలి కత్తిని సిద్ధంగా వుంచుకొని పురోహితుడు వాటినే ముండనం కోసం ఉపయోగింపజేయాలి. ప్రాచీన కాలంలో మొట్టమొదటి కేశాలను పురోహితులే తీసేవారు. ఇపుడు వారికి ఈ కళ గురించి తెలియదు. అందువలన క్షౌరకర్మ నాయీలచే చేయుస్తున్నారు. సాధారణ ఉపయోగంలో వినియోగింప వీలుకాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలి.

ముందుగా సాధనాలను మట్టితో తోమి, వేడి నీటితో కడగాలి. తరువాత రాయి మీద పదును పెట్టాలి. వాటిని చిన్న పళ్ళెములో పెట్టి పూజ నిమిత్తం దీపంతో పూజ చేసి రక్షాసూత్రం కట్టాలి. ఈ సాధనాలు సాధారణ ఉపకరణాల మాదిరి కాక మంత్రశక్తిగా భావించి మస్తిష్కంలోని కుసంస్కారాలను ఖండించి దానిలో సుసంస్కారాలను ప్రవేశ పెడతాయనే ఉద్దేశ్యంతో ఈ ఛురా పూజ చేయడం జరుగుతుంది.

గర్భంలో వచ్చే శిశువు సామాన్య సంస్కారాలను కలిగి వుంటుంది. ఈ ఆచ్ఛాదన నుండి బయటపడి బాలకుడు ఉత్కృష్ట భావనలతో వృద్ధిచెందాలి. పుట్టుకతో వచ్చిన వెంట్రుకలను పూర్వజన్మలోని నిరుపయోగ సంస్కారాలను ప్రతీకగా భావించబడుతోంది. ఈ వెంట్రుకలను కత్తిరించడం ద్వారా పాశవిక విచారణలు మరియు ఆకాంక్షలను తొలగించే ప్రయత్నం చేయాలి. దీనికోసం ఉపయోగించే సాధనాల సహాయం సరిపోదు. ఎందుకంటే లోహ ఉపకరణాలు కుసంస్కారాలను తొలగించలేవు. విచారాలకు, విచారాలతోనే విరుగుడు. ఇదే ప్రకారం కువిచారాలు వాటి విరోధులైన తీవ్ర విచారాలతోనే ఉపశమిస్తాయి. సాధనాలు తీక్షణమైన విచారాలతోనే ఉపశమిస్తాయి. సాధనాలు తీక్షణమైన విచారాల ప్రతీకలు మరియు ప్రతినిధులు ఇవి పాశవిక విచారాలను అణగద్రొక్కి తమ గంభీరమైన ప్రభావాన్ని చూపుతాయి.

మనోభూమిలో నిండియున్న అసుర సంస్కారాలను నిరర్థకం చేసి పనికిరాని వస్తువులలాగా తీసి పారవేసే ఉత్కృష్ట ఆలోచనలను శ్రద్ధా పూర్వకంగా ఆహ్వానించి అభినందించడమే కత్తి పూజ ఉద్దేశ్యము. ముళ్ళపొదలను పలుగు పారతోనే పెకలించాలి. అదే ప్రకారంగా అవాంఛనీయ విచారాలను, అలవాట్లను పెకిలించడానికి జీవన నిర్మాణ ఆధ్యాత్మిక విచార ధారను అగ్రస్థాయిలో వికసింపజేయాలి. ప్రారంభిక వెంట్రుకలను ఈ భావనతోనే కత్తిరించాలి.

**క్రియ-భావన :** మంత్రోచ్చారణతో పాటు పళ్ళెములో వుంచబడిన సాధనాలకు తల్లిదండ్రులు పూజ చేయాలి. బాలకుని కువిచారాలను ఖండించుటలో సమర్థమైన పదునుగల ఈ ఉపకరణాలు సద్విచారాలను అభ్యర్థిస్తున్నాయని, స్థూల వెంట్రుకలను కత్తిరించడానికి ప్రభు కృపతో ఈ సాధనాలు లభించినట్లే సూక్ష్మ ప్రవాహం కూడ లభిస్తుందని, దానిని పూర్తి తత్పరణతో జాగరూకతతో ఉపయోగిస్తామని భావించాలి.

**ఓం యత్ క్షురేణ మజ్జయతా సుపేశసా, వప్తా**
**వపతి కేశాన్। ఛిన్ధి శిరో మాస్యాయుః ప్రమోషీః।** - పార.గృ.సూ. 2.1.18

## ॥ త్రిశిఖా - కర్తవం ॥

**శిక్షణ-ప్రేరణ :** శిశు మస్తిష్కంలోని విభిన్న కేంద్రాల గ్రంధి బంధనం దేవశక్తుల ఆవాహనంతో జరిగింది. వానిని ఆ మర్యాదల లోనే వుండే విధంగా, ఆ దిశలోనే వృద్ధి చెందుటకు కావలసిన వ్యవస్థను తయారుచేయాలి. ఈ లక్ష్యాన్ని పూర్తి చేయడానికి బాలకునికి కుసంస్కారాలను, దుష్ప్రవృత్తులను ఖండించి, పెకిలించివేయాలి. అడవిలోని చెట్లు వాటి యిష్టం వచ్చినట్లు పెరుగుతాయి. దానికోసం అవసరమయినపుడు వాటికి నీరు, ఎరువులు లభిస్తాయి. ఒక్కోసారి కఠినంగా కత్తిరించడం జరగుతుంది. ఇదే ఉద్దేశ్యాన్ని కేశఖండన సమయంలో కూడ గుర్తుతెచ్చుకోవాలి. దానికి సంబంధించిన బాధ్యతలను పాటించడం ఆ వ్యవస్థను వికసింపజేయడం జరగాలి.

**బ్రహ్మగ్రంధి ఖండన ఉద్దేశ్యము :** అంతరంగంలో ఉదయించే హీన ఆకాంక్షలను పోషించకూడదు. మస్తిష్కం మనది కాదు. పరమాత్మ సంపత్తి. కనుక స్వార్థపరమైన ఆలోచనలకు తావీయరాదు. వాటిని పెకలించివేయాలి. ఈశ్వరోన్ముఖమైన ఆకాంక్షల పోషణ కోసమే శక్తిని సురక్షితంగా వుంచాలి.

**రుద్రగ్రంధి ఖండన ఉద్దేశ్యము :** ఈశ్వరీయ మర్యాదలను వృద్ధి చేసుకోవడం కోసం బాధను కలిగించే ప్రతి ప్రవృత్తిని పెకలించి వేయాలి. పరివర్తన ఏదైనా శివమే అయివుండాలి. అశివవక్తులను శివశక్తితో ఖండించి పారవేయాలి (శివ అంటే మంగళం అని అర్థం).

**క్రియ-భావన :** పురోహితుడు స్వయంగా కత్తెరతో ఒక్కొక్క గ్రంధిని మంత్రోచ్చారణతో పాటు కత్తిరించాలి. మిగిలిన అందరూ భావనా ప్రవాహంలో యోగదానం యివ్వాలి.

బ్రహ్మగ్రంధి కర్తన సమయంలో నిర్మాణశక్తి వినాశక ప్రవృత్తులను ఖండిస్తుంది. ఇప్పుడు రచనాత్మక ప్రవృత్తుల కోసం కేంద్రం సురక్షితమవుతోంది. అని భావన చేయాలి.

**ఓం యేనావపత్ సవితా క్షురేణ, సోమస్య రాజ్ఞో వరుణస్య విద్వాన్।**
**తేన బ్రహ్మణో వపతేదమస్య, గోమానశ్వవానయమస్తు ప్రజావాన్॥**

**- అధర్వ-6.68.3**

విష్ణుగ్రంధి కర్తన సమయంలో విష్ణుశక్తి తన ప్రతికూల ప్రవృత్తులను నిర్మూలిస్తున్నది. మస్తిష్కము యిపుడు అనైతిక పోషణను చేయదు. నీతివంతంగానే పనిచేస్తుంది.

**ఓం యేన ధాతాబృహస్పతేః, అగ్నేరిన్ద్రస్య చాయుషే ఽ వపత్।**
**తేన త ఆయుషే వపామి, సుశ్లోక్యాయ స్వస్తయే॥** **- ఆశ్వ.గృ.సూ. 1.17.12**

రుద్రగ్రంధి కర్తనతో పాటు రుద్రుడయిన త్రిపురారి ప్రచండ శక్తి దుర్ఘర్షణలు, దుష్ప్రవృత్తులపై యుద్ధం చేస్తుంది. యిప్పుడు వాటి నివారణ జరుగుతోంది. కనుక మస్తిష్కంలో దివ్యదృష్టి, దివ్యానుభూతుల శక్తి వికసిస్తున్నదని భావన చేయాలి.

**ఓం యేన భూయశ్చ రాత్ర్యాం, జ్యోక్ చ పశ్యాతి సూర్యమ్।**
**తేన త ఽ ఆయుషే వపామి, సుశ్లోక్యాయ స్వస్తయే ॥**

**- ఆశ్వ.గృ.సూ. 1.17.12**

## ॥ నవీన వస్త్రపూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** నూతన వస్త్రధారణ అంటే నూతన కళేబరాన్ని ధరించడం. పాత చొక్కా విడిచి కొత్త చొక్కా ధరించాలి. సర్పం పాత కుబుసాన్ని విడిచి కొత్తదాన్ని ఎలా ధారణ చేస్తుందో అదే విధంగా కేశఖండన సంస్కార సమయంలో ముండనమే పాత కుబుసాన్ని మార్చివేస్తుంది. పాత దుస్తులను త్యజించి కొత్త దుస్తులను ధరించాలి. వాటిలో ఒకటి పసుపురంగుదై వుండాలి.

**క్రియ-భావన :** ఒక పళ్ళెములో వుంచిన బాలకుని వస్త్రాలపై పుష్పాక్షతలు మంత్రోచ్చారణతో పాటు చల్లాలి. ఏ ప్రకారం మన ప్రతిష్ఠకు అనుకూలంగా వస్త్రధారణ చేసే సామర్థ్యం భగవంతుని ద్వారా మనకు లభించిందో అదే విధంగా మన గౌరవానికి అనుగుణంగా వ్యక్తిత్వాన్ని తయారుచేసుకునే సామర్థ్యం కూడ లభిస్తున్నది. ఆ దివ్యత్వానికి ప్రతిగా వస్త్రపూజ ద్వారా మన స్థితిని వ్యక్తీకరిస్తున్నాము అని భావన చేయాలి.

**ఓం తస్మాద్ యజ్ఞాత్సర్వహుత ఉ ఋచః సామాని జజ్ఞిరే।**
**చందా ౦ಽ (గ్వం) సి జజ్ఞిరే తస్మాద్, యజుస్తస్మాదజాయత ॥** -31.7

వస్త్రపూజ తరువాత అగ్నిస్థాపన నుండి గాయత్రి మంత్ర ఆహుతుల వరకు కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. తరువాత విశేష ఆహుతులు సమర్పించాలి.

## ॥ విశేష ఆహుతులు ॥

హవన సామాగ్రితో పాటు పొంగలి కలిపి ఈ క్రింది మంత్రంతో అయిదు ఆహుతులు ఇవ్వాలి. యజ్ఞీయ ఉష్ణం బాలకునిలో సుసంస్కారాలను నింపుతున్నది. అని భావన చేయాలి.

**ఓం భూర్భువః స్వః। అగ్న ఆయూ ౦ಽ (గ్వం) షి పవస ఉ ఆ**
**సువోర్జమిషం చ నః । ఆరే బాధస్వదుచ్ఛునా ౦ಽ (గ్వం) స్వాహా।**
**ఇదం అగ్నయే ఇదం న మమ ।** -19.38, 35.16

దీని తరువాత విసర్జన మినహా యజ్ఞ కృత్యాన్ని పూర్తిచేయాలి. నాయీ ద్వారా ముండనం అయిన తరువాత బాలకునికి స్నానం చేయించి నూతన వస్త్రాలు ధరింపజేసి

తీసుకొని రావాలి. అప్పుడు శిఖాపూజ, స్వస్తిక్ లేఖనం మరియు ఆశీర్వాదం తరువాత విసర్జన చెప్పాలి.

## ॥ ముండన కృత్యం ॥

**శిక్షణ-ప్రేరణ :** బాలకుని, తల్లిని యజ్ఞమండపం బయటకు తీసుకొని వెళ్ళాలి. యజ్ఞమండపంలో క్షౌరకర్మ చేయకూడదు. ఆ సమీపంలోనే కూర్చోబెట్టి ముండనం చేయించవచ్చు. ముండనం జరిగేటపుడు అందరూ మనసులోనే గాయత్రీ మంత్రాన్ని జపిస్తుండాలి. ఈ జపంతో బాలకుని మస్తిష్కంలో సద్బుద్ధి ప్రకాశమై ప్రవేశిస్తున్నదని భావన చేయాలి. జుట్టును గోధుమ పిండి / జొన్న పిండి, లేదా పేడలో కలిపి భూమిలో పాతిపెట్టాలి. లేదా ఏదయినా జలాశయంలో విసర్జించాలి. ముండనం అయిన తరువాత బాలకునికి స్నానం చేయించాలి.

పేడతో పాటు వెంట్రుకలు కూడ ఎరువుగా మారాలనే ఉద్దేశ్యంతో దానిని పేడతో కలిపి భూమిలో పాతిపెట్టడం జరుగుతుంది. పశువుల శరీరంలోని ప్రతి అవయవము, ములమూత్రాలు, పాలు మొదలైనవన్నీ యితరులకు ఉపయోగపడతాయి. వృక్షాలు వనస్పతులు తమ శక్తినంతటిని పరమార్ధం కోసమే సమర్పిస్తాయి.

మనిషి కూడ తమ సంసాదనలలో అధిక భాగం పరమార్ధం కోసమే వినియోగించాలి. జుట్టు కూడ ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయి మురికిని సృష్టించకుండా పేడతో కలిపి ఏ పొలానికో ఎరువుగా మారి దాని సారశక్తి పెరగాలి. అదే దాని సార్ధకత. ఈ విషయాన్ని తెలుసుకొని అందరూ పేడను భూమిలో పాతే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**క్రియ-భావన :** నాయీ ద్వారా కేశఖండన ప్రారంభింపజేసి ఈక్రింది మంత్రాన్ని చదవాలి. బాలకుని బుజ్జగించడంతో పాటు తల్లి మానసికంగా గాయత్రి మంత్ర జపం చేస్తూ వుండాలి. గర్భంతో వచ్చిన వెంట్రుకలతో పాటు దివ్య సత్తా ప్రభావం వలన అన్ని మానసిక దుర్బలతలు తీసివేస్తున్నట్లు భావన చేయాలి. ఈ ప్రక్రియలలో సహకరించిన ప్రతి ఒక్కరిపై కృతజ్ఞత వుండాలి. ఈ సంస్కారం ద్వారా లభించిన దిశలోనే పయనించే శక్తిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థించాలి.

**ఓం యేన పూషా బృహస్పతేః, వాయోరిన్ద్రస్య చావపత్।**
**తేన తే వపామి బ్రహ్మణా, జీవాతవే జీవనాయ,**
**దీర్ఘాయుష్ట్వాయ వర్చసే।** - మం.బ్రా.16.7

## ॥ శిఖాపూజన ॥

**శిక్షణ–ప్రేరణ :** ఇది శిఖాస్థాపన సంస్కారము. భారతీయ ధర్మానికి శిఖ, సూత్రము (యజ్ఞోపవీతం) అనేవి రెండు ప్రధాన ప్రతీకలు. సున్తీ చేయించుకోవడం, జుట్టు పెంచుకోవడం శిక్కులకు ఎంత అవసరమో హిందూ ధర్మానుయాయి అయిన ప్రతి వ్యక్తి మస్తిష్క రూపంలోని కోటపై హిందూ ధర్మం యొక్క గాయత్రి మంత్రంతో సన్నిహితమై వున్న దూరదర్శిత, వివేకశీలతల ధ్వజాన్ని ఎగురవేయాలి. ఇదే శిఖ, వివేకాన్ని పాటించడం, మనస్సుని సద్భావనలతో నింపడం, అంత:కరణంలో ఋతంభరా ప్రజ్ఞా ప్రకాశాన్ని నింపుకోవడం అనేవి శిఖాస్థాపనతో జోడించబడి వుంటాయి. ముండన సంస్కార సందర్భంగా గాని లేదా జుట్టు పెరిగేటపుడు కాని శిఖను స్థాపించాలి. దీనికి ప్రతీకగా శిఖా స్థలాన్ని పూజ చేయాలి.

**క్రియ–భావన :** తల్లిదండ్రులకు శిశువు తలపై శిఖను అక్షతలు, కుంకముతో పూజ చేయాలి. ఈ బాలకుడు ధ్వజాన్ని అధిరోహించిన సైనికుడిలా గౌరవం మరియు తేజోసంపన్నడవు తాడని, భారతీయ సంస్కృతీ ధ్వజాన్ని తీసుకొని దానికి అనుగుణంగా ఉచ్ఛతను లక్ష్యాలను ప్రాప్తించుకొని గౌరవాన్నితుడవుతాడని భావన చేయాలి.

**ఓం చిద్రూపిణి మహామాయే, దివ్య తేజఃసమన్వితే।**
**తిష్ఠదేవి శిఖామధ్యే, తేజో వృద్ధిం కురుష్వమే।** - సం.ప్ర.

## ॥ స్వస్తిక్ లేఖనం ॥

**శిక్షణ–ప్రేరణ :** ముండనం అయిన తరువాత మస్తిష్కంపై ఓం కాని, స్వస్తిక్ కాని చందనం లేదా కుంకుమతో వ్రాయాలి. లేదా ఈ కార్యాన్ని సంస్కారాన్ని నిర్వహించే ఆచార్యుడు చేయవచ్చు, సర్వవ్యాపి, న్యాయకారి అయిన పరమాత్మను తన లోపల, బయట చూడగలిగేవారు ఎప్పుడు పాపం చేయరు. సశక్తుడయిన కొత్వాలును ముందుంచుకొని దొంగతనం చేసే సాహసం ఎవరయినా చేయగలరా?

ఈశ్వరునిపై సరియైన విశ్వాసం ఏర్పడినపుడు వారు గుప్తంగా గాని, బాహ్యంగా గాని ఎటువంటి పాపాన్ని చేయరు. పాపమే దు:ఖానికి కారణం. ఎవరు పాపాల నుండి రక్షింపబడుతారో వారు దు:ఖాల నుండి రక్షింపబడుతారు. ఆస్తికత్వం మనిషిని పాపం చేయకుండా నిరోధిస్తుంది. అంతేగాక కుకర్మల ఫలస్వరూపమైన వివిధ శోకా సంతాపాల నుండి, అనిష్ట సంకటాల నుండి రక్షిస్తుంది. ముండనం అయిన తరువాత మస్తిష్కంపై ఓం లేదా స్వస్తిక్ వ్రాయడం వలన ప్రయోజనాన్ని బాలకునికి, సంరక్షకులకు ఉపస్థితులైన అందరికీ ఈశ్వరుని భక్తులుగా, ఆస్తికులుగా తయారయే ప్రేరణా ఉద్బోద చేయాలి.

**క్రియ-భావన :** ఆచార్యుడు లేదా ఎవరయినా గౌరవనీయ వ్యక్తి బాలకుని ముండిత శిరస్సుపై కుంకుమ లేదా చందనంతో శుభచిహ్నమైన స్వస్తిక్‌ను చిత్రించాలి. మంత్రోచ్చారణతో పాటు ఈ చిహ్నానికి అనుగుణంగా శ్రేష్ఠ ప్రవృత్తులు మస్తిష్కంలో స్థాపించబడుతునన్నాయని భావించాలి. సంయుక్త సద్భావము మరియు ప్రభు అనుగ్రహంతో ఏకత, శాంతి ప్రఖరత, సమత, పవిత్రత, సంకల్పశీలత, సరళత, ప్రసన్నత, జ్ఞానం పరమార్థం లాంటి సత్ప్రవృత్తులు మరియు శ్రేష్ఠ గుణాలు స్థాపన కోసం భావపూర్వకంగా ప్రార్థన చేయాలి.

**ఓం స్వస్తి న ఉ ఇంద్రో వృద్ధ శ్రవా ః, స్వస్తి నః పూషా విశ్వవేదాః।**
**స్వస్తినస్తార్‌క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥ - 25.19**

ఆశీర్వాదము, విసర్జనము, జయఘోషలతో కార్యక్రమాన్ని సమాప్తం చేయాలి.

* * *

**మనల్ని మనం సంస్కరించుకోవటమే**
**అన్నింటికంటే ఉత్తమమైన సేవ.**

# 5. విద్యారంభ సంస్కారము

**సంస్కార ప్రయోజనం :** ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు జన్మనివ్వడంతో పాటు వారికి కావలసిన భోజన, వస్త్ర సదుపాయాలు, శారీరక ఆవశ్యకతలు తీర్చడమే గాక వారికి కావలసిన విద్యా బుద్ధులు నేర్పించే బాధ్యతను కూడా స్వీకరించాలి. జన్మనిచ్చి పిల్లల పాలన, పోషణ మరచిన తల్లిదండ్రులు ఎంతో అపరాధులో వారిని విద్యా బుద్ధులకు దూరంగా వుంచి, వారి మానసిక వికాసానికి, మానవ జాతి సంగ్రహ జ్ఞాన సంపత్తికి దూరంగా వుంచే తల్లిదండ్రులు కూడా ఆదే స్థాయిలో ఆపరాధులు అవుతారు. ఈ పాపం నుండి ముక్తి పొందడానికి తమ సామర్థ్యానుగుణంగా విద్యా శిక్షణ కోసం ఏర్పాట్లు చేయాలి. ఈ ధర్మ కర్తవ్యాన్ని పూర్తి చేయడం కోసం అనుశాసనాన్ని పాలిస్తూ, బాధ్యతను నిభాయించుకోవడం కోసం యీ విద్యారంభ సంస్కార నిర్వహణ జరుగుతుంది. దేవతల సాక్షిగా నేను నా పరమ పవిత్ర కర్తవ్యాన్ని మరిచిపోలేదని, అంతేగాక దానిని పూర్తి చేయడానికి సముచిత ఉత్సాహంతో కటి బద్ధుడనై యున్నానని సమాజానికి తెలియజేయాలి. ఎవరూ కూడా తమ పిల్లలను విద్యకు దూరంగా వుంచి వంచితులను చేయకూడదు. విద్యారంభ సంస్కారం ద్వారా పిల్లలలో అందుకు కావలసిన సంస్కారాలను స్థాపించే ప్రయత్నం జరుగుతుంది. ఈ ఉత్సవం ద్వారా బాలకుని మనసులో జ్ఞాన ప్రాప్తికి కావలసిన ఉత్సాహం వెల్లివిరుస్తుంది. ఉత్సాహంతో నిండిన మనో భూమిలో దేవారాధన, కోరుకున్న విద్యలో జ్ఞానాన్ని అర్జించే సంస్కారములకు బీజం పడడం కూడ సంభవిస్తుంది.

**విశేష వ్యవస్థ :** సామాన్య వ్యవస్థతో పాటు ఈ క్రింది వాటిని కూడ ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి.

1. వినాయకుడు, సరస్వతీ మాత, పటాలు లేదా ప్రతిమలు
2. పలక, సిరాబుడ్డి లేదా లేఖిని (కలం, బలపం) కాగితం
3. గురుపూజ కోసం ప్రతీకగా కొబ్బరికాయ గురువు వుండివుంటే అతనికి పూజ చేయవచ్చు.

## ॥ వినాయకుడు - సరస్వతీ పూజ ॥

వినాయకుడు విద్యకు, సరస్వతి శిక్షణకు ప్రతీక. ఈ రెండింటిలో ఏది లేకపోయినా మరోదానికి ఉనికి వుండదు. శిక్షణ అంటే పాఠశాలలో చదువు చెప్పడం, బాష, లిపి, గణితం, ఇతిహాసం శిల్పం, రసాయనం, చికిత్స, కళ, విజ్ఞానం మొదలైన భౌతిక విజ్ఞానానికి సంబంధించిన జ్ఞానం యీ శిక్షణలో లభిస్తుంది. సంసారిక జీవనంలో సుఖశాంతుల కోసం ఈ భౌతిక జ్ఞానం అవసరం ఎంతయినా వుంది. ఇదే సరస్వతీ ఆరాధన.

విద్యకు ప్రతినిధి వినాయకుడు. విద్య అంటే వివేకం మరియు సద్భావనల శక్తి, సద్గుణాలు కూడ ఈ కోవకే చెందుతాయి. ఉచితానుచితాలు, ఏది చెయ్యాలి, ఏది చెయ్యకూడదు అనే వివేకం విద్యావంతులకే వుంటుంది. ఈనాడు చిన్న చిన్న లాభ-నష్టాల కన్నా దీర్ఘకాలిక లాభనష్టాలకే ప్రాముఖ్యతనిస్తున్నాడు. అంతేకాక దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కొంచెం కష్టాలను కూడ సహించి, భవిష్యత్తులో ఎదురయ్యే కఠిన పరిస్థితులను, హానిని శంకించి తాత్కాలిక ప్రలోభాలకు ఆకర్షణలకు లొంగకుండా సాహసాన్ని, ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆలోచనలు మరియు వర్ణాలను సక్రమ స్థితిలో వుంచడానికి చేసే శ్రమను, గణేషుని ఆరాధనలో చేసే తపస్సుగా భావించవచ్చు. ఉన్నతస్థాయి ఆదర్శవాద సద్భావనలు ఎవరి ఆలోచనలలో వుంటాయో , వారిని గణేషుడు అనవచ్చు.

వినాయకుడి తరువాత సరస్వతీ పూజ జరుగుతుంది. గణేషుడికి ప్రథమస్థానం, సరస్వతికి రెండవస్థానం ఇవ్వబడ్డాయి. భావనకు ప్రాధాన్యత, చతురతకు ద్వితీయ స్థానంగా భావించబడుతోంది. ధర్మం, కర్తవ్యం మరియు ఔచిత్యం అనగా గణేషుని నియంత్రణ మన అన్ని కార్యాలలోను వుండాలి. లేకపోతే నిరంకుశులై పతన దిశవైపు పయనించి అధ:పాతాళానికి జారిపోవడం జరుగుతుంది. శిక్షణను, బుద్ధిని దురుపయోగం చేయకూడదు. బాలకుని ద్వారా ఏదయితే ప్రగతి జరిగిందో అది పతనావస్థవైపు కాకుండా ఊర్ధ్వముఖంగా తీసుకెళ్ళే విధంగా వుండాలి. మస్తిష్కంలో ఎల్లప్పుడూ వివేక నియంత్రణ కోసం ఈతథ్యాన్ని హృదయంలో ప్రతిష్ఠించుకోవడం కోసం బాలకుడు విద్యారంభ సమయంలో గణేషుని పూజిస్తాడు.

తల్లిప్రేమ ఏ ప్రకారం పుత్రునికి ఈ జీవనం అవసరమో సరస్వతి అనుగ్రహం కూడ మనిషి మీద ఆ జీవనం వుండాలి. సరస్వతి మనకు ప్రత్యక్షదైవం. అధ్యయనం ద్వారానే ఆమె ఆరాధన చేయడం జరుగుతుంది. ఉపాసన, ఆహారం, స్నానం, శయనం అధ్యయనాలు కూడ మన దైనిక జీవనంలో అవసరమైన ఒక అంగంగా చేసుకుంటే సరస్వతి పూజ తాత్పర్యాన్ని అర్థం చేసుకున్నట్లే అని భావించవచ్చు.

## ॥ గణేశ పూజ ॥

**క్రియ-భావన :** బాలకుని చేత అక్షతలు, పూలు గణపతి చిత్రపటం ముందు సమర్పింపజేస్తూ గణపతి ఆవాహన, పూజ ద్వారా వివేక అధిష్ఠాన దేవత బాలకుని భావనలను స్పర్శిస్తోంది. గణపతి అనుగ్రహం వలన బాలకుడు మేధావిగా, వివేకశీలుడుగా తయారవుతాడని భావన చేయాలి.

**ఓం గణానాం త్వా గణపతి ఀ (గ్వం) హవామహే**
**ప్రియాణాం, త్వా ప్రియపతి ఀ (గ్వం) హవామమే,**
**నిధీనాం త్వా నిధిపతి ఀ (గ్వం) హవామహే, వసోమమ।**
**ఆహమజాని గర్భధమాత్వమజాసి గర్భధమ్॥** - 23.1
**ఓం గణపతయే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

## ॥ సరస్వతీ పూజ ॥

బాలకుని చేత పుష్పాక్షతలను మంత్రంతో పాటు సరస్వతి చిత్రపటం ముందు అర్పింపజేస్తూ ఈ బాలకుడు కళ, జ్ఞానం, సంవేదనల అధిష్ఠాన దేవత సరస్వతీ దేవి స్నేహానికి పాత్రుడవుతున్నాడని ఆమె ఛత్రఛాయలో బాలకుడు రసాస్వాదన చేస్తూ ముందుకు సాగుతాడని భావన చేయాలి.

**ఓం పావకా నః సరస్వతీ, వాజేభిర్వాజినీవతీ।**
**యజ్ఞం వష్టుధియావసుః । ఓం సరస్వత్యై నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥** - 20.84

## ॥ ఉపకరణాలు - వస్తువుల పవిత్రత ॥

పలక, బలపం యివి విద్యారంభానికి కావలసిన ముఖ్య వస్తువులు. వీటిని వేదమంత్రాలతో అభిమంత్రించడం వలన వాటి ప్రారంభిక ప్రభావం కళ్యాణకారకంగా వుంటుంది. విద్యార్జనలో వాటి సహాయం లభిస్తుంది. వాటి పవిత్రతను స్థిరంగా వుంచవచ్చు.

ప్రతి పనిలో కూడ ఉపకరణాల పవిత్రత ఎంతో అవసరం. సాధనాలు పవిత్రంగా వుంటే విజయం సులభమవుతుంది. తప్పుడు ఉపాయాలు, దూషిత ఉపకరణాల వలన ఏదైనా కొంత లాభం చేకూరినా అది అంత సుఖప్రదంగా వుండదు. స్వచ్ఛమైన పాత్రలో వున్న పాలనే త్రాగగలం, దుర్గంధ భూయిష్టమైన పాత్రలో వుంచితే అవి విరిగిపోతాయి. అవి త్రాగడం వలన రోగాలు వికారాలు కలుగుతాయి. అదే విధంగా అర్హతలేని ఉపకరణాల ద్వారా ఏ పని చేసినా బయటకు ఎంత బాగా కనిపించినా ఎంత త్వరగా విజయం లభించినా అది అవాంఛనీయమైనది.

శిక్షణను అర్థించే వారి ధ్యానం విద్య మహత్యం మీద, ఉపకరణాల పవిత్రత మీద ఆకర్షింపబడేటట్లు చేయడమే ఈ విద్యారంభ సంస్కార ప్రయోజనం. అధ్యయనం నిమిత్త మాత్రమే. వస్తు రూపేణా ఉపకరణాల పవిత్రతకు యిక్కడ ఒక ఆదర్శ దృష్టి కోణం నుండి చూడబడింది. మనం ఎటువంటి ప్రయోగాలు, కార్యాలు చేసినా శీఘ్ర ప్రయోజనాలనాశించి తొందరపాటులో అర్హతలేని ఉపకరణాలనుఉపయోగించకూడదు. ప్రతి వస్తువు కూడ అన్ని రకాలుగా పవిత్రంగా వుండాలి.

**శిక్షణకు మూడు అధిష్ఠాన దేవతలు :** ఉపాసనా వైజ్ఞానికులు కలం లేదా బలపం అధిష్ఠాన దేవత ధృతి అని కలంలో ఉపయోగించే సిరా అధిష్ఠాన దేవత పుష్టి అని, పలక లేక కాగితం అధిష్ఠాన దేవత తుష్టి అని తెలియజేస్తున్నారు. షోడశ మాతృకలలో ధృతి, పుష్టి, తుష్టి అని తెలియజేస్తున్నారు. షోడశ మాతృకలలో ధృతి, పుష్టి, తుష్టి ఈ ముగ్గురు దేవతలు కూడా ఆ మూడు భావనలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ మూడూ కూడా విద్యా ప్రాప్తికి ఆధారమైనవి. నిర్ధారిత మంత్రాలలో ఈ మూడు శక్తుల ఆవాహన, వందన, అభ్యర్థన జరుగుతుంది.

## ॥ లేఖనీ పూజ ॥

విద్యారంభంలో ముందుగా కలం, బలపం చేతిలోకి తీసుకోవాలి. దీని దేవత ధృతికి భావం అభిరుచి, విద్యా ప్రాప్తిని కోరే వారి అంతరంగంలో ఏదయినా అభిరుచి అనేది వుంటే ప్రగతి కోసం కావలసిన సాధనాలను ఎప్పటికప్పుడు తయారు చేసుకుంటూ ముందుకు వెళతాడు. అభిరుచి లేని వాడు చదవక పోవడమే గాక ఏ పనినైనా బారంగానే భావిస్తాడు. మనసు లగ్నం కాదు. మనసు లేకుండా చేసే పని అస్తవ్యస్తంగా తయారవుతుంది. ఇటువంటి దశలో ఎటువంటి ఫలితం సాధ్యం కాదు.

తల్లిదండ్రుల కర్తవ్యం ఏమిటంటే బాలకుని అభిరుచిని నిద్రలేపి, విద్య లాభాలను గురించి చెబుతూ వుండాలి. కొన్ని ఉదాహరణలు కథల రూపంలో వినిపిస్తూ విద్య వలన ఉచ్ఛస్థితి లభించడంతో ధనం, కీర్తి లభిస్తాయని తెలియజేయాలి. ఈ లేఖనీ పూజ, అధ్యయనంలో బాలకుని అభిరుచి నిరంతరం పెరుగుతుంది అనే భావనతో చేయాలి.

**క్రియ-భావన :** పూలు, అక్షతలు బాలకుని చేతిలో వుంచాలి. వేదిక మీద వుంచిన లేఖని మీద మంత్రంతో పాటు శ్రద్ధాపూర్వకంగా సమర్పించేట్టు చూడాలి. ధృతి యొక్క శక్తి విద్యా ప్రాప్తిలో బాలకుని అభిరుచి సంస్కరింపబడుతోంది. అని భావన చేయాలి.

**ఓం పురుదస్మో విసురూప ఉ ఇందుః, అంతర్మహిమాన**
**మానంజ్ధీరః ॥ ఏకపదీం ద్విపదీం త్రిపదీం**
**చతుష్పదీం, అష్టాపదీం భువనాను ప్రథన్తా ౭ (గ్వం) స్వాహా** - 8.30

## ॥ సిరాబుడ్డి పూజ ॥

కలం ఉపయోగం సిరాబుడ్డి ద్వారా జరుగుతుంది. అందువలన కలం తరువాత సిరాబుడ్డి పూజ జరుగుతుంది. ఈ సిరాబుడ్డి అధిష్ఠాన దేవత పుష్టి. పుష్టి అంటే ఏకాగ్రత, ఏకాగ్రత వుంటే అధ్యయన ప్రక్రియ నిరంతరం అగ్రగామిగా వుంటుంది. కొంతమందికి బుద్ధి బాగానే వుంటుంది. మస్తిష్కం చురుగ్గా పని చేస్తుంది. చదవాలనే యిష్టం కూడా వుంటుంది. అయితే మనసు అనేక విధాలుగా పరిభ్రమిస్తూ వుంటుంది.

నిలకడగా వుండదు. విషయంలో ఏకాగ్ర చిత్తం వుండదు. ఏకాగ్రత లేని విద్యార్థి ప్రగతి సందిగ్ధంలో పడుతుంది. ఆరంభంలో మందబుద్ధి అని పేరు బడ్డ వారెందరో ముందు ముందు ప్రతిభాశాలురుగా తయారవడం కూడ చూడవచ్చు. ఇటువంటి ఆశ్చర్యకరమైన పరివర్తన వెనుక వారి ఏకాగ్రతే కారణం.

సిరాబుడ్డి కంఠానికి రక్షాసూత్రం కట్టి ధూపం, అక్షతలు, పూలు మొదలయిన వాటితో పూజ చేయాలి. ఈ సిరాబుడ్డి అధిష్ఠాన దేవత పుష్టికి వందనం శిక్షార్థికి ఏకాగ్రత అభ్యసిస్తే విద్యా ప్రాప్తిలో ఆకాశజనకమైన విజయం లభిస్తుంది.

**క్రియ-భావన :** వేదిక మీద వుంచిన సిరాబుడ్డికి బాలకుని చేత పూజ సామాగ్రితో పూజ చేయిస్తూ పుష్టి శక్తి సాన్నిధ్యం వలన బాలకుడు బుద్ధి తీవ్రతను ఏకాగ్రతను పొందుతున్నాడు. అని భావన చేయాలి.

**ఓం దేవీస్తిస్రస్తిస్రో దేవీర్వయోధసం, పతిమింద్రవర్ధయన్।**
**జగత్యా ఛందసేంద్రియ ౘ (గ్వం) శూషమింద్రే వయో**
**దధద్వసువనే వసుధేయస్య వ్యంతు యజ ॥** - 28.41

## ॥ పలక / కాగితం పూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** దీనియొక్క అధిష్ఠాత్రి తుష్టి అంటే శ్రమశీలత. అధ్యయనం కోసం అభిరుచి, ఏకాగ్రత ఎంత అవసరమో శ్రమశీలత కూడా అంతే అవసరం చుద్దాం, చేద్దాం అనే సోమరి స్వభావం వున్నవారు అభిరుచి, ఏకాగ్రత వున్నా కూడ శ్రమించే తత్వం లేకపోవడం వలన చవడం ఆపివేసి మరో పనిమీద లగ్నమవుతాడు. అలసత్వం, నిష్క్రియా పరత్వం యిలాంటి దుర్గుణాల వలన ఒక పనిచేస్తూనే మరో పనిలో తలదూర్చడం జరుగుతుంది. భౌతిక, నిర్మాణాత్మక కార్యాలలో విజయం శారీరక శ్రమ మీద ఎలా ఆధారపడి వుంటుందో అలాగే మానసిక ప్రయోజనాలు మానసిక శ్రమ మీద ఆధారపడి వుంటాయి. శ్రమించకుండా ఈ ప్రపంచంలో ఏదీ సాధించలేం. సాధనాలు ఎంత ప్రాచుర్యం పొందినవైనా, ఎంత యోగ్యత కలిగినవైనా వాటిని ఉపయోగించుకున్నప్పుడే వాటి లాభం మనకు కలుగుతుంది. ఈ ఉపయోగించుకోవడంలో శ్రమ యిమిడి వుంది.

పై ఉపకరణాల పూజతో మన సాధనాలన్నీ పవిత్రమవుతున్నట్లు బావన చేయాలి. విద్య కూడ పవిత్ర సాధనాలతో, పవిత్ర ఉద్దేశాల కోసం అభ్యసించడం జరుగుతుంది. అభిరుచి, ఏకాగ్రత, శ్రమశీలత ఆధారంగా శ్రేష్ఠ మార్గంలో విద్యా లాభాలు పొందడం జరుగుతుంది.

**క్రియ-భావన :** బాలకుని చేత పలక / కాగితంకు పూజ చేయిస్తూ... ఈ పూజతో బాలకుడు తుష్టి శక్తితో సంపర్కం పొందుతున్నాడు. ఈ శక్తి వలన శ్రమ, సాధనల శక్తి బాలకునికి లభిస్తుంది. అని భావన చేయాలి.

**ఓం సరస్వతీ యోన్యాం గర్భమన్తరశ్విభ్యాం,**
**పత్నీ సుకృతం బిభర్తి। అపా ఊ (గ్వం) రసేన వరుణోన**
**సామ్నేంద్ర ఊ (గ్వం), శ్రియై జనయన్నప్సు రాజా॥** - 19.94

## ॥ గురుపూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** విద్యార్జన కోసం గురువు సాన్నిధ్యంలోకి వెళ్ళడం అనివార్యం. గోమాత లేగదూడకు ఏవిధంగా పాలనిస్తుందో, అదే తరహాలో గురువు తన శిష్యులకు విద్యరూపంలో అమృతాన్ని త్రాగిస్తాడు. ఈ ప్రక్రియలో గురుశిష్యుల మధ్య పరస్పర శ్రద్ధ - అవగాహన ఎంతయినా అవసరం. తల్లిదండ్రులతో పాటుగా గురువుకు కూడా ఒక ప్రత్యేక స్థానం వుంది. తల్లిని బ్రహ్మతోను, తండ్రిని విష్ణువుతోను, గురువును మహేశ్వరునితోను పోల్చవచ్చు, త్రిమూర్తులను మనం ఏవిధంగా పూజిస్తామో అదేవిధమైన పూజలకు ఈ ముగ్గురూ అర్హులు. విద్యారంభం సంస్కారంలో గురువుకి మాలవేసి పూలు, రక్షాసూత్రం, తిలకం, ఆరతి ఫలం మొదలైనవి సమర్పించి శ్రద్ధాంజలి అర్పిస్తూ నమస్కారం చేయాలి.

గురువును తండ్రిలాగా భావించడం, సమయా సమయాలలో అభివాదం చేయడం, వారి ఆదేశాలను పాటించడం, వారి నిర్దేశాన్ని ఆచరించడం గురుపూజ ప్రయోజనం. శ్రమ, శిష్టాచారాల ద్వారా గురువును ప్రసన్నం చేసుకోవాలి. ఇదేవిధంగా గురువు కూడా శిష్యులను తన పుత్రులుగా భావించి అక్షర జ్ఞానమే కాకుండా స్నేహం, సద్భావన వాత్సల్యాలను కూడ ప్రసాదించాలి.

**క్రియ-భావన :** మంత్రంతో బాలకుని చేత గురువుకు పూజ చేయిస్తూ ఈ శ్రద్ధా ప్రక్రియ ద్వారా బాలకుడిలో శిష్యోచిత సద్గుణాలు వికసించుచున్నాయి. వీటి ఆధారంగా గురుశిష్యులు యిద్దరూ ధన్యులవుతున్నారు. గురుతత్వ కృపను బాలకుడు పొందుతున్నాడు అని భావన చేయాలి.

**ఓం బృహస్పతే అతి యదర్యో ౨ అర్హాద్యుమద్విభాతి**
**క్రతుమజ్జనేషు, యద్దీదయచ్ఛవస ౨ బుతప్రజాత,**
**తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్। ఉపయామగృహితో ౨ సి**
**బృహస్పతయే, త్వైష తే యోనిః బృహస్పతే త్వా॥**
**ఓం శ్రీ గురవే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి**

**- 26:3 తైత్త స.1.8:22.12**

## ॥ అక్షరలేఖనం పూజ ॥

బాలకుని చేత పలక మీద ఓం భూర్భువ స్వః అని వ్రాయించాలి. ఓం పరమాత్ముని శ్రేష్ఠ నామం. భూః భువః స్వః అనే పదాలకు చాలా అర్థాలున్నాయి. అయితే ఈ విద్యారంభ సంస్కారంలో భూ : అంటే శ్రమ, భువః అంటే సంయమనం, స్వః అంటే వివేకం అని తెలుసుకోవాలి. శిక్షణ అనేది ఈ మూడు గుణాలను జాగృతం చేసేదిగా, సమున్నతకారిణిగా వుండాలి. శిక్షకుడు శ్రామికుడు, సంయమనపరుడు, వివేకవంతుడు అయితే అతని విద్య సార్థకమైనట్లే. అలాకాని చదువుకున్న మూర్ఖులు గల్లీ గల్లీలో వ్యాపించియున్నారు. ధన సంసాదన, వ్యర్థ ప్రేలాపనలు తప్ప వారు ఇంకేమీ చేయలేరు. విద్యారంభ సమయంలో ఈ పంచాక్షరి గాయత్రి మంత్రాన్ని వ్రాయించడంలో ఉద్దేశ్యం ఏమిటంటే ఓం వలన బాలకుడు పరమాత్మకు తన మనోభూమిలో సర్వోన్నత స్థానాన్ని ఇవ్వాలి.

ఆస్తికుడై ఈశ్వరుని యందు భయభక్తులతో, సదాచారుడుగా తయారై సంయమనం మరియు వ్యవస్థల మీద ధ్యానాన్ని వుంచి, భ్రాంతులకు ప్రలోభాలకు దూరంగా వివేకాన్ని సొంతం చేసుకుని అడుతూ, పాడుతూ ఇతరులకు ప్రసన్నం చేసుకునే ప్రక్రియను జీవితంలో అవలంబించాలి. ఈ పంచాక్షరి శిక్షణ ఉద్దేశ్యసారం ఇదే.

ఏదయితే మనిషిలోని సద్గుణాలను పెంచుతుందో అదే విద్య. ఓం భూర్భువః స్వః ప్రథమంగా ఈ దృష్టితోనే వ్రాయించడం జరుగుతుంది.

**క్రియ-భావన :** అక్షరాలను వ్రాయించిన తరువాత వాటి మీద అక్షతలు, పూలు బాలకుని చేత సమర్పింపజేస్తూ బాలకుని అంత:కరణంలో జ్ఞానోదయం అవుతున్నదని, అది వ్యక్తీకరించే శక్తిని బాలకుడు పొందుతున్నాడు అని భావన చేయాలి.

**ఓం నమః శంభవాయ చ మయో భవాయచ,**
**నమః శంకరాయ చ మయస్కరాయ చ,**
**నమః శివాయ చ శివతరాయ చ।** - 16.41

తరపున అగ్నిస్థాపన నుండి గాయత్రీ మంత్ర ఆహుతులు వరకు పూర్తి చేయాలి.

## ॥ విశేష ఆహుతులు ॥

హవన సామాగ్రిలో తీపి పదార్థాన్ని కలిపి అయిదు ఆహుతులను ఈ క్రింది మంత్రంతో బాలకుని చేత వేయించాలి. సంస్కారం ద్వారా బాలకునిలో పడే ప్రభావం ఈ యజ్ఞం వలన స్థిరంగా, బలిష్టంగా తయారవుతున్నది అని భావన చేయాలి.

**ఓం సరస్వతీ మనసా పేశలం, వసు నాసత్యాభ్యాం వయతి దర్శతం**
**వపుః। రసం పరిస్తుతా న రోహితం, నగ్నహుర్ధీరస్తసరం న వేమ**
**స్వాహా। ఇదం సరస్వత్యై ఇదం న మమ॥** - 19.83

విశేష ఆహుతులు తరువాత మిగిలిన యజ్ఞ కార్యక్రమాన్ని పూర్తి చేసి ఆశీర్వచనం, విసర్జన జయఘోషల తరువాత ప్రసాద వితరణతో కార్యక్రమాన్ని ముగించాలి.

***

**పురుగు బట్టలను తినివేసినట్లు అసూయ మనిషిని తినివేస్తుంది.**

# 6. యజ్ఞోపవీత సంస్కారము
## (ఉపనయనం)

**సంస్కార ప్రయోజనం :** శిఖ, సూత్రము ఈ రెండూ కూడ భారతీయ సంస్కృతికి పూజనీయమైన రెండు ప్రతీకలు. కేశ ఖండన సంస్కార సమయంలో స్థాపించబడే శిఖ భారతీయ సంస్కృతికి ఆధారభూతమయినది. యజ్ఞోపవీతము సాంస్కృతిక విలువల మీద ఆధారపడి జీవితంలో సమగ్రమైన పరివర్తనా సంకల్పానికి ప్రతీక. దీనితోపాటు గాయత్రీ మంత్ర గురుదీక్ష కూడా యివ్వబడుతుంది. దీక్ష, యజ్ఞోపవీతం కలసి ద్విజత్వ సంస్కారాన్ని సంపన్నం చేస్తాయి. దీని అర్థం రెండవ జన్మ "జన్మనా జాయతే శూద్రః సంస్కారాద్ ద్విజ్ ఉచ్యతే" అనేది శాస్త్ర వచనము.

జన్మతో మానవుడు ఒక రకంగా పశు సమానుడు. వానిలో జంతువు వలె స్వార్థ ప్రవృత్తులు వుంటాయి. అయితే ఉత్కృష్టమైన, ఆదర్శవంతమైన పూజల ద్వారా మనిషిగా తయారవుతాడు. మనిషి మానవతా వాదిగా ఉచ్చస్తరమైన జీవితాన్ని జీవిస్తూ, దాని మీద ఆధారపడి తన కార్యపద్ధతిని నిర్ధారించుకుంటాడో అపుడు పశు యోనిని వదలి మానవ యోనిలో ప్రవేశించాడని చెప్పవచ్చు. ఈ సృష్టి అంతా స్త్రీ, పురుషులతో నిండి యున్నది. స్వార్థ, సంకీర్ణ స్వభావం నుండి బయటపడి ఉన్నతమైన పరమార్థంలో ప్రవేశించడం, పశుత్వాన్ని వదలి మానవత్వాన్ని గ్రహించడమే రెండవ జన్మ. శరీరము యితర జీవుల వలె తల్లిదండ్రుల రజో – వీర్య సంపర్కం వలన లభిస్తుంది. ఆదర్శవాద జీవన లక్ష్యాన్ని ధారణ చేసే ప్రతిజ్ఞతోనే వాస్తవిక మనుష్య జన్మలో ప్రవేశించాలి. దీనినే ద్విజత్వం అంటారు. ద్విజత్వం అంటే రెండవ జన్మ. ధర్మానుయాయి అయిన ప్రతి హిందువు ఆదర్శవాద జీవనాన్ని జీవించాలి. ద్విజుడుగా తయారవ్వాలి. ఈ విలువైన సత్యాన్ని ధారణ చేసే ప్రక్రియను వైభవంగా యజ్ఞోపవీతము లేదా ఉపనయన సంస్కారం పేరుతో చేయబడుతుంది. ఈ వ్రత బంధనాన్ని జీవితాంతం స్మరించుకోవడం కోసం మరియు ఆచరణ ప్రతిజ్ఞకు ప్రతీకగా మూడు పోగుల యజ్ఞోపవీతాన్ని భుజం పై ధారణ చేయాలి.

దబాలకుని బుద్ధి, భావనలు ఈ సంస్కర ప్రయోజనాన్ని అర్థం చేసుకొని ఉత్సాహ పూర్వకంగా ఆచరించే స్థితికి వికసించినపుడు ఈ సంస్కారాన్ని చేయాలి.

యజ్ఞోపవీతానికి సంబంధించిన స్థూలమైన సూక్ష్మమైన కట్టుబాట్లు ఈ విధంగా వున్నాయి.

1. యజ్ఞోపవీతము గాయత్రీ ప్రతిమ, గాయత్రి త్రిపద. గాయత్రి మంత్రంలో మూడు చరణాలున్నాయి. దీని ఆధారణంగా యజ్ఞోపవీతంలో మూడు ముదులుంటాయి. మూడు ముదులను భూః భువః స్వః అను మూడు వ్యాహృతులుగా చెప్పబడింది. గాయత్రి మంత్రంలోని ఓంకారాన్ని బ్రహ్మ గ్రంధి (బ్రహ్మముడి) అంటారు. గాయత్రి మంత్రంలోని ఒక్కొక్క పదాన్ని తీసుకొని ఉపవీత రచన జరిగింది. ఈ ప్రతిమను శరీరంపై ధారణ చేయడంతో దానిని పూజించే, అర్పించే బాధ్యతను మూడు స్వీకరించాలి. దీనికోసం ప్రతి నిత్యం ఒక మాల గాయత్రి మంత్ర జపసాధన చేయాలి.

2. యజ్ఞోపవీతాన్ని వ్రత బంధనం అంటారు. వ్రత బంధనాలు లేకుండా మనిషి ఉన్నతి సంభవం కాదు. యజ్ఞోపవీతం వ్రతశీలతకు ప్రతీకగా పరిగణింప బడుతోంది. అందువలననే దీనిని సూత్రము అని చెప్పవచ్చు. యజ్ఞోపవీతంలో వున్న తొమ్మిది దారపు పోగులు తొమ్మిది గుణాలకు ప్రతీక దీనిని ధారణ చేసే ప్రతి ఒక్కరూ ఈ గుణాలను తనలో వృద్ధి చేసుకోవటానికి నిరంతరము దృష్టి నిలపాలి. దీనిని ఈ యజ్ఞోపవీతం నిరంతరము గుర్తు చేస్తూ వుంటుంది. గాయత్రి గీత ప్రకారం (గాయత్రి మహా విజ్ఞాన్ రెండవ భాగం) గాయత్రి మంత్రంలోని 9 పదాలలో సన్నిహితమై వున్న సూత్రాలు ఈవిధంగా వున్నాయి.

**1. తత్ :–** ఇది పరమాత్మ సజీవ అనుశాసనానికి ప్రతీక. జరా మృత్యువులు అతని పడుగు పేకలు. దీనిని ఆస్తికత్వము, ఈశ్వర నిష్ఠల ఆధారంగా గమనించాలి. ఉపాసన దీని ఆధారము.

**2 సవితుర్ :–** సవితాశక్తి ఉత్పాదక కేంద్రము. సాధకునిలో శక్తి వికసించాలి. జీవన సాధన వలన యిది సాధ్యమవుతుంది.

**3. వరేణ్యం :–** శ్రేష్ఠత్వాన్ని వరించడం. ఆదర్శ–నిష్ఠ, సత్యం, న్యాయం, నిజాయితీల రూపంలో ఈ భావం ఫలిస్తుంది.

**4. భర్గో :–** తేజస్సు విలాసాలనే నశింపజేస్తుంది. మృత్యువు సాహస రూపంలో గోచరిస్తుంది. నిర్మలత్వం నిర్భయరూపంలో ఫలిస్తుంది.

**5. దేవస్య :–** దివ్యత్వాన్ని వృద్ధి చేస్తుంది. సంతోషము, శాంతి నిస్పృహ, సంవేదన, కరుణ మొదలైన వాటి రూపంలో కనిపిస్తుంది.

**6. ధీమహిః :–** సద్గుణాలను ధరించే గుణం పాత్రతను వికసింపజేసుకోవడం, సమృద్ధి రూపంలో ఫలిస్తుంది.

**7. ధియో :–** దివ్యమైన మేధస్సు, వివేకానికి ప్రతీక, బుద్ధి, ఆలోచనాశక్తి నిర్ణయాత్మక శక్తి మొదలైనవి వృద్ధి చెందుతాయి.

**8. యోనః :–** దివ్య వరాలను మంచి ప్రయోజనాల కోసం వినియోగించడం. సంయమ శక్తికి ప్రతీక. ధైర్యము, బ్రహ్మ చర్యము మొదలైన వాటిని పెంపొందిస్తుంది.

**9. ప్రచోదయాత్ :–** దివ్య ప్రేరణ, ఆత్మీయతతో కూడిన సేవే సాధన, సత్కర్తవ్య నిష్ఠలను వికసింపజేస్తుంది.

యజ్ఞోపవీత దారాలలో సన్నిహితమైన నీతిని చెప్పడం జరిగింది. ఎటువంటి విలువలేని కాగితం సిరా సహాయంతో పుస్తకంగా తయారై అత్యంత గొప్ప జ్ఞాన – విజ్ఞానాలతో నిండుతుంది. అదే విధంగా. యజ్ఞోపవీతం లోని తొమ్మిది పోగులలో జీవన వికాస మార్గదర్శక సూత్రాలను నింపడం జరిగింది. ఈ శిక్షణను అనుక్షణం గుర్తు చేయడం కోసమే ఈ పోగులను మెడమీద, భుజం మీద, పీఠం మీద ధరించడం జరుగుతుంది. కాబట్టి జీవన వ్యవహారంలో దానిని మరచిపోవడం జరుగుదు.

యజ్ఞోపవీతాన్ని గాయత్రి మాత మరియు యజ్ఞ పితల సంయుక్త ప్రతిమగా గుర్తించబడింది. దీనికి కొన్ని నియమాలున్నాయి. అవి.

1. మల మూత్ర విసర్జన సమయంలో యజ్ఞోపవీతాన్ని కుడి చెవికి చుట్టుకొని చేతులు శుభ్రంగా కడుక్కున్న తరువాతనే తీయాలి. యజ్ఞోపవీతాన్ని నడుము పైకి జరిపి అపవిత్రం కాకుండా వుంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యము. ఈ నెపంతో మన వ్రత సంకల్పాన్ని మళ్ళీ మళ్ళీ స్మరించుకోవచ్చు.
2. యజ్ఞోపవీతంలో ఏదైనా ఒక పోగు తెగినా లేదా 6 మాసాలు దాటినా దానిని

మార్చి కొత్తది ధరించాలి. విరిగిన ప్రతిమను శరీరంపై ధరించము. పోగులు మురికిగా, అపరిశుద్ధంగా తయారయితే వెంటనే మార్చుకోవాలి.

3. జనన-మరణ సూతకం అయిన వెంటనే మార్చుకోవాలి. పసిపిల్లలు లేని మహిళలు కూడ యజ్ఞోపవీతం ధరించవచ్చు. అయితే ప్రతి మాసిక ఋతుక్రమం అయిన వెంటనే మార్చుకోవాలి.
4. యజ్ఞోపవీతాన్ని శరీరం నుండి వేరు చేయరాదు. శుభ్రం చేయడానికి దానిని క్రింద నుండి పైకి తిప్పుతూ చేయాలి. పొరపాటున శరీరం నుండి విడివడితే ప్రాయశ్చిత్తంగా ఒక మాల గాయత్రి మంత్ర జపం చేయాలి. లేదా కొత్తది ధరించాలి.
5. దేవ ప్రతిమ మర్యాదలను పాటించడం కోసం తాళపు గుత్తులు మొదలైన వాటిని దానికి కట్టకూడదు.

ఈ నియమాలను పాటించే స్థితికి చేరుకున్నపుడే బాలకునికి ఈ యజ్ఞోపవీత సంస్కారం చేయాలి.

యజ్ఞోపవీతం భారత ధర్మానికి తండ్రి, గాయత్రి తల్లి. ఈ రెండు ఒక జంట. యజ్ఞపిత భుజం మీద, గాయత్రి మాతను హృదయం మీద ధరించడం జరుగుతుంది. ప్రతి భారతీయ ధర్మానుయాయికి గాయత్రి గురుమంత్రము. ఈ దీక్షను యజ్ఞోపవీత సంస్కార సమయంలోనే విధిగా తీసుకోవాలి. జ్ఞాన కాగడాను, అంత:కరణంలో వున్న సద్గుణాలనే గురువుగా భావించాలి. ఈ రోజులలో తనను ఉద్ధరించుకుని యితరులను తన నావపై ఒడ్డుకు చేర్చగలిగే గురువులే కరువయ్యారు. ఎటుచూసినా కపటం, మోసమే ఎదురవుతున్నాయి. కాబట్టి వ్యక్తులను గురువుగా స్వీకరించకుండా వుండడమే మంచిది. అంతఃకరణ ప్రకాశ పుంజాన్ని ప్రత్యక్షంగా జ్ఞాన యజ్ఞపు దివ్యజ్యోతి ఎర్రకాగడాను సద్గురువుగా భావించాలి. యజ్ఞోపవీత సమయంలో శుద్ధమైన ఉచ్చారణ దృష్ట్యా ఎవరైనా శ్రేష్ఠ వ్యక్తితో మంత్రారంభ ప్రక్రియను పూర్తి చేయాలి.

**విశేష వ్యవస్థ :** యజ్ఞోపవీత సంస్కారం కోసం యజ్ఞ ఏర్పాట్లతో పాటు ఈ క్రింది వ్యవస్థను కూడ విశేష రూపంలో చేసుకోవాలి.

1. శరీర శృంగారం పై ఉదాసీనత కోసం యజ్ఞోపవీత సంస్కార సమయంలో బాలకునికి ముండనం చేయించరు. యజ్ఞోపవీత సంస్కారం చేయించుకునే బాలకునికి ఒకరోజు ముందుగానే వెంట్రుకలు తీయించి అణకువకు అనుగుణంగా తయారు చేయాలి.
2. ఎంత మందికి యజ్ఞోపవీతం కావాలో అన్ని మేఖలా కౌపీనములు, దండములు, యజ్ఞోపవీతములు, పసుపురంగు కండువాలు ఏర్పాటు చేయాలి. మేఖల, కౌపీనం రెండూ సంయుక్త రూపంలో యివ్వాలి. నడుముకు చుట్టుకునే కండువాను మేఖల అంటారు. కౌపీనం సుమారు 4 అంగుళాలు వెడెల్పు 1 1/2 అడుగుల పొడవు వుండాలి. దీనినే మేఖలతో పాటు కట్టి వుంచాలి. దండం కోసం లాఠీ లేదా బ్రహ్మ దండం లాంటి రూళ్ళ కర్రను ఉపయోగించవచ్చు యజ్ఞోపవీతానికి పుసుపు రాసి వుంచాలి. సంస్కార కార్యక్రమంలో అందరూ కనీసం నూతన కండువా ధరించాలి.
3. గురుపూజ కోసం కాగడా చిత్ర పటాన్ని సిద్ధం చేయాలి. గురువు ఒక వ్యక్తి కాదు. చైతన్య స్వరూపం ఆ బావనతో యుగశక్తికి ప్రతీక అయిన కాగడాని గురువుకు ప్రతీకగా భావించడం మంచిది.
4. వేదం అంటే జ్ఞానం. వేదపూజ కోసం వేద గ్రంథాలు లభించకపోతే ఏదో ఒక పవిత్ర గ్రంథాన్ని పసుపు రంగు వస్త్రంలో చుట్టి పూజా వేదికపై వుంచాలి.
5. గాయత్రి, సావిత్రి మరియు సరస్వతి పూజ కోసం అక్షతలతో ప్రతిమను ఏర్పాటు చేయాలి.

దేవ పూజ, రక్షా విధానం వరకు కర్మకాండను క్రమబద్ధంగా పూర్తి చేయాలి. సమయానుకూలంగా ప్రేరణలు మరియు వ్యాఖ్యానం చేయాలి.

## ॥ మేఖలా కౌపీన ధారణ ॥

**శిక్షణ-ప్రేరణ :** బ్రహ్మ చర్యాన్ని పాటించడం, ప్రతి కార్యంలోను జాగరూకత, సమయ పాలన - కర్తవ్యపాలనలో కటిబద్ధమై వుండే ప్రేరణ యివ్వడానికి ఈ మేఖలా - కౌపీన ధారణ చేయడం జరుగుతుంది. లంగోటా ధరించడమే కౌపీన

ధారణ అంటారు. పహిల్వానుల లాగానే బ్రహ్మచారులు లంగోటా ధరిస్తారు. ఇది బ్రహ్మచర్యానికి ప్రతీక. యువకులందరూ యిదే రీతి, నీతిని పాటించాలి. శారీరకంగా పెరిగే వయసులో శక్తిని అవసరమైన మేరకే వినియోగించుకొని శరీరాన్ని, మనసుని వికసింపజేసుకోవాలి. ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ పరిధిని దాటితే శారీరక, మానసిక వికాసం ఆగిపోతుంది. శక్తిని వృధాగా ఖర్చు చేస్తే ఆ వెలితిని భర్తీ చేయడం సాధ్యం కాదు శారీరక వృద్ధి స్త్రీలలో 20 సం.ల వరకు, పురుషులలో 25 సం.వరకు వుంటుంది. ఇది అందరూ కూడ తార్కికంగా శక్తిని సంరక్షించుకునే సమయం. కాబట్టి మానసిక, శారీరక ఆరోగ్యాలను వికసింపజేసుకోవడంలోనే ఆ శక్తిని వినియోగించుకోవాలి. అలాగే విద్యార్జనకు, మానసిక వికాసానికి వ్యాయామం మరియు బ్రహ్మచర్యం ద్వారా శరీరక పరిపుష్టతను ప్రాప్తించుకునే సమయం కూడా యిదే. పిన్న వయసులో జీవితాన్ని ఆటవస్తువుగా అనుభవించేవారు ఒకవిధంగా ఆత్మహత్యా సదృశులే.

నడుముకు మేఖలా ధారణలోని ప్రయోజనం యిదే. పోలీసులు సైనికులు నడుముకు బెల్టు బిగించి కర్తవ్యాన్ని నిర్వహిస్తారు. నడుం బిగించి కటిబద్ధులు కావడం జాగరూకతకు, సతర్కతకు చిహ్నాలు, సోమరితనం, నిర్లక్ష్యం వదలివేసి నియమిత కర్మకోసం మనిషి సదా ఉత్సాహంగా ప్రసన్నతతో తత్పరుడై వుండాలి. నిర్లక్ష్యము, సోమరితనం, దీర్ఘకాలయాపన లాంటి దుర్గుణాల జోలికి కూడా వెళ్ళకూడదు. సోమరి స్వభావం కలవారు తమను తామే నాశనం చేసుకుంటారు. సోమరితనం అనేది శారీకరమైన, మానసికమైనా, ఆర్థికమైనా దానిని దౌర్భాగ్యం, దారిద్ర్యం అని చెప్పాలి. ఈ చెడు అలవాటుకు ఎప్పుడూ దూరంగానే వుండాలి. దీని కోసం కౌపీన ధారణ ద్వారా యజ్ఞోపవీత దారునికి కార్యక్షేత్రంలోను, సంసారంలోను సదా తన కర్తవ్య పాలన కోసం ఒక సైనికుని తరహాలో కటిబద్ధుడై వుండాలి. అనే ప్రేరణ లభిస్తుంది. జాగరూకత, సామర్థ్యమును, స్ఫూర్తి మరియు ఆశలను, సాహసం మరియు ధైర్యాలను తన సహచరులుగా చేసుకోవాలి.

**క్రియ-భావన :** మేఖల మరియు కౌపీనములను ఒకటిగా చేసి ఆచార్యుడు మూడుసార్లు గాయత్రి మంత్రాన్ని ఉచ్చరిస్తూ దానిమీద జలం చిలకరించాలి. దానిలో సమయము మరియు సమర్థతల సంస్కారం ఉదయిస్తున్నదని భావన చేయాలి.

సించనం అయిన తరువాత దానిని సంస్కారం చేయించుకునే వారి వద్దకు తీసుకెళ్ళి అతని చేతిలో వుంచాలి. మంత్రోచ్ఛారణతో పాటు ప్రాణశక్తి సంరక్షణ మరియు మంచి ప్రణాళికలు ఆచరించే బాధ్యతలు మనలో ఉదయిస్తున్నాయి. అని భావన చేయాలి. వాటిని సాహసంతో మరియు ప్రసన్నతతో స్వీకరిస్తున్నాము. ఈ దిశలో ఎదురయ్యే వారి ప్రతి ఆలోచనను సహకారాన్ని మరియు భావనలను గౌరవంగా స్వీకరిస్తాము. మేఖల కౌపీనంతోపాటు దైవీ సంస్కారాలను కూడా వరిస్తున్నాము. మంత్రం పూర్తయిన తరువాత దానిని అతడు నడుముకు కట్టుకొంటూ లంగోటా ధరించే అభ్యాసం కూడా చేస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం ఇయం దురుక్తం పరిబాధ మానా,**
**వర్ణం పవిత్రం పునతీమ ఆగాత్।**
**ప్రాణాపానాభ్యాం బలమాదధానా,**
**స్వసాదేవి సుభగా మేఖలేయమ్॥** - పార.గృ.సూ. 2.2.8

## ॥ దండ ధారణ ॥

**శిక్షణ-ప్రేరణ :** ఆశ్రమవాసులైన బ్రాహ్మచారులచే దండధారణ చేయించడం జరుగుతుంది. దీనితోపాటు అనేక స్థూల ప్రేరణలు జోడించబడి వున్నాయి. దైనిక ఉపయోగంలో కుక్కలు, పాములు, తేళ్ళు మొదలైన వాటి నుండి రక్షణ, చిన్న నీటి మడుగులను త్రవ్వడం, శత్రువుల ఆక్రమణ నుండి ఆత్మరక్షణ, మన శక్తి సామర్థ్యాలను, సాహసాన్ని ప్రదర్శించడం మొదలైన ప్రయోజనాలు ఎన్నో వున్నాయి. ఆయుధాలలో లాఠీ అనేది సర్వసులభము మరియు నమ్మదగినది. అది తోడుగా వుంటే సాహసం ఇనుమడిస్తుంది. లాఠీని తిప్పడం ఒక ఉన్నతమైన వ్యాయామము. దీని వలన దేహబలము, మానసిక బలము కూడా పెరుగుతాయి. ధర్మాన్ని ప్రేమించే ప్రతివారికీ లాఠీని తిప్పడం తెలియాలి. దాని ద్వారా దుష్టులు, ఆకతాయిలు మరియు ఆధర్మపరుల ఉత్సాహాన్ని ఓడించే సామర్థ్యాన్ని చూపవచ్చు.

అన్యాయాన్ని సహించడం అన్యాయం చేసినంత పాపంతో సమానం అన్యాయం చేసిన వారు చనిపోయిన తరువాత నరకానికి వెళతారు. అన్యాయాన్ని సహించేవారు ఈ జన్మలోనే హాని, అవమానము, అసౌకర్యము, ఆటంకము మొదలైన కష్టాలను

అనుభవించాలి. ఇందువలన ధర్మాన్ని ప్రేమించే ప్రతివారు అవినీతికి ప్రబల విరోధంగా వుండడం కోసం సదా తత్పరులై వుంచాలి. ఈ తత్పరతకు ఒక ప్రతీక - ఉపకరణం లాఠీ. యజ్ఞోపవీత ధారణ చేయడంలోని అర్థం పశుత్వాన్ని త్యజించి, మానవతను అంగీకరించడం. ఈ పరివర్తన ప్రక్రియలో నరపశువుల రోషము మరియు అసంతృప్తిని నిమిత్తమాత్రం చేయడం జరగుతుంది. వందమంది అబద్దాల కోరులు వున్నచోట ఒక సత్యావాదిని సతాయించడం తిరస్కరించడం జరుగుతుంది. అలాంటి సంఘటనలను దృష్టిలో వుంచుకొని ధైర్యాన్ని, సాహసాన్ని, ఆత్మబలాన్ని ఏకం చేయవలసి వుంటుంది. ఈ విషయాన్ని సదా స్మరించుకోవడం కోసం యీ దండ ధారణ విధానాన్ని రూపొందించడం జరిగింది.

అనేక కణుపులున్న వెదరు ముక్క ద్వారా ఈ దండం తయారవుతుంది. అనేక మంది వ్యక్తులతో కలసి మెలసి సంఘటితంగా వుండడం వలనే ధర్మ రక్షణకు కావలసిన శక్తి నిర్మాణం జరుగుతుంది. అనేది దీనిలోని గూఢార్థం. సంఘశక్తియే ఈ యుగంలో సర్వశక్తివంతమైనది. దీని ద్వారానే ధర్మ రక్షణ, అధర్మ నాశనం జరుగుతుంది. అలాంటి ధర్మాత్ములు చాలా కొద్దిమందే వుంటారు. వారు కూడ అసంఘటితంగా వుండడం వలన వారి ఆదర్శాలు ఉన్నతమైనప్పటికీ వ్యవహార దృష్టికి వచ్చేటప్పటికి ఎందుకూ పనికి రాకుండా పోతున్నారు. అసంఘటిత ధర్మ ప్రేమికులు ఒక వేళ విఫలమయినా, తిరస్కరించబడినా అందులో ఆశ్చర్యపడవలసినది ఏమియు లేదు. చిన్న చిన్న ఖండాలతో తయారైన దండధారణ చేసే సమయంలో యజ్ఞోపవీత దారుడు ఆదర్శపాలనలో తననొక సాహసి, శూరుడుగానే కాక సంఘటిత శక్తి ఉపయోగాన్ని, ఆవశ్యకతను అర్థం చేసుకుని స్వీకరించగలగాలి. తన పరిసర ప్రాంతాలలోని ధర్మ ప్రేమికులను సంఘటితపరచే విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

**క్రియ-భావన :** గాయత్రి మంత్రంతో దండానికి రక్షాసూత్రం కట్టాలి. ఆ దండాన్ని మంత్రంతో పాటు ఉపనయన సంస్కారం చేయించుకునే వారికి అందజేయాలి అతడు దానిని తీసుకొని రెండు చేతులతో నుదుటికి తాకించాలి. ఆధ్యాత్మిక క్షేత్ర అనుశాసనాన్ని గ్రహిస్తున్నానని, దానితోపాటు దైవీ శక్తులు వారి ప్రవృత్తులను శక్తులను

ప్రసాదిస్తున్నారని, దానితోపాటు దైవీ శక్తులు వారి ప్రవృత్తులను, శక్తులను ప్రసాదిస్తున్నారని భావన చేయాలి.

**ఓం యో మే దండః పరాపతద్, వైహాయసో౽ దిభూమ్యామ్।**
**తమహం పునరాదద ఆయుషే, బ్రహ్మణే బ్రహ్మవర్చసాయ ॥**

**- పార.గృ. సూ.2.2.12**

## ॥ యజ్ఞోపవీత పూజ ॥

యజ్ఞోపవీతం దైవ ప్రతిమ. దానిని స్థాపించుటకు ముందు దానిని శుద్ధి చేయడం, దానిలో ప్రాణ ప్రతిష్ఠాక్రమం జరుగుతుంది. యజ్ఞోపవీతాన్ని సర్వప్రథమంగా పవిత్రీకరణ చేయాలి. సంభవమైతే దానిని గంగాజలంతో శుద్ధి చేయాలి. లేదా మామూలు జలంతో చేయవచ్చు. దీని ద్వారా అప్పటివరకు దాని మీద పడివున్న స్పర్శా సంస్కారాలు దూరమవుతాయి. తరువాత దానిని రెండు చేతుల మధ్య వుంచుకొని పదిసార్లు గాయత్రి మంత్ర మానసిక జపం చేయాలి. దీని వలన అది పవిత్రము మరియు అభిమంత్రితము అవుతుంది. చేతిలో అక్షతలు, పూలు తీసుకొని యజ్ఞోపవీత పూజా మంత్రాన్ని చదవాలి. మంత్రం పూర్తయిన తరువాత పుష్పాక్షతలతో యజ్ఞోపవీతానికి చదవాలి. మంత్రం పూర్తయిన తరువాత పుష్పాక్షతలతో యజ్ఞోపవీతానికి పూజ చేయాలి. సూత్ర బద్ధంగా తయారైన ఈ దేవ ప్రతిమను శుద్ధము మరియు సంస్కారవంతంగా తయారుచేసి దానిలో సన్నిహితమై వున్న దేవత్వానికి ప్రతీకగా మన భావనలను, శ్రద్ధను సమర్పిస్తున్నాము అని భావన చేయాలి.

**ఓం మనో జూతిర్జుషతామాజ్యస్య, బృహస్పతిర్యజ్ఞమిమం**
**తనోత్వరిష్టం యజ్ఞ ౘ (గ్వం) సమిమం దధాతు।**
**విశ్వే దేవా స౽ ఇహ మాదయాన్తామో౽ మ్ప్రతిష్ఠ।**

## ॥ పంచదేవా వాహన ॥

**శిక్షణ-ప్రేరణ :** బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు, యజ్ఞపురుషుడు, సూర్యుడు ఈ అయిదుగురు దేవతలు అయిదు దివ్య భావనలకు ప్రతీకలుగా భావించబడుతున్నారు. బ్రహ్మ అంటే ఆత్మబలం, విష్ణు అంటే సమృద్ధి, మహేశ్ అంటే వ్యవస్థ, యజ్ఞం అంటే

పరమార్ధం, అలాగే సూర్యుడు అంటే పరాక్రమం. ఈ అయిదు గుణాలను దేవతలుగా భావించి యజ్ఞోపవీత మాధ్యమంగా మన హృదయము మరియు భుజం మీద ధారణ చేయడం అంటే వాటిని మన స్వభావంలోను, ప్రవృత్తిలోను అంగాలుగా చేసుకోవడం. అప్పుడే వాస్తవిక కళ్యాణ మార్గం లభిస్తుంది. దేవతలు భావనలకు ప్రతిబింబాలు.

**1. బ్రహ్మ :** జీవితంలో భౌతిక మరియు ఆత్మ వికాసం రెండు జరగాలి. మనం ఆత్మబలవంతులుగా కావాలంటే సంయమనం, సదాచారం, మధుర భాషణ, శాంతం నైపుణ్యం, మంచితనం, అస్తికత, సద్గుణాలు కావాలి. ఎవరి వ్యక్తిత్వము జీవితము పవిత్రంగా, సద్భావనా యుక్తంగా వుంటుందో వారి ఆత్మబలం పెరగుతూ వుంటుంది. యజ్ఞోపవీతంలోకి ఆవహింపజేయడంలో ప్రథమంగా బ్రహ్మను ధారణ చేయించడంలో తాత్పర్యం ఈ విషయాన్ని హృదయంగమం చేసుకోవడం మరియు దానికోసం ప్రయత్నం చేయడం.

**క్రియ-భావన :** యజ్ఞోపవీతాన్ని విడదీసి రెండు చేతులు వ్రేళ్ళతో ముడి పడకుండా పట్టుకోవాలి. మంత్రోచ్చారణతో పాటు ఆవాహిత ప్రవాహం ఈ సూత్రంలో స్థాపించబడుతోంది. అని భావన చేయాలి. మంత్రం పూర్తయిన తరువాత చేతులను నుదుటిపై తాకించాలి.

**ఓం బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్,**
**విసీమతః సురుచో వేనఽ ఆవః సబుధ్యా ఽ ఉపమా ఽ**
**అస్యవిష్ఠాః, సతశ్చ యోనిమసతశ్చ వివః ॥**
**ఓం బ్రహ్మణేనమః । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి.**

**- 13.3, అథర్వ. 5.61**

**2. విష్ణువు :** విష్ణువు లక్ష్మికి స్వామి. మనం కూడ దీన, దరిద్ర, హీన పరావలంబన స్థితిలో పడకూడదు. ఆరోగ్యము, శిక్షణ, నైపుణ్యము మొదలైన గుణాలను పెంచుకొని వాటి ఆధారంగా సుఖ సాధనాలను సమృద్ధిని (ధనాన్ని) సంపాదించుకోవాలి. సమృద్ధిని సంపాదించుకోవడానికి ఏకైక మంచి మార్గం మన సర్వాంగ ప్రతిభను, యోగ్యతను పెంచుకోవడం. ఈ దిశలో ఎంత ప్రయత్నం చేస్తే అంతకంటే అధికమైన

సుఖ సాధనాలు నిదానంగా మనకు లభిస్తాయి. ఈ సంపదను మనిషి తన మరియు ఇతరుల సౌకర్యం కోసం ఖర్చు చేస్తే లోక, పరలోక సుఖశాంతులు వృద్ధి చెందుతాయి. యజ్ఞోపవీతంలో స్థాపించబోయే విష్ణు సందేశం యిదే.

**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిదధే పదమ్।**
**సమూఢమస్య పా ౦౮ (గ్వం) సురే స్వాహా॥**
**ఓం విష్ణవే నమః । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

**3. మహేశ్వరుడు :** మహేశ్ అంటే నియంత్రణ, వ్యవస్థ, క్రమబద్ధత, సరియైన మార్గ ఎన్నిక అని అర్థం. బ్రహ్మ ఉత్పాదనకు, విష్ణువు పాలనకు శివుని సంహారానికి దేవతలుగా భావించబడుతోంది. సంహారం అంటే నిరుపయోగమైన వాటిని మరియు అనౌచిత్యాన్ని నివారించడం అస్తవ్యస్తం మరియు అనౌచిత్య కార్యాలలో మన శక్తి, సామర్థ్యం అధికంగా నష్టమవుతుంది. దానిని రక్షించుకోవాలి. యజ్ఞోపవీతంలోకి శివుడిని ఆహ్వానించడం ఈ విషయాన్ని హృదయంగమం చేసుకోవడం కోసమే జరుగుతుంది.

**ఓం నమస్తే రుద్ర మన్యవఉ ఉతో త ఉ ఇషవే నమః।**
**బాహుభ్యాముత తే నమః । ఓం రుద్రాయనమః। ఆవాహయామి,**
**స్థాపయామి, ధ్యాయామి ॥** - 16.1

**4. యజ్ఞం :** ఆత్మ బలాన్ని పెంచుకోవడం కోసం ఒక అనివార్యమైన పరమార్థ మాధ్యమం యజ్ఞం, సేవ, దయ, సహాయం. పరోపకారం ఎవరిలో వుంటాయో వారే ధార్మికులు. అందరినీ తన వారిగా బావించి అందరితోనూ ప్రేమగా మసలే వారే నిజమైన ఆధ్యాత్మిక వాదులు. తమ ఆకాంక్షలు, గతి విధులలో పరమార్థానికే ప్రాధాన్యత యివ్వడం వారికి అనివార్యమవుతుంది. బ్రహ్మ మరియు యజ్ఞము ఆ రెండు దేవతల వైయక్తిక జీవన పవిత్రత, లోక సేవల ప్రవృత్తిని అవలంభించడంతో ఆత్మ బలం పెరుగుతుంది.

యజ్ఞోపవీతాన్ని రెండు చేతులు బొటన మరియు చిటికెన వ్రేళ్ళతో పట్టుకొని యజ్ఞభగవానుడికి చూపించాలి.

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్। తే హ నాకం మహిమానః సచన్త యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవా ః।**

**ఓం యజ్ఞ పురుషాయ నమః। ఆవాహయామి, స్థాపయామి ధ్యాయామి॥ - 31.16**

**5. సూర్యుడు :** సూర్య అనే పదానికి అర్థం తేజస్సు పరాక్రమం, శ్రమశీలత, సూర్యునిలాగా మనం నిరంతరం కార్యాలలో నిమగ్నమై వుండాలి. శ్రమించడం అనేది మన జీవితంలో ఒక భాగంగా, గౌరవానికి ఆధారంగా భావించాలి. సోమరితనం, నిర్లక్ష్యం దరిదాపులకు చేరనీయరాదు. ఎప్పుడూ జాగరూకతో చైతన్యంగా వుండాలి. సూర్యోపాసన అంటే గ్లాసు నీళ్ళు తీసుకొని ఒంటి కాలి మీద నిలబడి వొలకబోయడం కాదు. సూర్యుని ప్రేరణలు సొంతం చేసుకోవడమే నిజమైన సూర్యోపాసన. రెండు చేతులతో పట్టుకున్న యజ్ఞోపవీతాన్ని పైకి ఎత్తి సూర్య భగవానుడిని ధ్యానించాలి.

**ఓం ఆకృష్ణేన రజసా వర్తమానో, నివేశయన్నమృతం మర్త్యం చ। హిరణ్యయేన సవితా రథేనా, దేవో యాతి భువనాని పశ్యన్॥**

**ఓం సూర్యాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥**

**- 33.43**

## ॥ యజ్ఞోపవీత ధారణ ॥

ఏవైనా వస్త్రాలు లేదా ఆభరణాల విలువ వాటిని ధరించినపుడే తెలుస్తుంది. యజ్ఞోపవీత ధారణ చేస్తూ యిది ఒక సూత్రం కాదని, దీని మాధ్యమంగా జీవితంలో దివ్యత్వాన్ని, ఆదర్శవాదాన్ని ధారణ చేస్తున్నామని భావించాలి. దీనిని సహజంగానే ధారణ చేయాలి. ఎందుకంటే ఇది లేకుండా మనిషిలో మానవత్వం వికాసం సంభవం కాదు.

**క్రియ-భావన :** యజ్ఞోపవీతం ధరించిన ఆయిదుగురు వ్యక్తులు కలసి ఈ యజ్ఞోపవీత ధారణ చేయించాలి. ఈ దిశలో ప్రవేశిస్తున్న క్రొత్తవారికి అనుభవజ్ఞులైన

వారి సహకారం మార్గదర్శనం లభిస్తుంది అని దీని ఉద్దేశ్యం. యజ్ఞోపవీత ధారణ చేయించే వారు యజ్ఞోపవీతాన్ని పట్టుకోగానే ధారణ చేసే వారు దానిని వదలి వేయాలి. మంత్రంతో పాటు యజ్ఞోపవీతాన్ని ధరింపజేయాలి. గుడిలో విగ్రహ స్థాపన లాంటి దివ్య భావనలను పొందాలి.

**ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం, ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్। అయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం, యజ్ఞోపవీతం బలమస్తు తేజ ః॥** - పార. గృ. సూ. 2.2.11

## ॥ సూర్య దర్శనం ॥

**శిక్షణ-ప్రేరణ :** తరువాత సూర్యదర్శనము, సూర్యార్ఘ్య దాన క్రమం వుంటుంది. సంస్కారార్ధి సూర్య భగవానుడిని చూసి మూడు సార్లు నీటితో అంజలి సమర్పించాలి.

సూర్యునితో సమానమైన తేజస్విగా తయారవడం, ఉష్ణతను ధారణ చేస్తూ వుండడం, గతిశీలంగా వుండడం, లోక కళ్యాణం కోసం జీవితాన్ని సమర్పించడం, అంధకార, అజ్ఞానాన్ని పారద్రోలడం, మన ప్రకాశంలో యితరులను ప్రకాశింప చేయడం యిలాంటి. అనేక ప్రేరణలను సూర్య దర్శన సమయంలో గ్రహించాలి.. సూర్యుడు ముందుకు వెళుతూ వుంటాడు. తనతోపాటు యితర గ్రహాలను ఉపగ్రహాలను కూడ తీసుకువెళతాడు. యజ్ఞోపవీత ధారి తనకు తాను ప్రగతి పథకంలో ముందుకు సాగడం తప్పదు. అయితే తన వ్యక్తిగత ఉన్నతితోనే సంతోషపడకూడదు. తనతోపాటు సమీప బంధు మిత్రులను కూడా ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేయాలి. సూర్యోదయం, అస్తమయంలోనూ లాభం మరియు హానిలోను మనిషి సమతుల్యం గాను, ధైర్యంగాను, ఒకే మాదిరిగాను. వుండాలి. సంపత్తిలో ఉన్మత్తుడు కాకూడదు. విపత్తులలో, శోక సంతాపములలో విక్షుబ్దుడు కాకూడదు. చీకటి వెలుగుల లాగే జీవితంలో ప్రియమైన, అప్రియమైన పరిస్థితులు వస్తూ పోతూ వుంటాయి. వాటిని ఆడుతూ పాడుతూ క్రీడా వినోదం లాగా చూడాలి. శాంత చిత్తంతో నిర్ధారిత లక్ష్యం వైపు ఒక క్షణం కూడ ఉద్వేగానికి లోను కాకుండా ముందుకు సాగాలి సూర్యునితో సమానంగా లోక కళ్యాణ ప్రణాళికలలో పూర్తి అభిరుచి కలిగి వుండాలి. అటువంటి కార్యపద్ధతుల కోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలి. భాస్కర భగవానుడు తన

కిరణాల ద్వారా సముద్రపు నీటిని ఆవిరిగా మార్చి మేఘాల ద్వారా వర్షం కురిపిస్తాడు. ఈ వర్షం మీద ఆధారపడి వృక్షాలు, వనస్పతులు, జీవ – జంతువులు, పశు – పక్షులు, మనుషులు జీవిస్తారు.

సూర్య కిరణాల లోని ఉష్ణం నిర్జీవమైన ప్రకృతిని సజీవంగా చేస్తుంది. సంసారంలో వున్న జీవ తత్వం అంతా సూర్యుని నుండి వచ్చినదే. ఇందువల్లే సూర్యుడిని ఈ జగత్తుకే ఆత్మ అంటారు.

మనం కూడ సూర్య దర్శనం చేస్తూ ఇదే రీతి, నీతిని సొంతం చేసుకోవాలి. శ్రద్ధా పూర్వకంగా మూడుసార్లు అంజలి ఘటిస్తూ శరీరం,మనస్సు ధనం మొదలైన వాటిని ఈ ఆదర్శాలలో వెచ్చించడానికి సిద్ధంగా వున్నట్లు ప్రకటించాలి.

**క్రియ – భావన :** మంత్రోచ్చారణతో పాటు సూర్య నారాయణ ధ్యానం చేస్తూ చేతులు జోడించి నమస్కారం చేయాలి. జగదాత్మ సూర్యుడు ఏ ప్రకారం ప్రకృతి మొత్తానికి శక్తినిస్తాడో అలాగే అతని సూక్ష్మ ప్రవాహం మనకు కూడ లభిస్తున్నది. దానిని ధారణ చేసి వినియోగించుకునే సామర్థ్యాన్ని పొందుతున్నాం. అని భావన చేయాలి.

**ఓం తచ్చక్షుర్దేవహితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్।**
**పశ్యేమ శరదః శతం, జీవేమ శరదః శత ౘ (గ్వం),**
**శృణుయామ శరదః శతం, ప్రబ్రవామ శరదః శతమదీనాః, స్యామ**
**శరదః శతం, భూయశ్చ శరదః శతాత్** ॥ - 36.24

## ॥ త్రిపదా పూజన ॥

**శిక్షణ –ప్రేరణ :** గాయత్రి మాతకు మూడు చరణాలున్నాయి. యజ్ఞోపవీతంలోని మూడు ముడులు వాటికి ప్రతీకలు, వాటిని సూత్ర రూపంలో గాయత్రి, సరస్వతి, సావిత్రి శక్తుల రూపంలో భావించవచ్చు. వాటి ప్రాతినిధ్య ధారలు వరుసగా శ్రద్ధ, ప్రజ్ఞ మరియు నిష్ఠ. ఇవి కారణ, సూక్ష్మ, స్థూల శరీరాలను నియంత్రించి వికసింపజేస్తాయి. వీటి సహాయంతోనే దేవఋణం ఋషిఋణం మరియు పితృఋణాల నుండి విముక్తి పొందవచ్చు. వీటినే భక్తి, జ్ఞాన, కర్మధారల గంగోత్రిగా చెప్పబడింది.

ఈ మర్మాన్ని అర్ధం చేసుకొని అనుసరించే భావనతో త్రిపదా పూజ అంతర్గతంగా ఈ మూడు శక్తులను పూజించడం జరుగుతుంది.

**క్రియ-భావన :** పూజావేదికపై బియ్యంతో అలంకరించబడిన మూడు పళ్ళెములను గాయత్రి, సరస్వతి, సావిత్రిలకు ప్రతీకలుగా భావించి మంత్రం చదిని తరువాత పుష్పాక్షతలతో పూజ చేయాలి. నీరు ఎప్పుడూ పల్లంవైపే ప్రవహిస్తుంది. ఈ శక్తులకు పూజ చేసి వాటి ముందు వంగి - వాటి ప్రవాహాన్ని ప్రాప్తించుకుంటున్నట్లు భావన చేయాలి. గాయత్రిపూజతో శ్రద్ధ, సరస్వతి పూజతో ప్రజ్ఞ, సావిత్రి పూజతో నిష్ఠా సంపదలు పొందుతున్నట్లు భావన చేయాలి.

## ॥ గాయత్రీ పూజ ॥

**ఓం తా ఆ (గ్వం) సవితుర్వరేణ్యస్య, చిత్రామా ఽ హం వృణే సుమతిం విశ్వజన్యామ్। యామస్య కణ్వో అదుహత్ప్రపీనా ఆ (గ్వం) సహస్రధారాం పయసా మహీం గామ్। ఓం భూర్భువః స్వః గాయత్ర్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి। - 17.74**

## ॥ సరస్వతీ పూజ ॥

**ఓ పావకా నః సరస్వతీ, వాజేభిర్వాజినీవతీ। యజ్ఞం వష్టు ధియావసుః ॥ ఓం భూర్భువః స్వః సరస్వత్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి। - 20.84**

## ॥ సావిత్రి పూజ ॥

**ఓం సవిత్రా ప్రసవితా సరస్వత్యా, వాచా త్వష్టా రూపైః పూష్ణా పశుభిరిన్ద్రేణాస్మే, బృహస్పతినా బ్రహ్మణా వరుణేనౌజసాఽ గ్నినా, తేజసా సోమేన రాజ్ఞా విష్ణునా, దశమ్యా దేవతయా ప్రసూతః ప్రసర్పామి॥ ఓం భూర్భువః స్వః సావిత్ర్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ - 10.30**

## ॥ దీక్షాప్రకరణం ॥

యజ్ఞోపవీత సంస్కారంతో పాటు దీక్ష అనివార్యంగా జోడించబడింది. ఎక్కువసార్లు ప్రతినిధి రూపంలో అందరికీ కూడ దీక్ష యివ్వవలసి వుంటుంది. దీక్ష ఉద్దేశ్యము, మహత్యం, నియమాల గురించి తెలియజేయాలి.

**మహత్యం – నియమాలు :** దీక్ష తీసుకొనదలచినవారు సహజంగానే ఎంతో శ్రద్ధతో వస్తారు. దీక్షకు పూర్వం దాని మహత్యం గురించి, పాటించవలసిన నియమాల గురించి తెలియజేయాలి. ఆ ముఖ్యసూత్రాలు యివి.

1. గురుదీక్ష ఒక సామాన్య కర్మకాండ కాదు. ఒక సూక్ష్మ ఆధ్యాత్మిక ప్రయోగం, శిష్యుడు తన శ్రద్ధ, సంకల్పాలతో గురువు యొక్క సమర్ధ వ్యక్తిత్వంతో జోడించబడతాడు. కర్మకాండ ఆ సూక్ష్మప్రక్రియలో ఒక అంగం.
2. దీక్షలో సమర్ధ గురువు వికసిత ప్రాణ అంశ శిష్యునిలో స్థాపించడం జరుగుతుంది. ఈ కార్యాన్ని సమర్ధుడయిన గురువే చేయగలడు. అటువంటి వారి ప్రాణ అనుదానమే దీక్ష తీసుకునే వారికి లభిస్తుంది. కర్మకాండ చేయించేవారు కేవలం స్వయం సేవకులు మాత్రమే.
3. ఒక చిన్న మొక్క తన కొమ్మలు, రెమ్మలు మీద ఆధారపడి జీవిస్తుంది. పెరుగుతుంది. అదే విధంగా వ్యక్తి తన శ్రమశక్తి మీద ఆధారపడి ముందుకు సాగుతాడు. అయితే ఒక వృక్షం కొమ్మను త్రుంచి పాదులాగా పాతితే దాని ఉత్పాదక శక్తిలో భారీ పరివర్తన వస్తుంది. దీక్షలో సాధకుడు సామాన్య మొక్కపాదు అయితే గురురూపంలోని శ్రేష్ఠమైన వృక్ష ప్రాణానుదాన రూపంలో స్థాపించడం జరుగుతుంది. సాధకుడు దీనికి అనుగుణంగా ఫలితం పొందుతాడు.
4. మొక్కను నాటడం ఒక కార్యం. ఈ కార్యం గురువు ద్వారా జరుగుతుంది. దానిని రక్షించడం, వికసింపజేయడం రెండవ కార్యం. దీనికోసం శిష్యుడు శ్రమించాలి. దీక్ష తీసుకునేవారు తమ ఈ బాధ్యతకు ప్రతిగా జాగరూకులై వుండాలి. దీనికోసం గురువు యొక్క ఆలోచనల సాన్నిధ్యంలో ఎల్లప్పుదు వుండాలి. మిషనుకు సంబంధించిన పత్రికల వనల సాధకుడు మార్గదర్శకత్వాన్ని పొందుతాడు. తదనురూపంగా జీవన క్రమాన్ని నిర్మించుకునే ప్రయత్నం చేయాలి.

5. దీక్ష తరువాత గురు–శిష్యుల పరసర్పం బంధం ఏర్పడుతుంది. గురుశక్తి శిష్యుని ఉన్నతి కోసం పనిచేస్తూ వుంటుంది. అయితే శిష్యుని శక్తి గురుకార్యాలలోను, లోకమంగళ కార్యాలలోను నియమిత రూపంలో లగ్నమైనపుడు మాత్రమే యిది సంభవమవుతుంది. శిష్యుడు తన సమయం, శ్రమ, పలుకుబడి, జ్ఞానం, ధనాలలో కొంతభాగాన్ని గురుకార్యాల కోసం వెచ్చించవలసి వుంటుంది. ఈ విధంగా జరిగినంతకాలం పాతిపెట్టబడ్డ పాదు ఫలితాలను అవశ్యంగా యిస్తూనే వుంటుంది.

**క్రమ–వ్యవస్థ :** యజ్ఞోపవీతంతో పాటు దీక్ష కూడా యివ్వవలసి వస్తే త్రిపదా పూజ తరువాత గురుపూజ – నమస్కారం చేయించి దీక్ష యివ్వాలి. ఒకవేళ దీక్షవేరుగా యివ్వవలసి వస్తే ఈ క్రింది క్రమ పద్ధతిలో ఉపచారాలు చేయాలి.

(1) షట్కర్మలు (2) దేవపూజ, సర్వదేవ నమస్కారం (3) స్వస్తివాచనం. పుష్పాక్షతలు సేకరించేటపుడే స్వయం సేవకులు రక్షాసూత్రాన్ని కట్టాలి. దానికి సంబంధించిన మంత్రాలను యజ్ఞ సంచాలకులు చదువుతూ వుండాలి.

## ॥ గురుపూజ ॥

భగవంతుని ఒక మూర్తిగా కాక చేతనా స్వర రూపంగా ఎలా భావిస్తామో, అదేవిధంగా గురువును కూడా వ్యక్తిగా కాక ఒక చేతనాశక్తిగా భావించాలి. ఎవరయితే ఈశ్వరుని ఒక మూర్తిగాను, లేదా చిత్రపటాలు, విగ్రహాల వరకే పరిమితంగా భావిస్తారో వారు ఈశ్వరీయ శక్తి నుండి సముచిత లాభాన్ని పొందలేరు. ఈశ్వరుడు సర్వ సమర్థుడే అయినా భక్తిభావనలకు అనుగుణంగా ప్రత్యక్ష ఫలితాన్నిస్తాడు. అలాగే గురువు కూడా శిష్యుని స్థితిగతులకు అనుగుణంగానే ఫలితాన్నిస్తాడు, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గురువందనంతోపాటు అంతఃకరణంతో గురుచేతన ప్రస్ఫుటం కావాలని ప్రార్థించాలి.

**క్రియ–భావన :** గురువు చిత్రపటంపై మంత్రంతో పాటు పుష్పాక్షతలు సమర్పించాలి. మరల చేతులు జోడించి భావపూర్వకంగా వందనం చేయాలి. గురుకృప వలన గురువును ఒక చేతనా రూపంలో తెలుసుకొని, సొంతం చేసుకునే శక్తి వికసిస్తున్నది అని భావన చేయాలి.

**ఓం బృహస్పతే అతి యదర్యో, అర్హాద్ ద్యుమద్విభాతి**
**క్రతుమజ్జనేషు। యద్దీదయచ్ఛవసఋ ఋతుప్రజాత,**
**తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్। ఉపయామగృహీతో సి**
**బృహస్పతయే, త్వైష తే యోనిర్బృహస్పతయే త్వా।**
**ఓం శ్రీ గురవే నమః। ఆవాహయామి, స్థాపయామి,**
**ధ్యాయామి। తతో నమస్కారం కరోమి।**

**- 26.3 తై.సం. 1.8.22.2,ఋ 2.23.15**

**ఓం వందే బోధమయం నిత్యం గురుం శంకర రూపిణమ్।**
**యమాశ్రితో హి వక్రోపి, చంద్రః సర్వత్ర వన్ధతే॥**
**అజ్ఞానతిమిరాంధస్య, జ్ఞానాంజనశలాకయా।**
**చక్షురున్మీలితం యేన, తస్మై శ్రీ గురవే నమః॥**
**నమో స్తు గురవే తస్మై, గాయత్రీరూపిణే సదా।**
**యస్య వాగమృతం హంతి, విషం సంసారసంజ్ఞకం॥**
**మాతృవత్ లాలయిత్రీ చ, పిత్రువత్ మార్గదర్శికా।**
**నమో స్తు గురు సత్తాయై, శ్రద్ధాప్రజ్ఞాయుతా చ యా॥**

## ॥ మంత్రదీక్ష ॥

**శిక్షణ-ప్రేరణ :** గాయత్రి మంత్రం సహజంగానే ఒక ఛందస్సు, ప్రార్థన. గురువు తన తపస్సుని, పుణ్యాన్ని, ప్రాణాన్ని మంత్రంతో జోడించినపుడు తనే ఆ మంత్రంగా మారతాడు. ఇవన్నీ యిచ్చే సామర్థ్యం లేకుండా గురుదీక్ష యిచ్చే ప్రయత్నం చేస్తే అది నిరర్థకంగా పాపంలో భాగంగా పంచుకున్నట్లే అవుతుంది. స్వయం సేవకులు భావపూర్వకంగా గురుచేతనా ప్రవాహాన్నే దీక్షావ్యక్తితో జోడించడంతో తమ సద్భావనలు ప్రయోగించడం ఎంతైనా అవసరం.

**క్రియ-భావన :** సాధకులు సావధానంగా కూర్చునేలా సూచన యివ్వాలి. నడుము నిటారుగా ఉంచి, రెండు చేతుల వ్రేళ్ళను పరస్పరం కలిపి, రెండు బొటనవ్రేళ్ళ గోర్లపై సాధకులు దృష్టినిలపాలి. అటూ, ఇటూ చూడకూడదు. మంత్రదీక్ష పూర్తయి అభిశించనం అయిన తరువాత మాత్రమే దృష్టిని మళ్ళించి రెండు చేతులూ మామూలుగా

విడదీయాలి. పైన చెప్పబడిన ముద్రలో సాధకులు కూర్చున్న తరువాత కర్మకాండ చేసే స్వయం సేవకులు గురువును స్మరిస్తూ గాయత్రి మంత్రంలోని ఒక్కొక్క శబ్దాన్ని విడదీసి చెప్పవలెను. దీక్ష తీసుకునే వారు దానిని ఉచ్చరిస్తూ ఉండాలి. ఈ క్రమంలో మూడుసార్లు గాయత్రి మంత్రాన్ని చెప్పించాలి.

గురువు యొక్క దివ్య సామర్థ్యము, అతని తపస్సు, పుణ్యము మరియు ప్రాణ అంశ మంత్రాక్షరాలతో పాటు సాధకునిలో ప్రవేశించి స్థాపించబడుతున్నవని అవి ఎల్లవేళలా ఫలిస్తూనే ఉంటాయని భావన చేయాలి.

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్ భర్గో దేవస్య ధీమహి।**
**ధియో యోనః ప్రచోదయాత్ ॥** - 36.3

## ॥ సించనము - అభిషేకము ॥

**శిక్షణ-ప్రేరణ :** వృక్షము, బీజము లేక పాదు నాటగానే దానిలో నీరుపోయడం జరుగుతుంది. ఆ నీరు దానికి సరిపడేలా ఉండాలి. నూనె, సబ్బునీరు, వేడినీరు పాదులను నష్టపరుస్తాయి. గురు అనుదానాల దివ్యరసం - శ్రేష్ఠకర్మలు మరియు వారి నిర్దిష్ఠ అనుశాసనాలను పాటించడంలో ఉల్లాసాన్ని అనుభూతులతో అభిషేకించాలి. అభిషేకం రాజులకు, యోధులకు, సత్పురుషులకు జరుగుతుంది. దీక్ష తీసుకొని నూతన శ్రేష్ఠ జీవితాన్ని ప్రారంభించడాన్ని అభినందిస్తూ యీ అభిషేకం జరుగుతుంది.

**క్రియ-భావన :** కొంతమంది స్వయం సేవకులు కలశాన్ని తీసుకోవాలి. మామిడి ఆకులు, మందార పుష్పాల ద్వారా మంత్రంతో పాటు జలాన్ని దీక్షితులపై చిలకరించాలి. ఈ అభిసించనంతో దైవీ శక్తులు, స్నేహితుల సద్భావనల వర్షం సాధకుల మీద కురుస్తున్నదని, వారి సాధన ఫలించే స్థితి ఏర్పడుతున్నదని భావన చేయాలి.

**ఓం అపో హి ష్ఠా మయోభువః, తాన్యఊర్జే దధాతన। మహే**
**రణాయ చక్షసే। ఓం యో వః శివతమో రసః, తస్య భాజయతేహ**
**నః। ఉశతీరివ మాతరః। ఓం తస్మా అరం గమామ వో, యస్య**
**క్షయాయ జిన్వథ। ఆపోజనయథా చ నః।** - 36.14-14, 11.50-52

దీక్ష నేరుగా జరుగుతుంటే అభిషేకం తరువాత గురుదక్షిణ సంకల్పం చేయించాలి. యజ్ఞోపవీతంతో పాటు దీక్ష కూడా ఉంటే మిగిలిన యజ్ఞోపవీత కర్మను పూర్తి చేసి సంకల్పం చేయించాలి.

## ॥ భిక్షాచరణం ॥

**శిక్షణ-ప్రేరణ :** గురుదక్షిణ ద్వారా సాధకుడు తన సునిశ్చిత వికాస కట్టుబాట్లను ప్రకటిస్తాడు. సదుద్దేశ్యం కోసం తన అంశదానాన్ని యిస్తాడు. అయితే యింతటితో అది సమాప్తం కాదు.

సత్కార్యాలలో తన యోగదానమే కాక యింకా యితరుల యోగదానాన్ని కూడా జోడించే ప్రయత్నం చేయాలి. ఇందువలన యివ్వగలిగే స్థితి, ఉత్సాహము వున్న వారి నుండి తీసుకొని వాటి సత్కార్యాలలో వినియోగించడం పరమపునీతమైన కార్యంగా చెప్పబడుతోంది. శిష్యుడు ఈ పరిపాటిని పాటించే సాహసం చేయాలి. తన అహంకారాన్ని పారద్రోలి జన సహయోగాన్ని ఏకత్రితం చేసి గురుకార్యంలో జోడించాలి. ఈ భావంతోనే యజ్ఞోపవీతంతో బిక్షాచరణ క్రమం జోడించబడింది.

**క్రియ భావన :** శిష్యుడు కండువాను జోలెగా చేసుకొని భిక్షను అర్థించాలి. ముందు తల్లి వద్దకు వెళ్ళి **భవతి భిక్షాందేహి** అని అడగాలి. ఇదే ప్రకారం అడుగుతూ తన కుటుంబంలోని మహిళలు, పురుషుల వద్ద యోచించి వచ్చిన దానిని గురుసమ్ముఖమునకు అర్పించాలి. భిక్ష యిచ్చేవారికి అక్షతలు ఇవ్వాలి. తమ యిష్టానుసారంగా అక్షతలతోపాటు డబ్బుకూడా ఇవ్వవచ్చు. మహిలళ వద్ద **భవతి భిక్షాందేహి** అని పురుషుల వద్ద **భవాన్ భిక్షాందేహి** అని అడుగుతూ భిక్ష పూర్తయిన తరువాత లభించిన దానిని గురుసమ్ముఖమున సమర్పించాలి. భిక్ష ఇచ్చేవారి చేతులకు బియ్యం ఇవ్వాలి. వారు బియ్యంతోపాటు తోచిన ధనాన్ని వేయవచ్చు.

## ॥ వేదపూజ అధ్యయనం ॥

వేదాల సారమే గాయత్రి. గాయత్రినే వేదమాత, వేదబీజం, వేదమూలం అంటారు. వేదమాత, గాయత్రి నిర్దేశానుసారం తమ జీవన నిర్మాణ స్థితికి ప్రతీక రూపంలో వేదభగవానుడిని పూజించాలి.

**క్రియ భావన :** చేతిలో పుష్పాక్షతలు తీసుకొని వేదాల ప్రతీకకు పూజ చేయించాలి. మరల క్రింద యివ్వబడిన ప్రతి ఒక వేదానికి సంబంధించిన ఒక్కొక్క మంత్రాన్ని చెప్పించాలి. ఆచార్యుడు చెబుతూ ఉంటే దీక్షితులు ఉచ్చరిస్తూ ఉండాలి.

**ఓం వేదోऽసి యేన త్వం దేవ వేద దేవేభ్యో వేదోऽ భవస్తేన మహ్యం వేదో భూయాః। దేవా గాతువిదో గాతుం విత్త్వా గాతు మిత। మనసస్పత ఽ ఇమం దేవ యజ్ఞ ॐ (గ్వం) స్వాహా వాతే ధాః॥ ఓం వేద పురుషాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥** - 2.21

## ॥ వేదాధ్యయనం ॥

**ఓం అగ్నిమీలే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్। హోతారం రత్నధాతమమ్। (ఋగ్వేదం మొదటి శ్లోకం ) - ఋ.1.1.1.**

**ఓం ఇషే త్వోర్జే త్వా వాయవ స్థ దేవో వః సవితా ప్రార్పయతు శ్రేష్టతమాయ కర్మణ ఽ ఆప్యాయధ్వ మధ్న్యా ఽ ఇంద్రాయ భాగం ప్రజావతీరనమీవా అయక్ష్మా మా వ స్తేన ఈశత మాఘశ ॐ (గ్వం) సో ధ్రువా అస్మిన్ గోపతౌ స్యాత బహ్వీర్యజమానస్య పశూన్పాహి॥**

**(యజుర్వేదం 1.1)**

**ఓం అగ్న ఆ యాహి వీతయే గృణానోహవ్య దాతయే। నిహోతా సత్సి బర్హిషి॥** **(సామవేదం 1.1)**

**ఓం యే త్రిషప్తాః పరియన్తి విశ్వారూపిణి బిభ్రతః। వాచస్పతిర్బలా తేషాం తన్వో అద్య దధాతు మే॥** **(అధర్వణ వేదం 1.1)**

## ॥ విశేష ఆహుతులు ॥

తరువాత అగ్నిస్థాపన నుండి గాయత్రి మంత్ర ఆహుతుల వరకు కర్మకాండ పూర్తిచేయాలి. స్విష్టకృత ఆహుతికి ముందు విశేష ఆహుతులు సమర్పించాలి.

**శిక్షణ-ప్రేరణ :** యజ్ఞోపవీతం ఒక వ్రత బంధం. వ్రతశీలురుగా తేజోవంతమైన జీవితాన్ని జీవించడం యిక్కడ నుండే ప్రారంభమవుతుంది. ఈ వ్రతశీలత కోసం

ఐదుగురు వ్రతపతుల పేర్లతో ఆహుతులు సమర్పించాలి. ఆ దేవశక్తులే - అగ్ని, వాయువు, సూర్యుడు, చంద్రుడు మరియు ఇంద్రుడు, అగ్ని నుండి ఉష్ణము, ప్రకాశము, పైకి ఎదగడం, అందరినీ తనలాగా మార్చుకోవడం మరియు ప్రాప్తించుకున్న దానిని అందరికీ పంచి తనకోసం ఏమీ ఉంచుకోకపోవడం మొదలయిన ప్రేరణలు లభిస్తాయి.

వాయువు నుండి నిరంతర గతిశీలత, జీవుల ప్రాణ రక్షణ కోసం స్వయంగా వారి వద్దకు వెళ్ళడం, సహజంగా లభించడం, మేఘాలు, సువాసనలు లాంటి సత్ప్రవృత్తుల ప్రసార - వితరణల మాధ్యమంగా తయారయే ప్రేరణ లభిస్తుంది.

సూర్యుడి నుండి ప్రకాశము, నియమితత్వం, నిరంతరం గతిశీలతగా ఉండడం, బేధభావాలు లేకుండా అందరికీ తన కిరణాలు చేరవేయడం లాంటి శ్రేష్టశిక్షణ లభిస్తుంది.

చంద్రుడు స్వయంప్రకాశకుడు కాదు. అయినా ప్రకాశాన్నిస్తాడు. స్వయంగా సూర్యతాపాన్ని సహించి శీతలమైన ప్రకాశాన్ని (వెన్నెల) ప్రసాదిస్తాడు. అలాంటి సత్ప్రవృత్తుల ప్రతీక చంద్ర దేవుని నుండి ప్రేరణలు లభిస్తాయి.

ఇంద్రుడు దేవత్వ సంఘటకుడు. అనైక్యతే దేవత్వ పరాభవానికి కారణం. దేవవృత్తుల ఏకీకరణ మరియు వేయినేత్రాలతో నిరంతరం జాగరూకతతో ఉండే ప్రేరణ ఇంద్రదేవుని ద్వారా లభిస్తుంది.

**క్రియ భావన :** మంత్రాలతో పాటు ఆహుతులు ఇవ్వాలి. ప్రతి ఆహుతితోపాటు పోషణ కోసం ఇది మన యోగదానమని, అవి మనలను రక్షించి, మార్గదర్శనం చేస్తున్నాయని, వాటి వృత్తులు, ఆశీర్వాదాలు మనకు లభిస్తున్నాయని వాటి వలన మనకు మంచి జరుగుతున్నదని భావన చేయాలి.

**ఓం అగ్నే వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే**
**ప్రబ్రవీమితచ్ఛకేయమ్ । తేనర్ధ్యాసమిదమహమ్,**
**అనృతాత్సత్యముపైమి స్వాహా ॥ ఇదం అగ్నయే ఇదం న మమ ।**

**ఓం వాయో వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి**
**తచ్ఛకేయమ్ । తేనర్ధ్యాసిదమహమ్, అనృత్యాత్సత్యముపైమి**
**స్వాహా । ఇదం వాయవే ఇదం న మమ ।**

**ఓం సూర్య వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్ । తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యముపైమి స్వాహా ॥ ఇదం సూర్యాయ ఇదం న మమ ।**

**ఓం చన్ద్ర వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్ । తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యముపైమి స్వాహా । ఇదం చన్ద్రాయ ఇదం న మమ ॥**

**ఓం వ్రతానాం వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్ । తేనర్ధ్యా సమిదమహమ్ అనృతాత్సత్యము పైమి స్వాహా ॥ ఇదం ఇంద్రాయ వ్రతపతయే ఇదం న మమ ॥**

**మ. బ్రా. 1.6.9 - 13**

## ॥ వైశ్వానర - నమస్కారము ॥

రెండు చేతులు జోడించి అగ్నిదేవునికి నమస్కారం చేయాలి. యజ్ఞాగ్ని సాన్నిధ్యంలో దేవత్వం లభిస్తున్నదని, దానికి ప్రతీకగా శ్రద్ధను ప్రకటిస్తున్నామని భావన చేయాలి.

**ఓం వైశ్వానరో న ఉ ఊతయ ఉ ఆ ప్ర యాతు పరావతః । ఉ అగ్ని ర్నః సుష్టుతీరూప । ఓం వైశ్వానరాయ నమః । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ।** **- 18.72**

తరువాత పూర్ణాహుతి మొదలైన కర్మకాండ పూర్తిచేయాలి. విసర్జనకు ముందు గురుదక్షిణా సంకల్పం చేయించాలి.

## ॥ గురుదక్షిణా సంకల్పము ॥

**శిక్షణ-ప్రేరణ :** దీక్షతోపాటు వ్రతదీక్ష కోసం కొన్ని షరతులు జోడించబడి ఉంటాయి. వ్రతం అంటే సునిశ్చిత లక్ష్యం కోసం సునిశ్చిత సాధనా క్రమాన్ని తయారుచేసుకోవడం. వ్రతశీలురు కానివారు తమ జీవిత దౌర్భాగ్యాన్ని మార్చలేరు. దానిని మార్చకుండా దీక్ష ఫలితాన్నివ్వదు. ఈ మార్గాన్ని మార్చడం కోసం గురుదక్షిణ యివ్వాలి. మన సమయం, ప్రభావం, పురుషార్థం మరియు ధనాల్లో ఒక అంశను

గురు నిర్దేశానుసారం ఖర్చుచేసే సంకల్పమే గురుదక్షిణలో చేయవలసి ఉంటుంది. దీనికోసం యిరవై అయిదు పైసల నుండి ఒక రూపాయి వరకు, మరియు రెండు గంటల సమయాన్ని ప్రతిదినం కేటాయించాలి. దీనికన్న ఎక్కువ యివ్వగలిగే శక్తి ఉన్నవారు నెలలో ఒకరోజు వేతనాన్ని యివ్వవచ్చు. దీక్ష తీసుకునేవారు ముందుగా సంకల్ప వ్రతాన్ని పూర్తిచేయాలి. సంకల్పంతో పాటు సంకల్ప వ్రత పై భాగంలోని మాటలను స్మరించుకోవాలి.

గురువు దీక్షతో పాటు తన శక్తిని యిస్తాడు. శిష్యుడు దక్షిణ ఇచ్చి తన పాత్రతను, ప్రామాణికతను సిద్ధించుకుంటాడు. దీక్ష అన్నదానం లాంటిది. దక్షిణ దానిని జీర్ణం చేసే ప్రక్రియ. దీక్ష కొమ్మను అంటుపెట్టే ప్రక్రియ అయితే దక్షిణ యితర కొమ్మల సారాన్ని ఆ కొమ్మ దగ్గరకు చేర్పించి, దానిని వికసింపజేసి ఫలింపజేసే ప్రక్రియ.

**క్రియ-భావన :** సాధకుని చేతిలో పుష్పాక్షతలు యిచ్చి దక్షిణా సంకల్పం చెప్పించాలి. ఈ దివ్య ఆదాన - ప్రదానాల ద్వారా గురుశిష్యుల వ్యక్తిత్వాలు ఏకమై ఒక సరికొత్త వ్యక్తిత్వం తయారవుతుందని భావన చేయాలి.

## ॥ సంకల్పం ॥

**శ్రుతిస్మృతి పురాణోక్త - ఫలప్రాప్త్యర్థం మమకాయిక - వాచిక మానసిక జ్ఞాతాజ్ఞాత - సకలదోష నివారణార్థం, ఆత్మకళ్యాణ - లోకకళ్యాణార్థం, గాయత్రీ మహా విద్యాయాం శ్రద్ధా పూర్వకం దీక్షితో భవామి। తన్నిమిత్తకం యుగఋషి, వేదమూర్తి, తపోనిష్ఠ పరమ పూజ్య గురుదేవ పండిత శ్రీరామశర్మా ఆచార్యేణ, వందనీయా మాతా భగవతీ దేవీ శర్మణా చ నిర్ధారితాని అనుశాసనాని స్వీకృత్య, తయోః ప్రాణ - తపః పుణ్యాంశం స్వాన్తః కరణే దధామి, తత్సాధయితుం చ సమయ - ప్రతిభా - సాధనానాం ఏకాంశం............ నవ నిర్మాణ కార్యేషు ప్రయోక్తుమ్ గురుదక్షిణాయాః సంకల్పం అహం కరిష్యే।**

సంకల్పం చెప్పిన తరువాత తమ వ్రతాలను ప్రకటిస్తూ సంకల్ప వ్రతము, దక్షిణ, పండ్లు మొదలయినవి గురుదేవుల సమ్ముఖమున సమర్పించాలి. వరిష్ఠ సాధకులు

ఆచార్యునికి తిలక ధారణ చేయాలి. దీక్షితులు అందరికీ నమస్కారం చేయాలి. అందరూ వారి మీద పుష్పాక్షతలతో ఆశీర్వదించాలి. జయఘోషతో సంస్కార క్రమం సమాప్తం చేయాలి.

***

# 7. వివాహ సంస్కారం

**సంస్కార ప్రయోజనం** : వివాహం రెండు ఆత్మల పవిత్ర బంధం. రెండు ప్రాణులు తమ వేరు వేరు అస్తిత్వాలను ముగించుకొని ఒక జంటగా రూపొందుతారు. స్త్రీ, పురుషులిద్దరిలోను భగవంతుడు కొన్ని విశేషతల్ని, కొన్ని లోపాన్ని ఉంచుతాడు. వివాహ కలయికతో ఒకరి లోపాలు మరొకరి విశేషతలతో భర్తీ చేయబడతాయి. దీనితో సమగ్ర వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుంది. అందువలననే వివాహం మానవ జీవితానికి అత్యంత అవసరంగా గుర్తించబడింది. ఒకరికొకరు తమ యోగ్యతల్ని, విశేషతల్ని పంచుకుంటూ ఒక బండికి రెండు చక్రాల్లా ప్రగతి పథంలో ముందుకు సాగడమే వివాహ ఉద్దేశ్యము. కామ కోరికలతో కూడిన దాంపత్య జీవనం అత్యంత తుచ్ఛమైనదిగా, హేయమైనదిగా పరిగణించబడుతోంది. రెండు ఆత్మల కలయికతో ఉత్పన్నమయ్యే శక్తిని వారిద్దరి లౌకిక, ఆధ్యాత్మిక జీవన వికాసానికి ఉపయోగపడేలా నిర్మించాలి.

**వివాహ వ్యవస్థ :** ఈ రోజు వివాహం కామ కోరికల ప్రధానంగా తయారవుతుంది. రంగు, రూపం, వేష, విన్యాసాల ఆకర్షణకే భార్యాభర్తల ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. ఈ ప్రవృత్తి చాలా దౌర్భాగ్యమైనది. ఇలాగే అందరూ ఆలోచిస్తూ పోతే దాంపత్యజీవనం శరీర ప్రధానం కావడం వలన వ్యభిచార రూపాన్నే సంతరించుకుంటుంది. పాశ్చాత్య దేశాల స్థితి భారత్‌లో కూడా అడుగు పెడుతోంది. శారీరక ఆకర్షణకు ప్రాధాన్యత అధికం కావడం వలన వివాహబంధం త్వరత్వరగా తెగిపోతుంది. ఇప్పుడు భార్య ఎంపికలో శారీరక ఆకర్షణ ప్రాధాన్యత పరంపర నడుస్తోంది. కొద్దిరోజులలోనే ఈ ప్రతిక్రియ భర్త ఎంపికలో కూడా జరుగుతుంది. అప్పుడు అందవికారమైన భర్తలను ఏ భార్యలూ ఇష్టపడరు. వారు దాంపత్య జీవనానికి

దూరంగానే ఉండవలసి వస్తుంది. రోజురోజుకు పెరిగిపోతున్న ఈ ప్రవృత్తిని ఆపాలి. పూర్వకాలంలో లాగా శారీరక ఆకర్షణకు బదులు సద్గుణాలు, సద్భావనలే వివాహానికి ఆధారంగా తయారయ్యేలా చూడాలి. శారీరకంగా గాక ఆత్మసౌందర్యాన్ని చూడాలి. తోటివారిలో ఉన్న లోపాలను ప్రేమ, ఇష్టం, ఆత్మీయత మరియు విశ్వాసంతో సాధ్యమైనంత వరకు తొలగించగలగాలి. తొలగించలేకపోతే అందుకు చింతించకూడదు. ఓర్పును ప్రదర్శించాలి. ఈ రీతి, నీతి మీదనే దాంపత్య జీవన విజయం ఆధారపడి ఉంది. కనుక భార్యాభర్తలు ఒకరినొకరు ఆకర్షణ ప్రయోజనాలను ప్రక్కనపెట్టి ఆత్మసమర్పణ చేసుకోవడం, సమ్మిళిత శక్తిద్వారా జీవన వికాసానికి బాటలు వేసుకునే విషయాన్ని ఆలోచించాలి.

ఎన్నుకునే ముందు ఎదుటివారు యిష్టమా, కాదా ! అనే విషయానికి అవకాశం ఉంటుంది. ఏమిచేసినా, వెతికినా, అదంతా వివాహం ముందే పూర్తి కావాలి. వివాహం అయిన తరువాత తప్పు జరిగిందనీ, అందువలననే తోటివారిని ఉపేక్షిస్తున్నామనే మాటలు రాకూడదు. తోటివారిలో ఎటువంటి గుణదోషాలున్నా వివాహ బంధంలో బంధించబడిన తరువాత కర్తవ్యపాలనగా భావించి అక్కున చేర్చుకోవడం ఏకైక మార్గం. ఇందుకోసమే వివాహ సంస్కార పద్ధతి నిర్మించబడింది.

ఇద్దరిలో ఏ ఒక్కరు ఈ కర్తవ్య బంధనాలు ఉపేక్షించినా దానిని ఆపేందుకోసమే ఈ ధర్మాష్ఠానాన్ని సమాజంలోని గౌరవనీయులు, గురుజనులు, కుటుంబ సంబంధీకులు, దేవతల సమక్షంలో చేయాలి. భార్యాభర్తలిద్దరూ గౌరవనీయులైన వ్యక్తుల ముందు తమ నిశ్చయాన్ని, ప్రతిజ్ఞా బంధనాన్ని ప్రకటిస్తారు. ఈ ప్రతిజ్ఞ ఉత్సవమే వివాహ సంస్కారము. ఈ సందర్భంగా వేరు వేరు వ్యక్తిత్వాలను ముగించుకొని ఏకీకరణ ఆత్మీయతను వికసింపజేసుకుంటున్నామనే భావన ఇద్దరి మనసులలో లోతుగా నాటుకుపోవాలి. ఎవరూ ఎవరి మీద అధికారాన్ని చెలాయించకూడదు. తన అధీనంలో ఉన్న బానిసగా భావించి అధికారాన్ని చెలాయించకూడదు. తన అధీనంలో ఉన్న బానిసగా భావించి అహంకారాన్ని ప్రదర్శించకూడదు. భాగస్వామికి సౌకర్యంగా ఉండే పనులే చేయాలి. ఇద్దరూ తమ యిష్టాలకు, అవసరాలకు ప్రాధాన్యత యివ్వకుండా భాగస్వామి అవసరాలే ముఖ్యంగా భావించి, సేవ, సహకార భావనలు నింపుకోవాలి.

సహనం, ఔదార్యం ప్రదర్శించాలి. అప్పుడే గృహస్థరథం సరియైన దారిలో ముందుకు సాగుతుంది.

ఈ సత్యాన్ని హృదయాంతరాళాల్లో ధారణ చేసి, ఇదే రీతి, నీతిని జీవితాంతం పాటించే వ్రతధారణ చేయాలి. ఈ ప్రయోజనం కోసమే ఈ పుణ్యసంస్కారం నిర్వహించబడుతుంది. ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకొని స్వీకరించగలిగినపుడే వివాహబంధానికి అంగీకరించాలి. వివాహ సంస్కారానికి ముందు లేదా వేదిక మీద యిద్దరినీ కూర్చోబెట్టి ఈ విషయాలను వాళ్ళకు బాగా అర్థమయ్యేటట్లు చెప్పాలి. వారి అంగీకారాన్ని పొందాలి. ఇద్దరూ ఈ ఆదర్శాలను స్వీకరించడానికి అంగీకరిస్తే వివాహ సంస్కారాన్ని కొనసాగించాలి.

**విశేష వ్యవస్థ :** వివాహ సంస్కారంలో దేవపూజ, యజ్ఞం మొదలయిన వాటికి కావలసిన ఏర్పాట్లు ముందుగానే చూసుకోవాలి. సామూహిక వివాహాలయితే ప్రతి జంటకు చెందిన ప్రతి వేదిక వద్ద కావలసిన సామాగ్రిని ఉంచాలి. కర్మకాండ సరియైన రీతిలో జరగాలి. దీనికోసం అనుభవజ్ఞులైన వ్యక్తిని ప్రతి వేదిక వద్ద నియోగించాలి. ఒకటే వివాహమైతే ఆచార్యుడే అన్నీ స్వయంగా చూసుకోవచ్చు. సాధారణ యజ్ఞ ఏర్పాట్లతో పాటు విశేష కర్మకాండకు కావలసిన సామాగ్రిని ప్రారంభం నుండే దృష్టిలో ఉంచుకోవాలి. దానికి సంబంధించిన సూత్రాలు ఇవి–

- వర సంస్కారం కోసం కావలసిన సామాగ్రితో పాటు కాళ్ళు, చేతులు కడిగేటపుడు నీళ్లు వ్యాపించకుండా ఉండడానికి ఒక పళ్ళెము సిద్ధముగా ఉంచుకోవాలి. మధుపర్కం త్రాగిన తరువాత చేయి కడుక్కొని దానిని తీసివేయవచ్చు.
- యజ్ఞోపవీతం కోసం పసుపురంగు యజ్ఞోపవీతాలు రెండు.
- వివాహ ప్రకటన కోసం వధూవరులకు చెందిన అన్ని విషయాలను ముందే సేకరించి పెట్టుకోవాలి.
- వస్త్రోపహారం, పుష్పోపహారం కోసం వస్త్రాలు, మాలలు సిద్ధంగా ఉంచుకోవాలి.
- కన్యాదానంలో చేతులకు వ్రాసుకోవడానికి పసుపు, గోధుమ పిండి ముద్ద (సుమారు పావుకిలో) సిద్ధం చేయాలి.

- గ్రంధి బంధనం కోసం పసుపుకొమ్ము, పుష్పాలు, అక్షతలు, దర్భలు, డబ్బులు.
- శిలారోహణ కోసం సమతలంగా ఉండే రాతిశిల.
- హవన సామాగ్రితో పాటు పేలాలు.
- వధూవరుల పాదప్రక్షాళన కోసం ఒక తాంబూలం పళ్ళెం.
- వధూవరుల ఆశీర్వచనం కోసం కావలసినన్ని పుష్పాక్షతలు సిద్ధంగా ఉంచుకోవాలి.
- ప్రారంభం నుండే వధూవరుల పక్షాల నుండి సాధ్యమైనంత ఎక్కువమంది బంధుమిత్రులు హాజరయ్యేలా వాతావరణం ఏర్పాటు చేయాలి.
- అందరి భావన సంయోగంతో కర్మకాండ ఉద్దేశ్యంతో సృజనాత్మక సహాయం లభిస్తుంది. దీనికోసం వ్యక్తిగతంగా, సామూహికంగా అందరినీ కలిసి ఆహ్వానించాలి.
- వివాహానికి ముందే యజ్ఞోపవీత సంస్కారం జరిగి ఉంటుంది. అవివాహితులకు ఒకటి, వివాహితులకు రెండు యజ్ఞోపవీతాలు ధరించే నియమం ఉన్నది.
- యజ్ఞోపవీత సంస్కారం కాకపోతే క్రొత్త యజ్ఞోపవీతం, అయి ఉంటే ఒకదాని స్థానంలో రెండు యజ్ఞోపవీతాలను విధిగా ధరింపజేయాలి. వివాహ సంస్కారానికి అలంకరించుకొని సిద్ధంగా ఉన్న వరుని వస్త్రం తొలగించి యజ్ఞోపవీతం ధరింపజేయడం అసంబద్ధంగా ఉంటుంది. వీలయితే ఏ శుభదినాన వివాహం జరుగుతుందో ఆ రోజు ప్రాతఃకాలాన్నే యజ్ఞోపవీత ధారణ చేయించాలి. ఒకవేళ ఇది సాధ్యం కాకపోతే స్వాగతం తరువాత యజ్ఞోపవీత ధారణ చేయించాలి. దానిని వస్త్రాల మీదనే ధారణ చేయించాలి. సంస్కారం పూర్తి అయిన తరువాత లోపలకు వేసుకోవాలి.
- పారివారిక స్థాయిలో వివాహ సంస్కారానికి ముందే ద్వారపూజ ఆచారం ఉండవచ్చు. అప్పుడు కోలాహల వాతావరణాన్ని సంస్కారానికి అనుకూలంగా మార్చగలిగితే, స్వాగతం, వస్త్ర మరియు పుష్పోపహార ప్రకరణాలను ఆ సమయంలోనే చేయవచ్చు. విశేష ఆసనంలో కూర్చోబెట్టి వర సంస్కారం చేయాలి. తరువాత కన్యను పిలిపించి పరస్పర వస్త్ర మరియు పుష్పోపహారాలను పూర్తి

చేయాలి. ఆచారంగా యిచ్చే అభినందన పత్రం మొదలయిన వాటిని ఆ సమయంలోనే యివ్వవచ్చు. ఈ కర్మకాండ ముందు యివ్వబడింది.

- పారివారిక స్థాయిలో జరిగే వివాహ సంస్కారంలో వధూవరుల ఇరుపక్షాల వారు ఏవో లౌకిక పద్ధతులను అడుగుతూ ఉంటారు. అటువంటి వాటిని ముందుగానే నోట్‌చేసుకొని దగ్గర పెట్టుకోవాలి. కర్మకాండ ముఖ్య విధానలో వాటిని సమయానుకూలంగా జోడిస్తూ ఉండాలి. పారివారిక స్థాయి వివాహాలలో వరేచ్చా, తిలకం (నిశ్చయ తాంబూలాలు), పసుపు ధారణ చేయడం మరియు ద్వారపూజ మొదలయినవి ఉంటాయి. వాటిని సంక్షిప్తంగా యిస్తున్నాము. కాబట్టి సమయానుకూలంగా వాటిని నిర్వహించవచ్చు.

***

# 8. పూర్వ విధానము

## ॥ వర - వరణ (తిలకం) ॥

వివాహానికి ముందు సంక్షిప్త తిలకధారణ - వరుడు తూర్పువైపు ముఖంతో కూర్చోవాలి. తిలకం దిద్దేవారు పశ్చిమాభిముఖులై కూర్చోవాలి. మంగళాచరణం, షట్కర్మలు, తిలకం, రక్షాసూత్రం, కలశపూజ, గురువందనా, గౌరీ - గణేష్ పూజ , సర్వదేవ నమస్కారం, స్వస్తివాచనం మొదలయినవి పూర్తయిన తరువాత కన్యాదాత వరుని యధోచితంగా స్వాగతించి, సత్కారం (కాళ్లు కడగడం, ఆచమనం చేయించడం, పసుపుతో తిలకం దిద్ది అక్షతలు అంటించడం) చేయాలి. తరువాత వరునికి ప్రధానం చేసే సమస్త సామాగ్రి (పళ్ళెము, పూలు, పళ్ళు, డబ్బు, వస్త్రాలు మొదలయినవి) క్రింది సంకల్ప మంత్రం చెబుతూ కన్యాదాత వరునికి ప్రదానం చేయాలి.

## ॥ సంకల్పం ॥

**.............(కన్యాదాత) నామాం హం...............(కన్యపేరు) నామ్న్యా కన్యాయాః (భగిన్యాః) కరిష్యామాణా ఉద్వాహకర్మణి ఏభిర్వరణద్రవ్యైః.....(వరుని గోత్రం) గోత్రోత్పన్నం........(వరుని పేరు) నామానం వరం కన్యాదానార్థం వరపూజనపూర్వకం త్వామహం వృణే,**

**తన్నిమిత్తకం యథాశక్తి భాండాని, వస్త్రాణి, ఫలమిష్టాన్నాని ద్రవాణిచ...........(వరుని పేరు) వరాయ సమర్పయే।**

తరువాత క్షమాప్రార్థన, నమస్కారం, విసర్జనం, శాంతిపాఠంతో కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

## ॥ హరిద్రాలేపనమ్ ॥

వివాహానికి ముందు వధూ – వరులకు పసుపు వ్రాసే ఆచారం ఉన్నది. దాని సంక్షిప్త విధానం – షట్కర్మల్లో తిలకం, రక్షాసూత్రం, కలశపూజ, గురువందన, గణపతి – గౌరీపూజ, సర్వదేవ నమస్కారం, స్వస్తి వాచకం వరకు సాధారణ క్రమాన్ని పూర్తి చేయాలి. తరువాత క్రింది మంత్రంతో వరుడు / వధువుకు అరచేతులు – అంగ అవయవాలతో (ఆ ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా) హరిద్రాలేపనం చేయాలి.

**ఓం కాణ్డాత్ కాణ్డాత్ప్రరోహన్తీ పరుషః పరుషస్పరి।**
**ఏవా నో దూర్వే ప్ర తను సహస్రేణ శతేన చ॥ - 13.20**

దీని తరువాత వరుని కుడిచేతికి, కన్య ఎడమచేతికి రక్షసూత్ర కంకణం (పసుపురంగా వస్త్రంలో ధనము, ఉంగరము, పచ్చ ఆవాలు, అక్షతలు మొదలయినవి ఉంచి కట్టినది) ధరింపజేయాలి.

**ఓం యదాబధ్నన్దాక్షాయణా హిరణ్య ꣳ (గ్వం) శతానీకాయ**
**సుమనస్యమానాః। తన్మ ఆబధ్నామి శతశారదాయ,**
**ఆయుష్మాంజరదష్టిర్యథాసమ్॥ - 34.52**

తరువాత క్షమాప్రార్థన, నమస్కారం, విసర్జనం, శాంతిపాఠంతో కార్యక్రమాన్ని పూర్తిచేయాలి.

## ॥ ద్వారపూజ ॥

వివాహ ఊరేగింపు ద్వారం దగ్గరకు వచ్చినపుడు ముందుగా వరునికి స్వాగత సత్కారాలు చేయాలి. ఈ విధానం ఇలా ఉంటుంది. – వరుడు ద్వారం దగ్గరకు

రాగానే హారతి ఇచ్చే ఆచారం కంటే కన్య తల్లి హారతి ఇవ్వాలి. తరువాత వరుడు మరియు కన్యాదాత ఒకరినొకరు అభిముఖంగా కూర్చుని షట్కర్మలు, రక్షాసూత్రం, తిలకం, కలశపూజ, గురువందన, గణపతిపూజ, గౌరీపూజ, సర్వదేవ నమస్కారం, స్వస్తివాచనం చేయాలి. ఆ తరువాత వరసత్కార కర్మకాండ (వివాహ సంస్కారం నుండి) ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనం, మధుపర్కం మొదలయినవి చేయాలి.

ఇపుడు **ఓం గన్ధద్వారాం దురాధర్షాం .........** మంత్రంతో తిలకం దిద్దాలి. **ఓం......... అక్షన్తమీదన్త......** మంత్రంతో అక్షతలు చల్లాలి. మాలార్పణ మరియు కొంత ద్రవ్యం (ధనం) వరునికి ప్రధానం చేయాలనుకుంటే ఈ క్రింది మంత్రంతో ప్రదానం చేయాలి.

**మాలార్పణ మంత్ర - ఓం మంగళం భగవాన్ విష్ణుః....** (పుట నం.)

**ద్రవ్యదాన మంత్ర - ఓం హిరణ్య గర్భః సమవర్తతాగ్రే.....** (పుట నం.)

తరువాత క్షమాప్రార్థన, నమస్కారం, దేవ విసర్జనం మరియు శాంతిపాఠంతో కార్యక్రమాన్ని పూర్తిచేయాలి.

## ॥ వివాహ సంస్కారం - విశేష కర్మకాండ ॥

వివాహ వేదిక మీదకు వరుని, కన్యను యిద్దరినీ పిలిపించి, ప్రవేశించేటపుడు మంగళాచరణం "భద్రం కర్ణేభిః" - మంత్రంతో యిద్దరిమీద పుష్పాక్షతలు చల్లాలి. కన్య కుడివైపు, వరుడు ఎడమవైపు కూర్చోవాలి. కన్యాదానం చేసేవారు భార్యాసమేతంగా కన్యవైపు కూర్చోవాలి. భార్య కుడివైపు, భర్త ఎడమవైపు కూర్చోమనాలి. అందరిముందు పంచపాత్ర, ఉద్ధరిణి మొదలయిన పాత్రలను ఉంచాలి. పవిత్రీకరణ, ఆచమనం, శిఖా - వందనం, ప్రాణాయామం న్యాసం, పృథివీ పూజ మొదలయిన షట్కర్మలను పూర్తి చేయాలి.

**వర-సంస్కారం :** (విడిగా ద్వారపూజలో వరునికి సంస్కారం చేసి ఉంటే మరల చేయవలసిన అవసరం లేదు.) అతిథి రూపంలో వచ్చిన వరుని సత్కరించాలి. (1) ఆసనం (2) పాద్యం (3) అర్ఘ్యం (4) ఆచమనం (5) నైవేద్యం మొదలయిన నిర్ధారిత మంత్రాలతో సమర్పించాలి.

**దిశా మరియు ప్రేరణ :** వరుని అతిథిగ భావించి సత్కరించాలి. గృహస్థాశ్రమంలో గృహలక్ష్మిది అందరికంటె గొప్పస్థానం. ఆమెను తీసుకువెళ్ళడానికి వరుడు, అతని బంధుమిత్రులు, హితైషులు కన్య తండ్రి వద్దకు వస్తారు. శ్రేష్ఠమైన ఉద్దేశ్యంతో సద్భావనలతో వచ్చిన అతిథులను స్వాగతించడం కన్య పక్షం వారి కర్తవ్యం. ఇరుపక్షాలవారు తమ తమ సద్భావనలను మేల్కొల్పి ఉండాలి.

- వరుడు అంటే శ్రేష్ఠుడు, స్వీకార యోగ్యత కలవాడు అని అర్థం. కన్యాపక్షం వారు వరుని తమ కుమార్తెకు అనుగుణమైన శ్రేష్ఠ వ్యక్తిగా భావించి సంబంధాన్ని స్వీకరించాలి. ఇదే భావనతో సత్కారం చేయాలి. ఈ భావన ఎల్లప్పుడు సజీవంగా ఉండే విధంగా భగవంతుని ప్రార్థించాలి.
- వరుని పక్షంవారు సన్మానంతో అహంకారం పొందకూడదు. వినయం, బాధ్యత, ఆత్మీయత, సహకారం లాంటి గుణాలు శ్రేష్ఠమైన మానవ గుణాలు. వీటి ఆధారంగానే వరుని సత్కార వ్యవస్థను ఋషులు మనకు అందించారు. కన్యాపక్షం వారిలో ఆ గుణాల పట్ల సహజమైన శ్రద్ధ, నిరంతరం పెరుగుతూ ఉండేలా వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా చేయడం వలన కుటుంబ సంబంధాలలో దైవత్వంతో కూడిన స్నేహమాధుర్యం తప్పక సంచరిస్తుంది.
- ఈ దివ్య భావనలకు విఘాతం కలిగించేవి సంకీర్ణ స్వార్థభావాలతో యిచ్చిపుచ్చుకునే ధోరణులే. వరకట్నం, పెట్టుబడులు, చదివింపులు మొదలయిన వాటి పేరు మీద ఒకరినొకరు వత్తిడి చేయడంతో సద్భావనకు తెరపడుతుంది. ద్వేషం, దూషణల పర్వానికి తెరలేస్తుంది. వధూవరులు సుఖప్రదమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అలాంటి అప్రియమైన విషయాలను విషంగా భావించి ఎప్పుడూ దూరంగా ఉంచాలి. సత్కారంలో స్థూల ఉపచారాలను కాకుండా హృదయగత భావనలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**క్రియ-భావన :** స్వాగతకర్త చేతిలో అక్షతలు తీసుకొని వరుని శ్రేష్ఠమైన ప్రవృత్తులకు అర్పిస్తున్నట్లు భావన చేయాలి. వాటిని సజీవంగా వుంచుకోవడంలో దేవశక్తులు సహాయపడుగాక, క్రింది మంత్రాలు చెప్పాలి.

**ఓం సాధు భవాన్ ఆస్తామ్, అర్చయిష్యామో భవన్తమ్।** - పార.గృ. 1.3.4

వరుడు కుడిచేతిలో అక్షతలను తీసుకుంటూ స్వాగత కర్త శ్రద్ధను నిరంతరం పొందగలిగే యోగ్యమైన వ్యక్తిత్వం కలిగి ఉండే బాధ్యతను స్వీకరిస్తున్నట్లు భావించాలి. ఇలా చెప్పాలి. **- ఓం అర్చయ**

ఆసనం - స్వాగతకర్త ఆసనం లేదా దాని ప్రతీకయైన (దర్భలు లేదా పుష్పాలు) చేతిలోకి తీసుకొని క్రింది మంత్రాన్ని చెప్పాలి. వరునికి శ్రేష్ఠత్వం ప్రాప్తిస్తున్నదని భావించాలి. మన స్నేహంలో అతనికి స్థానం లభిస్తుంది.

**ఓం విష్టరో, విష్టరో, విష్టరః, ప్రతిగృహ్యతామ్।** - పార.గృ.సూ. 1.3.6

వరుడు కన్య తండ్రి నుండి విష్టర్ (దర్భలు లేదా పుష్పాది) తీసుకొని యిలా చెప్పాలి–

**ఓం ప్రతిగృహణామి** - పార.గృ.సూ. 1.3.7

వాటిని పరచి కూర్చోవాలి. ఈ క్రియతో ఈ క్రింది మంత్రం చెప్పాలి.

**ఓం వర్ష్మో ఽ స్మి సమానానాముద్యతామివ సూర్యః।**
**ఇమన్తమభితిష్ఠామి యో మా కశ్చాభిదాసతి ॥** - పార. గృ. సూ. 1.3.8

**పాద్యం :** స్వాగతకర్త కాళ్ళు కడగడానికి చిన్న పాత్రలో జలం తీసుకోవాలి. ఋషుల ఆదర్శాలకు అనుగుణంగా మంచి గృహస్థునిగా మారేవ్యక్తి పూజనీయమని భావన చేయాలి. కన్యాదాత ఇలా చెప్పాలి.

**ఓం పాద్యం, పాద్యం, పాద్యం ప్రతిగృహ్యతామ్।** - పార. గృ.సూ. 1.3.6

వరుడు ఇలా చెప్పాలి -

**ఓం ప్రతిగృహణామి ॥** - పార. గృ.సూ. 1.3.7

ఆదర్శాల దిశగా అడుగు ముందుకు వేసే ఉత్సాహాన్ని యిష్టదేవతకు ఇస్తున్నట్లుగా భావన చేయాలి. పద ప్రక్షాళన క్రియతో ఈ మంత్రాన్ని చెప్పాలి.

**ఓం విరాజో దోహోఽ సి విరాజో దోహమశీయ మయి,**
**పాద్యాయై విరాజో దోహః।** - పార.గృ.సూ 1.3.12

**అర్ఘ్యం :** స్వాగత కర్త చందన యుక్త సుగంధిత జలాన్ని పాత్రలో తీసుకొని సత్పురుషార్థంలో లగ్నమయ్యే సంస్కారాన్ని వరుని చేతిలో జాగృతం కావడం కోసం అర్ఘ్యం యిస్తున్నట్లుగా భావన చేయాలి. కన్యాదాత యిలా చెప్పాలి.

**ఓం అర్ఘో అర్ఘో అర్ఘః ప్రతిగృహ్యతామ్। పార. గృ.సూ. 1.3.6**

**జలపాత్రను స్వీకరిస్తూ వరుడు యిలా చెప్పాలి -**

**ఓం ప్రతిగృహ్ణామి।** - పార.గృ.సూ. 1.3.7

సుగంధిత జలం సత్పురుషార్థ సంస్కారం యిస్తున్నట్లు భావించాలి. క్రియతోపాటు క్రింది మంత్రాన్ని చెప్పాలి –

**ఓం ఆపః స్థ యుష్మాభిః సర్వాన్కామానవాప్నవాని।**
**ఓం సముద్రం వః ప్రహిణోమి స్వాం యోనిమభిగచ్ఛత।**
**అరిష్టా అస్మాకం వీరా మా పరాసేచి మత్పయః।** - పార.గృ.సూ. 1.3.13 -14

**ఆచమనం :** స్వాగత కర్త జలపాత్రను యివ్వాలి. వరుడు అనగా శ్రేష్ఠ అతిథి నోరు ఉజ్వలంగా ఉండాలి. అతని వాణి, వ్యక్తిత్వం తదనుగుణంగా తయారవ్వాలి అని భావిస్తూ కన్యాదాత యిలా చెప్పాలి.

**ఓం ఆచమనీయమ్, ఆచమనీయమ్, ఆచమనీయమ్**
**ప్రతిగృహ్యతామ్॥** - పార.గృ.సూ. 1.3.6

**ఓం ప్రతిగృహ్ణామి।** (వరుడు చెప్పాలి)

మనసు, బుద్ధి, అంతఃకరణాలలో ఈ భావాన్ని నిలిపి ఉంచుకోవడానికి ప్రయత్నిస్తానని భావన చేస్తూ మూడుసార్లు ఆచమనం చేయాలి. ఈ క్రింది మంత్రాన్ని చెప్పాలి.

**ఓం ఆమాగన్ యశసా స ఁ (గ్వం) సృజ వర్చసా। తం మా కురు ప్రియం ప్రజనామధిపతిం పశూనామరిష్టం తనూనామ్।**

- పార.గృ.సూ.1.3.15

**నైవేద్య – మధుపర్కం :** ఒకపాత్రలో పాలు, పెరుగు, తేనె మరియు తులసి దళాలు వేసి ఉంచాలి. స్వాగతకర్త ఆ పాత్రను చేతిలోకి తీసుకోవాలి. వరుని శ్రేష్ఠునిగా

నిలిపే యోగ్యత కలిగిన సాత్త్విక, సంస్కారయుక్త మరియు ఆరోగ్య వర్ధక ఆహారం ఎప్పుడూ అతనికి లభిస్తూ ఉండాలి అని భావన చేయాలి. కన్యాదాత ఇలా చెప్పాలి.

**ఓం మధుపర్కో, మధుపర్కో, మధుపర్కః ప్రతిగృహ్యతామ్‌।**

- పార.గృ.సూ.1.3.6

వరుడు పాత్రను స్వీకరిస్తూ - **ఓం ప్రతిగృహణామి।**

వరుడు మధుపర్కాన్ని సేవించాలి. అభక్ష్య పదార్థాలకు కుసంస్కారాలకు దూరంగా ఉంటూ మంచి పదార్థాలు, సుసంస్కారాలను స్వీకరిస్తూ ఉంటానని భావన చేయాలి. సేవించేటపుడు ఈ మంత్రం చెప్పాలి.

**ఓం యన్మధునో మధవ్యం పరమ ౧ (గ్వం) రూపమన్నాద్యమ్‌।**
**తేనాహం మధునో మధవ్యేన పరమేణ, రూపేణాన్నాద్యేన**
**పరమో మధవ్యో౽ న్నాదో౽ సాని।** - పార.గృ.1.3.20

వరుడు చేతులు, నోరు కడుక్కోవాలి. శుభ్రంగా తయారై తరువాతి కార్యక్రమం కోసం కూర్చోవాలి. తరువాత చందన ధారణ చేయించాలి. యజ్ఞోపవీతం ముందే ధరింపజేసి ఉండకపోతే, యజ్ఞోపవీత ప్రకరణంతో సంక్షిప్తంగా కార్యక్రమాన్ని పూర్తి చేయించాలి. ఆ తరువాత కలశపూజ, నమస్కారం, షోడశోపచార పూజ, స్వస్తివాచకం, రక్షావిధానం తరువాత సంస్కార విశేషకర్మ కాండను ప్రారంభించాలి.

**వివాహ ఘోషణ –** వివాహ ఘోషణలో ఒక చిన్న సంస్కృత భాషా శబ్దావళి ఉన్నది. ఇందులో వరుడు, కన్యల గోత్రాలు పితా – పితామహులు మొదలయినవారి పరిచయం మరియు ఈ యిద్దరూ వివాహసంబంధం ఏర్పరచుకుంటున్నారని ఘోషణ (ప్రకటన) ఉంటుంది. వీరి సాహచర్యము ధర్మబద్ధంగా అందరికీ తెలిసేలా ఘోషిస్తున్నట్లు భావించాలి. ఘోషణ అనేది లేకుండా గుప్తంగా జరిగే దాంపత్య ప్రేమ సంబంధం, నైతికంగా, ధార్మికంగా, చట్టబద్ధంగా అవాంఛనీయం. ఎవరి మధ్య దాంపత్య సంబంధం ఉన్నా దానిని సమాజానికి తెలియజేయాలి. సమాజానికి తెలియజేయకుండా గుప్తంగా ఉంచేదే వ్యభిచారం. ఘోషణ పూర్వక వివాహ సంబంధంతో వరుడు – కన్య ధర్మపాలన చేస్తారు.

**స్వస్తి శ్రీ మన్నన్దనన్దన చరణకమల భక్తి సద్ విద్యా వినీతనిజకులకమలకలికాప్రకాశనైకభాస్కర సదాచార సచ్చరిత్ర సత్కుల సత్ప్రతిష్ఠా గరిష్ఠస్య...........గోత్రస్య.........మహోదయస్య ప్రపౌత్రః...........మహోదయస్యపౌత్రః..........మహోదయస్య పుత్రః॥ ..........మహోదయస్య ప్రపౌత్రీ, ............మహోదయస్య పౌత్రీ........మహోదయస్య పుత్రీ ప్రయత్పాణిః శరణం ప్రపద్యే। స్వస్తి సంవాదేషూభయోర్వృద్ధిర్వరకన్యయోశ్చిరంజీవినౌ భూయాస్తామ్ ॥**

## ॥ మంగళాష్టకమ్ ॥

వివాహ ఘోషణ తరువాత సుస్వరంతో మంగళాష్టక మంత్రాలు చెప్పాలి. ఈ మంత్రాలలో మంగళమయ వాతావరణాన్ని, మంగళమయ భవిష్యత్తు నిర్మాణం కోసం శ్రేష్ఠశక్తులను ప్రార్థించడం జరుగుతుంది. వధూవరులను మంగళమయ జీవనాన్ని అందరూ ఆకాంక్షిస్తూ ఉండాలి. ఒక స్వయం సేవకుడు వధూవరులపై పుష్పవర్షాన్ని కురిపించాలి.

**శ్రీమత్పంకజవిష్టరో హరిహరౌ, వాయుర్మహేన్ద్రో నలః,**
**చన్ద్రో భాస్కర విత్తపాల వరుణ, ప్రేతాధిపాదిగ్రహాః।**
**ప్రద్యుమ్నో నలకూబరౌ సురగజః, చిన్తామణి కౌస్తుభః**
**స్వామీ శక్తిధరశ్చ లాంగలధరః, కుర్వన్తు వో మంగళమ్ ॥1॥**

**గంగా గోమతిగోపతిర్గణపతిః, గోవిన్దగోవర్ధనౌ,**
**గీతా గోమయగోరజో గిరిసుతా, గంగాధరో గౌతమః**
**గాయత్రీ గరుడో గదాధరగయా, గంభీర గోదావరీ,**
**గన్ధర్వగ్రహగోపగోకులధరాః, కుర్వన్తు వో మంగళమ్ ॥2॥**

**నేత్రాణాం త్రితయం మహత్పశుపతేః, అగ్నేస్తు పాదత్రయం,**
**తత్తద్విష్ణుపదత్రయం, త్రిభువనే, ఖ్యాతం చ రామత్రయమ్।**
**గంగావాహపథత్రయం సువిమలం, వేదత్రయం బ్రాహ్మణమ్,**
**సంధ్యానాం త్రితయం ద్విజైరభిమతం, కుర్వన్తు వో మంగళమ్ ॥3॥**

**వాల్మీకిః సనకః సనందనమునిః, వ్యాసోవసిష్ఠో భృగుః**
**జాబాలిర్జమదగ్నిరత్రిజనకౌ, గర్గోం ఉ గిరా గౌతమః।**
**మాన్ధాతా భరతో నృపశ్చ సగరో, ధన్యో దిలీపో నలః,**
**పుణ్యో ధర్మసుతో యయాతినహుషౌ, కుర్వన్తు వో మంగళమ్ ॥4॥**

**గౌరీ శ్రీ కులదేవతా చ సుభగా, కద్రూసుపర్ణాశివాః,**
**సావిత్రీ చ సరస్వతీ చ సురభిః, సత్యవ్రతారున్ధతీ।**
**స్వాహా జామ్బవతీ చ రుక్మభగినీ, దుఃస్వప్నవిధ్వంసినీ,**
**వేలా చామ్బునిధేః సమీనమకరా, కుర్వన్తు వో మంగళమ్ ॥5॥**

**గంగా సిన్ధు సరస్వతీ చ యమునా, గోదావరీ నర్మదా,**
**కావేరీ సరయూ మహేన్ద్ర తనయా, చర్మణ్వతీ వేదికా।**
**శిప్రా వేత్రవతీ మహాసురనదీ, ఖ్యాతా చ యా గణ్డకీ,**
**పూర్ణా పుణ్యజలైః సముద్రసహితాః, కుర్వన్తు వో మంగళమ్ ॥6॥**

**లక్ష్మీః కౌస్తుభపారిజాతకసురా, ధన్వన్తరిశ్చన్ద్రమా,**
**గావః కామదుఘాః సురేశ్వరగజో, రమ్భాదిదేవాంగనాః।**
**అశ్వః సప్తముఖః సుధా హరిధనుః, శంఖో విషం చామ్బుధే,**
**రత్నానీతి చతుర్దశ ప్రతిదినం, కుర్వన్తు వో మంగళమ్ ॥7॥**

**బ్రహ్మా వేదపతిః శివః పశుపతిః, సూర్యో గ్రహాణాం పతిః**
**శక్రో దేవపతిర్నలో నరపతిః, స్కన్దశ్చ సేనాపతిః।**
**విష్ణుర్యజ్ఞపతిర్యమః పితృపతి, తారాపతిశ్చన్ద్రమా,**
**ఇత్యేతే పతయస్సుపర్ణసహితాః, కుర్వన్తు వో మంగళమ్ ॥8॥**

## ॥ పరస్పర ఉపహారం ॥

**వస్త్రోపహారం :** వరుని పక్షం వారు కన్యకు, కన్య పక్షం వారు వరునికి వస్త్రాలు – ఆభూషణాలు బహుమతిగా యిచ్చే ఆచారం ఉన్నది. ఈ కార్యం శ్రద్ధకు అనుగుణంగా ముందే జరుగుతుంది. వధూవరులు వాటిని ధరించే వివాహ సంస్కారంలో కూర్చోవాలి. ఇక్కడ వాటికి ప్రతీకగా పసుపురంగు శాలువాను యివ్వాలి.

ఇదే గ్రంథి బంధనానికి కూడా ఉపయోగపడుతుంది. నగలు ధరించాలనుకుంటే ఉంగరం లేదా మంగళసూత్రం లాంటి శుభ చిహ్నాల వరకే పరిమితం చేయాలి.

ఒకరినొకరు సన్మానించి, అలంకృతులుగా చేసే బాధ్యతను నిర్వర్తించడానికి సంకల్పిస్తున్నట్లు భావన చేయాలి. ఈ క్రింది మంత్రంతో వస్త్ర భూషణాలను పరస్పరం మార్చుకోవాలి.

**ఓం పరిధాస్యై యశోధాస్యై, దీర్ఘాయుత్వాయ జరదష్టిరస్మి।**
**శతం చ జీవామి శరదః, పురూచీరాయస్పోషమభి సంవ్యయిష్యే ॥**

**- పార. గృ.సూ.2.6.20**

**పుష్పోహారం (మాల్యార్పణ) :** వరుడు - వధువు యిద్దరూ తమ అనురూపాన్ని స్వీకరిస్తూ ఒకరినొకరు పుష్పమాలను అర్పించుకోవాలి. హృదయపూర్వకంగా వరించాలి. దేవశక్తులు, సత్పురుషుల ఆశీర్వాదంతో వారు పరస్పరం ఒకరిమెడలో ఒకరు హారంగా ఉండాలి అని భావించాలి. మంత్రోచ్చారణతోపాటు ముందు కన్య వరుని మెడలో తరువాత వరుడు కన్య మెడలో మాలలు వేయాలి.

**ఓం యశసా మాద్యావాపృథివీ యశసేన్ద్రా బృహస్పతీ।**
**యశో భగశ్చ మా విదద్యశో మా ప్రతిపద్యతామ్।**

**- పార. గృ.సూ. 2.6.21, మా.గృ.సూ. 1.9.27**

## ॥ హస్తపీతకరణం ॥

**శిక్షణ-ప్రేరణ :** కన్యాదానం చేసేవారు కన్య చేతులకు పసుపు వ్రాయాలి. పసుపు మంగళ సూచకం. ఇప్పటివరకు బాలికగా ఉన్నది. ఇప్పటినుండి గృహలక్ష్మి బాధ్యతలను స్వీకరిస్తుంది. అందువలననే ఆమె చేతులకు పీతవర్ణంతో మంగళమయం చేయాలి. తల్లిదండ్రులు ప్రేమతో, గారాబంగా పెంచారు. ఎటువంటి కఠినమైన పనులను చేయించలేదు. ఇక నుండి నవనిర్మాణ బాధ్యతలను నిర్వర్తించడానికి ఆ చేతులను సిద్ధం చేయాలి. కాబట్టి అవి పీతవర్ణ మంగళమయ లక్ష్మికి ప్రతీకగా సృజనాత్మకంగా తయారవ్వాలి. చేతులకు పసుపు వ్రాస్తూ కన్యపరివార సభ్యులు ఆ బాలికకు మౌనంగా ఆమె ముందు ముందు సృజన శక్తిగా అవతరించాలి అందుకోసం

ఈ కోమలమైన చేతులు అధిక బరువు బాధ్యతాయుతంగా, మంగళమయంగా తయారుకావాలి అనే శిక్షణనిస్తారు.

**క్రియ-భావన :** కన్య రెండు అరచేతులను ముందుకు చాపాలి. కన్యాదాత ఆ చేతులపై తడిపిన పసుపు రాయాలి. దేవతల సాన్నిధ్యంలో ఈ చేతులను స్వార్థపర కుసంస్కారాలనుండి విముక్తం చేస్తూ త్యాగం - పరమార్థ సంస్కారాలను జాగృతం చేస్తున్నట్లు భావించాలి.

**ఓం అహిరివ భోగైః పర్యేతి బాహుం జ్యాయా హేతిం**
**పరిబాధమానః। హస్తఘ్నో విశ్వా వయునాని విద్వాన్ పుమాన్**
**పుమా ఁ (గ్వం) సం పరిపాతు విశ్వతః।** - 29.51

## ॥ కన్యాదానం - గుప్తదానం ॥

**శిక్షణ-ప్రేరణ :** కన్యాదాన సమయంలో కొంత అంశదానం యిచ్చే ఆచారం ఉన్నది. గోధుమ పిండి ముద్దలో దాచి కొంత ధనాన్ని కన్యాదాన సమయంలో ఇవ్వడం జరుగుతుంది. ఇదే వరకట్న స్వరూపం. బాలికకు అవసరమై సమయాలలో ఉపయోగపడడం కోసం కొంత ధనాన్ని ఇస్తారు. అదీ వీడ్కోలు ఇస్తూ గుప్తంగానే ఉండాలి. కుటుంబ సభ్యులు మరియు కన్య మధ్య యిది నిజమైన ఉపాహారం. ఇతరులకు ఈ విషయంలో అడిగి తెలుసుకోవలసిన అవసరం లేదు. కట్నంగా ఏమి ఇవ్వాలి అనేది, అలాంటి వాటిని చెప్పటానికి దానిని అడగటానికి గాని అధికారం లేదు. దానిని ప్రదర్శించవలసిన అవసరం కూడా లేదు. పేదవారైనా, ధనవంతులైనా తమ శక్తిని బట్టి యిచ్చేది చర్చించవలసిన విషయంగా ఉండకూడదు. దాని గురించి, ప్రశంసించడం, నిందించడం తగదు. ఇతరులను అనుసరించడం, స్పర్ధలు పెరగడం జరిగితే దానివలన అనర్ధము జరుగుతుంది. కన్యాపక్షం వారిపై ఎక్కువ వత్తిడి పడుతుంది. వరుని పక్షం వారు ఎక్కువ దక్కలేదని అప్రసన్నులై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. అందువలనే కన్యాదానంతోపాటు కొంత ధన దాన విధానం కూడా ఉన్నది. కాని దూరదృష్టిగల ఋషులు ప్రజలు స్వార్థపర దుష్టత్వాన్ని దృష్టిలో ఉంచుకొని వరకట్న రూపంలో ఏది ఇచ్చినా అది గుప్తంగానే ఉండాలని, దానిని

గురించి చర్చించే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఇది ధాతువుదయినా కావచ్చు లేక గోధుమ లేక బియ్యపు పిండి ముద్దలోనైనా దాచి ఉంచవచ్చు.

కన్యాదానం అంటే పోషకుల బాధ్యతలను వరునికి, వియ్యపువారికి బదలాయించడం. ఇప్పటివరకు పోషణకు, అభివృద్ధికి, రక్షణకు, సుఖశాంతులకు, ఆనంద – ఉల్లాసాలు మొదలయిన వాటిని తల్లిదండ్రులు ఏర్పాటుచేశారు. ఇప్పుడు ఆ ఏర్పాట్లు వరుడు మరియు వారి కుటుంబ సభ్యులు చూడాలి. కన్యకు క్రొత్త ఇంటిలో అన్నీ కొత్త కొత్తగా అనిపించవచ్చు. స్నేహం, సహకారం, సద్భావనలు లోపించినట్లు భావించవచ్చు. వాటిని పూరించే బాధ్యత వరుని కుటుంబ సభ్యులదే. కన్యాదానాన్ని స్వీకరించే సమయంలో, పాణిగ్రహణ సమయంలో వరుడు, అతని సంరక్షకులు పై బాధ్యతలను తప్పక నిర్వర్తిస్తామనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

ఏదో సంపదను అమ్మినట్లుగా లేదా దానం చేసినట్లుగా కన్యాదానాన్ని భావించకూడదు. ప్రతి మనిషికి ఒక స్వతంత్ర శక్తి, అస్తిత్వం ఉంటాయి. ఏ మనిషీ మరో మనిషిని తండ్రి అయినా సరే అమ్మలేడు. దానమివ్వలేడు. వ్యక్తి స్వతంత్ర్య అస్తిత్వాన్ని, అధికారాన్ని ఎవరూ కాదనలేరు. పంపిణీ చేసుకోలేరు. కొడుకైనా, కూతురైనా వారిని అమ్మడానికి గాని, దానం చేయడానికి గాని తల్లిదండ్రులకు అధికారం లేదు. అలా చేస్తే పిల్లల స్వతంత్ర వ్యక్తిత్వాన్ని హరించినట్లే. వివాహం ఉభయపక్షీయుల ఒడంబడిక. దీనికి వరుడు, వధువు ఇద్దరూ పూర్తి బాధ్యతతో, నిష్ఠతో నిర్వహించి సఫలం చేయాలి.

ఎవరైనా ఎవరినైనా కొన్నా లేదా అమ్మిన సంపదలాగా భావించి పశువులపై యాజమాన్యం చెలాయించినట్లు వ్యవహరిస్తే మానవత్వానికి ఆధారమైన అధికారాలు హరించినట్లే అవుతుంది. కన్యాదాన తాత్పర్యం అదికాదు. తల్లిదండ్రులు కన్య జీవితానికి సంబంధించిన ఏర్పాట్లు చూసే బాధ్యతను వరుడు మరియు అతని సంరక్షకులకు వదలివేస్తారు. దీనిని వారు మనఃపూర్వకంగా నిర్వహించాలి. ఇదే కన్యాదాన ఉద్దేశ్యం. పరాయి ఇంటిలోకి లేతవయసులో అనుభవహీనురాలిగా అడుగుపెట్టిన కన్య బిడియంతో ఉండవలసి వస్తుంది. అందువలన ప్రారంభ సంధివేళలోనే వరుని పక్షంవారు కూడా కన్యచేతులకు పసుపు రాసేవారు. కన్యాదానం అయిపోయింది.

ఇక ఆమె గురించి ఆలోచించవలసిన అవసరం రాదని భావించకూడదు. వారు కూడా ఆమె ఉజ్వల భవిష్యత్తు కోసం సహకరిస్తూ ఉండాలి.

**క్రియ-భావన :** కన్య చేతులకు పసుపు వ్రాసి తల్లిదండ్రులు ఆమె చేతులను, గుప్తదాన ధనాన్ని, పుష్పాలను తమ చేతులలోకి తీసుకొని సంకల్పం చెప్పాలి. ఆ చేతులను వరునికి అందజేయాలి. వరుడు గంభీరంగా బాధ్యతాయుతంగా ఆ చేతులను పట్టుకొని శిరోధార్యంగా స్వీకరించాలి.

కన్యను వరునికి అప్పగిస్తూ ఆమె తల్లిదండ్రులు తమ అధికారాలను కూడా అప్పజెబుతున్నట్లు భావించాలి. ఇప్పుడు కన్య యొక్క కులగోత్రాలు తల్లిదండ్రుల పరంపరగా కాక, భర్త పరంపరగా సాగుతుంది. కన్యకు ఈ భావనాత్మక కర్తవ్యాన్ని నిర్వహించే మరియు భర్త దానిని స్వీకరించి నిర్వహించగలిగే శక్తిని దేవశక్తులు ప్రసాదిస్తున్నాయి. ఈ భావనతో కన్యాదాన సంకల్పం చెప్పాలి. సంకల్పం అయిన తరువాత సంకల్ప కర్త కన్య చేతిని వరుని చేతికి అప్పగించాలి.

## ॥ కన్యాదాన సంకల్పము ॥

**అద్యేతి...... నామాహం....నామ్నీమ్ ఇమాం కన్యాం/భగినీం సుస్నాతాం, యథాశక్తి అలంకృతాం, గంధాది - అర్చితాం, వస్త్రయుగచ్ఛన్నాం, ప్రజాపతి దైవత్యాం, శతగుణీకృత, జ్యోతిష్టోమ - అతిరాత్ర - శతఫల - ప్రాప్తికామో హం...... నామ్నే, విష్ణురూపిణే వరాయ, భరణ - పోషణ - ఆచ్ఛాదన - పాలనాదీనాం, స్వకీయ ఉత్తరదాయిత్వ - భారమ్, అఖిలం అద్య తవ పత్నీత్వేన, తుభ్యం అహం సమ్ప్రదదే**

వరుడు ఆమెను స్వీకరిస్తూ యిలా చెప్పాలి - **ఓం స్వస్తి।**

## ॥ గోదానం ॥

**దిశా - ప్రేరణ :** గోవు పవిత్రతకు, పరమార్థ పరాయణతకు ప్రతీక. కన్యాపక్షం వారు వరునికి పవిత్రత మరియు పరమార్థ ప్రేరణనిచ్చే దానాన్నివ్వాలి. వీలయితే కన్యాదాన సమయంలో గోవును కట్నంగా ఇవ్వవచ్చు. అది కన్యకు మరియు ఆమె

కుటుంబానికి ఆరోగ్యదృష్ట్యా చాలా మంచిదికూడా. ఈనాటి పరిస్థితులలో గోవును ఇవ్వడం, తీసుకోవడం అసౌకర్యంగా ఉంటే దానికి ప్రతిగా కొంత ధనాన్ని ఇచ్చి గోదాన ఆచారాన్ని సజీవంగా ఉంచవచ్చు.

**క్రియ-భావన :** కన్యాదానం చేసేవారు చేతిలోకి సామాగ్రిని తీసుకోవాలి. వధూవరుల భవిష్య జీవనం సుఖవంతంగా, సమున్నతంగా ఉండడం కోసం శ్రద్ధాపూర్వకంగా ఈ శ్రేష్టమైన దానాన్ని ఇస్తున్నట్లు భావించాలి. మంత్రంతోబాటు సామాగ్రిని వరుని చేతిలో ఉంచాలి.

**ఓం మాతా రుద్రాణాం దుహితా వసూనాం**
**స్వసాదిత్యానామమృతస్య నాభిః। ప్ర ను వోచం చికితుషే జనాయ**
**మా గామనాగామదితిం వధిష్ట ॥ - ఋ. 8.101.15 పార. గృ.సూ. 1.3.27**

## ॥ మర్యాదాకరణ ॥

**దిశ - ప్రేరణ :** కన్యాదానం, గోదానం తరువాత కన్యాదాత వరుని సత్పురుషుల, దేవశక్తుల సాక్షిగా మర్యాదలను పాటించమని అభ్యర్థిస్తారు. వరుడు దానిని స్వీకరిస్తాడు. కన్యయొక్క బాధ్యతలు వరునికి అప్పగించబడ్డాయి. ఋషుల ద్వారా నిర్ధారించబడిన సూత్రాలు విశేష లక్ష్యం కోసం ఉద్దేశించబడ్డాయి. అధికారాన్ని పొంది ఆ సూత్రాలను మరిచి అవమానకరంగా ప్రవర్తించకూడదు. అధికార మత్తులో ఋషులు ప్రవచించిన ధర్మార్థ కామమోక్ష సూత్రాలను ఉల్లంఘించకూడదు. ఈ నివేదనను వరుడు ప్రసన్నంగా స్వీకరించాలి.

**క్రియ-భావన :** కన్యాదానం చేసేవారు తమ చేతిలోకి జలం, పుష్పాలు , అక్షతలు తీసుకోవాలి. వరునికి మర్యాదలను అప్పగిస్తున్నట్లు భావన చేయాలి. వరుడు వాటిని స్వీకరిస్తూ వాటిని పాటించడానికి సహకరించవలసినదిగా దేవశక్తులను అభ్యర్థించాలి.

ఈ క్రింది మంత్రంతో క్రియ పూర్తి చేయాలి. కన్యాదాత ఇలా చెప్పాలి.

**ఓం గౌరీం కన్యామిమాం పూజ్య! యధాశక్తి విభూషితామ్।**
**గోత్రాయ శర్మణే తుభ్యం, దత్తాం దేవ సమాశ్రయ॥**

**ధర్మస్యాచరణం సమ్యక్, క్రియాతామనయా సహ।**
**ధర్మే చార్థే చ కా మేచ యత్త్వం నాతిచరేర్విభో॥**

వరుడు : **నాతి చరామి**

## ॥ పాణిగ్రహణం ॥

**దిశా–ప్రేరణ :** వరుడు మర్యాదల స్వీకారం తరువాత కన్య తన చేతిని వరుని చేతికి, వరుడు తన చేతిని కన్యచేతికి అప్పగించాలి. ఈ విధంగా ఇద్దరూ ఒకరినొకరు పాణిగ్రహణం చేస్తారు. ఈ క్రియ చేతులు కలపడం లాంటింది. ఒకరినొకరు పట్టుకొని ఆధారం ఇస్తున్నట్లు భావించవచ్చు. కన్యాదానం లాగ ఇది వరుని దానం కాదు. అయినా కూడ వరుడు కన్యాదాన సమయంలో కన్య భావనలు ఎలావుంటాయో ఆ భావనలతోనే వుండాలి. వరుడు తన వ్యక్తిత్వానికి, ఇష్టాలు ఆకాంక్షలు మరియు గతివిధులు నిర్వహణ కేంద్రంగా వధువుని భావిస్తూ తన చేతిని అప్పగించాలి. ఇద్దరూ ఒకరినొకరు ముందుకు సాగిపోవడం కోసం ఒకరిచేతిని మరొకరు భావనాత్మకంగా సమాజం ముందు పట్టుకుంటే వివాహ ప్రయోజనం పూర్తయినట్లే.

**క్రియా–భావన :** ఈ క్రింది మంత్రంతో కన్య తన చేతిని వరునివైపు చాపాలి. వరుడు చిటికెన వేలితో సహా పట్టుకోవాలి. దివ్య వాతావరణంలో పరస్పరం స్నేహభావంతో ఒకరి బాధ్యతలను మరొకరు స్వీకరిస్తున్నట్లు భావించాలి.

**ఓం యదైషి మనసా దూరం దిశో౽ నుపమానోవా।**
**హిరణ్యపర్ణోవై కర్ణః స త్వా మన్మనసాం కరోతు అసౌ॥**

**- పార.గృ.సూ.1.4.15**

## ॥ గ్రంథి బంధనం ॥

**దిశా–ప్రేరణ :** వధూవరులు పాణిగ్రహణం తరువాత సమాజం ద్వారా ఒక బంధంతో బంధింపబడతారు. కొంగులు ముడివేయడం అంటే ఇద్దరి శరీరాలు మనసుల నుండి ఒక నూతన సంయుక్త శక్తి ఆవిర్భవించడం. గ్రంధి బంధనంతో కొంగులతో పాటు ధనం, పుష్పాలు, దర్భ, పసుపుకొమ్ము మరియు అక్షతలు వుంచి ముడివేయాలి. ధనం వుంచడంతో అర్థం సంపాదన మరియు సంపద మీద ఇద్దరి

సంయుక్త ఆధికారం వుండాలి. ఇద్దరి అనుమతితోనే ఖర్చులకు వాడాలి. దర్భలకు అర్థం ఎప్పటికి సజీవంగా వుండే ప్రేమ. దర్భల జీవన తత్వం నశించదు. ఎండిన తరువాత కూడ నీళ్ళు చల్లితే ఆకుపచ్చగా మారుతాయి. ఇదే ప్రకారంగా ఇద్దరి మనసులలో ఒకరికొకరు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని వికసింపజేసుకోవడానికి ప్రయత్నించాలి. తోటి వారి ఆరోగ్యం చెడిపోయి, ఉద్వేగానికి గురయ్యే పనులు చేయకూడదు. అక్షతలు సామూహిక - సామాజిక బాధ్యతలను స్మరించుకోవడం కోసం.

కుటుంబంలో ఉండేవారందరినీ సముచితంగా దృష్టిలో వుంచుకోవడం భార్య, భర్తల పరమపావన కర్తవ్యం. ఒకరిపట్ల ఒకరు ప్రేమతో వుండి, కుటుంబాలలోని వ్యక్తులను ఉపేక్షించకూడదు. ఇదే విధంగా సమాజంలో ప్రజల సేవ కూడ వివేకవంతుల బాధ్యత. ఈ దిశగా ఖర్చుపెట్టే ధనాన్ని, సమయాన్ని ఇద్దరిలో ఎవరూ విరోధించకూడదు. ఇద్దరూ ఒకరినొకరే కాకుండా సమాజ సేవావ్రతాన్ని బాధ్యతలను కూడ ప్రతీకగా అక్షతలను గ్రంధిబంధనంలో ఉపయోగిస్తారు. పుష్పాల్లాగా నవ్వుతూ, వికసిస్తూ, ఒకరి శ్రేయస్సుకోసం ఒకరు తత్పరతతో ప్రశంసిస్తూ వుండాలి. ఎవరూ ఎవరినీ ఇతరుల ముందు అవమానించి తిరస్కరించకూడదు. ఈ విధంగా దర్భ, పుష్పాలు, పసుపుకొమ్ము, ధనం, అక్షతలు అయిదింటిని కొంగులలో వుంచి ముడివేయాలి. ఏ లక్ష్యంతో వీరు ఏకమవుతున్నారో ఆ లక్ష్యాన్ని జీవితాంతం స్మరించుకోవాలి.

**క్రియ-భావన :** గ్రంధి బంధనాన్ని ఆచార్యుడు లేదా ప్రతినిధి లేదా ఎవరైనా గౌరవనీయ వ్యక్తులు చేయవచ్చు. ఇద్దరి కొంగులను కలిపి పై అయిదు మంగళ ద్రవ్యాలను వుంచి ముడి వేయాలి. మంగళ ద్రవ్యాల మంగళ సంస్కారాలతో, దేవశక్తుల సమర్థన మరియు స్నేహితుల సద్భావనల ప్రభావంతో ఎల్లప్పుడూ జీవనలక్ష్యముతో ఇద్దరూ జంటగా కలగలసివుండుగాక అని భావన చేయాలి.

**ఓం సమంజన్తు విశ్వేదేవాః, సమాపో హృదయాని నౌ॥**
**సం మాతరిశ్వా సం ధాతా, సముదేష్ట్రీ దధాతు నౌ॥**

**- ఋ. 10.85.47. పార, గృ.సూ.1.4.14**

## ॥ వధూవరుల - ప్రతిజ్ఞలు ॥

**దిశ-ప్రేరణ :** ఏదైనా మహత్వపూర్ణ పద గ్రహణంతో పాటు శపథ సమారోహం కూడ అవివార్యంగా జోడించబడింది. గ్రంధిబంధనం, పాణిగ్రహణం తరువాత వరుడు - వధువు ద్వారా, సమాజం ద్వారా దాంపత్య సూత్రంలో బంధించబడతాడు. దీని తరువాత అగ్ని మరియు దేవశక్తుల సాక్షిగా యిద్దరినీ సంయుక్తంగా ఒక జట్టుగా రూపొందించే క్రమం వుంటుంది. ఈలోగా వారు తమ కర్తవ్యధర్మ మహత్యాన్ని పూర్తిగా తెలుసుకోవడం మరియు కర్తవ్యపాలనా సంకల్పాన్ని తీసుకోవాలి. ఈ విషయంలో మొదటి బాధ్యత వరుడిది. ముందుగా వరునిచేత తరువాత వధువుచేత ప్రతిజ్ఞలు చేయించాలి.

**క్రియ-భావన :** వరుడు-వధువులు స్వయంగా ప్రతిజ్ఞలు చదవాలి. సంభవమైతే ఆచార్యుడు ఒక్కొక్కప్రతిజ్ఞను వ్యాఖ్య సహితంగా తెలియచెప్పాలి.

## ॥ వరుని ప్రతిజ్ఞలు ॥

ఈ రోజు నుండి ధర్మపత్నిని అర్థాంగిని ఘోషించి, ఆమెలో నా వ్యక్తిత్వాన్ని కలిపి ఒక క్రొత్త జీవితాన్ని సృష్టిస్తాను. నా శరీరంలో ఒక అంగంగా ధర్మపత్నిని గుర్తిస్తాను.

**ధర్మపత్నీం మిలిత్వైవ, హ్యోకం జీవనమావయోః।**
**అద్యారభ్య యతో మే త్వం, అర్థాంగినీతి ఘోషితా ॥ ॥1॥**

❖ ప్రసన్నతతో గృహలక్ష్మికి సరియైన అధికారాన్ని కట్టబెడతాను. జీవన నిర్థారణలో ఆమె పరామర్శలకు విలువ యిస్తాను.

**స్వీకరోమి సుఖేన త్వాం, గృహలక్ష్మి మహంతతః।**
**మంత్రయిత్వా విధాస్యామి, సుకార్యాణి త్వయా సహ ॥ ॥2॥**

❖ రూప, ఆరోగ్య, స్వభావ గత గుణ దోషాలను మరియు అజ్ఞాన జనిత వికారాలను మనసులో వుంచుకోను. వాటి కారణంగా అసంతృప్తిని వ్యక్తం చేయను. స్నేహపూర్వకంగా సంస్కరించి, సహనంతో ఆత్మీయతను కలిగివుంటాను.

**రూప - స్వాస్థ్య-స్వభావాంతు, గుణదోషాదీన్ సర్వతః।**
**రోగాజ్ఞాన-వికారాంశ్చ, తవ విస్మృత్య చేత సః ॥ ।3॥**

❖ భార్యతో ఒక మిత్రుడుగా వ్యవహరిస్తాను. ఈ వచన పాలనలో పూర్తి నిష్ఠ కలిగివుంటాను.

**సహచరో భవిష్యామి, పూర్ణ స్నేహః ప్రదాస్యతే।**
**సత్యతా మమ నిష్ఠాచ, యస్యాధారం భవిష్యతి॥ ॥4॥**

❖ పత్నికోసం ఏ విధంగా పతివ్రతా మర్యాద ఉద్దేశింపబడిందో, అదే దృఢత్వంతో స్వయంగా పత్నీవ్రత ధర్మాన్ని పాటిస్తాను. చింతన, ఆచరణ, రెండింటిలోను కూడ పరస్త్రీలతో అపవిత్ర సంబంధాన్ని పెట్టుకోను.

**యథా పవిత్రచిత్తేన, పాతివ్రత్య త్వయా ధృతమ్।**
**తథైవ పాలయిష్యామి, పత్నీవ్రతమహం ధ్రువమ్॥ ॥5॥**

❖ గృహవ్యవస్థలో ధర్మపత్నికి ప్రాధాన్యత ఇస్తారు. ఆదాయ, వ్యయాల విషయంలో ఆమెతో చర్చించి, ఆమె సలహాలకు ప్రాధాన్యత యిచ్చి గృహస్థోచిత జీవన చర్యను పాటిస్తాను.

**గృహస్యార్థవ్యవస్థాయాం, మంత్రయిత్వా త్వయా సహ।**
**సంచాలనం కరిష్యామి, గృహస్థోచిత జీవనమ్॥ ॥6॥**

❖ ధర్మపత్ని యొక్క సుఖశాంతుల కోసం, ప్రగతి సంరక్షణ కోసం నా శక్తి, సాధనాలను పూర్తి నిజాయితీతో వెచ్చిస్తాను.

**సమృద్ధి సుఖ శాంతీనాం,రక్షణాయ తథా తవ।**
**వ్యవస్థాం వై కరిష్యామి, స్వశక్తి వైభవాదిభిః॥ ॥7॥**

మధుర భాషణలతో శ్రేష్ఠ వ్యవహారాలను నిర్వర్తించే ప్రయత్నం చేస్తాను. అభిప్రాయ బేధాలు, పొరపాట్లను శాంతచిత్తంతో పరిష్కరిస్తాను. ఇతరుల ముందు పత్నిని తిరస్కరించడం, ఆమె పై కళంకాన్ని ఆపాదించడం చేయను.

**యత్నశీలో భవిష్యామి, సన్మార్గం సేవితుం సదా।**
**ఆవయోః మతభేదాంశ్చ, దోషాన్ సంశోధ్య శాంతి చితః॥ ॥8॥**

❖ పత్ని అసమర్ధురాలైనా తన కర్తవ్యం నుండి విముఖురాలైనా కూడ నా సహకారము, కర్తవ్యపాలనలో కొంచెం కూడ వెనుకంజవేయను.

**భవత్యామసమర్థాయాం, విముఖాయాంచ కర్మణి।**
**విశ్వాసం సహాయోగంచ, మమ ప్రాప్ప్యసి త్వం సదా॥ ॥9॥**

## ॥ వధువు ప్రతిజ్ఞలు ॥

❖ నా జీవితాన్ని పతి జీవినంతో కలిపి సంయుక్తంగా ఒక నవజీవితాన్ని సృష్టిస్తాను. ఈ ప్రకారం గృహంలో ఎల్లప్పుడూ నిజమైన అర్ధాంగిగా వుంటాను.

**స్వజీవనం మేళయిత్వా, భవతః ఖలు జీవనే।**
**భూత్వా చార్ధాంగినీ నిత్యం, నివత్స్యామి గృహేసదా॥ ॥1॥**

❖ పతి పరివారానికి సంబంధించిన వారందరినీ ఒకే శరీరానికి సంబంధించిన అంగంగా భావించి అందరితోను సభ్యతతో, విధేయతతో నడుచుకుంటాను. ఉదారంగా సేవ చేస్తాను. మధురంగా వ్యవహరిస్తాను.

**శిష్టతాపూర్వకం సర్వైః, పరివారజనైః సహ।**
**ఔదార్యేణ విధాస్యామి, వ్యవహారం చ కోమలమ్॥ ॥2॥**

❖ అలసత్వాన్ని వదలి శ్రమ పూర్వకంగా గృహకార్యాలను నిర్వర్తిస్తాను. ఈ ప్రకారం పతి ప్రగతి, జీవన వికాసాలకు సముచితయోగదానం చేస్తాను.

**త్యక్త్వాలస్యం కరిష్యామి, గృహకార్యే పరిశ్రమమ్।**
**భర్తుర్ హర్షం హి జ్ఞాస్యామి, స్వీయామేవ ప్రసన్నతామ్॥ ॥3॥**

❖ పతివ్రతా ధర్మాన్ని పాటిస్తాను. శ్రద్ధా భావనలతో ఎల్లప్పుడూ పతికి అనుకూలంగా వుంటాను. కపటము, దాపరికం లేకుండా నిర్దేశాలను అవలంభించే అభ్యాసం చేస్తాను.

**శ్రద్ధయా పాలయిష్యామి, ధర్మం పాతివ్రతం పరమ్।**
**సర్వదైవానుకూల్యేన, పత్యురాదేశపాలికా॥ ॥4॥**

❖ సేవ, స్వచ్ఛత, ప్రియభాషణలను పాటిస్తాను. ఈర్ష్య, ద్వేషం మొదలయిన దోషాలను దూరంగా వుంటాను. ఎల్లప్పుడు ప్రసన్నతను అందిస్తాను.

**సుశ్రూషణపరా స్వచ్ఛా, మధుర-ప్రియభాషిణీ।**
**ప్రతిజానే భవిష్యామి, సతతం సుఖదాయినీ॥ ॥5॥**

❖ మితవ్యయంతో అనవసర ఖర్చులను నివారిస్తాను. పతి అసమర్థుడయినా కూడా గృహస్థ అనుశాసనాన్ని పాలిస్తాను.

**మితవ్యయేన గార్హస్థ్య-సంచాలనే హి నిత్యదా।**
**ప్రయతిష్యే చ సోత్సాహం, తవాహమనుగామినీ ॥ ॥6॥**

❖ స్త్రీలకు పతి దైవ స్వరూపము. ఈ విధమైన భావనతో అభిప్రాయ భేదాలను మరచి, సేవ చేస్తూనే జీవితమంతా సక్రియాపరురాలిగా వుంటాను. ఎప్పుడూ పతిని అవమానించను.

**దేవస్వరూపో నారీణాం, భర్తా భవతి మానవః।**
**మత్వేతి త్వాం భజిష్యామి, నియతా జీవనావధిమ్ ॥ ॥7॥**

❖ పతికి పూజ్యులయిన వారిని, శ్రద్ధాపాత్రులైన వారిని సేవ, వినయం ద్వారా ఎప్పుడూ సంతుష్టులుగా వుంచుతాను.

**పూజ్యాస్తవ పితరో యే, శ్రద్ధయా పరమా హి మే।**
**సేవయా తోషయిష్యామి, తాన్సదా వినయేన చ ॥ ॥8॥**

❖ కుటుంబ సభ్యులతో సుసంస్కారాలను వికసింపజేసి వారిని సద్భావనలు సదాచారాల సూత్రబద్ధులుగా వుంచే నైపుణ్యాన్ని వికసింపజేసుకుంటాను.

**వికాసాయ సుసంస్కారైః సూత్రైః సద్భావవర్ధిభిః।**
**పరివారసదస్యానాం, కౌశలం వికసామ్యహమ్ ॥ ॥9॥**

## ॥ యజ్ఞీయ ప్రక్రియ ॥

శపథ గ్రహణం తరువాత వారి శ్రేష్ఠ భావనల వికాసానికి, పోషణను యజ్ఞీయ వాతావరణాన్ని నిర్మించాలి. అగ్నిస్థాపన నుండి గాయత్రీ మంత్రం 9, 12 లేదా 24 ఆహుతుల వరకు కార్యక్రమాన్ని చేయాలి. తరువాత ప్రాయశ్చిత్త హోమం చేయాలి.

## ॥ ప్రాయశ్చిత్తం హోమం ॥

**దిశ–ప్రేరణ :** గాయత్రీ మంత్ర ఆహుతుల తరువాత అయిదు ఆహుతులను ప్రాయశ్చిత్త హోమరూపంలో యివ్వాలి. వరుడు, వధువు ఇద్దరూ హవన సామాగ్రిని

చేతిలోకి తీసుకోవాలి. ఆహుతి యిచ్చే సమయంలో ఇద్దరి మనసులలోను దాంపత్య జీవనంలో బాధలు కలిగించే కుసంస్కారాలు ఏమైనా యిప్పటివరకూ వుండివుంటే అవన్నీ స్వాహా అవుతున్నట్లు భావించాలి. ఎవరితోనైనా గృహస్థ ఆదర్శాలు ఉల్లంఘించి పొరపాట్లు వుండివుంటే వారిని ఇప్పుడు ఒక స్వప్నంగా భావించి విస్మరించాలి. ఇలాంటి పొరపాట్లు కారణంగా ఎవరూ ఎవరినీ దూషించడం, దోష దృష్టితో చూడడం చేయకూడదు. ఏ ఇతర మాదకద్రవ్యాల దుర్వ్యసనాలు, కఠిన స్వభావం, స్వార్థం, అహంకారం లాంటి లోపాలేమైనా వుంటే వాటిని త్యాగం చేయాలి. ఆ పొరపాట్లను ప్రాయశ్చిత్తం చేసుకుంటూ, భవిష్యత్తులో దాంపత్య జీవనానికి విఘాతం కలిగించే అలాంటి తప్పులను మరల చేయకూడదనే సంకల్పం కూడ తీసుకోవాలి.

**క్రియ-భావన :** వధూవరులు హవన సామాగ్రిని ఆహుతులుగా సమర్పించాలి. ఆహుతులతోపాటు పూర్వ దుష్కృత్యాలు జ్వలించిపోతున్నట్లు భావించాలి. స్వాహాతో ఆహుతి సమర్పించి, ఇదం నమమ తో రెండు చేతులూ జోడించి నమస్కరించాలి.

**ఓం త్వం నో అగ్నే వరుణస్య విద్వాన్, దేవస్య హేడో అవ యాసిసీష్ఠాః।**
**యజిష్ఠో వహ్నితమః శోశుచానో, విశ్వా ద్వేషా ꣳ (గ్వం) సి ప్ర**
**ముముగ్ధ్యస్మత్ స్వాహా। ఇదమగ్ని వరుణాభ్యాం ఇదం న మమ।** -21.3

**ఓం స త్వం నో అగ్నేఽ వమో భవోతీ, నేదిష్ఠో అస్యా ఽ ఉషసో వ్యుష్టౌ।**
**అవయనో వరుణ ꣳ (గ్వం) రరాణో, వీహి మృడీక ꣳ (గ్వం) సుహవో**
**నఽ ఏధి స్వాహా। ఇద మగ్నీ వరుణాభ్యాం ఇదం నమమ॥** -21.4

**ఓం అయాశ్చాగ్నేఽ స్య నభిశస్తిపాశ్చ, సత్యమిత్వ మయాఽ అసి।**
**అయా నో యజ్ఞం వహాస్యయా, నో ధేహి భేషజ ꣳ (గ్వం) స్వాహా।**
**ఇదమగ్నయే అయసే ఇదం స మమ॥** - కా.శ్రౌ.సూ. 25.11

**ఓం యేతే శతం వరుణ యే సహస్రం, యజ్ఞియాః పాశా వితతా**
**మహాన్తః తేభిర్నోఽ అద్య సవితోత విష్ణుః విశ్వే ముచ్చంతు**
**మరుతః స్వర్కాః స్వాహా।**
**ఇదం వరణాయసవిత్రే విష్ణవే విశ్వేభ్యో దేవేభ్యో మరుదభ్యః స్వర్కేభ్యశ్చ**
**ఇదం న మమ ॥** - కా.శ్రా.సూ 25.1.11

**ఓం ఉదుత్తమం వరుణ పాశమస్మ దవాధమం,**
**విమధ్యమగ్ంం శ్రథాయ।**
**అథా వయమాదిత్య వ్రతే తవానాగసో,**
**అదితయే శ్యామ స్వాహా। ఇదం వరుణాయాదిత్యా**
**యాదితయే చ ఇదం న మమ ॥** - 12.12

## ॥ శిలారోహణ ॥

**దిశ-ప్రేరణ :** శిలారోహణ ద్వారా రాయిమీద కాలుపెడుతూ అంగదుడు కాలుమోపిన విధంగా బాధ్యతలను నిర్వహించడం కోసం అడుగుముందుకు వేస్తున్నట్లు భావించాలి. ఈ ధర్మకృత్యం ఒక బొమ్మలాటకాదని, ఎగతాళిగా వదలివేసేది కాదనీ, ఈ ప్రతిజ్ఞలు పర్వత పంక్తుల్లా శాశ్వతంగా, దృఢంగా వుంటాయని భావన చేయాలి.

**క్రియ-భావన :** మంత్రం చెప్పేటప్పుడు వధూవరులు తమ కుడికాలును శిలపై వుంచాలి. ఈ బాధ్యతలు నిర్వర్తించుటకు మరియు బాధలను అధిగమించుటకు కావలసిన శక్తి, సంకల్పబలంతో, దైవశక్తుల అనుగ్రహంతో లభిస్తుందని భావన చేయాలి.

**ఓం ఆరోహేమమశ్మానమశ్మేవ త్వ œ (గ్వం) స్థిరా భవ।**
**అభితిష్ఠ పృతన్యతోఽ వబాధస్వ పృతనాయతః॥** - పార.గృ.సూ.1.7.1

## ॥ లాజాహోమము మరియు ప్రదక్షిణ ॥

ప్రాయశ్చిత్తహోమం తరువాత లాజాహోమము మరియు యజ్ఞాగ్నికి ప్రదక్షిణ చేయాలి. లాజాహోమం కోసం కన్య సోదరుడు పళ్ళెములో పేలాలు తీసుకొని వెనుక నిలబడాలి. ఒక గుప్పెడు పేలాలు కన్యకు ఇవ్వాలి. కన్య వాటిని వరుడికివ్వాలి. వరుడు ఆహుతి మంత్రంతో వాటిని హవనం చేయాలి. ఈ విధంగా మూడుసార్లు చెయ్యాలి. కన్య మూడుసార్లు తన సోదరుని వద్ద పేలాలు తీసుకొని తన భర్తకు అప్పగిస్తుంది. వ్యక్తిగత ఉపయోగం కోసం తండ్రి ఇంటి నుండి ఏదో కొంత లభించింది, దానిని దాచి వేరుగా వుంచకుండా మీకే అప్పగిస్తున్నానని కన్య చెబుతున్నది. వేరు భావనలు, రహస్య భావనలు ఎవరికి మనసులోను వుండకూడదు. ఏ ప్రకారం భర్త

తన సంపాదనను భార్యకు అప్పగిస్తాడో అదే విధంగా భార్య తనకు లభించిన దానిని భర్త చేతికిస్తుంది. మనం కష్టపడి సంపాదించిన దానితోనే సరిపెట్టుకోవాలి. ఎవరో దయతలచి బహుమానంగా ఇచ్చిన దానిని కష్టపడకుండ కూర్చుని ఎందుకు తినాలి, వారికి ఎందుకు ఋణగ్రస్తులుగా కావాలి అని ఆలోచిస్తూ ఆ పేలాలను తమకోసం వుంచుకోకుండా యజ్ఞంలో హవనం చేస్తాడు. జనకళ్యాణం కోసం ఆ పదార్థం వాయురూపాన్ని ధరించి విశ్వమంతా వ్యాపిస్తుంది. వూరక వచ్చే సొమ్ము తీసుకోకూడదని, ఒక వేళ తీసుకోవలసి వచ్చినా లోకహితం కోసం ఖర్చు చేయాలనే గొప్ప మానవత్వ ఆదర్శం ఈ క్రియలో మనకు కనిపిస్తుంది. ప్రజలు తాము చెమటోడ్చి సంపాదించిన దాని మీదే ఆధారపడి జీవించాలి. తండ్రి మరణించిన తరువాత వారసులుగా తమకు లభించిన సంపదను తమ స్వకార్యం కోసం వినియోగించుకునేవారు కాదు. సమాజ సేవకులైన బ్రాహ్మణుల పోషణార్థం లేదా ఇతర పుణ్యకార్యాల కోసం వినియోగించేవారు. వరకట్నం విషయంలో కూడా ఇదే సరియైన పద్ధతి. వియ్యపువారి నుండి ఉదారంగా ఆధారం కోసం ఏదో లభించినా మన ఆలోచన కూడ కొంత వుండాలి కదా. కష్టపడి జీవించేవారికి వూరకనే వచ్చిన సొమ్ము తినడంలో సిగ్గు పడడం స్వాభావికం. కష్టపడకుండా వచ్చిన ధనం, అది కూడ దయతలచి దానంగా యిచ్చినది జీర్ణం కాదని, దానిని పరిహారంగా లోకకళ్యాణ కార్యాలలో, పరమార్థ యజ్ఞంలో ఆహుతి యివ్వడము మంచిదని భావించాలి. ఇదే ఉద్దేశ్యంతో భార్య సోదరుడు యిచ్చిన పేలాలలను అతడు యజ్ఞకార్యంలో సమర్పిస్తాడు. వరకట్న ఉపయోగం సరిగ్గా ఇదే. వివాహ సమయంలో వరుని పక్షం వారి నుండి ఎంతో దానం, పుణ్యం చేయడం జరుగుతుంది. ఏ కొంచెం లభించినా దానిని అందరికీ దానం చేయాలి. వివాహ సమయంలోనే కాకుండా ఇతర సమయాలలో కూడ ఈ విధంగా ఇదే నీతిని పాటించాలి. దానిని ఉపయోగించుకొని పరలోక ఋణగ్రస్తులం కాకూడదు. అటువంటి ఆదాయాలను పరుల కోసం ఉపయోగించి ఆ ఉదార పరంపరకు అడ్డుకట్ట వేయకుండా లోకకళ్యాణం కోసం ముందుకు తీసుకెళ్ళాలి. ఎక్కడి భారతీయ సంస్కృతీ ఉదార భావనలు, ఎక్కడి ఈనాటి ధన పేరాశలో కన్యపక్షీయులను దోచుకునే వరకట్న పైశాచిక కోరికలు. రెండింటికీ ఆకాశానికి, భూమికి వున్నంత తేడా వుంది. కన్య తన హృదయాన్ని, ఆత్మని బహుమతిగా ఇస్తున్నది. దానికి ప్రతిగా వరుని

పక్షంవారు తమ శ్రద్ధను, సద్భావనలను ఏ విధంగా తెలియజేయాలా అని ఆలోచించాలి. కాని దీనికి పూర్తి వ్యతిరేకంగా కన్యాపక్షం వారి మీద వత్తిడి తెచ్చి వారిని అన్ని విధాలుగా వేధించి, పీల్చి పిప్పిచేస్తే భారతీయ పరంపర తిరగబడిందనే భావించాలి. ధర్మం స్థానంలో అధర్మం, దేవత్వ స్థానంలో రాక్షసత్వం వ్యాపించినట్లే. లాజాహోమం ప్రస్తుత క్షుద్ర నమ్మకాలను తిరస్కరించి, వరకట్నం సంబంధంగా సరియైన దృష్టికోణాన్ని అవలంబించే ప్రేరణనిస్తుంది.

**ప్రదక్షిణ :** వధూవరులిరువురూ అగ్నికి ప్రదక్షిణ చేయాలి. ఎడమ నుండి కుడికి తిరగాలి. మొదటి నాలుగు ప్రదక్షిణలు వధువు ముందు, వరుడు వెనుక వుండాలి. నాలుగు ప్రదక్షిణలు అయిన తరువాత వరుడు ముందు వధువు వెనుక వుండాలి. ప్రదక్షిణ సమయంలో ప్రదక్షిణ మంత్రం చదవాలి. ప్రతి ప్రదక్షిణ పూర్తయిన వెంటనే ఒక్కొక్క ఆహుతిని వధూవరులు గాయత్రీ మంత్రంతో ఇస్తూ వుండాలి. దీని తాత్పర్యం ఇంటి కార్యాలలో భార్య నేతృత్వం వహిస్తుంది. ఆమె పరామర్శకు విలువ యివ్వడం జరుగుతుంది. వరుడు అనుసరిస్తూ వుంటాడు. ఎందుకంటే ఆ పనులలో స్త్రీకి అనుభవం ఎక్కువ.

బయటి కార్యాలలో భర్త నేతృత్వం వహిస్తాడు. స్త్రీ అనుసరిస్తూ వుంటుంది. ఎందుకంటే ఆదాయం విషయంలో వరునికి అనుభవం ఎక్కువ. ఏ పనిలో ఏ విషయం గురించైనా తెలియకపోతే, రెండవ దానిలో ఆ విషయాలను ఎక్కువగా తెలుసుకొని సమతుల్యంగా ప్రయత్నిస్తూ వుండాలి. భావనా క్షేత్రంలో స్త్రీ, కర్మక్షేత్రంలో పురుషుడు ముందుంటారు. ఈ రెండూ దేనికదే గొప్పది. మొత్తం మీద స్త్రీకి పదవి, వర్చస్సు, గౌరవం బరువు బాధ్యతలు ఎక్కువ. ఇందువలననే స్త్రీకి నాలుగు ప్రదిక్షిణలు, పురుషునికి మూడు ప్రదక్షిణల అవకాశం ఇవ్వబడింది. గౌరవ విషయంలో 4 ఓట్లు కన్యకు, 3 ఓట్లు వరుడికి లభిస్తాయి. అందువలననే మొదటి స్థానం స్త్రీకి ఇవ్వబడింది. సీతారాములు, రాధాకృష్ణులు, లక్ష్మీనారాయణులు, ఉమామహేశ్వరులు మొదలయిన జంటలలో స్త్రీ పేరు ముందు, పురుషుని పేరు తరువాత వుంటాయి.

**క్రియ-భావన :** లాజా హోమము మరియు ప్రదక్షిణ రెండూ కలిసి ఈ కార్యక్రమంలో వుంటాయి. శిలారోహణ తరువాత వధూవరులు నిలబడి ఒక గాయత్రీ

మంత్ర ఆహుతి ఇవ్వాలి. ఇప్పుడు ప్రదక్షిణ చేయాలి. వధువు ముందు వరుడు వెనుక.

ఒక ప్రదక్షిణ పూర్తయిన తరువాత లాజాహోమ ఆహుతి ఒకటి ఇవ్వాలి. తరువాత మొదటిసారిలాగే మంత్రంతోపాటు ప్రదక్షిణ చేయాలి. ఇదే విధంగా లాజాహోమ రెండవ ఆహుతి యిచ్చి మూడవ ప్రదక్షిణ, మూడవ ఆహుతి యిచ్చి నాల్గవ ప్రదక్షిణ చేయాలి. దీని తరువాత గాయత్రీ మంత్ర ఆహుతి ఇస్తూ మూడు ప్రదక్షిణలు వరుడు ముందు, వధువు వెనుక వుండి ప్రదక్షిణ మంత్రంతో ప్రదక్షిణ చేయాలి. ఆహుతి సమయంలో యజ్ఞీయశక్తి, అంతఃకరణంలో యజ్ఞీయ భావనలు తీవ్రతరం అవుతున్నట్లు భావన చేయాలి. ప్రదక్షిణ సమయంలో యజ్ఞీయ అనుశాసనంతో యజ్ఞాగ్ని సాక్షిగా ఆదర్శదాంపత్య సంకల్పం చేస్తున్నట్లు భావన చేయాలి.

## ॥ లాజా హోమం ॥

**ఓం అర్యమణం దేవం కన్యా అగ్నిమయక్షత। స నోఽ అర్యమా**
**దేవః ప్రేతో ముఞ్చతు, మా పతేః స్వాహా। ఇదమ్ అర్యమ్ణే**
**అగ్నయే ఇదం న మమ॥**

**ఓం ఇయం నార్యుపబ్రూతే లాజా నావపంక్తికా**
**ఆయుష్మానస్తు మే పతిరేధన్తాం, జ్ఞాతయో మమ స్వాహా।**
**ఇదమ్ అగ్నేయే ఇదం న మమ।**

**ఓం ఇమాం ల్లాజానావపామ్యగ్నౌ సమృద్ధికరణం తవ।**
**మమ తుభ్యం చ సంవననం, తదగ్నిరనుమన్యతామియ ౘ (గ్వం)**
**స్వాహా। ఇదం అగ్నయే ఇదం న మమ॥** - పార.గృ.సూ.1.6.2

## ॥ ప్రదక్షిణ మంత్రం ॥

**ఓం తుభ్యమగ్రే పర్యవహన్తసూ ర్యాం వహతు నా సహ। పునః**
**పతిభ్యో జాయాం దా అగ్నే ప్రజయా సహ॥**

**- ఋ.10.85.38. పార.గృ.సూ.1.7.3**

## ॥ సప్తపది ॥

**దిశా ప్రేరణ :** ఏడుసార్లు వధూవరులు అడుగులో అడుగు వేసుకుంటూ సైనికులు లాగా ముందుకు నడవాలి. బియ్యంలో ఏడు చిన్నరాశులుగా గాని లేదా రక్షాసూత్రం చుట్టబడిన ఏడురాళ్ళుగాని చిహ్నాలుగా వుంచాలి. ఈ చిహ్నాల వద్ద పాదం వుంచి ఒక్కొక్క అడుగు వేస్తూ ఆగుతూ వుండాలి. ప్రతి అడుగుకూ ఒక్కొక్క మంత్రం చదువుతూ వుండాలి.

మొదటి అడుగు అన్నం కోసం, రెండు బలం కోసం, మూడు ధనం కోసం, నాలుగు సుఖం కోసం, అయిదు కుటుంబం కోసం, ఆరు ఋతుచర్య కోసం మరియు ఏడవది మిత్రత్వం కోసం ఉద్దేశింపబడినది. వివాహం అయిన తరువాత పతీ-పత్ని ఇద్దరూ కలిసి కార్యక్రమాలను నిర్వహించవలసియుంటుంది. ఈ విషయంలో యిద్దరూ ఉచితంగా, న్యాయపూర్వకంగా సహకరించుకోవాలి. చేయాలి. ఈ రూపురేఖలు సప్తపదిలో నిర్ధారించబడ్డాయి.

మొదటి అడుగు అన్నవృద్ధికోసం. ఆహారం ఆరోగ్యవర్ధకమై వుండాలి. చిరుతిండ్లకు ఎటువంటి అవకాశం యివ్వరాదు. వంటయింట్లో తయారయ్యే వంటకాలు ఆరోగ్యాన్ని రక్షించేవిగా వుండాలి. అవి పూర్తిగా రుచికరంగా వుండకూడదు. అన్నాన్ని ఉత్పత్తి చేయడం, దానిని రక్షించడం, సదుపయోగం ఎవరు చేస్తారో వారే సఫలమైన గృహస్థులవుతారు. అధికంగా వండడం, ఎంగిలి చేసి వదలివేయడం, వంటపాత్రలకు మూతలు పెట్టకుండా ఎలుకలు మొదలయిన వాటికి అవకాశమిచ్చి అన్నాన్ని నాశనం చేయడం, మిర్చి మసాలాలు అధికంగా ఉపయోగించి తమోగుణాన్ని పెంచడం, శుభ్రతను మరచిపోవడం మొదలయినవాటి వలన ఆహారం కోసం ఖర్చు ఎక్కువైనప్పటికి ఆరోగ్యం నశిస్తుంది. ఇందువలన ఆహార సాత్వికతను సముచితంగా గుర్తుంచుకోవడం దాంపత్య జీవితంలోని బాధ్యత.

రెండవ అడుగు శారీరక, మానసికి బలవృద్ధికోసం. వ్యాయామం, పరిశ్రమ, ఉచితమైన, నియమిత ఆహార విహారాల ద్వారా శారీరక బలం స్థిరంగా ఉంటుంది. అధ్యయనం, విచార-విమర్శల ద్వారా మనోబలం వృద్ధి చెందుతుంది. ఏమి చేస్తే

ఈ రెండు బలాలు వృద్ధి చెందుతాయి? యిద్దరూ సమర్థులుగా, ఆరోగ్యంగా, సశక్తులుగా వుంటారో ఆ ఉపాయాలను గురించి ఆలోచిస్తూ వుండాలి.

మూడవ అడుగు ధనవృద్ధి కోసం, ఆర్థిక వ్యవస్థకోసం ఒక బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. అనవసర ఖర్చుల కోసం ఒక్కపైసా కూడ వినియోగించకూడదు. అవసరమైన చోట పిసినారితనాన్ని చూపకూడదు. ఫ్యాషన్లు, వ్యసనాలు, బడాయి మొదలయిన వాటికోసం ధన వ్యయం చేయకుండా దానిని పారివారిక ఉన్నతికోసం, నిర్వహణ కోసం పొదుపుగా వుంచాలి. ధనాన్ని అర్జించడం కోసం పతి, పత్ని యిద్దరూ ప్రయత్నం చేయాలి. పురుషుడు బయటకు వెళ్ళి వ్యవసాయం, ఉద్యోగం మొదలైనవి చేస్తాడు. స్త్రీలు చేతి పనులు, కుట్టు పనులు మొదలయిన వాటి ద్వారా సంపాదించవచ్చు. అర్జన మీద ఎంత ధ్యానం ఉంచుతామో, ఖర్చు విషయంలో కూడ అంతే ధ్యానాన్ని కలిగి యింటి ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం దాంపత్య జీవితంలో అనివార్యమైన కర్తవ్యం.

నాల్గవ అడుగు సుఖవృద్ధి కోసం. విశ్రాంతి, మనోరంజనం, వినోదం హాస-పరిహాసాల వాతావరణం వుంటే పేదరికంలో కూడ ధనవంతుల ఆనందాన్ని పొందవచ్చు. ఇద్దరూ కూడ ప్రసన్నచిత్తంతో వుండాలి. నవ్వే అలవాటు చేసుకోవాలి. నవ్వుతూ, నవ్విస్తూ జీవితాన్ని గడపాలి. మనసును తేలికగా వుంచుకోవాలి. సంతోషమే సదా సుఖం అనే నీతిని సొంతం చేసుకోవాలి.

అయిదవ అడుగు పరివార పాలనకోసం, పెద్దలు, పిన్నలు, అందరితోను సముచిత వ్యవహారం నడపాలి. మనలను ఆశ్రయించిన పశువులు, నౌకర్లను కూడ కుటుంబ సభ్యులుగానే పరిగణించాలి. ఈ అందరి ఆశ్రితుల పాలన, పోషణ, రక్షణ, ఉన్నతి మరియు సుఖశాంతుల గురించి ఎప్పుడూ నిర్లక్ష్యం వహించకూడదు.

ఆరవ అడుగు ఋతుచర్యకోసం. సంతోనోత్పాదన అనేది ఒక స్వాభావికమైన వృత్తి. ఇందువలన దాంపత్యజీవితంలో దీనికి కూడ ఒక స్థానం ఉన్నది. అయితే ఆ సంబంధంగా కట్టుబాట్లను పూర్తి కఠోర నియమాలతో పాటించాలి. ఎందుకంటే సంయమనం లేకపోతే యిద్దరి ఆరోగ్యాలూ సర్వనాశనం అయ్యే ప్రమాదం వున్నది. గృహస్థంలో వుండి కూడ సముచిత బ్రహ్మచర్యపాలన చేయాలి. ఇద్దరూ ఒకరినొకరు

తోడుగా, సహకారిగా, మిత్రుల దృష్టితో చూడాలి. సర్వనాశనానికి కారణమయ్యే కామచేష్టలకు సాధ్యమైనంత దూరంగా వుండాలి. సంతానోత్పాదనకు ముందు సంతానాన్ని సంస్కారవంతులుగా తీర్చిదిద్దే యోగ్యంగా మన స్థితి వున్నదీ, లేనిదీ అనేకసార్లు ఆలోచించుకోవాలి. అప్పుడే సంతానోత్పత్తి బాధ్యతను స్వీకరించాలి.

ఏడువ అడుగు మిత్రత్వాన్ని స్థిరంగా వుంచుకోవడం కోసం. తోటివారికి కోపం, అసంతృప్తి కలిగించే లోటు ఏదయినా నాలో వున్నదా? అనే విషయాన్ని యిద్దరూ సున్నితంగా ఆలోచిస్తూ వుండాలి. ఎదుటి వారిలో ఏదయినా పొరపాటు వున్నా దానిని కఠోరంగా, కర్కశంగా కాక సహృదయంతో, సంయమనంతో, సహనంతో పరిష్కరించుకోవాలి. బయటివారి వద్ద, దుష్టుల నండి దుష్టత్వాన్ని ఎంత హద్దు వరకయినా సొంతం చేసుకోవచ్చు. కాని ఆత్మీయ జనం హృదయాలను జయించాలంటే ఉదారత, సేవ, సౌజన్యం, క్షమ లాంటి శస్త్రాలను ఎన్నింటినో ఉపయోగించవలసి వుంటుంది.

సప్తపదిలో ఈ ఏడు అడుగులు వేస్తూ ఈ ఏడు సూత్రాలను హృదయంగమం చేసుకోవాలి. ఈ ఆదర్శాలు, సిద్ధాంతాలు పతి-పత్నులిద్దరూ పాటిస్తూ, ఆ మార్గంలోనే పయనిస్తూ అడుగులు ముందుకు వేస్తే దాంపత్య జీవితసాఫల్యంలో ఎటువంటి సందేహము వుండదు.

**క్రియ-భావన :** వధూవరులిద్దరూ నిలబడాలి. ప్రతి అడుగూ వేసేముందు దేవశక్తుల సాక్షిగా మంత్రోచ్చారణ జరుగుతుంది. ఆ సమయంలో వధూవరులు చేతులు జోడించి ధ్యానించాలి. తరువాం మంత్రం చెప్పిన తరువాత కుడికాలు ముందుకు వేయాలి. ఈ విధంగా ఒక్కొక్కటిగా ఏడడుగులు పూర్తి చేయాలి. ప్రణాళికాబద్ధమైన, ప్రగతి శీల జీవనం కోసం దైవీ శక్తుల సాక్షిగా సంకల్పిస్తున్నాము. ఈ సంకల్పము మరియు దేవానుగ్రహ సంయుక్త ప్రయోజనం జీవితమంతా లభించాలి అనే భావన చేయాలి.

**1. అన్న వృద్ధి కోసం మొదటి సాక్షి :**

**ఓం ఏకో విష్ణుర్జగత్సర్వం, వ్యాప్తం యేన చరాచరమ్।**
**హృదయే యస్తతో యస్య, తస్యసాక్షీ ప్రదీయతామ్॥**

మొదటి చరణం :

ఓం ఇష ఏకపదీ భవ సా మామనువ్రతా భవ।
విష్ణుస్త్వానయతు పుత్రాన్ విందావహై,
బహూంస్తే సంతు జరదష్టయః॥

2. బల వృద్ధి కోసం రెండవసాక్షి :

ఓం జీవాత్మా పరమాత్మా చ, పృథ్వీ ఆకాశమేవ చ॥
సూర్యచంద్రద్వయోర్మధ్యే, తస్య సాక్షీ ప్రదీయతామ్॥

రెండవ చరణం :

ఓం ఊర్జే ద్విపదీ భవ సా మామనువ్రతా భవ।
విష్ణుస్త్వానయతు పుత్రాన్ విందావహై,
బహూంస్తే సంతు జరదష్టయః ॥2॥

3. ధనవృద్ధి కోసం మూడవసాక్షి

ఓం త్రిగుణాశ్చ త్రిదేవాశ్చ, త్రిశక్తిః సత్పరాయణాః।
లోకత్రయే త్రిసంధ్యాయాః తస్య సాక్షీ ప్రదీయతామ్॥

మూడవ చరణం :

ఓం రాయస్పోషాయ త్రిపదీ భవ సా మామనువ్రతా భవ।
విష్ణుస్త్వానయతు పుత్రాన్ విందావహై,
బహూంస్తే సంతు జరదష్టయః ॥3॥

4. సుఖవృద్ధి కోసం నాల్గవ సాక్షి :

ఓం చతుర్ముఖస్తతో బ్రహ్మా, చత్వారో వేద సంభవాః।
చతుర్యుగాః ప్రవర్తంతే, తేషాం సాక్షీ ప్రదీయతామ్॥

నాల్గవ చరణం :

ఓం మాయో భవాయ చతుష్పదీ భవ సా మామనువ్రతా భవ।
విష్ణుస్త్వానయతు పుత్రాన్ విందావహై బహూంస్తే,
సంతు జరదష్టయః ॥4॥

5. ప్రజా పాలన కోసం అయిదవ సాక్షి:

**ఓం పంచయే పంచ భూతానాం, పంచప్రాణైఃపరాయణాః॥**

**తత్ర దర్శనపుణ్యానాం, సాక్షిణాః ప్రాణపంచధాః॥**

అయిదవ చరణం :

**ఓం ప్రజాభ్యః పంచపదీ భవ సా మామనువ్రతా భవ।**

**విష్ణుస్త్వానయతు పుత్రాన్ విందావహై, బహూంస్తే సంతు**

**జరదష్టయః**

6. ఋతు వ్యవహారం కోసం ఆరవ సాక్షి :

**ఓం షష్టేతు షడ్భ్రాతూణాం చ, షణ్ముఖః స్వామికార్తికః।**

**షడ్రసా యత్ర జాయన్తే, కార్తికేయాశ్చ సాక్షిణః** ॥6॥

అరవ చరణం :

**ఓం ఋతుభ్యః షట్పదీ భవ సా మామనువ్రతా భవ।**

**విష్ణుస్త్వానయతు పుత్రాన్ విందావహై,**

**బహూంస్తే సంతు జరదష్టయః** ॥6॥

7. మిత్రత్వ వృద్ధికోసం ఏడవసాక్షి :

**ఓం సప్తమే సాగరాశ్చైవ, సప్తద్వీపాః సపర్వతాః।**

**యేషాం సప్తర్షిపత్నీనాం, తేషా మాదర్శసాక్షిణః॥**

ఏడవ చరణం ః

**ఓం సఖే సప్తపదీ భవ సా మామనువ్రతా భవ।**

**విష్ణుస్త్వా నయతు పుత్రాన్ విందావహై, బహూంస్తే**

**సంతు జరదష్టయ** ॥7॥

- పార.గృసూ. 1.81.-2, అ.గృసూ.1.7.19

## ॥ ఆసన పరివర్తన ॥

సప్తపది తరువాత ఆసన పరివర్తన చేయాలి. ఇప్పటి వరకు వధువు కుడివైపు వున్నది. అనగా బయటి వ్యక్తి స్థితిలో వున్నది. సప్తపది పూర్తయ్యేవరకు ప్రతిజ్ఞాబద్ధులైన

తరువాత ఆమె ఇంటి వారి ఆత్మీయురాలిగా మారుతుంది. అందువలన ఎడమవైపు కూర్చోవాలి. ఎడమ నుండి కుడికి వ్రాసే పద్ధతి వున్నది. ఎడమవైపు ప్రథమంగా, కుడివైపు ద్వితీయంగా భావిస్తారు. సప్తపది తరువాత భార్యకు ప్రాముఖ్యం లభిస్తుంది. లక్ష్మీ-నారాయణ, ఉమా-మహేశ్వరులు, సీతా-రాముడు, రాధా-కృష్ణ మొదలైన పేర్లలో భార్యకు ప్రథమ స్థానం, భర్తకు ద్వితీయ స్థానం ప్రాప్తిస్తుంది. వధువు కుడివైపు నుండి ఎడమవైపు రావడం అధికార మార్పిడికి సంకేతం. ఎడమకు చేరిన తరువాత భార్య గృహస్థ జీవనంలో ప్రముఖ సూత్రధారి అవుతుంది.

**ఓం ఇహ గావో నిషీదన్తు, ఇహాశ్వా ఇహ పూరుషాః।**
**ఇహో సహస్రదక్షిణో యజ్ఞ, ఇహ పూషా నిషీదతు।** - పా.గృ.సూ.1.8.10

## ॥ పాద ప్రక్షాళణ ॥

ఆసన పరివర్తన తరువాత గృహస్థాశ్రమ సాధకులుగా వధూవరులకు పాద ప్రక్షాళన రూపంలో సన్మానం జరుగుతుంది. కన్యా పక్షానికి చెందిన ప్రతినిధి దంపతులుగా గాని, ఒంటరిగా గాని పాద ప్రక్షాళన చేయాలి. పాద ప్రక్షాళన చేసేవారిని నీళ్ళు చల్లి పవిత్రీకరణ చేయాలి. ప్రథమ మంత్రంతో మూడుసార్లు వధూవరుల పాదాలు కడగాలి. మరల రెండవ మంత్రంతో శ్రద్ధాపూర్వకంగా బహుమతి ఇవ్వాలి.

**ఓం యా తే పతిఘ్నీ ప్రజాఘ్నీ పశుఘ్నీ, గృహఘ్నీ, యశోఘ్నీ నిన్దితా**
**తనూర్జారఘ్నీం తతఉ ఏనాంకరోమి, సా జీర్య త్వం మయా సహ॥**

**- పార.గృసూ.1.11**

**ఓం బ్రాహ్మణా శాలాం నిమితాం, కవిభర్నిమితాం మితామ్।**
**ఇన్ద్రాగ్నీ రక్షతాం శాలమమృతౌ సోమ్యం సదః॥** - అధర్వ 9.3.19

## ॥ ధృవ-సూర్యధ్యానం ॥

ధృవుడు స్థిర నక్షత్రం. ఇతర నక్షత్రాలన్నీ తిరుగుతూ వుంటాయి. కాని ధృవ నక్షత్రం నిశ్చితస్థానంలో స్థిరంగా వుంటుంది. ఇతర నక్షత్రాలు ఈ నక్షత్రం చుట్టూ తిరుగుతాయి. ధృవ దర్శన అర్థం ధృవతార ఎంత స్థిరంగా వుంటుందో అదే విధంగా

ఇద్దరూ తమ తమ పవిత్ర కర్తవ్యాల పట్ల ధృఢంగా వుండాలి. ఎటువంటి కారణాలు ఎదురయినా ఈ ఆదర్శం నుండి విముఖులు కాకూడదు. ప్రతిజ్ఞలను పాటించాలి. వ్రతాన్ని ఆచరించాలి. సంకల్పాన్ని పూర్తిచేయాలి. ధృవనక్షత్రం స్థిర చిత్తంతో వుండడానికి, కర్తవ్యం పట్ల ధృఢంగా వుండడానికి ప్రేరణనిస్తుంది. ఇదే విధంగా సూర్యుని చురుకుదనం, తేజస్సు, గొప్పదనం ఎప్పుడూ స్థిరంగా వుంటాయి. నిర్ధారిత మార్గంలో ముందుకు సాగుతాడు. ఇదే మనం కూడ ఆచరించాలి. భార్యాభర్తలిద్దరూ ఈ భావనతోనే వుండాలి.

## ॥ సూర్యధ్యానం (పగలు) ॥

**ఓం తచ్చక్షుర్దేవహితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్। పశ్యేమ**
**శరదః శతం, జీవేమ శరదః శత ఁ (గ్వం), శృణుయామ**
**శరదః శతం, ప్రబ్రవామ శరదః శతమదీనాః, స్యామ**
**శరదః శతం, భూయాశ్చ శరదః శతాత్॥ - 36.24**

## ॥ ధృవ ధ్యానం (రాత్రి) ॥

**ఓం ధ్రువమసి ధ్రువం త్వా పశ్యామి, ధ్రువైధి పోష్యే మయి।**
**మహ్యం త్వాదాత్ బృహస్పతిర్మయాపత్యా, ప్రజావతీ సంజీవ**
**శరదః శతమ్। - పార.గృ.సూ.1.8.19**

## ॥ శపథ ఆశ్వాసన ॥

నిస్సందేహంగా జీవితాంతం ఒకరికొకరు నిజాయితీతో, నిష్ఠతో నమ్మకస్తులుగా వుంటామని భార్యాభర్తలిరువురూ ఒకరితలపై ఒకరు చెయ్యి వుంచుకొని సమాజం ముందు విశ్వాసాన్నివ్వాలి. పూర్వకాలంలో పురుషులు స్త్రీల పట్ల మోసంగా, కటపంగా, విశ్వాసఘాతుకంగా వ్యవహరించేవారు. రూపలావణ్యాల మోజులో కొద్ది రోజులు తీయని మాటలు చెబుతూ వెనుక క్రూరంగా దుర్మార్గ వ్యవహారాలు నడిపేవారు. అడుగడుగునా వారిని వేధిస్తూ తిరస్కరిస్తూ వుండేవారు. ప్రతిజ్ఞలను ఉల్లంఘించి ఆర్థిక, చారిత్రక విశృంఖలత్వంతో భార్య ఇష్టాయిష్టాలను పట్టించుకొనేవారు కాదు.

సమాజంలో కేవలం నీటిమూటలుగానే మిగిలిపోతాయి. సంతానం కలుగకపోయినా, ఆడపిల్లలు పుడుతూవున్నా రెండవ వివాహం చేసుకునేవారు. భర్త భార్య తలపై చెయ్యివుంచి ఇతర దుర్మార్గులలాగా చూడనని ప్రతిజ్ఞ చేయాలి. భార్యకూడ అతని తలపై చెయ్యి వుంచి తన నిష్ఠ గురించి భర్తకు శపథం – ప్రతిజ్ఞ ద్వారా విశ్వాసాన్నివ్వాలి.

**ఓం మమ వ్రతే తే హృదయం దధామి, మమ చిత్తమనుచిత్తం తే అస్తు। మమ వాచయేకమనా జుషస్వ, ప్రజాపతిష్ట్వా నియునక్తు మహ్యమ్।** - పార.గృ.సూ.1.8.8

## ॥ సుమంగళీ - సింధూర దానం ॥

వధువు సౌభాగ్యాన్ని నిరంతరం వృద్ధి చెందడానికి కృషి చేస్తాననే భావనతో వరుడు వధువు పాపిడిపై మూడుసార్లు సింధూర తిలకం దిద్దాలి.

**ఓం సుమంగళీరియం వధూరిమా ౘ (గ్వం) సమేత పశ్యత। సౌభాగ్యమస్యై దత్త్వా యథాస్తం విపరేతన। "సుభగా స్త్రీ సావిత్ర్యాస్తువ సౌభాగ్యం భవతు"** - పార.గృ.సూ.1.8.9

## ॥ మంగళం తిలకం ॥

వధువు వరునికి మంగళ తిలకం దిద్దాలి. భర్తను సన్మానిస్తూ గౌరవృద్ధికి పాటుపడతానని భావన చేయాలి.

**ఓం స్వస్తయే వాయుముపబ్రవా మహై, సోమం స్వస్తి భువనస్య యస్పతిః। బృహస్పతిం సర్వగణం స్వస్తయే, స్వస్తయఽ ఆదిత్యాసో భవన్తు నః॥** - ఋ 5.51.12

దీని తరువాత స్విష్టకృత హోమం, పూర్ణాహుతి, వసోర్ధారా, ఆరతి, ఘ్రూతావఘ్రాణ, భస్మధారణ, క్షమా ప్రార్థన మొదలయిన కృత్యాలు పూర్తి చేయాలి.

## ॥ అభిషేక సించనం ॥

వధూవరులను కూర్చోబెట్టి కలశజలాన్ని వారిపై చల్లాలి. అంకురించిన సుసంస్కారాల దివ్యజలాన్ని చల్లుతున్నట్లు భావన చేయాలి. అందరి సద్భావనలతోనే

వాటి వికాసం జరుగుతుంది. పుష్పవర్ష రూపంలో అందరూ తమ శుభాకాంక్షలు – ఆశీర్వాదాలు ఇవ్వాలి.

**గణపతిః గిరిజా వృషభధ్వజః,**
**షణ్ముఖో నన్దిముఖడిమడిమా।**
**మనుజ-మాల-త్రిశూల-మృగత్వచః**
**ప్రతిదినం కుశలం వరకన్యయోః ॥ ॥1॥**

**రవిశశీ-కుజ ఇంద్ర-జగత్పతిః,**
**భృగుజ-భానుజ-సిన్ధుజ-కేతవః।**
**ఉడుగణా-తిథి-యోగ చ రాశయః**
**ప్రతిదినం కుశలం వరకన్యయోః ॥ ॥2॥**

**వరుణ-ఇన్ద్ర-కుబేర-హుతాశనాః,**
**యమ-సమీరణ-వారణ-కుంజారాః।**
**సురగణాః సురాశ్చ మహీధరాః**
**ప్రతిదినం కుశలం వరకన్యయోః ॥ ॥3॥**

**సురసరీ-రవినన్దిని-గోమతీ,**
**సరయుతామపి సాగర-ఘర్ఘరా।**
**కనకయామయి-గణ్డకి-నర్మదా,**
**ప్రతిదినం కుశలం వరకన్యయోః ॥ ॥4॥**

**హరిపురీ-మధురా చ త్రివేణికా,**
**బదరి-విష్ణు-బటేశ్వర-కౌశలా।**
**మయ-గయామపి-దర్దర-ద్వారకా,**
**ప్రతిదినం కుశలం వరకన్యయోః ॥ ॥5॥**

**భృగుమునిశ్చ పులస్తి చ అంగిరా,**
**కపిలవస్తు- అగస్త్య చ నారదః।**
**గురువసిష్ఠ - సనాతన-జైమినీ,**
**ప్రతిదినం కుశలం వరకన్యయోః ॥ ॥6॥**

**ఋగ్వేదోఽ థ యజుర్వేదః, సామవేదో హ్యథర్వణః**
**రక్షస్తు చతురో వేదా యావచ్ఛన్ద్రదివాకరౌ।**

తరువాత విసర్జన, ఆశీర్వచనంతో కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

***

# ౨. వానప్రస్థ సంస్కారము

వృద్ధాప్యాన్ని సూచించే వయసులో పరమ పవిత్ర కర్తవ్యం–వానప్రస్థం. కుటుంబ బాధ్యతలు తేలికపడినప్పుడు, ఇంటిని నడపడానికి పెద్ద కుమారుడు సమర్థుడై, తన తమ్ముళ్ళు, అక్క చెల్లెళ్ల బాధ్యత స్వీకరించగలిగినప్పుడు వయోవృద్ధుల ఏకైక కర్తవ్యం కుటుంబ బాధ్యతల నుండి నెమ్మది నెమ్మదిగా బయపటపడి ఆ భారాన్ని సమర్థులైన పిల్లలకు అప్పజెప్పడం. కుటుంబం పట్ల వున్న మమతానురాగాలను తగ్గించుకొని వాటిని సమాజంపై చూపాలి. పూర్తి సమయాన్ని ఇంట్లోని వారి కోసమే వెచ్చించకూడదు. సమయంలో కొంత భాగాన్ని క్రమంగా పెంచుకుంటూ సమాజం కోసం సమర్పిస్తూ వుండాలి.

**ధర్మము మరియు సంస్కృతి యొక్క ప్రాణం :** వానప్రస్థ సంస్కారము భారతీయ ధర్మానికి, సంస్కృతికి ప్రాణం. జీవితాన్ని సరియైన రీతిలో జీవించాలనే సమస్య దీనితో తేలికైపోతుంది. యుక్తవయస్సులోని చెడు సంస్కారాల ఉపశమనం, ప్రాయశ్చిత్తం ఈ సాధన ద్వారానే సాధ్యమవుతుంది. మనకు జన్మనిచ్చిన దేశానికి, ధర్మానికి, జాతికి మరియు సమాజానికి సేవ చేసి ఋణం తీర్చుకునే అవకాశం ఈ స్థితిలోనే లభిస్తుంది. అందువలన ఈ స్థితికి అర్హులైన స్త్రీ, పురుషులు వానప్రస్థం తీసుకోవాలి. ఒక ప్రతిజ్ఞా బంధనంలో బంధింపబడితేనే వ్యక్తి తన జీవితాన్ని తదనుగుణంగా మార్చుకునే ప్రయత్నం ఎక్కువగా చేస్తాడు. సంస్కారం చేయించుకోకపోతే ఆ ప్రభావం అంత లోతుగా మనసుపై పడదు. ఒక అడుగు ముందుకు, మరోసారి ఒక అడుగు వెనక్కి పడుతూ వుంటుంది. వివాహం అయ్యేవరకు ప్రేమికుల సాహచర్యం సందిగ్ధంగా వుంటుంది. కాని వివాహం అయిన వెంటనే అంతా ఒక స్థాయిలో నిశ్చితమవుతుంది. సంస్కారం లేకుండా పరమార్థ భావనల తుఫాను ఎప్పుడో ఒకసారి

శిథిలమవ్వచ్చు. కాని విధిగా సంస్కారం చేయించుకుంటే అంతః(పేరణ మరియు లోకభయం రెండూ నిర్ధారిత గతివిధులను అనుసరించే (పేరణను ఇస్తూ వుంటాయి. కనుక శా(స్త్ర(ప్రకారం సౌకర్యం వున్నవాళ్లందరూ విధిపూర్వకంగా సంస్కారాన్ని చేయించుకోవాలి. సౌకర్యం లేనివారు సంస్కారం చేయించుకోకపోయినా పైన చెప్పిన రీతి, నీతిని పాటించడానికి యథాశక్తి (ప్రయత్నం చేయాలి.

**లోకశిక్షణ–ఆవశ్యత :** ఈ గతివిధులను అనుసరించడం వలన సమాజానికి కూడా గొప్ప సేవ జరుగుతుంది. (ప్రాచీన కాలంలో సమాజ నిర్మాణానికి చెందిన గతివిధులన్నీ సాధువులు, (బ్రాహ్మణులు, వాన(ప్రస్థులే నిర్వహించేవారు. వారు పరమార్థ భావనతో తమ శక్తులన్నింటిని (ప్రజలను సన్మార్గంలో నడిపించడానికి వినియోగిస్తూ వుండేవారు. దాని ఫలితంగా నలువైపులా ధర్మము, కర్తవ్యము, సదాచారాల వాతావరణమే వ్యాపించి వుండేది. వయోవృద్ధులైన అనుభవజ్ఞులు, పరమార్థ పరాయణులైన లోక సేవకుల (ప్రభావం సాధారణ జనం మీద గాఢంగా పడేది. వారు దానికి కట్టుబడి వుండేవారు. అలాంటి వ్యక్తులు (ప్రజలకు నేతృత్వం వహించడం కోసం ధర్మతం(త్రాన్ని ఉపయోగించినప్పుడు సమాజంలో స(త్ప్రవృత్తులకోసం ఉత్సాహం వెల్లివిరిసేది. శిక్షణ, ఆరోగ్యం, సదాచారం, న్యాయం, వివేకం, వైభవం, శాసనం, విజ్ఞానం, రక్షణ, వ్యవస్థ మొదలయిన అన్ని క్షే(త్రాలలోనూ వయోవృద్ధులే నేతృత్వం వహించేవారు. ఇంత అధిక అనుభవజ్ఞులైన, ధర్మపరాయణులైన వ్యక్తుల నిస్వార్థసేవ ఏ దేశానికి, సమాజానికి లభిస్తుందో ఆ దేశం (ప్రపంచంలో మకుటమణిగా భాసిల్లుతుంది. పూర్వకాలంలో ఇదే జరిగేది. ఈ రోజు వాన(ప్రస్థ ఆచారం నశించింది. వృద్ధులు కూడ లోభ, మోహ(గస్థులై పోయారు. మరి దేశపతనం తప్పదు. అదే జరిగింది. జరుగుతుంది.

**విశేష వ్యవస్థ :** వాన(ప్రస్థ సంస్కారం ఎంతమందికి చేయాలో అంతమందికి ఆసనాలు వేయాలి. వాన(ప్రస్థ ఆచార గొప్పదనాన్ని దృష్టిలో వుంచుకొని వారికోసం అందంగా అలంకరించబడిన వేదికను తయారు చేయాలి. పూజకు కావలసిన సాధారణ సామా(గితోపాటు సంస్కారం కోసం కావలసిన విశేష వస్తువులను ముందే సిద్ధం చేసుకోవాలి. వాటి వివరణ ఈ (క్రింద ఇవ్వబడింది.

- ✤ వానప్రస్థులను పసుపురంగు వస్త్రాలు ముందే ధరింపజేసి వుంచాలి.
- ✤ ఒక పాత్రలో పంచగవ్యాన్ని తయారుచేసి వుంచుకోవాలి.
- ✤ సంస్కారం చేయించుకునేవారందరికీ (1) పసుపురంగు యజ్ఞోపవీతం (2) పంచగవ్య సేవన కోసం ఒక చిన్న గిన్నె (3) మేఖలా-కౌపీనం (4) ధర్మదండం (5) పసుపురంగు శాలువ
- ✤ ఋషి పూజ కోసం ఏడుదర్భలు ఒకటిగా చుట్టివుండాలి.

  వేదపూజ కోసం వేదాలు లేదా ఏదైనా పవిత్ర గ్రంధాన్ని పసుపురంగు వస్త్రంలో చుట్టివుంచాలి.
- ✤ యజ్ఞపురుషుని పూజకోసం రక్షాసూత్రం కట్టిన కొబ్బరికురిడీ.
- ✤ అభిషేకం కోసం స్వచ్ఛమైన గ్లాసు లేదా కలశం లాంటివి కనీసం 5 నుండి 24 వరకు వుంటే మంచిది. అభిషేకం కోసం కన్యలు లేదా గౌరవనీయులైన వ్యక్తులను ముందుగానే నిర్ణయించుకొని వుండాలి.
- ✤ విధిగా స్నానం చేసి పీతవస్త్రాలను ధరించిన వానప్రస్థ సంస్కారం చేయించుకునే వారిని సంస్కార స్థలానికి తీసుకొని రావాలి. ఆసనంపై కూర్చునేటప్పుడు మంగళాచారణ మంత్రంతో వారిపై పుష్పాక్షతల వర్షం కురింపించాలి.
- ✤ అందరూ వారి వారి స్థానాలలో కూర్చున్న తరువాత సంస్కార గొప్పతనాన్ని, దాని బాధ్యతలను అందరికీ క్లుప్తంగా వివరించి కర్మకాండ ప్రారంభించాలి.

## ॥ విశేష కర్మకాండ ॥

షట్కర్మల తరువాత సంకల్పం చేయించాలి. తిలకధారణ, రక్షాసూత్రం ప్రక్రియలు చేయించాలి.

సమయ పరిమితిని దృష్టిలో వుంచుకొని సామాన్య ప్రకరణం, పూజ మొదలైనవి విస్తారంగాను, సంక్షిప్తంగానూ చేయాలి.

## ॥ సంకల్పం ॥

**దిశ-ప్రేరణ :** సాధకులు పూలు, అక్షతలు, జలం తీసుకొని సంకల్పస్తారు. ఈ రోజు నుండి నేను వానప్రస్థ వ్రతాన్ని స్వీకరిస్తున్నట్లు సమాజానికి తెలియజేస్తారు. ఇప్పుడు నేను నాకుగాని, నా కుటుంబానికి గాని చెందినవాడిని కాదు. సమస్త సమాజానికి చెందినవాడిని. నా జీవితం సార్వజనిక సంపత్తిగా భావించాలి. అది తన లేదా కుటుంబ సభ్యుల కోసం కాక విశ్వమానవ అవసరాలకు, ప్రయోజనాలకోసం అని భావించాలి.

**క్రియ-భావన :** సంకల్పం కోసం అక్షతలు, జలం, పుష్పాలు చేతికి యివ్వాలి. దేశ సంస్కృతికి వెన్నెముకలాంటి వానప్రస్థ జీవితాన్ని శుభారంభం చేయడానికి అంతరంగాన్ని, అంతరిక్ష శక్తుల సహకారాన్ని అర్థిస్తూ సాహసంతో ఘోషిస్తున్నారు.

**ఓం తత్సదద్య శ్రీమద్ భగవతో మహాపురుషస్య విష్ణోరాజ్ఞాయా ప్రవర్తమానస్య అద్య శ్రీ బ్రహ్మణో ద్వితీయే పరార్ధే శ్రీశ్వేతవారాహకల్పే వైవస్వతమన్వన్తరే భూర్లోకే జమ్బూద్వీపే భారతవర్షే భరతఖండే ఆర్యావర్తైక ... దేశాన్తర్గతే...క్షేత్ర...మాసానాం మాసోత్తమేమాసే.... మాసే...పక్షే....తిథౌ... వాసరే...గోత్రోత్పన్నః.....నామాఽ హం స్వజీవనం వ్యక్తిగతం సమత్వాసమ్పూర్ణ - సమాజస్య ఏతత్ ఇతి జ్ఞాత్వా, సంయమ - స్వాధ్యాయ - ఉపాసనేషు విశేషతశ్చ లోక సేవాయాం నిరన్తరం మనసా వాచా కర్మణా చ సంలగ్నో భవిష్యామి ఇతి సంకల్పం అహం కరిష్యే.**

## ॥ యజ్ఞోపవీత పరివర్తన ॥

నూతన జీవితం వైపు మొట్టమొదటిసారిగా అడుగువేస్తూ త్యాగం, పవిత్రత, తేజస్సు మరియు పరమార్థాలకు ప్రతిరూపంగా వ్రతబంధన రూపంలో యజ్ఞోపవీతాన్ని నవీకరణ చెయ్యాలి.

యజ్ఞోపవీతం పవిత్రీకరణ చేసి పంచదేవతలను ఆహ్వానించి స్థాపించిన తరువాత ధారణ చెయ్యాలి. పాత యజ్ఞోపవీతాన్ని విసర్జించాలి. ఈ క్రమం ఈ క్రింద ఇవ్వబడింది.

## ॥ యజ్ఞోపవీత సించనం ॥

మంత్రంతోపాటు యజ్ఞోపవీతం మీద నీళ్ళు చల్లి పవిత్రం చేసి నమస్కరించాలి.

**ఓం ప్రజాపతేర్యత్సహజం పవిత్రం, కార్పాససూత్రోద్భవ బ్రహ్మసూత్రమ్।**
**బ్రహ్మత్వసిద్ధ్యై చ యశః ప్రకాశం జపస్య సిద్ధిం కురు బ్రహ్మసూత్ర।**

## ॥ పంచదేవావాహన ॥

క్రింది మంత్రాలతో యజ్ఞోపవీతంలోకి విభిన్న దేవతలను ఆహ్వానించాలి.

**1) బ్రహ్మ :**

**ఓం బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్, విసీమతః సురచో వేన ఆవః।**
**సబుద్ధ్న్యా ఉ బుద్ధ్న్యా ఉ ఉపమా౽ అస్య విష్ఠాః**
**సతశ్చయోనిమసతశ్చ వివః। ఓం బ్రహ్మణే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ -13.3**

**2) విష్ణు :**

**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిదధే పదమ్।**
**సమూఢమస్య పా ౘ (గ్వం) సురే స్వాహా। ఓం విష్ణవే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి। - 5.15**

**3) శివుడు :**

**ఓం నమస్తే రుద్ర మన్యవ౽, ఉతో త౽ ఇషవే నమః**
**బాహుభ్యా ముత తే నమః। ఓం రుద్రాయ నమః**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి। - 16.1**

**4) యజ్ఞపురుషుడు :**

యజ్ఞోపవీతాన్ని విడదీయాలి. రెండు చేతుల చిటికెన వేలు, బొటవేళ్ళను లోపలికి దూర్చి పట్టుకొని రెండు చేతులు ఎడంగా చేయాలి. యజ్ఞభగవానుని ఆహ్వాన మంత్రంతో యజ్ఞపురుషుని పూజ చేయాలి.

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి**
**ప్రథమాన్యాసన్। తేహ నాకం మహిమానః సచన్త,**
**యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః। ఓం యజ్ఞపురుషాయ**
**నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।** - 31.16

**5) సూర్యుడు :**

మరల రెండు చేతులు పైకి ఎత్తి సూర్యదేవుని ఆహ్వానించాలి.

**ఓం ఆకృష్ణేన రజసా వర్తమానో, నివేశయన్నమృతం మర్త్యంచ।**
**హిరణ్యయేన సవితా రథేనా, దేవో యాతి భువనాని పశ్యన్।**
**ఓం సూర్యాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।**
- 33.43

## ॥ యజ్ఞోపవీత ధారణ ॥

**ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం, ప్రజాపతేర్యత్సహజం**
**పురస్తాత్। ఆయుష్యమగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం**
**యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥** - పార.గృ.సూ.2.2.11

## ॥ యజ్ఞోపవీత విసర్జన ॥

**ఓం ఏతావద్దిన పర్యన్తం, బ్రహ్మ త్వం ధారితం మయా।**
**జీర్ణత్వాత్తే పరిత్యాగో, గచ్ఛ సూత్ర యథాసుఖమ్॥**

## ॥ పంచగవ్యపానసం ॥

**శిక్షణ-ప్రేరణ :** గడచిపోయిన జీవితంలో చేసిన తప్పులకు ప్రాయశ్చితంగా పంచగవ్యపాసనం చేయించాలి. దోషాలను అంగీకరించి, అటువైపు లాక్కెళ్ళిన ప్రవృత్తులను నియంత్రించి, తప్పుల వలన జరిగిన హానిని తొలగించే సాహస శుభారంభం - ఇవన్నీ కలిపి ప్రాయశ్చిత్త కర్మ పూర్తవుతుంది. ప్రాయశ్చిత్తంతో శుద్ధమైన చిత్తం మీద దేవతల అనుగ్రహం సహజంగానే వర్షిస్తుంది.

**క్రియ-భావన :** పంచగవ్య గిన్నెను చేతిలోకి తీసుకోవాలి. మంత్రోచ్చారణతోపాటు కుడిచేతి మధ్యమవేలితో రసాన్ని తిప్పాలి. ఈ గో ద్రవ్యాలను దివ్య చేతనతో అభిమంత్రిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం గోమూత్రం గోమయం క్షీరం, దధి సర్పిఃకుశోదకమ్।**
**నిర్దిష్టం పంచగవ్యం, తు పవిత్రం మునిపుంగవైః॥**

గిన్నెను కుడిచేతిలోకి తీసుకొని మంత్రంతోపాటు త్రాగాలి. దివ్య సంస్కారాలతో పాపాలు తొలగింపబడి, పుణ్యం విలసిల్లే క్రమం ప్రారంభమవుతున్నదని, ఇది నిష్ఠాపూర్వకంగా కొనసాగుతుందని భావన చేయాలి.

**ఓం యత్త్వగస్థిగతం పాపం, దేహే తిష్ఠతి మామకే।**
**ప్రాశనాత్పంచగవ్యస్య, దహత్వగ్నిరి వేన్ధనమ్॥**

## ॥ మేఖలా కౌపీన ధారణ ॥

**శిక్షణ-ప్రేరణ :** వానప్రస్థం తీసుకునేవారి చేతులలో ధర్మదండం మరియు మేఖలా- కౌపీన ధారణ బాధ్యతలు అప్పగించబడతాయి. కౌపీన ధారణ అర్థం - ఇంద్రియ సంయమనం. వానప్రస్థులు సంతానోత్పాదనను ఆపివేయాలి. ఇప్పటివరకు జన్మించిన పిల్లల పాలన-పోషణ, వికాసం సరియైన రీతిలో జరిగింది. అది చాలు. 50 సం॥ల వయసులో పిల్లలను కనడం సిగ్గుపడాల్సిన విషయం. దీనివలన కష్టాలు పెరుగుతాయి. పిల్లలు లావుగా పుడతారు. అనాథలవుతారు. మరణ సమయం వరకు వారి బాధ్యతలు తలపై వుండడంతో పరమార్థ సాధనలాంటి జీవన సార్థక ప్రయోజనాలు పొందే అవకాశం లభించదు. కుటుంబ బాధ్యతలు లేని వృద్ధులే వృద్ధావస్థను సదుపయోగం చేసుకోగలరు. కనుక వానప్రస్థం తీసుకున్న వారికి సంతానోత్పాదన అనే విషయం అసలు వుండకూడదు. ఈ విధమైన మర్యాదను పాటించడం కోసం ఇంద్రియ సంయమన మార్గాన్ని అనుసరించాలి. ఈ భావనను కౌపీనం ప్రాతినిధ్యం వహిస్తుంది. వానప్రస్థుడు దానిని ధారణ చేయాలి.

కౌపీన ధారణ కోసం నడుముకు తాడు ఎటూ కట్టవలసిందే. ఒక సైనికుడు నడుం బిగించడం అనేది సర్వసన్నద్ధతకు, మంచితనానికి, సామర్థ్యానికి, క్రియాశీలత లాంటి శారీరక, మానసికస్థితిని సూచించే ప్రతీక.

**క్రియ-భావన :** మేఖలా-కౌపీనాన్ని చేతుల్లోకి తీసుకోవాలి. మంత్రోచ్చారణతో పాటు సామర్థ్యాన్ని, క్రియాశీలతను, సంయమనశీలతను ధారణ చేస్తున్నట్లు భావన చేయాలి. మంత్రం పూర్తయిన తరువాత వాటిని నడుముకు కట్టుకోవాలి.

**ఓం ఇయం దురుత్తం పరిబాధమానా, వర్ణం పవిత్రం**
**పునతీమఽ ఆగాత్। ప్రాణాపానాభ్యాం బలమాదధానా,**
**స్వసా దేవీ సుభగా మేఖలే యమ్॥** - పార.గృ.సూ.2.2.8.

## ॥ ధర్మదండధారణ ॥

**శిక్షణ-ప్రేరణ :** వానప్రస్థి చేతికి లాఠీ ఇవ్వాలి. గురుకులాలలో విద్యాధ్యయనం చేసేవారికి వన్యప్రదేశాల ఆవశ్యకతను దృష్టిలో వుంచుకొని సౌకర్యం కోసం లాఠీ అవసరం కూడ వుండేది రాజు పట్టాభిషేక సమయంలో శాసనశక్తికి ప్రతీకగా ఒక చిన్న కర్రను రాజదండంగా ఆ ఉత్సవంలో చేతికి తీసుకుంటాడు. అదే విధంగా వానప్రస్థి సమాజంలో ధర్మ వ్యవస్థను కాపాడేందుకు ఆ బాధ్యతలను ప్రతిక్షణం స్మరించుకోవడానికి, తదనుగుణంగా జీవనక్రమాన్ని తయారు చేసుకోవడానికి ఈ ధర్మదండం ఉద్దేశింపబడింది.

**క్రియ-భావన :** దండాన్ని రెండు చేతులతో పట్టుకోవాలి. భూమికి సమాంతరంగా హృదయానికి సూటిగా పెట్టుకోవాలి. మంత్రం పూర్తయిన తరువాత నుదుటికి తాకించి కుడివైపుకు తీసుకోవాలి. ధర్మచేతనను సజీవంగా సువ్యవస్థితంగా, అనుశాశనాపూర్వకంగా వుంచే గొప్ప బాధ్యతను స్వీకరిస్తున్నట్లు, దివ్యశక్తులు బ్రాహ్మణత్వాన్ని, బ్రహ్మవర్చస్సును ప్రసాదిస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం యో మే దణ్డః పరాపతద్, వైహాయసోఽ ధిభూమ్యామ్**
**తమహం పునరాదదఽ ఆయుషే, బ్రహ్మణే బ్రహ్మవర్చసాయ॥**

- పార.గృ.సూ.2.2.12

## ॥ పీతవస్త్రధారణ ॥

**శిక్షణ-ప్రేరణ :** పీతవస్త్రములు వీరులు, త్యాగులు మరియు పరమార్థ పరాయణుల వేషధారణగా చెప్పబడింది. అజ్ఞానము, అవినీతులతో పోరాడడం కోసం

వివేకవంతులకు సాధకులు, సంస్కర్తలు, త్యాగపురుషుల భూమికను పోషించవలసి వుంటుంది. సంస్కృతి ప్రతిష్ఠ, దాని సనాతన గౌరవాన్ని రక్షించుటకు ఈ రంగే ప్రేరణనిస్తుంది.

**క్రియ-భావన :** రెండు అరచేతులు చాపి శాలువా తీసుకోవాలి. మంత్రంతో పాటు దివ్యశక్తుల నుండి పవిత్రత, శౌర్యం మరియు త్యాగసంస్కారాలు లభిస్తున్నాయని భావన చేయాలి. మంత్రం పూర్తయిన తరువాత శాలువాను భుజాల మీద ధరించాలి.

**ఓం సూర్యోమే చక్షుర్వాతః ప్రాణోఽ స్తరిక్షమాత్మా పృథివీ శరీరమ్।**
**అస్తృతో నామాహమయమస్మిస, ఆత్మానాం ని దధే-**
**ద్యావాపృథి వీభ్యాం గోపీథాయ॥** - అథర్వ 5.9.7

## ॥ ఋషిపూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** సాంస్కృతిక చేతనను మేలుకొల్పి, సజీవంగా ఉంచడానికి, జీవితానికి చెందిన అమూల్యమైన సిద్ధాంతాలను శోధించి, వాటి ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడానికి, ఈశ్వరుని భావాలకు సమర్పితమైన పవిత్రులు, తేజస్సు గల వ్యక్తులైన మహానుభావులను ఆత్మకల్యాణం, లోకకల్యాణం కోసం అనుసరించడం అనివార్యం. వారిని అనుసరించడాన్ని ఆరంభిస్తూ పూజ చేయాలి.

**క్రియ-భావన :** చేతిలోకి పుష్పాక్షతలు తీసుకొని ఋషులను ధ్యానిస్తూ మంత్రోచ్చారణతో పాటు నేను కూడ ఆ పరంపరకు చెందినవాడినే. వారి గౌరవానికి అనుగుణంగా మారడానికి నా శ్రమతోపాటు వారి అనుగ్రహం కూడ జోడవుతున్నది. దానిని పొంది అన్యాయాన్ని ఎదిరించడానికి దృఢంగా తయారవుతున్నట్లు భావన చేయాలి.

**ఓం ఇమావేవ గౌతమభరద్వాజా, వయమేవ**
**గౌతమోఽ యం భరద్వాజఽ , ఇమావేవ విశ్వామిత్ర జమదగ్నీ**
**ఆయమేవ విశ్వామిత్రోఽ యం జమదగ్నిః, ఇమావేవ**
**వసిష్ఠకశ్యపౌ, అయమేవ వసిష్ఠోఽ యం కశ్యపో**
**వాగేవాత్రిర్వాచహ్యన్నమద్యతేఽ త్రిర్హవైనామైతద్యదత్రిరితి**
**సర్వస్యాత్తా భవతి, సర్వమస్యాన్నం భవతి య ఏవం వేద॥** - బృ.హా.ఉ.2.2.4

**ఓం సప్తఋషీనభ్యావర్తే తే మే ద్రవిణం యచ్ఛన్తు తే మే**
**బాహ్మణ వర్చసమ్। ఓం ఋషిభ్యో నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, పూజయామి, ధ్యాయామి।** - అధర్వ 10.5.39

## ॥ వేదపూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** జ్ఞానాన్ని వేదాలు అంటారు. అజ్ఞానమే వెయ్యి దుఃఖాలకు కారణం. జ్ఞానం - సద్విచారాల స్థాపనతోనే సమాజంలో సుఖం-సద్గతి సంభవిస్తుంది. స్వయంగా జ్ఞానాన్ని ఆరాధించడం మరియు ప్రజలను దానిలో లగ్నం చేసే భావం వేదపూజలో వున్నది.

**క్రియ-భావన :** పూజాసామాగ్రి చేతిలోకి తీసుకోవాలి. మంత్రోచ్చరణతోపాటు సనాతన జ్ఞానధార యొక్క వర్తమాన యుగానికి అనురూపమైన ప్రవాహాన్ని మన కోసం, సమాజం కోసం, పతితపావని గంగామాతలాగా ప్రవహింపజేయుట మన కర్తవ్యం నిర్ధారించబడుతున్నది. దీనితోనే అజ్ఞానం నివారించబడుతుంది అని భావన చేయాలి.

**ఓం వేదోऽసి యేన త్వం దేవ వేద దేవేభ్యో వేదోऽభవస్తేన**
**మహ్యం వేదో భూయాః। దేవా గాతువిదో గాతుం విత్త్వా**
**గాతుమితి. మనసస్పతऽ ఇమం దేవ యజ్ఞ ౾ (గ్వం)స్వాహా**
**వాతే ధాః। ఓం వేదపురుషాయ నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, పూజయామి, ధ్యాయామి॥** - 2.21

## ॥ యజ్ఞపురుష పూజ ॥

**శిక్షణ-ప్రేరణ :** యజ్ఞం దేవత్వానికి ఆధారం. దీనితో దేవశక్తుల కల్యాణకారక ప్రవృత్తులు బలోపేతం అవుతాయి. యజ్ఞీయ భావనల ఆధారం మీద వ్యక్తిత్వము మరియు సమాజము లోపముక్తమవుతుంది. లేకపోతే కుబేరునిలా సంపద పొందిన తరువాత కూడ బాధలు, కష్టాలు, పేదరిక వాతావరణం ఏర్పడుతుంది. యజ్ఞీయ భావనలు, యజ్ఞీయ దర్శనము మరియు యజ్ఞీయ జీవనక్రమాన్ని ఆచరించి - వ్యాపింపజేసే సంకల్పం యజ్ఞపురుషుని పూజలో వున్నది.

**క్రియ-భావన :** పూజాసామాగ్రి చేతిలోకి తీసుకోవాలి. మంత్రంతోపాటు ధర్మము మరియు దేవత్వాల ప్రముఖ ఆధారాన్ని అంగీకరిస్తూ, వాటిని బలోపేతంగాను, ప్రభావవంతంగాను చేస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్॥ తే హ నాకం మహిమానః సచన్త, యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః॥ ఓం యజ్ఞపురుషాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, పూజయామి, ధ్యాయామి।**

## ॥ వ్రతధారణ ॥

**శిక్షణ-ప్రేరణ :** మానవుడు ఒకే ఒక్కసారి మహాపురుషుడు కాలేడు. దానికోసం ఒక్కొక్క మెట్టు ఎక్కవలసి వస్తుంది. శ్రేష్ఠ ప్రవృత్తులు, ఆచరణ మరియు స్వభావం తయారు కావడం కోసం వ్రతశీలురు కావాలి. చిన్నదే అయినా, వ్రతం తీసుకోవడం, దానిని పూర్తి చేయడం, మరల నూతన వ్రతాన్ని ప్రారంభించడం, ఈ క్రమం వికాసం కోసం అనివార్యం, వ్రతాన్ని తీసుకున్నప్పుడు దేవశక్తుల సాక్షిగా ఘోషించాలి. వాటిని ప్రేరకులుగా, నిరీక్షకులుగా నియంత్రించేవారుగా తయారు చేసుకోవాలి. సంబంధిత దేవశక్తుల ప్రేరణ ఈ విధంగా ఉంటుంది.

**వాయుదేవుడు :** శక్తికి ప్రతీక, శక్తి, స్ఫురణ, వేడి, వెలుగుతో నిండి జీవించడం, ఇతరులకు వ్యాపింపజేయడం, ఇతరులను మనలాగా తయారు చేయాలి. ఊర్ధ్వగామిగా, ఆదర్శవంతంగా వుండడం, యజ్ఞీయ చేతనకు వాహనంగా తయారయ్యే ప్రేరణ ఇస్తుంది.

స్వయంగా ప్రాణరూపుడు, ఏ మాత్రం అహంకారం లేకుండా స్వయంగా అందరి దగ్గరకు వెళుతుంది. ఏ స్థానాన్ని ఖాళీగా వుంచడు. సుగంధ మరియు మేధావులలో పరోపకార తత్వాల విస్తరణకు సహకరిస్తాడు.

**సూర్యదేవుడు :** జీవనశక్తి నిర్ఝరుడు. జాగృతికి ప్రతీక. భూమికి సమతుల్యతను, ప్రాణాన్ని ప్రసాదించేవారు. స్వయం ప్రకాశకుడు, సవితాదేవత.

**చంద్రదేవుడు :** స్వయం ప్రకాశకుడు కాదు. కాని సూర్యతాపాన్ని స్వయంగా

భరిస్తూ నిర్మలమైన వెలుగును భూమి మీద వ్యాపింపజేస్తాడు. ఆయన వంతు ప్రయోజనాలు ఇతరులకు తపింపజేస్తాడు.

**ఇంద్రదేవుడు :** దేవతలతో ప్రముఖుడు వ్రతపతి. దేవప్రవృత్తులు – శక్తులను సంఘటితపరచి శక్తివంతంగా వుంచడంలో జాగ్రత్త వహించేవాడు. వేయికళ్ళతో సమర్థవంతంగా వుండి ప్రేరణనిస్తాడు.

**క్రియ-భావన :** సాధకులు మంత్రోచ్చారణ సమయంలో రెండు చేతులు పైకెత్తి వుంచాలి. చేతులు పైకెత్తి, వ్రతశీలత కోసం, సాహసంతో ఘోషిస్తున్నాను. సత్ప్రవృత్తుల కోసం చేతులు చాపుతున్నాను అవి నాకు మార్గదర్శనం చేస్తూ ప్రేరణ, ఆధారం ఇస్తూవుంటాయి అని భావన చేయాలి. ఒక దేవత మంత్రం పూర్తయిన తరువాత చేతులు జోడించి నమస్కరించాలి. తరువాత మొదటిముద్ర రావాలి.

**ఓం అగ్నే వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్।**
**తేనార్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యముపైమి।**
**ఓం అగ్నయే నమః ॥ ॥1॥**

**ఓం వాయోవ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్।**
**తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యము పైమి।**
**ఓం వాయవే నమః ॥ ॥2॥**

**ఓం సూర్య వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్।**
**తేనార్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యముపైమి।**
**ఓం సూర్యాయనమః ॥ ॥3॥**

**ఓం చంద్రవ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్।**
**తేనార్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యముపైమి।**
**ఓం చంద్రాయనమః ॥ ॥4॥**

**ఓం వ్రతానాం వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్।**
**తేనార్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యముపైమి।**
**ఓం ఇంద్రాయ నమః ॥ ॥5॥**

## ॥ అభిషేకం ॥

**శిక్షణ–ప్రేరణ :** అభిషేకం రాజుకు సింహాసనాన్ని యిచ్చేటప్పుడు చేసే రాజ్యాభిషేకంలాంటిది. దర్బారులోని అందరి సంరక్షణలో రాజుకు అభిషేకం జరుగుతుంది. రాజు తన ప్రజల రక్షణ మరియు సాధన వ్యవస్థకు సంబంధించిన ఉపకరణాలను అందిస్తాడు. అందువలన అతనిని ప్రజాపాలకునిగా సన్మానించడం జరుగుతుంది. వానప్రస్థులు ప్రజల ఆత్మరక్షణ, సువ్యవస్థ మరియు సుఖశాంతులకు కావలసిన ఉపకరణాలను అందిస్తారు. సన్మార్గం వైపు సాగే సద్భావనలను వారిలో నింపే ప్రేరణలను ప్రసాదిస్తారు. ఈ వరాలన్నీ అన్ని భౌతిక సాధనాలకంటే గొప్పవి. రాజు ఒక పరిమిత ప్రదేశంలో వుండే ప్రజల భౌతిక రక్షణకు మాత్రమే బాధ్యుడు. వానప్రస్థులు సమస్త మానవులు, ప్రాణులకు న్యాయం, ధర్మం లభించేలా చూడాలి. భౌతిక రక్షణతో పోలిస్తే ఆత్మిక ప్రగతి అనేకరెట్లు గొప్పది. ఇదే ప్రకారంగా ఒక పరిమిత ప్రాంతంలో నివసించే ప్రజల పాలన కన్నా సమస్త విశ్వంలోని ప్రాణులకు సత్ప్రేరణలు ఇవ్వడం చాలా గొప్పపని.

అంటే రాజుకన్న ధర్మ సేవకులైన మహాత్ములు, వానప్రస్థుల పదవి మరియు గౌరవం అత్యధిక మహాత్మ్యం కలవి. వీటిని వారు బాధ్యతాయుతంగా, సావధానంగా, నమ్మకంగా నిర్వర్తించాలి. ఈ భావనను హృదయంలో చేర్చుకోవడం కోసమే ఈ అభిషేక క్రియ చేయడం జరుగుతుంది. ఈ అభిషేకం చేయడానికి నిలబడిన 24 మంది గౌరవనీయులు, ధర్మ సేవకులు, వివేకవంతులు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తారు. జలాన్ని వానప్రస్థుల మీద చల్లుతూ వారు సమాజం నుండి నూతన భావనలను వ్యక్తీకరిస్తారు.

**క్రియ–భావన :** నిర్ధారిత సంఖ్యలో కన్యలు లేదా సంస్కారవంతులైన వ్యక్తులు కలశం తీసుకొని మంత్రంతోపాటు సాధకులను అభిషేకించాలి. ఈశ్వరుని ఋషి కల్ప జీవనానికి అనుగుణంగా బీజరూప ప్రవృత్తులను చల్లడం జరుగుతుంది. సమయం వచ్చినప్పుడు అవి వికసిస్తాయని, జీవితం యొక్క శ్రేష్ఠతమరసంలో భాగస్వామ్యం కోసం పరమాత్మ సత్తాను ప్రార్థిస్తున్నామని, వరాలను పొందుతున్నామని భావన చేయాలి.

**ఓం ఆపో హి ష్ఠా మయోభువః తాస ఉ_ ఊర్జే దధాతన।**
**మహే రణాయ చక్షసే। ఓం యో వః శివతమో రసః తస్య**
**భాజయతేహ నః। ఉశతీరి వ మాతరః। ఓం తస్మా**
**అరంగమామవో, యస్య క్షయాయ జిన్వథ।**
**ఆపో జనయథా చ నః।** - 36.14.16

## ॥ విశేష ఆహుతి ॥

అభిషేకం తరువాత అగ్నిస్థాపన నుండి సాధారణ యజ్ఞకార్యాన్ని నిర్వహించాలి. స్విష్టకృతహోమానికి ముందు ఏడు విశేష ఆహుతులను ఇవ్వాలి.

యుగదేవత ఒక యజ్ఞాన్ని చేస్తున్నదని, ఆ యజ్ఞంలో సమిధలు, ద్రవ్యాలుగా తయారై మనం కూడ సమ్మిళితమవుతున్నట్లు, దానితో జన్మ ధన్యమవుతున్నదని భావన చేయాలి.

**ఓం బ్రహ్మా హోతా బ్రహ్మా యజ్ఞా, బ్రహ్మణ స్వరవో మితాః**
**అధ్వర్యుర్బ్రహ్మణో జాతో, బ్రహ్మణోఽ_ న్తర్హితం హవిః స్వాహా।**
**ఇదం అగ్నయే ఇదం న మమ॥** - అథర్వః 19.42.1

## ॥ ప్రవ్రజ్యా ॥

**దిశ-ప్రేరణ :** పరివ్రాజకుల పని వెళ్తూ వుండడమే. ఆగకుండా లక్ష్యంవైపు పయనిస్తూ వుండాలి. ఒక సీమకే పరిమితం కాకుండా, వ్యక్తి వ్యక్తికీ తన అనుభవాలను, శ్రమనూ వ్యాపింపజేయాలి. లోకకల్యాణం కోసం స్వార్థపర బంధనాలను తెంచుకొని, సుఖభోగాలను వదలి, తపస్వి జీవనాన్ని జీవించని పరివ్రాజకులు పాపగ్రస్థులవుతారు.

**క్రియ-భావన :** చరైవేతి మంత్రంతో యజ్ఞగుండం చుట్టూ నాలుగుసార్లు ప్రదక్షిణం చేయాలి. సరియైన పరివ్రాజకునిగా తయారైన వారికి లభించే దివ్యవరాలు పొందుతున్నట్లు భావన చేయాలి.

1. **ఓం నానా శ్రాన్తాయ శ్రీరస్తి, ఇతి రోహిత శుశ్రుమ। పాపో**
   **నృషద్వరో జన, ఇన్ద్ర ఇచ్చరతః సఖా। చరైవేతి చరైవేతి॥**

**2. పుష్పిణ్యౌ చరతో జంఘే, భూష్ణురాత్మా ఫలగ్రహిః। శేరేఽ స్య**
**సర్వే పాప్మానః శ్రమేణ ప్రపథే హతాః। చరైవేతి చరైవేతి॥**

**3. ఆస్తే భగ ఆసీనస్య, ఊర్ధ్వస్తిష్ఠతి తిష్ఠతః। శౌతే నిపద్యమానస్య,**
**చరాతి చరతో భగః। చరైవేతి చరైవేతి॥**

**4. కలిః శయానో భవతి, సంజిహానస్తు ద్వాపరః।**
**ఉత్తిష్ఠంస్త్రేతాభవతి, కృతం సంపద్యతే చరన్।**
**చరైవేతి చరైవేతి॥**

**5. చరన్వై మధు విన్దతి, చరన్ స్వాదుముదుమ్బరమ్।**
**సూర్యస్య పశ్య శ్రేమాణం, యో న తన్ద్రయతే చరన్।**
**చరైవేతి చరైవేతి॥** - **ఐ.బ్రా. 7.15**

తరువాత యజ్ఞ సమాపన పూర్ణాహుతి మొదలయిన కార్యక్రమాలు పూర్తి చేయాలి. చివరిలో మంత్రాలతో పాటు పుష్పాలు, అక్షతలు వర్షింపజేస్తూ ఆశీర్వాదం ఇవ్వాలి.

***

# 10. అన్త్యేష్టి సంస్కారము

**సంస్కార ప్రయోజనం :** భారతీయ సంస్కృతి యజ్ఞీయ ఆదర్శాల సంస్కృతి. యజ్ఞీయ ఆదర్శాలకు అనుగుణంగా జీవించడమే జీవించే పద్ధతి. జీవితం అవసానదశకు చేరినప్పుడు కూడ దానిని యజ్ఞభగవానుని పరమ పవిత్ర ఒడిలో నిద్రపుచ్చాలి. ఇదే మంచి పద్ధతి. జీవన సమాప్తి యజ్ఞీయ కార్యంలోనే జరగాలి. స్థూల రూపంలో అగ్నిని జ్వలింపజేసి వస్తువులను హోమం చేయడమే అగ్నిహోత్రం అంటారు. కాని దాని తాత్త్విక అభిప్రాయం పరమార్థ ప్రయోజనమే. ఎండిన ఫలాలు, మృష్టాన్నము (పొంగలి, నెయ్యి, ఔషధాలు) మొదలైన విలువగల మరియు అవశ్యక వస్తువులను వాయుశుద్ధి కోసం వ్యాపింపజేయడం జరుగుతుంది. అదే విధంగా మానవ వైభవానికి చెందిన సమస్త శక్తులను విశ్వకల్యాణం కోసం వ్యాపింపజేసుకునే ఉత్సాహాన్ని జాగృతం చేసుకోవాలి.

మనిషి శరీరం నుండి ప్రాణం వెళ్ళిపోయిన తరువాత దానిని ఏమి చేయాలి? ఋషులు ఎంతో ఆలోచించిన తరువాత నరుని తనువు ఎవరికైనా దానం చేయడంలోనే ప్రయోజనం సిద్ధిస్తుందనే నిర్ణయానికి వచ్చారు. ఒక బృహత్తర ప్రదర్శన చేస్తూ మృత శరీరానికి అన్త్యేష్టి చేయాలి. అంతిమ వీడ్కోలు యివ్వడానికి వచ్చిన బంధుమిత్రులు, పరిచితులందరికి జీవనోద్దేశాన్ని అర్థం చేసుకునే అవకాశం లభించాలి. అందుకోసమే యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందులోనే మృతుని శరీరాన్ని హోమం చేయాలి. జీవితానికి చెందిన అన్ని రీతి నీతులు, యజ్ఞ దర్శనంతోనే ప్రభావితమవుతాయి. కనుక జీవితం అంతం కూడా ఆ గొప్ప సత్యంతోటి జోడించబడాలి. ఇదే ఉత్తమమైనది. మృతుని బంధువులు శోకించడం స్వాభావికం. ఈ శోకతప్త ప్రవాహాన్ని యజ్ఞకార్యం వైపు మరల్చాలి. తత్సంబంధిత చిన్న, పెద్ద కర్మకాండలలో లగ్నం చేస్తే వారి మనసుకు ఉపశమనం లభిస్తుంది. శోక-సంతాప హృదయాలు తేలికపడతాయి. సంస్కారానికి సంబంధించిన ప్రేరణలు, జీవనోపయోగమైన సిద్ధాంతాలను హృదయాలలో పదిలపరచుకునే సహకారం సిద్ధిస్తుంది. ఇలాంటి అనేక ప్రయోజనాలు అంత్యేష్టి సంస్కారంలో ఉన్నాయి.

ప్రస్తుత కాలంలో ప్రజలు శవాన్ని కట్టెల మధ్య వుంచి తగులబెడుతున్నారు. ఇది మృతుని పట్ల అగౌరవాన్ని ప్రదర్శించినట్లే అవుతుంది. ఈ విషయంలో హడావిడి, పొరపాటు పనికిరాదు. అంత్యేష్టి యజ్ఞాన్ని అదే ప్రేమతో, గౌరవంతో చేయడమే ఉచితం. ఈ సంస్కారంలోని ప్రతి కార్యక్రమాన్ని సరియైన రీతిలో, సరియైన వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, జాగ్రత్తగా నిర్వహించాలి. దానిలోనే స్వజనుల ప్రేమ, గౌరవం ప్రస్ఫుటమవుతుంది.

**పూర్వవ్యవస్థ :** అంత్యేష్టి సంస్కార సమయంలో శోకవాతావరణం నిండి వుంటుంది. అధికశాతం మంది సరియైన రీతిలో ఆలోచించి పనిచేసే స్థితిలో వుండరు. కనుక వ్యవస్థ ఏర్పాట్లలో విశేష ధ్యానం వుంచాలి. సంయమనం పాటించే అనుభవజ్ఞులైన వ్యక్తుల సహకారాన్ని తీసుకొని వ్యవస్థ ఏర్పాట్లు అప్పజెప్పాలి.

## ॥ వ్యవస్థ సూత్రాలు ॥

మృతుని కోసం నూతన వస్త్రాలు, మృతక శయ్య (పాడె), దాని మీద పరచడానికి దర్భలు లేదా మృతక వస్త్రం సిద్ధంగా వుంచాలి.

పాడెను అలంకరించడానికి పుష్పాక్షతలు.

పిండదానం కోసం ఒక పావు జొన్నపిండి, నువ్వులు, బియ్యం మొదలైన వాటిని కలిపి తయారు చేయాలి. జొన్నపిండి దొరకపోతే గోధుమ పిండితో చేయవచ్చు.

కొన్ని ప్రాంతాలలో సంస్కారం కోసం అగ్నిని ఇంటి వద్ద నుండి తీసుకెళ్ళే ఆచారం వున్నది. ఆ ఆచారం వుంటే ఆ ప్రకారమే చేయవచ్చు. లేకపోతే శ్మశాన ఘాట్ వద్ద అగ్నిని యిచ్చి లేదా మంత్రంతోపాటు అగ్గిపెట్టెతో అగ్నిని జ్వలింపజేయవచ్చు.

పూజా పళ్ళెము, కుంకుమ, అక్షతలు, పుష్పాలు, అగరబత్తీలు, అగ్గిపెట్టె మొదలైనవి సిద్ధంగా వుంచుకోవాలి.

సుగంధిత హవన సామాగ్రి, ఆవు నెయ్యి, సుగంధిత సమిధలు, చందనం, ఎండిన తులసి మొదలయినవి సమయానుకూలంగా తగినన్ని ఏర్పాట్లు చేసుకోవాలి.

వర్షపు వాతావరణం వుంటే అగ్నిని ప్రజ్వలింపజేయడం కోసం ఎండుగడ్డి, సాంబ్రాణి పొడి మొదలైన వాటిని తగినంత మోతాదులో సేకరించుకోవాలి.

పూర్ణాహుతి (కపాల క్రియ) కోసం ఎండుకొబ్బరి కురిడీకి రంధ్రం చేసి నెయ్యిపోసి సిద్ధముగా వుంచుకోవాలి.

వసోర్ధారా మొదలైన నేతి ఆహూతుల కోసం లోటా లేదా ఇతర ఏదైనా పాత్రను ఒక పొడుగాటి వెదురు కర్రకు కట్టి తయారు చేసుకోవాలి. దానితో నేతి ఆహుతులు ఇవ్వాలి.

**క్రమవ్యవస్థ :** అన్త్యేష్టి సంస్కారం కూడ ఇతర సంస్కారాల లాగే కనబడుతుంది. దీనికి కూడ సంస్కార గౌరవాన్నివ్వాలి. మృతాత్మ సద్గతికోసం చేసే కర్మకాండ సమయంలో దానిని చేయించే పురోహితుడు, చేసే సంబంధీకులు మరియు హాజరైన హితులు మొదలైన అందరినీ భావనాత్మకంగా ఏకం చేయాలి.

ఈ కర్మకాండ సమయంలో నిర్వాహకుడు విశేషమైన వివేకాన్ని, సమతుల్య వాస్తవికతను ప్రదర్శించాలి. మృత్యువులో అత్యంత గొప్ప దార్శనిక ప్రేరణలు వుంటాయి. కాని శోక వాతావరణంలో ఆదర్శాలను వల్లించే సంభాషణలు అసందర్భంగా వుంటాయి. అందువలన ప్రతి శిక్షణ అనుభవము, జ్ఞానంతో జోడించి పరిమిత మాటలలో చెప్పాలి.

సంస్కారం రెండు భాగాలుగా చేయవచ్చు. 1. ఇంటి వద్ద మరియు మార్గంలో 2. శ్మశానంలో చేసేది. పూర్వవ్యవస్థకు అనుగుణంగా కావలసిన సామాగ్రిని ఇంటి వద్దనే సిద్ధంచేసుకోవాలి. ఇంటి వద్దే మృతునికి స్నానం చేయించడం, వస్త్రాలు ధరింప జేయడం, మృతుక శయ్య (పాడె)ను తయారు చేయడం, అవసర సామాగ్రిని సిద్ధం చేయడం లాంటివి ఒకేసారి ప్రారంభించవచ్చు. లోపల శవ సంస్కారం, సంకల్పం పిండదానం చేసి శవాన్ని బయటకు తీసుకొచ్చి పాడె మీద పడుకోబెట్టాలి. అక్కడ ప్రాథమిక పుష్పాంజలి యిచ్చి శవయాత్ర ప్రారంభించాలి.

## ॥ శవ సంస్కారం ॥

**దిశ–ప్రేరణ :** భారతీయ సంస్కృతి దేవ సంస్కృతి. జీవితాన్ని అనంత ప్రవాహంగా గౌరవిస్తారు. మృత్యువు జీవితాన్ని ఛేధించే భయానక క్రియకాదు. జీవితాన్ని జీర్ణం చేసే హితకరమైన ప్రక్రియగా భావిస్తారు. ఆత్మ మహాతత్వం వైపు పయనించినపుడే శరీరంలోని పంచ తత్వాలను కూడ పంచ భూతాలలో పరివర్తన చేయించాలి. జీవాత్మకు సద్గతి లభించడం కోసం శరీరంలోని పంచతత్వాలను పంచభూతాలలో కలపడం కోసం యజ్ఞీయ పరిపాటిని ఆచరిస్తాము. దానికోసం శవాన్ని పవిత్రం చేయాలి. ఈ పుణ్య ప్రక్రియలో శోకం బాధను కలిగిస్తుంది. దుఃఖం స్వాభావికం మృతుని స్నేహాన్ని కోరుకొనే వారి వలనే దుఃఖం కలుగుతుంది. కాని దుఃఖించడానికి బదులుగా మృతుని ఆత్మ సద్గతికి ప్రాముఖ్యతనిస్తూ నిర్ధారిత కర్మకాండలో అందరూ భావనాత్మకంగా పాల్గొనాలి. అందరి దృష్టిని సంస్కారానికి అనుగుణంగా మలచి కార్యక్రమాన్ని ప్రారంభించాలి. ఆచారానికి అనుగుణంగా ఇంటిలోనే స్నానం చేయించి తీసుకెళ్ళడం, నది సమీపంలో అయితే అక్కడ స్నానం చేయించవచ్చు. ఇంటిలో స్నానం చేయించడం వలన స్వచ్ఛమైన వస్త్రాలను సులువుగా ధరింపజేయవచ్చు.

**క్రియ-భావన :** ఇంటిలో భూమిని కడిగి పేడతో అలికి, శుభ్రం చేసి, స్వస్తిక్ వేసి తయారు చేయాలి. శవానికి శుద్ధ జలం లేదా గంగాజలంతో లేదా తడి గుడ్డతో తుడిచి, శుద్ధ వస్త్రాలను ధరింపజేసి ఆ స్థానంలో పడుకోబెట్టాలి. మృత్యు కర్మలను చేసేవారు పవిత్ర జలాన్ని చల్లాలి. శరీరంలోని పంచ భూతాలు యజ్ఞానికి ఉపయోగకరంగా తయారవుతున్నాయని, పొరపాటున ఈ శరీరాన్ని చెడు కార్యాలలో ఉపయోగించబడి వుంటే శరీర యజ్ఞానికి పూర్వం వున్న చెడు సంస్కారాలు తొలగింపబడుతున్నాయని భావన చేయాలి. "ఓం అపోహిష్ఠా" మొదలయిన మంత్రాలు చెబుతూ శవానికి స్నానం చేయించాలి.

చందనం, పుష్పాలు మొదలయిన వాటిలో శవాన్ని అలంకరించాలి. భవిష్యత్తులో ఈ పంచభూతాలతో మరేదయినా శరీరం తయారయితే అది ఆదర్శ జీవనానికి సహాయపడాలనే భావన చేయాలి. ఈ క్రింది మంత్రంతో శవాలంకరణ చేయాలి.

**ఓం యమాయ సోమం సునుత, యమాయ జుహుతా హవిః।**
**యమం హ యజ్ఞోగచ్ఛతి, అగ్నిదూతో అరంకృతః॥** - ఋ.10.14.13

దీని తరువాత అంత్యేష్టి సంస్కారం చేసే వారు దక్షిణంవైపు తిరిగి కూర్చోవాలి. పవిత్ర ధారణ చేసి చేతిలో యవలు, అక్షతలు, పుష్పాలు, జలం, దర్భలు తీసుకొని సంస్కార సంకల్పం చేయాలి.

**.......నామాహం (మృతుని పేరు) ప్రేతస్య ప్రేతత్వ-**
**నివృత్త్యా ఉత్తమ లోకప్రాప్త్యర్థం ఔర్ధ్వదేహికం కరిష్యే॥**

సంకల్పం తరువాత ప్రథమ పిండదానం చేయాలి. (మంత్రం ముందు ఇవ్వబడింది). తరువాత శవాన్ని బయటకు తీసుకువచ్చు పాడె మీద పడుకోబెట్టాలి. ఈ యాత్ర అందరూ చేయవలసిందే. కాబట్టి కర్మలను, చేయదగిన కర్మలతో పోల్చుకుంటూ వుండాలని భావన చేయాలి.

**మంత్రం :**

**ఓం వాయురనిలయమృత మథేదం భస్మాన్త శరీరమ్।**
**ఓం క్రతో స్మర కృత ꣳ (గ్వం) స్మర, క్రతో స్మర కృత ꣳ (గ్వం) స్మర॥** - ఈశ 17

శవాన్ని పాడెమీద పడుకోబెట్టిన తరువాత తాళ్ళతో బంధించి, అలంకరించి రెండవ పిండాన్ని అర్పించాలి. ఇప్పుడు అందరూ పుష్పాంజలి ఇవ్వాలి. చేతిలో పుష్పాలు తీసుకొని స్వస్తి వాచనం చెప్పాలి. మృతుని సద్గతి కోసం మరియు స్వయంగా సద్గతిని పొందే పాత్రతను పొందగలిగే బలమైన ఆకాంక్షను వ్యక్తీకరిస్తూ సూక్ష్మ జగత్తులోని దివ్యశక్తుల సహకారంతో నిండిన వాతావరణాన్ని నిర్మిస్తున్నట్లు భావన చేయాలి. స్వస్తివాచనం తరువాత మరలా 'ఓం క్రతో స్మర' మంత్రం చెబుతూ పుష్పాక్షతలు అర్పించాలి. ఆ తరువాత 'ఓం అగ్నేనయ సుపథారయే' మంత్రం చెబుతూ శవయాత్ర ప్రారంభించాలి.

## ॥ పిండదానం ॥

**దిశ-ప్రేరణ :**అంత్యేష్టి సంస్కారంలో అయిదు పిండాలను దానం చేస్తాము. ఇది ఒక కఠోర సత్యానికి గుర్తుగా వుంటుంది. జీవ చేతన శరీరంలో బంధింపబడి వుండదు. దానిని సంతృప్తి పరచడానికి శరీరగతి స్వార్ధ మోహాల నుండి బయటపడవలసిన అవసరం వుంటుంది. జీవాత్మ శాంతి కోసం వ్యాపక జీవ చేతనను తృప్తి పరచడం కోసం మృతుని సాధనాలను అర్పించడం జరుగుతుంది. పిండదానం ఈ గొప్ప పరిపాటిని నిర్వర్తించడానికి ప్రతీకగా నిలుస్తుంది.

**క్రియ-భావన :**ఒక్కొక్క పిండాన్ని కుడిచేతిలోకి తీసుకోవాలి. దాని మీద దర్భలు, యవలు, నువ్వులు, అక్షతలు చల్లి మంత్రం చెప్పాలి. మంత్రం పూర్తయిన తరువాత బొటన వేలి వైపు నుండి (పితృతీర్థముద్ర) పిండాన్ని నిర్ధారిత స్థానంలో సమర్పించాలి. జీవాత్మ హితం - సంతోషం శరీరానికే పరిమితం కాదు. దాని తరువాత కూడ వుంటుంది. అంతటా వ్యాపించి వున్నదాని హితం మరియు సంతోషం కోసం ప్రయత్నిస్తున్నట్లు భావన చేయాలి.

ప్రథమ పిండాన్ని ఇంటి లోపల శవసంస్కారం చేసి, సంకల్పం తరువాత సమర్పించాలి. పిండాన్ని కటి ప్రదేశంపై వుంచాలి.

**.......నామాఽ హం (మృతుని పేరు)..........మృతిస్థానే శవనిమిత్తకో బ్రహ్మాదైవతో వా, ఏష తే పిండో, మయా దీయతే, తవోపతిష్ఠతామ్॥**

రెండవ పిండం బయట శవశయ్య (పాడె) మీద శవస్థాపన తరువాత యివ్వాలి. పిండాన్ని పొట్టమీద వుంచాలి.

**........నామా౨_ హం(మృతుని పేరు)..... ద్వారదేశే, పాన్థ నిమిత్తకో, విష్ణుదైవతో వా, ఏష తే పిణ్డో, మయా దీయతే, తవోపతిష్టతామ్॥**

మూడవ పిండం మార్గ మధ్యలో నాలుగు రోడ్ల కూడలి (చౌరస్తా)లో యివ్వాలి. పిండాన్ని పొట్ట, వక్షస్థల సంధి ప్రదేశంలో వుంచాలి.

**........నామా౨_ హం (మృతునిపేరు)........చత్వరస్థానే ఖేచరనిమిత్త క ఏ ష తే పిణ్డో, మయా దీయతే, తవోపతిష్ఠతామ్॥**

నాల్గవ పిండం శ్మశానం వద్ద శరీరాన్ని దింపి ఛాతి మీద అర్పించాలి.

**........నామా౨_ హం (మృతునిపేరు).........శ్మశాన స్థానే విశ్రాన్తి నిమిత్తకో, భూతనామ్నా రుద్రదైవతో వా ఏష తే పిణ్డో మయా దీయతే తవోపతిష్ఠతామ్॥**

ఐదవ పిండాన్ని చితారోహణం తరువాత దానం చేయాలి. పిండాన్ని తలపై వుంచాలి.

**........నామా౨_ హం (మృతునిపేరు)... చితిస్థానే వాయు నిమిత్తకో యమ దైవతో వా ఏష తే పిణ్డో మయా దీయతే తవోపతిష్ఠతామ్॥**

## ॥ భూమి సంస్కారము ॥

**దిశ-ప్రేరణ :** శ్మశాన ఘాట్ వద్దకు వచ్చిన తరువాత శవాన్ని ఉపయుక్త స్థానముందుంచి నాల్గవ పిండాన్ని ఛాతీమీద వుంచాలి. చితిని పేర్చవలసిన చోట భూమిని శుభ్రం చేసి, నీళ్ళు చల్లి, పేడతో అలకాలి. దానిని యజ్ఞవేదిక లాగా స్వచ్ఛంగా తయారు చేయాలి. కొంతమంది ముందుగానే అక్కడకు వెళ్ళి కార్యాన్ని పూర్తి చేయాలి. చితిని పేర్చేముందు మంత్రాలతో కార్యాలను నిర్వహించాలి. ధర్తీమాత ఋణాన్ని గుర్తుంచుకోవాలి. భూమాత ఒడి నుంచే వచ్చాము. అందులోనే నిద్రపోవాలి. కనుక ఆమెను అగౌరవ పరిచే పనులను ఆచరించరాదు. ధర్తీమాత శ్రేష్ఠ సంస్కారాలు కోరుతుంది. జీవితాన్ని ఒక్క కొత్త మలుపు తిప్పే, సిద్ధులు నివాసముండే శ్మశాన భూమికి నమస్కరించాలి. పవిత్రంగా చేసి ఉపయోగించుకోవాలి.

**క్రియ-భావన :** అంత్యేష్టి సంస్కారం చేసే వ్యక్తి సిద్ధంగా వున్న భూమికి నమస్కరించి ప్రదక్షిణ చేయాలి. ఈ సిద్ధి ధాత్రి భూమి మృతునికి కావలసిన ప్రయోజనాలు ప్రసాదించుగాక.

**మంత్రం :**

**ఓం దేవస్య త్వా సవితుః ప్రసవేఽ శ్వినోర్బాహుభ్యాం, పూష్ణో**
**హస్తాభ్యామ్। సరస్వత్యై వాచో యన్తుర్యన్త్రియే,**
**దధామి బృహస్పతేష్ట్వా, సామ్రాజ్యేనాభిషించామ్యసౌ॥ - 9.30**

**భూసించనము-పూజ :** జలపాత్ర తీసుకొని మంత్రంతో పాటు దర్భలతో భూమి మీద నీళ్లు చల్లాలి. ఈ యజ్ఞభూమిని మంత్రశక్తితో పవిత్రం చేస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం శుద్ధవాలః సర్వశుద్ధవాలో, మణివాలస్తఽ ఆశ్వినాః**
**శ్యేతః శ్యేతాక్షోఽ రుణస్తే, రుద్రాయ పశుపతయే కర్ణా,**
**యమాఽ ఆవలిప్తా రౌద్రా, నభోరూపాః పార్జన్యాః। - 24.3**

## ॥ ఓంకార లేఖనం ॥

తరువాత మంత్రంతో మధ్యమ వేలితో భూమి మీద ఓం వ్రాసి పూజ చేయాలి. భూమిలో దివ్య సంస్కారాలు నిండుతున్నట్లు భావన చేయాలి.

**ఓం ఓమాసశ్చర్షణీధృతో, విశ్వే దేవాసఽ ఆగత్।**
**దాశ్వా ꣳ (గ్వం) సో దాశుషః సుతమ్। ఉపయామగృహీతోఽ సి,**
**విశ్వేభ్యస్త్వా, దేవేభ్యఽ ఏషతే యోనిర్విశ్వేభ్యస్త్వా దేవేభ్యః। -7.33**

## ॥ మర్యాదాకరణ (సమిధారోపణ) ॥

యజ్ఞకుండము నాలుగువైపులా మెట్లు కడతాము. ఆ ఉద్దేశ్యాన్ని పూర్తి చేయడానికి నాలుగు పెద్ద పెద్ద కట్టెలను నాలుగు దిక్కులలో స్థాపించాలి. మిగిలిన కట్టెలను ఈ నాలుగింటి మధ్యలో పేర్చాలి. దహన క్రియ చేసే వ్యక్తి సమిధులను స్థాపించాలి.

## ప్రథమ సమిధ (తూర్పు దిక్కున)

**దిశ–ప్రేరణ :** జీవితానికి నాలుగు దిక్కులే హద్దు. ప్రతి దిక్కులోను కట్టుబాటు వుంటుంది. వాటి మధ్యలోనే తిరుగుతూ వుండాలి. కట్టుబాట్లు ఉల్లంఘించి విశృంఖలంగా తయారు కాకూడదు. మృత శరీరం నాలుగువైపులా నాలుగు సమిధలను స్థాపించి ఈ నిర్దేశాన్నివ్వాలి. మొదటి కట్టుబాటు ధనానికి సంబంధించినది. ధనాన్ని అర్జించవలసిందే. కాని అవీనీతితో కాదు. అది కూడ అధికంగా వుండకూడదు. దానివలన సమాజంలో అసమానతలు, ఈర్ష్య, విలాసం ఉత్పన్నమవుతాయి. శరీర రక్షణ, కుటుంబ పోషణ కోసం ఆ జీవన ధనార్జన అవసరమే. అయితే దానిని అవసరాలకు ఉపయోగించుకోవడం మాత్రమే అనని తెలుసుకోవాలి. ధనార్జన పెంచే మోహంలో పడి దానిని గర్వము, గౌరవ విషయంగా భావించకూడదు. ధనార్జన పెంచే మోహంలో పడి దానిని గర్వము, గౌరవ విషయంగా భావించకూడదు. ధనార్జన కోరిక వేళ్ళూను కుంటే మనిషి జీవన ప్రయోజనాన్ని కాపాడుకోవడానికి అవకాశం లభించదు. ఆ కోరిక వుండదు. కనుక ఒక కట్టెను తూర్పు దిశలో ధనాకాంక్షను పరిమితం చేయడానికి పెట్టాలి.

**క్రియ–భావన :** మంత్రోచ్చారణతోపాటు తూర్పు వైపున సమిధను స్థాపించాలి. హాజరైన వారందరూ ధన–సాధనాల ఉపయోగ కట్టుబాటును స్వీకరిస్తున్నామని భావన చేయాలి. మృతుడు ఈ దిశగా ఏదైనా పొరపాటు చేసి వుంటే, అతని హితులుగా తమ సాధనాలలో ఒక భాగాన్ని సత్కార్యాలలో వెచ్చిస్తూ ఆ పుణ్యాన్ని సమిధతో స్థాపించాలి. మృతాత్మ సద్గతి కోసం ప్రార్థించాలి.

**ఓం ప్రాచీ దిగగ్నిరధిపతిరసితో, రక్షితాదిత్యా ఇషవః।**
**తేభ్యోనమోऽ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యోనమఽ ఇషుభ్యో**
**నమఽ ఏభ్యో అస్తు। యోऽ స్మాన్ద్వేష్టి యం వయం, ద్విష్మస్తం**
**వో జమ్భే దధ్మః।** - అథర్వ 3.2.7.1

## ద్వితీయ సమిధ (దక్షిణ దిక్కులో)

**దిశ-ప్రేరణ :** రెండవ సమిధ కామ వాసనలకు సంబంధించిన కట్టుబాట్లను పాటించడానికి-కామాగ్నిలో ఎంతో భోగలాలస ఇంధనం పోస్తే అంత భగ్గున మండుతుంది. అందువలన మానసిక, శారీరక ఆరోగ్యము, ఆత్మబలం – ఈ మూడింటి దృష్టిలో కామ కోరికలను ఎంత కట్టడి చేస్తే అంత మంచిది. వ్యక్తికి, సమాజానికి బ్రహ్మచర్య పాలన అత్యంత అవసరము. జీవన రసాన్ని అనవసరంగా నష్టపరచుకునే వ్యక్తులు శారీరకంగా, మానసికంగా, ఆత్మీకంగా బలహీనులవుతారు. స్త్రీ శరీర రచన కూడ ఇతర జీవ జంతువుల వలెనే వుంటుంది. అప్పుడప్పుడు మాత్రమే కామసేవన వత్తిడులను తట్టుకోగలదు. సంతానోత్పదనలో స్త్రీ శక్తి బాగా క్షీణిస్తుంది. జనాభా పెరుగుదల, ఆహార కరువు, నిరుద్యోగం మొదలయిన అనేక కఠిన పరిస్థితులు సమాజంలో ఉత్పన్నమవుతాయి. గృహస్థ ఆర్థిక స్థితికూడ అధిక సంతానంతో చరమ దశకు చేరుకుంటుంది. ఈ విధంగా ఎటు చూసినా బ్రహ్మచర్య పాలన అత్యంత అవసరము.

**క్రియ-భావన :** మంత్రోచ్చారణతోపాటు దక్షిణదిశలో సమిధను సమర్పించాలి. అందరూ కామవాసన కట్టుబాట్ల సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నామని భావించాలి. ఈ విషయంలో మృతుడు ఏవైనా లోపాలు చేసివుంటే, తన సంబంధీకులుగా, దీనికి పరిష్కారంగా తపశ్చర్యను అవలంభిస్తూ, కనీసం మూడు రోజులు దృష్టిని, ఆచరణను పవిత్రంగా వుంచుకొని తపస్సు చేస్తూ మృతాత్మకు సద్గతి లభించాలని ప్రార్థిస్తున్నాము. ఈ పుణ్యాన్ని రెండవ సమిధతో స్థాపించాలి.

**మంత్రం :**

**ఓం దక్షిణా దిగిన్ద్రో౽ ధిపతిస్తిరశ్చిరాజీ, రక్షితా పితరో౽ ఇషవః।**
**తేభ్యో నమో౽ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యో నమో౽ ఇషుభ్యో**
**నమ౽ ఏభ్యో అస్తు। యో౽ స్మాన్ద్వేష్టి యం వయం, ద్విష్మస్తం**
**వో జమ్భే దధ్మః॥** - అథర్వ 3.27.2

## తృతీయ సమిధ (పశ్చిమ దిక్కులో)

**దిశ-ప్రేరణ :** మూడవ సమిధ కీర్తి కాముకత కట్టుబాటుకు సంబంధించినది. లోక మర్యాద కోసం చెడు కార్యాలలో పడకుండా, సత్కర్మలను ఆచరించడం ద్వారా లోకంలో గౌరవింపబడాలనే కోరిక ఒక పరిమితి వరకు వుంటే మంచిదే. అయితే అది కాంక్షగా మారితే అవాంఛనీయ ఉపాయాలను ఆలోచించి ఉత్తమ పదవి పొందాలనే కాంక్ష ఉదయిస్తుంది. అప్పుడు గౌరవం స్థానంలో అధికారులను ఒక వైపు నుండి అణచివేసి వారి స్థానాన్ని హస్తగతం చేసుకోవాలనే దురాలోచన ప్రారంభమవుతుంది. ఈనాడు పదవీలాలస్యులైన వ్యక్తులు ఈ విధమైన సంఘర్షణలో నిమగ్నమై వున్నారు. ఏ సంస్థ సమర్థవంతంగా కావడానికి కృషిచేస్తున్నారో, ఆ సంస్థనే నష్టపరచే పనులు చేస్తున్నారు. భాషా, జాతి, సంప్రదాయం మొదలైన వాటిని అడ్డుపెట్టుకొని నాయకులంతా తమ వ్యక్తిగత గౌరవం కోసం దేశ భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారు. రాజ్యాధికారం కోసం మనిషి క్రూరత్వాన్ని, బీభత్స చిత్రాలు చరిత్ర పుటలలో చూడవచ్చు. ఎన్నికలలో కోట్లాది రూపాయలు ఈ కీర్తి కండూతి కోసం నీళ్ళ ప్రాయంలా ప్రవహింపజేయబడుతున్నది. దానిని ఏదైనా నిర్మాణాత్మక కార్యాలలో ఖర్చుపెడితే ఎంతో మేలు జరుగుతుంది. ఫ్యాషన్లు, శృంగారం ధనవంతుల ఆడంబరము, కపటంగా మారి ప్రశంసలను పొందడానికి డబ్బును కుప్పలుకుప్పలుగా నాశనం చేస్తారు. అహంకారాన్ని పోషించే ఇలాంటి వారందరూ వ్యక్తులకు మరియు సమాజానికి హానికారకులు. కాబట్టి మనిషుల కీర్తిప్రతిష్ఠల కోరికను కట్టడి చేయాలనే నిర్దేశం యివ్వాలి. మూడవ సమిధ దీనికోసమే.

**క్రియ-భావన :** మూడవ సమిధను మంత్రోచ్చారణతోపాటు పశ్చిమ దిక్కులో స్థాపించాలి. అందరూ కీర్తికాముకతను కట్టడి చేయడంలోని మహత్యాన్ని స్వీకరించాలి. ఈ విషయంలో మృతుడు ఏమైనా పొరపాట్లు చేసివుంటే, అతని హితాన్ని కాంక్షించే వారిగా దానికి ప్రాయశ్చిత్తం చేయడానికి ప్రయత్నిస్తామని, కీర్తి ప్రతిష్ఠలను కాంక్షించకుండా మూడు గంటలపాటు ఇటువంటివే సద్విచారాలను సత్సాహిత్యాన్ని అందజేస్తామని భావన చేయాలి. ఈ పుణ్యానికి మూడవ సమిధను స్థాపించాలి.

**ఓం ప్రతీచీ దిగ్వరుణోఽ ధిపతిః, పృదాకూ రక్షితాన్నమిషవః।
తేభ్యోనమోఽ ధిపతిభ్యోనమో, రక్షితృభ్యో నమఽ ఇషుభ్యో
నమఽ ఏభ్యో అస్తు। యోఽ స్మాన్ద్వేష్టి యం వయం, ద్విష్మస్తం
వో జమ్భే దధ్మః।** - అధర్వ - 3.27.3

## చతుర్ధ సమిధ (ఉత్తర దిక్కున)

**దిశ-ప్రేరణ :** నాల్గవ సమిధ ద్వేషానికి అడ్డుకట్ట వేయడానికి, సృష్టిలో రకరకాల ప్రవృత్తులు గలవారు వుంటారు. వారి ఆలోచనలు, కార్యాలు, రుచి మరియు నమ్మకాలు ఒకటిగా వుండకపోవడం వలన ఉద్రిక్త వాతావరణం నెలకొంటుంది. మనకు ప్రతికూలంగా వున్నవారిని ఇష్టపడము. వారిని నాశనం చేయాలని అనిపిస్తుంది. ఇక్కడ కోపం, ద్వేషం ఉత్పన్నం అవుతాయి. ఈ అభిప్రాయబేధాలే ప్రపంచంలో జరుగుతున్న కొట్లాటలకు మూలం. అయిష్టం కారణంగా చిన్న చిన్న విషయాలలో ప్రజలు ఒకరి ప్రాణాలను ఒకరు తీసుకునేంత భయంకర శత్రువులుగా మారుతారు. ఈ అయిష్టత మూలంగా మొత్తం పది విషయాలలో తొమ్మిది విషయాలలో అనుకూలత, ఏకాభిప్రాయాన్ని పట్టించుకోకుండా మిగిలిన ఆ ఒక్క భిన్నత్వాన్ని ముందుకు తెచ్చి దుర్భావనలను ఉత్పన్నం చేస్తారు.

ఈ అయిష్టాన్ని, ద్వేషాన్ని కట్టడి చేయడానికి మానవ ఆచారాలను నిర్వర్తించడానికి మనుషులు సంయమనం పాటించాలి. ఈ శిక్షణను హాజరైన వారికి ఇవ్వడం కోసం, మానవ జీవన కట్టుబాట్ల విజ్ఞానాన్ని తెలియజేయడం కోసం నాల్గవ సమిధను ఉత్తర దిక్కున సమర్పించాలి.

**క్రియ-భావన :** నాల్గవ సమిధను మంత్రంతో పాటు ఉత్తర దిక్కున సమర్పించాలి ఈ విధంగా భావన చేయాలి. - ద్వేష, దుర్భావనల మీద అంకుశాన్ని ప్రయోగించే శిక్షణను హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నాము. ఈ విషయంలో మృతుడు ఏవైనా పొరపాట్లు చేసి వుంటే వాటి ఉపశమనం కోసం మా బాధ్యతలను నిర్ణయించుకుంటాము. ఎటువంటి అభిప్రాయబేదాలు లేని వ్యక్తులు చేసే శ్రేష్ఠ కార్యాలలో మనస్ఫూర్తిగా సహకరిస్తాము. ఈ తపో పుణ్యాన్ని సమిధతోపాటు స్థాపిస్తున్నాము.

**ఓం ఉదీచీ దిక్సోమో౽ ధిపతిః, స్వజో రక్షితాశనిరిషవః।**
**తేభ్యో నమో౽ ధిపతిభ్యో నమో, రక్షితృభ్యో నమ౽ ఇషుభ్యో**
**నమ౽ ఏభ్యో అస్తు। యో౽ స్మాన్ద్వేష్టి యం వయం,**
**ద్విష్మస్తం వో జమ్భే దధ్మః।** **అధర్వ -3.27.4**

## ॥ చితారోహణ ॥

కట్టుబాట్ల సమిధలను స్థాపించిన తరువాత అనుభవజ్ఞులైన వ్యక్తులు చితులను పేర్చాలి. చితి ఒక విధమైన యజ్ఞ ప్రక్రియ. కనుక ఇందులో ప్రాచీన కాలం నుండి యజ్ఞ కార్యాలలో వినియోగించే సమిధలను ఉపయోగించాలి. మర్రి, రావి, మామిడి, శమీ, వెదురు మొదలయిన పవిత్ర వృక్షాల సమిధలనే యజ్ఞములలో వాడతాము. మృతుని శరీర అంత్యేష్ఠిలో కూడ యధాశక్తిగా వాటినే ఉపయోగించాలి. చందనం లాంటి సుగంధిత సమిధలు దొరికితే వాటిని కూడ చితిలో కలపాలి.

పాడెమీద ఉన్న శరీరాన్ని చితిమీద పడుకోబెట్టాలి. అందరూ కలసి సంస్కారకర్తతో.... ఓం అగ్నేనయ సుపధా రాయే... మంత్రాన్ని ఉచ్ఛరించాలి. ఏ దిక్కులో సజ్జనులు ప్రయాణిస్తారో జీవనాన్ని అటువైపే తీసుకెళ్ళమని అగ్నిదేవుని ప్రార్థన ఈ మంత్రంలో వున్నది. శాంతి సద్గతుల వైపు శేష జీవితం పయనించాలని హాజరైనవారందరూ ఈశ్వరుని ప్రార్థించాలి. ఈ మంత్రంలో అదే చేయబడింది. జ్ఞానము, ప్రకాశము, వేగము, సంయమనం, శ్రమ వంటి గుణాలకు అగ్ని ప్రాతినిధ్యం వహిస్తుంది. వాటిని ఆశ్రయించిన వారు అన్ని విధాలుగా ఉన్నతి స్థితికి వస్తారు.

చితారోహణ తరువాత ముందు చెప్పిన నిర్ధారిత మంత్రంతో అయిదవ పిండాన్ని సమర్పించాలి. తరువాత శవంపైన కూడ సమిధలు పేర్చాలి.

## ॥ శరీర యజ్ఞ ప్రారంభం ॥

**అగ్నిస్థాపన :** దర్భల మధ్య నిప్పు లేదా మండుతున్న బొగ్గులను వుంచి అటుఇటు ఊపడం వలన అగ్ని ప్రజ్వలిస్తుంది. ఆ అగ్నితో చితికి ఒకసారి ప్రదక్షిణం చేసి తల వెనుక భాగాన అగ్నిస్థాపన చేయాలి. లేదా ముందుగా అగ్ని ఎక్కడ సులభంగా ప్రవేశిస్తుందో ఆ నిర్ధారిత స్థానంలో అగ్ని స్థాపన చేయవచ్చు. వాయు

ప్రవాహం వుండి, సన్నని, పలుచని, చిన్నని, త్వరగా జలించే సమిధలతో ముందుగానే ఆ స్థానాన్ని తయారు చేసుకోవాలి. అగ్ని స్థాపన సమయంలో **ఓం భూర్భువః స్వః... స్వర్ద్యౌరివ భూమ్నా.....**మంత్రాన్ని పఠించి ఉద్బుధ్యస్వాగ్నే.....మంత్రంతో పొట్టు మొదలైన వాటిని చల్లుతూ, విసురుతూ అగ్నిని తీవ్రతరం చేయాలి.

**ఘృతాహుతి :** అగ్ని ప్రజర్విల్లిన తరువాత ఏడు నేతి ఆహుతులు ఇవ్వాలి. దీనికోసం పొడుగాటి చెక్క గరిటెను ఉపయోగించాలి. "ఓం ఇంద్రాయస్వాహా" మొదలయిన మంత్రాలతో నేతి ఆహుతులను అగ్నిస్థాపన చేసిన వ్యక్తి ఇవ్వాలి. మృతుని పుత్రుడు కాని, దగ్గర సంబధీకుడుగాని వుంటారు.

**సామాన్యాహుతి :** ఘృతాహుతి అయిన తరువాత అందరూ సుగంధిత హవన సామాగ్రితో ఏడు గాయత్రీ మంత్ర ఆహుతులు ఇవ్వాలి. దీని తరువాత శరీర యజ్ఞవిశేష ఆహుతులు సమర్పించాలి.

## ॥ విశేష ఆహుతి ॥

**దిశ-ప్రేరణ :** శరీర యజ్ఞ ప్రధాన మంత్రం **ఓం ఆయుర్యజ్ఞేన కల్పతాం** మేము ఈ సత్యాన్ని హృదయంగమం చేసుకొని, వ్యావహారిక జీవితంలో పాటిస్తామని సూచిస్తాము.

**మంత్ర సందేశం :** మానవీయ ఆయుష్షు యజ్ఞం కోసమే, ఎంత కాలం జీవించినా పరమార్థం కోసమే జీవించాలి. విరాట్ బ్రహ్మను పూజించాలి. నేను నా కోసం కాక సమాజం కోసం జీవిస్తాను. దాని గురించే ఆలోచిస్తూ వుంటాను. ప్రాణం, కళ్ళు, చెవులు, వాణి, మనస్సు అన్నింటిని యజ్ఞం కోసమే సమర్పిస్తూనే వుంటాము.

ప్రాణం యజ్ఞం కోసమే, సాహసం, శక్తి, చాతుర్యం, ప్రతిభల సమస్త శక్తులన్నీ లోకహితాన్ని ఆలోచించాలి. ఆ కార్యాలోనే ప్రవృత్తులు కావాలి. వీటినే పంచప్రాణాలయిన - ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన సమాన వాయువులుగా చెబుతూ ఆహుతులు యివ్వాలి. నేత్రాలు యజ్ఞం కోసమే - అనగా ఏది చూసినా సదుద్దేశ్యంతోనే చూడాలి. అశ్లీలతతో నీచ దృష్టితో భిన్న లింగంవారైన స్త్రీ, పురుషులను చూడకూడదు.

ప్రేమ మరియు పవిత్ర దృష్టితోనే ప్రతి వ్యక్తిని, వస్తువుని చూడాలి. వీటిని అందంగా, వికసింపజేసే ప్రయత్నం చేయాలి. రంధ్రాన్వేషణ చేయకూడదు. సద్గుణాలను చూసి, వెతికి ఆచరించాలి. మంచి సాహిత్యాన్ని చదవాలి. ప్రేరణనిచ్చే దృశ్యాలనే చూడాలి. దుర్భావనలను ఉత్పన్నం చేసే దృశ్యాల నుండి నేత్రాలను కాపాడుకోవాలి.

చెవులు శ్రోత్ర యజ్ఞం కోసమే. అనగా ఏది విన్నా అది శ్రేయస్కరము మరియు సద్భావనలను జాగృతం చేసేదిగా వుండాలి. చెడు మార్గంలోకి తీసుకెళ్ళే మాటలు వినకూడదు.

వాణి యజ్ఞం కోసమే చెప్పాలి – మధురమైన, ఉత్సాహకరమైన, శ్రేయస్కరమైన మంచి మాటలను చెప్పే అభ్యాసాన్ని ఆచరించాలి. అభిప్రాయభేదం లేదా అప్రియ ప్రసంగం వచ్చినా కూడ వాటిని శాంతంగా వుంచుకోవాలి. ఇతరులను చెడుమార్గంలోకి ప్రోత్సహించే సలహాలు, ద్వేషం మరియు ఉత్పన్నమయ్యే నిందలు, చాడీలు, వ్యంగ్య పరిహాసాలు మరియు మర్మగర్భంగా ఎప్పుడూ మాట్లాడకూడదు. అసత్యాలను, నిరర్థక మాటలను మాట్లాడకూడదు. వాక్కు సంయమనం ఒక గొప్ప తపస్సుగా భావించబడుతోంది. దాని అర్థం అనవసర సంభాషణలకు దూరంగా వుండడమే కాదు. తులనాత్మకంగా సత్సంగము, శ్రేయస్కర మాటలను చెప్పడం కూడ. అలాంటి వాక్ సంయమనాన్నే మౌనం అంటారు.

మనస్సు యజ్ఞం కోసం గతి శీలం కావాలి. మనసులో అనుచితమైన, అవాంఛనీయమైన ఆలోచనలను కూడ రానివ్వకూడదు. చెడు ఆలోచనలకు మస్తిష్కంలో చోటివ్వకూడదు. అనైతికంగా ఇతరులకు హాని కలిగించి తీర్చుకునే కోరికలు మనసులో ఉదయించకూడదు. పేరాశ పనికిరాదు. మనసు ద్వేషానికి, అపహరణకు, స్వార్థానికి, అన్యాయానికి తావివ్వకూడదు. కపటము, మోసపూరిత ఆలోచనలు చేయకూడదు.. ఇలాంటి నిర్మల మనసునే యజ్ఞరూపంగా చెప్పవచ్చు.

ఆత్మ యజ్ఞమయమగుగాక! ఇందులో శ్రద్ధ, నిష్ఠ, భావనలు, నమ్మకాలు, ఆకాంక్షలు ఏవి వున్నా అవన్నీ ఆదర్శవంతగా ఉన్నతంగా మరియు సాత్వికంగా వుండాలి. అంతఃకరణంలో ఉద్వేగం కాక సంతోషము, ఉల్లాసము ప్రధానంగా వుండాలి. శుభాన్నే ఆలోచించాలి. శుభాన్నే ఆశించాలి. ఆత్మను శుభంగా తయారు చేస్తూ,

తయారు చేస్తూ, సంస్కరిస్తూ, ఆ పరమాత్మ రూపంలోకి పరిణతి చెందించే కార్యం సజీవంగా వుండాలి. ఈ ప్రక్రియనే ఆత్మజ్ఞానం అంటారు.

బ్రహ్మ యజ్ఞం కోసమే. ఇక్కడ బ్రహ్మ అనే పదాన్ని వివేకము అనే అర్థంతో ప్రయోగించబడింది. మా వివేకం జాగృతమై వుండాలి. మనస్సు, చిత్తం, అహంకారలలో ఉత్పన్నమయ్యే కషాయ, కల్మషాలు, అంతఃకరణంలో జరిగే వివిధ కలతలు మొదలయిన వాటన్నింటినీ వివేకంతో నియంత్రించాలి. ఆత్మనిగ్రహం, వివేకంతోనే సాధ్యమవుతుంది. మనోవికారం తలెత్తకుండా, చెడుమార్గంలోకి జీవితం జారిపోకుండా వుండేందుకు వివేకాన్ని శక్తివంతంగా వుంచుకోవాలి.

జ్యోతి యజ్ఞం కోసమే అగుగాక, ఇక్కడ జ్యోతి పదాన్ని క్రియాశీలత అనే అర్థంతో ఉపయోగించబడింది. మా యొక్క శక్తి కుమార్గగామి కాకూడదు. మా బుద్ధి సత్పథంలోనే పయనించాలి. ఆకాంక్షలు అనుచితంగా వుండకూడదు. ప్రతిభ ఇతరులపై అవాంఛనీయ భారాన్ని ఒత్తిడిని గురిచెయ్యకూడదు. విద్య యందు ఊర్ధ్వగామిగా వుండాలి. పతనం వైపు కాక ఉన్నతివైపు ముందుకు సాగాలి. ఇప్పుడు మన జ్యోతి యజ్ఞం కోసమే ప్రయోగించబడుచున్నదని భావించవచ్చు. ఈ విధంగా మన జ్యోతిర్మయి వ్యక్తిత్వంతో ప్రపంచంలో పుణ్యప్రకాశాన్ని నిర్మించి, అభివృద్ధిపరస్తూ వుండాలి.

స్వః యజ్ఞం కోసమే అగుగాక. మన వ్యక్తిత్వము లేదా అస్తిత్వము సత్ప్రవృత్తులను అభివృద్ధి పరచుటకోసం, "సత్యం, శివం, సుందరం" యొక్క మహత్తు వికసింపజేసుకొనుటయే. అహంకారము గర్వం కాకూడదు. ధర్మం, సత్యం మరియు ఈశ్వరుని గౌరవాన్ని పెంచడానికే ఉపయోగిస్తూ ఉండాలి.

వృష్ఠ భాగము యజ్ఞం కోసమే అగుగాక. పైకి కనిపించే భాగాన్ని ప్రజలు మనిషిలాగా గుర్తిస్తారు. కాని లోపల మురికి నిండివుంటుంది. ఈ ప్రకారంగా మనం మన వర్తమానాన్ని ఏదోవిధంగా గడిపేస్తాము. కాని మరణోత్తర జీవితంతో సంబంధం వుండి వృష్ఠిభాగము చీకటిలోనే పడి వుంటుంది. ఈ ప్రపంచం నుండి నిష్క్రమించిన తరువాత మన వెనుక ఎటువంటి గొప్ప స్మృతిని ఉంచము. ఇది బాధపడవలసిన విషయం. మన వెనుక భాగ అదృశ్యపార్శ్వము కూడ యజ్ఞం కోసమే ఉపయోగించబడుకాక అని మంత్రంలో చెప్పబడినది.

చివరిగా ఈ యజ్ఞం కూడ యజ్ఞం కోసమే. ఇందులో యజ్ఞీయ సంస్కృతి చరమోత్కర్ష చెప్పబడింది. మనలో ఏ సద్భావనలు వున్నా, ఏ శుభకార్యాలు చేసినా వాటి వెనుక ఎలాంటి లౌకిక లేక పారలౌకిక వ్యక్తిగత లాభాన్ని ఆశించకూడదు. అయినప్పటికీ స్వాభావికంగా పరమార్థ మార్గంలో నడిచే వారని ఈ లోకంలోను, పరలోకంలోను సుఖశాంతులు అవిరళంగా లభిస్తూనే వుంటాయి. మరల ఈ విధమైన లాభాల గురించి ఆలోచించి వ్యక్తిగత స్వార్థం అనే మాట రానీయకూడదు. శుభ కర్మలను మానవత్వానికి శోభనివ్వడం కోసమే చేయాలి. సత్యము మరియు ఔచిత్యాల విజయమే ఈశ్వర విజయము. ధర్మాన్ని అనుభవించడం, పోషించడమే మానవోచిత కర్తవ్యం. ఈ ఉదాత్త భావనలతో మరియు యజ్ఞీయ పరంపరను నిరంతరం చలనయుక్తంగా వుంచే భావనతో యజ్ఞ కర్మ చేయాలి.

చివరిగా, శరీరంలోని ప్రతి అంశాన్ని యజ్ఞమయం కావాలనే ప్రేరణతో 16 ఆహూతులు ఇవ్వాలి. ప్రతి అంశాన్ని శరీరంలోని పంచతత్వాలు శ్రేష్ఠమైన దిశలో పయనించాలనే భావనతో ఇవ్వాలి. చక్షుశక్తి సూర్యుని వైపు, వాయు మరియు అతృతత్వం ద్యులోకంవైపు, పృథ్వీతత్వం ధర్మతత్వం వైపు మరియు జలతత్వం హితకరమైన ఔషధాలవైపు సన్నద్ధమగుగాక.

క్రియా-భావన : ఒక్కొక్క మంత్రంతో సంబంధిత సంక్షిప్త ప్రేరణ ఇవ్వాలి. మృతుని వ్యక్తిత్వంలోని అన్ని అంశాలు యజ్ఞమయం అవుతున్నాయని, మన వ్యక్తిత్వం యజ్ఞీయ పరంపరకు యోగ్యతను పొందుతున్నదని భావన చేయాలి.

1. **ఓం ఆయుర్యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**
2. **ఓం ప్రాణో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**
3. **ఓం అపానో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**
4. **ఓం వ్యానో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**
5. **ఓం ఉదానో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**
6. **ఓం సమానో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**
7. **ఓం చక్షుర్యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।**

8. ఓం శ్రోత్రం యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

9. ఓం వాగ్యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

10. ఓం మనో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

11. ఓం ఆత్మా యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

12. ఓం బ్రహ్మ యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

13. ఓం జ్యోతిర్యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

14. ఓం స్వర్యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

15. ఓం పృష్ఠం యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

16. ఓం యజ్ఞో యజ్ఞేన కల్పతా œ (గ్వం) స్వాహా।

17. ఓం సూర్యం చక్షుర్గచ్ఛతు, వాతమాత్మా ద్యాం చ గచ్ఛ, పృథివీం
చ ధర్మణా। అపో వా గచ్ఛ యది, తత్ర తే హితమోషధీషు,
ప్రతి తిష్ఠా శరీరైః స్వాహా॥ - ఋ 10.16.3

## ॥ సామూహిక జప-ప్రార్థనా ॥

శరీర యజ్ఞం తరువాత అందరూ చితివైపు తిరిగి శాంతంగా పంక్తిబద్ధంగా కూర్చోవాలి. అవసరమయితే సంబంధిత వ్యక్తిని సైగలతో పిలిచి సంక్షిప్త చర్చ జరుపవచ్చు. వాతావరణం శాంతంగా వుంచాలి. అందరూ గాయత్రీమంత్రాన్ని మానసిక జపం చేస్తూ మృతాత్మ సద్గతికి, పరిజనుల శోకనివారణకు ప్రార్థన చేయాలి. పూర్ణాహుతి – కపాలక్రియ వచ్చే వరకు అలాగే చేస్తూ వుండాలి. శ్మశానంలో చేసే ప్రార్థన సాధనకు చాలా గొప్పది. తంత్ర విద్యను సమర్థించేవారు దీనిని అనివార్యంగా గుర్తిస్తారు. కపాల క్రియకు ముందు స్థానాన్ని వదలకూడదు. కపాల ఎముకలకు అగ్ని అంటుకుని, మెదడు భాగాన్ని ఛేదించగలిగే స్థితి వచ్చినప్పుడు కపాలక్రియ చేయడం జరుగుతుంది. ఆ సమయాన్ని జపానికి ఉపయోగించాలి. ఈ లోపల అనుభవజ్ఞులైన వ్యక్తి చితాగ్నిని పర్యవేక్షిస్తూ వుండాలి. సమిధలను సరియైన చోట పేరుస్తూ వుండాలి.

## ॥ పూర్ణాహుతి - కపాలక్రియ ॥

**దిశ-ప్రేరణ :** మెదడు జీవనానికి కేంద్రస్థానము. దానిలో ఎలాంటి ఆలోచనలు, భావనలు ఉత్పన్నమవుతాయో, దానికి అనుగుణంగానే జీవన దిశ నిర్ధారించబడుతుంది. ఉత్థాన-పతనాలకు కూడ కారణభూతమవుతుంది. మెదడును పరిమితంగా, సంకుచితంగా వుంచకూడదు. వ్యాపకము, విశాలత ఆధారంగా వికసింపజేయాలి. ఈ సత్యాన్ని ప్రతిపాదించడం కోసం కపాలక్రియ కర్మాకాండ చేస్తారు. మెదడును పగులగొట్టి ఆలోచనా కేంద్రాన్ని ఒక చిన్న పరిమితిలోనే వుండనీయకుండా, విశ్వమానవుల అనేక సమస్యలను దృష్టిలో వుంచుకొని కర్తవ్య మార్గాన్ని నిర్ధారించుకోవడానికి అవకాశాన్ని ఇస్తాము. మెదడు ఎముకలు విరగడంతో విశాల దృష్టికోణం పొందడానికి సౌకర్యంగా వుందని తెలుస్తుంది. మృతుడు మరియు జీవులందరికీ మానసిక సంకీర్ణత హానికారకమని చెప్పి, ఆలోచింపజేయడమే ఈ పూర్ణాహుతి క్రియ లక్ష్యం. ఎవరి మెదడు చివరి నిమిషం వరకు వివేకవంతంగా వుంటుందో, వారి జీవన యజ్ఞానికి సరియైన రీతిలో పూర్ణాహుతి జరిగిందని భావించవచ్చు. దీనికి సంకేతం ఈ కపాలక్రియలో లభిస్తుంది.

**క్రియ-భావన :** అంత్యేష్టి సంస్కారం చేసే వ్యక్తి వెదురుకర్రను తీసుకొని చితి శిరస్సు వద్ద నిలబడాలి. అందరూ లేచి నిలబడాలి. పూర్ణాహుతికోసం హవన సామాగ్రి, ఎండుకొబ్బరి కురిడీలు సిద్ధంగా వుంచుకోవాలి. అందరికీ పూర్ణాహుతి కోసం హవన సామాగ్రి, తులసీ, చందనం మొదలయిన చెట్ల చిన్న చిన్న సమిధలు ఇవ్వాలి. పుర్రె ఎముకల మధ్యభాగం, మెత్తగా వుంటుంది. ఆ సంధి స్థానము అన్నిటి కంటె ముందు జ్వలించి తెరచుకుంటుంది. అక్కడ వెదురుకర్ర మొనతో రంధ్రం చేయాలి. ఇప్పుడు పూర్ణాహుతి మంత్రం "ఓం పూర్ణమదః పూర్ణమిదం" చెబుతూ కొబ్బరి కురిడీని వెదురుకర్ర సాయంతో శిరస్సు వద్ద వుంచాలి. అందరూ సామాగ్రిని హోమం చేయాలి.

మెదడులో వుండే జీవన నిర్వహణ ఆలోచనా తంత్రుల వరకు యజ్ఞీయ శక్తినిచ్చి విశ్వచేతనలో కలపామని, మన మస్తిష్కాన్ని కూడ సంస్కారయుక్తంగా తయారు చేస్తున్నామని భావన చేయాలి.

పూర్ణాహుతి కపాలక్రియ తరువాత చితి ఆరేవరకు ఇద్దరు, నలుగురు అక్కడ వుండి మిగిలిన వారు వెళ్ళిపోవచ్చు. లేదా స్థానిక ఆచారన్ననుసరించి కార్యక్రమం పూర్తయ్యేవరకు వుండి సామూహిక స్నానం, జలాంజలి, శోకప్రార్థన మొదలయిన కృత్యాలలో పాల్గొనవచ్చు. అక్కడి నుండి వెళ్ళేముందు క్రింద విధంగా సమాపన కర్మను నిర్వహించాలి.

**వసోర్ధారా, స్నేహసించనము :** వసోర్ధారలో నేతిధారను పోస్తూ పూర్ణాహుతి అంతిమభాగాన్ని పూర్తి చేస్తాము. ఘృతానికి రెండవ పేరు స్నేహం. ప్రేమను స్నేహం అంటారు. ప్రేమతో నిండిన జీవితమే ప్రశంసనీయార్హము. కాఠిన్యము, నీరసమూ, నిష్ఠురం, కర్మశం, స్వార్థం, సంకీర్ణ జీవనాన్ని ధిక్కరించాలి. వసోర్ధారలో నీతి, స్నేహధారను ఓం వసోఃపవిత్రమసి మంత్రంతో పోస్తాము. వ్యక్తి జీవితం స్నేహధారలో మునిగివుండాలనేది దీని తాత్పర్యం.

ప్రదక్షిణ-నమస్కారం : హాజరైన వారందరూ చితిచుట్టూ "యానికాని చ పాపాని" మంత్రంతో ప్రదక్షిణ చేస్తూ స్వర్గీయ ఆత్మపట్ల తమ గౌరవాన్ని వ్యక్తీకరిస్తారు. "ఓం నమోస్త్వ నన్తాయ" మొదలయిన మంత్రాలతో నమస్కారం చేయాలి. ఈ నమస్కారం ఈశ్వరునితోపాటు స్వర్గీయ ఆత్మకు కూడా. దివంగత ఆత్మకు మానవ జీవన స్వర్ణిమ సౌభాగ్యాన్ని ప్రదానం చేసి, అనంతకాలం వరకు అవిచ్ఛిన్న సుఖశాంతులను పొందడానికి అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతగా ఈశ్వరునికి నమస్కరిస్తాము. ఈ దయకు ప్రతిగా ఈశ్వరునికి నమస్కరించాలి. మృతుని వలన జీవించివున్న వారికి ఏదైనా ఉపకారం జరిగి వుండవచ్చు. అందుకోసం ఈ సజీవ విశ్వకృతజ్ఞతలు. ఈ కృతజ్ఞతలు వ్యక్తీకరించడానికి జనజీవనానికి ప్రతినిధులుగా అభివందనం చేస్తున్నాము.

అందరూ కలసి శాంతి పాఠం చదవాలి. దివంగత ఆత్మ శరీరాన్ని త్యాగం చేసిన తరువాత ఉత్పన్నమైన వికృతులు, అశాంతిని శాంతపరచడం కోసం శాంతిపాఠం చదవాలి.

ఈ ప్రకారంగా అంత్యేష్టి సంస్కారం పూర్తయిన పిదప, సంస్కారంలో పాల్గొన్నవారందరూ ఏదైనా జలాశయానికి వెళ్ళి స్నానం చేసి, వస్త్రాలను ఉతికి లోకాచారానికి అనుగుణంగా వేప ఆకులను నమలడం లాంటి క్రిమిసంహారక ఉపచారాలను చేయాలి.

## ॥ అస్థి విసర్జనం ॥

**దిశ-ప్రేరణ :** అంత్యేష్ఠి తరువాత ఆస్థికలను సేకరించి ఏదైనా పుణ్యనదిలో, తీర్థాలలో విసర్జించే ఆచారం వున్నది. జీవన కణం, కణం సార్థకం కావాలి. అందుకోసం శరీర అవశేషాలను కూడ పుణ్యక్షేత్రాలలో విసర్జించడం జరుగుతుంది.

అస్థికలను చితి శాంతించిన తరువాత మూడవ రోజున తీసుకోవాలి. త్వరగా తీసుకోవాలంటే పాలతో కలిపిన నీటిని లేదా నీటిని చల్లి తీసుకోవచ్చు. అస్థికలను తీసుకునేటప్పుడు ఈ క్రింది మంత్రాన్ని చెప్పాలి.

**ఓం ఆ త్వా మనసాఽ నార్తేన, వాచా బ్రహ్మణా త్రయ్యా విద్యయా,**
**పృథివ్యాయక్షికాయా మపా ఁ (గ్వం) రసేన నివాసామ్యసా।**

**- కా.శ్రా.సూ.25.8.6.**

ఈ అస్థికలను కలశం లేదా పీత వస్త్రంలో క్రింద దర్భలను వుంచి సేకరించాలి. దానిని తీర్థక్షేత్రం (నది, చెరువులు లేదా ఇతర పవిత్రస్థలం) లోకి తీసుకెళ్లి విసర్జన స్థలం దగ్గర వుంచాలి. చేతిలో యవలు, అక్షతలు, పుష్పాలు తీసుకొని యమ మరియు పితృ ఆవాహన మంత్రం చెప్పాలి. పుష్పాలను సమర్పించి నమస్కరించాలి.

### ॥ యమ ॥

**ఓం యమగ్నే కవ్యవాహన, త్వం చిన్మన్యసే రయిమ్।**
**తన్నో గీర్భిః శ్రవాయ్యం, దేవత్రా పనయా యుజమ్।**
**ఓం యమాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి**

**- 19.64**

### ॥ పితృ ॥

**ఓం ఇదం పితృభ్యో నమో ఽ అస్త్వద్య యే, పూర్వా సో యఽ**
**ఉపరాసఃఈయుః। యే పార్థివే రజస్యా నిషత్తా, యే వా**
**నూన ఁ (గ్వం) సువృజనాసు విక్షు। ఓం పితృభ్యోనమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి - 19.68**

ఇప్పుడు అంజలిలో అస్థికలశాన్ని లేదా మూటను తీసుకొని ప్రవాహంలో గాని ఒడ్డునగాని యవలు, అక్షతలు, పుష్పాలతో క్రింద మంత్రం చదువుతూ అస్థికలను ప్రవాహంలో విసర్జించాలి.

**ఓం అస్థి కృత్వా సమిధం తదష్టాపో, అసాదయన్ శరీరం బ్రహ్మ ప్రావిశత్।**
**ఓం సూర్యం చక్షుర్గచ్ఛతు వాతమాత్మా, ద్యాం చ గచ్ఛ**
**పృథివీం చ ధర్మాణా। ఆపో వా గచ్ఛ యది తత్రతే,**
**హితమోషధిషు ప్రతి తిష్ఠా శరీరైఃస్వాహా॥** - అథర్వ 11.10.29 ః ఋ. 10-16-3

తరువాత చేతులు జోడించి మంత్రంతోపాటు మృతాత్మను ధ్యానిస్తూ ప్రార్థన చేయాలి.

**ఓం యే చిత్పూర్వ ఋతసాతా ఋతజాతా ఋతావృధః।**
**ఋషీన్తపస్వతో యమ తపోజాం అపి గచ్ఛతాత్॥**
**ఓం ఆయుర్విశ్వాయుః పరిపాతు త్వా, పూషా త్వా పాతు**
**ప్రపథే పురస్తాత్। యత్రాసతే సుకృతో యత్రతః ఈయున**
**తత్ర త్వా దేవః సవితా దధాతు।** - అథర్వ 18.2.15.55

తరువాత అక్కడే తర్పణ మొదలయిన విశేష కార్యాలు చేయాలి. తర్పణ తరువాత తీర్థక్షేత్రంలో నివసించే శక్తులకు నమస్కరించి కార్యాన్ని పూర్తి చేయాలి.

**ఓం యే తీర్థాని ప్రచరన్తి, సృకాహస్తా నిషంగిణః।**
**తేషా ఁ (గ్వం) సహస్రయోజనేవ, ధన్వాని తన్మసి॥** - 16.61

* * *

**వివేకానికి మూలం ప్రాణం - ప్రాణానికి మూలం సత్యం - సత్యానికి మూలం దైవం.**

# 11. మరణోత్తర సంస్కారములు

**దిశ-ప్రేరణ :** భారతీయ సంస్కృతి మృత్యువుతో జీవితం సమాప్తం కాదని, అనంత జీవన క్రమంలో మృత్యువు కూడ ఒక భాగమే అని ఘోషిస్తుంది. అందువలన సంస్కారాల క్రమంలో జీవి యొక్క ఆ స్థితిని కూడ చేర్చారని తెలియజేస్తోంది. ఒక జన్మను పూర్తి చేసుకొని తరువాత జీవనం వైపు వెళ్ళేటప్పుడు సంబంధిత జీవాత్మ రాబోయే జీవితం గతించిన జన్మనుండే సంస్కారవంతంగా వుండాలని అర్థించడం జరుగుతుంది. ఇందు నిమిత్తం చేసే కర్మకాండ లాభం చేసేవారి శ్రద్ధను బట్టి జీవాత్మకు లభిస్తుంది. అందువలననే మరణోత్తర సంస్కారాన్ని శ్రాద్ధ కర్మ అని కూడ అంటారు.

శ్రాద్ధ కర్మ అస్తి విసర్జనం తరువాత నుండే ప్రారంభమవుతుంది. కొంతమంది నిత్యమూ ప్రాతఃకాలంలో తర్పణ యివ్వడం, సాయంకాలం మృతుడు శరీరాన్ని వదిలివేసిన స్థలంలో లేదా రావి చెట్టు క్రింద దీపాన్ని వెలిగించడం చేస్తుంటారు.

మరణోత్తర సంస్కారం అంత్యేష్టి సంస్కారం అయిన తరువాత 13వ రోజున చేస్తారు. దహన క్రియ జరిగిన రోజును కూడ లెక్కించాలి. అక్కడక్కడ 12వ రోజు చేసే ఆచారం కూడా వున్నది. చాలా ప్రాంతాలలో పదవరోజును శుద్ధి దినంగా జరుపుతారు. ఆ రోజు మృతుని దగ్గరి బంధువులు క్షౌర కర్మ చేయించుకుంటారు. ఇంటిని కడగడం శుద్ధి చేయడం జరుగుతుంది. 13వ రోజున చేసే చోట ఈ కార్యక్రమం అంతా శ్రాద్ధ సంస్కారానికి ముందు చేస్తారు.

అంత్యేష్టికి 13వ రోజున మరణోత్తర సంస్కారం చేస్తారు. ఇది శోక మోహాల పూర్ణాహుతికి విధి పూర్వక ప్రణాళిక. ఇంటిలో శోక-వినియోగవాతావరణం నెలకొంటుంది. బయటి వారుకూడ శ్రద్ధను ప్రకటించడానికి వస్తుంటారు. ఈ క్రమం 13వ రోజుతో పూర్తవ్వాలి. కనుక శోక వాతావరణాన్ని ఎక్కువ కాలం పొడిగించకుండా తిరిగి కర్తవ్యోన్ముఖులు కావాలి.

మృతుని శరీరం నుండి అశుద్ధమైన కీటకాలు వస్తాయి. అందువలన మృత్యువు తరువాత ఇంటిని శుభ్రం చేయాలి. గోడలకు రంగులు వేయించడం, గదులు కడగడం, ముగ్గులు వేయడం, వస్త్రాలను వేడినీటితో ఉతకడం, వస్తువులు బాగా శుభ్రంగా కడిగించడం, అవసరమైన చోట రంగులు వేయడం లాంటి పనులు చేయించవలసి

వుంటుంది. దేనినీ వదిలిపెట్టకుండా శుభ్రం చేయాలి. ఈ కార్యం 10వ రోజు నుండి 13వ రోజుకు మధ్యకాలంలో పూర్తి చేయాలి.

13వ రోజు మరణోత్తర సంస్కారం కోసం ఇతర సంస్కారాల వలెనే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇంటి వాకిలిలో యజ్ఞ వేదిక తయారు చేసి పూజ మరియు హవనానికి కావలసిన సామానులు సిద్ధం చేసుకోవాలి. మండపం, అలంకరణ అవసరం లేదు. దహన సంస్కారం చేసిన వ్యక్తే ఈ సంస్కారానికి కూడ ముఖ్యకార్యకర్త, యజమానిగా వుంటాడు. అతడు దివగంత అత్మ శాంతికి సద్గతికి నిర్ధారిత కర్మకాండ చేస్తాడు.

శ్రాద్ధ సంస్కారం మరణం తరువాతనే పితృపక్షంలో లేదా దేహావసాన దినం రోజున శ్రాద్ధ రూపంలో కూడ చేయాలి. జీవాత్మల గతి కోసం పుణ్యతీర్థాలలో కూడ శ్రాద్ధ కర్మ చేసే విధానం వున్నది.

పూర్వ–వ్యవస్థ: శ్రాద్ధ సంస్కారం కోసం యజ్ఞ దేవుని పూజా సామాగ్రితో పాటు ఈ క్రింది వ్యవస్థను కూడ ఏర్పాటు చేసుకోవాలి.

తర్పణం కోసం లోతు ఏక్కువగా వున్న పళ్ళెము, తాంబూలం పళ్ళెము, ఇత్తడి లేదా స్టీలు గిన్నె మొదలైన వాటిలో ఏది అనూకూలంగా వుంటే అది ఒక పాత్రలో తర్పణం విడిచి, రెండవ పాత్రలో జలం అర్పించాలి. తర్పణ పాత్రలో జలం నింపుతూ వుండడానికి కలశం మొదలయినవి దగ్గర వుంచుకోవాలి. ఇవేకాక దర్భలు, పవిత్రీ, బియ్యం, జొన్నలు, నువ్వులు కొంచెం వుంచుకోవాలి.

పిండదానం కోసం సుమారు ఒక పావుకిలో జొన్నపిండి ముద్ద, జొన్నపిండి దొరకకపోతే గోధుమ పిండిలో జొన్నలు, నువ్వులు కలపి తయారు చేయవచ్చు. పిండ స్థాపన కోసం విస్తరి లేదా అరిటాకు, పిండదాన సించనం కోసం కొద్దిగా పాలు, పెరుగు, తేనె. పంచబలి మరియు నైవేద్యం కోసం భోజన పదార్థాలు, సామాన్య భోజన పదార్థాలతో పాటు మినప గారెలు మరియు పెరుగు విశేషంగా తయారు చేయడం పరిపాటి. పంచబలి అర్పించడానికి విస్తరి లేదా అరిటాకు పూజా వేదిక మీద చిత్రాలు, కలశం, దీపంతో పాటు యమ ఆవాహనం కోసం కొద్దిగా బియ్యం, పిత్రు ఆవాహన కోసం కొద్దిగా నువ్వులతో రాశులు పెట్టాలి.

**క్రమ వ్యవస్థ :** శ్రాద్ధ సంస్కారంలో దేవపూజ మరియు తర్పణంతోపాటు పంచయజ్ఞం చేసే విధానం వున్నది. ఈ పంచయజ్ఞం, బ్రహ్మయజ్ఞం, దేవయజ్ఞం, పితృయజ్ఞం, భూత యజ్ఞం మరియు మనుష్య యజ్ఞం. వీటికి ప్రతీకగా బలివైశ్య దేవ ప్రక్రియను కూడ చేపట్టవచ్చు. అలాగే పితృయజ్ఞం. వీటికి ప్రతీకగా బలివైశ్యదేవ ప్రక్రియను కూడ చేపట్టవచ్చు. అలాగే పితృయజ్ఞం కోసం పిండదానం, భూత యజ్ఞంకోసం పంచబలి, మనుష్య యజ్ఞం కోసం శ్రాద్ధ సంకల్పం మొదలైన వాటి విధానం వున్నది. దేవ యజ్ఞం కోసం సత్రవృత్తి సంవర్ధన దేవదక్షిణా సంకల్పం మరియు బ్రహ్మ యజ్ఞం కోసం గాయత్రీ వినియోగం చేయాలి. అంత్యేష్టి చేసిన వారిని ప్రధాన యజమానిగా కూర్చోపెట్టాలి. విశేష కర్మకాండ అతని చేత చేయించాలి. ఇతర సంబంధీకులను కూడ స్వస్తివాచనం, యజ్ఞాహుతి మొదలైన కార్యాలలో కలుపుకోవడం మంచిది.

ముందు షట్కర్మలు, తరువాత సంకల్పం చేయించాలి. రక్షావిధానం వరకు సామాన్య కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. తరువాత విశేష కర్మకాండ ప్రారంభించాలి.

ప్రారంభంలో యమ మరియు పితృ దేవతలను ఆహ్వానించి తర్పణం అర్పించాలి. తరువాత బ్రహ్మయజ్ఞం, దేవయజ్ఞం, పితృయజ్ఞం మరియు మనుష్య యజ్ఞం చేయాలి.

ఈ యజ్ఞాల తరువాత అగ్ని స్థాపన చేయించి గాయత్రీ యజ్ఞం చేయాలి. విశేష ఆహుతులు స్విష్టకృత హోమం, పూర్ణాహుతి, మొదలైన వాటిని సమయ పరిమితిని బట్టి సంక్షిప్తంగాను లేదా విస్తారంగాను చేయవచ్చు.

విసర్జనకు ముందు రెండు పళ్ళెములలో భోజనాన్ని సర్దివుంచాలి. వాటిని దేవతలకు, పితరులకు నైవేద్యంగా అర్పిస్తారు. పితృ నైవేద్య పళ్ళెములో ఎవరైనా గౌరవనీయుడు లేదా వయోవృద్ధుని చేత భోజనం చేయించాలి. దేవ నైవేద్యాన్ని ఎవరైనా కన్యకు పెట్టాలి. విసర్జనం తరువాత పంచబలి భాగాన్ని యథాస్థానానికి పంపే ఏర్పాట్లు చేయాలి. పిండాలను నదిలో విసర్జించి లేదా గోవులకు పెట్టడం పరిపాటి. తరువాత నిర్ణయించిన పరిజనులకు, కన్యలకు, బ్రాహ్మణులు మొదలయిన వారికి భోజనం పెట్టాలి. రాత్రి సంస్కార స్థలంలో దీపం వుంచాలి.

(కర్త పేరు) **నామాహం** (మరణించిన వారి పేరు)

**నామకమ్మృతాత్మనః ప్రేతత్వనివృత్తి ద్వారా**

**అక్షయ్యలోకావాప్తయే స్వకర్తవ్యపాలన పూర్వకం పితృణాద్**

**ఆనృణ్యార్థం సర్వేషాం పితృణాం శాన్తితుష్టినిమిత్తం**

**పంచయజ్ఞసహితం శ్రాద్ధకర్మ అహం కరిష్యే॥**

## ॥ యమదేవతా పూజన ॥

యముడు మృత్యు దేవత. నియంత్రించే వారిని మరియు సమయాన్ని కూడ యముడు అంటారు. సృష్టిని సరిసమానంగా నియంత్రించడం కోసం మృత్యువు కూడ ఒక అవసరమైన ప్రక్రియ. జీవితాన్ని సమతుల్యంగాను, నియంత్రణలోను వుంచేది కాలం. ఆ కాల పరిమితని గుర్తుంచుకుంటే జీవితం సమతుల్యంగా, ఒక క్రమ పద్ధతిలో, ప్రగతి శీలంగా చేసుకొనే ప్రేరణ లభిస్తుంది.

**క్రియ-భావన :** పూజా విదేకమీద ఒక బియ్యపు రాశిని యమునికి ప్రతిరూపంగా ఉంచి, యంత్రాలతో పూజ చేయాలి. సమయం ఎక్కువగా వుంటే అందరూ కలసి యమ స్తోత్రాన్ని పఠించవచ్చు. స్తుతించడం అంటే వారి గుణాలను స్మరించుకుంటూ, శ్రద్ధను వ్యక్తీకరించడం.

చేతిలోకి యవలు, అక్షతలు, పుష్పాలు తీసుకొని జరా. మృత్యు చక్ర వ్యవస్థను శాసించే తంత్రానికి అధిష్ఠాన దేవతను ఆహ్వానించి, పూజించాలి. యముని అనుశాసనం అందరికీ కల్యాణకారకమగాక!

**ఓం యమాయ త్వా మఖాయ త్వా సూర్యస్య త్వా తపసే।**

**దేవస్త్వా సవితా మధ్వానక్తు, పృథీ వ్యాః స ౘ (గ్వం) స్పృశస్పాహి।**

**అర్చిరసి శోచిరసి తపోఽ_సి॥** - 37.11

**ఓం యమాయనమః ఆవాహయామి స్థాపయామి ధ్యాయామి।**

**తతో నమస్కారం కరోమి।**

## ॥ యమ స్తోత్రం ॥

ఓం నియమస్థః స్వయం యశ్చ, కురుతేఽ న్యాన్నియంత్రితాన్।
ప్రహరిణే మర్యాదానాం, శమనాయ తస్మై నమః ॥ ॥1॥

యస్యస్మృత్యా విజానాతి, భంగురత్వం నిజం నరః।
ప్రమాదాలస్యరహితో, బోధకాయ నమోఽ స్తుతే ॥ ॥2॥

విధాయ ధూలిశయనం, యేనాహం మానినాం ఖలు।
మహతాం చూర్ణితో గర్వః తస్మైసమోఽ న్తకాయ చ ॥ ॥3॥

యస్య ప్రచణ్డదణ్డస్య, విధానేన హి త్రాసితాః।
హాహాకారం ప్రకుర్వన్తి, దుష్టాః తస్మై నమో నమః ॥ ॥4॥

కృపాదృష్టిరనన్తాచ, యస్య సత్కర్మ కారిషు।
పురుషేషు నమస్తస్మై, యమాయ పితృస్వామినే ॥ ॥5॥

కర్మణాం ఫలదానం హి, కార్యమేవ యథోచితమ్।
పక్షపాతో న కస్యాపి, నమో యస్య యమాయ చ ॥ ॥6॥

యస్య దణ్డభయాద్రుద్ధః, దుష్ప్రవృత్తికుకర్మకృత్।
కృతాన్తాయ నమస్తస్మై, ప్రదత్తే చేతనాం సదా ॥7॥

ప్రాధాన్యం యేన న్యాయస్య, మహత్త్వం కర్మణా సదా।
మర్యాదారక్షణం కర్త్రే, నమస్తస్మై యమాయ చ ॥ ॥8॥

న్యాయార్థం యస్య సర్వే తు, గచ్ఛన్తి మరణోత్తరమ్। శుభాశుభం
ఫలం ప్రాప్తుం, నమస్తస్మై యమాయ చ ॥ ॥9॥

సింహాసానాధిరూఢోఽ త్ర, బలవానపి పాపకృత్।
యస్యాగ్రే కమ్పతే త్రాసాత్, తస్మే నమోఽ న్తకాయ చ ॥ ॥10॥

## ॥ పితృ ఆవాహన పూజ ॥

తరువాత ఈ సంస్కార విశేష కృత్యం ఆరంభించాలి. కలశ వేదిక మీద ఒక చిన్న నువ్వుల రాశి పెట్టి దాని మీద దీపం వుంచాలి. ఈ దీపం చుట్టూ పూలతో

అలంకరించాలి. చిన్న చిన్న దీపాలతో కూడ చుట్టూ, ఒక రేఖలాగా అలంకరించవచ్చు. హాజరైన వారందరూ చేతిలో అక్షతలు తీసుకొని మృతాత్మను ఆహ్వానిస్తున్నట్లు భావన చేయాలి. ప్రధాన దీపం జ్వాలలో ఆత్మ ప్రకాశిస్తున్నట్లు చూడాలి. ఈ ఆవాహన మంత్రం "ఓం విశ్వేదేవాస..." సామూహిక మంత్రోచ్చారణ తరువాత అక్షతలను వేదికపై దీపం వద్ద సమర్పించాలి. ఆహ్వానించిన పితృదేవతకు స్వాగతం - గౌరవ సూచకంగా షోడశోపచార పూజ లేదా పంచోపచార పూజ చేయాలి.

**ఓం విశ్వేదేవాశ ఉ ఆగత, శృణుతా మఉ ఇమ ఌ (గ్వం) హవమ్।**
**ఏదం బర్హిర్నిషదత॥ ఓం విశ్వేదేవాః శృణుతేమ ఌ (గ్వం)**
**హవం మే, యే అన్తరిక్షే యఉ ఉప ద్యవిష్ఠ। యే అగ్ని జిహ్వా**
**ఉత వా యజత్రా, ఆసద్యాస్మిన్బర్హిషి మాదయధ్వమ్।** - 7.34.33.53
**ఓం పితృభ్యోనమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।**
**(షోడశోపచార పూజ చేయవలయును)**

## ॥ తర్పణ ॥

**దిశ-ప్రేరణ :** ఆవాహన, పూజ నమస్కారం తరువాత తర్పణ ఇవ్వాలి. జలంలోపాలు, జొన్నలు, బియ్యం, చందనం కలిపి తర్పణ ఇవ్వాలి. అందుబాటులో వుంటే గంగాజలం కలపాలి.

తృప్తి కోసం తర్పణ ఇస్తాము. స్వర్గస్థ ఆత్మలు తృప్తి చెందడానికి ఏ పదార్థాలు, ఆహారము, దుస్తులు మొదలయిన వస్తువులు అవసరం లేదు. స్థూల శరీరం కోసమే భౌతిక వస్తువుల అవసరం వుంటుంది. మరణించిన తరువాత స్థూల శరీరం సమాప్తమై సూక్ష్మ శరీరం మాత్రమే వుంటుంది. సూక్ష్మ శరీరానికి ఆకలి దప్పులు, వేడి, చల్లదనం లాంటి అవసరాలుండవు. రక్త మాంసాలు నిండిన ఈ శరీరానికి ఉపయోగపడే ఆహారపదార్థాలు, వస్తువులతో తృప్తి చెందదు. సూక్ష్మ శరీరంలో విచారణ, చేతన మరియు వస్తువులతో తృప్తి చెందదు. సూక్ష్మ శరీరంలో విచారణ, చేతన మరియు భావనలకు ప్రాధాన్యత వుంటుంది. కనుక దానిలో ఉత్కృష్ట భావనలతో నిండిన అంతఃకరణము మరియు వాతావరణమే శాంతి దాయకము.

ఈ దృశ్య జగత్తులో స్థూల శరీరధారులు ఇంద్రియ భోగాలు, కామకోరికలు, ఆకాంక్షలు, అహంకారం మొదలయిన వాటిని తీర్చుకోవడం ద్వారా తృప్తి చెందుతారు. అదే విధంగా పితరుల సూక్ష్మశరీరాలు శుభకర్మలతో ఉత్పన్నమయ్యే సుగంధిత రసాస్వాదన చేస్తూ తృప్తిని అనుభవిస్తాయి. శ్రద్ధయే వారి ప్రసన్నతకు కావలసిన తమ అశాంతిని తొలగించుకొని ఆనందాన్ని అనుభవిస్తారు. శ్రద్ధయే వారి ఆకలి. దానితోనే వారు తృప్తి చెందుతారు. అందువలన పితరుల ప్రసన్నత కోసం శ్రద్ధ, తర్పణ ఇవ్వడం జరుగుతుంది. ఈ క్రియా విధి విధానం ధనికులు, పేదవారు కూడ చేయదగ్గ అత్యంత సరళమైన, తక్కువ ఖర్చుతో కూడినది.

తర్పణలో ప్రధానంగా జలాన్నే ప్రయోగిస్తాము. దానిని సువాసనగా, పరిపుష్టంగా చేయడానికి జొన్నలు, నువ్వులు, బియ్యం, పాలు లాంటి రెండు మూడు మాంగళిక వస్తువులు కలుపుతారు. మంత్రోచ్చారణతోపాటు దర్భలతో యిచ్చే చిన్నపాటి జొన్నల అంజలితోనే పితరులు తృప్తి చెందుతారు. అయితే ఈ కార్యంతోపాటు అవసరమైన శ్రద్ధ, కృతజ్ఞత, సద్భావన ప్రేమల సమన్వయం తప్పక అవసరం. ఈ భావనలతో శ్రద్ధాంజలి ఇచ్చినట్లయితే తర్పణ ఉద్దేశ్యం నెరవేరుతుంది. పితరులకు అవసరమైన తృప్తి లభిస్తుంది. కాని ఈ విధమైన శ్రద్ధ తర్పణ యిచ్చేవారిలో లేకుండా ఏదో కృత్రిమంగా ఈ నీళ్ళు అటు, ఆ నీళ్ళు ఇటూ పోయడంలా చేస్తే ఎటువంటి ప్రయోజనము ఒనగూడదు. అందువలన పితృకర్మలు చేసేవారు ఈ చిన్న చిన్న క్రియాకృత్యాలతోపాటు దివంగత ఆత్మల ఉపకారాలను స్మరించుకోవాలి. వారి సద్గుణాలు, సత్కర్మల పట్ల శ్రద్ధను వ్యక్తీకరించాలి. వారి పట్ల కృతజ్ఞత మరియు గౌరవ భావనలు వుండాలి. ఈ జలాంజలి లాంటి సద్భావనలు ఎంత ప్రబలంగా వుంటే పితరులు అంత ఎక్కువగా తృప్తి చెందుతారు.

స్వర్గవాసులయిన పితరుల ఉపకారాలకు కృతజ్ఞతను వ్యక్తీకరించడం, వారు సగంలో వదలివేసిన పారివారిక మరియు సమాజిక బాధ్యతలను పూర్తి చేయడానికి సమర్థంగా పని చేయడం తమ వ్యక్తిత్వం మంగళమయ పద్ధతిలోకి మార్చడం మరణోత్తర సంస్కారం ముఖ్యప్రయోజనం. గృహశుద్ధి, సూతక నివృత్తి ఉద్దేశ్యం కూడ దీనిలో వున్నది. దేవావాహనం, యజ్ఞం మొదలయిన కార్యాలు ఈ నిమిత్తమే జరుగుతాయి.

కాని తర్పణ కేవలం ఈ పితరునికే కాక, పూర్వకాలములో జీవించి యున్న తండ్రివైపు మూడుతరాలు, తల్లివైపు మూడుతరాల పితరుల తృప్తి కోసం ఉద్దేశించబడినది. అంతేకాకుండా భూమి మీద అవతరించిన మహాపురుషుల ఆత్మలకు కూడా ఈ సందర్భంగా శ్రద్ధను వ్యక్తీకరిస్తూ తమ సద్భావనల ద్వారా తృప్తి కలిగించే ప్రయత్నం జరుగుతుంది.

తర్పణలను ఆరుభాగాలుగా విభజించడం జరుగుతుంది. 1) దేవ తర్పణ 2) ఋషి తర్పణ 3) దివ్యతర్పణ 4) దివ్యపితృతర్పణ 5) యమ తర్పణ 6) మనుష్య పితృతర్పణ. ఈ తర్పణలన్నీ క్రింది క్రమంలో చేయాలి.

## ॥ దేవ తర్పణ ॥

నిస్వార్థంగా మానవ కళ్యాణం కోసం ప్రయత్నించే ఈశ్వరుని అంశలే దేవశక్తులు. జలం, వాయువు, సూర్యుడు, అగ్ని, చంద్రుడు, విద్యుత్ మరియు అవతారాలుగా వచ్చిన ఈశ్వరుని అంశ ఆత్మలు, విద్య, బుద్ధి, శక్తి, ప్రతిభ, కరుణ, దయ, ప్రసన్నత, పవిత్రత లాంటి మంచి ప్రవృత్తులన్నీ దేవశక్తుల క్రింద వస్తాయి. ఇవి కంటికి కనిపించకపోయినా వీటి ఉపకారం అనంతమైనది. వీటి ఉపకారం లేకపోతే మనుషులు జీవించి ఉండడం అసంభవం. వాటికి కృతజ్ఞతగా దేవ తర్పణాన్ని అర్పిస్తాము.

యజమాని రెండు చేతుల వుంగరపు వేలికి పవిత్రధారణ చేయాలి. చేతిలోకి జలం, అక్షతలు తీసుకొని క్రింద మంత్రంతో దేవ ఆవాహనం చేయాలి.

**ఓం ఆగచ్ఛన్తు మహాభాగా, విశ్వదేవా మహాబలాః।**
**యే తర్పణేఽ త్ర విహితాః సావధానా భవన్తు తే।**

నీటిలో బియ్యం కలపాలి. దర్భలను తీసుకోవాలి. యజ్ఞోపవీతాన్ని మామూలు స్థితిలో (ఎడమ భుజం పై) వుంచాలి. తర్పణ సమయంలో అంజలిలో జలం నింపి అన్ని వ్రేళ్ళ అగ్రబాగాలతో అర్పించాలి. దీనిని దేవతీర్థ ముద్ర అంటారు. ప్రతి దేవశక్తికి ఒక్కొక్క అంజలి సమర్పించాలి. తూర్పువైపు తిరిగి కూర్చోని ఇవ్వాలి.

**ఓం బ్రహ్మాదయో దేవాః ఆగచ్ఛన్తు గృహ్ణన్తు ఏతాన్ జలాఞ్జలీన్।**
**ఓం బ్రహ్మా తృప్యతామ్।** **ఓం విష్ణుస్తృప్యతామ్।**

**ఓం రుద్రస్తృప్యతామ్।** **ఓం ప్రజాపతిస్తృప్యతామ్।**
**ఓం దేవాస్తృప్యతామ్।** **ఓం ఋషయస్తృప్యంతామ్।**
**ఓం పురాణాచార్యాస్తృప్యంతామ్।** **ఓం గన్ధర్వస్తృప్యంతామ్।**
**ఓం ఇతరాచార్యాస్తృప్యంతామ్।** **ఓం సంవత్సరః సావయవస్తృప్యతామ్।**
**ఓం దేవ్యస్తృప్యన్తామ్।** **ఓం అప్సరసస్తృప్యంతామ్।**
**ఓం దేవానుగాస్తృప్యన్తామ్।** **ఓం నాగాస్తృప్యన్తామ్।**
**ఓం సాగరాస్తృప్యన్తామ్।** **ఓం పర్వతాస్తృప్యన్తామ్।**
**ఓం సరితస్తృప్యన్తామ్।** **ఓం మనుష్యాస్తృప్యన్తామ్।**
**ఓం యక్షాస్తృప్యన్తామ్।** **ఓం రక్షాంసి తృప్యన్తామ్।**
**ఓం పిశాచాస్తృప్యన్తామ్।** **ఓం సుపర్ణాస్తృప్యన్తామ్।**
**ఓం భూతాని తృప్యన్తామ్।** **ఓం పశవస్తృప్యన్తామ్।**
**ఓం వనస్పతయస్తృప్యన్తామ్।** **ఓం ఓషదయస్తృప్యన్తామ్।**
**ఓం భూతగ్రామః చతుర్విధస్తృప్యన్తామ్...**

## ॥ ఋషి తర్పణ ॥

రెండవ తర్పణ ఋషుల కోసం, వ్యాస, వశిష్ఠ, యజ్ఞవల్క్య, కాత్యాయన, అత్రి. జమదగ్ని, విశ్వామిత్ర, నారద, చరక, సుశ్రుత, పాణిని, దధీచి, మొదలైన ఋషుల పట్ల శ్రద్ధను ఋషి తర్పణ ద్వారా వ్యక్తీకరిస్తాము. ఋషులను కూడా దేవతలలాగానే దేవతీర్థంతో ఒక్కొక్క అంజలి సమర్పించాలి.

**ఓం మరీచ్యాది దశఋషయః ఆగచ్ఛన్తు గృహణన్తు ఏతాన్‌జలాఞ్జలన్।**

**ఓం మరీచి స్తృప్యన్తామ్।** **ఓం అత్రిస్తృప్యన్తామ్।**
**ఓం అంగిరాః తృప్యతామ్।** **ఓం పులస్త్యస్తృప్యతామ్।**
**ఓం పులహస్తృప్యతామ్।** **ఓం క్రతుస్తృప్యతామ్।**
**ఓం వసిష్ఠస్తృప్యతామ్।** **ఓం ప్రచేతాస్తృప్యతామ్।**
**ఓం భృగుస్తృప్యతామ్।** **ఓం నారదస్తృప్యతామ్।**

## ॥ దివ్య మనుష్య తర్పణ ॥

మూడవ తర్పణ దివ్యమానవుల కోసం జీవితాన్ని పూర్తిగా లోక కల్యాణం కోసం అర్పించకపోయినా తమ స్వజనులను పోషించుకుంటూనే లోక కల్యాణం కోసం అత్యధికంగా త్యాగం. బలిదానం చేసినవారే దేవ మానవులు. రాజాహరిశ్చంద్ర, రంతీ దేవుడు, శిబి, జనకుడు, పాండవులు, శివాజీ, ప్రతాపరుద్రుడు, తిలక్ లాంటి మహాపురుషులు ఈ కోవలోకి వస్తారు. ఉత్తర దిక్కువైపు తిరిగి కూర్చోని దివ్య మానవులకు తర్పణ ఇవ్వాలి. జలంతో జొన్నలు కలపాలి. యజ్ఞోపవీతాన్ని కంఠంలో మాలగా ధరించాలి. దర్భల మధ్యభాగంలో జలాన్ని ఇవ్వాలి. అంజలిలో జలాన్ని నింపి చిటెకెన వేలి మూలం మీదగా జలాన్ని వదలాలి. దీనిని ప్రాజాప్రత్య తీర్థ ముద్ర అంటారు. ప్రతి సంభోధనతోపాటు రెండుసార్లు అంజలి ఇవ్వాలి.

**ఓం సనకాదయః దివ్యమానతాః**
**ఆగచ్ఛన్తు గృహణన్తు ఏతాన్ జలాఞ్జలీన్।**

**ఓం సనకస్తృప్యతామ్॥2॥** **ఓం సనందనస్తృప్యతామ్ ॥2॥**
**ఓం సనాతనస్తృష్యతామ్॥2॥** **ఓం కపిలస్తృప్యతామ్॥2॥**
**ఓం ఆసురి స్తృప్యతామ్ ॥2॥** **ఓం వోఢుస్తృష్యతామ్॥2॥**
**ఓం పఞ్చశిఖస్తృప్యతామ్॥2॥**

## ॥ దివ్య పితృతర్పణ ॥

నాల్గవ తర్పణ దివ్య పితరుల కోసం. లోకసేవ, తపస్సు చేయకపోయినా తమ చరిత్రను ఆదర్శవంతంగా మలచుకొని, అనుకరణ, ఆచారాలు మరియు ప్రతిష్ఠల సంపదను ముందు తరాలవారికి వదలి వెళ్ళిన వారు కూడ మానవులకు వందనీయులే. వారికి కూడ ఋషులు, దివ్య మానవుల తరహాలో శ్రద్ధాపూర్వకంగా తర్పణ ఇవ్వాలి.

దక్షిణాముఖంగా కూర్చొవాలి. ఎడమ మోకాలు మడిచి కూర్చోవాలి. యజ్ఞోపవీతాన్ని కుడిభుజంపై ధారణ చేసి (సామాన్య స్థితికి వ్యతిరేకంగా) దర్భను రెండు పొరలుగా పట్టుకోవాలి. నీటిలో నువ్వులు కలపాలి. అంజలిలో నీళ్ళు తీసుకొని కుడిచేతి బొటనవేలి మీదుగా నీరు విడవాలి. దీనిని పితృతీర్థ ముద్ర అంటారు.

**ఓం కవ్యవాడాదయో దివ్యపితరః ఆగచ్ఛన్తు గృహాణస్తుఏతాన్ జలాఞ్జలీన్। ఓం కవ్యవాడనలస్తృ ప్యతామ్, ఇదం సతిలం జలం (గంగాజలంవా) తస్మై స్వధా నమః॥3॥ ఓం సోమస్తృప్యతామ్ ఇదం సతిలం జలం (గంగా జలంవా) తస్మై స్వధా నమః॥3॥ ఓం యమస్తృప్యతామ్ ఇదం సతిలం జలం (గంగాజలంవా) తస్మై స్వధా నమః॥3॥ ఓం ఆర్యమా తృప్యతామ్ ఇదం సతిలం జలం (గంగాజలం వా) తస్మై స్వధానమః॥3॥ ఓం అగ్నిష్వాత్తాః పితరస్తృప్యన్తామ్॥3॥ ఇదం సతిలం జలం (గంగాజలం వా) తేభ్యఃస్వధానమః॥3॥ ఓం సోమపాఃపితరస్తృప్యన్తామ్ ఇదం సతిలం జలం (గంగాజలం వా) తేభ్యః స్వధా నమః॥3॥ ఓం బర్హిషదః పితరస్తృప్యన్తామ్ ఇదం సతిలం జలం (గంగా జలం వా) తేభ్యః స్వధా నమః॥3॥**

## ॥ యమ తర్పణం ॥

నియంత్రణ కర్తా శక్తులను యమ అంటారు. జనన మరణ వ్యవస్థను చూసేశక్తిని యముడు అంటారు. మృత్యువును స్మరించుకుంటూ వుండాలి. మరణ సమయంలో పశ్చాత్తాప పడకూడదు. దీనిని దృష్టిలో వుంచుకొని అందుకు అనుగుణంగా గతవిధులను నిర్ధారించుకుంటే యముణ్ణి ప్రసన్నం చేసుకునే విధంగా తర్పణ ఇస్తున్నట్లు భావించవచ్చు. రాజ్య శాసనాన్ని కూడ యమ అనవచ్చు. తమ శాసనాలను బలపర్చుకొని, ఆరోగ్యంగా తయారు చేసుకోవడానికి ప్రతి నాగరికుడు ఆచరించే కర్తవ్య పాలన స్మరణం కూడ యమ తర్పణ ద్వారా జరుగుతుంది. ఇంద్రియ నిగ్రహం కలవారిని, చెడు మార్గంలో వెళ్ళడాన్ని అడ్డుకునే వివేకాన్ని కూడ యమ అనవచ్చు. ఈ వివేకాన్ని అభివృద్ధి పరచుకుంటూ ముందుకు సాగడం వివేకవంతుల కర్తవ్యం. ఈ కర్తవ్యాల స్మృతి యమ తర్పణ ద్వారా జరుగుతుంది. దివ్య పితృతర్పణం లాగే పితృతీర్థంతో మూడు మూడు తర్పణాలను యములకు కూడ ఇవ్వాలి.

**ఓం యమాదిచతుర్దశదేవాః**

**ఆగచ్ఛన్తు గృహాణన్తు ఏతాన్ జలాఞ్జలీన్।**

**ఓం యమాయ నమః॥3॥ ఓం ధర్మరాజాయ నమః॥3॥**

**ఓం మృత్యవే నమః॥3॥** **ఓం అన్తకాయ నమః॥3॥**

**ఓం వైవస్వతాయ నమః॥3॥** **ఓం కాలాయ నమః॥3॥**

**ఓం సర్వభూతక్షయాయ నమః॥3॥**

**ఓం ఔదుత్బరాయ నమః॥3॥**

**ఓం దధ్నాయ నమః॥3॥** **ఓం నీలాయ నమః॥3॥**

**ఓం పరమేష్ఠినే నమః॥3॥** **ఓం వృకోదరాయ నమః॥3॥**

**ఓం చిత్రాయ నమః॥3॥** **ఓం చిద్రగుప్తాయ నమః॥3॥**

**తరువాత క్రింద మంత్రాలతో యమదేవతకు నమస్కరించాలి.**

**ఓం యమాయ ధర్మరాజాయ, మృత్యవే చాన్తకాయ చ।**
**వైవస్వతాయ కాలాయ, సర్వభూత క్షయాయ చ।**
**ఔదుమ్బరాయ దధ్నాయ, నీలాయ పరమేష్ఠినే।**
**వృకోదరాయ చిత్రాయ, చిత్రగుప్తాయ వై నమః॥**

## ॥ మనుష్య పితృతర్పణ ॥

దీని తరువాత కుటుంబానికి సంబంధించి స్త్రీ, పురుషుల క్రమం వస్తుంది. 1) తండ్రి, తాత, ముత్తాత, నాయనమ్మ, జేజమ్మ (ముత్తాత భార్య) 2) తాత (తల్లి తండ్రి, తల్లి తాత, ముత్తాత, అమ్మమ్మ, అమ్మమ్మ తల్లి, ఆమె తల్లి 3) భార్య, కుమారులు, కుమార్తెలు, పెదనాన్న, పెద్దమ్మ, మేనమామ, మేనత్త, చిన్న (తల్లి సోదరి) అక్క చెల్లెళ్ళు, అత్త, మామ, గురువు, గురుపత్ని, శిష్యులు, మిత్రులు మొదలైనవారు. ఈ మూడు వంశాల వారికి తర్పణ ఇవ్వాలి. ముందు స్వగోత్రతర్పణ.

**......గోత్రోత్పన్నాః అస్మత్ పితరః ఆగచ్ఛన్తు గృహాణన్తు ఏతాన్ జలాఞ్జలీన్। అస్మత్పితా** (తండ్రి పేరు) **అముకశర్మ అముకస** (గోత్రం నామం) **....... వసూరూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥ అస్మత్పితామహః .......** (తాత) **......... గోత్రో రుద్రరూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మైస్వధా నమః॥3॥ అస్మత్పపితామహః......** (ముత్తాత)**...... గోత్రో ఆదిత్యరూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥ అస్మన్మాతా...**(తల్లి)**... సగోత్రా గాయత్రీ రూపా తృప్యతామ్ ఇదం సతిలం**

**జలం తస్యై స్వధా నమః॥3॥ అస్మత్పితామహీ** (నానమ్మ).... **సగోత్రా సావిత్రీ రూపా తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్యైస్వధా నమః॥3॥ అస్మత్ప్రపితామహి....**(నానమ్మ తల్లి)... **సగోత్రా లక్ష్మీరూపా తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్యైస్వధా నమః॥ అస్మత్సాపత్నమాతా ....**(సవతి తల్లి) ...... **గోత్రా వసురూపా తృప్యతామ్ ఇదం సతిలంజలం తస్యై స్వధా నమః ॥3॥**

## ॥ ద్వితీయ గోత్ర తర్పణం ॥

తరువాత ద్వితీయ గోత్రం మాతామహుడు (తల్లి తండ్రి) మొదలయిన వారికి తర్పణ ఇవ్వాలి. ఇక్కడ కూడ పై విధంగానే క్రింది వాక్యాలను మూడుసార్లు చదివి నువ్వులతో జలాన్ని మూడు అంజలులు పితృతీర్థ ముద్రతో ఇవ్వాలి.

**అస్మన్మాతామహః** (తాత)............(పేరు)........... **స గోత్రో వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః ॥3॥**

**అస్మత్ప్రమాతామహః** (ముత్తాత)...(పేరు)..... **సగోత్రో.... రుద్రరూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మద్ వృద్ధప్రమాతామహః** (ముత్తాత తండ్రి).......(పేరు).... **సగోత్రో.... అదిత్య రూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధానమః॥3॥**

**అస్మన్మాతామహి** (అమ్మమ్మ).......(పేరు)....... **సగోత్రా...... రుద్రరూపా తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్యై స్వధా నమః॥3॥**

**అస్మద్వృద్ధప్రమాతామహీ** (అమ్మమ్మకు అమ్మమ్మ)........(పేరు)........... **సగోత్రా ఆదిత్యరూపా తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్యై స్వధా నమః॥3॥**

## ॥ ఇతర తర్పణం ॥

ఎవరికి అవసరమో వారికే తర్పణం ఇవ్వాలి.

**అస్మత్పత్నీ....**(పేరు).... **దేవీ దా... సగోత్రా... వసురూపా తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్యై స్వధా నమః॥3॥**

**అస్మత్సుతః ...**(కుమారుడు)......(పేరు).... **సగోత్రో...... వసురూపస్తృప్యతామ్**

**ఇదం సతిలం జలం తస్మై స్వదా నమః॥3॥**

**అస్మత్కన్యా** .....(కుమార్తె).......(పేరు)... **దేవీదా.... సగోత్రా.... వసురూపా తృప్యతామ్ ఇదం సతిలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్ పితృభ్యః**.....(పెదనాన్న, బాబాయి)...... (పేరు).... **సగోత్రో.... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మన్మాతులః** .......(మేనమామ)...... (పేరు).... **సగోత్రో.... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మద్ భ్రాతా** .......(సోదరుడు)...... (పేరు).... **సగోత్రో.... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్సాపత్నభ్రాతా**.......(సవతి సోదరుడు)...... (పేరు).... **సగోత్రో.... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్పితృభగినీ**.......(మేనత్త)......**దేవిదా.... సగోత్రో.... వసురూపతృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మన్మాతృభగీనీ** .......(పిన్ని)...... (పేరు)....**దేవిదా... సగోత్రో.... వసురూపా తృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మదాత్మభగినీ** .......(సోదరి)...... (పేరు)....**దేవిదా... సగోత్రో.... వసురూపతృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్సాపత్నభగినీ**.......(సవతి సోదరి)...... (పేరు)....**దేవిదా... సగోత్రో.... వసురూపతృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్ శ్వశురః** .......(మామగారు)...... (పేరు)...... **సగోత్రో.... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్శ్వశురపత్నీ** ......(అత్తగారు)...... (పేరు)....**దేవిదా... సగోత్రో.... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మద్ గురుః**....(పేరు).. **సగోత్రో..... వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మద్ ఆచార్యపత్నీ** (గురుపత్ని).....(పేరు).... **దేవిదా... సగోత్రా వస్తురూపా తృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్ శిష్యః**....(పేరు).. **సగోత్రో.. వసురూపస్తృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్సఖా**.....(పేరు).... **సగోత్రో వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మద్ ఆప్త పురుషః** (గౌరవనీయ పురుషులు)....(పేరు)... **సగోత్రో వసురూపస్తృప్యతాం ఇదం సతిలం జలం తస్మై స్వధా నమః॥3॥**

**అస్మత్ పతిః**...(పేరు)...**సగోత్రో వసురూపస్తృప్యతామ్ ఇదం సతిలం జలం తస్మై స్వధానమః॥3॥**

కింద్రి మంత్రంతో పై విధంగానే ప్రాణి మాత్రుల తృప్తి కోసం జలం వదలాలి.

**ఓం దేవాసురాస్తథా యక్షా, నాగా గన్ధర్వరాక్షసాః।**
**పిశాచా గుహ్యకాః సిద్ధాః, కూష్మాణ్డాస్తరవఃఖగాః॥**
**జలేచరా భూనిలయా, వాయ్వాధారశ్చ జన్తవః॥**
**ప్రీతిమేతే ప్రయాన్త్వాశు, మద్దత్తేనామ్బునాఖిలాః॥**
**నరకేషు సమస్తేషు, యాతనాసు చ యే స్థితాః।**
**తేషామాప్యాయనాయైతద్, దీయతే సలిలం మయా॥**
**యేఽబాన్ధవాఽ బాన్ధవా వాయేఽ న్యజన్మని బాన్ధవాః।**
**తే సర్వే తృప్తిమాయాన్తు, యే చాస్మత్తోయకాంక్షిణః॥**
**ఆబ్రహ్మస్తమ్బపర్యంతం, దేవర్షిపితృమానవాః।**
**తృప్యన్తు పితరః సర్వే, మాతృమాతామహాదయః।**
**అతీతకులకోటినాం, సప్తద్వీపనివాసినామ్।**
**ఆబ్రహ్మభువనాల్లోకాద్, ఇదమస్తు తిలోదకమ్।**
**యేఽ బాన్ధవా బాన్ధవా వా, యేఽ న్యజన్మని బాన్ధవాః।**
**తే సర్వే తృప్తిమాయాన్తు, మయా దత్తేన వారిణా।**

## ॥ వస్త్ర నిష్పీడన ॥

శుద్ధ వస్త్రాన్ని నీటిలో తడిపి, బయటకు తెచ్చి మంత్రం చదువుతూ అపసవ్య భావనతో ఎడమ భాగంలో భూమి మీద పిండాలి. (వార్షిక శ్రాద్ధ కర్మలో వస్త్రనిష్పీడనం అవసరం లేదు)

**ఓం యే కే చాస్మత్కులే జాతా, అపుత్రా గోత్రిణో మృతాః।**
**తే గృహణన్తు మయా దత్తం, వస్త్రనిష్పీడనోదకమ్।**

## ॥ భీష్మ తర్పణ ॥

చివరిలో భీష్మ తర్పణం ఇవ్వాలి. ఉన్నతమైన ఉద్దేశ్యాల కోసం తన వంశ వృద్ధిని సైతం నిలిపివేసిన పరమార్థ పరాయణులు, భీష్ముడు వారి ప్రతినిధిగా భావించబడుతున్నారు. అలాంటి అన్నిశ్రేష్ఠమైన ఆత్మలకు జలదానం ఇవ్వాలి.

**ఓం వైయాఘ్రపదగోత్రాయ, సాంకృతిప్రవరాయ చ।**
**గంగాపుత్రాయ భీష్మాయ, ప్రదాస్యేఽ హం తిలోదకమ్।**
**అపుత్రాయ దదామ్యేతత్, సలిలం భీష్మ వర్మణే॥**

## ॥ దేవార్ఘ్య దానం ॥

భీష్మ తర్పణం అయిన తరువాత సవ్యంగా తూర్పు వైపు తిరిగి కూర్చోవాలి. క్రింద మంత్రాలతో దేవార్ఘ్య దానం ఇవ్వాలి. అంజలిలో జలం నింపి ప్రతి మంత్రం తోటి జలధారను వ్రేళ్ళ అగ్రభాగంతో వదలి, నమస్కరించాలి. భావాత్మక శ్రద్ధను ఈ అపరిమిత శక్తులలో హోమం చేస్తూ ఆంతరిక వికాస వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు భావన చేయాలి. ప్రథమ అర్ఘ్యం సృష్టి నిర్మాత బ్రహ్మకు

**ఓం బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్, విసీమతః సురుచో**
**వేనఽ ఆవః। స బుధ్న్యాఽ ఉపమాఽ అస్య విష్ఠాః, సతశ్చ**
**యోనిమసతశ్చ వివః॥ ఓం బ్రహ్మణే నమః॥** - 13.3

రెండవ అర్ఘ్యం పోషణకర్త విష్ణువుకు

**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిదధే పదమ్।**
**సమూఢమస్య పా ౘ (గ్వం) సురే స్వాహా। ఓం విష్ణవే నమః।** - 5.15

మూడవ అర్ఘ్యం అనుశాసనం పరివర్తనాల నియంత శివునికి

**ఓం నమస్తే రుద్ర మన్యవఉ , ఉతో తఉ ఇషవే నమః।**
**బహూభ్యాముత తే నమః ఓం రుద్రాయ నమః॥** - 16.1

నాల్గవ అర్ఘ్యం భూమండలం చేతనా కేంద్రం సవితా దేవత సూర్యునికి

**ఓం తత్సవితుర్వేరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియో యో**
**నః ప్రచోదయాత్। ఓం సవిత్రే నమః॥** - 3.35

అయిదవ అర్ఘ్యం ప్రకృతిని సమతుల్యంగా వుంచే దేవ మిత్రులకు

**ఓం మిత్రస్య చర్షణీధృతో ఓ దేవస్య సానసి। ద్యుమ్నం**
**చిత్రశ్రవస్తమమ్॥ ఓం మిత్రాయ నమః॥** - 11.62

అరవ అర్ఘ్యం తర్పణకు మాధ్యమంగా వుండే వరుణదేవునికి

**ఓం ఇమం మే వరుణ శ్రుధీ, హవమద్యా చ మృడ్య।**
**త్వామనస్యురాచకే। ఓం వరుణాయ నమః।** - 21.1

## ॥ నమస్కారం ॥

ఇప్పుడు లేచి నిలబడి తూర్పువైపు నుండి దిగ్దేవతలకు వరుసగా నిర్దిష్ట దిక్కులలో నమస్కారం చేయాలి.

**'ఓం ఇన్ద్రాయ నమః' ప్రాచ్యై। 'ఓం అగ్నయే నమః' ఆగ్నేయ్యై।**
**'ఓం యమాయ నమః' దక్షిణాయై ॥ 'ఓం నిఋతయే నమః' నైఋత్యై।**
**'ఓం వరుణాయ నమః' పశ్చిమాయై॥ 'ఓం వాయమే నమః' వాయవ్యై ॥**
**'ఓం సోమాయ నమః' ఉదీచ్యై ॥ 'ఓం ఈశాన్యాయ నమః' ఐశాన్యై ॥**
**'ఓం బ్రహ్మణే నమః' ఊర్ధ్వాయై ॥ 'ఓం అనన్తాయ నమః' అధరాయై॥**

దీని తరువాత జలంలో నమస్కారం చెయ్యాలి.

**ఓం బ్రహ్మణే నమః। ఓం అగ్నయే నమః। ఓం పృథ్వివ్యై నమః।**
**ఓం ఓషధిభ్యో నమః। ఓం వాచే నమః। ఓం వాచస్పతయే నమః।**
**ఓం మహద్భ్యో నమః। ఓం విష్ణవే నమః। ఓం అద్భ్యో నమః।**
**ఓం అపాంపతయే నమః। ఓం వరుణాయ నమః।**

## ॥ సూర్యోపస్థానము ॥

తలను, చేతులను తడపాలి. సూర్యుని వైపు తిరిగి అరచేతులు భుజాల మీదుగా సూర్యుని వైపు చూపాలి. సూర్యనారాయణుని ధ్యానిస్తూ మంత్ర పఠనం చేయాలి. చివరిలో నమస్కరించి తలమీద, ముఖం మీద చేత్తో తడుముకోవాలి.

**ఓం అదృశ్రమస్య కేతవో, విరశ్మయో జనాం౨ అను। భ్రాజన్తో అగ్నయో యథా। ఉపయామగృహీతో౨సి, సూర్యాయ త్వా భ్రాజాయైష తే, యోనిః సూర్యాయ త్వా భ్రాజాయ। సూర్య భ్రాజిష్ఠ భ్రాజిష్ఠస్త్వం, దేవేష్వషి భ్రాజిష్ఠో౨ హం మనుష్యేషు భూయాసమ్॥ - 8.40**

## ॥ ముఖమార్జన స్వతర్పణ ॥

మంత్రంతోపాటు యజమాని ముఖం కడుక్కొని ఆచమనం చేయాలి. నా శరీరంలోవున్న జీవాత్మ తృప్తి కోసం కూడ ప్రయత్నిస్తాను అని భావన చేయాలి.

**ఓం సంవర్చసా పయసా సన్తనూభిః, అగన్మహి మనసా స ౘ (గ్వం) శివేన। త్వష్టా సుదత్రో విదధాతు రాయః అనుమారుష్టు ౨ తన్వో యద్విలిష్టమ్। - 2.24**

తర్పణం తరువాత పంచ యజ్ఞం కార్యక్రమం ప్రారంభించాలి.

## ॥ బ్రహ్మ యజ్ఞము ॥

బ్రహ్మయజ్ఞములో గాయత్రీ వినియోగం వుంటుంది. మరణోత్తర సంస్కారం సందర్భముగా వచ్చిన కుటుంబ సభ్యులు, మిత్రులు అందరూ ఒకేచోట కూర్చోవాలి. మృతాత్మ యొక్క స్నేహాన్ని, ఉపకారాలను స్మరించుకోవాలి. మృతుని ఆత్మకు శాంతి మరియు సద్గతి ప్రాప్తించాలని ఆకాంక్షిస్తూ భావనాపూర్వకంగా అందరూ అయిదు

నిమిషాలు గాయత్రీమంత్ర మానసిక జపం చేయాలి. చివరలో ఈ జప పుణ్యాన్ని మృతాత్మ కల్యాణార్థం అర్పిస్తున్నట్లు భావన చేయాలి. వీలయితే లఘు అనుష్ఠానం చేయవచ్చు. బ్రహ్మయజ్ఞాన్ని ఆ అనుష్ఠాన పూర్ణాహుతిగా భావించాలి. సంకల్పం చెప్పాలి.

**.....నామాహం......... నామ్నః ప్రేతత్వనివృత్తి ద్వారా బ్రహ్మలోకావాప్తయే..... పరిమాణం గాయత్రీ మహామంత్రానుష్ఠాన పుణ్యం శ్రద్ధాపూర్వకం అహం సమర్పయిష్యే।**

## ॥ దేవ యజ్ఞము ॥

దేవ యజ్ఞములో దేవ వృత్తుల పోషణ జరుగుతుంది. దుష్ప్రవృత్తులను త్యజించి, సత్ప్రవృత్తులను అభ్యసించడంతో దేవశక్తులు సంతోషిస్తాయి. దేవవృత్తులు బలోపేతమవుతాయి. శ్రాద్ధ సమయంలో సంస్కారం చేసే ప్రముఖ వ్యక్తితోపాటు హాజరైన వారందరూ ఈ యజ్ఞములో సాధ్యమైనంతవరకు పాల్గొనాలి. తమ స్వభావంలో వున్న దుష్ప్రవృత్తులను పూర్తిగా గాని లేదా కొంత కాలం వరకు గాని వదలివేసి, పరమార్థ పూర్వకమైన గతివిధులను పాటించే సంకల్పాన్ని చేయించాలి. ఆ పుణ్యాన్ని మృతాత్మ హితం కోసం అర్పించాలి. సంకల్పం.

**..............నామాహం..............నామ్య కమృతాత్మనః దేవగతి ప్రదానార్థం... దినాని యావత్ మాసపర్యన్తం-వర్షపర్యన్తం...... దుష్ప్రవృత్య ఉన్మూలనైః .... సత్ప్రవృత్తి సంధారణౌః జాయమానం పుణ్యం మృతాత్మనః సముత్కర్షణాయ శ్రద్ధాపూర్వకం అహం సమర్పయిష్యే।**

## ॥ పితృ యజ్ఞం ॥

పితృయజ్ఞం అంతర్గతంగా ఈ యజ్ఞకృత్యం జరుగుతుంది. ఏ విధంగా తర్పణలో జలం ద్వారా మన శ్రద్ధను వ్యక్తీకరించామో అదే విధంగా హవిష్యాన్నం ద్వారా శ్రద్ధను వ్యక్తీకరించాలి. మరణోత్తర సంస్కారంలో 12 పిండాలను ప్రదానం చేయాలి. జొన్న లేదా గోధుమ పిండిలో నువ్వులు, తేనె, నెయ్యి, పాలు కలిపి సుమారు 50 గ్రాముల గోధుమ పిండిని తయారు చేసి ఒక విస్తరిలో వుంచాలి. సంకల్పం తరువాత పిండాలను వుంచడానికి మరో విస్తరిని దగ్గర పెట్టుకోవాలి.

ఆరు తర్పణాలు ఎవరెవరికి అర్పించబడ్డాయో వారిలోని ప్రతి ఒక్కరికి ఒక్కొక్క పిండం అర్పించాలి. ఏడవ పిండం మృతాత్మకోసం, మిగిలిన అయిదు పిండాలు ఈ జన్మలోగాని మరే ఇతర జన్మకు చెందిన బంధువులకు, కులము, వంశం వారందరికోసం అయిదు పిండాలు సమర్పించాలి. ఈ 12 పిండాలను పక్షులకుగాని, ఆవులకుగాని అనుకూలంగా వుండేచోట పెట్టాలి. చేపలకు కూడ పెట్టవచ్చు. పిండం పెట్టడానికి దర్భలను పరుస్తూ ఈ క్రింది మంత్రాన్ని చెప్పాలి.

**ఓం కుశోఽసి కుశ పుత్రోఽసి, బ్రహ్మణా నిర్మితఃపురా।**
**త్వయ్యర్చితేఽర్చితః సోఽస్తు, యస్యాహం నామ కీర్తయే॥**

## ॥ పిండ సమర్పణ ప్రార్థనా ॥

పిండాలు తయారు చేసి సిద్ధంగా వుంచుకోవాలి. చేతులు జోడించి పిండ సమర్పణ భావనతో క్రింది మంత్రాన్ని చెప్పాలి.

**ఓం ఆబ్రహమణో యే పితృవంశజాతా, మాతుస్తథా**
**వంశభవా మదీయాః। వంశద్వయే యే మమ దాసభూతా**
**భృత్యాస్తథైవాశ్రిత సేవకాశ్చ। మిత్రాణి శిష్యాః పశవశ్చ వృక్షాః**
**దృష్టాశ్చ స్పృష్టాశ్చ కృతోపకారాః। జన్మాంతరే యే మమ**
**సుంగతాశ్చ, తేషాం స్వధా పిణ్డమహం దదామి॥**

## ॥ పిండదానము ॥

పిండాన్ని కుడిచేతిలోకి తీసుకోవాలి. మంత్రంతోపాటు పితృతీర్థ ముద్రతో ఏ విస్తరి లేదా పళ్ళెములో పెట్టాలో ఆ వరుస క్రమములో స్థాపించాలి.

**1. మొదటి పిండం దేవతలకు**

**ఓం ఉదీరతామవరఉత్పరాస, ఉ ఉన్మధ్యమాః పితరః సోమ్యాసః।**
**ఆసుం యఽ ఈయురవృకా ఋతజ్ఞాఃతే నోఽ వన్తు పితరో హవేషు।**

**- 19.49**

2. రెండవ పిండం ఋషులకోసం

**ఓం అంగిరసో నః పితరో నవగ్వా, అథర్వాణో భృగవః సోమ్యాసః।**
**తేషాం వయ ౕ (గ్వం) సుమతౌ యజ్ఞియానామపి భద్రే సౌమనసే స్యామ॥**

-19.50

3. మూడవ పిండం దివ్య మానవుల కోసం

**ఓం ఆయన్తు నః పితరః సోమ్యాసః అగ్నిష్వాత్తాః**
**పథిభిర్దేవయానైః। అస్మిన్యజ్ఞే స్వధయా మదన్తః**
**అధిబ్రువన్తు తేఽ వన్త్వస్మాన్।** - 19.58

4. నాల్గవ పిండం దివ్యపితరులకు

**ఓం ఊర్జం వహన్తీరమృతం ఘృతం, పయః కీలాలం పరిస్రుతమ్।**
**స్వధాస్థ తర్పయత పితృన్।** - 2.34

5. అయిదవ పిండం యమునికి

**ఓం పితృభ్యః స్వధాయిభ్యః స్వధా ననమః పితామహేభ్యః**
**స్వధాయిభ్యః స్వధా నమః, ప్రపితామహేభ్యః స్వధాయిభ్యః**
**స్వధా నమః అక్షన్పితరోఽ మీ మదన్త పితరోఽ తీతృపన్త**
**పితరః పితరః శుద్ధత్వమ్॥** - 19.36

6. ఆరవ పిండం మనుష్య పితరులకు

**ఓం యే చేహ పితరో యే చనేహ, యాంశ్చ విద్మ యాం**
**ఉ చ న ప్రవిద్మత్థ్వ త్వం వేత్థ యతి తే జాతవేదః**
**స్వధాభిర్య జ్ఞ ౕ (గ్వం) సుకృతం జుషస్వ॥ -19.67**

7. ఏడవ పిండం మృతాత్మకు

**ఓం నమో వః పితరో రసాయ, నమో వః పితరః**
**శోషాయ, నమో వః పితరో జీవాయ, నమో వః పితరః**
**స్వధాయై, నమో వః పితరో ఘోరాయ, నమో వః పితరో**
**మన్యవే, నమో వః పితరః పితరో, నమో వో గృహాన్నః**
**పితరో, దత్త సతో వఃపితరో దేష్మై తద్వః పితరో వాస ఉ ఆధత్త। - 2.32**

8. ఎనిమిదవ పిండం సంతాన హీనులకి
**ఓం పితృవంశే మృతా యే చ, మాతృవంశే తథైవ చ।**
**గురుస్వసురబంధూనాం, యే చాన్యే బాన్ధవాః స్మృతాః।**
**యే మే కులే లుప్తపిణ్డా పుత్రదార వివర్జితాః।**
**తేషాం పిణ్డో మయా దత్తో, హ్యక్ష్య ముపతిష్ఠతు॥**

9. తొమ్మిదవ పిండం (ఉచ్ఛిన్న) కులవంశజులకు
**ఓం ఉచ్ఛిన్నకులవంశానాం, యేషాం దాతా కులే నహి।**
**ధర్మ పిణ్డో మయా దత్తో, హ్యక్షయ్య ముపతిష్ఠతు॥**

10. పదవ పిండం గర్భస్రావంతో మరణించేవారికి
**ఓం విరూపా ఆమగర్భాశ్చ, జ్ఞాతాజ్ఞాతాః కులే మమ।**
**తేషాం పిణ్డో మయా దత్తో, హ్యక్షయ్యముపతిష్ఠతు॥**

11. పదకొండవ పిండం అగ్నిలో దగ్ధమైన వారికి
**ఓం అగ్నిదగ్ధాశ్చ యే జీవా, యే ప్రదగ్ధాః కులే మమ**
**భూమౌదత్తేన తృప్యన్తు, ధర్మపిణ్డం దదామ్యహమ్॥**

12. పన్నెండవ పిండం ఈ జన్మ లేదా ఇతర జన్మలలోని బంధువులకు
**ఓం యే బాన్ధవా ఽ బాన్ధవా వా, యే ఽ న్య జన్మని బాన్ధవాః।**
**తేషాం పిణ్డోమయా దత్తో, హ్యక్ష్యయ్య ముపతిష్టతు॥**

తీర్థ శ్రాద్ధంలోగాని, పితృపక్షంలోనిగాని ఒకరి కంటె ఎక్కువ మంది పితరులు శాంతి కోసం పిండాల్ని అర్పించాలంటే, క్రింది వాక్యంలో పితరుల నామ, గోత్రాలు జోడించి కావలసిన సంఖ్యలో పిండాలను దానం చేయవచ్చు.

**......గోత్రస్య అస్మద్... నమ్నో, అక్షయతృప్యర్థం ఇదం పిణ్డం తస్మైస్వధా॥**

పిండ సమర్పణ తరువాత పిండాల మీద క్రమంగా పాలు, పెరుగు, తేనె, సమర్పిస్తూ పితరుల తృప్తి కోసం ప్రార్థన చేయాలి.

1. క్రింది మంత్రాలు చదువుతూ పిండాల మీద పాలు సమర్పించాలి.

**ఓం పయః పృథివ్యాం పయఉ ఓషధీషు, పయో దివ్యన్తరిక్షే**

**పయోధాః। పయస్వతీః ప్రదిశః సన్తుమహ్యమ్। - 18.36**

పిండదాత చేత ఈ మంత్రం చెప్పించాలి.

**ఓం దుగ్ధమ్। దుగ్ధమ్। దుగ్ధమ్। తృప్యధ్వమ్। తృప్యధ్వమ్ తృప్యధ్వమ్॥**

2. క్రింద మంత్రంతో పిండాల మీద పెరుగు సమర్పించాలి.

**ఓం దధిక్రావ్ణో ఉ అకారిషం, జిష్ణోరశ్వస్య వాజినః సురభి నో**

**ముఖాకరత్ప్రణ, ఆయూ ఁ (గ్వం) షి తారిషత్ ॥ - 23.32**

పిండదాత చేత క్రింది మంత్రాన్ని చెప్పించాలి.

**ఓం దధి । దధి । దధి । తృప్యధ్వమ్। తృప్యధ్వమ్। తృప్యధ్వమ్॥**

3. క్రింది మంత్రాలతో పిండాల మీద తేనె సమర్పించాలి.

**ఓం మధువాతవ ఉ ఋతాయతే, మధు క్షరన్తి సిన్ధవః।**

**మాధ్వీర్నఃసన్త్వోషధీః। ఓం మధు నక్తముతోషసో,**

**మధుమత్పార్థివ ఁ (గ్వం) రజః। మధు ద్యౌరస్తు నః పితా।**

**ఓం మధుమాన్నో వనస్పతిర్మధుమాం౨ ఉ అస్తు సూర్యః।**

**మాధ్వీర్గావో భవన్తు నః। - 12.27...29**

పిండదాత చేత ఈ క్రింద మంత్రాన్ని చెప్పించాలి.

**ఓం మధు । మధు । మధు । తృప్యధ్వమ్। తృప్యధ్వమ్। తృప్యధ్వమ్॥**

## ॥ భూత యజ్ఞము పంచబలి ॥

భూత యజ్ఞం కోసం పంచబలి చెయ్యాలి. అనేక యోనులలో వ్యాపించి వున్న జీవ చేతన తృప్తికోసం భూత యజ్ఞం చేయబడుతుంది. వేరు వేరు విస్తళ్ళలో గాని లేదా ఒకే విస్తరిలోగాని అయిదు స్థానాలలో భోజన పదార్థాలను ఏర్పాటు చేయాలి. మినపగారెలు, పెరుగు కూడ అందులో వుండాలి. అయిదు భోజనాలు ఏర్పాటు చేయాలి. వరుస క్రమంలో మంత్రంతోపాటు ఒక్కొక్క భాగంపై అక్షతలు చల్లుతూ బలిని సమర్పించాలి.

1. గోబలి పవిత్రతకు ప్రతీకమైన గోవు కోసం

**ఓం సౌరభేయ్యః సర్వహితాః పవిత్రాః పుణ్యరాశయః।**
**ప్రతిగృహణన్తు మే గ్రాసం, గావః త్రైలోక్యమాతరః।**
**ఇదం గోభ్యః ఇదం నమః।**

2. కుక్కర్బలి కర్తవ్య నిష్ఠకు ప్రతీకమైన శునకం కోసం
**ఓం ద్వౌ శ్వానౌ శ్యామశబలౌ, వైవస్వతకులోద్భవౌ।**
**తాభ్యామన్నం ప్రదాస్యామి, స్యాతామేతావహింసకౌ॥**
**ఇదం శ్వభ్యాం ఇదం న మమ॥**

3. కాకబలి - మాలిన్యాన్ని నివారించే కాకికోసం
**ఓం ఐన్ద్రవారుణవాయవ్యా, యామ్యావై నైఋతాస్తథా।**
**వాయసాః ప్రతి గృహణన్తు, భూమౌపిణ్డం మయోజ్ఝితమ్।**
**ఇదం వాయసేభ్యః ఇదం న మమ।**

4. దేవాదిబలి - దేవత్వ సంవర్ధక శక్తులకు
**ఓం దేవాః మనుష్యాః పశవో వయాంసి, సిద్ధాః**
**సయక్షోరగదైత్యసంఘాః। ప్రేతాః పిశాచాస్తరవః సమస్తా,**
**యే చాన్నమిచ్ఛన్తి మయా ప్రదత్తమ్। ఇదం అన్నం**
**దేవాదిభ్యః ఇదం న మమ।**

5. పిపిలికాదిబలి - శ్రమనిష్ఠ మరియు సంఘశక్తికి ప్రతీకయైన చీమలకు
**ఓం పిపీలికాః కీటపతంగకాద్యాః, బుభుక్షితాః కర్మనిబన్ధబద్ధాః।**
**తేషాం హి తృప్త్యర్థమిదం మయాన్నం, తేభ్యో విసృష్టం సుఖినో**
**భవన్తు। ఇదం అన్నం పిపీలికాదిభ్యః ఇదం న మమ।**

తరువాత గోబలి గోవుకు, కుక్కలబలి కుక్కకు, కాకబలి పక్షులకు, దైవబలి కన్యకు మరియు పిపీలికాదిబలి చీమలకు మొదలైన వాటికి తినిపించాలి.

## ॥ మనుష్య యజ్ఞము శ్రాద్ధ సంకల్పము ॥

ఇందులో దానం ఇవ్వాలి. దివంగత ఆత్మ తన వారసత్వంగా వదలిన దాని నుంచి సంపాదించలేని పిల్లలకు, స్త్రీలకు కావలసినంత వరకే ఉంచుకోవాలి.

సంపాదించగలిగిన వారు దానిని స్వీకరించకూడదు. దివంగత ఆత్మ యొక్క ఇతర కృతులు చాలా వుంటాయి. వాటిని అనేక జన్మల వరకు తీర్చవలసి వుంటుంది. మరల కొత్త ఋణాన్ని వడ్డీతో సహా తీర్చే బాధ్యత నెత్తికెత్తుకోవడం ఎందుకు? అసమర్థ స్థితిలో వున్నవారు స్వీకరించడంలో న్యాయం వుంది కాని వయసులో వుండి సంపాదన వుండి వుంటే దానిని తీసుకొని పాపపు సొమ్ము తినేవారు, ఊరకనే వచ్చిన సొమ్మును తినేవారిలో మన పేరు చేర్చుకోవడం ఎందుకు?

పూర్వజులు వదలివెళ్ళిన ధనంలో కొంత భాగాన్ని శ్రద్ధాంజలిగా వారి ఆత్మకల్యాణం కోసం దానం చేయాలి. ఇదే నిజమైన శ్రాద్ధము. నీటి తర్పణ, పిండదానంతోనే సరిపోదు. అది కేవలం ప్రతీక మాత్రమే. వాస్తవిక శ్రద్ధ పూర్వజుల సంపదను వారి సద్గతి కోసమే సత్కర్మల కోసం దానంగా సమాజానికి తిరిగి ఇచ్చివేయడంలోనే వుంది. తన సంపాదనను మోహం, లోభాలకు లొనై స్వర్గీయ ఆత్మ సదుపయోగం చేసివుండకపోతే ఆ లోపాన్ని అతని వారసులు పూరించాలి.

ప్రాచీన కాలంలో బ్రాహ్మణుల వ్యక్తిత్వం ఒక సమగ్ర సంస్థకు ప్రతిరూపంగా వుండేది. వారికి ఏది ఇచ్చినా అందులో అతి తక్కువ భాగాన్ని తమ పోషణకు తీసుకొని మిగిలిన దానిని సమాజంలో సత్కార్యాలకు ఖర్చు చేసేవారు. నిరంతరం పరమార్థ ప్రయోజనాలలో లగ్నమై వుండడం వలన ఆ మాత్రం పోషణ కోసం తీసుకోవలసి వచ్చేది. ఈ రోజున అలాంటి బ్రాహ్మణులు లేరు. అందువలన వారికి బ్రహ్మ భోజ్యం కూడ పాము వెళ్ళే బాటను గ్రుడ్డిగా అనుసరించడం లాంటిదే అవుతుంది. మిత్రులు, బంధువులకు మృత్యువు సందర్భంలో భోజనాలు పెట్టడం మూర్ఖత్వం అవుతుంది. అది తినడం కూడ సిగ్గుపడాల్సిన విషయం. కనుక లజ్జాకరమైన మృతక భోజనం విషయంలో చిక్కుకోకుండా శ్రాద్ధ ధనాన్ని పరమార్థ ప్రయోజనాల కోసం వినియోగించాలి. దీనితో ప్రజలలో సద్జ్ఞానం కలగాలి. వారంతా కళ్యాణకారమైన సన్మార్గంలో సాగే ప్రేరణ పొందాలి. ఇదే నిజమైన శ్రాద్ధము.

కన్యా భోజనము, దీనులకు, వికలాంగులకు, అనాదలకు కావలసిన వస్తువులను అందజేయడం ఈ ప్రక్రియలో అత్యంత ముఖ్యమైనవి. అందుకోసము మరియు లోకహిత పరమార్థ కార్యాల కోసం ఇచ్చే ధనాన్ని శ్రాద్ధ సంకల్పంతో ప్రకటించాలి.

## ॥ సంకల్పము ॥

**నామాహం....నామకమృతాత్మనఃశాన్తి-సద్గతి - నిమిత్తం లోకోపయోగికార్యార్థం..... పరిమాణే ధనదానస్య కన్యాభోజనస్యవా శ్రద్ధాపూర్వకం సంకల్పమ్ అహం కరిష్యే॥**

సంకల్పం తరువాత క్రింది మంత్రంతో పుష్పాక్షతలు దేవవేదిక మీద సమర్పించాలి.

**ఓం ఉశన్తస్త్వా నిధీమహ్యుశన్తః సమిధీమహి। ఉశన్నుశ్యత ఉ ఆవహ పితౄన్హవిషే ఉ అత్తవే॥ ఓం దక్షిణామరోహ త్రిష్టుప్ త్వాః ఉ వతు బృహత్సామ, పంచదశస్తోమో గ్రీష్మ ఉ ఋతుః క్షత్రం ద్రవిణమ్॥** - 19.70.10.11

పంచయజ్ఞం పూర్తయిన తరువాత అగ్నిస్థాపన చేయించి గాయత్రి యజ్ఞం చేయాలి. క్రింది మంత్రంతో 3 విశేష ఆహుతులు ఇవ్వాలి.

**ఓం సూర్యపుత్రాయ విద్మహే, మహాకాలాయ ధీమహి। తన్నో యమః ప్రచోదయాత్ స్వాహా। ఇదం యమాయ ఇదం న మమ।** - య.గా

తరువాత స్విష్టకృతం పూర్ణాహుతి మొదలయిన కార్యక్రమాలు పూర్తి చేయాలి. విసర్జనకు ముందు పితరులు మరియు దేవశక్తులకు భోజ్యపదార్థాలను పళ్ళెములో సర్ది నైవేద్యం అర్పించాలి. మరల క్రమంగా క్షమా ప్రార్థన, పిణ్డ విసర్జన, పితృ విసర్జన మరియు దేవ విసర్జన చేయాలి.

## ॥ విసర్జన ॥

పిణ్డ విసర్జన - క్రింది మంత్రంతో పిండాల మీద నీళ్ళు చల్లాలి.

**ఓం దేవాగాతువిదోగాతుం, విత్త్వా గాతుమిత। మనసస్పతఉ ఇమం దేవ, యజ్ఞ ॐ (గ్వం) స్వాహా వాతే ధాః॥** - 8.21

పితృవిసర్జన - నువ్వులు చల్లుతూ పితరుల విసర్జన చేయాలి.

**ఓం యాన్తు పితృగణాః సర్వే, యతః స్థానాదుపాగతాః।**
**సర్వే తే హృష్ట మనసః, సర్వాన్ కామాన్ దదన్తుమే ।**
**యే లోకాః దానశీలానాం, యే లోకాః పుణ్యకర్మణామ్।**
**సమ్పూర్ణాన్ సర్వభోగైస్తు, తాన్ ప్రజధ్వం సుపష్కలాన్॥**
**ఇహాస్మాకం శివం శాన్తిః ఆయురారోగ్య సమ్పదః వృద్ధిః**
**సన్తానవర్గస్య, జాయతాముత్తరోత్తరా।**

దేవ విసర్జన - చివరిలో పుష్పాక్షతలు చల్లుతూ దేవ విసర్జన చేయాలి.

**ఓం యాంతు దేవగణాః సర్వే, పూజామాదాయ మామకీమ్।**
**ఇష్ట కామ సమృద్ధ్యర్థం, పునరాగమనాయ చ॥**

***

# 12. జన్మదిన సంస్కారం

మనకు నిత్యం అనేక పండుగలు, పర్వదినాలు వస్తుంటాయి. వాటిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటాము. అయితే వ్యక్తిగత దృష్టిలో మనిషికి తన జన్మదినం అన్నింటి కంటే హర్షాతిరేకమైన, గౌరవమైన, సౌభాగ్యమైన దినము అని చెప్పవచ్చును. రాముడి జన్మదినాన రామనవమి, కృష్ణుడి జన్మదినాన కృష్ణాష్టమి ఎంత గొప్పగా జరుపుకుంటామో అదే విధముగా సామాన్య వ్యక్తుల జీవితములో కూడా జన్మదినము ఏ మాత్రమే తక్కువ కాకుండా అంతే ఉత్సాహముతో జరుపుకోవచ్చు. దీనిని సరియైన రీతిలో జరుపుకుంటే మనలో నిద్రాణమై ఉన్న ఆనందము, ఉల్లాసం జాగృతమౌతాయి. బుద్ధుడు, సూరదాసు, తులసీదాసు, వాల్మీకి మొదలైన వారందరి జీవితాలు మొదట అంత బాగా వుండలేదు. కానీ ఒకానొక దినాన వారి జీవితాలలో ఎదురైన సంఘటనలు వారిని పుణ్యపురుషులుగా తీర్చి దిద్దాయి. తరువాత వారు నరుడి నుండి నారాయణులుగా మారారు. అలాగే ఈ జన్మదినాన ఆత్మ నిర్మాణము గురించి కొంతైనా ఆలోచించడం మొదలు పెడితే సౌభాగ్య ఘడియలు సిద్ధస్తాయని ఖచ్చితంగా చెప్పవచ్చు.

జన్మదినం అనేది చిన్నదే అయినా అసామాన్యమైన ప్రభావాన్ని చూపే సంస్కారము. యజ్ఞంలో చేయడం వలన అంతఃకరణం విశేషంగా ప్రభావితమౌతుంది. ఏ వర్గం

వారైనా, ఏ స్థాయికి చెందిన వారి మధ్యనైనా దీనిని లోకప్రియంగా చేయవచ్చు. ఈ సంస్కారం ద్వారా జన చైతన్యాన్ని కుదిపివేసి సదాశయాలతో ఎంతో నైపుణ్యంతో జోడించవచ్చు. సృజన శిల్పులందరూ కటిబద్ధులై దీనిని లోకప్రియంగా తయారు చేయాలి.

## ॥ విశేష వ్యవస్థ ॥

జన్మదిన సంస్కారం యజ్ఞంతోనే చేయాలి. యజ్ఞం అంతఃకరణాన్ని విశేషంగా ప్రభావితం చేస్తుంది. అయితే దీనిని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలి. పరిస్థితులు అనుకూలంగా లేకపోతే దీపయజ్ఞం ద్వారా కూడ జన్మదిన సంస్కారం చేయవచ్చు. ఈ క్రింది వ్యవస్థను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి.

పంచతత్వ పూజకోసం అయిదు బియ్యపు రాశులను పూజావేదిక మీద సిద్ధం చేయాలి. పంచతత్వాల కోసం అయిదు రంగుల బియ్యాన్ని కూడ వేరు వేరుగా తయారు చేయవచ్చు. తత్వాల రంగులు వరుసగా ఇలా వుంటాయి – (1) పృధ్వీ – ఆకుపచ్చ (2) వరుణ–నలుపు (3) అగ్ని –ఎరుపు (4) వాయువు–పసుపు (5) ఆకాశం–తెలుపు. ఈ క్రమంలో బియ్యపు రాశులు సిద్ధం చేయాలి.

దీపదానం – జన్మదినోత్సవం కోసం దీపాలు తయారు చేసి వుంచాలి. ఎన్ని సంవత్సరాలు పూర్తయితే అన్ని చిన్న దీపాలు, నూతన సంవత్సరానికి కొంచెం పెద్ద దీపం తయారు చేయాలి. మట్టి ప్రమిదలు కూడ పెట్టవచ్చు. దొరకకపోతే మైనపు వత్తులు కూడా పెట్టవచ్చు. టేబుల్ మీదగాని, ట్రేలోగాని సుందరంగా అలంకరించవచ్చు.

వ్రతధారణలో ఏ వ్రతం తీసుకోవాలి? దాని గురించి ముందే చర్చించుకోవాలి.

## ॥ విశేష కర్మకాండ ॥

అన్యసంస్కారాల వలెనే మంగళాచరణం నుండి రక్షవిధానం వరకు పూర్తి చేసి, క్రమంగా ఈ కర్మకాండను నిర్వహించాలి.

## ॥ పంచతత్వ పూజ ॥

శరీరం పంచతత్వాలతో తయారైంది. సృష్టిలోని ప్రత్యేక పదార్థాలు మట్టి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం ఈ అయిదు తత్వాలతో శరీరం తయారైంది. అందువలన సృష్టికి ఆధారభూతమైన ఈ అయిదూ కూడా దివ్యతత్వ దేవతలు అని చెప్పవచ్చు. ఉపకారానికి ప్రతిగా కృతజ్ఞతా భావనలతో అంతరంగాన్ని నింపుకోవడం భారతీయ సంస్కృతి యొక్క అవిచ్ఛిన్న అంగం. జడ, చేతనల ప్రతి ఉపకరణానికి ప్రతిగా కృతజ్ఞతా భావనను అభివ్యక్తీకరించడం కోసం ఈ పంచతత్వ పూజ ఏర్పాటు చేయబడింది. ఈ పూజ వలన జడపదార్థాలకు, అదృశ్య శక్తులకు, స్వర్గీయ ఆత్మలకు ఎటువంటి ప్రయోజనం లేకపోయినా మన కృతజ్ఞతాభావం జాగృతమై అంతరిక ఉన్నతిని పెంచుతుంది.

ఈ పంచతత్వాలను సదుపయోగం చేయడంలో ధ్యానాన్ని నిలపడం ఈ పూజ రెండవ ఉద్దేశ్యం. ఏ తత్వాలతో ఈ శరీరం తయారైందో ఆ తత్వాలను మంచి రీతి, నీతులలో ఉపయోగించుకుంటే అనారోగ్యం ఎప్పుడూ మన దరిచేరదు. పృథ్వీ నుండి లభ్యమయ్యే ఆహారం ఎప్పుడు, ఎలా, ఎంత మేరకు తీసుకోవాలి అనే విషయం మీద ధ్యానం వుంచితే ఉదరానికి సంబంధించిన వ్యాధులు రావు. అలాగే ఎప్పుడూ సాత్వికమైన ఆహారమే తీసుకోవాలి. అందువలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. స్వచ్ఛమైన నీటి వలన మన శరీరం, వస్త్రాలు, ఇల్లు ఎలా శుభ్రమవుతాయో నీటిని ఉపయోగించడంలో సరియైన అవగాహన వుంటే శరీరం, మనస్సు, వాతావరణం అన్నీ కూడ స్వచ్ఛంగా తయారవుతాయి. సూర్యతాపాన్ని శరీరానికి, వస్త్రాలకు, ఇంటికి ఉపయోగించడంలోనే అగ్ని ప్రయోగం అవుతుంది. భోజనం విషయంలో ఆహారాన్ని తయారు చేయడంలో అగ్ని యొక్క సదుపయోగం జరుగుతుంది. బ్రహ్మచర్యం పాటించడం ద్వారా శరీరంలోని అగ్ని సురక్షితంగా వుండడమేగాక పెరుగుతుంది కూడ. స్వచ్ఛమైన వాయువును పీల్చడం, స్వచ్ఛమైన వాయువు వీచే చోట నివసించటం, ప్రాతఃకాలంలో వేగంగా నడవడం, ప్రాణాయామం, దుర్గంధం వలన వాయుకాలుష్యం జరగకుండా చూడడం యివన్నీ కూడ వాయువు ప్రతిష్ఠలై వున్నాయి. ఆకాశంలోని మేఘాలలో ఈథర్, వివిధ రకాల మానవుల ఆలోచనలు, శబ్దాలు నిండివుంటాయి. మనం ఎటువంటి ఆలోచనలను

చేస్తే వాటికి సంబంధించిన శబ్దతరంగాలు మెదడును చేరి ఆ ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. ఆ ఆలోచనల శక్తిని పెంచుతాయి. అందువలన మన అంతఃచేతన ఉత్కృష్ట స్థితివైపు పయనిస్తోందనే ఆలోచనతోనే ఈ ఆకాశ తత్వాన్ని ఉపయోగించు కోవాలి. ఈ సదుపయోగం వలన మనం సుఖశాంతులు, సమృద్ధిపథంలో నడవడం జరుగుతుంది. ఈ పంచ తత్వాల పూజ మన ధ్యానాన్ని వాటి సదుపయోగంపై ఆకర్షింపజేస్తుంది.

మూడవ ప్రేరణ ఏమిటంటే శరీరం ఈ పంచతత్వాలతో తయారవడం వలన జరా, మృత్యువులతో బంధించబడి వుంటుంది. దీనిని ఒక వాహనంగానే భావించాలి. జడత్వంతో కూడియున్నందు వలన దీని మహత్యం చాలా తక్కువ. దీనిని ఒక ఉపకరణంగా మాత్రమే గుర్తించాలి. ఆత్మోన్నతి కోసమే పంచ తత్వాలతో తయారయిన ఈ శరీరం మనకు లభిస్తుంది. ఆత్మోన్నతి కోసమే పంచ తత్వాలతో తయారయిన ఈ శరీరం మనకు లభిస్తుంది. అందువలన మన లక్ష్యాన్ని సాధించే దిశగా దానిని సదుపయోగం చేయడం మన విధి.

**క్రియ-భావన :** వివిధ తత్వాలకు ప్రతీకగా వున్న రంగులతోవున్న బియ్యాన్ని పూజ చేస్తూ... సృష్టి రచనలోని ప్రతి సంఘటనలోవున్న సూక్ష్మసంస్కారాలు సాధకునకు ప్రాప్తిస్తున్నాయి అని భావన చేయాలి.

**॥ పృథ్వీతత్వం ॥ (ఆకుపచ్చరంగు)**

**ఓం మహీ ద్యౌః పృథివీ చ నః , ఇమం యజ్ఞం మిమిక్షతామ్।**
**పితృతాం నో భరీమభిః॥ ఓం పృథివ్యై నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, పూజయామి, ధ్యాయామి। -8.32**

**॥ వరుణతత్వం ॥ (నలుపురంగు)**

**ఓం తత్త్వాయామి బ్రహ్మణా వన్దమానః**
**తదా శాస్తే యజమానో హవిర్భిః। ఆహేఢమానో**
**వరుణేహ బోధ్యురుశ, ꣳ (గ్వం) సమా సః ఆయుః**
**ప్రమోషీః॥ ఓం వరుణాయ నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, పూజయామి, ధ్యాయామి। - 18.49**

॥ అగ్నితత్వం ॥ (ఎరుపురంగు)

ఓం త్వం నోః అగ్నే వరుణస్య, విద్వాన్ దేవస్య
హేడోఽ అవయాసిసీష్ఠాః। యజిస్ఠో వహ్నితమః
శోశుచానో, విశ్వాద్వేషా ఌ (గ్వం) సి ప్రముముగ్ధ్యస్మత్॥
ఓం అగ్నయే నమః। ఆవాహయామి, స్థాపయామి,
పూజయామి, ధ్యాయామి। -21.3

॥ వాయుతత్వం ॥ (పసుపు రంగు)

ఓం ఆనో నియుద్భిః శతినీభిరధ్వర, ఌ (గ్వం)
సహిస్త్రిణీభిరూపయాహి యజ్ఞమ్। వాయో అస్మిన్త్సవనే
మాదయస్వ, యూయం పాత స్వస్తిభిః సదానః।
ఓం వాయవే నమః। ఆవాహయామి, స్థాపయామి,
పూజయామి, ధ్యాయామి। -27.28

॥ ఆకాశతత్వం ॥ (తెలుపు రంగు)

ఓం యా వాం కశా మధు మత్యశ్వినా
సూనృతావతీ। తయా యజ్ఞం మిమిక్షతమ్।
ఉపయామగృహీతోఽ స్యశ్విభాం, త్వైష తే
యోనిర్మాధ్వీభ్యాం త్వా ॥ఓం ఆకాశాయ నమః॥
ఆవాహయామి, స్థాపయామి, పూజయామి, ధ్యాయామి - 7.11

## ॥ దీపదానం ॥

**శిక్షణ-ప్రేరణ :** జన్మదినోత్సవంలో రెండవ కర్మకాండ దీపదానం. ఎన్ని సంవత్సరాల వయసయితే అన్ని దీపాలు వెలిగించడానికి వీలుగా వుంచాలి. వాటిని ఓం, స్వస్తిక్ రూపంలోగాని యితర సుందర ఆకారంలో డెకరేషన్ చేసుకోవచ్చు. ఈ దీపాల చుట్టప్రక్కల పుష్పాలు, పండ్లు, అగరుబత్తీలు, రంగులు యింకా ఏవైనా ఆకర్షణీయంగా వుండేందుకు ఏర్పాటు చేసుకోవచ్చు.

జీవితంలో రాబోయే ఈ మరో సంవత్సరం దీపంతో సమానంగా వుండాలి.

దీపం స్వయంగా కాలిపోతూ వెలుగుతూ వుంటుంది. అంధకారంలో వెలుతురును ఉత్పత్తి చేస్తుంది. ఈ రీతి, నీతికి ప్రతీకగా ప్రతి మంగళకార్యంలోనూ దీపానికి ప్రాధాన్యత లభిస్తుంది. మన జీవన విధానం కూడ యిలానే వుండాలి.

దీపాన్ని జ్ఞానానికి ప్రతీకగా చెప్పుకోవచ్చు. అజ్ఞానాన్ని అంధకారంతోటి, జ్ఞానాన్ని వెలుగుతోటి పోల్చడం అందరికీ తెలిసినదే. మన మస్తిష్కం, హృదయం ఎంత అజ్ఞానంతో వుంటాయో, మనం అంతే అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నట్లు లెక్క, మస్తిష్కంలోని అంధకారాన్ని పోగొట్టడానికి శిక్షణను పొందాలి. హృదయాంధకారాన్ని దూరం చేయడానికి విద్య, ఋతుంభరా జ్ఞానాన్ని విశేషంగా ఆర్జించాలి. ఆత్మజ్ఞాన దీపాన్ని ఏవిధంగా మన అంతఃకరణలో వెలిగించాలో రామాయణంలోనిఉత్తరకాండలో విస్తారంగా చెప్పబడింది. ఈ దీపదానంలో యిలాంటి ప్రేరణలే సన్నిహితమై వున్నాయి.

**క్రియ-భావన :** పళ్ళెంలో వుంచిన దీపాలను వరుసగా ప్రజ్వలింపజేయాలి. వెలిగించేటపుడు సుస్వరంతో గాయత్రి మంత్రాన్ని ఉచ్చరిస్తూ వుండాలి. మనిషికి అవకాశాలు ఎంత తక్కువగా వున్నా, ఒక చిన్న దీపంలాగా అందరికీ ప్రియమైన ప్రకాశదాతగా తయారు కావాలి. కొంచెం పాత్రత, కొంచెం స్నేహం, మరికొంచెం ఏకాగ్రత వీటి వరుసక్రమంలో నిభాయించుకుంటే జ్యోతిదానాన్ని ప్రాప్తించుకోవచ్చు. జ్యోతిర్మయ జీవితాన్ని కావాలని ప్రార్థన చేసి దివ్య శక్తుల ద్వారా ఈ కార్యాన్ని పూర్తిచేస్తున్నట్లు భావన చేయాలి.

**ఓం అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిః స్వాహా। సూర్యో జ్యోతిర్జ్యోతిః సూర్యః**
**స్వాహా। అగ్నిర్వర్చో జ్యోతిర్వర్చః స్వాహా। సూర్యో వర్చో జ్యోతిర్వర్చః**
**స్వాహా। జ్యోతిః సూర్యః సూర్యోజ్యోతిః స్వాహా॥** - 36.24

## ॥ వ్రత ధారణ ॥

తరువాత కార్యక్రమం జన్మదినాన వ్రతధారణ చేయడం, వ్రతబంధనాలలో బంధించబడిన వ్యక్తి మాత్రమే ఎంత గొప్ప లక్ష్యమయినా, ఎంత దూరమైనా, భారమైనా అగ్రభాగాన నిలిచే సామర్థ్యం కలిగివుంటాడు. మనిషి శుభ అవసరాల కోసం భావనాత్మక వాతావరణంలో, దేవతల సమక్షంలో అగ్నిసాక్షిగా వ్రతధారణ చేసి వాటి పాలన కోసం సాహసోపేత నిర్ణయం తీసుకోవాలి.

**శిక్షణ-ప్రేరణ :** దుష్ప్రవృత్తులను త్యాగం చేయడం వ్రతధారణలో ప్రాథమిక చరణం. మాంసాహారం, తంబాకు, గంజాయి, సారా మొదలైన వాటిని సేవించడం, వ్యభిచారం, దొంగతనం, అబద్ధాలాడడం, సోమరితనం, కోపం, కాముకత, దుర్భాషలాడడం, ఈర్ష్య, ద్వేషం, కృతఘ్నత యిలాంటి వన్నీ దుష్ప్రవృత్తులే. ఇవి మనలో వుంటే వాటిని విడిచిపెట్టాలి. మనలో వున్న దుష్ప్రవృత్తులను, దురలవాట్లను యిదివరకే త్యాగం చేసి వుంటే సత్ప్రవృత్తులను అభివృద్ధి చేసుకునే వ్రతాన్ని గ్రహించడం ఈ పర్వదినాన చాలా అవసరం. రాత్రిపూట త్వరగా నిద్రించడం, ఉదయాన్నే త్వరగా నిద్రలేవడం, వ్యాయామం, నియమిత ఉపాసన, స్వాధ్యాయం, గురుజనుల చరణాలకు స్పర్శాపూర్వక అభివాదం చేయడం, మితవ్యయం, ప్రసన్నంగా వుండడం, మధురభాషణ, ప్రణాళికబద్ధ దినచర్యను పాటించడం, లోకసేవ కోసం సమయదానాన్ని యివ్వడం యివన్నీ కూడ సత్కార్యాలే. వీటన్నింటినీ మన గుణాలు, కర్మలు, స్వభావాలలో సమ్మిళితం చేసుకోవాలి. ఈ ప్రకారం కనీసం ఏదో ఒక మంచి గుణాన్ని వదలివేయాలి. దుష్ప్రవృత్తులను వదిలివేయడం, సత్ప్రవృత్తులను స్వంతం చేసుకోవడం మన జన్మదినాన చేయాలి.

**ఓం అగ్నే వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి**
**తచ్ఛకేయమ్। తేనర్ధ్యా సమిదమహమ్ అనృతాత్సత్యము పైమి ॥ ॥1॥**

**ఓం వాయో వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి**
**తచ్ఛకేయమ్। తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యము పైమి॥ ॥2॥**

**ఓం సూర్య వ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి**
**తచ్ఛకేయమ్। తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యము పైమి॥ ॥3॥**

**ఓం చంద్రవ్రతపతే వ్రతం చరిష్యామి, తత్తే ప్రబ్రవీమి**
**తచ్ఛకేయమ్। తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యము పైమి॥ ॥4॥**

**ఓం వ్రతానాం వ్రతపతే వ్రతం చరిష్యామి।**
**తచ్ఛకేయమ్। తేనర్ధ్యా సమిదమహమ్, అనృతాత్సత్యము పైమి॥ ॥5॥**

## ॥ విశేష ఆహుతులు ॥

వ్రతధారణ తరువాత యజ్ఞక్రమాన్ని గాయత్రీ మంత్ర ఆహుతుల వరకు పూర్తి చేయాలి. తరువాత మృత్యుంజయమంత్ర ఆహుతులు ఇవ్వాలి. దీప యజ్ఞం చేసినట్లు అయితే అందరూ మృత్యుంజయ మంత్రాన్ని సుస్వరంతో అయిదుసార్లు పఠించాలి.

**ఓం త్ర్యంబకం యజామహే, సుగన్ధిమ్ పుష్టివర్ధనమ్।**
**ఉర్వారుకమివ బన్ధనాన్, మృత్యోర్ముక్షీయ మామృతాత్ స్వాహా।**
**ఇదం మహామృత్యుంజయాయ ఇదం న మమ।** - 3.60

మిగిలిన యజ్ఞ కర్మకాండను పూర్తి చేసి ఆశీర్వాదంతో కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

***

# 13. వివాహదిన సంస్కారం

వివాహం కానివారికి యోగ్యులయిన వ్యవస్థాపకులు, పురోహితుల ద్వారా అత్యంత వైభవంగా ప్రభావవంతంగా వివాహాన్ని జరిపించాలి. అయితే వివాహం అయిన వారి విషయంలో అయిపోయింది కదా అని మిన్నకుండకూడదు. ఆ ఆనందం, ఆ లాభం మళ్ళీ వారికి లభించాలి. ఏ రోజు అయితే వివాహం జరిగిందో ప్రతి సంవత్సరం అదే రోజున ఒక చిన్న ఉత్సవాన్ని జరుపుకోవాలి. వాటిలో కొన్ని ఉపయోగకర ప్రముఖ క్రియలను జరిపించి వివాహకర్తవ్యాన్ని, బాధ్యతలను సరికొత్తగా మరల అర్థం అయ్యేటట్టు చేయాలి.

ఇలా ప్రతి సంవత్సరం వ్రతధారణ, ప్రశిక్షణ, సంకల్పం మరియు ధర్మానుష్ఠానం జరిపితే వారిద్దరికీ తమ కర్తవ్యాన్ని, బాధ్యతలను నిర్వర్తించాలనే ప్రేరణ నిశ్చయంగా లభిస్తుంది. ఇదే రోజున వారిద్దరూ పరస్పరం తాము మరచిపోయిన ప్రమాణాలను చర్చించుకొని ఒకరికొకరు దగ్గర కావడానికి కావలసిన ఉపాయాలను తెలుసుకోవడంలో సఫలీకృతం కావడం జరుగుతుంది. వివాహ దిన పాత ఆనందమయ స్మృతులు స్మరణకు రావడం వలన మళ్ళీ అంతఃకరణం ఆనందడోలికల్లో, ఉల్లాసంతో నిండిపోతుంది.

తుపాకులు, రేడియో, మోటారు సైకిల్ మొదలయిన వాటి లైసెన్సులు ప్రతి సంవత్సరం నవీకరణ (రెన్యువల్) చేయించాలి. వివాహ కర్తవ్యాలను సరయిన రీతిలో పాటించడానికి, మరిచిపోయిన ప్రమాణాలను గుర్తు తెచ్చుకోవడానికి ఈ వివాహం అనే లైసెన్సుని ప్రతి సంవత్సరం నవీకరించే ఈ కార్యక్రమం వలన ఎటువంటి హాని లేకపోగా అనేక లాభాలు కలుగుతాయి. ప్రపంచంలోని యితర దేశాలలో ఈ ఉత్సవాన్ని సర్వత్రా జరుపుకుంటారు. అయితే వారు ఖుషీగా ఎంజాయ్ చేయడానికి ఉద్దేశిస్తారు. మనం మాత్రం ధర్మప్రేరణ కోసం ధర్మానుష్ఠాన తరహాలో చేయడం జరుగుతుంది.

అయితే మనదేశంలో వివాహం, దాంపత్య జీవితం సిగ్గు, లజ్జలతో కూడిన విషయమని దానిని గోప్యంగా ఉంచడం జరుగుతుంది. వివాహం తరువాత వధువు ఎంతో సంకోచంతో, భయంతో అడుగు ముందుకు వేసి వస్తుంది. ఇది చాలా అనాగరికం. అన్నదమ్ముల లాగానే భార్యాభర్తలు కూడ యిద్దరూ ఒకరికొకరు తోడుగా వుండాలి. వివాహము అనేది దొంగతనము లేదా పాపము కాదు. అశ్లీల చేష్టలు, భావ భంగిమలు పబ్లిగ్గా ప్రదర్శించడం నిషిద్ధం. అయితే కలసి కూర్చోవడం, లేవడం, మాట్లాడుకోవడం అనే మనవోచిత రీతులలో సంకోచాన్ని ప్రదర్శించడం అవివేకం. అనేక యిబ్బందులు ఎదురయినప్పుడు యిద్దరూ కలసి కూర్చొని చర్చించుకోవడం హవనాది ధర్మకృత్యాలు కలిసి చేయడం, ఒకటిగా తీర్థయాత్రలు చేయగలిగినపుడు వివాహదినోత్సవం నాడు జరిగే యీ సాధారణ హవన కార్యక్రమంలో భాగం పంచుకోవడానికి సంకోచింతవల్సిన అవసరం ఏముంది. గాయత్రీ హవనంతోపాటు నాలుగైదు చిన్న చిన్న విధి విధానాలు ఈ వివాహదిన సంస్కారంలో జోడించబడినాయి. ప్రవచనం అంతా దాంపత్య జీవనానికి సంబంధించి వుంటుంది. ఇంతకు మించి సంకోచం, సిగ్గుపడాల్సిన అవసరం ఏమీ లేదు. అనేక మంది ప్రగతిశీలురైన దంపతులు ఈ వివాహ దినోత్సవాన్ని, గురించి తెలిజేస్తే హర్షంతో తప్పక స్వీకరిస్తారు. అతి తక్కువ ఖర్చుతో సరికొత్త పద్ధతులను ఆహ్వానించేవారు, ఉల్లాసంగా సంచరించేవారు ఈ సంస్కారాన్ని కొద్దిపాటి శ్రమతో లోకప్రియంగా జరుపుకోవచ్చు.

## ॥ వ్రత ధారణ ఆవశ్యకత ॥

జన్మదిన సంస్కారంలో ఏవిధంగా దుర్గుణాలను వదిలేసి సద్గుణాలను ఆచరించే వ్రతధారణ చేస్తారో అదేవిధంగా వివాహ దినసందర్భంగా పతివ్రతా ధర్మాన్ని పత్నీవ్రత ధర్మాన్ని పరిపుష్టం చేయడానికి చిన్న చిన్న నియమాలను పాటించటం కోసం ఒక్కొక్క ప్రతిజ్ఞ యీ సందర్భంగా చేయాలి.

పతి (భర్త) ద్వారా చేయించదగ్గ ప్రతిజ్ఞలు (1) కటువైన మాటలు లేదా తిట్టడం లాంటివి చేయకూడదు. (2) ఏదయినా దోషము పొరపాటు ఉంటే దానిని ఏకాంతంగా ఉన్నప్పుడు మాత్రమే తెలియజేయడం. బయటి వారి ముందు దాని గురించి ఏ మాత్రం చర్చించకూడదు. (3) యువతులు, స్త్రీలతో ఒంటరిగా మాట్లాడకుండా ఉండటం (4) భార్యమీద సంతానోత్పాదనకు సంబంధించి అతి తక్కువ భారాన్ని మోపడం. (5) ఆమెను విద్యావంతురాలిగా చేయడానికి నియమిత వ్యవస్థను ఏర్పాటు చేయడం (6) ఖర్చుకు సంబంధించి బడ్జెట్‌ను రూపొందించడంలో ఆమె సలహాను కూడా స్వీకరించడం. ధనంపై ఆమెకు కూడా అధికారాన్నివ్వడం. (7) గృహవ్యవస్థలో ఆమె బాధ్యతలను కూడా స్వీకరించడం (8) ఆమెలోని సద్గుణాలను అవసరమైనపుడు ప్రశంసించడం (9) పిల్లల పోషణ, శిక్షణలమీద సరియైన దృష్టిని నిలిపి ఆమె పనిని సరళం చేయడం (10) ముసుగు ప్రతిబంధనాలను విధించకుండా స్వానుభవము, స్వావలంబన దిశగా ప్రోత్సహించడం (11) భార్య అవసరాలు, సౌకర్యాల పట్ల శ్రద్ధ చూపడం మొదలయినవి.

పత్ని (భార్య) ద్వారా కూడా ఇలాంటి ప్రతిజ్ఞలు చేయించవచ్చు. (1) చిన్న చిన్న విషయాల మీద విసుగు చెందడం, ఈర్ష్య చెందడం, కోపగించుకోవడం, తిట్టడం, కొట్టడం, బాధించడం లాంటివి వదలివేయడం (3) అత్త, ఆడపడుచు, తోడికోడలు మొదలయిన పెద్దలకు కటువుగా సమాధానం చెప్పకుండా ఉండడం (4) నవ్వుతూ నవ్విస్తూ ఉండడం, సహనాన్ని అలవాటు చేసుకోవడం, సోమరితనాన్ని వదలివేడం (5) సబ్బు, సూది, చీపురు – ఈ మూడింటిని దూరం చేసుకోకుండా శుభ్రత, మరమ్మత్తులమీద దృష్టి నిలపడం (6) విశృంఖలంగా ఫ్యాషన్లకు ధనాన్ని, సమయాన్ని అనవసరంగా ఖర్చు చేయకుండా ఉండడం (7) భర్తకు చెప్పకుండా ఏపనినీ చేయకుండా

ఉండడం (9) లోకహిత కార్యాలలో పాల్గొనే భర్తను నిరోధించకుండా ప్రోత్సహించడం, (10) ఆరోగ్య నియమాల పాలనలో భగవంతుని పూజ, ఆరతి నైవేద్యం వ్యవస్థను నిరంతరం పాటించడం (12) ముసుగు ధరించడం లాంటి అనవసర బంధనాలను తొలగించుకోవడం (13) భర్త మరియు అత్తల నిత్య చరణ స్పర్శ మొదలగునవి.

ప్రతి దాంపత్య జీవితంలో సమస్యలుంటాయి. తమ బలహీనతలు, పొరపాట్లు, అవసరాలు వారికే అధికంగా తెలుస్తాయి. అందువలన వారే తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాలి. ఏ మంచి విషయాలను అభ్యసించాలి అనేది వారే ఆలోచించి నిర్ణయించుకోవాలి. హాజరైన వారందరి ముందూ తమ సంకల్పాన్ని ప్రకటించాలి.

ఇందువలన వాటిని పాటించడంలో లోకులు అవహేళన చేస్తారేమో అనే భయముంటుంది. ఇతరులు కూడా ఇలాంటి ప్రతిజ్ఞలు చేసే ప్రోత్సాహాన్ని పొందుతారు.

భార్యాభర్తలు రాబోయే కొత్త సంవత్సరంలో సరికొత్త ఉల్లాసం, ఆనందం ద్వారా పరిపూర్ణ జీవితాన్ని పొందటానికి కావలసిన ప్రేరణతో పాటు సరిక్రొత్త కార్యక్రమాలను కూడా రూపొందించుకోవాలి. ఒకవేల వైవాహిక జీవితం యింతవరకు అస్తవ్యస్తంగా ఉంటే, అయిందేదో అయిపోయింది. ఇక రాబోయే సంవత్సరం కోసం ఈ ప్రేరణలు తీసుకోవాలి. అత్యధిక ఆనందదాయకంగా ఉత్కృష్టంగా ఉండే ప్రణాళికను రూపొందించుకోవాలి. కర్మకాండ దృష్టితోనే కాకుండా భావన, ఉల్లాసం, ఉత్సాహంతో వివాహ దినాన్ని నవీకరణ రూపంలో జరిపించుకోవాలి.

గృహస్థం అనేది ఒకరకమైన ప్రజాతంత్రం. ఇందులో నియంతృత్వం (డిక్టేటర్ షిప్) అనేది పనికి రాదు. ఇద్దరూ కూడా ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. ఒకరికొకరు తోడుగా బాధ్యతలను నిర్వర్తించాలి. ఇద్దరిలో ఎవరయితే హుకుం చేలాయించడం. తన ఆజ్ఞానుసారమే నడుచుకోవాలని ఆశిస్తారో వారు గృహశాంతిలో అగ్ని పుట్టించిన వారే అవుతారు. ఇద్దరి స్వభావాలూ ఒకే మాదిరి ఉండకపోవచ్చు. వారి భావాలు ఏకం కావడం సాధ్యం కాదు. ఎవరయితే యీ బేధాన్ని ఎక్కువగా అర్థం చేసుకొని, అతి తక్కువగా విభేదాలతో గడుపుతారో వారే నిజమైన గృహస్థులు అని చెప్పవచ్చు. అభిప్రాయ భేదాలను పూర్తిగా తీసివేయడం కష్టంతో కూడుకున్నది. సామాన్య విషయాలలో ఎంతో కొంత అభిప్రాయ భేదాలు రావడం సహజం. వాటిని ఎవరయితే

శాంతి, సుహృద్భావాలతో పరిష్కరించుకుంటారో వారు సమయస్ఫూర్తి కలవారై గృహస్థంలో ఆ ఆనందాన్ని పొందుతారు.

ఎవరయినా సరే నా మాటే చెలాయించాలి అనుకోవడం, యితరులను తిరస్కారంగా చూడడం, అవమానించడం చేస్తే వారిలో ఏహ్యాభావన పెరిగి వారి శక్తులు రచనాత్మక దిశగా కాక వినాశనం దిశగా పనిచేస్తాయి. భార్యాభర్తలలో ఎవరయినా గృహవ్యవస్థలో ఉపేక్ష వహిస్తే దాని పరిణామం వికటించి గృహవ్యవస్థ కుప్పకూలిపోయింది. ఇద్దరూ గుర్తుంచుకోవలసిందేమంటే ఏదయినా కారణం చేత ఎవరికైనా కోపం వస్తే, రెండవవారు వారి కోపం తగ్గేవరకు మౌనంగా ఉండడం అలవాటు చేసుకోవాలి. అలాకాక యిద్దరూ పోట్లాడుకోవడం మొదలుపెడితే అనారోగ్యకర పరిస్థితులకు దారితీస్తుంది. ఈ విషయాలను యిద్దరూ ధ్యానంలో ఉంచుకోవాలి.

**సంస్కార క్రమం :** మంగళాచరణం, షట్కర్మలు, కలశపూజ తరువాత సంకల్పం చేయాలి. దేవశక్తులు సత్పురుషుల సాక్షిగా సంకల్పం చెప్పించాలి.

**...... నా మాహఽ ం దాంపత్య జీవనస్య పవిత్రతా - మర్యాదయోః రక్షణాయ తృటీనాంచ ప్రాయశ్చిత్త కరణాయ ఉజ్వల భవిష్యద్ధేతవే స్వోత్తరదాయిత్వ పాలనాయ సంకల్పమహం కరిష్యే।**

దేవపూజనం, స్వస్తి వాచనం, రక్షావిధానం వరకు పూర్తి చేయాలి.

## ॥ వివాహదిన సంస్కారం విశేష కర్మకాండ ॥

### 1. గ్రంధి బంధనం :

ఇద్దరి కొంగులను కలిపి వాటిలో ధనం, పుష్పాలు, దర్భలు, పసుపుకొమ్ము, అక్షతలు ఉంచి ముడివేయాలి. డబ్బు ఉంచడంలో అర్థం ఏమిటంటే దానిపై ఎవరో ఒకరి అధికారం మాత్రమే ఉండకూడదు. ఎంత సంపాదన, సంపత్తి ఉన్నా వాటిమీద ఇద్దరికీ సంయుక్త అధికారం ఉంటుంది. ఖర్చుల విషయంలో యిద్దరూ కలిసి ఆలోచించి ప్రణాళికాబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.

దర్భలు ఉంచడంలో అర్థం - ఎల్లప్పుడూ సజీవమైన ప్రేమభావన. దర్భల జీవనతత్వం ఎప్పుడూ నశించదు. ఎండిపోయిన తరువాత కూడా నీళ్ళు చల్లితే మళ్ళీ

పచ్చగా తయారవుతాయి. ఇదేవిధంగా యిద్దరి మనసుల్లో ఒకరిపై ఒకరికి అజరామరమైన ప్రేమ, ఆత్మీయత ఎల్లప్పుడూ ఉండాలి. జీవిత భాగస్వామి యొక్క కష్టాలను గుర్తించి వారి సుఖం మీద అధికంగా ధ్యానం ఉంచాలి.

**పసుపు కొమ్ము అర్థం :** ఆరోగ్యం, ఒకరికొకరు పరస్పరం శారీరక, మానసిక ఆరోగ్యం వికసింపజేసుకునే ప్రయత్నం చేయాలి.

**అక్షతలు :** సామూహిక, సామాజిక బాధ్యతలు గుర్తుంచుకోవడం కోసం కుటుంబంలో ఎంతమంది వ్యక్తులయినా ఉండవచ్చు. వారందరిపై సముచిత ధ్యానం ఉంచి అందరినీ సమానంగా చూడడం భార్య, భర్తల పరమ పావన కర్తవ్యం. అదేవిధంగా కుటుంబం బయట కూడా ప్రజాసేవ ప్రతి భావనాశీల మనిషి బాధ్యత. మీరిద్దరూ ఒకరికోసం ఒకరే కాక సమాజసేవా వ్రతధారణ, బాధ్యత కూడా గ్రంధిబంధనంలో అక్షతల రూపంలో ఒక మహత్వపూర్ణమైన లక్ష్యమై ఉన్నది.

**పుష్పాల అర్థం :** ఎప్పుడూ నవ్వుతూ, ఆడుతూ, పాడుతూ ఉండాలి. ఇద్దరూ ఒకరినొకరు పొగడడం, ప్రశంసించుకునే తత్పరతతో ఉండాలి. ఒకరినొకరు యితరుల ముందు అనుమానించుకోకుండా, తిరస్కరించుకోకుండా ఉండాలి. ఈ విధమైన ప్రేరణలను యిచ్చే దర్భలు, పుష్పాలు, పసుపుకొమ్ము, అక్షతలు, ధనం అయిదింటిని ఉంచి కొంగులు ముడివేయాలి. ఏ లక్ష్యాల కోసం ఈ గ్రంధి బంధనం జరిగిందో వాటిని ఆ జంట జీవితాంతం స్మరిస్తూ ఉండాలని, ఉంటారని ఆశిద్దాం.

**క్రియ-భావన :** ఆచార్యుని ద్వారా గాని, ప్రతినిధులలో మాన్యుల చేతగాని ఈ గ్రంధి బంధనం చేయించాలి. ఇద్దరి కొంగులు కలిపి మంగళ ద్రవ్యాలు ఉంచి ముడివేయాలి. మంగళ ద్రవ్యాల, మంగళ సంస్కారాల సహిత దేవశక్తుల సమర్ధన మరియు స్నేహితుల సద్భావనల సంయుక్త ప్రభావం వలన యిద్దరూ కూడి జోడీగా ఒకరినొకరు జీవిత లక్ష్యాన్ని సాధించడంలో సహకరించుకుంటూ సాగిపోవాలి అని భావన చేయాలి.

**ఓం సమంజంతు విశ్వే దేవాః, సమాపో హృదయానినౌ।**
**సం మాతరిశ్వాసం ధాతా, సముదేష్ట్రీ దధాతు నౌ ॥**

**- ఋ. 10.85.47, పార.గృ.సూ.1.4.14**

## 2. పాణిగ్రహణం :

వధువు తన చేతిని వరుని చేతిలో ఉంచాలి. అలాగే వరుడు తన చేతిని వధువు చేతిలో ఉంచాలి. ఆ విధంగా ఒకరికొకరు పాణిగ్రహణం చేయాలి. ఒకరికొకరు తోడుగా సాగిపోవడం పాణిగ్రహణ అర్థం.

**ఆశ్వాస్తనా :** పతి, పత్నులిద్దరూ ఒకరి తలమీద ఒకరు చేయి ఉంచి సమాజం ముందు శపథం చేయాలి. నిస్సందేహంగా, నిశ్చితరూపంగా ఒకరికొకరు ఆ జన్మాంతం నిజాయితీగా, నిష్ఠగా, విధేయులుగా ఉంటాం అనే విశ్వాసాన్ని, అభయాన్ని యివ్వాలి. పురుషులు, పూర్వపు రోజులలో స్త్రీల పట్ల మోసం, కపటంతో విశ్వాసఘాతుకులుగా వ్యవహరించేవారు. రూపము, యౌవన లోభంతో కొద్దిరోజులు తీపి తీపి మాటలు చెబుతూ, లోపల మాత్రం క్రూరంగా, దుష్టులుగా ఉండేవారు. అడుగడుగునా సతాయిస్తూ, తిరస్కార భావంతో చూసేవారు. ప్రతిజ్ఞలను మరచి ఆర్థిక, చారిత్రక విశృంఖలత్వం ప్రదర్శించేవారు. పత్ని యిష్టాలను ఏ మాత్రం పరిగణించేవారు కాదు. సమాజంలో యిటువంటి సంఘటనలకు కొదువలేదు. ఈ దశలో ఈ ప్రతిజ్ఞలు కేవలం నామమాత్రమే అని సందేహం కలగవచ్చు. సంతానం కలుగకపోయినా, ఆడపిల్లలు పుట్టినా రెండవ వివాహం చేసుకునేవారు. పతి పత్ని శిరస్సు మీద చేయి ఉంచి యితర దురాత్మ శ్రేణులలో నిన్ను లెక్కించను అని శపథం చేయాలి. అదేవిధంగా పత్ని కూడా తన నిష్ఠ విషయంలో శపథం, ప్రతిజ్ఞ ద్వారా పతికి విశ్వాసం కలిగించాలి.

**ఓం మమ వ్రతే తే హృదయాం దధామి, మమ చిత్తమనుచిత్తం తే అస్తు।**
**మమ వాచమేకమనా జుషస్వ, ప్రజాప్రతిష్ట్వా నియునక్తు మహ్యామ్ ॥**

**- పార.గృ.సూ. 1.8.8**

అగ్నిస్థాపన, గాయత్రి మంత్రాహుతులు, ప్రాయశ్చిత్తాహుతి తరువాత పూర్ణాహుతి చేయాలి.

**ఏకీకరణం :** పతి, పత్ని ఒక్కొక్క దీపాన్ని తీసుకోవాలి. ఈ క్రింది మంత్రంతోపాటు రెండు జ్యోతులను కలిపి ఒక జ్యోతిగా చేయాలి. మేము మా వ్యక్తిత్వాలను ఈ ప్రకారంగానే ఏకీకరణ చేసే ప్రయత్నం చేస్తాము. దైవీశక్తుల అనుగ్రహం, స్వజనుల సద్భావనలు ఈ విషయంలో సహాయం చేస్తున్నాయని భావన చేయాలి.

**ఓం సమానీవ ఉ ఆకృతిః, సమానా హృదయానివః।**
**సమానమస్తు వో మనో యథా వః సుసహాసతి॥** - అథర్వ 6-64-3

**పుష్పోపహారం :** వధూవరులు ఒకరినొకరు తమ అనురూపాన్ని స్వీకరిస్తూ పుష్పమాలలు అర్పించుకుంటారు. హృదయపూర్వకంగా వరించుకుంటారు. దైవీశక్తులు, సత్పురుషుల ఆశీర్వాదంతో వారు ఒకరికొకరి మెడలో హారంగా తయారై ఉంటారు అని భావ నచేస్తూ మంత్రోచ్చారణతో పాటు ముందుగా వరునికి వధువు, తరువాత వధువుకి వరుడు పూలమాల వేయాలి.

**ఓం యశసా మాద్యావాపృథివీ యశసేంద్రా బృహస్పతీ।**
**యశో భగశ్చ మా విదద్యశో మా ప్రతిపద్యతామ్॥**

**- పార.గృ.సూ.2.6.21, మా.గృ.సూ.1.9.27**

మంగళ మంత్రాలతో అందరూ పుష్పవృష్టి కురిపించాలి. శుభకామన ఆశీర్వాదం యివ్వాలి. విసర్జనం, జయఘోష ప్రసాద వితరణతో కార్యక్రమం సమాప్తం చేయాలి.

※※※

**మాటల ద్వారా కాక చేతల ద్వారా చేసే ఉపదేశం**
**సార్థకం అవుతుంది, ప్రభావం చూపుతుంది**

# X. పర్వ ప్రకరణము

## ॥ పండుగలు ఎందుకు? ఎలా? ॥

భారతీయ సంస్కృతిని దేవ సంస్కృతి అని కూడా అంటారు. ఇందులో మనుషులను, మానవత్వాన్ని ఆదర్శనిష్ఠతో ఉంచడానికి ప్రతిస్థాయిలోను వివేక సమ్మతమైన ఆచారాలను ఏర్పాటు చేశారు. వాటిద్వారా మానవుడు సహజంగానే ప్రగతికి, సద్గతికి అధికారి అవుతాడు.

మనిషి హితం కేవలం తెలుసుకోవడంలోనే ఉండదు. చాలాసార్లు మరచిపోతూ ఉంటారు. గుర్తున్నా కూడా అనేక విషయాలను చరితార్థం చేసుకోలేడు. అందువలన నిరంతరం గుర్తుంచుకునేలా లేదా నియమిత రూపంలో అభ్యసించడం కోసం ఒక వ్యవస్థ తయారుచేయబడింది. వ్యక్తిగత స్థాయిలో ఉపాసన, సాధన, స్వాధ్యాయం, మననం, చింతనల క్రమం తయారుచేయబడింది. వారి వారి స్థాయిలలో శ్రేష్ఠ గుణాలను వికసింపజేసుకోవడం మరియు బాధ్యతలను పాటించే వాతావరణాన్ని ఏర్పరచడం కోసం షోడశ సంస్కారాల వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. పరివార భావం కూడా రక్తసంబంధాల నుండి ముందుకు వెళ్ళి వసుధైక కుటుంబకము వరకు వెళ్ళింది.

వ్యక్తి – పరివారం తరువాత విశ్వంలో మూడవది సమాజము. సమాజాన్ని, సమున్నతంగా వికసింపజేయడానికి సంఘశక్తి, నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, నాగరికత, పరమార్థ–పరాయణత్వం, దేశభక్తి, లోకకళ్యాణం లాంటి మంచి గుణాలను అభివృద్ధి పరచాలి. వాటిని సుస్థిరంగా ఉంచాలి. దీనిని కూడా మళ్ళీ మళ్ళీ గుర్తు చేసి ప్రయోజనం కోసం పర్వదినాలు, పండుగలు చేసుకోవాలి. వీటిని సామాజిక సంస్కార ప్రక్రియగా భావించాలి. సాధనతో వ్యక్తిత్వము, సంస్కారాలతో కుటుంబము, పండుగలతో సమాజస్థాయి పెంచే పద్ధతి ఎంతో దూరదృష్టితో కూడుకొన్నది. వీటిని వేలు – లక్షలాది సంవత్సరాల నుండి పరీక్షిస్తూ వస్తున్నారు. ప్రాచీన భారతకీర్తి, సత్ప్రవృత్తులను ఉత్పన్నం చేసే ధర్మం వ్యవస్థ మీదే ఆధారపడింది.

ఈ విశ్వానికి ఆధ్యాత్మిక నేతృత్వం వహించేది భారత్ మాత్రమే. ఇది ఒక సునిశ్చితమైన సత్యము. ఈ బాధ్యతను మోయడానికి అది తన ఆత్మను జాగృతం చేసుకోవాలి. ఈ జాగరణ రచనలు – వాక్కులు ద్వారా మాత్రమే జరుగదు. పరోక్షంగా ధార్మిక, ఆధ్యాత్మిక కార్యకలాపాలను కూడా సమ్మిళితం చేయాలి. పైన చెప్పిన త్రివిధ కార్యకలాపాలను, సంస్కార ప్రక్రియలను ప్రాచీన భారత్‌లో వలె నేడు మరల వాడుకలోకి తేవాలి. ఆ విధంగా మరచిపోయిన ఆదర్శాలను, కర్తవ్యాలను అన్ని ప్రాంతాలలో శిరోధార్యమయ్యేలా చూడవచ్చు. నవనిర్మాణం కోసం ఈ ధర్మతంత్ర ప్రక్రియ ఎంత గొప్పగా సిద్ధిస్తుందో, రేపు అందరూ ప్రత్యక్షంగా చూడవచ్చు.

ప్రాచీన కాలానికి చెందిన అత్యంత విలువైన సంఘటనలు, ప్రేరణలను ప్రజలలో భావనాత్మక, సామూహిక వాతావరణంతో ఉత్పన్నం చేయడమే పండుగల ముఖ్య ఉద్దేశ్యము. ఇందుకోసం ఎన్నో పండుగలు, పర్వదినాలు వాడుకలో ఉన్నాయి. వాటిలో నుండి దేశ, కాల పరిస్థితులకు అనుగుణంగా ఎక్కడ ఏ పండుగ అవసరమో, ఆ పండుగ మాధ్యమంగా సామాజిక చైతన్యాన్ని సంస్కరించే పండుగల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవచ్చు.

ఈనాటి పరిస్థితులలో పండుగల సంఖ్య పరిమితంగానే ఉండాలి. వెంట వెంటనే పండుగలు చేయడం వలన సామూహిక కార్యక్రమాల వ్యవస్థకు భంగం వాటిల్లవచ్చు. అలాగే ఆర్థిక భారం కూడా ఎక్కువవుతుంది. అందువలన సుమారు రెండు నెలలకోసారి ఏదో ఒక సామూహిక పండుగను జరుపుతూ ఉండాలి. దీనిని సామాజిక చైతన్యానికి, సామూహిక ఉల్లాసానికి మరియు జీవనశైలికి గీటురాయిగా భావించాలి. సమర్థులయిన వ్యక్తులు తమ తమ ప్రాంతాలలో ఈ విధమైన పండుగలను జరుపుతూ ఉండాలి.

**పండుగల ఎన్నిక :** హిందూ ధర్మంలో పండుగల సంఖ్య చాలా ఎక్కువ. ఎక్కువ మహాత్యం గల, ప్రేరణలను నింపి, సామూహికంగా జరుపుకోగలిగే పండుగలనే చేసుకోవాలి. సంవత్సరానికి 4–6 సార్లు హర్షోల్లాసాల మధ్య సామూహిక పర్వాలను జరుపుకునే వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే సామాజిక చైతన్యాన్ని సజీవంగా, ప్రగతిపథంలో నడపడానికి సౌకర్యంగా ఉంటుంది. ఈ ప్రకరణలో అందరికీ తెలిసిన కొన్ని మహత్యంతో

కూడిన పండుగలు ఇవ్వబడ్డాయి. పరిస్థితులు మరియు శక్త్యానుసారంగా ఎవరెవరు ఏ ఏ పండుగలు సామూహికంగా జరుపుకోవచ్చునో వివేకంతో నిర్ణయించుకోవచ్చు.

గాయత్రి శక్తి పీఠాలు, ప్రజ్ఞాపీఠాలు, గాయత్రి పరివార్ యుగనిర్మాణ యోజన శాఖలు ఉన్నచోట చైత్ర మరియు ఆశ్వయుజ దుర్గా నవరాత్రులలో సామూహిక సాధనా క్రమాన్ని పాటించడం అనివార్యం. పూర్ణాహుతితో శ్రీరామనవమి, అశ్విన్ నవరాత్రులకు దసరా పండుగను కూడా జతచేయవచ్చు. సాధనా అనుష్ఠాన క్రమాన్ని ఒకరోజు ముందుగా పూర్తిచేసి కొంత కోలాహలాన్ని జోడించి సాధనానుష్ఠాన అంతర్గతంగా ఈ పండుగలను కూడా చేయవచ్చు. నవరాత్రి సాధనలతో పండుగలను జత చేయవలసిన అవసరం లేదు. అయితే కొంచెం సమయాన్ని శ్రమను కేటాయించి ఈ పండుగలను కూడా జోడిస్తే మంచిదే.

ఈ పుస్తకంలో ఇచ్చిన పండుగల వివరాలు – 1.చైత్ర నవరాత్రి – చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి నుండి నవమి వరకు 2. శ్రీరామ నవమి – చైత్ర శుక్ల నవమి 3. గాయత్రి జయంతి – గంగా దసరా – జ్యేష్ఠ శుక్ల దశమి 4. గురుపూర్ణిమ – ఆషాఢ శుక్ల పూర్ణిమ 5. శ్రావణి – రక్షాబంధనం (రాఖీ పూర్ణిమ) – శ్రావణ శుక్ల పూర్ణిమ 6. కృష్ణ జన్మాష్టమి – శ్రావణ కృష్ణ అష్టమి, 7. సర్వపితృ అమావాస్య – ఆశ్వయుజ అమావాస్య 8. శరన్నవరాత్రులు – ఆశ్వయుజ శుక్ల పాడ్యమి నుండి నవమి వరకు 9. విజయదశమి – దసరా – ఆశ్వయుజ శుక్ల దశమి 10. దీపావళి – ఆశ్వయుజ అమావాస్య 11. గీతాజయన్తి – మార్గశిర శుక్ల ఏకాదశి 12. వసంత పంచమి – మాఘ శుక్ల పంచమి 13. శివరాత్రి – ఫాల్గుణ కృష్ణ త్రయోదశి 14. హోళీ – ఫాల్గుణ పూర్ణిమ.

వీటిలో రెండు నవరాత్రుల విధి విధానాలు ఒకేలా ఉంటాయి. కృష్ణ జన్మాష్టమి, గీతాజయంతి విధానం ఒక్కటే. ప్రేరణ పరంగా రెండింటిలో ఏదో ఒక పండుగను చేస్తే చాలు. ఈ పండుగలన్నీ జరుపుకోవాలి. ఇవికాక ఇతర పండుగ దేనినైనా సామూహికంగా జరుపుకోకూడదా? అనే విషయములో ఎటువంటి నిబంధనా లేదు. ఆయా ప్రాంతాలలో వాడుకలో ఉన్నవి, జరుపుకోవడానికి సౌకర్యంగా ఉండేవి, ఉపయోగకరంగా ఉండే పండుగలను సామూహికంగా కార్యక్రమ రూపాన్నివ్వడం కోసం ఎన్నుకోవచ్చు.

కొన్ని ప్రాంతాలలో ఇవేకాక మరికొన్ని పండుగలను గొప్పవిగా నమ్ముతారు. వాటిని కూడా సామూహిక చైతన్య జాగరణ కోసం జరుపుకోవచ్చు. వాటన్నింటినీ విడివిడిగా విధానాలను వ్రాస్తే పుస్తకం చాలా పెద్దదవుతుంది. కాబట్టి సంయమనంతోనే జరుపుకోవాలి. అయితే ఏ ప్రేరణాపద్ధతిలో ఈ పండుగలు జరుపుకునే విధానం తయారైందో అదే పద్ధతిలో ఇతర పండుగలను కూడా జరుపుకునే విధి – వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు. పండుగల సులభతర ప్రారూప్యం ఈ క్రింద ఇవ్వబడింది. ఈ పుస్తకంలో ఇచ్చిన పండుగల విధివిధానం ఈ అనుశాసనానికి అంతర్గతంగానే ఉంటాయి.

## ॥ లోకశిక్షణ – ఆవశ్యకత ॥

పండుగలు సమాజంలో ప్రేరణలను, ఉల్లాసాన్ని జాగృతం చేసేవిగా ఉండాలని ముందే చెప్పడం జరిగింది. వాటిని జరుపుకునే విధానం కూడా ఆ విధంగానే తయారుచేయడం జరిగింది. ఏ పండుగ విధి – విధానమైనా ఈ క్రింది విధంగానే ఉంటుంది. పండుగకు చెందిన ప్రముఖ దేవతా చిత్రంతో వేదికను అలంకరించుకోవాలి. రెండు వైపులా కలశం, దీపం ఏర్పాటు చేయాలి.

- ✤ పండుగతోపాటు గాయత్రీ యజ్ఞాన్ని కూడా జత చేయాలి. దాని ద్వారా స్థూల–సూక్ష్మ వాతావరణంలో ఏర్పడే ప్రభావం, ఇతర విధానాలలో ఉండదు. యజ్ఞం చేయడానికి వీలుకాకపోతే దీపయజ్ఞం నిర్వహించవచ్చు.
- ✤ యజ్ఞం చేసేటట్లయితే దేవ వేదిక ముందు యజ్ఞవేదికను సిద్ధం చేయాలి. ఇనుప కుండీ కూడా వాడవచ్చును. యజ్ఞవేదిక దేవవేదిక ఎదురుగా భూమి మీద ఉంచాలి. కూర్చునే వారు భూమికి కొంచెం ఎత్తులో కూర్చోవాలి.
- ✤ యజ్ఞం చేసే స్థితిలో లేకపోతే వేదిక బల్లపై దీపయజ్ఞం కోసం 24 దీపాలను అలంకరణతో సిద్ధం చేయాలి.
- ✤ శ్రద్ధాళువులై వచ్చిన వారందరిని పంక్తిబద్ధంగా కూర్చోబెట్టాలి.
- ✤ నిర్ణయించిన సమయానికి ముందు యుగసంగీతము, భజన, కీర్తనలు లాంటివి ప్రారంభించవచ్చు. దీనితో వాతవరణం సరసంగానూ, గంభీరంగానూ తయారవుతుంది.

- ✤ యజ్ఞము మరియు పూజకోసం సాధ్యమైనంతవరకు కన్యలను కూర్చోబెట్టాలి. వారు పసుపురంగు వస్త్రాలు ధరించి, పూజ, యజ్ఞము మొదలయిన కార్యక్రమాల సూత్రాలు తెలిసినవారై ఉండాలి. ఇద్దరు నుండి అయిదుగురు వరకు కూర్చోబెట్టవచ్చు.
- ✤ సంగీతం తరువాత పండుగ ఉద్దేశ్యాన్ని, అనుశాసనాన్ని గురించి సంక్షిప్తంగా తెలియజేయాలి. చాలా క్లుప్తంగా ఉండాలి. దాన్ని సాగదీస్తూ కాలాన్ని వృధా చేయకూడదు. విభిన్న కర్మ – కాండలతో కొంచెం, కొంచెంగా సంక్షిప్తంగా, సారగర్భితంగా ప్రేరణాప్రదంగా ఉండాలి.
- ✤ కర్మకాండ ప్రారంభించేముందు అందరిచేత సుస్వరంతో గాయత్రీ మంత్రం చెప్పించాలి.
- ✤ పవిత్రీకరణ మంత్రంతో స్వయం సేవకులు కలశాన్ని చేతిలోకి తీసుకొని పుష్పాలు లేదా మామిడాకులతో అందరి మీద నీళ్ళు చల్లాలి. హాజరైన జన సంఖ్యను బట్టి కలశాలను ఏర్పాటు చేసుకోవాలి.
- ✤ ప్రతినిధులయిన కన్యలతో షట్కర్మలు చేయించాలి.
- ✤ హాజరైన వారందరికీ అక్షతలు, పుష్పాలు అందజేయాలి. వాటిని శ్రద్ధాపూర్వకంగా చేతిలోకి తీసుకొని పూజా భావనలతో ఉండాలి.
- ✤ చందన ధారణతో అందరికీ చందన ధారణ చేయించాలి. కుంకుమ కూడా వాడవచ్చు. అందులో కొంచెం కర్పూరం కలిపితే సువాసన మరియు చల్లని శ్రద్ధ సంచరిస్తుంది.
- ✤ కలశపూజ నుండి రక్షావిధానం వరకు సాధారణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. సమయం తక్కువగా ఉంటే వివేకంతో కొన్ని అంశాలను తగ్గించవచ్చు.
- ✤ పర్వదిన దేవత విశేష పూజకోసం భావనాత్మక వాతావరణాన్ని సృష్టించాలి. దేవత గురించి సంక్షిప్తంగా వివరించాలి. ప్రేరణ కోసం దేవత యొక్క అంగాలలో వాహనం, ఆయుధం, ఆభూషణాలు, సహకరించిన వారి గురించి చెప్పాలి. దీనితో ప్రేరణ, శ్రద్ధలు కలగవలసిన వాతావరణం ఏర్పడుతుంది.

- ✤ ఆవాహన, నమస్కారం తరువాత అందరికీ సంయుక్తంగా షోడశోపచార పూజ చేయాలి.
- ✤ పూజ పూర్తయిన తరువాత ఆ దేవత ఆదర్శాలకు అనుగుణంగా ఏదైనా ఒకటి చిన్నదయినా ఖచ్చితంగా పాటించే నియమాన్ని ప్రేరేపిస్తూ సంకల్పం చేయించాలి.
- ✤ సంకల్పం అయిన తరువాత ముందుగా ఇచ్చిన అక్షతలు, పుష్పాలను సేకరించి దేవవేదిక మీద అర్పించాలి.
- ✤ సంకల్పధారణ చేసి దానిని పాటించగలిగే సామర్థ్యం పొందడానికి యజ్ఞం చేయవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ యజ్ఞము లేదా దీపయజ్ఞాన్ని చెయ్యాలి. యజ్ఞ హారతితో పాటు పర్వదేవత ఆరతి కూడా ఇవ్వాలి. దీపయజ్ఞం చేస్తే, చివరిలో పర్వదేవత ఆరతి ఇవ్వాలి.
- ✤ చివరలో విసర్జన, జయఘోష చేయించాలి. యుగనిర్మాణ సత్సంకల్పాలు చెప్పించాలి. ప్రసాద వితరణతో కార్యక్రమం పూర్తిచేయాలి.

ఈ కార్యక్రమం ప్రతి పండుగకు వర్తిస్తుంది. పర్వదేవతకు అనుగుణంగా అంగాలు, ఆయుధాలు, ఆభూషణాలు - వాహనం మొదలగునవి మారుతూ ఉంటాయి. పర్వప్రసాద సంకల్పంలో కూడా గుణవిశేషధారల క్రమం కూడా మారుతుంది. ఈ పుస్తకాలలో ఇవ్వబడిన పండుగల విధానం ఎటూ ఉంది. లేని వాటి విషయంలో వివేకాన్ని ఉపయోగించి సామాన్య ప్రకరణము, మంగళాచరణ మొదలయిన మంత్రాలను ఎన్నుకొని ఇదేవిధమైన ఒకే అనుశాసనంతో నూతనత్వాన్ని, శోభను మిళితం చేయవచ్చు.

## ॥ పర్వవ్యవస్థ - సూత్ర సంకేతాలు ॥

ఏ పండుగ చేయాలో, దానిని నెలరోజుల ముందే నిర్ణయించుకోవాలి. దీనిని గురించి ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ చర్చిస్తే పరిచితులను ఆహ్వానించాలి. ఒక వారం లేదా మూడు నాలుగు రోజుల ముందు స్త్రీలు, పురుషులు సమూహాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్ళి అక్షతలు ఇచ్చి ఆహ్వానించాలి. అవసరమైతే కరపత్రాలు కూడా పంచవచ్చు. పాల్గొనే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూజా సమయాన్ని

నిర్ణయించుకోవాలి. కార్యక్రమ స్థలంలో అందమైన మండపాన్ని ఏర్పాటు చేసి పర్వదేవతా చిత్రాన్ని అలంకరింపజేయాలి. ఆహ్వానితులందరినీ క్రమబద్ధంగా కూర్చోబెట్టాలి.

పర్వపూజ కోసం వచ్చే జనాన్ని దృష్టిలో పెట్టుకొని స్థలం ఎంపిక జరగాలి. వచ్చిన వారందరూ కూర్చోవడానికి సరిపడా స్థలం ఉండాలి. చెప్పులు విడవడానికి, వాటి రక్షణ కోసం స్వయం సేవకులను ఏర్పాటు చేయాలి.

పురుషులు, మహిళలు క్రమబద్ధంగా కూర్చోవడానికి అనుభవజ్ఞులైన, శాంతపరులైన కార్యకర్తలను వినియోగించాలి. పిల్లలకు ముందుకు దూసుకువచ్చే స్వభావం ఉంటుంది. వారిని నియంత్రిస్తూ ఉండాలి. చిన్న పిల్లలతో వచ్చిన మహిళలను ఒకవైపు కూర్చోబెడితే, పిల్లలు అల్లరిచేసినపుడు వారిని తీసుకొని బయటకు వెళ్ళడానికి సౌకర్యంగా ఉంటుంది. పర్వపూజా సమయంలో అందరివద్దకు అక్షతలు, పుష్పాలు పంపింపచడం, తిలకం పెట్టడం, నీళ్ళు చల్లడం కోసం కార్యకర్తలను ముందుగానే నియమించాలి.

పర్వపూజకు కావలసిన అన్ని వస్తువులను సమయానికి ముందుగానే సేకరించి, సరిచూచుకొని సిద్ధపరచుకోవాలి. అవసరమైన సమయంలో తడుములాట ఉండకూడదు. సమయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ప్రజలకు ఏ సమయం అనుకూలంగా ఉంటుందో ఆ సమయాన్ని ఎంచుకోవాలి. సమయాన్ని ప్రకటించి పూర్తిచేయాలి. దీనివలన వచ్చిన వారి సమయం వృధాకాదు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలలో కూడా ఉత్సాహంగా పాల్గొంటారు.

వాతావరణాన్ని రమణీయంగా, పవిత్రంగా ఉంచే ప్రయత్నం చేయాలి. జండాలు, బ్యానర్లు కట్టాలి. సాంబ్రాణి కడ్డీలు వెలిగించి వాతావరణాన్ని శాంతంగా, శ్రద్ధాపూర్వకంగా తయారుచేయాలి. ఇలాంటి చిన్న చిన్న ఉపచారాల ద్వారా వాతావరణం దివ్యంగా తయారవుతుంది. కార్యక్రమానికి ఖర్చు ఎక్కువ కాకూడదు. ప్రసాదంలో అతి తక్కువ ఖరీదయిన వస్తువులే వాడాలి.

***

# 1. నవరాత్రి పర్వము

నవరాత్రి పర్వము సంవత్సరంలో రెండుసార్లు వస్తుంది. చైత్రశుక్ల పాడ్యమి నుండి నవమి వరకు చైత్రనవరాత్రి ప్రారంభమైన రోజునే నూతన విక్రమ సంవత్సరం ప్రారంభమవుతుంది. విక్రమాదిత్యుడు రాజు కావడమే కాక జనహిత, లోకకల్యాణం కోసం సమర్పిత సాధకుడు కూడా. అతని ఆదర్శనిష్ఠా చరిత్ర......... **సింహాసన్ బత్తీసి...** పుస్తకాలలో దొరుకుతుంది. ప్రజలు మరియు శాసన తంత్రాల ఆదర్శ సమన్వయానికి ప్రతీకలుగా ఆయనను గౌరవిస్తారు. రాజ్యాభిషేకాన్ని నూతన సంవత్సరంతో జతపరచి అతని కీర్తిని అమరం చేయడం జరిగింది. ఇదేవిధంగా నవరాత్రుల చివరిదినం శ్రీరామనవమి అవుతుంది. 2. రెండవ నవరాత్రి ఆశ్వయుజ శుక్లపాడ్యమి నుండి నవమి వరకూ ఉంటుంది. తరువాతి రోజు విజయదశమి వస్తుంది. జ్యోతిష శాస్త్రాల ప్రకారం నక్షత్రాల లెక్కింపు అశ్వినీ నక్షత్రంలో ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఆశ్వయుజ మాసాన్ని జ్యోతిష నక్షత్ర సంవత్సరంలో ప్రథమ మాసంగా పరిగణిస్తారు.

ఈ విధంగా రెండు నవరాత్రి పర్వాలలో ఒక నూతన శుభారంభం అవుతుందనే భావన, నమ్మకం ఉంది. రెంటి మధ్య ఆరునెలల తేడా ఉంది. ఈ సాధనా పర్వం సంవత్సరాన్ని రెండు భాగాలుగా విభజిస్తుంది. ఋతువుల సంధికాలం ఈ పర్వాలలోనే వస్తుంది. సంధికాలం ఉపాసనకు అన్నింటికంటే మహాత్యం గల సమయం. ప్రాతఃకాలం, సాయంత్రం, బ్రహ్మముహూర్తం మరియు గోధూళి వేళ పగలు, రాత్రి సంధికాలము. వీటిని ఉపాసనకి ఉపయోగకరమైనవిగా భావించబడుతోంది. ఇదేవిధంగా ఋతుసంధి కాలంలోని 9-9 రోజుల రెండు నవరాత్రులలో విశిష్ట సాధనా అనుష్ఠానం చేయడానికి అనువైన కాలంగా పరిగణించబడుతోంది. నవరాత్రి పర్వంలో దుర్గావతరణ కథ కూడా జత చేయబడింది. ప్రస్తుత కాలం యుగసంధికాలంగా తత్వవేత్తలు స్వీకరించారు. యుగంలోని భయానక సమస్యల నుండి ముక్తి కోసం యుగశక్తి ఉద్భవించాలనే కోరిక అందరి మనసులలోను ఉదయిస్తుంది. ఇలాంటి స్థితిలో వ్యక్తిగత సాధన కంటే సామూహిక సాధనా అనుష్ఠానాల మహత్యం ఎక్కువగా ఉంటుంది. అందువలననే యుగనిర్మాణ ఉద్యమ సూత్ర

సంచాలకులు ప్రతి ఒక్కరిని నవరాత్రులలో సామూహిక సాధనా అనుష్ఠానాలను విశేషంగా నిర్వహించమని సూచించారు. శక్తిపీఠాలు, ప్రజ్ఞా సంస్థానాలు మరియు పరివార్ శాఖలకయితే ఈ బాధ్యత అనివార్యంగా అప్పగించబడింది. ఇద్దరు, నలుగురు కార్యకర్తలు ఉన్నా కూడా అక్కడ నవరాత్రులలో సామూహిక సాధనా అనుష్ఠాన వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. గత్యంతరం లేని పరిస్థితులలో తమ అనుష్ఠానాన్ని ఇళ్ళలో చేసేవారు కూడా సాయంకాలము సత్సంగము, ఆరతి మరియు పూర్ణాహుతి రోజున సామూహిక కార్యాలలో పాల్గొంటారు. ఇలాంటి ప్రయత్నాన్ని సాధకులందరూ చేయాలి.

## ॥ వ్యవస్థ - క్రమము ॥

సామూహిక సాధన కోసం అందరికీ అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేయాలి. ఎవరిదైనా వ్యక్తిగత స్థలాన్ని కూడా ఉపయోగించవచ్చు. స్థానాన్ని ఎంపికచేయడంలోనూ మన సహజ గతి విధుల వలన వారికి గాని, వారి గతివిధుల వలన సాధనాక్రమంలోను ఎటువంటి అడ్డంకి రాకుండా చూసుకోవాలి.

దేవస్థాపన, సామూహిక సాధనకు బాగా సరిపడా ఉండాలి.

- సాధనా స్థలం వద్ద గాయత్రీ మాత చిత్రపటము, కలశము, దీపమూ ఏర్పాటు చేయాలి. సామూహిక సాధనా స్థలంలో జొన్నలు నాటితే పవిత్రత, సుందరత సంచరిస్తుంది. జొన్నలు ఒకటి, రెండు రోజులముందే నాటవచ్చు. నాటేముందు 24 గంటలు తడిపి ఉంచాలి. అపుడు త్వరగా మొలకెత్తుతాయి.
- సామూహిక సాధనకు కొద్దిరోజుల ముందుగానే జనసంపర్కంతో సాధకుల సంఖ్య పెంచడానికి ప్రయత్నం చేయాలి.
- ప్రేరణనిస్తూ, ప్రభావాన్ని తెలియజేస్తూ, స్నేహపూర్వక ఆహ్వానంతో ప్రోత్సహిస్తే తక్కువ సంకల్పం చేసిన వారుకూడా సాధనా లాభాన్ని పొందుతారు.
- 9 రోజులలో నిత్యం 27 మాలలు జపం చేస్తే 24000 మంత్రాలు అవుతాయి. ఇలా వీలుకాకపోతే రోజుకు 12 మాలలు చొప్పున 108 మాలలు అనుష్ఠానం చేయవచ్చు.
- సాధనాకాలంలో ఉప్పు, కారంలేని ఆహారవ్రతం, ఒకపూట భోజనం, ఫలాలు,

శాఖాహారం లాంటి ఉపాసనా విధానం, బ్రహ్మచర్యం పాటించాలి. చర్మంతో చేసిన చెప్పులు వాడకూడదు. మంచం మీద పడుకోకూడదు. ఎవరి పనులు వారే చేసుకోవాలి. నవరాత్రి సాధన ప్రారంభం రోజు ఉదయం కాని, లేదా ముందురోజు సాయంత్రం కానీ మహత్యాన్ని, నియమాలను వివరిస్తూ ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్వహించాలి.

1. షట్కర్మలు 2. యజ్ఞోపవీత పరివర్తన, యజ్ఞోపవీతం లేనివారికి నవరాత్రి సాధన కోసం యజ్ఞోపవీతాన్ని ధరింపజేయాలి. 3. తిలకం, రక్షాసూత్రం 4. కలశస్థాపన, దీపప్రజ్వలన, పూజ 5. సర్వదేవ ఆవాహనం, పూజ, నమస్కారం 6. స్వస్తివాచనం 7. అనుష్ఠాన సంకల్పం 8. సించనమూ – అభిషేకము 9. పుష్పాంజలి. వీటి మంత్రాలు సామాన్య ప్రకరణంలో ఇవ్వబడ్డాయి.

జప సమయంలో దీపం, అగరుబత్తీలు వెలిగించి ఉంచాలి. అఖండదీపం అవసరం లేదు. అఖండ దీపం పెట్టాలనుకుంటే ప్రాతఃకాలం నుండి సాయంత్రం ఆరతి వరకు ఉంచితే సరిపోతుంది. సాయంత్రం సామూహిక గాయత్రీ చాలీసా, గానం, భజన, కీర్తనలు, ప్రజ్ఞాపురాణం లాంటి సత్సంగ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఆరతితో ప్రతిరోజూ కార్యక్రమాన్ని ముగించాలి.

9వ రోజున సామూహిక పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఏర్పాటుచేయాలి. అవసరాన్ని బట్టి 1,5,9 కుండీల యజ్ఞం ఏర్పాటు చేయాలి. సామూహిక యజ్ఞంలో ఆహుతుల సంఖ్యకు ప్రాముఖ్యత లేదు. పూర్ణాహుతిలో పచ్చివక్కలు, ఎండుకొబ్బరి కురిడీలు ఉపయోగించాలి.

పూర్ణాహుతి తరువాత సామాన్య ప్రసాద వితరణతో కార్యక్రమాన్ని ముగించవచ్చు. వ్యవస్థ అనుకూలంగా ఉంటే సాధకులందరికీ భోజనం ఏర్పాటు చేసి ఉపవాస సమాప్తి చేయించవచ్చు.

అనుష్ఠానంలో దానం కూడా జోడించబడి ఉంది. జ్ఞానదానం సర్వశ్రేష్ఠమైనది. కాబట్టి సాధకులంతా తమ శక్తిని బట్టి యుగసాహిత్యాన్ని ఖరీదు చేసి సాధనా ప్రసాదంగా పంచవచ్చు. చదివి, సురక్షితంగా ఉంచమని చెప్పాలి. అనుష్ఠానం తరువాత ఈ ప్రక్రియను శ్రేష్ఠదానము మరియు బ్రహ్మభోజనముతో సమానంగా

భావించబడుతోంది. యజ్ఞ పూర్ణాహుతితోనే ఈ జ్ఞాన ప్రసాద వితరణ సంకల్పాన్ని చేయించాలి. పూర్ణాహుతి చేయాలనుకుంటే పర్వపూజ తరువాత విసర్జనం చేయాలి. సామూహిక సాధన సంరక్షణ మరియు దోషనివారణ కోసం **శాంతికుంజ్ హరిద్వార్‌కు** తెలియజేయవచ్చు.

***

# ౭. శ్రీరామనవమి

**మహాత్మ్య బోధన :** అవతారాల ఉద్దేశ్యాలు రెండు (1) అధర్మ వినాశనం, ధర్మ స్థాపన (2) సాధు రక్షణ, దుష్కృత్య వినాశనం. ఈ భూమీద ఎప్పుడు, ఏ అవతారదూత వచ్చినా వారు వేళ్ళూనుకున్న అసురత్వాన్ని పారద్రోలి ఊగిసలాడుతున్న దేవత్వాన్ని నిలబెట్టారు. ఎవరు ఈ ప్రయత్నాల వల్ల ఉత్కంఠగా ఉంటారో, ఎవరు ఈ దిశగా వేగంగా పనిచేస్తారో, వారి అంతఃకరణంలో భగవంతుని జ్యోతి ప్రకాశిస్తున్నట్లే భావించాలి. అవతార దూతల జన్మదినాన్ని, జయంతిని జరపడంలో ప్రధాన ఉద్దేశ్యం వారికి ప్రియమైన కార్యాలను, వారు దేహధారణ కారణ అవతారాన్ని, అందుకు వారు సహించిన కష్టాలను అనుకరించడమే.

అవతారాలు ఇరవైనాలుగు లేదా పది ఉన్నాయి. అయితే వాటిలో భగవాన్ రాముడికి, కృష్ణుడికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. వీరి గాథలు, కథలే ప్రఖ్యాతిగాంచినవి. రామలీలలు, కృష్ణలీలలు కూడా వీరివే. దేవాలయాలు కూడా వీరివే ఎక్కువ. ఇతర అవతారాలకు కూడా ప్రతిష్ఠ ఉన్నా, ఈ రెండింటికి ఉన్నంత ప్రఖ్యాతి లేదు. మానవజీవితాన్ని సమున్నత స్థాయికి వికసింపజేసుకోవడానికి అవసరమైన శిక్షణ, విశేషతలు ఈ రెండు అవతారాలలో ఉండడమే అందుకు కారణం. కట్టుబాట్లను పాటించడం, అచంచలమైన కర్తవ్యనిష్ఠ, నిర్మాణాత్మక వ్యవహారాలు, అవినీతితో శక్తివంతమైన సంఘర్షణ – ఇవన్నీ రామచరిత్రలో అడుగడుగునా మనకు కనిపిస్తాయి.

జన్మించిన నాటి నుండి అవతారసమాప్తి వరకు అన్ని సంఘటనల్లో ఉత్కృష్టమైన ఆదర్శవాదమే శ్రీరాముడిని చరితార్థుడిగా చేశాయి. నలుగురు అన్నదమ్ములు బంతి ఆట ఆడతారు. చిన్నవాడయిన భరతుని గెలిపించి ఆనందపరచడానికి ఓడిపోయినట్లు

రాముడు నటిస్తాడు. మనం అపజయం పాలయినా, చిన్నవారికి కీర్తి లభిస్తే మన విషయాన్ని మర్చిపోవాలి. బాల్యంలోనే విశ్వామిత్ర మహర్షి యాగరక్షణ కోసం రాముడ్ని పంపమని అడిగినపుడు, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఆనందంగా తపోవనానికి వెళ్ళారు. లాభం విశ్వామిత్రునికి – తమకేమో యజ్ఞంలో ప్రాణసంకటం ఆయన ఇలా ఆలోచించలేదు. శుభకార్యం ఎక్కడ జరిగినా, ఎవరు చేసినా హృదయపూర్వకంగా ఆలోచించడం అవసరం. వారు ప్రాణహానిని సైతం ఖాతరు చేయకుండా సహాయం చేశారు. బాలలై ఉండీ మహాబలిష్ఠులైన రాక్షసులతో తలబడ్డారు.

సవతి తల్లి కైకేయి వనవాసం చేయాలని ఆదేశిస్తుంది. సవతి తల్లిని సొంత తల్లికంటే ఎక్కువగా గౌరవించి ఆమె ఆనందం కోసం వనవాసాన్ని స్వీకరించాడు. అధికారాన్ని త్యాగం చేసి కర్తవ్యాన్ని నిర్వర్తించాడు. తండ్రి మాట తప్పడానికి సిద్ధపడ్డాడు. కైకేయికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తటపటాయించాడు. రాముడు ఆయన సమస్యను తొలగించాడు. బంధుమిత్రుల వ్యక్తిగత మోహాన్ని తుచ్ఛంగా భావించి, మాట నిలబెట్టుకునే ప్రామాణికతే సజ్జనుల గొప్పదనం. వనవాసాన్ని స్వీకరించి రాముడు తండ్రికి తన ప్రామాణికతను, మాట నిలబెట్టుకోవలసిన అవసరాన్ని తెలియజేశాడు.

చిత్రకూటంలో భరతుడు కలుస్తాడు. తిరిగి అయోధ్య రమ్మని బ్రతిమాలుతాడు. రాజ్యం సుఖభోగాలకు నిలయం. రాముడు తన తమ్ముడిని రాజుగాను మరియు తాను తపస్విగాను ఉండడమే తనకు సంతోషమని చెబుతాడు. సుఖాలతో నిండిన జీవితం కంటే పరమార్థ ప్రయోజనాల కోసం కష్టాలను సహించడమే శ్రేయస్కరం. వారు సౌకర్యాల ప్రయోజనాన్ని స్వీకరించారు. ఓడిపోయి శిథిలమైన శరీరాన్ని న్యాయానుగుణంగా సమర్థిస్తూ ప్రచండ బలశాలురతో తలపడతారు. తన కాళ్ళమీద తాను జీవిస్తూ నిస్వార్థభావంతో ఋషులూ, శిష్యుల మార్గాన్ని నిత్యం శుభ్రం చేసే శబరి భక్తిని ఆ యోగులకంటే ఎక్కువగా గుర్తించి, అభినందించడం కోసం ఆమె జన్మించిన ఇంటికి వెళతాడు. కులాల మీద ఆధారపడిన ఉచ్ఛ–నీచాల అవాంఛనీయ మూఢత్వాన్ని గుర్తించి శబరి యిచ్చిన పళ్ళ తొక్కలను తింటాడు.

శూర్పణఖ రూపాన్ని, వైభవాన్ని స్వీకరించకుండా ఏకపత్నీ వ్రతధర్మాన్ని చాటిచెప్పాడు. అసురత్వంతో యుద్ధం చేయడానికి తమకు జరిగే ప్రత్యక్ష హానిని

చూసి అన్నీ తెలిసిన మనుషులు సహకరించకపోతే, ఏమీ తెలియని వెనుకబడిన జాతులకు చెందిన వానరసేనను సంఘటితపరచడం ద్వారా పాపాత్ములు బయటకు ఎంతో బలవంతులుగా కనిపించినా లోపల అత్యంత బలహీనంగా ఉంటారని, వారికి వ్యతిరేకంగా మానసిక బలంగల వారు ముందుకు వస్తే అసురత్వాన్ని నిర్జించడం ఎంతో కాలం పట్టదని లోకానికి తెలియజేశాడు. అనేక వరాలతో శక్తి సంపన్నుడైన రావణుడు మరణించినపుడు అతని శరీరంలో అనేక బాణాలు వ్రణాలను చేసినపుడు రాముడు – నా బాణం ఒకటే – మిగిలిన గాయాలు అతని కుకర్మలవి. వాటంతట అవే పగిలినవి అని చెప్పాడు. న్యాయం, నీతి, సత్యాలతో వేయి ఏనుగులు బలం ఉంటుంది. వారు సాధనాలేవీ లేకపోయినా చివరికి విజయం సాధిస్తారు. ప్రజల ప్రసన్నత కోసం భార్యను అడవికి పంపడం, యజ్ఞానికి భార్య అవసరం తెలిసీ ఏకపత్నీ వ్రతాన్ని పాటించి రెండవ వివాహానికి అంగీకరించకపోవడం, వృద్ధాప్యంలో తపసాధన చేస్తూ వానప్రస్థం, సన్యాస పరంపరలను స్వీకరించడం లాంటి అనేక సంఘటనల వర్ణన వేలప్రవచనాలు యిచ్చినా చాలదు. భగవాన్ రాముడు జీవన ఆదర్శాలను కేవలం నోటితోనే చెప్పడం కాక ఆచరించి చూపించాడు.

రాముడికి సహకరించిన బంధుమిత్రులు కూడా అలాంటి సచ్చరిత్ర కలవారే. వారు తమ సమయానుకూల ప్రయోజనాలు కోసం కల్తీ మనుషులను సమర్థించలేదు. వారి సహాయాన్ని తీసుకోలేదు. లక్ష్మణుడు అనన్య సేవకునిగా అన్నకు సహకరించాడు. వనవాసానికి వెళ్ళవలసిన అవసరం లేకపోయినా అన్నకు బాసటగా వెళ్ళాడు. ఆయన భార్య ఊర్మిళ, తల్లి సుమిత్ర కూడా ఆ ఆదర్శాల నుండి వెనక్కి మళ్ళించలేదు. సరికదా తమ మోహాలను నియంత్రించుకొని ఆయనను ప్రోత్సహించారు. భరతుడు అన్న రాజసింహాసనం అధిష్ఠించకపోతే ఆయన పాదుకలను సింహాసనంపై ఉంచి, అన్నలాగే తపస్వి జీవితాన్ని జీవిస్తూ రాజ్యాన్ని పాలించాడు. పడవ నడిపేవాడు ఆయనను గంగానదిని దాటించాడు. నిషాధరాజు భరతుడు తన సేనతో రాముడిని చంపడానికి వచ్చాడని శంకించి నావలన్నింటిని ముంచివేసి భరతుని ఆక్రమణ సఫలం కాకూడదని భావించాడు. తరువాత భరతుని నిర్మలత్వాన్ని తెలుసుకుని ఆనందంగా భరతుని రాముని వద్దకు తీసుకెళ్ళారు. ఇది మరోమాట. తన ప్రాణాన్నయినా యిచ్చి

అన్యాయాలతో పోరాడాలనేది నిషాదరాజు గొప్పతనం. రామునికి ఇలాంటి మిత్రుల సహకారమే లభించింది.

వృద్ధుడయిన జటాయువు జీవించి ఉన్నంతవరకు ఒక స్త్రీని అవమానం నుండి రక్షించాలని రావణుడితో యుద్ధం చేశాడు. అతడు ప్రాణాన్ని పోగొట్టుకున్నా బలవంతుడైన దుర్మార్గుడితో పరాభవం పాలుకాలేదు. కోతులు, ఎలుగుబంట్ల త్యాగం, బలిదానం చెప్పనక్కరలేదు. సముద్రం లోతు తగ్గి అవినీతితో పోరాడే వానరులకు విజయం లభిస్తుందని ఒక ఉడత సైతం తన వెంట్రుకలలో ధూళిని నింపుకొని సముద్రంలో వెదజల్లేది. విభీషణుడు తన సుఖాలను వదలివేశాడు. కుటుంబ సంబంధాల పక్షపాతాన్ని వదలివేశాడు. కష్టాన్ని సహించాడు. న్యాయాన్ని సమర్థించడానికి రాముడ్ని సమర్థించాడు. స్వయంగా శ్రేష్ఠులయిన వారే ఆయనను శ్రేష్ఠుడిగా గుర్తిస్తారు. వారే ఆయనకు సహకరిస్తారు. ఇలాంటి అనేక సంఘటనలు అనేక ప్రసంగాలలో చెప్పబడ్డాయి. వాటిలో నీతి, ధర్మం, సదాచారం, సంయమనం, పరమార్థం, దయ, ఆధ్యాత్మికత, అడుగడుగునా నిండి ఉంటాయి. రామనవమి సందర్భంగా అలాంటి సంఘటనలను వినిపించడం వలన సాధారణ ప్రజలలో రామభక్తి రూపంలో ఆయనను అనుసరించే ప్రేరణ కలుగుతుంది.

రామనవమి ఆరు రోజుల తరువాత చైత్రశుద్ధి పౌర్ణమికి హనుమాన్ జయంతి వస్తుంది. అనన్య రామ సేవకులలో హనుమంతుడు ఒకడు. భజన, పూజలు హనుమంతుడు చేయలేదు. కాని తన శరీరాన్ని, మనసును సర్వభావాలతో రామునికే సమర్పించాడు. సముద్ర లంఘనం, లంకాదహనం, పర్వతాన్ని ఎత్తడం లాంటి కఠినాతి కార్యాలను చేయడంలో సమర్థతను ప్రదర్శించాడు. తన సుఖాలను మరచిపోయాడు. పెళ్ళి లేదు, పిల్లలు లేరు. ఉద్యోగం లేదు, వ్యాపారం లేదు, బంగ్లా లేదు, తమను తాము విస్మరించుకున్న వారే భగవంతుని కార్యం చేయగలుగుతారు. అదే వారి భక్తికి గీటురాయి. ఈ సజీవ శిక్షణ హనుమాన్ చరిత్రలో దొరుకుతుంది. రామనవమి అలాంటి సందేశాలు, ప్రేరణలతో నిండి ఉంటుంది. భగవంతుడు రాముడి నిజమైన శ్రద్ధ ప్రదర్శించడానికి ఆయనను, ఆయన సందేశాన్ని హృదయంలో పదిలపరచుకోవాలి. తమ క్రియా నడవడికను మార్చుకోవాలి. బొట్టు పెట్టుకోవాలి. ఆరతి ఇచ్చి నామజపం చేసినంత మాత్రాన భక్తి సిద్ధించదు.

## ॥ పర్వపూజా క్రమం ॥

- ❖ భగవాన్ శ్రీరాముడి చిత్రపటాన్ని వేదికపై అలంకరించాలి. అలాగే సీతాదేవి, బంధుగణాలు, ఆదర్శ సేవకులు హనుమంతుని చిత్రాలను కూడా ఉంచాలి.
- ❖ పర్వవ్యవస్థ క్రమానుసారం వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సామాన్య పూజను రక్షావిధానం వరకు పూర్తిచేయాలి.
- ❖ తరువాత వరుస క్రమంలో శ్రీరాముడు, సీత, బంధువులను మరియు భక్తి హనుమానుని ఆహ్వాన మంత్రాలతో ఆవాహనం చేయాలి. శ్రీరాముని వ్యక్తిత్వం వీరందరి సహకారంతోనే పూర్ణమవుతుంది. ప్రతి ఒక్కరి ఆవాహనానికి ముందు వారి మహత్యాన్ని సంక్షిప్తంగా చెబుతూ ఉండాలి. మహాత్మ్య బోధన ప్రకరణం నుండి గాని లేదా సామాన్య జ్ఞానంతోగాని చెప్పవచ్చు. మంత్రోచ్చారణతోపాటు నిర్ధిష్ట భావనలతో ఆవాహన చెయ్యాలి.

## ॥ శ్రీరామ ఆవాహన ॥

భగవాన్ శ్రీరాముని పావన జన్మదిన సందర్భంగా వారి వెలుగు అందరి అంతఃకరణాలలో, వాతావరణంలో అవతరించుగాక. తద్వారా వారికి అనుగుణంగా నడవడికను ఉంచుకొని, జీవితంలో శ్రీ, సమృద్ధి, సంతోషాలను పొందుగాక.

**ఓం దాశరథయే విద్మహే, సీతావల్లభాయ ధీమహి।**
**తన్నో రామః ప్రచోదయాత్ ॥** - రా.గా.
**ఓం రామ ఏవ పరం బ్రహ్మ, రామ ఏవ పరన్తపః।**
**రామ ఏవ పరం తత్వం, శ్రీరామో బ్రహ్మతారకమ్।** - రా.రహ.1.6
**ఓం శ్రీరామాయ నమః ॥**

## ॥ సీతా ఆవాహన ॥

పవిత్రతకు, నిష్ఠకు ప్రతిరూపమైన సీతామాత పవిత్ర ప్రవాహంగా మారి అందరిలో సంచరించుగాక. దానితో అసంపూర్ణం నుండి పూర్ణాన్ని పొందాలి.

**ఓం జనకజాయై విద్మహే, రామప్రియాయై ధీమహి।**
**తన్నః సీతా ప్రచోదయాత్ ॥** - సీ.గా.

**ఓం ఉద్‌భవస్థితి సంహారకారిణీం క్లేశ హారిణీమ్‌।**
**సర్వశ్రేయస్కరీం సీతాం నతో హం రామవల్లభామ్‌ ॥** - రా.చ.మా
**ఓం శ్రీ సీతాయై నమః ॥**

## ॥ బంధు ఆవాహన ॥

భరతుడు, లక్ష్మణుడు, శతృఘ్నుడు ఆదర్శ బంధువులు భావనను అందరిలో పెంపొందించుగాక. దానితో ద్వేషం, కలహాలు నశించి సహకారంతో అందరూ సుఖంగా వుందురుగాక.

**ఓం బాహూ మే బలమిన్ద్రియ ౘ (గ్వం), హస్తౌ మే కర్మ వీర్యమ్‌।**
**ఆత్మా క్షత్రమురో మమ ॥ ఓం శ్రీరామానుజేభ్యో నమః ॥** - 20.7

## ॥ హనుమాన్‌ ఆవాహన ॥

భక్తరాజు హనుమంతుడు ప్రభువు సమర్పించిన ప్రచంఢ ధారగా అవతరించి, సంచరించుగాక. దానితో స్వార్థ, నిష్క్రియా బంధనాలు తెగి, అసురత్వం క్షీణించి, జీవనం ధన్యమవుగాక.

**ఓం అంజనీసుతాయ విద్మహే, వాయుపుత్రాయ ధీమహి।**
**తన్నో మారుతిః ప్రచోదయాత్‌ ॥** - హ.గా.
**ఓం శ్రీ హనుమతే నమః ॥**

ఆవాహన తరువాత అందరికీ షోఢశోపచార పూజ పురుష సూక్తంతో చేయాలి. పూజ అయిన తరువాత పర్వప్రసాద రూపంలో మర్యాద ధారణా సంకల్పం చేయించాలి.

**......... నా మాహఉం మర్యాదాపురుషోత్తమ - భగవతో రామచన్ద్రస్య జన్మ పర్వణి దేవసంస్కృతి మర్యాదానురూపేణ స్వకీయ చిన్తన - చరిత్ర - ఆకాంక్షా, నిర్మాణార్థం అద్య ప్రభృతి ............ పర్యన్తం పరిపూర్ణ నిష్ఠాపూర్వకం సంకల్పం అహం కరిష్యే।**

సంకల్పం తరువాత యజ్ఞము, దీపయజ్ఞము, ఆరతి మొదలయినవి పూర్తి చేయాలి. జయఘోష, ప్రసాద వితరణలతో కార్యక్రమాన్ని పూర్తిచేయాలి.

***

# 3. గాయత్రి జయంతి గంగా దసరా

**మహత్మ్య బోధన :** సృష్టి ఆరంభంలో బ్రహ్మదేవుడు ఏ శక్తి సాధనతో విశ్వ నిర్వహణకు కావలసిన జ్ఞానం, విజ్ఞానం, అనుభవం మరియు పదార్థాలను ప్రాప్తించుకోవడంలో విజయం సాధించాడో, పౌరాణిక ప్రతిపాదనల ప్రకారం ఆ శక్తి పేరే గాయత్రి. బ్రహ్మ దేవునిలాగా మానసిక శక్తిని, భౌతిక బలాన్ని పొంది నిర్మాణము మరియు అభివృద్ధి ఉద్దేశ్యముతో ముందుకు సాగే జీవన ప్రక్రియకు కూడా ఈ శక్తియే అవసరమవుతుంది. గాయత్రీ మంత్రంలో అలాంటి తత్త్వాలు ఉన్నాయి. ఉపాసన – తపశ్చర్యల ద్వారా ఈ తత్త్వాలను వైజ్ఞానికంగా మన లోపల బయట అభివృద్ధిపరచుకోవచ్చు. గాయత్రి మాతను వేదమాత, జ్ఞానగంగోత్రి, సంస్కృతి జనని, ఆత్మ బల అధిష్ఠాత్రి అని అంటారు. ఇది గురమంత్రము. భారతీయ ధర్మానుయాయులకు ఇది ఉపాసనా మంత్రము. సార్వభౌమిక ఉపాసనా పదాన్ని పొందగలిగే అన్ని విశేషతలు దీనిలో ఉన్నాయి. ఈ జ్ఞాన విజ్ఞానాల దేవి గాయత్రి, ఆమె జన్మదినం – గాయత్రీ జయంతి.

ఇదే రోజు గంగామాత భూమిమీద అవతరించింది. స్థూల గంగ భూమిని అభిషేకించింది. ప్రాణుల దాహాన్ని తీరుస్తున్నది. మాలిన్యాన్ని తొలగించి శాంతినిస్తున్నది. ఆధ్యాత్మిక రంగంలో ఇవన్నీ గాయత్రీ రూపంలో జ్ఞానగంగ నిర్వర్తిస్తున్నది. గాయత్రీ మహాశక్తి అవతరణ గంగావతరణతో చక్కగా కలుస్తుంది. ఒకటి సూక్ష్మం. రెండవది స్థూలం. ఒక తత్త్వంగా వ్యాఖ్యానిస్తే, అత్యుక్తి కానేరదు.

సాగర రాజు యొక్క అరవై వేల పుత్రులు తమ దుర్మార్గపు పనుల కారణంగా అగ్నిలో జలించిపోతున్నారు. వారి కష్టాన్ని నివారించగలిగే శక్తి ఒక్క గంగకు మాత్రమే ఉంది. సాగర వంశానికి చెందిన భగీరథుడు స్వర్గంలో ఉన్న గంగను భూమిమీదకు తీసుకురావాలని నిశ్చయించుకున్నాడు. అందుకోసం కఠోర తపస్సును ప్రారంభించాడు. ఆ నిస్వార్థమైన, పరమార్థపూరిత శ్రమని చూసి గంగ భూమిమీదకు వచ్చింది. అయితే ఆమెను ధారణ చేయగలవారెవరు? అందుకు తగిన పాత్రత కావాలి. శివుడు తన జటాలలో గంగను ధరించి ఉద్ధృతిని తేలికపరచాడు. గంగ అవతరించింది. సాగరపుత్రులు ఆమె ప్రతాపంతో స్వర్గానికి చేరారు. అసంఖ్యాకులకు ప్రయోజనం కలిగింది.

ఆత్మశక్తి ఋతుంభర ప్రజ్ఞావతరణ కూడా గంగావతరణ స్థాయిదే. అది పునరావృతం కావడం నేడు చాలా అవసరం. ప్రపంచం అంతా పాపతాపాలతో జలించిపోతోంది. ఈ విపత్కర పరిస్థితులనుండి ఉత్కృష్టత, ఆదర్శవాదాల జ్ఞాన గంగ మాత్రమే కాపాడగలదు. ఆ జ్ఞాన గంగ అవతరణ అంత సులభంగా జరుగదు. దీనికోసం జాగృత ఆత్మలు భగీరథుని పాత్ర పోషించాలి. జ్ఞాన యజ్ఞ విస్తరణ కోసం, భావనాత్మక నవనిర్మాణం కోసం, నిస్వార్థంతో పరమార్థ పరాయణులై శ్రమించాలి. అప్పుడు కఠినము, అసంభవముగా కనిపించే ప్రక్రియ సంభవం కావడమే గాక సరళంగా కూడా కనిపిస్తుంది. ఆ యుగ పరివర్తన కారకమైన ప్రచండ శక్తిని కీర్తి కాంక్ష కలవారు, అహంకారాన్ని పోషించే క్షుద్ర వ్యక్తులు ధారణ చేయలేరు. దానిని ధారణ చేయడానికి తపస్వి మనస్వి మరియు తేజస్వి అయిన శంకరుడు కావాలి. అలాంటి ప్రఖ్యాత వ్యక్తులు నవయుగ పరివర్తన అయిన జ్ఞాన గంగను తమ మస్తిష్కాలలో ధరించినపుడు దాని ప్రవాహం ముందుకు సాగుతుంది. దుర్మార్గులు, దుర్భావనాగ్రస్తులు, పతోన్ముఖులైన సాగర పుత్రుల ఉద్ధరణే కాక సర్వసాధారణ ప్రజలకు కూడా సుఖశాంతుల ద్వారాలు తెరుచుకుంటాయి. భగీరథుడు, శంకరుల భూమికను పోషిస్తూ జ్ఞానగంగ అవతరణ కోసం గాయత్రీ జయంతి పుణ్య పర్వదినాన సంకల్పం చేయాలి. ఆ సంకల్పానికి కటిబద్ధులై ఉండాలి.

ఈ పండుగ గొప్ప ప్రేరణలనిస్తుంది. స్వర్గం నుండి భూమి మీదకు అవతరణ. హిమాలయాల సుఖ సౌకర్యాల త్యాగం, కష్టసాధ్యమైన లోక కళ్యాణ ప్రవృత్తి. సూక్ష్మం నుండి సిద్ధించుకోవడానికి సుదూర ప్రాంతాలను అభిషేకించే తప సాధన. భూమి దాహాన్ని తీర్చడానికి తన అస్తిత్వాన్ని త్యజించి చేసే సాధన. ప్రతి ఒక్కరిని ప్రభావితం చేసి సహకరించే తత్పరత, హిమాలయాల నిరంతర అనుదానం, మేఘాల భరోసా, కాలువలు, నదుల ఆత్మ సమర్పణ లాంటి అనేక ప్రయోజనాలు ఉద్భవిస్తాయి. గంగోత్రి నుండి చిన్న ధారగా ప్రారంభమై బెంగాల్‌లో ప్రవేశించేసరికి వేలాది ధారలుగా విస్తరిస్తుంది. ఇదే గంగావతరణ ప్రక్రియ. ఏ వ్యక్తిలో కూడా అది అవతరిస్తే వారు గంగలాంటి దృష్టికోణ చరిత్రను, కర్తవ్యాన్ని పాటించాలి. గాయత్రి తన ప్రత్యక్ష ఉదాహరణలతో సహా ప్రతి జాగృత ఆత్మకు జీవితాన్ని సదుపయోగం చేసుకునే క్రియాకలాపాలు ఇవే అని ఉద్బోధిస్తుంది.

గాయత్రి మంత్ర 24 అక్షరాలలో 24 శిక్షణలున్నాయి. అవి ఈనాడు కూడా వ్యక్తులకు, సమాజానికి సరియైన మార్గదర్శనం చేస్తాయి. ఈ శిక్షణలు గాయత్రీ స్మృతిలోని 24 శ్లోకాలలో ఉన్నాయి. ఇదే ప్రకారం గాయత్రి మంత్రంలో 9 పదాలు, 3 వ్యాహృతులు, 1 ప్రణవం – ఈ 13 పదాల వివేచన గాయత్రీ గాథలో 13 శ్లోకాల రూపంలో చేయబడింది. ఈ రెండు సంకలనాలను గాయత్రి మహా విజ్ఞాన్, రెండవ భాగంలో చదవవచ్చు. దీని ఆధారంగా గాయత్రీ మంత్ర ఛాయలో వ్యక్తి నిర్మాణం, సమాజ నిర్మాణాలకు కావలసిన అన్ని విషయాలమీద దృష్టి సారించవచ్చు. సాధారణంగా గాయత్రీ మంత్ర పదాల అర్థం కూడా ప్రేరణలతో నిండి ఉన్నది.

**భూః భువః స్వః** మూడులోకాలు. మూడింటిలోను ఓం పరమాత్మ నిండి ఉన్నాడు. ఇదే శీర్షభాగమైన ప్రణవం మరియు వ్యాహృతుల తాత్పర్యం. శరీరాన్ని భూః అని, మనసుని భువః అని, అంతరాత్మను స్వః అని అంటారు. వీటిని స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు అని కూడా అంటారు. వీటిలో పరమాత్మ వ్యాపించి ఉంటాడు. ఇది పరమాత్మ గృహం, దేవమందిరం, పుణ్యతీర్థం. దీనిని ఎప్పుడూ నిర్మలంగా, సంస్కారవంతంగా, ఉంచుకోవాలి. దుర్భావనలకు, దుష్టప్రవృత్తులకు అందులో స్థానం ఉండకూడదు. వ్యక్తి, కుటుంబం, సమాజం కూడా భూః భువః స్వః వీటిని పరమాత్మ మూర్తి స్వరూపంగా, బాధ్యతాయుతంగా భావించాలి. గాయత్రీ శీర్షభాగమైన భూః భువః స్వఃల ప్రేరణ ఇది.

**తత్** అంటే ఆ. ఈ అంటే ప్రత్యక్ష ప్రియము. ఆ అంటే పరోక్ష శ్రేయము. మనం వ్యసనాలు, కోరికలు మోహంలో పడి వాటిని తీర్చుకోవడం వరకే పరిమితం కాకూడదు. ఈ ఇది అంటే దగ్గరగా ఉండేవికదాని అంతా అవే అని భావించకూడదు. ఆ మీద దృష్టి నిలపాలి. అంతరాత్మ పిలుపును, మరణోత్తర స్థితిని, ఈశ్వరుని ఆదేశాలను పూర్తిచేసెడి, పవిత్ర కర్తవ్యాల నిర్వహణ లాంటి గొప్ప సత్యాల మీద కూడా దృష్టి నిలపాలి. స్వార్థంతో ఆలోచనలను పరిమితం చేసుకోకుండా, విశాలమైన, ఉదాత్తమైన, దూరదృష్టి కోణాన్ని అలవరచుకోవాలి. కార్యపద్ధతులను వాటిమీదే ఆధారపడి నిర్ధారించుకోవాలి. ఇదే గాయత్రీ ప్రథమ పదం తత్.

**సవితుః** సృష్టికర్త – తేజస్వి, ఈశ్వరుడు ఈ రెండు గొప్ప విశేషతలతో పరిపూర్ణుడు. మనం కూడా వారిని అనుకరించాలి. విధ్వంస, వినాశకర ప్రవృత్తులను వదిలి వేయాలి. నిర్మాణాత్మక, విధేయాత్మక క్రియా కలాపాలను ఆచరించాలి. మనం ఏమి చేయగలం, ఏమి కాగలం, వీటిమీదే దృష్టి కేంద్రీకరించాలి. ప్రపంచంలో అవాంఛనీయత అభావం వలనే అవాంఛనీయత ద్యోతకమవుతుంది. అంధకారంతో పోరాడడం వ్యర్థం. వెలుగును సృష్టిస్తే అంధకారం దానంతట అదే తిరోగమిస్తుంది.

**రెండవ అర్థం తేజస్వి.** బానిసత్వం, మాలిన్యం, విలాసం వంటి దుష్టవృత్తులను ఎప్పుడూ స్వీకరించకూడదు. ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకోవాలి. స్వతంత్ర చింతన మరియు కర్తవ్యాలను ఆచరించాలి. సర్వతోముఖ స్వచ్ఛతలోని అభిరుచిని ఆస్వాదించాలి. భవ బంధనాల నుండి మనస్సును, విశృంఖలత్వం నుండి శరీరాన్ని అవాంఛనీయ ఆచారాల నుండి సమాజాన్ని బంధవిముక్తి చేయాలి. ఈ లక్ష్యంతో ముందుకు సాగితే అదే తేజస్వి స్వరూపమవుతుంది. ఇందుకోసం మనం మనుష్యులము తపస్యులమూ కావాలి. అప్పుడు మన యొక్క దీపం లాంటి ఉపయోగకరమైన తేజస్సు కాంతిని, ప్రభావాన్ని సర్వత్రా చూడవచ్చు. దాని ఆధారంగా స్వర్గ వాతావరణాన్ని సృష్టించవచ్చు. ఇదే సవిత పదానికి సృష్టికర్త, తేజస్వి అయ్యే నిజమైన స్వరూపము.

**వరేణ్యం** అంటే వరించే యోగ్యత. ఎన్నుకునే యోగ్యత అని అర్థం. ఈ సృష్టిలో చెత్త చెదారానికి కూడా తక్కువేమీ లేదు. నీచమైన ఆలోచనలు, మూఢనమ్మకాలు, హేయమైన ఆచారము మరియు దుర్మార్గులతో ఈ భూమి నిండి ఉంది. వాటిలో కేవలం శ్రేష్టమైన వాటినే మనం వరించాలి. అవాంఛనీయతతో నిండిన వాటిని స్వీకరించకూడదు. సహకరించకూడదు.

**భర్గో** పదానికి 'వేయించడం' అని అర్థం' మన లోపల ఉన్న దుర్భావనలను, అవాంఛనీయ గుణ కర్మ స్వభావాలను వదలివేయవలసిందే. కుటుంబంలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను మార్చుకోవాలి. సమాజంలో అన్ని క్షేత్రాలలో నిండి వున్న దుష్ప్రవృత్తులను పెకలించి వేయాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి భగవద్గీతలో కృష్ణభగవానుడు యిచ్చిన ఉపదేశమే గాయత్రీలోని భర్గపదం ఇస్తుంది. ధర్మస్థాపన, అధర్మ నిర్మూలనే భగవంతుని అవతారాల ప్రధాన ఉద్దేశ్యము. పెద్ద పొయ్యిలో

శెనగలు, బఠానీలు మొదలయిన వాటని వేయించిన విధంగా మన తేజస్సు అవాంఛనీయతను వేయించడంలో సమర్థంగా ఉండాలి. ఇది భర్గ శబ్ద ప్రేరణ.

**దేవస్య** దేవత్వాన్ని సూచిస్తుంది. ప్రజలు తీసుకోవడంలో ఆనందాన్ని అనుభవిస్తారు. ఇవ్వడంలో ఉన్న ఆనందం అంతకన్నా మధురమైనది. దీనిని ఆస్వాదించిన వారి అంతఃకరణం నిరంతరం ఆనంద ఉల్లాసాలతో నిండి పోతుంది. ఇచ్చే స్వభావం వున్న వాడే దేవుడు. కోరికలతో అలమటించేవాడు దానవుడు. మనం దానవులం కాదు. దేవతలుగా మారాలి. మస్తిష్కంలోని దివ్యత్వాన్ని దర్శిస్తూ ఉండాలి. సమాజాన్ని దేవాత్మలు నిండి ఉన్న స్వర్గీయ పరిస్థితులతో నింపడం కోసం ప్రయత్నించాలి. దేవతారాధన అంటే దేవ ప్రవృత్తులను అభివృద్ధిపరచడమే. గాయత్రీ మంత్రంలోని దేవస్య పదం ఈ సందేశాన్నే ఇస్తుంది.

**ధీమహిః** అంటే ధారణ చేయడం. శ్రేష్ఠమైన, ధర్మ కర్తవ్యాలను కేవలం చెప్పడం, వినడం, చదవడం, వ్రాయడం వరకే పరిమితం చేయకూడదు. వాటి మూల స్వభావాన్ని మస్తిష్కాన్ని దాటించి భావనా క్షేత్రంలో, ఆకాంక్షలతో కలిపి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయాలి. కథ, ప్రవచనం, స్వాధ్యాయం, సత్సంగం, మననం , చింతనల ఆధారంగా అనేక ఆదర్శాలను సంస్కరించుకునే పద్ధతిలో ప్రజలను ఆకర్షించవచ్చు. అయితే అంతవరకే పరిమితం కాకూడదు. మూలాన్ని ఆచరణలోకి పరిణతి చెందించకపోతే అంకురించని బీజంలాగా భావించవలసి వస్తుంది. గాయత్రీలోని ధీమహీ పదం ఔచిత్యాన్ని స్వీకరించడమే కాదు. తదనుకూలంగా ఆచరణ కూడా ఉండాలి అని చెబుతోంది.

**ధియో** అంటే బుద్ధి, వివేకం, శ్రద్ధ అని అర్థం. ఈ బీజ అంకురిత రూపమే వ్యక్తిత్వము. మనిషిలోపలి స్థితి ఏవిధంగా ఉంటే అతని బయటి క్రియాకలాపాలు కూడా దాదాపు అదే స్థాయిలో ఉంటాయి. ఇది అంతఃకరణ ఆంతరిక శ్రద్ధను సూచిస్తుంది. అక్కడ నుండే బుద్ధి, మనస్సు మరియు శరీరాల గతి విధులకు ప్రేరణ లభిస్తుంది. మన శ్రద్ధ నిష్ఠలలో పశు ప్రవృత్తులు నిండి ఉన్నపుడు మస్తిష్కంలో ఆదర్శాల ప్రవచనం శరీరంలో ధార్మికతా ఆడంబరం పెరిగినా కూడా ఫలితం శూన్యం. గర్వం పెరుగుతూ ఉంటుంది. గాయత్రిలోని ధియో పదం శ్రద్ధ, నిష్ఠ,

ఆకాంక్షల మర్మస్థలాన్ని స్పృశిస్తూ, పరివర్తనం తాళం చెవినే అక్కడ తిప్పడాన్ని సూచిస్తుంది. ఇక్కడ ధియో అంటే ఋతంభరా ప్రజ్ఞ అని అర్థం. సాధారణ తెలివిగలవారు, బుద్ధిమంతులకు కూడా సన్మార్గం వైపు వెళ్ళే శిక్షణ ఇందులో ఉన్నది.

**యోనః** అంటే మా, మా అందరి అని అర్థం. ఒంటరితనం పనికిమాలినది. ధనం, భోగం, కీర్తి, వైభవం, అధికారాలను పొందడానికి అందరూ ప్రయత్నిస్తూనే ఉంటారు. భక్తులు, ధర్మాత్ములు అని చెప్పబడేవారు కూడా ఇలాంటి కుష్ఠురోగులు లాగానే కనిపిస్తూ ఉంటారు. వారు కూడా తమ కోసము స్వర్గము, ముక్తి, సిద్ధి, ప్రతిష్ఠ కావాలనుకుంటారు. ఈ క్షుద్ర భావనల కారణంగా వారి పూజ, ఉపాసన కూడా వ్యాపారము, ఉద్యోగాలలాగనే స్వార్థంలోమునిగిపోతాయి. వాటివలన వారికీ, సమాజానికీ ఎటువంటి ప్రయోజనం వుండదు. నీచత్వానికి మారుపేరే స్వార్థము. వారు తాము పొందిన ప్రయోజనాల నుండి స్వతాహాగా లాభాన్ని పొందలేరు. ఇతరులకు ఆ ప్రయోజనాన్ని పంచలేరు. ఒంటరి వ్యక్తి ఉన్నతిని పొందినా ఈ కలుషిత వాతావరణంలో ఆ లాభాన్ని అనుభవించలేడు. దుష్టులు, అసూయపరులు వారిని నిరంతరం సతాయిస్తూనే ఉంటారు. తాపీగా కూర్చోనివ్వరు. ఏదయినా ఆలోచించదలచుకుంటే నేను అనే తుచ్ఛమైన పరిధిలో కాక మేము అనే పదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలి. అలాగే పని చేయాలి. తమను తాము సమాజంలో ఒక అంగంగా గుర్తుంచుకోవాలి. సామాజిక ప్రగతే నా ప్రగతి అని భావించాలి. యోనః అనే పదం ఈ ప్రేరణనే ఇస్తుంది.

**ప్రచోదయాత్** అంటే ప్రేరణ నివ్వు అని అర్థం. మాకు భౌతిక సౌకర్యాలు ఆర్జించుకోవడానికి సమర్థమైన బుద్ధితో కూడిన శరీరం అనే యంత్రాన్నిచ్చావు. ఇప్పుడు భౌతికంగా మేము అడగడం మీరు ఇవ్వడం అంతా వ్యర్థం అని భగవంతుని ప్రార్థిస్తాము. మనలో పాత్రత లేకపోవడం వలన ప్రస్తుత సౌకర్యాలనుండే పూర్తి లాభాన్ని పొందలేకపోతుంటే, ఇంకా పెరిగే వైభవం వలన కోరికలు, దుష్టత్వమే ఉత్పన్నమవుతాయి. సదుపయోగం కానపుడే మనిషి తనకు తాను అభావగ్రస్తుడుగా భావించుకుంటాడు. వాటిని వస్తురూపంలో కాక ఆంతరిక సమాధానంతోనే నిరాకరిస్తాడు. కనుక గాయత్రీ మంత్రంలో భగవంతునితో ఒకే ప్రార్థన చేయబడింది.

మాలో సన్మార్గం వైపు సాగే ఆకాంక్షలను జాగృతం చెయ్యి. అటువైపు వెళ్ళే సాహసాన్ని ప్రసాదించు. ఈడ్చుకెళ్ళి ఈ కల్యాణమార్గంలో వినియోగించు. నిరంతరం చెబుతూ ఉండడంలోనే సమయాన్ని వృథా చేయాలనే ఉత్సాహాన్ని తొలగించు. ఇదే ప్రార్థన. నిందలనుండి విముక్తి పొంది సజీవ ప్రయోజనాన్ని పూర్తి చేసే మార్గంలో పడవేయాలి. గాయత్రి మంత్రం అంతిమ చరణంలో ఉత్కృష్ట ఆలోచనలను సాహసిక ప్రేరణలో, వ్యావహారిక గతి విధులలో పరిణతి చెందించమని ప్రార్థన ఉంటుంది.

ఇదే గాయత్రీ మంత్ర పదాలలో ఉన్న అతి శ్రేష్టమైన, భావపూర్వకమైన, సత్యప్రమాణమైన స్థూల అర్ధము. ఈ పరిధిలోనే వ్యక్తులు తమ ప్రతిపాదనలను తమ శైలిలో చెబుతూ, గాయత్రీ మంత్ర వ్యాఖ్యను చేయాలి. హాజరైన వారి మనోక్షేత్రంలో ఈ మహాశక్తి ప్రేరణలను నింపాలి.

గాయత్రీ వాహనం హంస. హంస అంటే స్వచ్ఛమైన శరీరము అని అర్ధము. వాతలు, మచ్చలు, కళంకితమైన జీవితాన్ని హంస అని ఎలా చెప్పగలము? పాలు నీళ్ళు వేరుగా చూసే వివేకం గలది. పాలనుండి నీటిని తొలగించి పాలనే గ్రహించేదే హంస. జీవితంలో ఏ కళంకమూ లేకుండా స్వచ్ఛమైన, నిర్మలమైన చరిత్రకోసం ప్రయత్నిస్తూ, అనుచిత కార్యాలను విసర్జించి, ఔచిత్య కార్యాలను కష్టసాధ్యమైనా కూడా అంగీకరించే నీతియే హంస ప్రవృత్తి. ఈ నీతిని పాటించే వారినే గాయత్రీమాత తన వాహనంగా స్వీకరిస్తుంది. వారిమీదే విశేష కృప చూపిస్తుంది. ఈ సత్యాన్ని ఈ సందర్భంగా హాజరైన వారికి తెలియజేయాలి. గంగ మరియు గాయత్రీ జన్మదిన పునీత పర్వదినం. మా కర్మలలో గంగ లాంటి సరసత్వం, చింతనలో గాయత్రీ లాంటి జ్యోతి ఉత్పన్నం చేయాలి. ఇదే ప్రేరణను అధికంగా హృదయాంతరాల్లో చొప్పించాలి.

## ॥ పర్వ పూజాక్రమము ॥

దేవ వేదిక మీద అదృశక్తి గాయత్రి, గంగావతరణ చిత్రపటాలను అలంకరించాలి. పర్వ వ్యవస్థకు అనుగుణంగా ప్రారంభిక కర్మకాండను రక్షావిధానం వరకు యధాశక్తి పూర్తి చేయాలి.

పర్వదిన సందర్భముగా ఆదిశక్తి మూడు ధారలయిన వేదమాత, దేవమాత, విశ్వమాత, హంస మరియు పతితపావని గంగామాతలను ఆహ్వానించాలి. ఒక్కొక్కరిని ఆహ్వానించేటప్పుడు వారి గౌరవాన్ని సంక్షిప్తంగా, సారవంతంగా వివరించాలి. భావనను సంచరింపజేస్తూ మంత్రోచ్చారణతో ఆహ్వానించాలి.

## ॥ వేదమాత ఆవాహన ॥

వేదము అనగా జ్ఞానానికి తల్లి. మా ఆహ్వానంతో అమ్మ ఆ దివ్యజ్ఞాన ప్రకాశ రూపంలో అవతరించు. ఆ ప్రకాశంతో అజ్ఞానము, అశక్తత, లోపాల నుండి ముక్తి లభించి ఆదర్శ లక్ష్యాలను చేరుకునే సమర్థత లభించాలి. దివ్యజ్ఞానాన్ని పొంది, దానిని ధారణ చేసి, ఉపయోగించుకునే పాత్రతను ప్రసాదించు.

**ఓం నమస్తే సూర్య సంకాశే, సూర్యే సావిత్రి కేఽ మలే। బ్రహ్మ విద్యే**
**మహావిద్యే, వేదమాతర్నమోఽ స్తుతే॥** -గా.పుర.ప.
**ఓం స్తుతామయా వరదా వేదమాతా, ప్రచోదయాన్తాం**
**పావమానీ ద్విజానామ్। ఆయుః ప్రాణం, ప్రజాం, పశుం**
**కీర్తిం, ద్రవిణం, బ్రహ్మవర్చసమ్। మహ్యం దత్వా, వ్రజత**
**బ్రహ్మలోకమ్। ఓం శ్రీ వేదమాత్రే నమః।** - అథర్వ...19.71.1

## ॥ దేవమాతా ఆవాహన ॥

దేవత్వము, సద్వృత్తులు, సదాచారాల జనని. మాత దివ్య ఉల్లాస ప్రవాహరూపంలో అందరిలో ప్రస్ఫుటమగుగాక. మాతా! మా భావపూర్వక పూజని స్వీకరించు. దీనత్వాన్ని, దుష్టత్వాన్ని నివారించి జీవితాన్ని దైవ సమానంగా మార్చుకోవడానికి మా వేలు పట్టుకుని నడిపించు.

**ఓం దేవస్యేతి తు వ్యాకరోత్యమరతాం, మర్త్యోఽ పి సమ్ప్రాప్యతే,**
**దేవానామివ శుద్ధదృష్టికరణాత్, సేవోపచారాద్ భువి।**
**నిఃస్వార్థంపరమార్థకర్మకరణాత్, దీనాయ దానాత్తథా,**
**బాహ్యేభ్య న్తరమస్య దేవభువనం, సంసృజ్యతే చైవహి॥**
**శ్రీ దేవమాత్రే నమః।** - గా.గీ.

## ॥ విశ్వమాతా ఆవాహన ॥

స్వార్థాన్ని ఛేదించి మనలను మానవతా మూర్తులుగా తయారుచేసే ఆత్మీయభావనతో జగన్మాత అవతరించుగాక. విశ్వపరివారము, విశ్వసంస్కృతి, విశ్వవ్యవస్థల ఆదర్శాలను సాకారం చేసే శక్తిని ప్రసాదించుగాక.

**ఓం త్వం మాతః సవితుర్వరేణ్యమతులం, భర్గః సుసేవ్యః సదా, యో బుద్ధిర్నితరాం ప్రచోదయతి నః సత్కర్మసు ప్రాణదః। తద్రూపాం విమలాం ద్విజాతిభిరూపా, స్యాం మాతరం మానసే, ధ్యాత్వా త్వాం కురుశం మమాపి జగతాం, సమ్ప్రార్థయేఽ హం ముదా॥**

**ఓం శ్రీ విశ్వమాత్రే నమః॥** - గా.పు.ప.

## ॥ హంస ఆవాహన ॥

ఆద్యశక్తి వాహనం హంస. జీవిని కూడ హంస అన్నారు. హంస - చేతన, వివేకం, నిర్మలత్వం అవతరించుగాక. హంస పూజ ద్వారా మనమందరం కూడ మహాశక్తిని ధారణ చేసి గతిశీలం కావడంలో సమర్థులం కావాలి.

**ఓం పరమహంసాయ విద్మహే, మహాహంసాయ ధీమహి।**
**తన్నో హంసః ప్రచోదయాత్ । ఓం శ్రీ హంసాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥ -హ.గా.**

## ॥ గంగా ఆవాహన ॥

పతిత పావని, లోక కళ్యాణకారిణి గంగామాతా। పవిత్ర పరమార్థ వృత్తులతో సహా స్వాగతం. పాపాల కల్మషాల మచ్చను కడిగివేసి మమ్ములను నిర్మలంగా తయారు చెయ్యి.

**ఓం పంచనద్యః సరస్వతీ మపి యన్తి సస్రోతసః।**
**సరస్వతీ తు పంచధా సో దేశేఽ భవత్సరిత్॥** - 34.11
**ఓం శైలేన్ద్రాదవతారిణీ నిజజలే, మజ్జజ్జనోత్తారిణీ**
**పారావార విహారణీ భవ-భయ, శ్రేణి సముత్సారిణీ।**

**శేషా హేరనుకారిణీ హరశిరో, వల్లీదలాకారిణీ,**
**కాశీప్రాన్తవిహారిణీ విజయతే, గంగా మనోహారిణీ।**
**ఓం శ్రీ గంగాయై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

ఆవాహనం పూర్తయిన తరువాత అందరికీ పురుష సూక్తంతో సంయుక్త పూజ చేయాలి. ఆ తరువాత సంకల్పధారణ చేయించాలి.

**.............నామాహం యుగశక్తి మహాప్రజ్ఞాగాయత్రీ అవతరణపర్వణి త్రిపదాసాధనాం స్వయం సమ్పాదయితుం అద్యప్రభృతి చ.....జనాన్ ఏతత్సాధనాయాం నియోక్తుం శ్రద్ధాపూర్వకం సంకల్పయిష్యే।**

సంకల్పం తరువాత యజ్ఞము లేదా దీపయజ్ఞములో మిగిలిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

* * *

# 4. గురుపూర్ణిమ

**మహాత్మ్యబోధ :** గురుపూర్ణిమను అనుశాసన పర్వము అని కూడా అంటారు. సామాన్యంగా కూడా నేర్పే గురువు అనుశాసనాన్ని స్వీకరించకపోతే ప్రావీణ్యంలో స్వచ్ఛతరాదు. శిష్యులు తమ పట్ల సహజమైన శ్రద్ధ, గౌరవభావం జాగృతమయ్యేలా గురుజనులు తమ కార్యక్రమాలను తయారుచేసుకోవాలి. అలాగే నేర్చుకునేవారు శిష్యులం అనే భావనతో ఉండాలి. గురుజనులను గౌరవిస్తూ అనుశాసనాన్ని పాటిస్తూ ఉండాలి. ఈ దృష్టితో ఈ పర్వం గురుశిష్యులిద్దరికీ అనుశాసన సందేశాన్ని తీసుకొస్తుంది. అందువలననే గౌరవించేవారే శాసించగలుగుతారు. ఈ సత్యాన్ని తెలుసుకోకుండా జాతీయ, ఆత్మిక ప్రగతి సాధ్యం కాదు.

గురుపూర్ణిమ నాడు వ్యాసపూజ కూడా చేస్తారు. స్వయంగా చరితార్థులైనవారు, వాక్కు మరియు రచనల ద్వారా ప్రేరణలను సంచరింపజేయడం తెలిసిన ఆదర్శనిష్టగల విద్వాంసులను వ్యాసులు అని సంబోధిస్తారు. గురువు వ్యాసుడు కూడా. కనుకనే గురుపూజను వ్యాసపూజ అని కూడా అంటారు. వ్యాసమహర్షి ఒక గొప్ప పరంపరకు ప్రతీక. ఆదర్శాలకోసం సమర్పిత ప్రతిభకు ఒక ఉత్కృష్ట ఉదాహరణ. లేఖిని, కుంచె,

వాక్కు ద్వారా భావాన్ని సృష్టించగల కళాకారులు వ్యాసమహర్షిని అనుసరిస్తే లోకకల్యాణ మార్గంలో సగం ప్రయాణ చేసినట్లే భావించవచ్చు. ఇది కూడా ఒక అనుశాసనమే. ఆధ్యాత్మిక స్థాయిలో అయితే గురుశిష్య సంబంధాల అనుశాసనం ఇంకా లోతుగా మరియు అనివార్యంగా ఉంటుంది. గురువు తన పుణ్యము, ప్రాణము, తపాలలో ఒక అంశను శిష్యునికి ఇస్తాడు. దానిని పొందడానికి పాత్రత, ధారణ చేసుకునే సామర్థ్యం, దానిని అభివృద్ధిపరచుకొని ఉపయోగించుకునే కళ ఒక ఖచ్చితమైన అనుశాసన అంతర్గతంగానే సంభవమవుతుంది. శిష్యులలో గురువు పట్ల దృఢమైన శ్రద్ధ – విశ్వాసం స్నేహంతో శిష్యుల ప్రగతికి గురువుయొక్క స్నేహపూర్వక కృషిలాంటి దివ్యభావనలు మధ్య అలాంటి పవిత్రమైన, నిగూఢమైన, అంతరంగ సూత్రాలను స్థాపించి దృఢతరం చేయడం కోసమే వస్తుంది. గురుపూర్ణిమ పండుగను జరుపుకునేవారు ఈ క్రింది సత్యాలను తెలుసుకోవాలి.

- ✤ గురువు వ్యక్తిరూపంలో తెలిసినా వ్యక్తివరకే పరిమితం కాదు. శరీరం వరకే పరిమితమైనవారు, చేతనా రూపంలో తమను తాము వికసింపజేసుకోలేరు. తమ అంశను శిష్యులకు ఇవ్వలేరు. ఈ విద్య మర్మం తెలియనివారు గురువుకాదు. గురువుని శరీరం నుండి ఉద్భవించిన శక్తి సిద్ధాంతాల రూపంలో గుర్తించి, అంగీకరించనివారు శిష్యులు కారు.
- ✤ గురువు శిష్యుని అనుశాసన దృష్టితో చూస్తాడు. శిష్యుడు గురువు నుండి నిరంతర ఆదేశాలను అందుకుంటాడు. వాటిని గౌరవించి, పాటిస్తారు. ఇది ఆలోచనా స్థాయిమీద, వాక్కు ద్వారా మరియు చదివి, రచించే శక్తిమీద ఆధారపడి సంభవిస్తుంది. ఎవరి మధ్య ఈవిధమైన సూత్రాలు ఉండవో వారి సంబంధం మామూలు పూజగానే చెప్పవచ్చు. గురుశిష్యుల మధ్య గుడ్డి, చెముడు లాంటి జోడియే ఉంటుంది.
- ✤ భారతీయ సంస్కృతిలో గురుశిష్యుల సంబంధం దాత – బికారిలాగా ఉండదు, సహకారి – శిక్షకుడి స్థాయిలో ఉంటుంది. గురువు శిష్యునికి తను సంపాదించిన దివ్య సంపద నుండి కొంత భాగాన్ని ఇస్తాడు. అనుశాసన పూర్వకంగా ప్రయోగించబడి శిష్యుని వ్యక్తిత్వాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది. ఉన్నతమైన వ్యక్తిత్వంతో శిష్యుడు కూడా లౌకిక – పారలౌకిక సంపదను పొందుతాడు.

- ఇదేవిధంగా శిష్యుడు తన సంపాదన, శ్రద్ధ, శ్రమ, పలుకుబడి మరియు సంపదల కొంతభాగాన్ని గురువుకు సమర్పిస్తాడు. దానిని సముచితంగా ఉపయోగించడంలో గురువు యొక్క లోకకల్యాణ ఉద్యమం వికసిస్తుంది. ఆ ప్రయోజనం అత్యధిక ప్రాంతాలకు వ్యాపించడం ప్రారంభమవుతుంది. దీనితో గురువు యొక్క పుణ్యము – సంపద పెరుగుతుంది. దానిలో అత్యధిక భాగం శిష్యులకే చెందుతుంది. ఇలాంటి దివ్య శిక్షకుడు లేనిచోట గురుశిష్యుల సంబంధం మన సంస్కృతిలో వర్ణించిన అసామాన్య ప్రయోజనాలను సృష్టించలేదు.
- గురువు తన స్నేహము, తపస్సుతో శిష్యుని నిర్మించి, వికసింపజేసినపుడు శిష్యుడు కూడా తన శ్రద్ధ – తపస్సుతో గురువుని నిర్మించి వికసింపజేయాలి. ఏ శిష్యులు తమ శ్రద్ధా సహకారంతో గురువుని నిర్మించారో వారికే చమత్కార ప్రయోజనాలు లభించాయనడానికి చరిత్రయే సాక్షి. ద్రోణాచార్యుడు కౌరవులకు జీతం తీసుకొని చదువుచెప్పే శిక్షకుడుగానే కనిపించాడు. పాండవులకు అజేయమైన విద్యాప్రవాహంగా మారాడు. ఏకలవ్యునికి అద్భుత చమత్కారియే అయ్యాడు. తేడా శ్రద్ధా సంయోగాలతో నిండిన గురుతత్వమే. రామకృష్ణ పరమహంస సాధారణ ప్రజలకు బాబాజీ కంటే అధిక ప్రయోజనాన్ని ఇవ్వలేకపోయాడు. కాని తనను శ్రద్ధతో గురురూపంలో వికసింపజేసిన వారికి అవతారపురుషుడిగా సిద్ధిస్తాడు. కాబట్టి శిష్యులు తమ శ్రద్ధ, తపశ్చర్య సాధన ద్వారా సశక్తుడయిన గురు నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తూనే ఉండాలి. ఇదే గురుపూర్ణిమ సందేశం.

## ॥ పర్వపూజా క్రమము ॥

- పర్వపూజా వేదిక మీద బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల చిత్రపటాలను అలంకరించాలి. ఒకే ఆలోచన సరళిగల వ్యక్తి అయితే శరీరధారి అయిన గురుచిత్రాన్ని కూడా అలంకరించవచ్చు. విభిన్న ధారలతో సంబంధ బద్ధులయిన వ్యక్తులను సేకరించే వారయితే ప్రతీకగా కొబ్బరికాయ పెట్టవచ్చు.

ప్రారంభిక కర్మకాండ పర్వ విధానానికి అనుగుణంగా చేయాలి. విశేషపూజ కోసం వరుసగా గురు ఆవాహన మరియు బ్రహ్మ..విష్ణు..మహేశ్వరుల ఆవాహన

చేయాలి. గురువు మూడు ధారల సంగమం. ప్రతి ఒక్కరి ఆవాహనానికి ముందు వారి శక్తిని గురించి సంక్షిప్తంగా చెప్పాలి. మరల భావాన్ని సూచిస్తూ మంత్రోచ్ఛారణతో ఆవాహన చెయ్యాలి.

## ॥ గురు ఆవాహన ॥

ఈశ్వర సత్తాలోని ఒక అంశ అయిన గురుసత్తాను మా ప్రార్థనతో తనకు తాను అవతరించుగాక. మేము దానిని అవగాహన చేసుకొని ఉపయోగించుకొందుము గాక. వారి అనుశాసనాన్ని పాటిస్తామనే విశ్వాసాన్ని యిస్తూ భావపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. చేతిలో అక్షతలు, పుష్పాలు తీసుకొని గురు ఆవాహనం చేయాలి.

**ఓం ఆనందమానందకరం ప్రసన్నం, జ్ఞానస్వరూపం**
**నిజబోధరూపమ్ । యోగీన్ద్రమీడ్యం భవరోగ వైద్యం,**
**శ్రీ సద్గురుం నిత్యమహం నమామి । గురుర్గురుతమో ధామ,**
**సత్యః సత్యపరాక్రమః । నిమిషోఽ నిమిషః స్రగ్వీ,**
**వాచస్పతిరుదారధీః ॥ చైతన్యం శాశ్వతం శాన్తం, వ్యోమాతీతం**
**నిరఞ్జనమ్ । బిన్దునాదకళాతీతం, తస్మై శ్రీ గురవే నమః ॥**
**ఓం శ్రీ గురవే నమః । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥**

**- గు.గీ. 48**

## ॥ బ్రహ్మ ఆవాహన ॥

శిష్యులుగా మా ఆంతరంగికమందు బహిరంగ క్షేత్రంలో చేయవలసిన రచనల నిర్మాణం కోసం ఆది సృష్టికర్త బ్రహ్మను ఆహ్వానిస్తున్నాము. వారి కృపతోనే నూతన సృష్టిని చేయగలము. మనుష్యులలో దేవత్వాన్ని ఉదయింపజేయగలము.

**ఓం చతుర్ముఖాయ విద్మహే, హంసారూఢాయ ధీమహి ।**
**తన్నో బ్రహ్మా ప్రచోదయాత్ । ఓం శ్రీ బ్రహ్మణే నమః ॥** - బ్ర.గా.
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥**

## ॥ విష్ణు ఆవాహన ॥

గురువు ద్వారా లభించిన మరియు శ్రమ ద్వారా జాగృతమైన మంచి తత్వాలను, ఆకాంక్షలను, ఆచారాల పోషణ మరియు వికాసం కొరకు పాలనకర్త విష్ణువుని ఆహ్వానిస్తున్నాము. వారికృపతోనే పోషించబడిన మంచి తత్వాలు భూమిమీద స్వర్గాన్ని అవతరింపజేయగలవు.

**ఓం నారాయణాయ విద్మహే, వాసుదేవాయ ధీమహి।**
**తన్నో విష్ణుః ప్రచోదయాత్। ఓం శ్రీ విష్ణవే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥** - వి.గా

## ॥ మహేశ్ ఆవాహనం ॥

అనుపయోగమైన వాటిని హరించే రుద్రుడు, కల్యాణకారక పరివర్తన చక్రానికి అధిష్ఠాన దేవత శివుని ఆహ్వానిస్తున్నాము. వారి కృప, సహకారంతోనే ప్రజల శ్రమను పతనోన్ముఖం నుండి ఉత్కృష్ట దిశలోకి మళ్ళించగలము. అవాంఛనీయ క్రమాన్ని తొలగించి, సదాశయాలను ఆచరించే క్రమం సాగుతుంది.

**ఓం తత్పురుషాయ విద్మహే, మహాదేవాయ ధీమహి।**
**తన్నో రుద్రః ప్రచోదయాత్ ॥ ఓం శ్రీ శివాయ నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥** - రు.గా

## ॥ వ్యాస ఆవాహన ॥

వ్యాసమహర్షి, విద్య, ప్రతిభలు ఆదర్శోన్ముఖంగా మారే ప్రబల చేతనా రూపంలో అవతరించుగాక ! వారి ప్రభావంతోనే ప్రతిభ – మనుషులు దారితప్పుట ఆగుతుంది. కల్యాణ మార్గం తెరుచుకుంటుంది.

**ఓం వ్యాసం వ్యాసకరం వన్దే, మునిం నారాయణస్వయమ్।**
**యతః ప్రాప్త - కృపా లోకా, లోకాముక్తాః కలిగ్రహాత్ ॥**
**నమః సర్వవిదే తస్మై, వ్యాసాయ కవివేధసే।**
**చక్రే పుణ్యం సరస్వత్యా, యో వర్షమివ భారతమ్ ॥**
**ఓం శ్రీ వ్యాసాయ నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।**

ఈ ప్రకారంగా ఆవాహనం అయిన తరువాత పురుష సూక్తంతో సంయుక్త గురువిగ్రహాల పూజ చేయాలి. పూజ తరువాత పర్వప్రసాద సంకల్ప ధారణ చేయించాలి.

**.............నామాహం అద్యగురుపూర్ణిమాపర్వణి గురురూపేణ మార్గదర్శన సహాయోగదాత్ర - ఈశ్వరీయసత్తాయాశ్చ - దివ్యానుశాసనం అద్యప్రభృతి ........... పర్యన్తం పరిపాలనస్య శ్రద్ధాపూర్వకం సంకల్పం అహం కరిష్యే।**

సంకల్పం తరువాత గురుదేవుల గొప్ప ఆశయాల నిమిత్తం అంశ, సమయ, పలుకుబడి, జ్ఞాన, సాధన మొదలయిన దానాలను చెప్పించవచ్చు. యజ్ఞము దీపయజ్ఞము మిగిలిన కార్యక్రమాన్ని పూర్తి చేసి పర్వ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

***

# 5. శ్రావణీ పర్వము

**మహాత్మ్యా బోధ :** ఏకోహం బహూశ్యామ్ – ఇది బ్రహ్మ ఆకాంక్ష. అది పూర్తయిన రోజు శ్రావణ పూర్ణిమ. ఒకరు ఎక్కువ మంది కావడం, వారి సహకారం, సంపర్కం, స్నేహాల ఆధారంగా ఆత్మల ఉల్లాసం వికసిస్తుంది. ఒంటరితనాన్ని మోయలేదు. తన శక్తులను తనవరకే పరిమితం చేసుకొని ఆ స్థితిలో సంతోషంగా ఎలా ఉండగలడు? విష్ణువు నాభినుండి కమల తూడు ఉద్భవించి, పుష్పంగా వికసించింది. ఆ పుష్పక మకరందాన్ని గ్రోలిన భ్రమరమే బ్రహ్మ – ప్రజాపతి. సంకల్పశక్తి క్రియారూపంలో పరిణతి చెందుతుంది. దాని స్థూలరూపమే వైభవం మరియు సంఘటనలుగా తయారవుతాయి. నాభినుండి అంతరంగ బహిరంగంగా వికసించే కర్మ వల్లనే ( పనుల సమూహం) పౌరాణిక భాషలో తామరతూడు అంటారు. పుష్పం ఈ తూడు పరిపక్వ పరిణామము.

సృష్టి నిర్మాణం జరిగింది. అందులో రెండు తత్వాలు ప్రయోగించబడ్డాయి. 1. జ్ఞానము 2. కర్మ. ఈ రెండింటి కలయికతో సూక్ష్మ చేతన, సంకల్ప శక్తి స్థూలవైభవంగా పరిణతి చెందింది. సంసార విశాల కళేబరం తయారయింది. అందులో రిద్ధులు – సిద్ధులు ఆనంద ఉల్లాసాలు నిండాయి. ఇవే కమల దళాలు. మూలం జ్ఞానం –

కర్మ. ఇవి బ్రహ్మ యొక్క కోరిక మరియు (ఆశ) ప్రత్యావర్తన ద్వారా సంభవించాయి. జ్ఞాన, కర్మల ఆధారంగా మానవుని గౌరవం వికసించింది. వీటిని ఎంత తీక్షణంగా, సంస్కారవంతంగా చేసుకుంటూ పోతారో, అతని ప్రగతి పూర్ణత్వ దిశగా అంతే వేగంతో సాగుతుంది. ఈ సత్యాన్ని గుర్తుచేయడం కోసమే భారతీయ ధర్మంలో రెండు ప్రతీకలున్నాయి. – ఒకటి మస్తిష్క కోటపై ఎగిరే పతాకం లాంటి **జ్ఞాన ధ్వజం శిఖ.** రెండవది – మనిషిని వెనుక ముందు అన్ని రకాలుగా కట్టిపడేసే కర్తవ్యం మరియు కట్టుబాట్లకు ప్రతీక **యజ్ఞోపవీతం**, శిఖాస్థాపన, యజ్ఞోపవీత ధారణ జ్ఞాన, కర్మలను సంస్కరించుకోవాలని శాసించే హెచ్చరిక. ఇది జీవితంలో ప్రారంభం నుండే ఇవ్వబడింది. ఇప్పుడు లభించిన ఈ అవధిలో దానిని యథాశక్తి ఉపయోగించుకోవాలి.

శ్రావణి పర్వదినాన యజ్ఞోపవీతాన్ని మార్చుకోవాలి. నూతన యజ్ఞోపవీతాన్ని ధరించాలి. ప్రాయశ్చిత్త సంకల్పం చదివి, గడిచిన కాలంలో జరిగిన అవాంఛనీయ సంఘటనలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ఋషిపూజ, వేదపూజ కూడా చెయ్యాలి. **వేదం అంటే సద్ జ్ఞానం. సత్కర్మల రూపంలో పరిణతి చెందించదానికి సాహసిక తపశ్చర్య అవలంబించి, కష్టసాధ్య రీతిని, నీతిని పాటించేవారు ఋషులు.** ప్రతి సంవత్సరం జన్మదినం, వివాహదినం లాగా శిఖాసించనం, యజ్ఞోపవీతము, శిఖలాంటి ప్రకాశ స్థంభాలను విస్మరించి స్మృతులలో వదలివేయకుండా వాటి విశ్లేషణ నవీనీకరణతో చెయ్యాలి.

శ్రావణి పర్వము బ్రాహ్మణత్వ ఋషిత్వ అభివృద్ధి పండుగ. సద్జ్ఞానము, సత్కర్మల ఉల్లంఘన జరిగినపుడు ప్రాయశ్చిత్తం కోసం మరియు ఉన్నత ఆదర్శవాద జీవనాన్ని శక్తివంతంగా చేయడానికి ఈ పర్వదినాన ఆత్మ సంకల్పం మరియు పరమాత్మ వరాలను కలగలిపే విధానం ఇవ్వబడింది. సామూహికంగా సంక్షిప్తంగానే అయినా భావపూర్వక కర్మకాండ ద్వారా యజ్ఞీయ భావనలను ప్రజలలో జాగృతం చేయడానికి ప్రయత్నించాలి.

## ॥ పర్వవ్యవస్థ ॥

శ్రావణి పర్వదినాన ద్విజత్వ సంకల్పాన్ని నవీనీకరణం చేయడం జరుగుతుంది. అందుకోసం పరంపరాగత శైలిలో ప్రజలు హాజరై తీర్థ ఆవాహనం చేసి, దశస్నానం,

హేమాద్రి సంకల్పం మరియు తర్పణ మొదలైన కర్మలు చేస్తారు. అందువలన ఏదయినా జలాశయం వద్ద లేదా దేవాలయం లాంటి పవిత్ర స్థలాలో జలపాత్ర బాల్చీ (బకెట్) లాంటి వాటి సహాయంతో ఇవన్నీ చేస్తారు. ఇదంతా ప్రాయశ్చిత్తంలో భాగంగా వస్తుంది. ఈ క్రింది విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

1. షట్కర్మలు (సామాన్య ప్రకరణం) 2. తీర్థ ఆవాహన 3. హేమాద్రి సంకల్పం 4. దశస్నానం 5. యజ్ఞోపవీత నవీనీకరణ, నూతన యజ్ఞోపవీతం ఇవ్వవలసి వస్తే యజ్ఞోపవీత సంస్కారం. సమయం చాలకపోతే పంచదేవాహవనం చేసి యజ్ఞోపవీత ధారణ చేయించవచ్చు. 6. తర్పణం 7. అర్ఘ్య దానం, నమస్కారం (సామాన్య ప్రకరణల నుండి) మొదలయినవి చేసి శ్రావణి పర్వపూజ పూర్తి చేయవచ్చు.

ఈ శ్రావణి పండుగలో పాల్గొనే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. నగరాలలో అయితే ఇంకా కష్టం. సామూహిక పర్వపూజలో ఎక్కువ సంఖ్యలో జనం హాజరవుతారు. సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. అందువలన జలాశయాల వద్ద జరిగే కర్మకాండ మూలతత్త్వాలను కూడా పర్వపూజా క్రమంలో జతపరచి అధిక ఉపయోగంగా, అధిక పుణ్యప్రదంగా శ్రావణి పర్వ సామూహిక కార్యక్రమం ఇక్కడ ఇవ్వబడుతోంది. రెండు భాగాలుగా చేసుకోవాలనుకుంటే అలాకూడా చేసుకోవచ్చు. శ్రావణి పండుగ సామూహిక పూజ కార్యక్రమంగా ఈ క్రింది విధంగా నిర్వహించాలి.

- ✤ శ్రావణి పండుగ పట్ల స్త్రీ పురుషులందరిలో ఉత్సాహం ఉంటుంది. పూజావేదిక ముందు కూర్చోబెట్టడానికి ముందుగానే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.
- ✤ వచ్చిన వారందరినీ రెండు భాగాలుగా విభజించాలి. ఒక భాగంలో యజ్ఞోపవీత పరివర్తన మొదలయిన అన్ని కార్యాలలో భాగం పంచుకునేవారు వుండాలి. రెండవ భాగంలో కేవలం పూజ, రక్షాబంధనం, వృక్షారోహణ లాంటి నిర్ధారిత కర్మకాండలో మాత్రమే పాల్గొనేవారు ఉండాలి.
- ✤ అన్ని కార్యాలలో పాలుపంచుకొనే వారిని వేదిక దగ్గరగా వరుస క్రమంలో కొంచెం ఎడం ఎడంగా కూర్చోబెట్టాలి. అందువలన పూజా సామాగ్రి

అందజేయడంలోను, కర్మకాండ చేయడంలోను సమస్యలు రాకుండా వుంటాయి.

పరిమిత కర్మకాండలో పాల్గొనేవారిని వెనుకవైపు కూర్చోబెట్టాలి.

పర్వపూజలో ఉపయోగించే అన్ని వస్తువులను ముందుగానే సేకరించుకోవాలి. కార్యక్రమం ప్రారంభానికి ముందే ఒకసారి సరిచూసుకోవాలి.

దేవ వేదిక అలంకరణ, బ్రహ్మ చిత్రపటం లేదా ప్రతీకగా కొబ్బరికాయ, ఋషులకు ప్రతీకగా చిన్న దర్భల మోపు, వేదపూజ కోసం పసుపురంగు వస్త్రంలో చుట్టిన వేదగ్రంథం, పూజాసామాగ్రి, సరిపడా పుష్పాక్షతలు, శిఖాసించనం కోసం చందనం లేదా సుగంధిత జలం, యజ్ఞోపవీత పరివర్తన కోసం యజ్ఞోపవీతాలు, రక్షాబంధనం కోసం – రక్షాసూత్రం, వృక్షారోపణ కోసం తులసి లేదా పూల మొక్క యజ్ఞం చేసే దానికి సంబంధించిన అన్ని వస్తువులు.

వ్యవస్థనంతా సరిగ్గా ఏర్పాటు చేసుకొని, స్వయం సేవకులకు నిర్వహణకర్తలకు వారి బాధ్యతలను తెలియజెప్పి పర్వపూజా కార్యక్రమాన్ని ప్రారంభించాలి. పూజా వేదిక మీద ప్రతినిధుల ద్వారా షట్కర్మల నుండి, రక్షావిధానం వరకు సమయ పరిమితిని బట్టి నిర్వహించాలి. తరువాత విశేష కర్మకాండను భావనాత్మక ప్రేరణలను సంచరింపజేస్తూ చేయాలి. చివరలో యజ్ఞము, దీపయజ్ఞము – ఆరతి మొదలయిన కార్యాలతో కార్యక్రమకాన్ని పూర్తి చేయాలి.

## ॥ పర్వపూజాక్రమం ॥

హాజరైన శ్రద్ధాళువులందరికీ సంక్షిప్తత పర్వ విశిష్టతను తెలియజేసి, భావాలను జాగృతం చేసి షట్కర్మలు మొదలైన కర్మకాండను నిర్వహించాలి. సామూహిక షట్కర్మలు చేయించడం సౌకర్యంగా లేకపోతే ....ఓం అపవిత్రః.... మంత్రంతో సామూహిక అభిసించనం చేసి సర్వదేవ నమస్కారం, స్వస్తివాచనం మొదలయిన కృత్యాలు చెయ్యాలి.

తరువాత క్రింది మంత్రాలతో తీర్థాల ఆవాహన చేయాలి.

**ఓం పుష్కరాదీని తీర్థాని, గంగాధ్యాః సరితస్తథా।**
**ఆగచ్ఛన్తు పవిత్రాణి, స్నానకాలే సదా మమ॥**
**త్వం రాజా సర్వతీర్థానాం, త్వమేవ జగతః పితా।**

**యాచితం దేహిమే తీర్థం, తీర్థ రాజ నమోఽ స్తుతే।**
**అపామధిపతిస్త్వం చ, తీర్థేషు వసతిస్తవ।**
**వరుణాయ నమస్తుభ్యం, స్నానానుజ్ఞాం ప్రయచ్ఛ మే।**
**గంగే చ యమునే చైవ, గోదావరి సరస్వతి।**
**నర్మదే సిన్ధు కావేరి, జలేఽ స్మిన్ సన్నిధిం కురు।**

## ॥ హేమాద్రి సంకల్పం ॥

**ప్రేరణా ప్రవాహం :** ఈ సృష్టి నిర్మాణ కర్త సంకల్పంతో ఆవిర్భవించింది. ప్రతి వ్యక్తి తనకు తాను ఒక సృష్టికర్త. ఈ సృష్టి ఈశ్వరుని ప్రణాళికకు అనుగుణంగా జరిగివుంటే కల్యాణ కారక పరిణామాలే అంకురిస్తాయి. లేదా అనర్థమే జరుగుతుంది. తన సృష్టిలో కోరుకొని, ఆలోచించి, చేయడంలో ఎక్కడయినా వికారం ఎదురైై వుంటే దానిని తొలగించడానికి మరియు నూతన ప్రారంభానికి హేమాద్రి సంకల్పం చేయాలి.

**క్రియ-భావన :** అందరికీ అక్షతలు, పుష్పాలు ఇవ్వాలి. భావనాత్మక సంకల్పాన్ని చెప్పించాలి. ఇలా భావన చెయ్యాలి.

✤ మేము విశాలతంత్రంలో, ఒక చిన్నదే అయినా ప్రామాణిక బిందువుల్ విరాట్ సృష్టి ఈశ్వరీయ ప్రణాళిక, దేవసంస్కృతికి అనుగుణంగా మనం మారాలి.

✤ మా సంకల్పానికి వాతావరణ శుభ్రత మరియు దేవతల అనుగ్రహయోగదానం లభిస్తుంది. పరమాత్మ శక్తికి ప్రతినిధి అయిన ఆత్మశక్తి అందుకు పులకించి, హర్షించి క్రియాశీలమవుతున్నదని భావన చేయాలి. మంత్రం -

**ఓం విష్ణుర్విష్ణుర్విష్ణుః శ్రీమద్ భగవతో మహాపురుషస్య విష్ణోరాజ్ఞాయా ప్రవర్తమానస్య అద్యశ్రీ బ్రాహ్మణో ద్వితీయే పరార్ధే, శ్రీ శ్వేతవారాహకల్పే, వైవస్వత మన్వన్తరే, భూర్లోకే, జమ్బూద్వీపాన్తర్గతే భారత వర్షే భరతఖణ్డే అస్మిన్వర్తమానే......... క్షేత్రే... మాసే... పక్షే....తిథౌ.... వాసరే.... గోత్రోత్పన్నః.... నామాహం జ్ఞాతాజ్ఞాత - స్తేయ - అనృతభాషణ - నైష్ఠుర్య - సంకీర్ణభావ - అసమానతా - కపట - విశ్వాసఘాత - కటూక్తి - పతి - పత్నీ వ్రతోత్సర్గ - ఈర్ష్యా - ద్వేష - కార్పణ్య - క్రోధ - మద - మోహ - లోభ**

**- మాత్సర్య - జనక - జననీ గుర్వాది - పూజ్యజనఅవజ్ఞా - జాతి - లింగాది - జనిత - ఉచ్చనీచాది అసమతా - మాదకపదార్థ - సేవన - సురాపాన - మాంసాది అభక్ష్యఆహార - ఆలస్య - అతిసంగ్రహ - ద్యూత్ క్రీడా - ఇంద్రియ అసంయమానాం స్వకృత చతుర్వింశతి సంఖ్యకానాం దోషాణాం పరిహారార్థం శ్రావణి ఉపాకర్మ అహం కరిష్యే॥**

## ॥ దశవిధ స్నానం ॥

**సూత్ర-సంకేతనం :** దశస్నాన ప్రయోగం దేవ ప్రతిమల స్థాపన సమయాల్లో, శ్రావణి పర్వపూజలో, వానప్రస్థ సంస్కారము మరియు ప్రాయశ్చిత్త విధానాలలో చేయడం జరుగుతుంది. వాటిలో ఈ ప్రకరణాన్ని తీసుకోవాలి.

**క్రమ-వ్యవస్థ :** యజ్ఞము లేదా సంస్కార స్థలంలో కొంత స్థలాన్ని ఖాళీ చేసి దశస్నాన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ స్నానాలలో (1) భస్మం (2) మట్టి (3) ఆవుపేడ (4) గోమూత్రం (5) ఆవుపాలు (6) ఆవు పెరుగు (7) ఆవు నెయ్యి (8) సర్వౌషధి (పసుపు) (9) దర్భలు (10) తేనే - ఈ పది వస్తువులు వుంటాయి. వరుసగా ఒక్కొక్క వస్తువును వుంచి కొద్దిగా నీళ్లు పోయాలి. రెండు అరచేతులను నిర్ధారిత మంత్రం చదువుతూ కలపాలి. మరల ఎడమ చేతితో నడుము క్రింది భాగం మీద కుడిచేతితో నడుము పైభాగాల మీద రాసుకోవాలి. తరువాత స్వచ్ఛమైన జలంతో స్నానం చేయాలి. ఇదే విధంగా పది వస్తువులతో స్నానం చేయాలి. చివరిసారి శుద్ధజలంతో స్నానం చేయాలి. శరీరాన్ని బాగా తుడుచుకొని పసుపురంగు వస్త్రాలు ధరించాలి. ఈ దశ స్నానాలు ఇప్పటి వరకు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి మరియు అభినవ జీవితంలో ప్రవేశించడానికి ఉద్దేశింపబడినవి. పాము ఏ విధంగా కుబుసాన్ని విడిచి నూతన చర్మాన్ని పొందుతుందో, అలాగే ఇందులో పాత విధానాలను వదలివేసి ఉత్కృష్ట జీవనాన్ని జీవించే వ్రతాన్ని సంకల్పిస్తాము.

**భావన-ప్రేరణ :** (1) భస్మంతో స్నాన భావన - ఈ శరీరం భస్మాంతము. మృత్యువు ఎప్పుడయినా రావచ్చు. కనుక రాబోయే మృత్యువుని స్మరించుకుంటూ, మరణోత్తర జీవన సుఖశాంతుల కోసం ప్రయత్నాలను ఆరంభిస్తున్నాము. (2) మట్టితో

స్నానం చేయడంలో అర్థం - మాతృభూమికి అపరిమిత ఋణగ్రస్తులమయ్యాము. ఆ ఋణవిముక్తులం కావడానికి దేశభక్తితో మాతృభూమికి సేవచేసే వ్రతాన్ని స్వీకరిస్తున్నాము. (3) ఆవుపేడతో స్నానతాత్పర్యం - అవుపేడ లాగే శరీరాన్ని ఎరువుగా మార్చి సృష్టిని వికసింపజేయడం కోసం ప్రయత్నించడం (4) గోమూత్రం - క్షారప్రధానం కావడం వలన మాలిన్య నాశనకారిగా భావింపబడుతుంది. రోగకీటకాలను నాశనం చేస్తుంది. ఈ స్నానంలో శారీరక, మానసిక దోష దుర్గుణాలను తొలగించుకొని అంతరంగం బాహ్యరంగ స్వచ్ఛతను హృదయం గమం చేసుకోవాలి. (5) ఆవుపాల స్నానంలో జీవితాన్ని పాలలాగా తెల్లగా, స్వచ్ఛంగా, నిర్మలంగా, ఉజ్వలంగా చేసుకునే ప్రేరణ వుంది. (6) ఆవు పెరుగు స్నానంలోని అర్థం - నియంత్రణ పాటించడం. పాలు పలచగా వుండడం వలన అటు ఇటూ దొర్లుతాయి. పెరుగు గట్టిగా వుండడం వలన స్థిరంగా వుంటుంది. ఇప్పుడు మన రీతి నీతులు కూడ పెరుగువలె స్థిరంగా వుండాలి. (7) నేతితో స్నాన భావన - మృదుత్వం (నిగనిగ) జీవన క్రమాన్ని మృదువుగా - సరళంగా తయారు చేసుకోవడం, జీవితంలో ప్రేమ ప్రాముఖ్యాన్ని పెంచుకోవడం (8) సర్వౌషధి (పసుపు)తో స్నాన అర్థం - అవాంచనీయ తత్వాలతో సంఘర్షణ, పసుపు రోగకీటకాలను నాశనం చేస్తుంది. శరీరంలో మనసులో ఉన్న దోష దుర్గుణాలు, సమాజంలో వున్న వికృతులతో పోరాడడానికి సమర్థులుగా వుండాలి. (9) దర్భల స్పర్శ అర్థం - తీక్షణంగా వుండడం. అవినీతి పట్ల కరకుగా వుండడం. (10) తేనెతో స్నాన అర్థం - సమగ్ర మాధర్యము. మధురభాషణ, సజ్జన స్వభావం, మొదలయినవి అందరికీ ప్రియంగా వుంటేట్లు ప్రయత్నించడం. దశస్నానాలు పూర్తి చేయడంలో దివ్యప్రభావం పడుతుంది. వాటి ప్రేరణలతో అంతరిక ఔన్నత్యానికి సహాయం లభిస్తుంది.

1. భస్మ-స్నానము
**ఓం ప్రసద్య భస్మనా యోనిమపశ్చ పృథివీ మగ్నే।**
**స œ (గ్వం) సృజ్య మాతృభిష్ట్వం, జ్యోతిష్మాన్ పునరాఽ సదః॥** -12.38

2. మృత్తికాస్నానము
**ఓం ఇదం విష్ణుర్విచక్రమే, త్రేధా నిదధే పదమ్।**
**సమూఢమస్య పా œ (గ్వం) సురే స్వాహా॥** -5.15

3. గోమయ స్నానము

**ఓం మా నస్తోకే తనయే మా న౭ ఆయుషి, మా నో గోషు మా నో అశ్వేషు రీరిషః। మా నో వీరాన్ రుద్ర భామినో, వధీర్హవిష్మన్తః సదమిత్ త్వా హవామహే॥** - 16.16

4. గోమూత్ర స్నానము

**ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి।
ధియో యో నః ప్రచోదయాత్॥** - 3.35

5. దుగ్ధ స్నానము

**ఓం ఆప్యాయస్వ సమేతు తే, విశ్వతః సోమ వృష్ణయమ్॥
భవా వాజస్య సంగథే॥** - 12.112

6. దధి-స్నానము

**ఓం దధిక్రావ్ణో౭ అకారిషం, జిష్ణోరశ్వస్య వాజినః।
సురభి నో ముఖా కరత్ప్రణ౭ ఆయూ ꣳ (గ్వం) షి తారిషత్॥** -23.32

7. ఘృత స్నానము

**ఓం ఘృతం ఘృతపావానః పిబత వసాం వసాపానానః।
పిబతాన్తరిక్షస్య హవిరసి స్వాహా। దిశః ప్రదిశ౭ ఆదిశో
విదిశ౭ ఉద్దిశో దిగ్భ్యః స్వాహా ॥** - 6.19

8. సర్వౌషధి స్నానము

**ఓం ఓషధాయః సమవదన్త, సోమేన సహ రాజ్ఞా।
యస్మై కృణోతి బ్రాహ్మణస్త ꣳ (గ్వం), రాజన్ పారయా మసి॥** - 12.96

9. కుశోదక స్నానము

**ఓం దేవస్య త్వా సవితుః ప్రసవే౭ శ్వినోః, బాహుభ్యాం పూష్ణో
హస్తాభ్యామ్। సరస్వత్యై వాచో యన్తుర్యన్త్రియే దధామి,
బృహస్పతేష్ట్వా సామ్రాజ్యేనాభిషిఞ్చ మ్యసౌ॥** - 9.30

10. మధు స్నానము

**ఓం మధు వాతా౽ ఋతాయతే, మధు క్షరన్తి సిన్ధవః।**
**మాధ్వీర్నః సన్త్వోషధీః। ఓం మధు నక్తముతోషసో,**
**మధుమత్పార్థివ ఇ (గ్వం) రజః॥ మధు ద్యౌరస్తు నః పితా॥**
**ఓం మధు మాన్నో వనస్పతిః, మధుమాం ౽ అస్తు సూర్యః**
**మాధ్వీర్గావో భవన్తు నః** - 13.27-28-29

శుద్ధోదక స్నానము

చివరిలో సమగ్ర శుద్ధత కోసం శుద్ధజలంతో స్నానం చేయాలి.

**ఓం శుద్ధవాలః సర్వశుద్ధవాలో, మణివాలస్త౽ ఆశ్వినాః శ్యేతః**
**శ్యేతాక్షో౽ రుణస్తే, రుద్రాయ పశుపతమే కర్ణా యామా౽**
**అవిలిప్తా రౌద్రా సభోరూపాః పార్జన్యాః** - 24.3

## ॥ శిఖాసించనం ॥

**ప్రేరణా ప్రవాహం :** దేవసంస్కృతి శ్రేష్ఠసంస్కృతి. దానిని అనుకరించే వాతావరణం తయారైనపుడే ఆ లాభాన్ని పొందగలుగుతాము. శిఖ ఈ సంస్కృతికి ప్రతీకగా గుర్తించడం జరిగింది. **ఆలోచనలు అన్నింటికంటె గొప్ప సాధనాలు.** వాటిని ఉన్నత ఆదర్శవంతంగా వుంచుకోవాలి. **దానికోసం నియమిత స్వాధ్యాయం చేస్తూ వుండాలి.** మన సంస్కృతి మహాత్మ్యబోధ, దాని పట్ల గౌరవానుభూతి, దానిని క్రియాన్వితం చేసే ప్రచండ ఉత్సాహంతోనే జీవితం ధన్యమవుతుంది.

**క్రియ-ప్రేరణ :** అందరి ఎడమచేతిలో సుగంధిత జలాన్ని ఇవ్వాలి. మంత్రోచ్చారణతో పాటు కుడిచేతి వేళ్ళను ఆ నీటిలో తడిపి శిఖను స్పృశించాలి. శరీర పైభాగంలో మస్తిష్క ఉన్నతస్థాయి మీద సాంస్కృతిక చేతనను స్థాపించి దాని ద్వారా దివ్యచేతనను ధారణ చేస్తున్నాము అని భావన చేయాలి.

**ఓం చిద్రూపిణి మహామాయే, దివ్యతేజఃసమన్వితే।**
**తిష్ఠ దేవి శిఖా మధ్యే, తేజోవృద్ధిం కురుష్వ మే॥**

## ॥ యజ్ఞోపవీత నవీనీకరణ ॥

నూతన జీవనం వైపు మొదటి అడుగు త్యాగం. పవిత్రత, తేజస్సు మరియు పరమార్థాలకు ప్రతీకగా వ్రతబంధన స్వరూపమైన యజ్ఞోపవీతాన్ని నవీనీకరించాలి.

యజ్ఞోపవీతాన్ని పవిత్రీకరణ చేసి, పంచదేవాహన చేసి ధారణ చేయించాలి. పాత యజ్ఞోపవీతాన్ని విసర్జింపచేయాలి. (వానప్రస్థ సంస్కారం చూడాలి)

**॥పంచదేవావాహన॥**

**॥యజ్ఞోపవీత ధారణ॥**

**॥యజ్ఞోపవీత విసర్జన॥**

## ॥ విశేష పూజ ॥

**ప్రేరణా ప్రవాహం :** శ్రావణి పండుగ సందర్భంగా సామాన్య దేవపూజతో పాటు విశేష పూజ కోసం బ్రహ్మ, వేదాలు, మరియు ఋషులను ఆహ్వానించడం జరుగుతుంది. బ్రహ్మ సృష్టికర్త. బ్రహ్మ చేతన ధారణ చేసి, అనుశాసనాన్ని పాటిస్తేనే అభీష్ట సిద్ధి జరుగుతుంది. ఆ విద్యను తెలుసుకొని అభ్యసించే వారిని బ్రహ్మచారి, బ్రాహ్మణుడు, బ్రహ్మజ్ఞాని అంటారు. బ్రహ్మను ఆహ్వానించి పూజ చేసి ఈ సత్యాల ఆవిష్కరణకు ప్రయత్నం చేయాలి.

వేదాలు అంటే జ్ఞానము. జ్ఞానంతోనే ప్రగతి జరుగుతుంది. అజ్ఞానమే పతనానికి మూలం. జ్ఞానాన్ని ఆవిష్కరించడానికి వేద ఆవాహన – పూజ చేయాలి. ఋషుల జీవితాల్లోనే ఉన్నత జీవన చర్య వికసించడం, అభ్యసించడంలో విజయం లభించింది. వారి అనుభవాలు, నిర్దేశాల ప్రయోజనాలను పొందడానికి ఋషులకు పూజ చేయాలి. ధనార్జనే కాదు కీర్తి, సంగ్రహమే బుద్ధిమంతుల లక్షణం. ఎవరయినా ఆదర్శవంతుడు, ఋషి మరియు భ్రష్టాచారుల తులనాత్మక విశ్లేషణతో దుర్మార్గం వైపు వెళితే ఎంత నష్టమో ప్రజలకు తెలియజేయవచ్చు. సౌమ్య జీవనం చివరకు ఎంత సుఖాన్నిస్తుందో ఋషితత్త్వ ప్రతిపాదనల ద్వారానే చర్చించవచ్చు.

## ॥ బ్రహ్మ ఆవాహన ॥

**ఓం బ్రహ్మ సూర్యసమం జ్యోతిర్ద్యౌః సముద్రస మ ꣳ (గ్వం) సరః।**
**ఇన్ద్రః పృథివ్యై వర్షీయాన్ గోస్తు మాత్రా న విద్యతే॥ - 23.48**

## ॥ వేద ఆవాహన ॥

**ఓం వేదాహమేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణం**
**తమసః పరస్తాత్। తమేవ విదిత్వాతి మృత్యుమేతి, నాన్యః**
**పన్థా విద్యతేఽ యనాయ॥ -31.18**

## ॥ ఋషి ఆవాహన ॥

**ఓం ఇమావేవ గౌతమభరద్వాజావయమేవ గౌతమోఽ యం భరద్వాజఽ ఇమావేవ విశ్వామిత్రజమదగ్నీ అయమేవ విశ్వామిత్రోఽ యం జమదగ్నిరిమావేవ వసిష్ఠకశ్యపావయమేవ వసిష్ఠోఽ యం కశ్యపో వాగేవాత్రిర్వాచాహ్యన్నమద్యతేఽ త్తిర్హవై నామైతద్యదత్రిరితి సర్వస్యాత్తా భవతి సర్వమస్యాన్నం భవతి య ఏవం వేద ॥**

**- బృ.హ.ఉ.2.2.4**

పురుషసూక్తంతో సంయుక్త షోడశోపచార పూజ చేయాలి.

## ॥ రక్షాబంధనం ॥

**ప్రేరణా ప్రవాహం :** శ్రావణి పండుగ సందర్భంగా రక్షాబంధనం హృదయాలను ఆకర్షించే సర్వప్రియ కార్యక్రమం. ఇది ఋషి పరంపరకు అనుగుణంగా కట్టుబాట్లతో ఒకరినొకరు బంధం వేసుకొని, తమ కర్తవ్యాలను నిష్ఠగా నిర్వహిస్తావని భరోసా యిచ్చే సాటిలేని ప్రక్రియ.

**ఆచార్య :** బ్రాహ్మణుడు యజమానులకు రక్షా సూత్రం కడతాడు. అనుశాసనాలకు అనుగుణంగా వారి కల్యాణకారక ప్రగతి కోసం దేవతలు సాక్షిగా తన పవిత్ర కర్తవ్యాన్ని పాటిస్తానని ఇచ్చే భరోసా ఇది. ఈ భరోసా లేకుండా మార్గదర్శకుడు, అనుమాయి ఒకరి నుండి ఒకరు ప్రయోజనాన్ని పొందలేరు.

ఈనాడు దేశం, ధర్మం, సమాజం, సంస్కృతి – ఈ నాలుగూ ఏ విధంగా ప్రమాదంలో పడ్డాయో, వాటిని రక్షించడం కోసం ఏ విధంగా సాధారణ ప్రజలను ధర్మయోధులు, సృజన సైనికరూపంలో కటిబద్ధులను చేయాలి. దీనికి స్పష్టరూపురేఖను ఇవ్వవచ్చు. సృజన సేవా కర్తవ్యాలలో అదంతా చెప్పడం జరిగింది. కన్యల ద్వారా రక్షాబంధనంలో మరోతత్త్వం ఇమిడి వుంది. అది స్త్రీ గౌరవం. ఈ రోజులలో కళ పేరుతో జరుగుతున్న దుఃశ్శాసన, దుర్యోధనుల లాంటి దుష్టత్వాన్ని ఆపాలి. స్త్రీని ఆటబొమ్మలాగ చేసి వారి శీలాన్ని వేశ్యల స్థాయికి దిగజార్చే కుచేష్టలను కళాకారులు, సాహిత్యవేత్తలు మరియు వారి ద్వారా పాపపు సొమ్మును సంపాదించే దుష్టులు చేపడుతున్నారు. ఈ అనాచారాన్ని ఆపాలనేదే ప్రార్థన. స్త్రీని సోదరిగా, పుత్రికగా, తల్లిగా చూసే నిర్దేశమయితే ప్రత్యక్షంగా రక్షాబంధనంలో వున్నది.

స్త్రీల పట్ల పవిత్ర భావనాశక్తికి పౌరాణికాలు మరియు చారిత్రక కథనాలలో అనేక ప్రమాణాలు లభిస్తాయి. శచీదేవి పవిత్రభావనతో రక్షాసూత్రం కట్టిన తరువాత ఇంద్రుడు విజయం సాధించాడు. అర్జునుడు, శివాజీ, ఛత్రసాలుడు మొదలయిన మహాపురుషుల విజయాల వెనుక స్త్రీల పట్ల వారి పవిత్ర దృష్టికోణానికి అసాధారణ ప్రాముఖ్యత ఉంది.

**క్రియ–భావన :** రక్షాబంధనం పూజనీయులైన శ్రద్ధాస్పద వ్యక్తులు లేదా కన్యలతో చేయించాలి. సామూహిక కార్యక్రమంలో ఎవరయినా ప్రతినిధి రక్షాసూత్రం కట్టాలి. వ్యక్తిగత సంబంధాల ఆధారంగా రాఖీ కట్టే వ్యవస్థ కొంత గందరగోళం సృష్టించవచ్చు. కార్యక్రమం పూర్తయిన తరువాత ఆ పని చేపట్టాలి. రక్షాసూత్రం కట్టేటప్పుడు, కట్టించుకునేటప్పుడు పరస్పర పవిత్ర దివ్య స్నేహసూత్రాలతో బంధింపబడుతున్నట్లు భావించాలి.

**ఓం యదాబధ్నన్దాక్షాయణా హిరణ్య ౯ (గ్వం), శతానీకాయ**
**సుమనస్యమానాః। తన్మ౨ ఆబధ్నామి శతశారదాయ,**
**ఆయుష్మాంజరదష్టిర్యథాసమ్।** - 34.52

## ॥ వృక్షారోపణ ॥

**ప్రేరణా ప్రవాహం :** వృక్షాలు పరోపకారానికి ప్రతీకలు. అవి అడగకుండానే మానవులకు – పశువులకు నీడను, ఫలాలను ఇస్తాయి. ఇంతేకాక వృక్షాలు ఎక్కువగా వుండడం వలన వాయుశుద్ధి జరుగుతుంది. వృక్షాల వలన వర్షాలు, కాలుష్య నియంత్రణ మొదలయిన వాటిలో విశేష సహాయం లభిస్తుందని వైజ్ఞానికులు చెబుతుంటారు. మానవ జీవితానికి అవసరమైన వస్తువులు – భోజనం, వస్త్రాలు, నివాసం మొదలయిన వాటిలో వృక్షాల పాత్ర చాలా ఎక్కువ. అందువలన వృక్షాలు నాటడం వాటిని పూజించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

**క్రియ–భావన :** పర్వప్రకరణానికి ప్రతీకగా కనీసం తులసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఇందుకోసం కావలసిన మొక్కలను, పూజా వేదిక మీద లేదా మరెక్కడైనా సర్ది వుంచుకోవాలి. హాజరైన వారిలో తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటడానికి ముందుకొచ్చిన వారికి ఆ మొక్కలు ఇవ్వాలి. అందరూ వాటిని చేతిలోకి తీసుకొని అభిమంత్రించాలి. ప్రకృతిలో వ్యాపించివున్న కల్యాణకారక చేతనా ప్రవాహం ఈ మొక్కలలో మంగళమయ శక్తిని నింపుతున్నట్లు భావన చేయాలి. వేదిక మీద పూల కుండీలో మంత్రోచ్చారణతోపాటు ప్రతీక రూపంలో మొక్కను నాటాలి. మిగిలిన వారు కార్యక్రమం పూర్తయిన తరువాత వారు కోరుకున్న చోట నాటవచ్చు. శ్రావణి పౌర్ణమి నుండి భాద్రపద పౌర్ణమి వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టవచ్చు.

**ఓం వనస్పతిరవసృష్టో న పాశైస్త్మన్యా, సమఞ్జచ్ఛమితా న దేవః।**
**ఇన్ద్రస్య హవ్యైర్జఠరం పృణానః, స్వదాతి యజ్ఞం మధునా ఘృతేన॥**

## ॥ సంకల్పం ॥

**..........నా మాహం శ్రావణీపర్వణి ప్రాయశ్చిత్తవిధాన - శుద్ధాన్తః కరణైః ఆర్షప్రణాల్యా అనురూపం తపశ్చర్యాత్యాగయోః స్వజీవనే సిద్ధాన్తమంగీకృత్య శ్రద్ధానిష్ఠాపూర్వకం తద్ధారణస్య సంకల్పమహం కరిష్యే। తత్ప్రతీకరూపే.......నియపాలనార్థం స్వీకుర్వే।**

***

# 6. శ్రీ కృష్ణ జన్మాష్టమీ - గీతాజయంతి

**మహాత్మ్యబోధ :** యుగనిర్మాణ పరివారం భారతీయ ధర్మ అవతార ఆత్మలలో రాముడ్ని, కృష్ణుడ్ని సూర్యచంద్రులతో పోలుస్తారు. రామ జన్మదినాన్ని రామనవమిగా జరుపుతారు. కృష్ణదర్శనం జన్మాష్టమి కంటె గీతాజయంతిలోనే అధిక శక్తివంతంగా వుంటుంది. అర్జునుని భ్రమల వలయం నుండి బయటపడేసి కర్మయోగంలో ప్రవృత్తుని చేసిన విధానం, మహాభారత సంఘటనల దృష్టిలోనేకాక, భారతీయ దర్శనంలో ఈ రోజులలో జరుగుతున్న విషాదాన్ని వేగంగా తొలగించే దృష్టిలో కూడ అత్యంత విప్లవాత్మకమైనది అని చెప్పవచ్చు. కృష్ణభగవానుని పట్ల శ్రద్ధను వ్యక్తీకరించడానికి, ఆయన జీవితాన్నుంచి ప్రేరణ పొందడానికి సామూహిక కార్యక్రమాలను కృష్ణజన్మాష్టమి (శ్రావణ కృష్ణ అష్టమి) నాడుగాని, గీతాజయంతి (మార్గశిర శుక్ల ఏకాదశి) నాడుగాని ఒకే విధంగా జరుపుకోవచ్చు. కృష్ణ భగవానుని వ్యక్తిత్వాన్ని మరియు జీవన దర్శనాన్ని, గీతను వేరువేరుగా భావించలేము. అవి రెండూ ఒకదానికొకటి ముడిపడివున్నాయి. ప్రేరణలను సంచరింపజేయడానికి రెండింటినీ ఉపయోగించుట అవసరం. శ్రీ కృష్ణుడు జీవితంలో సమగ్ర సమతుల్యాన్ని పాటించాడు. ఆ రోజులలో త్యాగం, వైరాగ్యముల గాలి జోరుగా వుండేది. ఈశ్వర భక్తి, ఆత్మకళ్యాణం లాంటి గొప్ప లక్ష్యాల కోసం చిన్నతనం నుండే గృహత్యాగం, ఏకాంతవాసం, సన్యాసధారణ, భిక్షాచరణం, కాయకష్టం లాంటి క్రియాకలాపాలనే ఆశ్రయించేవారు. అదే వాడుకగా, ఆచరణగా మారిపోయింది. ప్రతిభావంతులైన వారు సాంసారిక, సామాజిక కర్తవ్యాలను విస్మరించి ఆత్మకళ్యాణంలోనే గడిపేవారు. ఫలితంగా సమాజం అంతా బలహీనంగా, అస్తవ్యస్తంగా మారిపోతూ వచ్చింది. ఈ ప్రవాహదిశను మార్చకుండా అధ్యాత్మిక ఉద్దేశ్యమూ పూర్తి కాదు. వ్యక్తుల ఆత్మకళ్యాణమూ సంభవము కాదు. భగవంతుడు అర్జునుడి ద్వారా జాతికి ఆత్మ కళ్యాణం, ఈశ్వరప్రాప్తి కోసం సర్వాంగ సాధన కర్మయోగ సాధన కర్మయోగంతోనే అవుతుంది అనే సందేశాన్నిచ్చాడు. భావనలను నిస్వార్థంగా, ఉదాత్తంగా పరమార్థంగా తయారు చేసుకుంటూ లోకకల్యాణం కోసం చేసే అన్ని కర్మలు యోగసాధనలు, తపశ్చర్యలే. వీటిని పాటించడం వలన ఆత్మకల్యాణమేకాక,

లోకమంగళ ఉభయపక్ష ప్రయోజనాలు సిద్ధిస్తాయి. కాబట్టి జప తపాలకే పరిమితం కాకుండా లోకహిత క్రియాకలాపాల పూర్తి లక్ష్యానికి సారథులు కావాలి.

గీతలో భగవంతుడు అర్జునికి తన విశ్వరూపాన్ని దర్శింపజేసి ఈ ప్రత్యక్షవిశ్వమే నా సాకార రూపం అని చెప్పాడు. ఈ సంసారాన్ని సుందరంగా, సమున్నతంగా, అభ్యున్నతిగా, సువ్యవస్థితంగా తయారు చేయడానికి చేసే ప్రయత్నమంతా ఈశ్వర ఆరాధన కంటే శ్రేష్ఠమైనది. ఏదో ఒక నామరూపంతో అనుష్ఠానపూర్వక ఉపాసనను జీవన లక్ష్యాన్ని చేరడానికి సాధనంగా భావించి, ధర్మ ప్రేమికులందరూ అందులోనే తమ సమయాన్ని, శ్రమను వినియోగించే ప్రతిపాదన ఏకపక్ష సమ్మకంగా ఖండించింది.

గీతలో కర్మ (పని) చేయడానికి ఒక ఉత్కృష్టమైన మనోవైజ్ఞానిక శైలి చెప్పబడింది. లక్ష్యం ఉన్నతంగా వున్నా, శక్తి కొలది ప్రయత్నించినా పూర్తి ఫలితం నిశ్చయం కాదు. పరిస్థితులు కూడా తమ పని తాము నిర్వర్తిస్తాయి. ఎన్నోసార్లు ఎంత శ్రమించినా కూడా అపజయం ఎదురవుతుంది. అలాంటి సంఘటనలు కర్మయోగులను కూడ బాగా దెబ్బతీయవచ్చు. వారు ఉదాసీనులై తమ సాహసాన్ని, ప్రయత్నాల్ని వదలివేయవచ్చు. ఈ స్థితి నుండి కాపాడడానికి భగవంతుడు శ్రేష్ఠకర్మను చేయడమే సంతోషానికి, గౌరవానికి, ఉల్లాసానికి మరియు శ్రేయస్సుకు మూలముగా గుర్తించాలనే వైజ్ఞానిక మలుపునిచ్చాడు. పూర్తి సమర్థతతో శ్రేష్ఠకర్మ చేశాము. దీనినే మన గొప్పతనానికి, సాహసానికి లభించిన విజయంగా భావించాలి. కర్మఫలం అప్రధానం అని భావించాలి. భౌతిక విజయం కాక అపజయం అనేది తరువాత లభిస్తుంది. దాని విలువను ఇతరులు నిర్ణయిస్తారు. మన అంచనాను, విజయాన్ని, సంతోషాన్ని ఆ శుభారంభంతోనే పొందాలి. లోభ, మోహగ్రస్తులైన వ్యక్తులు చేయడానికి వెనుకాడే శ్రేష్టకార్యాన్ని నిర్వహించడానికి మనం అడుగు ముందుకేశాం. అదే గొప్ప విజయం. సంతోషదాయకం.

కర్మయోగంలో విజయ పరిభాష మరియు సంతోషాల కేంద్రబిందువు మార్చబడింది. కాబట్టి అనాచర వ్యక్తుల మాదిరి అనుచిత మార్గంలో వెళ్ళిపొందగలిగిన విజయాలవైపు ఎవరి చిత్తమూ ఆకర్షించబడరాదు. మంచి ప్రయత్నాల భౌతిక పరిణామం ఎక్కువగా లభించకపోయినా, ఎవరి ధైర్యమూ చలించదు. శారీరక

రోగాలకన్న ఎన్నోరెట్లు కష్టాన్ని సహించి హానిని పొందినా కర్మయోగ సిద్ధాంతం మానసిక వ్యధ నుండి మనల రక్షిస్తుంది. సంఘటనల క్రమం ఎవరి చేతిలోనూ లేదు. మంచి చెడులు వెలుగునీడల్లా వస్తూ పోతూ వుంటాయి. మనుషులలో కూడ ఎప్పుడూ మంచితనమే ఉంటుందా? వ్యక్తులలో సంఘటనల వలన ఎన్నోసార్లు ఉద్వేగము, ఆవేశము ఉత్పన్నమవుతూ వుంటాయి. కోపం, దుఃఖం, భయం, నిరాశ, అసహ్యము మొదలయిన వాటిని ఉత్పన్నం చేసే సంఘటనలు రాబోయే రోజులలో ఎదురవుతాయి. మస్తిష్కం సమతుల్యంగా వుంటే వాటిని మార్చి సంస్కరించుకోవడానికి సరియైన ఆలోచనలు వస్తాయి. అలాకాక మానసిక బలహీనతతో సంఘటనలను వ్యతిరేకంగా ఆలోచించడం లేదా చేయడం జరిగితే ఆపదలు అనేకరెట్లు అధికమవుతాయి. ఇతరులు వ్యక్తీకరించే భయానికంటే సొంత అసమంజస స్థితి చాలా హానికరమైనది. వివేకం స్థిరంగా వుంటే సమతుల్యత దానంతట అదే తయారవుతుంది. వివేకంతో పోరాడి నెగ్గుకు రాగలిగేంత వరకే ఆపదలు పరిమితమవుతాయి.

మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం వ్యక్తులు, సంఘటనల కారణంగా మనిషికి జరిగే హాని పరిమితం. అతని ఆవేశంతోనే అపరమిత హాని జరుగుతుంది. ఆపజయం లేదా దుర్మార్గపు వ్యవహారాల కారణంగా మనిషి తన సాహసాన్ని పోగొట్టుకుంటాడు. నిరాశతో హతాశుడై తన భవిష్యత్తును అంధకారం చేసుకుంటాడు. ఒక వేళ విజయం లభిస్తే అహంకారిగా, దురుసుగా, దుస్సాహసిగా తయారవుతాడు. అతని హర్షాతిరేక స్థితికూడ ఒకరకమైన ఉన్మాదాన్ని ఉత్పన్నం చేసి అవాస్తవవాదిగా మారుస్తుంది. ఈ విధంగా లభించిన విజయాలు కూడ అసమతౌల్యాన్ని ఉత్పన్నం చేస్తే అది అపజయం కన్నా ఘోరంగా ఉంటుంది.

స్థితప్రజ్ఞులు – సమత్వ యోగుల గురించి చర్చిస్తూ కృష్ణభగవానుడు గీతలో మానవుని గౌరవాన్ని పెంచే విశిష్ట గుణాలలో అన్నిటి కంటె గొప్పది మానసిక సమతుల్యతను స్థిరంగా వుంచుకోవడమే అని చెప్పాడు. ఆ ఆధారం మీద మనిషి తన వివేకాన్ని కష్టకాలంలో స్థిరంగా వుంచుకుంటాడు. ఆపదలు వచ్చే స్థితిని ఆటగాడిలా – నేతలా వ్యవహరిస్తాడు. మానసిక దెబ్బల నుండి రక్షింపబడతాడు. అనంతమైన

ప్రసన్నతనూ, వికాసాన్ని అనుభవిస్తాడు. అలాంటి మానసిక స్థితి నిజంగా ఒక పెద్దవరం. దానికి భవిష్య పరిణామాలు తప్పక లభిస్తాయి. మూడొంతుల కంటే ఎక్కువ నష్టాన్ని కలుగుజేసే మనోవికారాల నుండి విముక్తి లభిస్తుంది. తేలిక మనోభావాలు గల వ్యక్తి ఏ విధంగా సమున్నతంగా తయారవుతాడో, ఏ విధంగా విజయాలను సాధిస్తూ వుంటాడో, ఈ విషయాన్ని ఏ మనఃశాస్త్ర విద్యార్థికైనా సహజంగానే అర్థమవుతుంది. వ్యక్తులను ప్రేమిస్తూనే వారి దోషాలను సహించకూడదు. ఇది ఒక అద్భుతశైలి. ప్రాచీన కాలంలో మిత్రుల దోషాలను కూడ సహించేవారు. శత్రువుల మంచిగుణాలు డంబాలుగా భావించేవారు. ఈ వ్యామోహం పక్షపాతాన్ని పెంచుతుంది. మార్చడం, సంస్కరించడం అనే కార్యానికి గండిపడుతుంది. రోగిని ప్రేమించి రోగాలపై కత్తి ఝళిపించాలనే సంస్కారిత దృష్టికోణాన్ని అర్జునుడికి ఇచ్చింది. అప్పుడే ఆయన మహాభారత మరియు జీవన సంగ్రామంలో గొప్పపాత్రను నిర్వహించాడు.

ఇలాంటి అసంఖ్యాక సందర్భాలు గీతలో అనేకం ఉన్నాయి. వీటి వెలుగు కిరణాలు మన అంతఃకరణాలను ఏమాత్రం స్పర్శించినా నిస్సందేహంగా ఈ జీవన నాటకరంగంలో సఫలమయిన కథానాయకుడిగా, ఈ దిగ్భ్రాంత సమాజానికి మార్గదర్శకత్వం వహించి చారిత్రాత్మక లోకాధినేతగా తయారు కావచ్చు. కృష్ణుని చరిత్రలో అనేక ప్రేరణాప్రద సంఘటనలు వున్నాయి. ఆరంభం నుండే రాక్షసులతో పోరాడుతూ వుండడం, సామూహిక శ్రమదానంతో గోవర్ధనగిరినెత్తడం, గోపాలనలోని గొప్పదనాన్ని అందరి మనస్సుల్లోకి చొప్పించడానికి చరఖా తిప్పిన గాంధీజీలాగా తానే స్వయంగా గోవులను కాయడం, న్యాయాన్ని సమర్థించడంలో మొండిగా వ్యవహరించడం, సారథిగా వుండే అగౌర పనిని సైతం స్వీకరించి శ్రమజీవుల గౌరవాన్ని రక్షించడం, గురుకులంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కుచేలునికి అడక్కుండానే ధనసహాయం చేయడం, బహేలియా వేసిన బాణం బొటనవేలికి గుచ్చుకొని మృత్యువాత పడినప్పుడు ఈ జన్మలో శుద్ధ చరిత్ర ఉన్నా గత జన్మ పాపకృత్యాల ఫలాన్ని అనుభవించడం అనివార్యమని, దాని నుండి ఎవరూ తప్పించుకోలేరని చాటిచెప్పడం. రామావతారంలో చాటుగా వుండి వాలిని చంపినందుకు దండన కృష్ణావతారంలో అనుభవించవలసి వచ్చింది. ఆ వాలియే బహేలియాగా ప్రతీకారం

తీర్చుకోవడానికి వచ్చాడు. కంసుడు ప్రజలందరిని పాలు, నెయ్యి అంతా తెచ్చివ్వమని అడిగినప్పుడు దానిని నిరోధించడానికి కృష్ణుడు గోపాలకులను ఆపివేయడం గాంధీజీ సహాయ నిరాకరణ, సత్యాగ్రహ సిద్ధాంతాలతో పోల్చవచ్చు. స్త్రీ పురుషుల పరస్పర కలయిక కామ ప్రవృత్తులను ఉత్పన్నం చేస్తుంది. దానిని సహించకూడదు. ఇది ఆ రోజులలో వాడుకలో వున్న నమ్మకం. శ్రీకృష్ణుడు దానిని సవాల్ చేసి పవిత్రదృష్టితో స్త్రీ, పురుషులు కలసిమెలసి వుంటే ఏ బాధా వుండదని చెప్పాడు. ఇద్దరికీ వేరు వేరు నిబంధనలుంటే ప్రతి విషయంలోనూ హాని జరుగుతుంది. మనుషులందరూ కలిసే వుండాలి. స్త్రీ పురుషులు కలిసే ఆడుతూ, పాడుతూ జీవనాన్ని సాగించాలి. దృష్టికోణ పవిత్రత భావనల మీద ఆధారపడి వుంటుంది. సాహచర్యం అందులో బాధాకరం కాదు. గోపికలు, గోపబాలుర సమ్మిళిత రాసలీలల ద్వారా కృష్ణుడు ఈ శిక్షణ నిచ్చాడు.

జయద్రథుని వధ సమయంలో సూర్యాస్తమయ భ్రమ కలిగించడం, శస్త్రవిహీనుడైన కర్ణుడిపై బాణం వెయ్యమని చెప్పడం, ఏకపత్నీవ్రతం అనివార్యం కాదని చెప్పడం, ద్రౌపదికి అయిదుగురు భర్తలుండడం, తాను అనేక భార్యల అభినవ ప్రయోగం చేయడం, ఇలాంటి ఎన్నో సంఘటనలు సామాన్య లోకాచారాన్ని దాటి ఉన్నత ఆదర్శాల రక్షణ కోసం వాడుకలోవున్న ఆచార సంహితలో కలకలం సృష్టించే ఆలోచన కూడ వస్తుంది. సైనికులు, యోధులు హింసను ప్రయోగిస్తారు. సామాన్య దృష్టిలో అది హేయమైనదే అని చెప్పవచ్చు. కాని సూక్ష్మ వివేచన ఆవశ్యకత కూడా వుంది. దుర్మార్గాన్ని నివృత్తి చేయడానికి ధర్మం ఆధారంగా లేదా పరిష్కరించలేని స్థితి ఉత్పన్నమైనప్పుడు అక్రమ మార్గాలను కూడా అనుసరించాలి. కృష్ణ చరిత్ర ఈ నమ్మకాన్ని సమర్థిస్తుంది. వెన్న దొంగిలించడం లాంటి పనులు విప్లవకారుల దోపిడీతో పోల్చవచ్చు. ఆపదకాలంలో విశ్వామిత్ర మహర్షి ద్వారా కుక్క మాంసాన్ని తిని తన ప్రాణరక్షణ చేసుకోవడం లాంటి సంఘటనలనూ కూడా ఈ శ్రేణిలోనే చేర్చవచ్చు.

ఏది ఏమైనా ఆయన దార్శనిక విధానాలను ఒక నూతన శైలిలో ఆలోచించే పద్ధతిని మనం తెలుసుకోవాలి. దాని మీద ఇతరులను కూడ ఆలోచించనివ్వాలి. జన్మసంఖ్యను నిరోధించడానికి ఒక ఉపాయం ద్రౌపది కథ ప్రసిద్ధం. పర్వత ప్రాంతాలలో భూమి తక్కువ. కుటుంబ విస్తరణ అవకాశం గురించి ఆలోచించకుండా ఒకరిని వివాహం చేసుకుంది. మిగిలిన సోదరులు సహపతులుగా వున్నారు.

జర్మనీలో ద్వితీయ ప్రపంచయుద్ధ సమయంలో ప్రజలు ఎక్కువగా మరణించారు. స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను తొలగించడానికి పురుషులు కొంతమంది భార్యలను కలిగివుండడానికి చట్టం అనుమతించింది. అలాంటి ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యేక ఆచారాలను కూర్చుకోవచ్చు. శ్రీ కృష్ణ భగవానుడు దీనినే సమర్థించాడు. ఆయన నమ్మకాలను శాశ్వతం చేయలేదు. పరిస్థితులకు అనుగుణంగా స్వతంత్ర చింతన అవసరాన్ని చాటి చెప్పాడు.

శ్రీకృష్ణుడు అన్ని విధాలా గొప్పవాడు. ఆయన చరిత్రలో అందరికీ ఉపయోగపడే ఉన్న అంశాలన్నీ అనుకరించదగినవే. ప్రత్యేక పరిస్థితులలో విశేష శైలిలో ఆలోచించడాన్ని విశేషజ్ఞులకు వదలివేయాలి. సాధారణ ప్రజలు దానిని గురించి హైరానా పడవలసిన అవసరం లేదు.

## ॥ పర్వవ్యవస్థ ॥

శ్రీకృష్ణ జన్మాష్టమీ - గీతాజయంతి సామాన్య పండుగల క్రమంలోనే జరపాలి. పూజావేదిక మీద కృష్ణుడు, స్నేహితులకు ప్రతీకగా అర్జునుడు, గోపబాలల చిత్రాలు భగవద్గీత పుస్తకము మొదలయిన వాటిని అలంకరించాలి.

అందరూ హాజరయ్యే విధంగా సమయాన్ని ఎంచుకోవాలి. జన్మదినోత్సవం పేరుతో రాత్రి గం.12-00లకు కార్యక్రమాన్ని నిర్వహించడం లాంటివి ఆలోచించకూడదు. పండుగ సందర్భంగా కృష్ణభగవానునికి అభివాదం పూజ చేసే భావనను వుంచుకోవాలి. శ్రద్ధ దృష్ట్యా ప్రయోజనం దృష్ట్యా ఈ భావన చాలా అవసరం.

## ॥ పర్వపూజా పద్ధతి ॥

ప్రేరణలు సంచరింపజేయడానికి గీత మరియు సంక్షిప్త ఉద్బోధన చేసి కార్యక్రమం ప్రారంభించాలి. షట్కర్మల నుండి రక్షావిధానం వరకు ఇతర పండుగలలో లాగానే కార్యక్రమాన్ని నిర్వహించాలి. విశేషపూజలో కృష్ణభగవానుని ఆవాహన, మిత్రుల ఆవాహన మరియు గీతా ఆవాహన చేయాలి. అందరికీ సంయుక్తంగా పురుష సూక్తంతో షోడశోపచార పూజ చేయాలి. కృష్ణునికి నైవేద్య రూపంలో గోద్రవ్యాలను

సమర్పించాలి. చివరిలో యజ్ఞము, దీపయజ్ఞము, సమాపన, దేవదక్షిణ సంకల్పము, సంగీతం మొదలయిన వాటిని నిర్వహించాలి.

## ॥ విశేష పూజ ॥

**ప్రేరణా ప్రవాహం :** పర్వపూజలో శ్రీకృష్ణభగవానుడు, అతని మిత్రులు మరియు భగవద్గీతల ఆవాహన పూజ చెయ్యాలి. నైవేద్యంలో ప్రత్యేకంగా గోద్రవ్యాలను సమర్పించాలి. దానికి సంబంధించిన ప్రేరణలు ముందుగానే సంచరింపజేయాలి.

కృష్ణభగవానుని గురించి భూమికలో చాలా చెప్పబడింది. వాటి నుండి కొన్ని ప్రేరణలను ఆవాహనకు ముందు సంచరింపజేయాలి. మిత్రులు సహాయానికి, సహకారానికి ప్రతీకలు. విభిన్న సామాజిక వ్యవస్థలను సమర్థించే వారు కూడా ఈ విషయంలో ఏకాభిప్రాయానికి వస్తారు. కృష్ణుని జీవితంలో బాల్యం నుండి చివరివరకూ మిత్రుల సహకారం స్పష్టంగా లభించింది. మిత్రులను ఈ భావనలతోనే ఆవాహన చెయ్యాలి.

గీతను ఆయన శాశ్వత శరీరంగా చెప్పవచ్చు. జ్ఞానాన్ని సర్వసులభంగా, సర్వోపయోగంగా చేయడానికి అందుకు తనదైన శైలిలో ప్రయత్నించాడు. వ్యక్తుల జీవన దర్శనమే గీత అసలు స్వరూపము. గీతా పూజతో ఈ తత్వాన్ని ఆకళింపు చేసుకోవాలి. గోద్రవ్యాలు కృష్ణునికి ప్రియమైనవి. గోసంవర్ధన ఉద్యమాన్ని చరఖా మరియు సర్వోదయ ఉద్యమాల్లా నిర్వహించాడు. భారతంలో గో ద్రవ్యాల ఉపయోగ మహాత్మ్యాన్ని ప్రతిస్థాయిలోను వివరించాడు. కాని స్వార్థవశాన దాని మహత్యం జన జీవనంలో ప్రచారం కాలేదు. గోద్రవ్యాల ద్వారా వాటిని విస్తరింపజేసే ప్రేరణ పొందడం, ప్రార్థించడం మంచిది.

## ॥ శ్రీ కృష్ణావాహన ॥

**ఓం దేవకీనన్దనాయ విద్‌మహే, వాసుదేవాయ ధీమహి।**
**తన్నః కృష్ణః ప్రచోదయాత్ ॥** - కృ.గా.
**ఓం వంశీ విభూషితకరాన్న వనీరదాభాత్,**
**పీతామ్బరాదరుణవిమ్బఫలాధరోష్ఠాత్।**

**పూర్ణేన్దుసున్దర ముఖాదరవిన్దనేత్రాత్**
**కృష్ణాత్పరం కిమపి తత్త్వమహం న జానే।**
**ఓం శ్రీకృష్ణాయ నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, ధ్యాయామి॥**

## ॥ శ్రీకృష్ణ సఖా ఆవాహన ॥

**ఓం సఖాయః సం వః సమ్యంచ్‌మిష ౘ (గ్వం) స్తోమం చాగ్నయే।**
**వర్షిష్ఠాయ క్షితీనా మూర్జో నప్త్రే సహస్వతే।** - 15.29
**ఓం శ్రీకృష్ణ - సఖిభ్యో నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

## ॥ గీతా ఆవాహన ॥

**ఓం గీతా సుగీతా కర్తవ్యా, కిమన్యైః శాస్త్రవిస్తరైః।**
**యా స్వయం పద్మనాభస్య, ముఖపద్ మాద్వినిః సృతా॥**
**గీతాశ్రయేఽ హం తిష్ఠామి, గీతా మే చోత్తమం గృహమ్।**
**గీతాజ్ఞానముపాశ్రిత్య, త్రీంల్లోకాన్పాలయామ్యహమ్॥**
**సర్వోపనిషదో గావో, దోగ్ధా గోపాలనన్దనః।**
**పార్థోవత్సః సుధీర్భోక్తా, దుగ్ధం గీతామృతం మహత్।**
**ఓం శ్రీ గీతాయైనమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**
పురుషసూక్తంతో అందరికీ షోడశోపచార పూజ చేయాలి.

## ॥ గోద్రవ్య-అర్పణ ॥

మంత్రంతోపాటు గో-పంచామృతాలను కృష్ణ భగవానునికి అర్పించాలి.

**ఓం మాతారుద్రాణాం దుహితా వసూనాం,**
**స్వసాదిత్యానా మమృతస్య నాభిః ప్ర ను వోచం చికితుషే జనాయ,**
**మా గామనాగామదితిం వధిష్ట ॥** - ఋ 8.101.15

**॥ సంకల్పం ॥**

**...... నా మాహం కృష్ణ జన్మోత్సవే / గీతాజయంతి పర్వణి స్వశక్తి అనూరూపం న్యాయ పక్షవరణం తత్సమర్ధనం చ కరిష్యే। తత్ప్రతీకరూపేణ ................ నియమపాలనార్థం సంకల్పయిష్యే॥**

***

# 7. పితృ అమావాస్య (మహాలయ అమావాస్య)

ఈ పర్వం భాద్రపద కృష్ణపక్ష (పితృపక్షం) అమావాస్యనాడు వస్తుంది. శ్రాద్ధ సంస్కారం ఆధారంగా ఈ కార్యక్రమం జరగుతుంది. మామూలుగా షట్కర్మల నుండి రక్షావిధానం వరకు కార్యక్రమాన్ని నిర్వహించి మరలా యమ ఆవాహన, పితృ ఆవాహన, తర్పణ, పిండదానం, శ్రాద్ధసంకల్పం మొదలయినవి సమయము, పరిస్థితుల కనుగుణంగా నిర్వహించాలి. విసర్జనకు ముందు పితృమోక్ష (ఋణవిముక్తి భావం) సంకల్పం చేయాలి. ఈ క్రింది సంకల్పం చెప్పించాలి.

**॥ సంకల్పం ॥**

**....నామాహం పితృమోక్ష పర్వణి పరమేశ్వర-ప్రకృతి-పితృపరిజన ఆశ్రిత ఇతర-జనానాం కృతముపకారాణామృణాద్ ఆనృణ్యార్థం ప్రబల పురుషార్థం అహం కరిష్యే.....**

***

# 8. విజయదశమి

మహాత్మ బోధ – దసరా శౌర్యము, శక్తి, ఆరోగ్యాల పర్వము. ఈ రోజన మన భౌతికశక్తి ముఖ్యంగా శస్త్రాలు, ఆరోగ్యబలం గురించి అంచనా వేసుకుంటాము. శక్తులను వికసింపజేసుకొనడానికి, సమర్ధంగా వుంచుకోనడానికి దసరా పండుగ ప్రేరణనిస్తుంది. అలాగే ఈ పండుగ గురించి అనేక కథలు వున్నాయి. అయితే ముఖ్యంగా శక్తికి అధిష్ఠాత్రి అయిన దుర్గాదేవి కథకు అధిక ప్రాధాన్యం వున్నవి. ఆసురులను ఎదుర్కొనడానికి బ్రహ్మదేవుడు దేవతల శక్తిని కొంచెం, కొంచెం సంగ్రహించి

దుర్గ అనగా సంఘశక్తిని నిర్మించాడు. ఆ శక్తి ఆధారంగా శుంభ – నిశుంభులు, మధుకైటభులు, మహిషాసురుడు మొదలయిన రాక్షసుల సంహారం జరిగింది. దుర్గాదేవి అష్టభుజాల అర్థం ఎనిమిది రకాల శక్తులు. శరీరబలం, విద్యాబలం, చాతుర్యబలం, ధనబలం, శస్త్రబలం, శౌర్యబలం, మనోబలం మరియు ధర్మబలం. ఈ ఎనిమిది రకాల శక్తుల సామూహిక నామమే దుర్గ. ఆమె వీటి సహాయంతోనే బలవంతులైన రాక్షసులను నిర్మూలించింది.

సమాజానికి హాని కలిగించే రాక్షస శక్తుల సమూహం మరియు దుష్టవ్యక్తులను నిరోధించడానికి మన సంఘటనశక్తితో పాటు పై శక్తులన్నింటిని ఆర్జించాలి. పైన చెప్పిన శక్తులు పుష్టిగా వున్న సమాజమే దుష్టత్వాన్ని అంతం చేయగలదు. సమాజ ద్రోహులను నిర్జించగలదు. కుట్రలు చేసే దురాచారులతో పోరాడగలదు.

దసరా ఈ ఆర్జన మరియు శక్తి ఉపాసనా పండుగ. బలహీనులు, అశక్తులైన వ్యక్తులే సమాజంలో పాపాలను, చెడును, అన్యాయాలను ప్రోత్సహిస్తారు. ఇలాంటి వ్యక్తులు ఎక్కడ వుంటే అక్కడ సమాజం అస్తవ్యస్తంగా భ్రష్టుపట్టిపోతుంది. అక్కడ రాక్షసత్వం, అశాంతి, అన్యాయం రాజ్యం చేస్తాయి.

దసరా రోజునే శ్రీరాముడు రావణునిపై విజయం సాధించిన కథ కూడ సర్వవిదితమే. వ్యక్తిలోను, సమాజంలోను రాక్షస ప్రవృత్తులు వృద్ధిచెందడమే అనర్థాలకు కారణం. ఏ బలహీనతల కారణంగా వాటిమీద విజయం సాధించడంలో విఫలమవుతామో., వాటిని శక్తి సాధన ద్వారా తొలగించుకొనే ప్రణాళికను తయారు చేసుకొనే సంకల్పాన్ని శక్తివంతం చేయడానికి, తదనుగుణంగా నడుచుకొనే ప్రేరణలతో పండుగ వస్తుంది. పూర్తి సమర్థతతో, బాధ్యతతో దానిని ఉపయోగించుకోవాలి.

## ॥ పర్వ వ్యవస్థ ॥

ఈ పర్వం అశ్వినీ నవరాత్రులతో కలిసి వుంటుంది. నవరాత్రి సాధనామహత్యం, సామూహిక సాధనా పద్ధతి వివరాలు చైత్ర నవరాత్రి ప్రకరణంలో ఇవ్వబడ్డాయి. తొమ్మిది రోజుల సామూహిక సాధనా అనుష్ఠానం ఎక్కడ ఏ విధంగా వీలయితే ఆ విధంగా చేయాలి. నవమిరోజున పూర్ణాహుతి కోసం సాధకులందరూ హాజరవుతారు.

దసరా రోజున ప్రాతఃకాలంలో నవరాత్రి సాధనా పూర్ణాహుతితో పాటు దసరా పండుగను సంయుక్తంగా జరుపుకోవచ్చు. సాధనా సౌకర్యాలకు అనుగుణంగా దసరా పండుగను దశమిరోజు ఉదయం కాని, సాయంత్రం కాని జరుపుకోవచ్చు.

దేవ వేదిక మీద అష్టభుజి దుర్గామాత చిత్రపటాన్ని అలంకరించాలి. ఆయుధ పూజకోసం ఆయుధాన్ని పెట్టాలి. పూజా సామాగ్రితోపాటు పూలు, అక్షతలు, చందనం మొదలయిన వాటిని హాజరైన వారందరికీ సరిపోయేటట్టుగా సిద్ధంగా వుంచుకోవాలి.

## ॥ పర్వపూజ పద్ధతి ॥

పండుగకు అనుగుణంగా ప్రేరణా గీతాలు మరియు సంక్షిప్త బోధన తరువాత కార్యక్రమాన్ని ప్రారంభించాలి. షట్కర్మల నుండి రక్షా విధానం వరకు యధావిధిగా చేయాలి. విశేష పూజను ఈ క్రింది విధంగా చేయాలి.

## ॥ దుర్గా ఆవాహన పూజ ॥

దుర్గ దేవశక్తుల నామము. ఈ దేవానుకూల ప్రత్యేకతలు మనలోను, జనంలోను జాగృతమగుగాక! వాటిని సంయుక్తంగా వినియోగించుకొనే శక్తి లభించుగాక. ఈ భావనతో రెండు చేతులూ జోడించి నమస్కరించాలి.

**ఓం సంగచ్ఛధ్వం సంవదధ్వం, సం వో మనాంసి జానతామ్।**
**దేవాభాగం యథాపూర్వే, సంజానానా ఉపాసతే॥** - ఋ. 10.191.2

తరువాత దుర్గామాత విశేష ఆవాహన చేయాలి. దుర్గా ఆవాహన

**ఓం గిరిజాయై విద్మహే, శివప్రియాయై ధీమహి।**
**తన్నో దుర్గాప్రచోదయాత్॥** - దు.గా.
**ఓం నమస్తే శరణ్యే శివే సానుకమ్పే నమస్తే జగద్ వ్యాపికే విశ్వరూపే**
**నమస్తే జగత్‌వన్ద్య పాదారవిన్దే నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥**
**ఓం శ్రీ దుర్గాయై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

తరువాత పురుషసూక్తంతో షోడశోపచార పూజ చేయాలి.

## ॥ ఆయుధపూజ (శస్త్రపూజ) ॥

**ప్రేరణా ప్రవాహం :** రాక్షస శక్తులను నియంత్రించడానికి కావలసిన సాధనాలను శస్త్రాలు అంటారు. రక్షణ కోసమే వాటిని ఉపయోగించాలి. అయితే శస్త్రాలను ఉపయోగించడం నేర్చుకున్న తరువాత వాటిని స్వార్థం కోసం వినియోగించడం జరుగుతుంది. శస్త్రపూజ వాటిని అభినందనీయ విషయాలలోనే ఉపయోగించాలనే ప్రేరణ ఇస్తుంది. మంచి ఉద్దేశ్యాలతో దారి తప్పకుండా వుండే సంస్కారాన్ని దుర్గామాత ఈ శస్త్రాలలో ఉత్పన్నం చేయుగాక.

మంత్రంతోపాటు ఆయుధాలపై పుష్పాక్షతలు చల్లాలి. విశేష ఆయుధాలు లేకపోతే లాఠీ, చాకు లాంటివి ఉపయోగించవచ్చు.

**ఓం శత్రూషాణ్ణోషాడభిమాతిషాహో, గవేషణః సహమాన**
**ఉద్భిద్। వాగ్స్వీవ మంత్రం ప్ర భరస్వ వాచం,**
**సాంగ్రామజిత్యాయేష ముద్దదేహా।** - అథర్వ 5.20.11

దీని తరువాత యజ్ఞాన్ని సమాపన కార్యక్రమాన్ని యథాశక్తి చేయాలి.

## ॥ సంకల్పం ॥

**..... నా మాహం దుర్గాపూజనపర్వణి సమాజే స్వాన్తః కరణే చ సద్వృతీనాం సమారోపణే తదభినందన - సహకారయోశ్చ సంకల్పం అహం కరిష్యే**

***

# ౨. దీపావళి పర్వము

దీపావళి లక్ష్మీదేవి పండుగ, లక్ష్మి అంటే అర్థము – ధనము. ఈ ధనపర్వము, దీపావళి రోజున ఆర్థిక స్థితికి సంబంధించి లెక్కలు చూసుకోవడం, లాభనష్టాలు బేరీజు వేసుకోవడం లాంటివి చేస్తాము. కాని లెక్కలు చూసుకోవడం వరకే ఈ పండుగ పరిమితం కాకూడదు. ఆర్థికరంగంలో మనలోని చెడును వదలి మంచిని గ్రహించే పండుగ ఇది. ధనం అంటే లక్ష్మి. జీవన సాధనకు, అభివృద్ధికి తల్లిపాలలాంటి

ఒక ఆధారము. లక్ష్మీదేవి రూపంలో ధనాన్ని పూజించడం దీపావళినాడు ఒక విశేష కార్యక్రమం. అవసరాన్ని బట్టి ఖర్చు చేయడం, ప్రణాళికను రూపొందించుకొని శక్త్యనుసారంగా ఖర్చు పెట్టడం, ఆర్థిక రంగంలో హెచ్చుతగ్గులు లేకుండా చూసుకోవడం, ఇది దీపావళి పండుగ సందేశము.

వినాయక పూజ, దీపదానం, గో-ద్రవ్య పూజ, ఈ పండుగ ప్రత్యేకతలు. దీని తాత్పర్యం - అధిష్టాన దేవత లక్ష్మీదేవి అనగా ధనం సద్బుద్ధిని, జ్ఞానాన్ని, ప్రకాశాన్ని మరియు పారమార్థిక కార్యాలను నిరోధించకూడదు. ధనాన్ని వాటికోసమే ఉపయోగించాలి. ధనార్జన కూడ వాటినే ప్రేరేపించాలి.

లక్ష్మీపూజ ప్రారంభించేముందు పూజావేదిక మీద లక్ష్మీగణపతి చిత్రపటం, ఖాతాపుస్తకం, కలం మొదలయిన వాటిని అలంకరించి, అవసరమైన పూజా సామాగ్రిని సిద్ధంగా వుంచుకోవాలి.

అన్ని పూజలు సామూహికంగా చేస్తాము. కాని పూజకోసం ఎవరో ఒక ప్రతినిధిని వేదిక వద్ద కూర్చోబెట్టాలి. ఆ పద్ధతిలోనే కూర్చున్న ప్రతినిధి చేత షట్కర్మలు చేయించాలి. ఇతరులందరికీ సామూహిక అభిసించనం ద్వారా పవిత్రీకరణ చేయవచ్చు. సర్వదేవ నమస్కారం, స్వస్తివాచనం మొదలయిన సాధారణ కార్యక్రమాన్ని పూర్తిచేసి, శ్రీ గణపతి మరియు లక్ష్మీ ఆవాహన పూజ ప్రతినిధి చేత చేయించాలి.

## ॥ గణపతి ఆవాహన ॥

వినాయకుడు విఘ్ననాశకుడు. బుద్ధి వివేకాల దేవత. దీపావళి పర్వదినాన గణపతి పూజా తాత్పర్యం - ధనాన్ని ఆర్జించడంలోను, ఖర్చు చేయడంలోను బుద్ధిని, వివేకాన్ని వినియోగించాలి. అవివేకంతో, బుద్ధిహీనంగా అవినీతి మార్గాలలో దానిని ఆర్జించకూడదు. ఖర్చుపెట్టకూడదు.

**ఓం ఏకదన్తాయ విద్మహే, వక్రతుణ్డాయ ధీమహి।**
**తన్నోదన్తి ప్రచోదయాత్।** - గా.గీ.
**లంబోదరాయ సకలాయ జగద్విశాయ।**
**నాగననాయ శృతియజ్ఞవిభూషితాయ,**

**గౌరీసుతాయ గణనాథ। నమో నమస్తే॥**
**ఓం శ్రీ గణేశాయ నమః। ఆవాహయామి,**
**స్థాపయామి, ధ్యాయామి** - గ.గా.

## ॥ లక్ష్మీ ఆవాహన ॥

లక్ష్మీ విష్ణు భగవానుని భార్య అనగా జగన్మాత. జీవన వికాసానికి ధనప్రధానమైన వస్తువులు అవసరం. అయితే వాటిని తల్లిలాగా ఉపయోగించుకోవాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. జీవనధారణకు, ఆకలి తీర్చుకోవడానికి ఏవిధంగా తల్లిపాలను త్రాగుతామో, అదేవిధంగా ధనం మొదలయిన సాధనాలను ఉపయోగించుకోవాలి.

ఈ సత్యాన్ని హృదయాలలో పదిలపరచుకుంటూ లక్ష్మీపూజ చేయాలి. క్రింది మంత్రాలతో లక్ష్మీదేవిని భావపూర్వకంగా ఆవాహన చేయాలి.

**ఓం మహాలక్ష్మై విద్మహే, విష్ణుప్రియాయై ధీమహి।**
**తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥** - ల.గా.
**ఓం ఆద్యన్తరహితే దేవి, ఆద్యశక్తి మహేశ్వరి।**
**యోగజే యోగసమ్భూతే, మహాలక్ష్మి నమోస్తుతే ॥**
**స్థూలసూక్ష్మమ్మహారౌద్రే, మహాశక్తి మహోదరే।**
**మహాపాపహరే దేవి, మహాలక్ష్మి నమోస్తుతే ॥**
**పద్మాసనస్థితే దేవి, పరబ్రహ్మ స్వరూపిణి।**
**పరమేశి జగన్మాతః, మహాలక్ష్మి నమోస్తుతే ॥**
**శ్వేతామ్బరధరే దేవి, నానాలంకార భూషితే।**
**జగత్స్థితే జగన్మాతః, మహాలక్ష్మి నమోస్తుతే ॥**
**ఓం శ్రీ లక్ష్మై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥**

పురుషసూక్తంతో ఆవాహిత దేవతలందరికీ షోడశోపచార పూజ చేయాలి.

## ॥ ఖాతాపుస్తకం - కలం పూజ ॥

ఖాతాపుస్తకం బడ్జెట్ మరియు లెక్కలు వ్రాసుకునే సాధనం. ఆదాయ - వ్యయాలను తెలియజేస్తుంది. అందువలన దీపావళినాడు దానికి పూజలు చేయాలి. కలం కూడా లెఖ్ఖలు వ్రాయడంలో ఉపకరిస్తుంది. అందువలన వీటన్నింటికి పూజ చేయాలి. నూతన సంవత్సరం కోసం ఉపయోగించే ఖాతాపుస్తకం, కలాల పూజ ఈ క్రింది మంత్రాలతో చేయాలి. పూజచేసే సమయంలో అక్షతలు, చందన, పుష్పాలు, ధూపం, దీపం మొదలయినవి సమర్పించి ప్రణామం చేయాలి.

## ॥ ఖాతాపుస్తక పూజ ॥

**ఓం ప్రసవే తఽ ఉదీరతే తిస్రో వాచో ముఖస్యువః।**
**యదవ్య ఏషి సానవి ॥ - ఋ.9.50.2**

## ॥ కలం పూజ ॥

**ఓం శిశుర్న జాతోఽ వ చక్రదద్ధనే స్వ ర్య ద్వాజ్యరుషః సిషాసతి।**
**దివో రేతసా సచతే పయోవృధా తమీమహే సుమతీ శర్మ సప్రథః।**

**- ఋ. 9.7.41**

## ॥ దీప దానం ॥

దీపం జ్ఞానానికి, ప్రకాశానికి, ప్రతీక. జ్ఞానము మరియు ప్రకాశ వాతావరణంలోనే లక్ష్మి వృద్ధి చెందుతుంది. వికసిస్తుంది. అజ్ఞాన అంధకారంలో అది నశించిపోతుంది. కనుక ప్రకాశం, జ్ఞానాలకు ప్రతీకయైన దీపాన్ని వెలిగించాలి.

ఒక పళ్ళెములో 5 లేదా 11 నేతి దీపాలను వెలిగించి క్రింది మంత్రాలతో వాటికి పూజ చేయాలి. ఆ తరువాత దీపావళి రూపంలో ఎన్ని కావాలనుకుంటే అన్ని దీపాలను వెలిగించి విభిన్న స్థానాలలో పెట్టవచ్చు.

**ఓం అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్నిః స్వాహా। సూర్యోజ్యోతిర్జ్యోతిః సూర్యః స్వాహా। అగ్నిర్వర్చో జ్యోతిర్వర్చః స్వాహా। సూర్యో వర్చో జ్యోతిర్వర్చః స్వాహా। జ్యోతిః సూర్యః సూర్యో జ్యోతిః స్వాహా। - 3.9**

## ॥ సంకల్పం ॥

అందరి చేత సంకల్పం చేయించాలి. ఆ సంకల్పం పుష్పాక్షతలనే పుష్పాంజలి మంత్రంతో పూజా వేదికమీద సమర్పించి కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

**...నా మాహం మహాలక్ష్మీపూజనపర్వణి అర్థశక్తిం మహాలక్ష్మీ ప్రతీకం విజ్ఞాయ అపవ్యయాదిదోషం దూరీకరణస్య సంకల్పమహం కరిష్యే।**

## ॥ పుష్పాంజలి ॥

**ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।**
**తేహ నాకం మహిమానః సచన్త, యత్రపూర్వే సాధ్యాః సన్తి**
**దేవాః ॥ ఓం మన్త్రపుష్పాంజలిం సమర్పయామి ॥ - 31.16**

❊❊❊

# 10. వసంత పంచమి

**మహాత్మ్యబోధ :** వసంత పంచమి శిక్షణ, సాక్షరతా, విద్య మరియు వినయాల పండుగ. కళలను, వివిధ గుణాలను, విద్యను, సాధనను ప్రోత్సహించే పండుగ – వసంత పంచమి. **మానవులలో సాంసారిక, వ్యక్తిగత జీవన సౌష్ఠవం, సౌందర్యం, మాధుర్యం ఇవన్నీ విద్య, శిక్షణ మరియు గుణాల మీద ఆధారపడి ఉంటాయి.** నిరక్షరాస్యులను, గుణహీనులను, బలహీనులను మనం పశుతుల్యులుగా గుర్తిస్తాము. **సాహిత్య సంగీత కళావిహీనః సాక్షాత్ పశుః పుచ్ఛవిషాణహీనః** అందువలన మనం **మన జీవితాన్ని పశుత్వం నుండి బయటపడవేయడానికి విద్యా సంపన్నులు, గుణ సంపన్నులు కావాలి.** వసంత పంచమి ఈ ప్రేరణనిచ్చే పండుగ.

**సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా** ఆమె అనుగ్రహం కోసం కృతజ్ఞతా పూర్వకంగా అభినందించాలి. ఆమె దయతో ఇచ్చే వరాలను పొందే ఈ పుణ్యతిథిని హర్షాతిరేకంగా జరుపుకోవాలి. దివ్యశక్తులను మానవరూపంలో చిత్రిస్తేనే వాటిపట్ల భావనలను వ్యక్తీకరించగలుగుతాము. భావ వ్యక్తీకరణే మానవునికి ఉండవలసిన గొప్ప గుణం. శక్తులు సూక్ష్మం, నిరాకారం కావడంతో వాటి మహత్తును అర్థం చేసుకోగలము.

శరీరం, మస్తిష్కము ద్వారా వాటినుండి లాభాలను పొందగలము. కాని అంతఃకరణాలలో మానసచేతనను జాగృతం చేయడం కోసం దివ్యతత్త్వాలకు మానవ ఆకృతిలో అనుభూతులతో మనసులో గుర్తించి, ప్రతిష్ఠించవలసి ఉంటుంది. **ఈ చేతనా విజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకునే భారతీయ తత్వవేత్తలు ప్రతి దివ్యశక్తికి మానవ ఆకృతిని, భావ గౌరవాన్ని ఆపాదించారు.** వాటి పూజ, అర్చన, వందన, ధారణ మనలోని చేతనను ఆ ప్రతిష్ఠించిన దేవతల గౌరవానికి సమానంగా తీసుకెళతాయి. సాధనా విజ్ఞాన రచనా పద్ధతి అంతా ఈ ఆధారంపైనే సాగింది.

సరస్వతీదేవి ప్రతిమను లేదా చిత్రపటాన్ని అలంకరించి పూజ అర్చన చేయాలి. విద్య మహత్యాన్ని తెలుసుకుని శిరోధారణ చేయాలి. ఈనాడు అందుబాటులో ఉన్న జ్ఞానపరిధిని విస్తృతం చేసే ప్రయత్నం చేయాలి. నిజానికి సంగ్రహించి, విస్తృతపరచుకోవలసిన సంపద ధనం కాదు, జ్ఞానము. ధనం కంటే విద్యను ఎక్కువగా సంపాదించుకోవాలి. పరీక్ష కోసం చదవడం కూడా మంచిదే. విదేశాలలో శ్రమజీవులు, వ్యాపారులు, ఉద్యోగులు, కళాకారులు ఇంకా అనేకమంది రాత్రి పాఠశాలల్లో నిరంతరం చదువుతుంటారు. బాల్యంలో స్వల్పంగా చదివినా నెమ్మది నెమ్మదిగా జ్ఞాన సంపదను పెంచుకుంటూ వుంటారు. జీవితాంతానికి తమకు ఇష్టమైన విషయంలో నిష్ణాతులవుతారు. అత్యధిక ఉపాధిని పొందుతారు.

మనదేశంలో విద్య, ఉద్యోగం కోసమే అనే అపోహ ఉంది. ఈ ఆలోచన చాలా నీచమైనది. నికృష్టమైనది. ఇందులో విద్యను అప్రతిష్ఠగా, చెడుగా భావించి అవమానించే దుస్సాహసం, నిర్లక్ష్యం దాగివున్నాయి. **విద్య మనిషి మస్తిష్కము, వ్యక్తిత్వాల గౌరవాన్ని పదునుపెట్టి, వికసింపజేస్తుంది. పొట్టకి అన్నంలాగే విద్య మస్తిష్క పోషణకు సహకరిస్తుంది.** ఆకలికి పొట్ట నింపుకున్నట్లే మానసిక ఆకలి తీర్చడానికి దైనిక జీవనంలో అధ్యయనానికి కూడా స్థానం ఇవ్వాలి. ప్రభుత్వ పాఠ్యాంశాలు డిగ్రీల కోసం చదువుకోవాలనుకునేవారు రాత్రి పాఠశాలలు, ట్యుటోరియల్ స్కూళ్ళను ఎంచుకోవచ్చు. ఏదైనా విశేష విషయం మీద ఆసక్తి కలిగినవారు దానికి సంబంధించిన సాహిత్యాన్ని కాని లేదా గ్రంథాలయాల నుండి తెచ్చుకొని తమ జ్ఞానాన్ని పెంచుకోవచ్చు. సరస్వతీ మాత పూజ – వందనంతో ఈ స్థాయికి చెందిన ప్రేరణలను గ్రహించి, ఆ దిశగా అడుగు ముందుకు వేయడానికి

సాహసించాలి. స్వాధ్యాయము దైనిక జీవితంలో ఒక అంగంగా మారాలి. జ్ఞాన గొప్పదనాన్ని అర్థం చేసుకొని, అందుకోసం మనసులో తీవ్ర తపన జాగృతమైతే సరస్వతీ పూజా ప్రక్రియ అంతఃకరణంలో ప్రవేశించినట్లే భావన చేయాలి.

మనదేశంలో అక్షరాస్యుల సంఖ్య 23 శాతం, నిరక్షరాస్యుల సంఖ్య 77 శాతం ఉన్నది. ఇది ఆకలిచావుల కంటే భయంకరమైనది. మనిషి శరీరం వరకే పరిమితమై, బుద్ధి వికసించకపోతే, అది పశుజీవనంలాగే భావించవచ్చు. మనదేశంలోని ముప్పాతిక వంతు జనాభా ఈ స్థాయిలోనే జీవనయాపన చేస్తున్నారు. కరువు కాటకాలలో అన్నానికి కొరత ఏర్పడినపుడు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, దయాళువులు ఆ కష్ట నివారణ కోసం ఎన్నో ఉపాయాలను ఆలోచిస్తారు. అయితే అత్యంత విచారించవలసిన విషయం బుద్ధిగత ఆకలివైపు ఎవరూ పట్టించుకోరు. స్కూలు పిల్లలను చదివించే కాస్త పనికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మిగిలిన యువకులు, యువతులు నిరక్షరాస్యతా వ్యథతో బాధపడుతున్నారు. చిన్న గ్రామాలలో అయితే పిల్లలను చదివించే వ్యవస్థ లేదు. వెనుకబడిన వర్గాల వారు చదువు ఆవశ్యకతను గుర్తించరు. తీరిగ్గా కాలక్షేపం చేయడానికి సౌకర్యం వున్నవారు మా పిల్లలకు ఉద్యోగాలు చేయించవలసిన అవసరం లేదు. వారిని చదివించడం ఎందుకు? అని చెబుతూ ఉంటారు. ఆడపిల్లలను చదివించడం వ్యర్థం అని భావించేవారు ఇప్పటికీ ఉన్నారు. ఈ పరిస్థితిని అంతం చేయాలి. చదువుకున్నవారు చదువుల తల్లి ఋణం తీర్చుకోవడానికి తమకు సమీపంలో ఉన్న నిరక్షరాస్యులకు చదువు చెప్పే సంకల్పం తీసుకోవాలి. ఒక నియమిత సంఖ్యలో వారిని ఎన్నుకొని విద్యావంతులను చేయాలి.

పై చదువులకు రాత్రి విద్యాలయాలు, యువకులకు రాత్రి పాఠశాలలకు, ప్రౌఢ మహిళలను మధ్యాహ్న పాఠశాలలకు, యోగ్యత గల పిల్లలను స్కూళ్ళకు పంపించమని సంరక్షకులు, పోషకులను అర్థించడం, ఆడపిల్లల చదువుకు తగిన వాతావరణాన్ని, వ్యవస్థను ఏర్పాటు చేయడం, నూతన పాఠశాలలను ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని, అర్థించడం, ప్రజల సహకారాన్ని పొందడం, గ్రంథాలయాల స్థాపన, సంచార గ్రంథాలయాల విస్తరణకు ఏర్పాట్లు, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసే పుస్తక బ్యాంకులు, మొదలయిన విద్యా విస్తరణ సంబంధమైన ఇలాంటి ఎన్నో

కార్యక్రమాలను ఉత్సాహంతో సర్వత్రా వ్యాపింపజేయవచ్చు. వసంత పంచమి సందర్భముగా సరస్వతీ పూజలోని ఈ ప్రక్రియ చాలా ఉత్తమమైనది.

సరస్వతీ దేవి చేతిలో వీణ వుంటుంది. ఆమె వాహనం మయూరం (నెమలి). **మయూరం అంటే మధురభాషి.** సరస్వతీ అనుగ్రహం పొందడానికి ఆమె వాహనమైన మయూరాలుగా మనం తయారు కావాలి. మాధుర్యం, నమ్రత, వినయం, మంచితనం, సభ్యత మరియు ఆత్మీయతతో కూడిన సంభాషణ అందరితోను చేయాలి. నాలుకకు చేదుగా, నిర్లక్ష్యంగా, అసభ్యతగా మాట్లాడే అవకాశాన్ని ఇవ్వకూడదు. చిన్నవారిని కూడ నీవు అనికాక మీరు అని పిలవాలి. అందరి గౌరవాన్ని కాపాడాలి. ఎవరినీ హీనులుగా చూసే పాపం మనము తలకెత్తుకోకూడదు.

**ప్రకృతి నెమిలిని కళాత్మకంగా, సుందరంగా తయారు చేసింది. మనం కూడ మన అభిరుచిని సంస్కరించుకోవాలి. ప్రేమ, సౌందర్యం, స్వచ్ఛత, మంచితనాల సమర్థమైన ఆకర్షణను ప్రతి వస్తువులోను, క్రియాకలాపాలలోను వినియోగించాలి. అప్పుడే సరస్వతీమాత మనలను తన వాహనంగా, ప్రియపాత్రునిగా స్వీకరిస్తుంది. చేతిలో వీణకు అర్థం - సంగీతం, గానం లాంటి భావోత్తేజక ప్రక్రియను నిద్రిస్తున్న అంతఃకరణాలను జాగృతం చేయడానికి ప్రయోగించడం.** ఉన్నత భావాల జాగరణలోనే వాటిని వినియోగించాలి. అనాగరిక కళలతో వ్యభిచార ప్రవృత్తిలో వున్నవారు పశు ప్రవృత్తులను ప్రోత్సహించడం మరియు కాముకత, అశ్లీలత మరియు దుష్ప్రవృత్తులను ఉత్పన్నం చేసే వారికి సహకరించకుండా నిరోధించాలి. ఎటువంటి అవకాశమూ ఇవ్వకూడదు.

సరస్వతీ అవతరణ పర్వదినాన ప్రకృతి పరవశిస్తుంది. చిరునవ్వుల పూలు వికసిస్తాయి. ఉల్లాసం, ఉత్సాహం మరియు ప్రకృతి అభినవ సృష్టికి ప్రతీకగా ప్రతి చెట్టుకూ నూతన ఆకులు తొడుగుతాయి. **మనుషులలో కూడ జ్ఞానము, విద్య ప్రవేశించినప్పుడు సరస్వతీ అనుగ్రహం అవతరిస్తుంది. అప్పుడు స్వభావంలో, దృష్టికోణంలో, క్రియాకలాపాలలో వసంతమే వెల్లివిరియడం కనిపిస్తుంది.** చింత, ఉద్వేగాలు లేని అడుతూ పాడుతూ జీవించే జీవితం అలవాటవుతుంది. ప్రతి పనిలోను పూర్తి బాధ్యతను స్వీకరించినా కూడా **మనసు మీద మంచి చెడు సంఘటనల భారం పడనీయకూడదు. ఇదే ఆటలాడుతూ జీవించే జీవితం.** పుష్పాల లాగా మన దంతాలు

ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి. మందహాసం ముఖం మీద ఒయ్యారాలు ఒలికిస్తూ ఉండాలి. హృదయాన్ని తేలికగా వుంచుకోవడం, ఆశగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా వుండడం, ఉజ్వల భవిష్యత్తు స్వప్నాలలో తేలియాడడం, **వ్యక్తిత్వాన్ని పుష్పాలలాగా నిర్మలంగా, నిర్దోషంగా, ఆకర్షికంగా సుగంధితంగా మలచుకోవాలి.** ఇలాంటి అనేక ప్రేరణలను వసంత ఋతువు ఆగమనంతో చెట్లు, మొక్కల మీద తొడిగే నూతన ఆకులు, పుష్పాలను చూసి పొందవచ్చు. కోయిలలాగా ఆనందంగా కుహూ కుహూ రాగాలు తీయడం, తుమ్మెదల్లా ఝుంకారం చేయడం ఇవే జీవన కళను తెలుసుకొనే చిహ్నాలు. ప్రతి జడ, చేతనలోనూ వసంత ఋతువులో ఒక నిర్మాణాత్మక ఉల్లాసం చూడవచ్చు. ఆ ఉల్లాసాన్ని కోరికలను దాటించి, భావోల్లాసాలుగా వికసింపజేసుకోవాలి. **ప్రకృతి వసంత ఋతు అవతరణ రూపంలో సరస్వతీదేవిని అభినందిస్తున్నది.** మేము పూజా వేదికమీద పుష్పాంజలి సమర్పిస్తూ జీవితంలో వసంతం లాంటి ఉల్లాసం, కళాత్మక ప్రవృత్తుల వికాసం మరియు జ్ఞానాభివృద్ధికి ప్రయత్నిస్తూ సరస్వతీ పూజను సరియైన అర్థంతో చేయగలము. ఆ లాభాన్ని తమకే కాక ఇతర అసంఖ్యాక వ్యక్తులకు చేరవేస్తాము. యుగనిర్మాణ యోజన జన్మదినం వసంత పర్వమే. దానికి సంబంధించిన దాదాపు అన్ని గతివిధులూ ఈ రోజే ప్రారంభమయ్యాయి.

(1) ప్రణాళిక నిర్వాహకుని ఆత్మబోధ, పండుగ మరియు దీర్ఘకాల తపసాధన ప్రారంభం (2) గాయత్రీ తపోభూమి శంఖుస్థాపన (3) మధురలో సహస్ర కుండీయ గాయత్రీ మహాయజ్ఞం ద్వారా 4 లక్షల జీవింత ఆత్మల సమ్మేళనం మరియు పరివార్ స్థాపన (4) అఖండజ్యోతి, యుగనిర్మాణ యోజన పత్రికల ప్రారంభం (5) ఆర్ష గ్రంథాల అనువాద ప్రారంభం లాంటి దాదాపు అన్ని కార్యాలూ ఈ రోజునే ప్రారంభించబడ్డాయి. **ఈ విధంగా దీనిని ఒక ఉద్యమ జన్మదినంగా కూడ చెప్పవచ్చు. యుగనిర్మాణ పరివార్ వారు దీనిని యుగపరివర్తనకారక జ్ఞానగంగ – జ్ఞానక్రాంతి – ఎర్రకాగడా జన్మదినంగా జరుపుకోవాలి.** ఈ సందర్భంగా మిషన్ స్వరూపాన్ని అధికారిక ప్రజల వద్దకు తీసుకెళ్ళడానికి, దాని కార్యక్షేత్రాన్ని పెంచడానికి నైతికంగా, బౌద్ధికంగా మరియు సామాజిక క్రాంతి అనుచరులుగా మార్చడం కోసం ప్రత్యేక ఉత్సాహంతో పనిచేయాలి. శాఖలు వసంత పంచమిని తమ నూతన సంవత్సరంగా జరుపుకోవాలి. గత సంవత్సరం కార్యక్రమాల సమీక్ష జరిపి భవిష్య కార్యక్రమాలను నిర్ధారించుకోవాలి.

## ॥ పూర్వ వ్యవస్థ ॥

**వసంత పంచమి పర్వం యుగనిర్మాణ పరివారానికి ప్రత్యేకమైనది.** దాని సనాతన గౌరవం కూడ తక్కువేమీ కాదు. అయినా కూడా మిషన్ సూత్ర సంచాలకుని ఆధ్యాత్మిక జన్మదిన రూపంలో దాని గౌరవం ఇంకా పెరిగింది. ఇక్కడ పర్వవిధానం అన్ని విధాల ఉపయోగకరంగా ఇవ్వబడుతోంది. తమ తమ ప్రాంతాలలో అన్ని విద్యాలయాలు, గ్రంథాలయాలు మొదలయిన వాటిలో వసంత పర్వాన్ని ప్రేరణాప్రద పద్ధతిలో జరుపడానికి ప్రయత్నించాలి. పండుగను నిర్వహించేవారు పూజా పాఠాన్ని కంఠస్థం చేసివుంటే అన్ని స్థానాలలోను ఈ కార్యక్రమాన్ని ఒకేసారి నిర్వహించవచ్చు. అలాగే ఉదయం, మధ్యాహ్నం మరియు సాయంత్రం మూడు సమయాలలోను, కార్యక్రమాన్ని విభజించి ఎక్కువ స్థానాలలో వరుస క్రమంలో కార్యక్రమాన్ని నిర్వహించవచ్చు. అందుకోసం అనుభవజ్ఞులైనవారు సహకరించిన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

ఇతర పండుగల లాగానే పూజావేదిక, శ్రద్ధాళువులు కూర్చునే వ్యవస్థ మీద దృష్టి నిలపాలి. వేదిక మీద సరస్వతీ దేవి చిత్రపటం, వాద్యయంత్రం అలంకరించాలి. పటంలో నెమలి లేకపోతే నెమలిపింఛాన్ని వుంచాలి. హాజరైన వారికి సరిపడా అక్షతలు, పుష్పాలు, చందనం, రక్షాసూత్రం, ప్రసాదం మొదలయిన వాటిని సిద్ధం చేయాలి. యుగనిర్మాణ మిషన్ సంచాలకుని ఆధ్యాత్మిక జన్మదినం జరపడానికి జన్మదిన సంస్కారం ప్రకారం వ్యవస్థ ఏర్పాటు చేయాలి. వారిని అభినందించడానికి యుగపురుష వందనా (ప్రజ్ఞాపురాణం ప్రథమ భాగం చివరిలో ఉన్నది) కూడ సంస్కృతం లేదా హిందీలో సంక్షిప్త వ్యాఖ్యానంతో గానం చేయవచ్చు.

## ॥ పర్వపూజా పద్ధతి ॥

పర్వపూజ ప్రారంభిక కర్మకాండ షట్కర్మల నుండి, రక్షావిధానం వరకు అన్ని పండుగల్లాగానే పూర్తి చేయాలి. ప్రత్యేక పూజా పద్ధతిలో సరస్వతీ మాతకు షోడశోపచార పూజ చేసి ఆమె ఉపకరణాలు, వాహనం మరియు వసంతపూజ నిర్వహించాలి.

యుగనిర్మాణ మిషన్ సంచాలకుని ఆధ్యాత్మిక జన్మదినం జరపాలి. వసంతపూజ అయిన తరువాత ఈ కార్యక్రమాన్ని జతపరచాలి. సంకల్పంలో నవసృజన సంకల్పం

కూడా కలిపి రెండింటినీ ఒకేసారి చేయించవచ్చు. నవనిర్మాణం కోసం తమ సమయం, పలుకుబడి, జ్ఞానం మరియు సాధనాలలో కొంత భాగాన్ని వెచ్చించే రూపురేఖలను తయారు చేసుకొని సంకల్పం చేయాలి. కార్యక్రమ సమాపన ఇతర పండుగల లాగానే చేయాలి.

## ॥ సరస్వతీ ఆవాహన ॥

**సరస్వతీ మాత విద్య, అక్షరాస్యత మరియు భౌతిక జ్ఞానాలకు అధిష్ఠాన దేవత.** వసంత పంచమి కూడ విద్య అక్షరాస్యతల పండుగ. అందువలన ఈ సందర్భంలో ప్రధానంగా సరస్వతీ పూజ చేయాలి. సరస్వతీ మాత పటాన్ని గాని ప్రతిమనుగాని స్థాపించి సరస్వతీ ఆవాహన చేయాలి.

**ఓం పావకా నః సరస్వతీ, వాజేభిర్వాజినీవతీ।**
**యజ్ఞం వష్టు ధియావసుః।** - 20.84
**ఓం సరస్వత్యై నమః। ఆవహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

తరువాత పురుషసూక్తంతో షోడశోపచార పూజ చేసి ప్రార్థన చేయాలి.

**ఓం మోహాన్ధకారభరితే హృదయే మదీయే,**
**మాతః సదైవ కురువాసముదారభావే।**
**స్వీయాఖిలావయవ - నిర్మల - సుప్రభాభిః**
**శీఘ్రం వినాశయ మనోగత మన్ధకారమ్॥**
**సరస్వతీ మహాభాగే, విద్యే కమలలోచనే।**
**విద్యారూపే విశాలాక్షి, విద్యాం దేహి నమోఽస్తుతే**
**వీణాధరే విపుల మంగళదానశీలే,**
**భక్తార్తినాశిని విరంచిహరీశవన్ద్యే।**
**కీర్తిప్రదేఽఖిల - మనోరథదే మహార్హే**
**విద్యాప్రదాయిని సరస్వతి నౌమి నిత్యమ్॥**

## ॥ వాద్యయంత్ర పూజ ॥

వాద్య సంగీతం మనిషి ఉదాత్త భావనలను, హృదయ తరంగాలను వ్యక్తీకరించడానికి సహకరించే సాధనం. అందువలన ఈ సాధనల పూజ చేసి వాటిపట్ల మన శ్రద్ధను ప్రకటించాలి. స్థూల మరియు జడపదార్థాలు కూడ చైతన్యతరంగాల స్వరలహరుల సంయోగంతో సూక్ష్మరూపంలో ఒక ప్రత్యేక విధమైన చేతనతో కలుస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కనుక వాద్యాన్ని కేవలం స్థూల వస్తువుగా కాక, వాటి స్వరలహరులను మానవ హృదయ తరంగాలుగానే భావించి వాటి పూజ చేయాలి. చర్మరహితంగా లభించే వాద్యయంత్రాన్ని బల్లమీద అలంకరించాలి. ఈ క్రింద మంత్రంతో పుష్పాక్షతలు సమర్పించి పూజించాలి.

**ఓం సరస్వతీ యోన్యాం గర్భమన్తరశ్విభ్యాం, పత్నీ సుకృతం**
**బిభర్తి। అపా œ (గ్వం) రసేన వరుణో న సామ్నేన్ద్ర œ (గ్వం) శ్రియై**
**జనయన్నప్సు రాజా। - 19.94**

## ॥ మయూర పూజ ॥

మయూరం అంటే నెమలి. మధుర గానం, సౌందర్యం మరియు ప్రసన్నతలకు ప్రతీకగా నిలిచే సర్వోత్కృష్టమైన ప్రాణి. మనుషులు నెమలిలాగా తమ వాణిని, వ్యవహారాలను జీవితాన్ని మధురమైన ఆనందదాయకంగా తయారు చేసుకోవాలి. అందుకోసమే మయూరపూజ చేయబడుతోంది.

సరస్వతీ చిత్రపటంలో వున్న లేదా ప్రతీకగా స్థాపించిన మయూరానికి పూజ చేయాలి. సాధారణంగా చిత్రపటాలలో నెమలి చిత్రం కూడ వుంటుంది. ఒక వేళ అలా లభ్యం కాకపోతే నెమలిపింఛాన్ని పూజకోసం ఉపయోగించాలి. క్రింది మంత్రంతో మయూరపూజ చేయాలి.

**ఓం మధు వాతా౨ ఋతాయతే, మధు క్షరన్తి సిన్ధవః।**
**మాధ్వీర్నః సన్త్వోషధీః॥ - 13.27**

## ॥ వసంతపూజ ॥

పుష్పాలు ప్రసన్నతకు, ఉల్లాసానికి మరియు నవజీవన వికసిత రూపానికి ప్రతీకల్లాంటివి. ప్రకృతి ఒడిలో పుష్పాల సుగంధం, నవ్వులు, ఆటలు మనిషికి ఉల్లాసమైన వికసిత జీవితాన్ని జీవించడానికి ఒక మూగ సందేశాన్నిస్తాయి. ఈ సందేశాన్ని హృదయంగమం చేసుకొని జీవితంలో పాటించడం కోసం పుష్పాలను పూజించాలి. తోటల నుండి వసంతరంగులో వుండే ఆ పుష్పాలో లేదా ఉద్యానవనాల నుండి పూలను సేకరించి పూలగుత్తి ముందే తయారు చేసుకోవాలి. వసంతానికి ప్రతీకగా భావించి పూజ చేయాలి.

**ఓం వసన్తాయ కపిఞ్జలానాలభతే, గ్రీష్మాయ కలవిన్‌కాన్**
**వర్షాభ్యస్తిత్తిరీచ్ఛరతే, వర్తికా హేమాన్తాయ, కకరాంచి శిరాయ**
**వికకరాన్॥** - 24.20

పరపూజ్య గురుదేవుల ఆధ్యాత్మిక జన్మదినం జన్మదిన సంస్కార ప్రకరణాన్ని ఉపయోగించి జరపాలి.

## ॥ సంకల్పం ॥

**..... నామాహం వసంతపర్వణి నవసృజన - ఈశ్వరీయ యోజనాం అనుసరన్ ఆత్మనిర్మాణ - పరివాత నిర్మాణ - సమాజ నిర్మాణాదిషు త్రివిధసాధనాసు నియమనిష్ఠాపూర్వకం సహయోగ ప్రదానాయ సంకల్పం అహం కరిష్యే॥**

## ॥ గురువందనా ॥

**గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురురేవ మహేశ్వరః।**
**గురురేవ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః॥**
**అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్।**
**తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః॥**
**వర్షాభ్యస్తిత్తిరీఙ్ఖరదే విర్తికా హేమన్తాయ, కకరాఙ్ఖశిరాయ**
**వికకరాన్**

**అజ్ఞాన తిమిరాన్ధస్య జ్ఞానాఞ్జనశలాకయా।**
**చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః ॥3॥**
**వన్దే బోధమయం నిత్యం గురుం శంకర రూపిణమ్,**
**యమాశ్రితో హి వక్రోఽపి చన్ద్రః సర్వత్ర వన్ద్యతే ॥4॥**
**అఖణ్డానన్ద బోధాయ, శిష్య సన్తాపహారిణే।**
**సచ్చిదానన్దరూపాయ తస్మై శ్రీ గురవే నమః ॥5॥**
**బ్రహ్మానన్దం పరమసుఖదం, కేవలం జ్ఞానమూర్తిం**
**ద్వన్ద్వాతీతం గగన సదృశం, తత్త్వమస్యాది లక్ష్యమ్**
**ఏకం నిత్యం విమలమచలం, సర్వధీసాక్షిభూతం భావాతీతం**
**త్రిగుణ రహితం, సద్గురుం తన్నమామి ॥6॥**

***

# 11. మహా శివరాత్రి పర్వము

**మహాత్మ్యబోధ :** మహాశివరాత్రి శివుని ప్రసన్నం చేసుకోవడానికి ప్రసిద్ధమైనది. **శివ అంటే శుభం, లాభం అని అర్థం. శంకర అంటే కల్యాణకారకుడు అని అర్థం.** ఆయనను ప్రసన్నం చేసుకోవాలంటే ఖచ్చితంగా ఆయనకు అనుగుణంగా తయారు కావాలి. సూత్రం ..... శివో భూత్వా శివం యజేత్ ..... అర్థం – **శివుడిగా తయారై శివపూజ చేయాలి. అప్పుడే ఆయన కృపాకటాక్షాలు మనకు లభిస్తాయి.** ఈ భావాన్ని సాధకుల హృదయాలలో లోతుగా చొప్పించి, శివుని ప్రత్యేకతల్ని సరియైన రీతిలో తెలియజేయగలిగితే వాస్తవ సాధనలో ఆశ్చర్యజనక పరిణామాలు లభిస్తాయి.

శివుని పట్ల ప్రజలలో చాలా ఆకర్షణ వుంది. కాని ఆయన విషయంలో భ్రమలు కూడ ఎక్కువగానే ఉన్నాయి. అందువలననే శివస్థాన పేరు మీదే అమంగళ (అశివ) ఆచరణలు జరుగుతూ వుంటాయి. శివరాత్రి పర్వదినాన సామూహిక కార్యక్రమం ద్వారా సమాజంలో వ్యాపించి వున్న భ్రమలను నివారిస్తూ శివుని మహాత్మ్యానికి అనుగుణంగా ప్రజలలో శ్రద్ధను మేలుకొల్పాలి. ఇలా చేయడం వలన వ్యక్తిగత పుణ్యం మరియు లోకకల్యాణం రెండింటికీ చాలా మంచిది.

శుభమైన, కల్యాణకారమైన చింతన, చరిత్ర, ఆకాంక్షలను నిర్మించడమే శివ ఆరాధన ఏర్పాట్లు మరియు శివ సాన్నిధ్య ప్రయోజనం. శివలింగానికి అర్థం శుభానికి ప్రతీకమైన చిహ్నం - భీజం. శివుని స్థాపన లింగరూపంలో చేస్తాము. మరల అదే క్రమంగా వికసిస్తూ జీవితం మొత్తాన్ని ఆవరిస్తుంది. శివరాత్రినాడు సాధకుడు వ్రత ఉపవాసాలతో ఇదే ప్రయత్నం చేస్తాడు. శివుడు తనకు తాను కఠినంగాను ఇతరుల పట్ల ఉదారంగాను వుంటాడు. ఇది ఆధ్యాత్మిక సాధకులకు ఆదర్శసూత్రము. సొంతానికి కనీస సాధనతో సరిపెట్టుకొని ఇతరులకు అనేక అమూల్యమైన కానుకలు ఇవ్వడం, స్వయంగా ఆ కనీసంలోనే ఆనందంగా వుండడం. శివతత్వానికి ప్రామాణిక సూత్రం.

మత్తు పదార్థాలను శివునికి సమర్పించడం పరిపాటి. మాదక ద్రవ్యాలు సేవించడం అనర్థదాయకం. అయితే వాటిలో ఔషధ గుణాలు కూడా వున్నాయి. వాటిని శివుడికి అర్పించడంలోని అర్థం - వాటి శివ-శుభ ఉపయోగం కోసమే స్వీకరించడం, అశుభాన్ని వ్యసనాల రూపంలో త్యాగం చేయడం. ఇలాంటి లెక్కలేనన్ని ప్రేరణలు శివుని విగ్రహంలో దాగివున్నాయి. త్రినేత్రం వివేకంతో కామదహనం, తలపై చంద్రుడు మానసిక సమతుల్యతను, గంగ - జ్ఞాన ప్రవాహం, భూతాది వెనుకబడిన వర్గాలకు స్నేహాన్ని అందించడం మొదలయిన ప్రకరణలు యుగనిర్మాణ సాహిత్యంలో అక్కడక్కడా వ్యాపించి ఉన్నాయి. వాటిని వివేకంతో నిండిన ప్రేరణా ప్రవాహాన్ని ఉత్పన్నం చేయడంలో వినియోగించవచ్చు.

## ॥ పూర్వ వ్యవస్థ ॥

శివరాత్రి పర్వ సామూహిక కార్యక్రమంలో వేదిక మీద శివుని పటాన్ని అలంకరించాలి. కామదహనం, గంగావతరణం, విషపానం లాంటి చిత్రాలు కూడ ఉపయోగించవచ్చు. శివపరివారం, గణాలు అన్నీవున్న పటం అయితే ఇంకా మంచిది. పూజా సామాగ్రితో పాటు పూజకోసం ఎవరయినా ప్రతినిధిని కూర్చోబెట్టాలి. షట్కర్మల నుండి రక్షావిధానం వరకు కార్యక్రమాన్ని నిర్వహించాలి. తరువాత శివుడిని, ఆయన పరివారాన్ని గణాలను ఆవాహన చేసి పూజ చేయాలి.

## ॥ శివ ఆవాహన ॥

కల్యాణకారక శక్తులకు మూలం అయిన మహాదేవుడు - మహాకాలుడు శివభగవానుని ఆహ్వానించాలి. భక్తులు పిలిచిన వెంటనే పరమ కృపాళుడు యుగపరివార ప్రవాహ రూపంలో ప్రత్యక్షమై, మా పూజను స్వీకరిస్తాడు అని భావన చేస్తాడు.

**ఓం రుద్రాఃస ఁ (గ్వం) సృజ్యపృథివీం, బృహజ్జ్యోతిః సమీధిరే॥**
**తేషాం భానురజస్త్ర౨ , ఇచ్ఛుక్రో దేవేషు రోచతే॥** - 11.54
**ఓం యాతే రుద్ర శివా తనూః, శివా విశ్వాహా భేషజీ।**
**శివా రుతస్య భేషజీ, తయా నో మృడ జీవసే॥**
**ఓం శ్రీ శివాయ నమః ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥**

-16.49

## ॥ శివ పరివార ఆవాహన ॥

శివ పరివారము ఆదర్శమైనది. అందరూ మంచి వ్యక్తిత్వం కలవారు. స్వతంత్రంగా ఉపయోగకారకులు. అర్ధాంగి - అసురనికందిని, భవానీ, జ్యేష్ఠపుత్రుడు దేవ సేనాపతి కార్తికేయుడు మరియు కనిష్ఠ పుత్రుడు ప్రథమ పూజ్యుడు గణపతి. శివుని ఆరాధకులు శివ పరివారం లాంటి శ్రేష్ఠ సంస్కారాలు కలిగిన పరివారాన్ని నిర్మించడంలో సమర్థులు కావాలి. పారివారిక ఆదర్శాలు మా మధ్య ప్రవహిస్తున్నాయని భావన చేయాలి.

## ॥ భవానీ ॥

**ఓం హిమాద్రి తనయాం దేవీం, వరదాం శంకర ప్రియామ్।**
**లంబోదరస్య జననీం, గౌరీమావాహయామ్యహమ్॥**

## ॥ స్వామి కార్తికేయుడు ॥

**ఓం యదక్రన్దః ప్రథమం జాయమాన, ౨ ఉద్యన్త్ సముద్రాదుత**
**వా పురీషాత్। శ్యేనస్య పక్షా హరిణస్య బాహూ, ఉపస్తుత్యం**
**మహిజాతం తే అర్వన్॥** -29.12

## ॥ గణపతి (గణేశ) ॥

**ఓం లంబోదర। నమస్తుభ్యం, సతతం మోదకప్రియ।**
**నిర్విఘ్నం కురు మే దేవ, సర్వకార్యేషు సర్వదా॥**

## ॥ గణ ఆవాహన ॥

శివగణాలు ఆయన కార్యాలకు సమర్పితమైన వ్యక్తిత్వం గలవారు. వారిలో వెనుకబడిన వర్గాలైన భూత, పిశాచాలు కూడ వున్నాయి. ప్రధాన గణం వీరభద్రుడు. వీరత్వం అభద్రతగా వుండకూడదు. భద్రత భయపడకూడదు. అప్పుడే శివత్వ స్థాపన జరుగుతుంది. మంచి కార్యాల కోసం దేవతలు – పిశాచాలు ఏకమయ్యాయి. ఈ ప్రేరణే శివ గణాల నుండి పొందవచ్చు. శివానుయాములుగా తయారుకావడానికి కావలసిన ప్రవృత్తుల ప్రవాహం ఉప్పొంగుతున్నట్లు, అవి మా చేత పూజింపబడి మాకు ఉపయోగకరంగా తయారవుతున్నట్లు భావన చేయాలి.

**ఓం భద్రో నో అగ్ని రాహుతో భద్రారాతిః**
**సుభగ భద్రోఅధ్వరః। భద్రాఉ ఉత ప్రశస్తయః॥ - 15.38**

తరవాత శివునికి, శివ పరివారానికి, గణాలకు పురుషసూక్తంతో షోడశోపచార పూజ చేయాలి. మరల త్రిదళ బిల్వ పత్రాలను ఈ క్రింది మంత్రంతో శివునికి అర్పించాలి.

**ఓం త్రిదళం త్రిగుణాకారం, త్రినేత్రం చ త్రిధాయుధమ్।**
**త్రిజన్మపాపసంహారం, బిల్వపత్రం శివార్పణమ్॥**
**దర్శనం బిల్వపత్రస్య, స్పర్శనం పాపనాశనమ్।**
**అఘోరపాపసంహారం, బిల్వపత్రం శివర్పాణమ్।**

తరువాత అందరూ చేతులు జోడించి దేవాధిదేవుని ప్రార్థించాలి.

**ఓం నాగేన్ద్ర హారాయ త్రిలోచనాయ,**
**భస్మాంగరాగాయ మహేశ్వరాయ।**
**నిత్యా శుద్ధాయ దిగంబరాయ,**
**తస్మై 'న' కారాయ నమః శివాయ॥**

**మందాకినీ - సలిలచందన - చర్చితాయ,**
**నందీశ్వర - ప్రమథనాథ మహేశ్వరాయ॥**
**మందారపుష్ప బహుపుష్ప - సుపూజితాయ,**
**తస్మై 'మ' కారాయ నమః శివాయ॥**
**శివాయ గౌరీ - వదనాబ్జవృన్ద,**
**సూర్యాయ దక్షాధ్వరనాశకాయ।**
**శ్రీ నీలకణ్ఠాయ వృషధ్వజాయ,**
**తస్మై 'శి' కారాయ నమః శివాయ॥**
**వశిష్ఠ కుంభోద్ భవగౌతమార్య,**
**మునీంద్ర దేవార్చిత శేఖరాయ।**
**చంద్రార్కవైశ్వానర లోచనాయ,**
**తస్మై 'వ' కారాయ నమః శివాయ।**
**యజ్ఞస్వరూపాయ జటాధరాయ,**
**పినాకహస్తాయ సనాతనాయ।**
**దివ్యాయ దేవాయ దిగంబరాయ,**
**తస్మై 'య' కారాయ నమః శివాయ॥**

## ॥ అశివత్వ త్యాగసంకల్పం ॥

అశుభతత్వాలకు కూడ శుభయోగం సంభవమే. కొన్ని ఔషధాలలో మత్తు మరియు విషం కూడా వుంటుంది. వాటిని వ్యసనంగా మార్చుకోకూడదు. ఔషధాలుగా మాత్రమే వాడి వదలివేయాలి. వ్యసనంగా మారి వుంటే దానిని వదలివేయాలి. శివునికి సమర్పించాలి. వాటిని అశుభానికి ఉపయోగించరాదని సంకల్పం చేయాలి. మంత్రంతోపాటు అశుభ పదార్థాలను సమర్పించి, తరువాత భూమిలో పాతిపెట్టాలి.

**ఓం అమంగళానాం శమనం, శమనం దుష్కృతస్య చ।**
**దుఃస్వప్ననాశనం ధన్యం, ప్రపద్యేఽ హం శివం శుభమ్॥**

ఆ తరువాత అశివ త్యాగసంకల్పం చేయాలి.

**.................నా మాహం శివరాత్రి పర్వణి భగవతః శివప్రీతయే**
**తత్సన్నిధౌ అశివ - చింతన - ఆచరణ - వ్యవహార**
**త్యాగానాం నిష్ఠాపూర్వకం సంకల్పమహం కరిష్యే।**
**తత్ప్రతీకరూపేణ...దోషం త్యక్తుం సంకల్పయిష్యే।**

సంకల్ప పుష్పాక్షతలను అందరూ పుష్పంజలి రూపంలో శివునికి సమర్పించాలి. తరువాత దీపయజ్ఞ, యజ్ఞాది కృత్యాలను నిర్వహించి కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

***

# 12. హోళీ

**మహాత్మ బోధన :** హోళీ పండుగ భారతదేశం మొత్తంలో హర్షాతిరేక పండుగ. ఇందులో చిన్న – పెద్ద తేడాలు మరిచిపోయి ప్రజలంతా ఏకమై పాల్గొంటారు. **ఇది యజీయ్ఞ పర్వము. క్రొత్త పంట పక్వానికి వస్తుంది.** ఆ ఉల్లాసంతో సామూహిక యజ్ఞరూపంలో హోళీ మంటలో కొత్త అన్నంతో యజ్ఞం చేసి ఆ తరువాత వాటిని ఉపయోగానికి తీసుకొస్తారు. **వ్యవసాయ ప్రధానమైన దేశ యజ్ఞీయ సంస్కృతికి అనుకూలంగా ఈ పరంపర తయారు చేయబడింది.**

పురాణ కాలానికి చెందిన ఆదర్శ సత్యాగ్రహి భక్త ప్రహ్లాదుని శిక్షించడానికి హిరణ్యకశిపుని కపట నాటకాలు ఫలించలేదు. అతడ్ని భస్మం చేయడానికి హోళీ మంటలో పడవేశారు. ప్రహ్లాదుడు తపించి బంగారంలా తయారయ్యాడు. విసుగు, కోపంతో ఉన్మత్తుడైన హిరణ్యకశిపుడు స్వయంగా చంపడానికి పరిగెత్తినపుడు నృశింహ భగవానుడు అవతరించి అతనిని సంహరించాడు. ఈ కథలోని గొప్ప ప్రేరణలు హోళీ యజ్ఞీయ వాతావరణంలో ఉప్పొంగాలి.

**ఇది జాతీయ చైతన్యాన్ని జాగృతం చేసే పండుగ. వర్గ బేధాలు ఉన్నచోట సాధనాలన్నీ వున్నా కూడా దుఃఖము, అశక్తతలే ఉంటాయి.** సోదర భావాలు వున్నవారు అల్పసాధనాలతో కూడ సంతోషంగా, అజేయంగా వుంటారు. **అందువలననే దీనిని సమతా పండుగ అనికూడ అంగీకరిస్తారు.** కార్య విభజన కోసం చేసిన నాలుగు వర్గాలను గౌరవించే ఆచారం వున్నది. హోలి పండుగలో శూద్రవార్గానికి ప్రధాన గౌరవాన్నిచ్చి సమతా సిద్ధాంతాలను చరితార్థం చేయడం జరుగుతుంది.

ఈ అన్ని ప్రేరణలు – ప్రత్యేకతలను చిగురింపజేయడానికి హోలి పండుగ సామూహిక కార్యక్రమం బాగా ఉపయోగపడుతుంది. పలుకుబడి గల లోక సేవకులు భావపూర్వకంగా ఇందుకు ప్రయత్నించాలి. అప్పుడు ఎక్కువ ఆకర్షణీయంగా, ప్రభావవంతంగా ఈ పండుగ జరుపుకోవచ్చు. హోలి పండుగ మీద ఆవరించివున్న దురాచారాలను నిర్జించడంలో కూడ సామూహిక పర్వ కార్యక్రమం బాగా సహాయపడుతుంది. ఉత్సాహాన్ని శుభకరంగా మార్చాలి. ఇది ఒక కళ, పలుకుబడి గల లోకసేవకులు కొద్ది ప్రయత్నం, శ్రమ, సూచన, సలహాలతో దీనిని సాధించగలరు. ఈ విధంగా కొన్ని ప్రయోగాలు చేయవచ్చు.

హోలికా దహనం రోజున జట్లు జట్లుగా బయలుదేరి ఇంటింటి నుండి అశ్లీల చిత్రాలను, అశ్లీల సాహిత్యాన్ని అడగాలి. అలా ఇచ్చిన వారి పేర్లు వ్రాసుకోవాలి. **హోలికా దహన సమయాన దోషదహన క్రమంలో వాటన్నింటిని కాల్చివేయాలి.** హోలి పండుగనాడు వచ్చిన చందాలు, హారతి చదివింపులలో వచ్చిన డబ్బుతో మంచి వాక్యాలు, చిత్రాలను అశ్లీల చిత్రాలను అందజేసినవారికి అందజేయాలి. ఇందుకోసం సద్భావనలు గల వారి నుండి విడిగా అంశదానం కూడా తీసుకోవచ్చు.

హోలికాదహనం తరువాతి రోజు ఉదయం ధూళి, బురద ఎత్తి పారవేయాలి. దీనిని సామూహిక శుభ్రత రూపంలో నిర్వహించవచ్చు. చెత్తకుండీ ఎత్తడం, సామూహిక ఊరేగింపు మొదలయిన వాటితో ఈ అనాచారాలను మలుపు తిప్పవచ్చు. ఇలాంటి ప్రయోగాలను పల్లెలు, గ్రామాలలో కొంత మంది సాహసికులైన సమాజ సేవకులు సులభంగా చేయవచ్చు. అలాంటి స్థితి కనిపించకపోతే కనీసం పర్వపూజతో సంతోషించాలి.

## ॥ పూర్వవ్యవస్థ ॥

హోలి పండుగ జరపడానికి ప్రాంతీయ సాధనాలు, పరిస్థితులకు అనుగుణంగా ముందుగానే రూపురేఖలను ఇవ్వాలి. సామూహిక పూజా కార్యక్రమానికి పరంపరాగత హోలికాదహనానికి ముందు సాయంకాలం సమయం బాగుంటుంది. సూర్యాస్తమయం తరువాత నిర్ధారిత స్థలంలో అందరూ సమావేశం కావాలి. వచ్చే స్త్రీ – పురుషులందరినీ యధాస్థానంలో పంక్తిబద్ధంగా కూర్చోబెట్టాలి. క్రింద తెలిపిన వస్తువులు ముందుగానే సిద్ధం చేసుకోవాలి.

పూజావేదిక ఆకర్షణీయంగా వుండాలి. నృశింహాభగవానుని చిత్రపటం అలంకరించాలి. సామాన్య పూజా సామాగ్రితో పాటు సమతాదేవి పూజకోసం మూడు చిన్న చిన్న బియ్యం రాశులను ఏర్పాటు చేసుకోవాలి. మాతృభూమి పూజకోసం మృత్తికా పిండం (మట్టిముద్ద) కూడా పెట్టాలి. స్వస్తివాచనం, పుష్పాంజలి కోసం కావలసినన్ని పుష్పాక్షతలు సిద్ధం చేయాలి. నవాన్న యజ్ఞం కోసం వరికంకులు, శనగ మొక్కలు మొదలయిన వాటిని సిద్ధంగా వుంచుకోవాలి. వాటిని వేయించి యాలుకలతో పాటు ముద్దలు చేసి ప్రసాదంగా పంచవచ్చు.

## ॥ పూజాపద్ధతి ॥

అందరినీ యధాస్థానాలలో కూర్చోబెట్టి సంగీతము, సంక్షిప్త ఉద్బోధనతో ప్రేరణాపద వాతావరణాన్ని సృష్టించి పర్వపూజ ప్రారంభించాలి. రక్షావిధానం వరకు సామాన్య క్రమం పూర్తయిన తరువాత నృశింహ భగవానుని ఆవాహన చేసి షోడశోపచార పూజ చేయాలి. తరువాత మతృభూమి పూజ, రజధారణ, సమతావేది పూజ మరియు క్షమావాణి కృత్యాలను నిర్వహించాలి.

క్షమావాణితోపాటు వదలి వేసే దోష దుర్గుణాలను కాగితం మీద వ్రాసి దోషదహన కార్యంలో హోలికామంటలో వెయ్యాలి. విశేషపూజ పూర్తయిన తరువాత యజ్ఞం చేసే వీలుంటే విధిగా గాయత్రీ యజ్ఞాన్ని చెయ్యాలి. పూర్ణాహుతికి ముందు అందులోనే కొత్తధాన్యాన్ని వేయించడం మరియు వాటిని ఆహుతులుగాను ఇవ్వాలి. ఒక వేళ యజ్ఞం చెయ్యకపోతే దీపయజ్ఞంలో ఇతర పండుగల లాగానే పూర్తి చేయాలి. ఆ పరిస్థితులలో హోలి మంటను వేసే సమయంలో అగ్నిస్థాపన యంత్రంతో అగ్నిని ప్రవేశపెట్టాలి. నవధాన్యాలను ఆహుతులు మరియు వేయించడం ఇందులోనే జరగాలి.

హోలిలో దోషదహన కార్యక్రమం చేపట్టాలి. దోషాలను వ్రాసి ఉన్న కాగితాలను ఒకేసారి కాల్చాలి. అశ్లీల చిత్రాలు, క్యాలెండర్లు మొదలయిన వాటిని సేకరించి వుంటే వాటిని కూడా వెయ్యాలి. ఈ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా నిర్వహించవచ్చు. పూజ పూర్తయిన తరువాత లేదా హోలీ దహనం పూర్తయిన తరువాత పరస్పరం మృతికా భస్మం ధరించి, ప్రాణయామం చేసుకొని, కరచాలనం చేయాలి.

## ॥ నృశింహ పూజ ॥

దుర్మార్గుల అన్యాయాలు, అత్యాచారాల నుండి పీడిత వ్యక్తులను రక్షించి సేవచేసి, ఉద్ధరించే వ్యక్తిని నృశింహుడు అంటారు. ఈ మాటలను జీవితంలో పాటించి న్యాయం, అత్యాచారాలకు వ్యతిరేకంగా గొంతెత్తి పోరాడిన పీడితులను ఆదుకోవాలి. దీనికి ప్రతీకగా నృశింహ పూజ చేయాలి.

చేతిలో అక్షతలు, పుష్పాలు తీసుకొని నృశింహ ఆవాహన చేయాలి. బలహీనులు, సాధనహీనులు, ఆదర్శవాదుల సమర్థకులు, సమర్థులు, సంపన్నులు, అనాచారుల కాల భగవానుడు నృశింహుని చేతన ఇక్కడ అవతరిస్తున్నదిని, దానితో సమాజ కల్యాణం జరుగుతుందని భావన చేయాలి.

**ఓం నృశింహాయ విద్మహే వజ్రనఖాయ ధీమహి।**
**తన్నో నృశింహ ప్రచోదయాత్॥ ఓం శ్రీ నృశింహ భగవతే నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥** - నృ.గా

## ॥ మాతృభూమి పూజ ॥

మనం పుట్టి, ఆడీ, పెరిగిన ఈ భూమి మట్టి తన ఉపకారాలను గుర్తుచేస్తుంది. ఆమె ఒడిలో చిన్న పిల్లల్లా చిందులు వేశాము. భూ పదార్థాలతోనే మన జీవితాన్ని పెంచుకున్నాము. అలాంటి మాతృభూమి స్వదేశం పట్ల మన శ్రద్ధను, భక్తిని, విశ్వాసాన్ని వ్యక్తీకరించడం కోసం భూ రజాన్ని పూజచేసి, నుదుటిమీద బొట్టుపెట్టుకొని, ఆమెపట్ల కర్తవ్యాల సంకల్పం చేయడం అవసరం. మృత్తికాపూజకోసం ఒక మృత్తికా పిండాన్ని వేదికపై వుంచి కుంకుమ, పుష్పాలు, రక్షాసూత్రం, చందనంతో అలంకరించాలి. తరువాత క్రింది మంత్రంతో దానికి పూజ చేయాలి.

**ఓం మహీ ద్యౌఃపృథివీ చ న, ఉ ఇమం యజ్ఞం మిమిక్షతామ్।**
**పిపృతాం నో భరీమభిః। ఓం పృథివ్యై నమః।**
**ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి॥** - ఋత 1.22.13

## ॥ త్రిధా సమతాదేవి పూజ ॥

విభేదాలను మరచి సమతాభావాన్ని పాటించడం సమాజ ఉన్నతికి, వికాసానికి, కల్యాణానికి చాలా అవసరం. ఎక్కడ సమానత్వం వుంటుందో అక్కడ సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుంది. విభేదాలతో అసమానతలతో ముక్కలు ముక్కలుగా వున్న సమాజం భ్రష్టుపట్టిపోతుంది. ఇతరుల ముందు ఆ సమాజం అంతా తలవంచుకోవలసి వస్తుంది. సమాజశక్తి సమానత్వం, ఐకమత్యంలోనే వుంది.

ఒక వేదిక మీద బియ్యాన్ని మూడు రాశులుగా వుంచి క్రింది మంత్రంతో వాటికి పూజ చేయాలి. **ఒకటి లింగభేదాన్ని, రెండవది జాతి భేదాన్ని, మూడవది ఆర్థిక భేదాన్ని అనగా అసమానతలను తొలగించే ప్రతీకలుగా వీటిని గుర్తుంచుకోవాలి.** ఈ విధంగా ఈ మూడు అసమానతలకు ప్రతీకగా ఈ పూజ చేయాలి. విషమ పరిస్థితులను నిర్జించే సమభావనలు అందరిలోను సంచరిస్తున్నాయని భావన చేయాలి.

**ఓం అమ్బేఽ అమ్బికేఽ మ్బాలికే, న మా నయతి కశ్చన్।**
**సమస్త్యశ్వకః సుభద్రికాం, కామ్పీలవాసినీమ్॥** - 23.18

పూజ అయిన తరువాత సమయం వుంటే యజ్ఞం చేయాలి. లేదా దీపయజ్ఞం చేసి తరువాతి కార్యక్రమాన్ని కొనసాగించాలి. హోలీస్థలం వద్ద జనాన్ని నియంత్రించి ప్రేరణలను సంచరింపజేసే స్థితి వుంటేనే తరువాతి కార్యక్రామన్ని జత చేయాలి. లేకపోతే పూజా స్థలంలోనే కర్మకాండ అంతా భావపూర్వక వాతావరణంలో పూర్తి చేయాలి. హోలిని పరంపరాగత విధానంలోనే వెలిగించాలి. పరిస్థితులకు అనుగుణంగా నిర్ధారించుకోవాలి.

## ॥ క్షమావాణీ ॥

హోళీ సమానత్వ పండుగ అని మర్చిపోకూడదు. ఈ సందర్భంగా చిన్నపెద్ద, శ్రేష్ఠులు-నీచులు, పేదవారు-ధనవంతులు అనే బేధాన్ని మరిచి అందరినీ తమ అపరాధాలు, దుష్కర్మలను క్షమించమని అడగడం, భవిష్యత్తులో అలాంటివి తిరిగి చేయనని వ్రతం తీసుకోవడం, తమ తప్పులకు పశ్చాత్తపడడం, సమతా భావాలను జాగృతం చేసి, శక్తివంతం చేయడానికి ఉపయోగపడతాయి. అందరూ తమ తమ

చేతులను అంజలి ముద్రలో వుంచి క్రింద మంత్రంతో దోషదుర్భావనలను వదలి వేస్తున్నట్లు జలాంజలి ఇవ్వాలి. ఆచార్యుడు అందరి చేతులలో జలాన్ని ఇచ్చి మంత్రం ప్రారంభించాలి.

**ఓం మిత్రస్య మా చక్షుషేక్షధ్వమగ్నయః సగరాః సగరాస్థ సగరేణ నామ్నా, రౌద్రేణానీకేన పాత మాఽ గ్నయః। పిపృత మాగ్నయో గోపాయత మా నమో, వోఽ స్తు మా మా హి ఱ (గ్వం) సిష్ట॥** - 5.34

మంత్రోచ్చారణ తరువాత అందరూ అంజలిలోని జలాన్ని భూమిపై వదలివేయాలి. ఎవరికి వారు తమ దోషాల్ని, దుర్భావనలన్నీ వదలివేయాలి.

## ॥ రజ-ధారణ ॥

మాతృభూమి మట్టిని నుదిటిమీద ధరించి దానిని గౌరవించడమే గాక, మన జీవితాన్ని ధన్యం చేసుకుంటాము. మాతృభూమికి జీవితంలో సమున్నత స్థానాన్ని ఇవ్వడానికి నుదురు, కంఠం, హృదయం, భుజాలపై మట్టిని ధారణ చేయాలి. ఈ అంగాలు వుండి కూడ మాతృభూమి పట్ల కర్తవ్యం, బాధ్యత విస్మరించకూడదు అనేది దీని తాత్పర్యము.

అందరి ఎడమ చేతిలో కొంచెం మట్టిని అందజేయాలి. మంత్రంతో పాటు నుదురు, కంఠం, కుడిభుజం, హృదయం మీద బొట్టుపెట్టుకోవాలి.

**ఓం త్ర్యాయుషం జమదగ్నేః, ఇతి లలాటే।**
**ఓం కశ్యపశ్య త్ర్యాయుషమ్, ఇతి గ్రీవాయామ్।**
**ఓం యద్దేవేషు త్ర్యాయుషమ్, ఇతి దక్షిణ బాహుమూలే।**
**ఓం తన్నోఅస్తు త్ర్యాయుషమ్, ఇది హృది।** - 3.6.2

## ॥ నవన్న యజ్ఞము ॥

భారతీయ ఆదర్శాలకు అనుగుణంగా ప్రతి శుభపదార్థము లేదా కొత్త వస్తువు భగవంతుడికి సమర్పించి, ఆయన ప్రసాదరూపంగా, యజ్ఞావశిష్ట రూపంగా స్వీకరిస్తాము. హోలి సందర్భంగా వచ్చే నవధాన్యాలను కూడ ప్రసాదం చేసి

స్వీకరించాలి. అందువలననే యజ్ఞంలో నవధాన్యాల ఆహుతులు ఇవ్వాలి. దీనిని నవసస్యేష్టి అంటారు. క్రింది మంత్రంతో నవధాన్యాలను యజ్ఞాగ్నిలో వేగించాలి.

**ఓం అన్నపతే ఽ న్నస్య నో, దేహ్యనమీవస్య శుష్మిణః।**
**ప్రప్రదాతారం తారిషఽ ఊర్జం, నో ధేహి ద్విపదే చతుష్పదే। - 11.83**

తరువాత జయఘోష - ప్రసాద వితరణతో కార్యక్రమం పూర్తి చేయాలి.

***

# 13. ఇతర పండుగలు

భారతదేశంలోని ప్రముఖ పర్వదినాలు, పండుగల ప్రేరణాప్రద పద్ధతిలో జరుపుకునే విధి విధానం ఇవ్వబడింది. కాని ఇలాంటి పండుగలు మరికొన్ని కూడా ఉన్నాయి. అవి ప్రాంతీయ మరియు వర్గ ప్రత్యేకతలను బట్టి ప్రాచుర్యంలో వున్నాయి. మహారాష్ట్రలో గణపతి ఉత్సవం, బీహార్‌లో సూర్యషష్టి, దక్షిణాన సంక్రాంతి (పొంగల్) మొదలయిన ప్రాంతీయ పండుగలు, శిల్పకారులు - ఇంజనీర్ల విశ్వకర్మ పూజలు, సింధీ సమాజం వారి ఝూలేలాల్ జయంతి, అగర్‌వాల్ సమాజం వారి అగ్రసేన మహారాజ పూజ, ఉత్సవం మొదలైనవి వర్గ పండుగలు. ఈ పండుగలు కూడ జరుపుకునే పట్టుదల కూడా వుంటుంది. వాటి రుపురేఖలు ఇక్కడ ఇవ్వబడుతున్నాయి. ముందుగా పండుగల సామాన్య రూపురేఖల అధారంగా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ప్రధాన దేవత ప్రతిమ లేదా చిత్రపటం ఏది లభిస్తే అది పూజావేదిక మీద వుంచి సుందరంగా అలంకరించాలి.

కర్మకాండ స్వరూపం - ముందుగా ఏ పండుగ, జయంతి చెయ్యాలో దానికి సంబంధించిన సంక్షిప్త భావపూర్వక భూమికను వివరించాలి. తరువాత షట్కర్మల నుండి సర్వదేవ నమస్కారం వరకు కార్యక్రమం నిర్వహించాలి. సర్వదేవ నమస్కారంలో ఏతత్కర్మ ప్రధాన శ్రీ గాయత్రీ దేవ్యైనమః అని వచ్చినప్పుడు గాయత్రీ దేవ్యై స్థానంలో అభీష్ట ప్రముఖ దేవత పేరును చదవాలి (శ్రీ గణపతయే, శ్రీ సూర్యాయ, శ్రీ విశ్వకర్మణే మొదలగునవి) తురువాత ప్రధాన దేవత మరియు సహచరులు, మిత్రులు, వాహనం, ఆయుధం మొదలయిన అందరినీ ఈ క్రింది పదాలతో ఆవాహన చేయాలి - **.....ఓం శ్రీ గణపతే నమః.. ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి...** ఈ పదాలే

అన్నిటికీ వర్తిస్తాయి. గణపతియే స్థానంలో విశ్వకర్మణే, సూర్యాయ మొదలయినవి ప్రయోగించవచ్చు. ఆవాహన తరువాత సంక్షిప్తంగాను లేదా పురుషసూక్తంతోగాని షోడశోపచార పూజ చేయాలి. దీని తరువాత యజ్ఞము లేదా దీపయజ్ఞము చేసి, చివరిలో క్షమా ప్రార్థన, సాష్టాంగ నమస్కారం, దేవదక్షిణా సంకల్పంతో మంత్ర పుష్పాంజలి సమర్పించి కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. జయఘోష, ప్రసాద వితరణ చేస్తూ ఆ దేవత ప్రత్యేకతలు లేదా ఉత్సవ ప్రతీకల మహిమను తెలియజేసే గీతాలు – భజన చేయవచ్చు.

## ॥ ఆశీర్వచనం ॥

**మంత్రార్థాః సఫలాః సన్తు పూర్ణాః సన్తు మనోరథాః ।**
**శత్రుభ్యో భయనాశో స్తు మిత్రాణా ముదయస్తవ ॥ ॥1॥**

**శ్రీర్వర్చస్వమాయుష్యమారోగ్యమావిధాత్పవమానం మహీయతే ।**
**ధాన్యం ధనం పశుం బహుపుణ్యలాభం శతసంవత్సరం దీర్ఘమాయుః॥ ॥2॥**

**ఆయుర్ద్రోణసుతే శ్రియో దశరథే శత్రుక్షయో రాఘవే,**
**ఐశ్వర్యం నహుషే గతిశ్చ పవనే మానం చ దుర్యోధనే ।**
**శౌర్యశాంత్నవే బలం హలధరే సత్యం చ కుంతీసుతే,**
**విజ్ఞానం విదురే భవంతు భవతః కీర్తించ నారాయణే ॥ ॥3॥**

**లక్ష్మీరరుంధతీ చైవ కురుతాం స్వస్తి తే ఽ నఘ।**
**అసితో దేవలశ్చైవ విశ్వామిత్రస్తథాం గిరాః ॥ ॥4॥**

**స్వస్తితేఽ ద్య ప్రయచ్ఛన్తు కార్తికేయశ్చ షణ్ముఖః॥**
**వివస్వాన్భగవాన్ స్వస్తి కరోతు తవ సర్వశః ॥5॥**

**బ్రహ్మణీ చైవ గాయత్రీ సావిత్రీ శ్రీరుమాసతీ।**
**అరున్ధత్యనసూయా చ తవ సన్తు ఫలప్రదాః ॥6॥**

**బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ సూర్యాదిసకలగ్రహాః।**
**సౌభాగ్యం తే ప్రయచ్ఛన్తు వేదమంత్రాశ్చ కల్పకాః ॥7॥**

✻✻✻

# XI. అనుబంధము

## 1. 24 గాయత్రీ మంత్రములు

గాయత్రీ మంత్రమండలి 24 శక్తులను వ్యక్తము చేయు క్రింద ఇవ్వబడిన గాయత్రీ మంత్రములను అవసరమును బట్టి ఎంచుకొని విశేష ఉపాసన చేయవచ్చును.

1. విఘ్న నివారణకు గణేశ గాయత్రి
   **ఓం ఏకదంష్ట్రాయ విద్మహే, వక్రతుండాయ ధీమహి,**
   **తన్నోబుద్ధిఃప్రచోదయాత్**

2. పరాక్రమవృద్ధికి నృసింహ గాయత్రి
   **ఓం ఉగ్రనృసింహాయ విద్మహే, వజ్రనఖాయ ధీమహి,**
   **తన్నో నృసింహః ప్రచోదయాత్**

3. పరిపాలనా దక్షతకు విష్ణు గాయత్రి
   **ఓం నారాయణాయ విద్మహే, వాసుదేవాయ ధీమహి**
   **తన్నో విష్ణుః ప్రచోదయాత్**

4. మంగలకారిణి శివ గాయత్రి
   **ఓం పంచవక్త్రాయ విద్మహే, మహాదేవాయధీమహి,**
   **తన్నో రుద్రఃప్రచోదయాత్**

5. ఆకర్షణ శక్తికి కృష్ణ గాయత్రి
   **ఓం దేవకీ నందనాయ విద్మహే, వాసుదేవాయ ధీమహి,**
   **తన్నో కృష్ణః ప్రచోదయాత్**

6. ప్రేమతత్వమునకు రాధా గాయత్రి
   **ఓం వృషభానుజాయై విద్మహే, కృష్ణప్రియాయై ధీమహి,**
   **తన్నో రాధా ప్రచోదయాత్**

7. సమృద్ధి కొరకు లక్ష్మి గాయత్రి
**ఓం మహాలక్ష్మై విద్మహే, విష్ణుప్రియాయై ధీమహి,**
**తన్నో లక్ష్మీ ప్రచోదయాత్**

8. సంకల్ప శక్తికి అగ్ని గాయత్రి
**ఓం మహాజ్వాలాయ విద్మహే అగ్ని దేవాయ ధీమహి,**
**తన్నో అగ్నిః ప్రచోదయాత్**

9. మనో నిగ్రహమునకు ఇంద్ర గాయత్రి
**ఓం సహస్రనేత్రాయ విద్మహే, వజ్రహస్తాయ ధీమహి**
**తన్నో ఇంద్రః ప్రచోదయాత్**

10. విద్యకు సరస్వతీ గాయత్రి
**ఓం సరస్వత్యై విద్మహే, బ్రహ్మపుత్ర్యై ధీమహి**
**తన్నో దేవీ ప్రచోదయాత్**

11. సంరక్షణకు, భద్రతకు దుర్గా గాయత్రి
**ఓం గిరిజాయై విద్మహే, శివప్రియాయై ధీమహి**
**తన్నో దుర్గా ప్రచోదయాత్**

12. సేవాతత్పరకు హనుమాన్ గాయత్రి
**ఓం అంజనీసుతాయ విద్మహే, వాయుపుత్రాయ ధీమహి**
**తన్నో మారుతిః ప్రచోదయాత్**

13. క్షమకు పృథ్వీ గాయత్రి
**ఓం పృథ్వీ దేవ్యై విద్మహే, సహస్రమూర్త్యై ధీమహి**
**తన్నో పృథ్వీ ప్రచోదయాత్**

14. తేజోవృద్ధికి సూర్య గాయత్రి
**ఓం భాస్కరాయ విద్మహే దివాకరాయ ధీమహి,**
**తన్నో సూర్యఃప్రచోదయాత్**

15. సత్యవాక్పరిపాలనకు రామ గాయత్రి

**ఓం దాశరధాయ విద్మహే, సీతావల్లభాయ ధీమహి**
**తన్నో రామః ప్రచోదయాత్**

16. ఓర్పుకు సీతా గాయత్రిః

**ఓం జనక నందిన్యై విద్మహే, భూమిజాయై ధీమహి**
**తన్నో సీతా ప్రచోదయాత్**

17. చల్లదనమునకు చంద్ర గాయత్రి

**ఓం క్షీర పుత్రాయ విద్మహే, అమృత తత్వాయ ధీమహి**
**తన్నో చంద్రః ప్రచోదయాత్**

18. క్రమశిక్షణకు యమ గాయత్రి

**ఓం సూర్యపుత్రాయ విద్మహే, మహాకాలాయ ధీమహి**
**తన్నో యమః ప్రచోదయాత్**

19. సృజనాత్మక శక్తికి బ్రహ్మ గాయత్రి

**ఓం చతుర్ముఖాయ విద్మహే, హంసారూఢాయ ధీమహి**
**తన్నో బ్రహ్మ ప్రచోదయాత్**

20. పవిత్రతకు వరుణ గాయత్రి

**ఓం జలబింబాయ విద్మహే, నీలపురుషాయ ధీమహి**
**తన్నో వరుణః ప్రచోదయాత్**

21. రోగనివారణకు నారాయణ గాయత్రి

**ఓం నారాయణాయ విద్మహే, వాసుదేవాయ ధీమహి,**
**తన్నో నారాయణ ప్రచోదయాత్**

22. ప్రజ్ఞకు హయగ్రీవ గాయత్రి

**ఓం వాణీశ్వరాయ విద్మహే, హయగ్రీవాయ ధీమహి**
**తన్నో హయగ్రీవః ప్రచోదయాత్**

**23. జీవిత పరమార్థమును తెలిసికొనుటకు హంస గాయత్రి**

**ఓం పరమహంసాయ విద్మహే, మహాహంసాయ ధీమహి**
**తన్నో హంసః ప్రచోదయాత్**

**24. రోగనిరోధమునకు తులసీ గాయత్రి**

**ఓం శ్రీతులస్యై విద్మహే, విష్ణుప్రియాయై ధీమహి**
**తన్నో వృందా ప్రచోదయాత్**

## ౨. గాయత్రీ ఛాలీసా

ఓం హ్రీం, శ్రీం, క్లీం, మేధా ప్రభా, జీవనజ్యోతి ప్రచండ॥
శాంతి క్రాంతి జాగృతి ప్రగతి, రచనాశక్తి అఖండ॥
జగత్ జనని మంగళ కరని, గాయత్రీ సుఖదామ్॥
ప్రణవోం సావిత్రీ స్వధా, స్వాహా పూరన కామ్।
భూర్భువః స్వః ఓం యుత జననీ। గాయత్రీ నిత కలిమల దహనీ॥
అక్షరచౌబిస్ పరమి పునీతా। ఇన్‌మే బసే శాస్త్రశృతి గీతా॥
శాశ్వత సతోగుణీ శతరూపా। సత్యసనాతన సుధా అనూపా॥
హంసారూఢ శ్వేతంబర ధారి। స్వర్ణకాంతి శుచి గగనవిహారి॥
పుస్తక పుష్ప కమండల మాల। శుభ్రవర్ణ తను నయన విశాలా॥
ధ్యాన ధరత పులకిత హియా హో ఈ। సుఖ ఉపజత, దుఃఖ దురమతి ఖోఈ॥
కామధేను తుమ్ సురతరుఛాయా। నిరాకారకీ అద్భుత మాయా।
తుమ్హారీ శరణ్ గహై జో కో ఈ । తరై సకల సంకట సోం సో ఈ॥
సరస్వతీ లక్ష్మి తుమ్‌కాలీ। దిపై తుమ్హారీ జ్యోతి నిరాలీ॥
తమ్హారీ మహిమా పార న పావై। జో శారద శతముఖ గుణాగావై॥
చార్ వేదకీ మాతు పునీతా। తుమ్ బ్రహ్మాణీ గౌరీ సీతా॥
మహామంత్ర జితనే జగమాహీ। కోఊ గాయత్రీ సమ్ నాహీ॥
సుమిరత్ హియమే జ్ఞాన ప్రకాసై। ఆలస పాపా అవిద్యా నాసై॥
సృష్టిబీజ జగజనని భవానీ। కాలరాత్రి వరదా కల్యాణీ॥
బ్రహ్మ విష్ణు రుద్ర సురజేతే। తుమ్ సో పావే సురతా తేతే॥
తుమ్ భక్తన్ కీ భక్త తుమ్‌హారే। జననీహి పుత్రు ప్రాణతే ప్యారే॥

మహిమా అపరంపార తుమ్హారీ జయ జయ జయ త్రిపదా భయహారీ
పూరిత సకలజ్ఞాన విజ్ఞానా। తుమ్ సమ్ అధిక్ న జగమే ఆనా॥
తుమహిజాని కఛుర హై న శేషా। తుమహి పాయ్ కఛు రహై న క్లేశా॥
జానత తుమహి తుమహి హ్వై జాఈ। పారస పరసి కుధాతు సుహాఈ॥
తుమ్హారీ శక్తి దిపై సబఠాఈ। మాతా తుమ్ సబ ఠౌర్ సమాయీ॥
గ్రహ నక్షత్ర బ్రహ్మాండ ఘనేరే। సబ్ గతివాన్ తుమ్హారే ప్రేరే॥
సకల సృష్టికీ ప్రాణవిధాతా॥ పాలక పోషక నాశక త్రాతా॥
మాతేశ్వరీ దయావ్రత ధారీ। తుమ్ సన్తరే పాతకీ భారీ॥
జాపర కృపా తుమ్హారీ హోయీ। తాపర్ కృపా కరే సబ్ కోయీ।
మంద బుద్ధి తే బుద్ధిబలపావే। రోగీ రోగ రహిత హోయ్ జావే॥
దారిద్ మిటై కటై సబ్ పీరా। నా సై దుఃఖ హరై భవభీరా।
గృహ కాలేశ్ చిత్ చింతాభారీ । నా శై గాయత్రీ భయహారీ॥
సంతతిహీన సుసంతతి పావే। సుఖపంపత్తియుత మోద మనావే।
భూత పిశాన్ సబై భయ భావే। యమకే దూత్ నికట నహి ఆవే।
జో సధవా సుమిరే చితలాయీ। అఛత్ సుహాగ్ సదా సుఖదాయీ
ఘురవర సుఖప్రద లహై కుమారీ। విధవారహై సత్యవ్రతధారీ।
జయతి జయతి జగదంబ భవానీ। తుమ్ సమ ఔర్ దయాలు న దానీ॥
జో సద్గురు సోం దీక్షాపావే। సో సాధన్‌కో సఫల బనావే॥
సుమిరన్ కరే సురుచి బడ్ భాగీ। లహై మనోరథ గృహీ విరాగీ॥
అష్టసిద్ధి నవనిధికీ దాతా। సబ్ సమర్థ గాయత్రీ మాతా॥
ఋషి, ముని, యతీ, తపస్వీ, యోగీ ఆరతి, అర్థీ, చింతిత భోగీ॥
జోజో శరణ్ తుమ్హారీ ఆవై। సో సో మన్ వాంఛిత ఫల పావై॥
బల, బుద్ధి, విద్యా, శీల స్వభావూ। ధన, వైభవ, యశ, తేజ ఉఛావూ।
సకల బడే ఉపజే సుఖనానా। జో యహ్ పాఠకరే దరి ధ్యానా।
యహ్‌చాలీసా భక్తయుక్త, పాఠకరేజో కోయీ। తాపర్ కృపా ప్రసన్నతా గాయత్రీకి హోయ్॥

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం ।**
**భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥**

# NOTES